దానమంటే మీ దగ్గరున్నటువంటి నర్వ శ్రేష్ఠమైన వస్తువును నమాజానికి ఇవ్వడం. మీకున్నటువంటి నర్వశ్రేష్ఠమైన వస్తువును నమాజానికి ఇవ్వడం భారతదేశంలో దానమనిపించుకుంటుంది. మిగిలిపోయింది, పనికిరాని వాటిని దానమనడం నరికాదు. అందుకే న(త్రాజిత్తు న్వయంగా కష్టపడి నంపాదించిన శమంతక మణిని కృష్ణుడు నమాజానికి ఇవ్వమనడం.


(పేజి.నెం.231)

నీ యొక్క నర్వశ్రేష్ఠమైనటువంటి వస్తువును నాటితే, నీ జీవితంలో నర్వ శ్రేష్ఠమైనటువంటి వస్తువులే వస్తాయి. పనికిరాని వస్తువులు, నీకు అక్కర్లేనటువంటి వస్తువులు నీవు ఎవ్వరైతే ఇవ్వటం మొదలుపెడతావో, నీకు పనికిరానటువంటి, అక్కర్లేనటు వంటి వస్తువులే నీకు వస్తాయి అన్న నియమం మీకు అర్థం అవడం లేదు.

(పేజి. నెం. 232)

ఈ జగద్గురు తత్వమును ప్రపంచానికి అంద చేయటానికి కావాల్సినటువంటి ప్రజా ఉత్సవాలు ఇవి.

(పేజి. నెం. 240)



# చేతనత్వ విజ్ఞానం

## ద శా వ తా రా లు

కులపతి

డా॥ మారెళ్ళ శ్రీ రామకృష్ణ M.Sc.,Phd.,

ఋతుంభరా పబ్లికేషన్స్ ట్రస్టు ఇంటర్నేషనల్

(Affiliated to Vibgyor Vedic Trust International, Guntur)

10-5-8/B, Tikkili Road, Labbipet

VIJAYAWADA - 520 010, Ph. 473871

*చేతనత్వ విజ్ఞానం*
దశావతరాలు

డా॥ మారెళ్ళ శ్రీరామకృష్ణ M.Sc.,Phd.,

ప్రథమ ముద్రణ
(31-12-2000)

వెల : రూ. 75-00

**Marketing Agency**: శ్రీ మహాలక్ష్మి బుక్ కార్పొరేషన్, విజయవాడ-2

ప్రతులకు :- 1.శ్రీ మహాలక్ష్మి బుక్ కార్పొరేషన్ ఏలూరు రోడ్డు, విజయవాడ -2
ఫోన్స్ : (o) 432750. (R) 433322, 530448

2.విబ్జ్యార్ వేదిక్ ట్రస్టు ఇంటర్నేషనల్
50, సుకృత విల్లా - వేణుగోపాల్ నగర్ గుంటూరు -4
ఫోన్స్ : 235777

D.T. P. అపూర్వ పబ్లికేషన్స్, ఆర్.కె. ఇన్ఫోసిస్,
లాయర్ పేట, ఒంగోలు.

**Printers:** వనజ గ్రాఫిక్స్ వెబ్ఆఫ్‌సెట్ ప్రింటర్స్
D.No. 33-21-18A రామాకార్పొరేషన్ వెనుక, సీతారాముపురం,
విజయవాడ-2

# అంకితం

దత్త జయంతి పర్వదిన సందర్భంగా
ప్రచురించుచున్న ఈ గ్రంథరాజమును
పూజ్యులు కులపతి
**మారెళ్ళ శ్రీరామకృష్ణ** M.Sc.,Ph.D.,
గారి పాదపద్మములకు
భక్తి ప్రపత్తులతో సమర్పించుకొనుచున్న
పూజా పుష్పం

# ఉపోద్ఘాతము

భారతదేశం తన బాధ్యతను గుర్తించి ప్రపంచానికి తన శాశ్వతమైన, సనాతనమైన, నిత్యనూతనమైనటువంటి చేతనత్వ విజ్ఞానాన్ని అంద చేయవల్సిన సమయమాసన్నమైంది. అనేక కోట్ల సంవత్సరాల తర్వాత వచ్చిన ఈ అపూర్వ అవకాశం కోసం అనేక మంది ఋషులు, మహా పురుషులు, అవతార పురుషులు ప్రత్యక్షంగా, పరోక్షంగా తమ వంతు కర్తవ్యాన్ని మానవజాతికి అందచేయటానికి ఎంతో ఆదుర్దాతో, ఆసక్తితో ఎదురు చూస్తున్నారు. శ్రీకృష్ణ నిర్యాణానంతరం, అవతార పరంపర కంటే గురుపరంపరే ఈ గురుతరమైన బాధ్యతను స్వీకరించింది. మానవులలో అంతరించిపోతున్న అతి మహత్తరమైన ఈ చేతనత్వ విజ్ఞానాన్ని అంకురింపచేసేటందుకు - ఆది గురువైన దత్తాత్రేయుల వారు - స్వయంగా వివిధ ప్రాంతాలలో అవతరించి - ఈ విద్య లుప్తమై పోకుండా కాపాడుచున్నారు. అలాంటి మహనీయులే మన గురు పరంపరలోని సి.వి.వి, బ్లావెట్స్కీ, లాహిరీ మహాశయులు, రామకృష్ణ పరమహంస, అరవింద మహర్షి, శ్రీరామ శర్మ ఆచార్య, శిర్డిసాయి, సత్యసాయిలుగా, ఇతర గురుచేతనత్వంగా మనం ఆరాధించుచున్నాము.

ఇలాంటి పరిస్థితులలో ఈనాటి యుగ ధర్మము యొక్క ప్రాముఖ్యతను గుర్తించి, గురువులందరి మధ్య ఉన్న ఏక సూత్రతను అర్థం చేసుకొని వారందరి లక్ష్యం ఒకటే, అది **అమరత్వ ప్రాప్తి** అనేది ప్రతి జీవి యొక్క జన్మ హక్కు, సాధన ద్వారా అమరత్వాన్ని పొందిన వారున్నచోటే **పృథ్విపై స్వర్గావతరణ** జరిగి తీర్తుంది, తద్వారా **ప్రతి వారికి సుఖము, శాంతి, సమృద్ధి** లభిస్తుందనే గురువుల యొక్క ఏకైక లక్ష్య సాధనకు ఈ యుగ సంధి కాలంలో అలాంటి దివ్యమైన, ప్రేమపూరితమైన వాతావరణాన్ని నిర్మింపచేసేటందులకై అనుగ్రహ



మాలామంత్ర మరియు శరణాగతి మంత్ర ద్రష్టలు, సప్తర్షి ఆశ్రమ మరియు డాక్టర్ ఆర్ . కె. చేతనత్వ సాంకేతిక విజ్ఞాన సంస్థ వ్యవస్థాపకులు

పూజ్యులు మాష్టర్ శ్రీరామకృష్ణ యమ్. ఎస్సీ, పిహెచ్. డి. గారు తమదైన, విలక్షణమైన శైలిలో అనేక సాధనాశిబిరాలను నిర్వహిస్తూ, తమ పరిజనుల చేత అనేక సాధనలను చేయించుచున్నారు.

ఆ సాధనా శిబిరాలను ప్రకృతి ప్రసాదించిన పర్వవేళలైన

1. చైత్రమాసంలో - శ్రీరామ నవరాత్రులు
2. జ్యేష్టమాసంలో - శ్రీ గాయత్రీ నవరాత్రులు
3. ఆషాఢ మాసంలో - శ్రీ జగద్గురు నవరాత్రులు
4. భాద్రపద మాసంలో - శ్రీ గణేశనవరాత్రులు
5. ఆశ్వయుజ మాసంలో - శ్రీ దేవీ నవరాత్రులు

నిర్వహించుచూ వీటి నిత్య సంవత్సర పూర్ణాహుతిని మార్గశిర శుద్ధ త్రయోదశి, చతుర్దశి, పూర్ణిమ (దత్త జయంతి) లకు చేయుచున్నారు.

యుగసంధి పర్వవేళలో వచ్చిన దేవీ నవరాత్రులలో దశావతార ప్రక్రియను మానవ చేతనత్వ వికాసానికి అవి ఎలా ఉపయోగపడతాయనే విషయాన్ని ఎంతో అద్భుతంగా ఆ తొమ్మిది రోజులలోను తమ ప్రసంగాల ద్వారా అందించటం జరిగింది. దశావతార ప్రక్రియను సాధనాపరంగా నిత్య జీవితంలో ఆచరించటానికి వీలైన రీతిలో మౌళిక సూత్రాలను కూడా అందించటం మన పూర్వ జన్మల సుకృతం.

ఒక జ్యోతి ఎలాగైతే తాను వెలుగుతూ అందరికీ వెలుగునిస్తుందో

అలాగే ఉత్సాహవంతులైన వారు మాష్టర్ గారిచ్చిన ఈ మౌళిక సూత్రాలను తాము పాటించటమే కాక తమ తమ గ్రామాలకు వెళ్ళి అక్కడ ఉన్న మన పరిజనులకు అందించాల్సిన బాధ్యత కూడా వారిపైనుంది.

సాధనాత్మక రీతిలో అందించబడిన అవతార వివరాలు:-

1. మత్స్యావతారం :- మానవుడు అహంకార, మమకారాలను వదులుకొని ప్రకృతికనుగుణ్యంగా ఉన్న కోరికలకి స్పందించగలగాలి.

2. కూర్మావతారం :- ఇంద్రియాలను అదుపులో ఉంచుకొని అంతర్గత యాత్ర చేయాలి. అప్పుడు మనలో ఉన్న లోపాలు పెద్దవిగాను, ఇతరులలో ఉన్న లోపాలు చిన్నవిగాను కనిపిస్తాయి.

3. వరాహావతారం :- అలాంటి సాధన అలవాటు చేసుకున్న తక్షణం మనలోని అనంతమైన వెలుగు - **దివి సూర్య సహస్రశః** - కోటి సూర్య సమప్రభా భాసమైన ఆ వెలుగే మనకు ఏం చేయాలో మార్గదర్శనం చేస్తూ ఉంటుంది.

4. నరసింహావతారం :- అయితే ప్రకృతికి, మనకి మధ్యన 'మనస్సనే గడప' ఉంది. ప్రతి పనికి ఆ గడపే అంటే, ఆ మనస్సే అడ్డు తగులుతూ ఉంటుంది. **మనయేవ మనుష్యాణ్యాం కారణం బంధ మోక్షయో:** అలాంటి మనస్సు ఆహారం ద్వారా నిర్మితమవుతుంది కనుక మనం తప్పని సరిగా ఆహార నియమాలు పాటిస్తూ దానిని దాటాలి.

5. వామనావతారం :- తద్వారా నిర్మించబడిన మంచి మనస్సు ద్వారా మంచి అలవాట్లను ప్రోది చేసుకోగలగాలి. అవి నెమ్మది నెమ్మదిగా ఎదుగుతాయి.

6. పరశురామావతారం :- పరశురామావతారంలో ఆ తేజస్సు, ఆ శక్తి, నాక్కావల్సింది నేను సాధించి తీరుతాననేటటువంటి దివ్యత్వం, ఇరవై ఒక్క '**ఓం**' కారాలతో చేసే సమర్థ సద్గురు స్పర్శ ధ్యానంలో, ఆ మౌనంలో ఆవిర్భవించాలి.



7. రామావతారం :- ఆ మౌనం ఎలాంటిది? **మౌనవ్యాఖ్యా ప్రకటిత పరబ్రహ్మ తత్వం** అదే రామావతారం. ప్రకృతి ఏం చెప్తే అదే చేసేవాడు శ్రీరాముడు - **కరిష్యేవచనం తవ** - అనే మానసిక స్థితి. శ్రీరాముడు స్వయంగా ఏ నిర్ణయం తీసుకోడు. అక్కడ్నుంచీ బలరామతత్వం అందులో నుంచి శ్రీకృష్ణ తత్వంలోకి ప్రవేశించాలి. శ్రీ కృష్ణ తత్వం యుద్ధం చేస్తూ ఉంటే బలరామతత్వం తీర్థ యాత్రలకు వెళుతుంది.

అయితే ఇవంతా పొందాలంటే మూడు రకాల దానాలను సాధకులైన వారు సమాజానికి అందించాల్సి ఉంటుంది.

మొదటిది సమయ దానం, రెండవది అంశ దానం, మూడవది ప్రతిభా దానం. ఈ మూడు దానాలు చేసిన వారే గురువులకి ఉపకరణంగా మారే అవకాశం ఉంది. "ఇది మీరు గురువుల కోసం ఇవ్వటం లేదు. మీకోసమే ఇస్తున్నారనేది గుర్తుంచుకోవాలని" మాష్టరుగారు పదేపదే హెచ్చరిస్తున్నారు. ఇలాంటి మహత్తర పర్వకాలంలో వచ్చినటువంటి ఈ మహదవకాశాన్ని అందరూ వినియోగించుకోవాల్సిందిగా మరీ, మరీ ఆకాంక్షిస్తున్నాము.

SSS-Hyderabad. Phone: 23834474

ఇట్లు

ఎల్.రాజ్యలక్ష్మి

సహ నిర్వాహకురాలు

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాన్షియస్‌నెస్ టెక్నాలజి.

# విన్నపము

దేవీనవరాత్రి పర్వదినాలలో సప్తర్షి ఆశ్రమం, గుంటూరులో నిర్వహించిన సాధనా శిబిరంలో పూజ్యులు డాక్టర్. మారెళ్ళ శ్రీరామకృష్ణ ఎమ్మెస్సీ. పి.హెచ్.డి గారు దశావతార ప్రక్రియను సరిగ్గా అర్థం చేసుకొని ఆచరించినట్లైతే మానవులలోని చేతనత్వం ఎలా వికసిస్తుందనే విషయాన్ని వైజ్ఞానిక పంథాలో దానిని సమన్వయపరుస్తూ సాధనాత్మక రహస్యాలను అందించారు. "న భూతో న భవిష్యతిగా" అపూర్వంగా చెప్పబడిన వారి ప్రసంగాల క్యాసెట్లను **చేతనత్వ విజ్ఞానం** అనే గ్రంధ రూపంలోకి తీసుకురావడం జరిగింది.

పూజ్యులు శ్రీ రామకృష్ణ మాష్టరుగారి అనుగ్రహ ఆశీస్సులతో ప్రచురించబడిన ఈ గ్రంధమును ఆదిగురువైన శ్రీ దత్తాత్రేయ స్వామి వారి జయంతి పర్వదిన సందర్భంగా ఆంధ్ర ప్రజానీకానికి అందించు చున్నందులకు మాకెంతో ఆనందంగా ఉన్నది.

భగవంతుడికే సమర్పించి తిరిగి తీసుకోవాలనే నియమాన్ని "దదామి - ప్రతిగృహ్ణామి" - అనే ప్రమాణం ఆధారంగా ఎక్కడో గంగోత్రిలో ఉద్భవించిన గంగా మాత హిమాలయ పర్వత సానువుల మీదుగా ఖనిజ, వృక్ష, వనస్పతులను పునీతం చేస్తూ వాటిలోని దివ్య సౌరభాలను, మధురిమలను సమీకరించుకొని హిమాద్రి నుండి భువికి - గలగల పారే సెలఏరులా ప్రవహిస్తూ అందరికీ శీతలత్వాన్నిచ్చి, దాహాన్ని తీరుస్తున్న విధంగా మాష్టారు గారి ప్రవచనాలు అనంత కోటి బ్రహ్మాండ నాయకుడైన ఆ పరమాత్ముని లీలా సందోహాలను "ఆధ్యాత్మిక తృష్ణలో" జీవిత గమ్యంలో, దారి డొంక తెలియక అల్లల్లాడుతున్న మానవాళిని ఉద్ధరించి



వారికి గమ్య మేమిటో, జీవితాన్ని ఎలా సద్వినియోగ పరుచుకోవాలనే దాన్ని ఎంతో నిర్దిష్టంగా, ఖచ్చితంగా అందరికీ అర్థమై ఆచరించే విధంగా అందజేయబడిన మౌళిక సూత్రాలతో పొందుపరచబడిన "ఈ మహత్ గ్రంధాన్ని" అందరూ చదివి ఆనందించడమే కాక ఆచరించి తమ జీవితాల పరమార్థాన్ని అర్థం చేసుకొని ఆచరించి ప్రపంచానికే వెలుగు బాటలు వేయాలనేదే ఈ పుస్తకం వ్రాయటంలో గల అంతరార్థం. జగజ్జననీ సమేత ఏకైక అఖండ గురుసత్తా అందరికీ తన అనుగ్రహాస్సులందించుకాక -

ఈ గ్రంధ ప్రచురణకు క్యాసెట్లు వ్రాసిన శ్రీమతి. లక్ష్మీ రాజగోపాల్ గారికి, కంప్యూటర్ తెలుగు టైపింగ్ వర్క్ చేసినవారైన శ్రీవల్లి, జయలక్ష్మి గార్లకు మరియు సకాలంలో గ్రంధ ప్రచురణకు కృషి చేసిన అపూర్వ పబ్లికేషన్స్, ఒంగోలు వారికి కృతజ్ఞతలు తెలియచేయుచున్నాము.

ఇట్లు

ఎల్. రాజ్యలక్ష్మి.

## విషయసూచిక


| | పేజి సంఖ్య |
|---|---|
| 1. దేవీ నవరాత్రులు | 17 |
| 2. మత్స్యావతారం | 18 |
| 3. కూర్మావతారం | 40 |
| 4. వరాహావతారం | 70 |
| 5. నారసింహావతారం | 84 |
| 6. వామనావతారం | 103 |
| 7. విశ్వ ప్రణాళికకు అనుగుణ్యంగా జీవించ గలరా? | 157 |
| 8. మత్స్య, కూర్మ, వరాహ, నారసింహ, వామన, పరశురామావతారాలు | 181 |
| 9. శ్రీరామవతారం | 202 |
| 10. శ్రీకృష్ణతత్వం | 265 |
| 11. రామకృష్ణ చేతనత్వం | 276 |
| 12. బుద్ధ చేతనత్వం | 286 |
| 13. కల్కి అవతరణ ప్రక్రియ | 294 |




## ఈ పుస్తకం నుండి కొన్ని ఆణిముత్యాలు

--'కాలాన్ని సద్వినియోగం చెయ్యడం నేర్చుకోండి'--

(పేజి నెం. 18)

నియమం ఒకటి పెట్టిన తర్వాత ఆ నియమంలో సడలింపు అడిగేటటువంటి దౌర్భాగ్యమైనటువంటి జాతి భారతీయుల దొక్కటే

(పేజి నెం. 28)

వ్యక్తిగతంగా చేసుకోకూడదు. (పేజి నెం. 30)

సడలింపులు మాత్రం అడక్కండింక. ఇంకోటి సామూహికత మరువకండి. కలసి పని చెయ్యటం నేర్చుకోండి. ఇంకోటి ఏం చెప్పాను? బాధ్యతలు కనుక ఉంటే బాధ్యతలు వదిలి ఇక్కడ కూర్చుంటే ఒప్పుకోను. (పేజి నెం. 31)

పదిసార్లు పిలిపించుకునే అద్భుతమైనటువంటి అలవాటును వదులుకోండి. (పేజి నెం. 39)

ఆహారమే మానసిక స్థితిని మారుస్తుంది, బంధాలను ఏర్పరుస్తుంది.

(పేజి నెం. 40)

చేసేవాళ్ళ సంస్కారం కంటే తినే వాళ్ళ సంస్కారం చాలా ముఖ్యం.

(పేజి నెం. 43)

మీకు కష్టాలు వస్తే ఆ కష్టాలు మీ వల్లనే వచ్చాయి. ముందు ఈ సూత్రాన్ని అర్థం చేసుకోండి. (పేజి నెం. 46)

బాధ్యతలు విస్మరించకూడదు. కాలాన్ని దురుపయోగం చేసుకో కూడదు. ఆహారం యొక్క సాత్త్వికత మారాలి.

(పేజి నెం. 47)

మీరు అనుకున్నది తక్షణమే చెయ్యగలిగితే చాలు.

(పేజి నెం. 48)

అనుకున్నాక జరగక పోవటం అంటూ ఉండదు. అనంభవమది - గుర్తుంచుకోండి. (పేజి నెం. 49)

నువ్వు ఉచ్చారణ చెయ్యని మాట నీ ముందు ఉచ్చరించబడదు.

(పేజి నెం. 54)

అసలు ఆ ఉదాత్తమైన భావన మన మనస్సులోకి దూరడం లేదు.

(పేజి నెం. 67)

ఆ కూర్చున్నప్పుడు ఏం జరుగుతోంది మీలో? "కూర్మావతరణ" జరుగుతుంది అని గుర్తుంచుకోవాలి మీరు. (పేజి నెం. 79)

ఈ ఉపన్యాసం విన్నాక మీ అంతట మీరు నిర్ణయాలు తీసుకుని పనిచెయ్యడం అన్నది మీకు రాకపోతే గురువుల యొక్క ప్రణాళికలో మీరు భాగస్వామ్యం పంచుకోలేరు.

(పేజి నెం. 136)



భారతీయ ఆధ్యాత్మికతను ప్రపంచంలో ఉన్నటువంటి సమస్త మానవజాతికి అందించాలి. అదే మన బాధ్యత. (పేజి నెం. 138)

నా ఖర్మ నేను వినాలి ఆ టేప్. నేను ఆ టేప్‌లు అన్నీ విని, నేను మళ్ళా సరిచేసుకుని ప్రింట్ చేసుకోవాలి. మళ్ళా నేనే చదువు కోవాలది. జరుగుతోందంతేగా. (పేజి నెం. 165)

మీరు ప్రపంచం అంతటికీ తిండి పెడుతున్నారు. తిండికి లోటుండదు. ప్రకృతి నియమం అది. (పేజి నెం. 173)

చావగొడుతున్నప్పుడు అవతారం, చెప్తున్నప్పుడు గురువు.

(పేజి నెం. 180)

పరశురామ తత్త్వం మీ కర్మేంద్రియాల యొక్క సమర్పణాభావాన్ని సూచిస్తోంది. (పేజి నెం. 185)

నవరాత్రులలో మాత్రమే ప్రజ్ఞావతరణ జరుగుతుంది. మిగతా రోజుల్లో దానికి కావలసిన సాధన చేసుకుంటూ ఉండాలి.

(పేజి నెం. 185)

మత్స్యావతారమంటే అహంకార మమకార నాశనం, కూర్మావతారమంటే ఇంద్రియాలు బహిర్గతాలు కాకుండా అంతర్ముఖం చేసుకోవడం, వరాహవతారం అంటే అంతర్ముఖం చేసుకున్న ఇంద్రియాలలో వెలుగును చూడగలగడం వరా + అహం = గుడ్‌మార్నింగ్. అంటే సౌభాగ్య సూర్యోదయం అన్నారు శ్రీరామ

శర్మ ఆచార్య. స్వగురు దర్శనమంటాం. గురువంటే అర్థం ఏమిటి? అంధకారాన్ని పోగొట్టేవాడు. (పేజి నెం. 197)

మనం పోతే పోలా అన్న మానసికస్థితి వచ్చేస్తే ఎదుటి వాడ్ని గురించి మీరసలు పట్టించుకోరు. (పేజి నెం. 215)

శక్తి ఇవ్వబడదు. లాక్కోబడుతుంది. అదెప్పుడూ గుర్తుంచుకోండి. ఎవడూ ఎవ్వరికీ చేత్తో అందించడు. లాక్కుంటాడు. (పేజి నెం. 220)

చేతనత్వ స్థాయిని అర్థం చేసుకోడానికి మీరీ నవరాత్రులలో ప్రయత్నం చేయండి. నవరాత్రులలోనే అవతార రహస్యాలు బోధపడతాయి.

(పేజి నెం. 226)

ఈ జగద్గురు తత్వమును ప్రపంచానికి అంద చేయటానికి కావాల్సినటువంటి ప్రజా ఉత్సవాలు ఇవి. (పేజి నెం. 239)

రేపు పూర్ణాహుతిలో మీ సంకల్పాన్ని కలిపి ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు జరిగేటటువంటి ఆ యజ్ఞీయ ప్రక్రియలో మీ భావాలను అహుతిగా వేయండి. మంత్రాలు చదవటం కాదు. ఇది విశ్వజనీనమైనటువంటి భావముగా ప్రపంచానికి అంద చేయటానికి మీరేం చేయగలరు! (పేజి నెం. 244)

కనుక మంత్ర దీక్షలు సామూహికంగా ఇవ్వబడతాయి.అలా ఇవ్వబడినటు వంటి మంత్రాలు శక్తివంతంగా పని చేస్తాయి కనుక ఒక్కసారి కళ్ళు మూసుకోండి. ఆ మంత్రాలను దీక్షగా స్వీకరించండి. (పేజి నెం. 252)



వేదాలని మీ శరీరంలో దర్శించాలి. మొత్తం వేదాలని సమగ్రంగా దర్శించాలి. ఇది మొదటి చరణం. (పేజి నెం. 269)

ఖనిజ జగత్తులో ఖనిజాలుగా, వృక్ష జగత్తులో వృక్షాలుగా, జంతు జగత్తులో జంతువులుగా జీవించినటువంటి మనం, ఈ ఆధ్యాత్మిక విద్యను నేర్చుకోటానికి కావల్సిన పరికరములు తయారు చేసుకోటానికి వినియోగించాము. (పేజి నెం. 294)

మీ వ్యక్తిగత జీవితం మీ కర్మ, మీ ప్రారబ్ధం ఎలా చేసుకున్నారో అలా జరుగుతుంది. ------ మీ వ్యక్తి గతమైన కోరికలకు దయచేసి గురువుల యొక్క అనుగ్రహాన్ని కోరకండి. కోరినా అయనేం చెయ్యలేడు. (పేజి నెం. 313)

నిరంతరం గురువు చేతనత్వంకి దగ్గరుంటే వారికి జరిగే రాజభోగాలన్నీ మీకూ జరుగుతాయి. (పేజి నెం. 314)

కానీ ఈ విశ్వప్రణాళిక వేపు వెళ్ళేటటువంటి వ్యక్తులెక్కడున్నా సమస్త ప్రకృతి వాళ్ళకి సహకరిస్తుంది. (పేజి నెం. 315)

## ముఖ్య గమనిక

పుస్తకంలో వచ్చే ప్రతి శ్లోకాన్ని, మంత్రాన్ని అర్థంతో సహా వచ్చిన ప్రతిసారీ నెమ్మదిగా, శాంతస్థితిలో ఉండి చదవండి.



తేది : 28 - 9 - 2000 6 - 30 టు 7 - 15 పి.యం.

ఓం.......

ఓం......

ఓం......

గురుబ్రహ్మ గురుర్విష్ణుః గురర్దేవో మహేశ్వరః!
గురుసాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవే నమః!!
అఖండ మండలాకారం వ్యాప్తం యేన చరాచరం !
తత్పదం దర్శితం యేన తస్మై శ్రీ గురవేనమః!!
ఆయాతు వరదా దేవి అక్షరే బ్రహ్మ వాదిని!
గాయత్రీ ఛందసాం మాతా బ్రహ్మ యోనిర్ నమోస్తుతే!!
ఓం భూర్భువఃస్వః తత్స వితుర్ వరేణ్యం!
భర్గో దేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్!!
ఓం భూర్భువఃస్వః తత్స వితుర్ వరేణ్యం!
భర్గో దేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్!!
ఓం భూర్భువఃస్వః తత్స వితుర్ వరేణ్యం!
భర్గో దేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్!!

# మత్స్యావతారం

**పృథ్వీగ్రహ చరిత్ర - రత్నగర్భ బాధ్యత:-**

ఆధ్యాత్మిక విద్యలో భారత దేశం ఈ పృథ్వీగ్రహ చరిత్రలో తన బాధ్యత స్వీకరించవల్సినటువంటి సమయం ఆసన్నమైంది అని రెండు సంవత్సరాలుగా నేను మీకు చెబుతూ వస్తున్నాను. ఈ బాధ్యతను గుర్తించి వ్యక్తిగత జీవితాలలో మనం ఎలా జీవిస్తున్నా, ఎలాంటి అలవాట్లున్నా, ఎలాంటి స్నేహాలున్నా, ఎలాంటి బాధ్యతలున్నా వాటిని మార్చుకోవాల్సి నటువంటి అవసరం లేదు. ఒక విద్యార్థి ఇంజనీరింగ్ కాలేజిలో చేరాడు. తల్లి తండ్రులని మార్చుకోడు. స్నేహితులను మార్చుకోడు. అలవాట్లు మార్చుకోడు. కానీ కాలాన్ని ఉపయోగించుకునేటటువంటి విధానం మారుతుంది. దాన్ని అవగాహన చేసుకోండి. మీరేం మారిపోవఖ్ఖర్లేదు. మీ అలవాట్లు మార్చుకోవఖ్ఖర్లేదు. మీకున్నటువంటి సంబంధాలను మీరు మార్చుకోనఖ్ఖర్లేదు. మీకున్నటు వంటి బాధ్యతలను మీరు మార్చుకో వఖ్ఖర్లేదు. ఏం చెయ్యాలి?

--'కాలాన్ని సద్వినియోగం చెయ్యడం నేర్చుకోండి'--

కాలాన్ని సద్వినియోగం చెయ్యడం అంటే ఏంటో... మనం ఎంత మూర్ఖంగా చేస్తామో దాన్ని అవగాహన చేస్కోండి.

**ఈ ఆశ్రమం ఎందుకు పెట్టాను?**

ఆధ్యాత్మికత అంటే దేనికి ఇవ్వవలసినటువంటి సమయం దానికి ఇచ్చుట అన్నది మొదట మీకు అర్థం అవ్వాలి. వంటచేయడం కష్టం గనుక హోటల్ నుంచి క్యారియర్ తెచ్చుకుని భోంచేస్తాను అంటే బాగానే



ఉంటుంది. కాని మీకు ఆధ్యాత్మిక జగత్తులో రావాల్సినటువంటి ఫలితాలు ఖచ్చితంగా రావు. పిల్లలకు కావాల్సినవి. భార్యకి కావాల్సినవి. కుటుంబానికి కావాల్సినవి. బంధుత్వాలను బట్టి ఎవరెవరికి ఏదేది కావాలో అది ముందు సక్రమంగా అందచేయగలిగినటువంటి వాళ్ళు మాత్రమే ఆధ్యాత్మికతలో ప్రవేశించగలరు. మళ్ళీ మళ్ళీ ఇది గుర్తు చేసుకోండి. ఈ ఆశ్రమం పెట్టటానికి మొదటి ఉద్దేశ్యం అది. చాలా కూడని విషయాలు ఆధ్యాత్మిక జగత్తులో ప్రవేశించాయి. ఏంటి ఆధ్యాత్మికలో ప్రవేశించిన విషయాలు? మేం కష్టపడకుండా గురువు అన్నీ చేయాలని. చెయ్యడు. చేస్తాడు అని చెబితే మీరు పిచ్చి వాళ్ళలాగ నమ్మకండి. మరి సాయిబాబా చేశాడు గదా! అందరికీ చేశాడా? మీరు చదవండి ఆ చరిత్ర. అందరికీ ఏం చెయ్యలేదు ఆయన. ఆయనేం పిచ్చివాడా ఏంటి చెయ్యటానికి! తిట్టిన తిట్టు తిట్టకుండా అనేక సార్లు తిట్టాడు. అవంతా మనకి గుర్తుండవుగా. ఏ గురువూ కూడా మీరు చెయ్యవలసినటువంటి పనిని చెయ్యకుండా, గురువు మీద బాధ్యత వేసేసి అంతా ఆయనే చూసుకుంటాడు అనేటటువంటి విషవలయంలోంచి బయటపడాలి మీరు. మొదట మీరు గుర్తుంచుకోవల్సిందది. విద్యార్థులకైనా అదే వర్తిస్తుంది. తల్లితండ్రులకైనా అదే వర్తిస్తుంది. ఉద్యోగస్తులకైనా అదే వర్తిస్తుంది.

బుద్ధియుక్తో జహాతిహ ఉభే సుకృత దుష్కృతే ।
తస్మా ద్యోగాయ యుజ్యస్వ యోగః కర్మను కౌశలమ్॥(గీత 2 - 50)

అర్థం:- సమభావన కలిగిన పురుషుడు పుణ్యాపాపాలు రెండింటినీ ఈ లోకంలోనే వదిలేస్తున్నాడు. కనుక సమత్వ బుద్ధి అయిన నిష్కామ కర్మనే ఆచరించు. కౌశలంతో కర్మలు చేయడమే యోగమని తెలుసుకో.

పని చేత వచ్చిన వాడు చేస్తే వాడు పనిచేస్తున్నట్టు తెలీదు. ఆ అద్భుతమైనటువంటి విధానం అభివృద్ధి అవ్వాలి. చాలా మంది నా దగ్గరికి

# మత్స్యావతారం

**పృథ్వీగ్రహ చరిత్ర - రత్నగర్భ బాధ్యత:-**

ఆధ్యాత్మిక విద్యలో భారత దేశం ఈ పృధ్వీగ్రహ చరిత్రలో తన బాధ్యత స్వీకరించవల్సినటువంటి సమయం ఆసన్నమైంది అని రెండు సంవత్సరాలుగా నేను మీకు చెబుతూ వస్తున్నాను. ఈ బాధ్యతను గుర్తించి వ్యక్తిగత జీవితాలలో మనం ఎలా జీవిస్తున్నా, ఎలాంటి అలవాట్లున్నా, ఎలాంటి స్నేహాలున్నా, ఎలాంటి బాధ్యతలున్నా వాటిని మార్చుకోవాల్సి నటువంటి అవసరం లేదు. ఒక విద్యార్థి ఇంజనీరింగ్ కాలేజిలో చేరాడు. తల్లి తండ్రులని మార్చుకోడు. స్నేహితులను మార్చుకోడు. అలవాట్లు మార్చుకోడు. కానీ కాలాన్ని ఉపయోగించుకునేటటువంటి విధానం మారుతుంది. దాన్ని అవగాహన చేసుకోండి. మీరేం మారిపోవక్కర్లేదు. మీ అలవాట్లు మార్చుకోవక్కర్లేదు. మీకున్నటువంటి సంబంధాలను మీరు మార్చుకోనక్కర్లేదు. మీకున్నటు వంటి బాధ్యతలను మీరు మార్చుకో వక్కర్లేదు. ఏం చెయ్యాలి?

--'కాలాన్ని సద్వినియోగం చెయ్యడం నేర్చుకోండి'--

కాలాన్ని సద్వినియోగం చెయ్యడం అంటే ఏంటో... మనం ఎంత మూర్ఖంగా చేస్తామో దాన్ని అవగాహన చేస్కోండి.

**ఈ ఆశ్రమం ఎందుకు పెట్టాను?**

ఆధ్యాత్మికత అంటే దేనికి ఇవ్వవలసినటువంటి సమయం దానికి ఇచ్చుట అన్నది మొదట మీకు అర్థం అవ్వాలి. వంటచేయడం కష్టం గనుక హోటల్ నుంచి క్యారియర్ తెచ్చుకుని భోంచేస్తాను అంటే బాగానే



ఉంటుంది. కాని మీకు ఆధ్యాత్మిక జగత్తులో రావాల్సినటువంటి ఫలితాలు ఖచ్చితంగా రావు. పిల్లలకు కావాల్సినవి. భార్యకి కావాల్సినవి. కుటుంబానికి కావాల్సినవి. బంధుత్వాలను బట్టి ఎవరెవరికి ఏదేది కావాలో అది ముందు సక్రమంగా అందచేయగలిగినటువంటి వాళ్ళు మాత్రమే ఆధ్యాత్మికతలో ప్రవేశించగలరు. మళ్ళీ మళ్ళీ ఇది గుర్తు చేసుకోండి. ఈ ఆశ్రమం పెట్టటానికి మొదటి ఉద్దేశ్యం అది. చాలా కూడని విషయాలు ఆధ్యాత్మిక జగత్తులో ప్రవేశించాయి. ఏంటి ఆధ్యాత్మికలో ప్రవేశించిన విషయాలు? మేం కష్టపడకుండా గురువు అన్నీ చేయాలని. చెయ్యడు. చేస్తాడు అని చెబితే మీరు పిచ్చి వాళ్ళలాగ నమ్మకండి. మరి సాయిబాబా చేశాడు గదా! అందరికీ చేశాడా? మీరు చదవండి ఆ చరిత్ర. అందరికీ ఏం చెయ్యలేదు ఆయన. ఆయనేం పిచ్చివాడా ఏంటి చెయ్యటానికి! తిట్టిన తిట్టు తిట్టకుండా అనేక సార్లు తిట్టాడు. అవంతా మనకి గుర్తుండవుగా. ఏ గురువూ కూడా మీరు చెయ్యవలసినటువంటి పనిని చెయ్యకుండా, గురువు మీద బాధ్యత వేసేసి అంతా ఆయనే చూసుకుంటాడు అనేటటువంటి విషవలయంలోంచి బయటపడాలి మీరు. మొదట మీరు గుర్తుంచుకోవల్సిందది. విద్యార్థులకైనా అదే వర్తిస్తుంది. తల్లితండ్రులకైనా అదే వర్తిస్తుంది. ఉద్యోగస్తులకైనా అదే వర్తిస్తుంది.

బుద్ధియుక్తో జహాతిహ ఉభే సుకృత దుష్కృతే ।
తస్మా ద్యోగాయ యుజ్యస్వ యోగః కర్మసు కౌశలమ్॥(గీత 2 - 50)

అర్థం:- సమభావన కలిగిన పురుషుడు పుణ్యాపాపాలు రెండింటినీ ఈ లోకంలోనే వదిలేస్తున్నాడు. కనుక సమత్వ బుద్ధి అయిన నిష్కామ కర్మనే ఆచరించు. కౌశలంతో కర్మలు చేయడమే యోగమని తెలుసుకో.

పని చేత వచ్చిన వాడు చేస్తే వాడు పనిచేస్తున్నట్టు తెలీదు. ఆ అద్భుతమైనటువంటి విధానం అభివృద్ధి అవ్వాలి. చాలా మంది నా దగ్గరికి

వచ్చి అడుగుతుంటారు. మాష్టారు ధ్యానం కుదరటం లేదు, చదువు మీద మనసు లగ్నం కావడం లేదు, ఆశ్రమానికి వచ్చి ఉండి పోవాలి అనిపిస్తోంది అని. ఎంత మూర్ఖత్వమో అది. 'పారిపోవాలనిపిస్తోంది బాధ్యతల నుంచి' అని మీరొక్క మాట చెప్పేస్తే నాకు అర్థం అయిపోతుంది. ఇదంతా మీరు చెప్పాల్సిన పని లేదు. నా పనులన్నీ మీరు చేసి పెట్టేయండి మాష్టారు. గొప్పవాళ్లు మీరు అని మీముందంటాం, వెనకాతల మిమ్మల్ని తిడతాం. మళ్ళా వెనకాతల తిట్టే హక్కు మీదే. అదీ గురువులకి మనం ఇచ్చేటటువంటి బహుమానం. అర్థం చేసుకోండి ఏం చెపుతున్నానో.

### గురుదేవుల క్రాంతి :-

నవ్యమైనటువంటి ఆలోచనా విధానం కనుక మీరు నేర్చేసుకోగల్గితే, అందుకే గురుదేవులు అన్నారు 'విచార్ క్రాంతి అభియాన్' అని. మీ ఆలోచనా విధానంలో మార్పు రావాలని. ఆ మార్పు వస్తే మొట్టమొదట జరగాల్సింది ఏంటంటే మీ బాధ్యతలు ఇది వరకు కంటే ఎక్కువ సక్రమంగా నిర్వర్తించగల్గాలి. మహావీరుడు రాజకుమారుడు. బుద్ధుడి యొక్క సమకాలికుడు. జైన మతాన్ని స్థాపించిన వ్యక్తి గురించి మీకు చెపుతున్నాను. అతను రాజకుమారుడు. అతని అన్నకి పెళ్ళైంది. వదిన చాలా బాగా చూసుకునేది అతనిని. ఇతనికేమో సంసారం మీద విరక్తి కలిగింది. నేను వెళ్ళిపోతానంటాడు. వదినగారు వెళ్ళ వద్దంది. అంతే మహావీరుడు మరి రెండవసారి అడగలేదు నేను కుటుంబాన్ని వదిలేసి వెళ్ళిపోతానని. అలా మూడు, నాలుగు సంవత్సరాలు అయ్యాక వదినగారే స్వయంగా మహావీరుణ్ణి పిలిచి 'నీవు వెళ్ళిపో' అని చెప్పేసింది. ఎందుచేతనంటే 'అయిష్టమైనా సరే' ప్రతి పనిని ఎంతో శ్రద్ధగా, ఇష్టంగా చేస్తున్న తన మరిది - అతనికిష్టమైన పనులను ఇంకా ఎంత బాగా చేస్తాడో అని ఆమెకు అనిపించింది.



ఆలోచనా విధానంలో తేడా అర్థమవుతోందా మీకు, నేను చెపుతున్నది. మీకో పని చెయ్యడం ఇష్టం లేదనుకోండి, మీరు ఏం చేస్తారు? ఏదో పని పాడు చేసో, ఏదో పిచ్చిపని చేసో ఎలాగో అలాగ పని చెయ్యద్దురా అని అనిపించుకుంటాం. మహావీరుడు అలా చెయ్యలేదు. వాళ్ళ వదినకి తెలుసు అతనికిష్టం లేదు ఇక్కడుండడం అని. కాని ఎంత అద్భుతంగా చేసే వాడంటే పనులు, ఆవిడకే అనిపించింది. ఇష్టం లేని పనిని ఇంత బాగా చేస్తున్నప్పుడు. ఇష్టమైనటువంటి పనే కనుక ఇతను చేస్తే ఎంత ఎదిగి పోతాడో గదా అని. ఆ రోజు ఆ వదిన మహావీరుణ్ణి వదిలి ఉండకపోతే 'జైన ధర్మం' ప్రపంచంలో ఉండేది కాదు. కాని మహావీరుడులాంటి వ్యక్తి జైన ధర్మాన్ని ప్రపంచానికి అందివ్వగలడు. ఎప్పుడు?

### మీరు ఓ బుద్ధుడు అవ్వదలచుకుంటే...? :-

ఇష్టం లేని పనిని ఎంత బాగా చెయ్యగలిగాడంటే కుటుంబాన్ని అతను వదిలేసి వెళ్ళిపోవడం ఇష్టంలేనటువంటి కుటుంబ సభ్యులు. ఈ పనే నువ్వు ఇంత బాగా చేసినప్పుడు, ఇష్టమైన పనిని ఇంకెంత బాగా చేస్తాడో అన్న మానసిక స్థితి-- మీలో ఉంటే ఓ మహావీరుడు అవుతారు, ఓ బుద్ధుడు అవుతారు. అందుచేత మాకు చదువుల మీద ఇష్టం లేదు, దీని మీద ఇష్టం లేదు అని ఈ నటనలు మానేయ్యండి. ఇష్టం లేని వాళ్ళ ప్రవర్తనే వేరుగా ఉంటుంది. ఉదాహరణకు ఓ రమణ మహర్షి ఎవరినీ అడుగలేదు. బయటికి వచ్చేశాడు. ఓ చెట్టుక్రింద కూర్చున్నాడు. మరా చెట్టుని వదిలి వెళ్ళలేదు. ధృవుడు 5 ఏళ్ళ వాడు. వాళ్ళు వేరు. వాళ్ళతో మనని పోల్చుకోవద్దు. అందుచేత మనం బాధ్యతలను ఖచ్చితంగా విస్మరించము. మరి సెలవు పెట్టి రావచ్చా! రావచ్చు. సెలవు పెట్టి సినిమాకు వెళ్ళగా లేంది. ఈ పనికి రావటానికేం. రావచ్చు. తప్పేంలేదు. అర్థం

ఆకలేస్తోంది 'లక్ష్మీ' అన్నాడు ఒకరోజు సాయంత్రం ఆయన. బాబా అడిగాడు కదా బ్రహ్మాండంగా చేసి తీసుకొచ్చింది. ఎవరికి పెట్టాడు? చీమలకి. ఈగలకి పెట్టాడు. పెడితే ఈవిడగారేం చేసింది. బాధ పడిపోయింది. ఏమర్థమవుతోంది మనకి. ఎందుకీ గురుచరిత్రలు చదవడం. ఈ నవరాత్రులలో అది అవగాహన తెచ్చుకోండి. - సకల ప్రాణులలో ఉన్న ఆ చేతనత్వం అదే - అదీ తేడా. పూర్వకాలం గురువులు ఆఖరికి సాందీపుడు, విశ్వామిత్రుడు లాంటి గురువులు కూడా ఇంత స్పష్టంగా వాళ్ళ శిష్యులకిది చెప్పలేదు. రామకృష్ణ పరమహంస దగ్గర నుంచి మొదలైంది అది. ఏంటి మొదలైంది? కంప్యూటర్ యుగం ఆధ్యాత్మికతలో మొదలైంది. అది మొదలైంది కనుకే కంప్యూటర్ వచ్చింది.

## సమర్థ సద్గురు స్పర్శ ఎప్పుడైనా అడిగారా?

"బ్రహ్మాండంలో ఉన్నదే పిండాండంలో ఉన్నది" అనేటటువంటి సూత్రం మీకర్థం అయితే ఈ రహస్యాలు మీ కర్థం అవుతాయి. అందుచేత ఈ గురువుల యొక్క గొప్పతనాన్ని అర్థం చేసుకుని. ఆ గురువుల స్థాయిలోకి మీరు ఎదగాలి. మీ అబ్బాయి కంప్యూటర్ చదవాలి అనుకుంటారు తప్ప, మెకానికల్ ఇంజనీరింగ్‌లో సీటు వస్తే ఇష్టపడరు. కాని నా చిన్నప్పుడు మెకానికల్ ఇంజనీరింగ్‌లో సీటొస్తే గొప్ప. ఇప్పుడు? మెకానికల్ ఆ! కంప్యూటర్‌లో రాలేదా ర్యాంక్ అంటారు. ఎందులో సీటు రావాలి ఇప్పుడు? ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీలో రావాలి. కాని అంతకంటే అద్భుతమైనటువంటి - సర్వవ్యాపకత్వాన్ని, సర్వ సమర్థతను, సర్వజ్ఞత్వాన్ని- అందచేయగలిగే టటువంటి గురువు దగ్గరికి వెళ్ళి మీరేం అడుగుతారు. సర్వవ్యాపకత్వానికి చెందిన ఒక్క కోరికైనా మీరు ఎప్పుడైనా కోరారా! సాయి చరిత్ర చదివాను 'నాకు ఇది కావాలి' అంటారు మీరు. సాయిలాంటి



గురువుని పెట్టుకుని, రామకృష్ణపరమహంస లాంటి గురువుని పెట్టుకుని. అరవిందోలాంటి గురువుని పెట్టుకుని. సి.వి.వి.లాంటి గురువుని పెట్టుకుని ఏమంటున్నాం - నాకు రోగం తగ్గించు అని. తగ్గిపోవచ్చు. దీపం వెలిగిస్తే అందరికీ వెలుతురొస్తుందా, మీ ఒక్కరికే వస్తుందా వెలుతురు. మీ ఒక్కరికే వెలుతురు వచ్చేటట్టు పెట్టుకోగలరా అసలు. ఈ ట్యూబ్‌లైట్ ఉంది. దీని కాంతి నీకొక్కడికే రమ్మంటే వస్తుందా! రాదు. అందుచేత సార్వజనీనమైనటు వంటి కోరిక ఒక్కటైనా మీ మనసులో ఆవిర్భవిస్తోందా? ఒక్కటి. తిట్టకండి మాష్టారు ఇలా మమ్మల్ని. మేం కోరుకుంటున్నాం. ఇతరుల కోసం ఎప్పుడైనా ప్రార్థనలు చేశారా? నెత్తురు కక్కుకుని చనిపోయారు గురువులందరూ. రామకృష్ణ పరమహంస నెత్తురు కక్కుకుని చనిపోయాడు. సాయిబాబా నెత్తురు కక్కుకుని చనిపోయాడు. వాళ్ళు ఎవరి కోసం చనిపోయారు? మన కోసం. శ్యామా ఒక్కడి కోసమే కాదు. గురువులు చేసేది సార్వజనీనమైనటువంటి పనులు. మన కోరికల్లో సర్వవ్యాపకత్వం లేందే వాళ్ళేం చేస్తారు? అందుచేత రెండవ విషయం ఏంటి!

## విందుభోజన విశేషం :-

బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తూ.మీ ఆలోచనా సరళిని విస్తరింప చేయడం. దానివల్ల మీకు తెలిసో, తెలియకో మీ జీవిత విధానం అలా మారిపోతోంది. ఫ్లాట్ సిస్టమ్ వచ్చింది. మీకిష్టం ఉన్నా లేకపోయినా కల్సి జీవించాల్సిందే. ఇష్టం ఉన్నా లేకపోయినా ఇంట్లో ఫలహారం పెట్టరు కనుక, మీకు ఆకలి వేస్తే ఎక్కడికి పోయి తినాలి! హోటల్‌కి పోయి తినాల్సిందే. ఇవంతా సామూహిక జీవిత లక్షణాలు. కలిసి తినండి మొర్రో అని నేను మొత్తుకుంటే వినరు. కాని ఏ విదేశాంగ మంత్రయినా, ఎంత గొప్ప ప్రెసిడెంట్ అయినా, ఎక్కడికి వెళ్ళినా దేనితో అంతమవుతుంది.

విందుభోజనంతో అంతమవుతుంది ఎందుకు? ఎందుకు విందు భోజనాలు? తిండి లేదా వాళ్ళకి. వాజ్‌పాయ్‌కి తిండి దొరుకుతుందిగా. క్లింటన్ గారెందుకు ఆ విందుభోజనాలు పెట్టడం. అసలు మీకు బుర్రలు పనిచెయ్యవు. కలిసి తినండి మొర్రో అని నేనంటే - మేం తినం ఎవరో ఒకళ్ళు మా దగ్గిరకొచ్చి బ్రతిమాలుకోవాలి అంటారు. అంటే మీరంత గొప్ప వాళ్ళన్న మాట. బ్రతిమాలుకుంటేనే తప్ప మేం తినం మాష్టారు - ఖర్మ అది. ఇళ్ళల్లో కూడా అంతే. చదివేస్తూ ఉంటారు. ఎప్పుడు? భోజనాలకి 2 నిముషాల ముందు పుస్తకం తీస్తారు చదవటానికి. కలిసి తినటం భోజన సమయంలో అలవాటు చేసుకోండి. సార్వజనీనత, సామూహికత - కలౌ సంఘేశక్తిః - కలి యుగంలో కలిసి ఉంటేనే ఫలితాలు వస్తాయి మీకు. ఒక్కడిగా ఉంటే ఫలితం రావడం లేదు. మీకు కనిపించడం లేదా అది? ఏ పని జరగాలన్నా ఓ అసోసియేషన్ ఉండాలి. అసోసియేషన్ లేకపోతే కనీసం కాయితం ముక్క మీదైనా అసోసియేషన్ ఉండాలి కదా!

**ఒంటరి భోజనం వల్ల వంకర టింకర జీవితం :-**

మరి కుటుంబ సభ్యులందరూ కలసి మెలసి ఒకే లాగ జీవించ గలిగేటటువంటి విధానాన్ని ఎందుకు అభివృద్ధి చేసుకోలేకపోతున్నారు. అది అభివృద్ధి చేసుకోలేనంత వరకు ఏ గురువూ మీకు సహాయపడలేడు. మీకు నచ్చినా నచ్చకపోయినా నియమాలు ఇవే. కనీసం ఆశ్రమంలో అయినా అది పాటించండి. ఇళ్ళల్లో కూడా పాటిస్తే చాలా మంచిది. కలసి భోం చేసేటటువంటి కుటుంబంలో దారిద్ర్యం ఉండటం నేను చూడలేదు. దారిద్ర్యానికి కారణం ఒంటరిగా తినటమే. కలసి తినటం వీలు పడదు మాష్టారు. ఖచ్చితంగా వీలు పడుతుంది. రాత్రి 1-00కి అందరూ కలసి తినండి. ప్రొద్దున్న 5-00కి అందరూ కలసి తినండి.



అప్పుడు వీలు పడుతుంది కదా. కలసి తినాలి అని అనుకోవాలే తప్ప ఎందుకు వీలుపడదు. ఇప్పుడున్నటువంటి బ్యాంక్ సమయాలు, కార్యాలయం (ఆఫీస్) సమయాలు చాలా సులభం కలసి తినటానికి.

**పచ్చి కూరలు - భారతీయ విజ్ఞానం - నియమాలు :-**

అంచేత ఆ సామూహిక జీవనం రావాలి. ఈ సామూహిక జీవిత విధానంతో పాటు ఇంకోటి ఏం చెపుతున్నాను. సాధ్యమైనంత వరకు మీ ఆహారంలో పచ్చి కూరల యొక్క ఉపయోగం ఉండాలి. సూర్యకిరణ విజ్ఞానం మీ బుర్రలకి ఎక్కాలి అంటే, గురువుల యొక్క చేతనత్వం మీ బుర్రలకి ఎక్కాలి అంటే ఆహారం మారాలి. నేను ఈ పిచ్చి ఆహారమే తింటాను, నాకు సూర్యకిరణ విజ్ఞానం అర్థం అవ్వాలి అంటే అర్థం కాదు. మీకు అర్థం కాదది. ఆహారంలో మార్పు రావల్సిందే. 50 - 50. ఇళ్ళలోనూ చేస్కోండి. ఇక్కడా చేస్కోండి. చేసుకుంటేనే ఈ గురువుల యొక్క అనుగ్రహం మీకు అభిస్తుంది. లేకపోతే గురువుల యొక్క అనుగ్రహం మీకు లభించదు. కొన్ని నియమాలున్నాయి. ఆ నియమాలు పాటించ కుండా ఉంటే ఎలా? చాలా తెలివైన వాడొక వైద్యుడి దగ్గరి కెళ్ళి 'నాకు రక్త పోటండి! కోపం వచ్చేస్తోంది - అందర్నీ తిట్టేస్తున్నాను. కానీ ఏం చెయ్యను. అది నా తప్పు కాదండీ - రక్త పోటుదే తప్పంతాను' అని చెప్పుకొస్తాడు. అయితే వైద్యుడు ఒక చిన్న మెలిక పెట్టాడు. ఉప్పు మానెయ్ బాబూ అంతా సర్దుకుంటుందది అంటాడు. ఖచ్చితంగానే చెప్పాడు వైద్యుడు - వీడేదో సడలింపు అడగబోయాడు. తప్పదు నువ్వు ఉప్పు మానెయ్యాల్సిందే అన్నాడు. కానీ వీడింకా వెంటపడతాడు కాస్తంత వేసుకోనా? అని. సరే ఏమంటాడు తిను అన్నాడు వాడి సొమ్మేం పోయింది. రోగం నీకా. వాడికా. వాడెంత ఉప్పు అన్నాడు. (వైద్యుడు) ఇంటి కొచ్చి ఏం చేస్తాడు తెల్సుగా?

అలాగే గురువులు కూడా నియమాలు పెట్టిన తర్వాత మీరు నియమాలు పాటించకపోతే మీ ఖర్మ. పట్టించుకోరు. వైద్యుడి దగ్గరికి వెళ్ళారు మీరు. ఉప్పు మానెయ్యి అన్నాడు. ఉప్పు మానలేదు. ఏం చేస్తాడు వైద్యుడు. మళ్ళా వెళితే ఉప్పు మానావా అని అడగడు ఇంకో మందిస్తాడు. అంతేకదా!

నియమం ఒకటి పెట్టిన తర్వాత ఆ నియమంలో సడలింపు అడిగేటటువంటి దౌర్భాగ్యమైనటువంటి జాతి భారతీయుల దొక్కటే - ఏదో ఒక సడలింపు అడుగుతారు వాళ్ళు. ఖచ్చితంగా గురువు ఇచ్చేస్తాడు. గురువు సొమ్మేం పోయింది. మీ ఇష్టం..... అసలు మేం రాం మాష్టారు. అసలు మీరొస్తేనే కదా నాకు ఈ తలనొప్పి. మీరు రాలేదనుకోండి నాకెంత ఆనందమో తెలుసా? హాయిగా టి.వి. చూస్తూ కూర్చుంటా. అంచేత చెప్పిన నియమాలకు ఎట్టి పరిస్థితులలోనూ దయచేసి సడలింపు అడగకండి. అడిగితే తీసేసుకొండి. మళ్ళా నన్ను అడగఖర్లేదు మీరు. తీసుకోండి సడలింపు.

**పూజ - ఆహారం - ఆలోచన :-**

కాని ఇక్కడి వరకు వచ్చాక కూడా, ఈ వాతావరణంలో ఉండి కూడా సడలింపు అడిగారు అంటే ఇంక మీకు గురువు అనుగ్రహం ఎక్కడ నుంచి వస్తుంది. రాదు. ఇంటి దగ్గర కూడా ఇంత సీరియస్‌గా ఉండండి మొర్రో అని నేనంటే, ఇక్కడే సీరియస్‌నెస్ లేకపోతే ఏం చేస్తాం. నేను చెప్పింది గుర్తుంది కదా. మొదటిది బాధ్యత. ఇక్కడి బాధ్యతలు కూడా సక్రమంగా నిర్వర్తించండి. ఇప్పుడు సహస్రనామావళి చెయ్యమని చెప్పాను నేను. వీలైతే సహస్రనామాలు - ఓం - నమః - అనుకుంటాంగా. దాంతో చెయ్యండి. రేపటి నుంచీ వీలైతే పువ్వులతో చెయ్యండి. ఇవాళింకా మొదటి



రోజు కదా నేనూ మీకు చెప్పలేదు ఏం చెయ్యాలో. శ్లోకాలు చదవకండి. 1000 నామాలు. ఈ నామాలు చేస్తున్నప్పుడు, ఈ సహస్రనామ స్తోత్రాలు మీరు చేస్తున్నప్పుడు, ఈ నవరాత్రుళ్ళలో చాలా అద్భుతమైనటువంటి మార్పులు మీలో రావచ్చు - ఆహార నియమాన్ని పాటిస్తే - ఏం చెప్పాను ఆహార నియమాన్ని గురించి. ప్రొద్దున ఫలాహారం మొత్తం పచ్చికూరలే. మధ్యాహ్నం, రాత్రి భోజనంలో సగం పచ్చికూరలు - సగం వండిన ఆహారం తీసుకోండి. కొంత మంది నా దగ్గరకొచ్చి చెపుతారు. నేను టిఫిన్ చేశాను మాష్టారు అని. ఏం తీసుకున్నారుట అంటే, ఓ చిన్న దోసకాయ ముక్క తిన్నాను అంటాడు. అది టిఫెనా? టిఫిన్ టిఫిన్‌లాగా తినండి. పూర్తిగా తినండి. కడుపు నిండా తినండి. కుదరటం లేదు మాష్టారు. అదే కదా సంఘౌ శక్తిః అంటే. నేర్చుకోండది. మీరందరూ కలసి చేసుకోండి. సామూహికత లేనటువంటి వ్యక్తులకి - దుర్గావతరణ - అంతరార్థం తెలీదు.

**భారతీయుల పండుగల శోభ :-**

దుర్గావతరణ ఎలా జరిగింది? దేవతలందరూ రాక్షసుల చేతిలో ఓడిపోయారు. కథ తెల్సు కదా. అప్పుడు దుర్గా దేవి ఎలా ఆవిర్భవించింది? అన్ని దేవతా శక్తులు వాటి వాటి అంశ కలిపాయి. అంచేత దుర్గా శక్తి అంటే ఎవరు? దేవతా శక్తుల యొక్క సముదాయం. పనులు జరుగుతూన్నప్పుడు ఏ పనైనా కలిసి చేస్తే అది గురువులకి చాలా ఇష్టం. కాదండి మేం మా ఇంటి దగ్గర చేసుకున్నాక ఇక్కడి కొస్తాం. మరి ఎప్పుడు మీరా బుద్ధి నుంచి బయట పడతారో నేను చెప్పలేను. ఆ బుద్ధి ఎప్పుడు సక్రమం అవుతుంది? సామూహికత లేకపోతే ఏమీ రాదు. 5000 సంవత్సరాల బట్టీ ఇంటి దగ్గర చేసుకుంటూనే ఉన్నాం మనం. సామూహికంగా చేసుకోవటం నేర్చుకోండి. భారతీయ పండుగలన్నీ కూడా

సామూహికమైనటువంటి పండుగలు. వ్యక్తిగతంగా చేసుకోకూడదు. కాని వ్యక్తిగతంగా చేసుకునేటటువంటి మూర్ఖత్వం వచ్చేసింది. పని చెయ్యటం మానేశాం. ఒక్కడి కోసం వెబ్‌సైట్ ఉండదు కదా. వెబ్‌సైట్ ఎంత మంది కోసం! అందరి కోసం. ఆ సూత్రం అర్థం చేసుకోండి. మీ ఒక్కరి కోసం దుర్గావతరణ జరగదు. అందరి కోసం దిగితే అందులో నువ్వు కూడా ఉంటావు కనుక నీకు లాభం ఉంటుంది. సామూహికత యొక్క ప్రాముఖ్యతని అర్థం చేసుకోండి. కలసి తినటం అర్థం చేసుకోండి. శుభ్రంగా ఉండటం అర్థం చేసుకోండి.

**దశావతార ప్రక్రియ మీలో దింపుతాను :-**

ఇవి ఎప్పటి వరకూ మీరు చెయ్యలేరో మీకు మిగతా స్థితుల గురించి నేను చెప్పలేను. వచ్చిన గొడవది. కాని ఇది మీరు ఇన్నేళ్ళ బట్టి చెపుతున్న దాన్ని అవగాహన చేసుకొని దింపేసుకోగలిగితే ఈ 9 రోజులలో -'దశావతార ప్రక్రియ' - మొత్తం మీ శరీరంలో జరిగిపోయేటట్టు చేసే బాధ్యత నాది. మీరు హోమ్‌వర్క్ చేసుకుంటే. ఏమిటా హోమ్‌వర్క్. మొట్ట మొదట ఈ నవరాత్రుళ్ళలో ఇవాళ మీలో-మత్స్యావతారం-జరిగి పోయింది. మత్స్యావతారం మిలో ఎలా జరుగుతుంది? మత్స్యం అంటే తెలుసు కదా 'చేప' -మత్స్యావతరణ జరగాలి మీలో. ఇది అర్థం అవటానికి ముందు ఒక విషయం తెలుసుకోండి. మి శరీరంలోని భాగాలను గురించి చెపుతున్నాం తప్ప బాహ్యజగత్తులో ఉన్న దాని గురించి మాట్లాడటం లేదు-ఇక్కడ నుంచి ఎప్పుడు మాట్లాడినా. అంచేత మత్స్యావ తారం ఎక్కడ జరగాలి? -మీలో జరగాలి - అంచేత బయట ఉన్నటువంటి చేప మికేమి చెయ్యలేదు. అంచేత ఈ మత్స్యావతార ప్రక్రియకి కావల్సినటు వంటి ఈ మొదటి భాగం ఏమిటంటే ఓ చిన్న చేప, ముందు ఓ మహర్షి



యొక్క కమండలంలోకి వస్తుంది. తర్వాత రాజు గారి ప్రాసాదంలో ఉన్నటువంటి చెరువులోకి వెడుతుంది. కథ తెల్సు కదా.

ప్రళయం అయిపోయిన తర్వాత సప్త ఋషులనీ ఎవరు ఉద్ధరిస్తారు. చెప్పానుగా. 7 గురు ఋషులనీ కూడా రక్షిస్తుంది మత్స్యావతారం. అది మీ శరీరంలో ఇవాళ రాత్రికి జరగాలి. చిన్నగా ఉండేటటువంటి ఆ మత్స్యం, మీలో ఉన్నటువంటి 7 చక్రాలను పోషించగలగాలి. ఏంటా చిన్న గణము? - ఏంటా పోషించేటటువంటి శక్తి? టూకీగా చెపుతాను ఇవాళ వివరంగా చెప్పను. రేపటి నుంచి ఈ తరగతులలో ఈ 'అవతార ప్రకటీకరణ' యొక్క విధి విధానాలు చెపుతాను. కాని చెప్పాను కదా, కొంచెం ఇట్లా ఉండండి మాష్టారు అన్నారనుకొండి. నేను చెయ్యగలిగేదేం లేదు. ఉదాహరణ అర్థం అయ్యింది కదా. **నడలింపులు మాత్రం అడక్కండింక. ఇంకొటి సామూహికత మరువకండి. కలసి పని చెయ్యటం నేర్చుకోండి. ఇంకోటి ఏం చెప్పాను? బాధ్యతలు కనుక ఉంటే బాధ్యతలు వదిలి ఇక్కడ కూర్చుంటే ఒప్పుకోను.** మరి బాధ్యతలో - అవీ చెయ్యాలి. ఇవీ వినాలి. రెండింటికి సమయాన్ని సర్దుబాటు చేసుకోండి. సినిమాకి సమయానికి వెళ్ళటం లేదా పనులన్నీ సర్దుకొని. సర్దుకోండి అలాగే ఇదీను. ఏంటా మత్స్యావతారం. రేపు ఎప్పుడైనా వీలైతే వి.సి.ఆర్. అదీ ఉంటే నేను బొమ్మలు కూడా చూపించగలుగుతానేమో. ఇదంతా మీ యొక్క ప్రతిక్రియ మిదుంటుంది. ఎందుకంటే మీరు ఆ వనరులన్నీ సమికరించుకోగలిగితే స్విచ్ నొక్కె ఘనకార్యం నెను చేస్తా.

**న్యూరోట్రాన్స్‌మిటర్స్**

న్యూరోట్రాన్స్‌మిటర్స్ అని మన శరీరంలో ఉంటాయి.

మామూలుగా వినేయండి అది. తర్వాత తర్వాత ఈ తొమ్మిది రోజులలో మీకు అర్థం అవుతాయి. న్యూరోట్రాన్స్‌మీటర్స్ అంటే పేరు పెద్దగా చెపుతున్నాం కాని. వేడిగా ఉన్న వస్తువుని ముట్టుకుంటే చల్లగా ఉంటుంది అని నేను అన్నాను అనుకోండి ఏమంటారు మీరు? తప్పు చెప్పారు మాష్టారు అంటారు. వేడిగా ఉన్న వస్తువు ఎలా ఉంటుంది? వేడిగా ఉంటుంది. ఎలా తెల్సు మీకు? న్యూరోట్రాన్స్‌మీటర్స్ వల్ల తెలుస్తుంది. అర్థం అయింది కదా న్యూరోట్రాన్స్‌మీటర్స్ అంటే ఏంటో. మన శరీరంలో అనుభూతుల్ని పంచే కొన్ని చిన్న చిన్న కణాలు ఉంటాయి. చాలా చిన్న కణాలుంటాయి. వీలయితే ఈ 2,3 రోజుల్లో ఆ బొమ్మలు చూపిస్తా నేను మీకు. అచ్చు చేప ఆకృతిలోనే ఉంటాయి అవి. అచ్చు చేపలాగే ఉంటాయి అవి. సముద్రంలో చేప ఎలా ఈదుతూ ఉంటుందో, నదులలో చేప ఎలా ఈదుతూ ఉంటుందో, సరస్సులలో చేప ఎలా ఈదుతూ ఉంటుందో, కమండలం యొక్క జలాలలో చేప ఎలా ఈదుతూ ఉంటుందో అదే విధంగా మన యొక్క శరీరంలో ఉన్నటువంటి రక్తనాళాలలో, మన శరీరంలో విభిన్న ద్రవ పదార్థాలలో ఇవి అలాగే ఉంటాయి. విభిన్న ద్రవ పదార్థాలంటే చెప్పాను కదా సెల్స్ మధ్యన కూడా. చిన్న కణాల మధ్య కూడా చాలా ద్రవ పదార్థం ఉంటుంది. మన శరీరంలో నెత్తురే కాదు. మన శరీరంలో నూటికి 75% నీరే. ఆ నీటిలో మన మస్తిష్కంలోకి....... ఇప్పుడు నేను చూస్తున్నాను కదా ఇది. అది పచ్చరంగులో ఉంది. అది ఎర్ర రంగులో ఉంది. అది నీలం రంగులో ఉంది అని దేని బట్టి తెలుస్తోంది నాకు. న్యూరోట్రాన్స్‌మీటర్స్ వల్ల తెలుస్తోంది. న్యూరోట్రాన్స్‌మీటర్స్ అంటే అర్థం అయ్యింది కదా.

**ఇష్టం లేదు:-**

మన పంచేంద్రియాలు. ప్రస్తుతం వాటి ఇష్టం వచ్చినట్లు అవి



పని చేస్తున్నాయి. మన ఇష్టం వచ్చినట్లు అవి పనిచేయడం లేదు. ఏంటా పంచేంద్రియాలు? అంటే మూలాధారం - ముక్కు, స్వాధిష్ఠానం - రుచి, మణిపూరకం - కన్ను, అనాహతం - స్పర్శ, విశుద్ధి - నోరు. ఇవి ఐదు మనకున్నాయి. అయితే ఇవేవి మనం చెప్పినట్టు వినవు. ఎందుకు వినవంటే **మనకు ఇష్టం లేదు కనుక**. ముందు దీన్ని బాగా బుర్రకెక్కించుకోండి. ఎవర్నీ ఆశీర్వాదాలు అడక్కండి. నేను చదువుకోలేక పోతున్నా మాష్టారు, చదివింది గుర్తుండడం లేదు మాష్టారు, నా పిల్లలు నా మాట వినడం లేదు మాష్టారు ఇవంతా నాన్సెన్స్. మీకు వాళ్ళు మీ మాట వినడం ఇష్టం లేదు. అంతే.

అదేంటి మాష్టారు అలా అంటారు? మీరే ఆలోచించుకోండి ఒక్కసారి జాగ్రత్తగా ఏం చెప్పానో. మీ యొక్క ఏ ఇంద్రియము మీ మాట ఎందుకు వినడం లేదు అంటే మీకు అవి మీ మాట వినడం మీకు ఇష్టం లేదు కనుక. కొంచెం ఆలోచించుకోండి. దాని మీద చర్చించుకోండి. సమయాన్ని వృథా చేసుకోకుండా, మిగతా మాటలు మాట్లాడుకోకుండా ఈ విషయాన్ని మాత్రమే చర్చించుకోండి.

మీ ఇంద్రియాలు మీ మాట వినకపోవడానికి కారణం ఎవరు - మీరే. అంచేత అవి మీ మాట వినాలంటే మిమ్మల్ని మీరే సవరించుకోవాలి. కాని సవరించుకుంటే ఏమౌతుంది?

**మూలాధారంలోని ఆ చేపను పసిగట్టండి:-**

న్యూరో ట్రాన్స్‌మీటర్స్ గురించి చెపుతున్నాను గదా నేను. న్యూరో ట్రాన్స్‌మీటర్స్ అంటే అసలు ఏంటి? ముక్కుకు వాసన తెచ్చేటటువంటి న్యూరాన్ కణాలు. అవొక రకమైన చేపలు. రుచిని పట్టగలిగేటటువంటి

చేపలు. ఉదాహరణ అర్థమైంది కదా! ఇవి మీ శరీరంలో ఎలా ఉన్నాయో ప్రక్క వాడి శరీరంలో కూడా అలాగే ఉంటాయి.

నేనెప్పుడూ ఒక ఉదాహరణ ఇస్తుంటాను గుర్తుందా? ఓ కార్డియాలజిస్ట్ ఉంటే - గుండె ఎలా పనిచేస్తుందో తెలుసుకుంటాడు. కార్డియాలజిస్ట్ అంటే హృద్రోగ నిపుణుడు. అతనేం చేయగలుగుతాడు? ఒక గుండె ఎలా ఉంటుందో, అది ఎలా పనిచేస్తుందో తెలుసుకుంటే, ప్రపంచంలోని అందరి గుండెల పనితీరు అర్థమౌతుంది. గబుక్కున ఎవరో ఒక అమెరికన్ వచ్చాడనుకోండి, నాకు భారతీయ గుండె మాత్రమే తెలుసయ్యా, అమెరికన్ గుండె విషయం తెలియదయ్యా అని ఏ కార్డియాలజిస్టూ అనడు.

అలాగే ఇక్కడ కూడా మీలో ఉండే ఆ చిన్న చేపను, మూలాధారం దగ్గర ఉన్నటువంటి వాసన పసిగట్టగలిగే చేపను మీరు పట్టుకోగలిగితే ప్రపంచంలో ఉన్నటువంటి సర్వ వాసనల మీద మీకు అధికారం వస్తుంది అన్న విషయం మీకెందుకు అర్థమవడం లేదు? గుండె విషయం అయితే ఒప్పేసుకుంటారు మీరు. ఒకరి హృదయం గురించి తెలిస్తే మీరు అందరి హృదయాలను ఆపరేట్ చేయవచ్చు కదా. అలా ఒకే రకంగా గుండెలు లేకపోతే ఎలా వైద్యం చేయగలుగుతాడు! అందరి గుండెలు వేర్వేరుగా ఉంటే డాక్టర్ గందరగోళం పడిపోతాడు కదా. అందుచేత ఒక చిన్న చేప మీకు తెలిస్తే మెల్లిమెల్లిగా ఆ చేప యొక్క విశాలత్వం మీకు అర్థమైపోతుంది. అదే మత్స్యావతార ప్రక్రియ.

**అహంకార - మమకారాల వివరణ :-**

కాని మత్స్యావతార ప్రక్రియ మీకర్థం కావాలంటే అహంకార -



మమకారాలు పోవాలి. దానినే శిరిడీ సాయి శ్రద్ధ, సబూరీ అన్నాడు. అది రావాలి మీకు. ఎందుకాయన ఆ మాట అన్నాడు? అందుకే మీకు గురువుల తత్త్వం అర్థం కావడం లేదు.

శిరిడీ సాయి దగ్గరకు వెళ్ళి కూడా మీరు ఈ పంచేంద్రియాల మీద అవగాహన పెంచుకోలేకపోతే, ఇంగ్లీష్ లెక్చరర్ దగ్గరకెళ్ళి తెలుగు చెప్పమన్నట్లు ఉంటుంది. అలాంటి పిచ్చి పనే ఇక్కడా చేస్తున్నాం. సాయి లాంటి మహా వ్యక్తి దగ్గరకెళ్ళి నాకు ఉద్యోగం ఇస్తావా, నాకు అదిస్తావా, ఇదిస్తావా అని అడుగుతాం.

అసలాయన ఏం ఇస్తానంటున్నాడో మీకు అర్థమయిందా? పంచ తత్త్వాల మీద ఆధిపత్యం ఇచ్చేస్తానంటున్నాడు. దానిని ఆయన చేసి చూపించాడు.

సాధారణంగా బాబాతో పాటు కొంత మంది వ్యక్తులు భోజనానికి కూర్చునేవాళ్ళు. వాళ్ళే ఎందుకు కూర్చోవాలి, మేమెందుకు కూర్చోకూడదు. మాకా సమానత్వం లేదా? అనే కొంతమంది ఒకరోజు ఆయనతో పాటు భోజనానికి కూర్చున్నారు. కాని ఏం జరిగిందప్పుడు? పెద్ద శబ్దంతో మసీదు కప్పు కూలబోయింది. అందరూ భయంతో బయటకు పరుగు తీస్తుంటే, బాబా కప్పుకేసి చూసి 'ఆగు' అన్నాడు. అంతే భవనం కూలకుండా మధ్యలో అలాగే ఆగిపోయింది. కాని ప్రతిరోజూ ఆయన ప్రక్కన కూర్చునే వాళ్ళు మాత్రం దూరంగా కూర్చున్నా లేవలేదు. ఈయన ప్రక్కనే కూర్చుంటాం అన్నవాళ్ళు ఏం చేశారు? బాబాని వదిలేసి బయటికి పారిపోయారు. కనీసం బాబానైనా ఎత్తుకుని బయటికి తీసుకు వచ్చి ఉంటే నేను ఆనందించి ఉండేవాడిని. కాని పారిపోయారు. అందరి భోజనాలై బయటకు వచ్చిన

తర్వాత 'ఇప్పుడు నీ పని కాని' అన్నాడు బాబా కప్పుకేసి చూస్తూ. వెంటనే అది కూలిపోయింది. ఎందుకు ఇదంతా చెప్పేది? మీకు తెలియదు. గురువులని ఏమి అడగాలో, అందుకే చెప్తున్నా. ఇదంతా మిమ్మల్ని ఒక చోటికే చేరుస్తుంది. భిన్నభిన్న సాంప్రదాయాలు కావు ఇవి. ఇక్కడ పెట్టినటువంటి ప్రతిదీ కూడా ఒకే గురు చేతనత్వం. ఏకైక అఖండ గురు చేతనత్వం యొక్క ఉదాహరణలు. అందుచేత వేంకటేశ్వర స్వామి వేరు, శిరిడీ సాయి వేరు కాదు. ఆ ఏకత్వాన్ని మీకు చెప్పటానికే ఆ విగ్రహాలను ఇక్కడ ప్రతిష్ట చేయడం జరిగింది. అందుచేత ఇక్కడ జరిగేటటువంటి పూజలు ప్రపంచంలో ఎక్కడా జరగవు. ఆఖరికి తిరుపతిలో కూడా జరుగవు. శిరిడీలో కూడా జరుగవు. ఇది చాలా ఖచ్చితంగా చెపుతున్నాను. కాని మీరు అది నేర్చుకోగలరా లేదా అన్నది నా చేతిలో లేదు.

ఇవాళ మత్స్యావతారం గురించి చెపుతున్నాను గదా! రేపు ముప్పయ్యో తారీఖో. ఒకటో తారీఖో శిరిడీ సాయి విగ్రహం రావచ్చు. (పబ్లిషర్ : 3-10- 2000 నాడు పాలరాతి 5 1/2 అడుగుల సాయి విగ్రహం జయపూర్ నుంచి వచ్చింది) వచ్చినప్పుడు ఈ సాయి చరిత్ర పారాయణా కార్యక్రమం అఖండంగా జరగాలనేది నా కోరిక. ఈ పారాయణ ఆగకూడదు ఈ గుడి ఉన్నంతవరకు. సాయి ఇక్కడ ఉన్నంత వరకు. ఆ పారాయణ అలా నిరంతరం జరిగిపోతూ ఉంటే ఆ చేతనత్వం వికశిస్తుంది. మాకిబ్బంది అవుతుంది మాష్టారూ అనటానికి వీల్లేదు. పాఠాలు నేర్చుకోక తప్పదు. సవ్యంగా నేర్చుకుంటారా, ఆయన చేతిలో మొట్టికాయలు వేయించుకుని నేర్చుకుంటారా అనేది మీ ఇష్టం. నేను వెయ్యను. ఎందుకంటే అలా మొట్టికాయలు వేసే అలవాటు నాకు లేదు. కాని బాబాకి మొట్టికాయ వేసే అలవాటు బాగా ఉంది. బొప్పి కట్టాక మాత్రం



ముందు అడిగితే ఇస్తాను నేను. ఇదంతా ఎందుకు చెబుతున్నానంటే మొట్టికాయలు వేసేవాడు ఆయనే కాదు, వేంకటేశ్వర స్వామి కూడా వేస్తాడు. అంతకంటే బాగా అగ్నిదేవుడూ వేస్తాడు. (పబ్లిషర్ : - ఆశ్రమంలో నైరుతి దిక్కులో శిరిడీ సాయి విగ్రహం, దక్షణ భాగంలో వేంకటేశ్వర స్వామి విగ్రహం ప్రతిష్టించారు. ఆగ్నేయంలో ధుని ఉంది. అందుచేత మాష్టారు ఆ మూడు విషయాలు చెప్పారు.)

కాని ఈ మత్స్యావతార ప్రక్రియ కనుక మీరు నేర్చుకుంటే, మీకు ఏం పోవాలని చెప్పాను? అహంకార - మమకారాలు పోవాలని చెప్పాను. ఏంటి అహంకారం? నేను చేశాను, నేను పారాయణ చేశాను మాష్టారూ. రాత్రల్లా మేలుకుని పారాయణ చేశాను మాష్టారు. అంతే ఇక రెండో రోజు చేయరు. అదేమంటే నిన్న రాత్రంతా మెలకువగా ఉన్నాను కదా మాష్టారూ. ఇవాళ నిద్రొచ్చేసింది. మళ్ళా అక్కడ సడలింపులు. అదే అహంకారమంటే. ఆయన చెయ్యనిస్తే నువ్వు చేయగలవు అన్నది గుర్తుంచుకో. బాబా చెయ్యనివ్వక పోతే మీరు చెయ్యలేరు ఈ పని. మీకు చాలా చాలా అనుభూతులు వస్తాయి. మెల్లి మెల్లిగా మీ అంతట మీరు అహంకారాలు వదులుకోకపోతే మొట్టికాయలు వేసి మరీ నేర్పిస్తాడు. నువ్వేం చేయటం లేదు బాబూ అంతా నేనే చేస్తున్నాను అని.

అందుచేత మొదట ఏమిటి? అహంకారం వద్దు. రెండవది మమకారం. ఇక్కడ మమకారం అంటే ఏమిటి? మా వాళ్ళు. నా వాళ్ళు. మా వాళ్ళకోసం అదివ్వు, ఇదివ్వు అని అడగడం ఆపేయండి. సాయిని ఏమడగాలో చెప్పాను గదా. అసలెందుకు ఆయన్ని అడగడం? ఆయనకు తెలియదా ఏమిటి నీకు ఏమివ్వాలో? ఎందుకైనా మంచిది మాష్టారూ అడుగుతానంటారా అది మీఇష్టం. మళ్ళీ సడలింపులు వద్దు. అంత అద్భుతమైనటువంటి శక్తి సంపన్నుడు మీ దగ్గర ఉన్నప్పుడు ఆయనను

మీరేం అడగకండి. మీకేం కావాలో మీకన్నా బాగానే ఆయన చేయగలడు. ఎక్కడో దూరంగా ఉన్న ఒక ఇల్లాలు పాపను ఒళ్ళో పెట్టుకుని గభాలున పైకి లేవగా, పాప అగ్నిలో పడకుండా రక్షించిందెవరో ఆమెకు తెలుసా? ఆవిడేమైనా బాబాను అడిగిందా నా కుర్రాణ్ణి అగ్నిలో పడకుండా రక్షించు స్వామీ అని. చెప్పిన ఉదాహరణ అర్థమౌతోందా? ఆయనే చెయ్యి పెట్టి ఆపాడు. తన చెయ్యి కాల్చుకున్నాడు.

మాకు కళ్ళంట నీళ్ళు వస్తున్నాయి మాష్టారు బాబాకి చెయ్యి కాలిందంటే. నటనలు చేయకండి. ఆయనకు చేయి కాలితే మీకు ఏ బాధా ఉండదు. లేనిపోని వేషాలు వేయకండి. చాలా నిజాయితీగా మనలో ఉన్న మంచి విషయాల్ని అర్థం చేసుకుందాం. మనలో ఉన్న దుర్గుణాలని అర్థం చేసుకుందాం. మనంతట మనం దుర్గుణాలని దాటలేము. అది చేయగలిగితే మనం ఈ పాటికి చేసుండే వాళ్ళం. అయితే మీరు ఒకటి చేయచ్చు. అన్నీ ఆయనకు సమర్పించగలిగేటటువంటి ధైర్యం చేయండి. మీరు పారాయణ చేస్తోంది అందుకు.

కాని ఈ ధైర్యం చేసేముందు నేను చెప్పిన మూడు విషయాలు మర్చిపోకండి. ఒకటి బాధ్యత - విద్యార్థులే అయితే బాగా చదువుకోండి. నన్ను చదువుకోనివ్వడం లేదు మాష్టారూ. అట్లాంటివి చెప్పకండి. ఇదెందుకు చెబుతున్నానంటే ఇవంతా మామూలుగా అందరూ చెప్పే విషయాలే. అసలు కారణం ఏమిటంటే వాళ్ళకి చదవాలని లేదు. పచ్చి కూరలు తినాలని ఉంది, ఇంట్లో వాళ్ళు తిననివ్వడం లేదు మాష్టారూ అంటారు. పెద్ద వాళ్ళు చెప్పే అన్ని మాటలు వింటున్నారా మీరు . ఇది బాగా వివేచన చేసుకోండి.

**సామూహికత నేర్చుకుంటే సిరి పెరుగుతుంది :-**

ఆహార నియమాలు జాగ్రత్తగా చూసుకోండి. బాధ్యతలను జాగ్రత్తగా



నిర్వర్తించండి. సాధ్యమైనంత వరకూ ఏది తిన్నా అందరూ కలిసి తినండి. సాధ్యమైనంత ఎక్కువ మంది కలిసి తినండి. పెళ్ళిళ్ళలో అక్కడా చూస్తుంటాం కదా. మామూలుగా అయితే భోజనాలు పెట్టలేని వారు కూడా పెళ్ళిళ్ళలో చాలా మందికి విందు భోజనాలు పెట్టగలుగుతున్నారు. ఎలా చేయగలుగుతున్నారు అది? కలిసి ఎప్పుడైతే మీరు తినాలి అని అనుకుంటారో సహజంగానే ఐశ్వర్యం పెరుగుతుంది. దీన్ని మీరు పాటించి చూస్తే తెలుస్తుంది. ఇండ్లలోను, ముఖ్యంగా ఆశ్రమాలలోను కలిసి తినడం నేర్చుకోండి. పదిసార్లు పిలిపించుకునే అద్భుతమైనటువంటి అలవాటును వదులుకోండి. ఆశ్రమంలో భోజనానికి గంట కొట్టగానే వెంటనే పరుగెట్టుకుని వచ్చేయండి. అప్పుడు నేను చాలా ఆనందిస్తాను. తిండి మీద యావ అనుకుంటారేమో అని అనుకోవద్దు. ఎవరూ ఏమీ అనుకోరు. అసలు గంట కొట్టక ముందే వచ్చేస్తే నేను చాలా ఆనందిస్తా. అర్థమౌతున్నది కదా. ఇవన్నీ నేర్చుకోండి.

అహంకార - మమకారాలు వదులుకోవడం, శరీరంలో ఉన్నటు వంటి న్యూరోట్రాన్స్‌మీటర్స్ దగ్గర నుండి మూలాధార చక్రం - ఆ ఏడు చక్రాలు - ఆ ఏడు చక్రాల నుండి మానవ జాతికి సంబంధించినటువంటి ఏడు చక్రాలు ఒకటే. ఆ ఏడు చక్రాల్లోను ముందుకు తీసుకెళ్ళేటటువంటి అద్భుతమైనటువంటి మత్స్యావతార ప్రక్రియను అర్థం చేసుకుంటూ రేపు మిగతావతారాల్లోకి వెళదాం.

# కూర్మావతారం

తేది : 29 - 9 - 2000 · 6 - 30 టు 7 - 30 పి.యం

**సాధన చేయటానికి కావలసిన వసరులు మాత్రమే ఇవి :-**

నవరాత్రుళ్ళలో సాధన 3 భాగాలుగా విభజించుకుంటాం మనం. కానీ 3 భాగాలుగా విభజించుకునే ముందు నిన్న చెప్పిన విషయాలు మాత్రం మర్చిపోకండి మీరు. మొదటిది బాధ్యత. రెండవది ఏం చెప్పాను? సామూహికత. కృష్ణుడు చేసిన ఆ పనులన్నింటిలోనూ కూడా ఆ సామూహికతే ముఖ్యమైనది. తర్వాత - ఆహారంలో మార్పు. ఆహారంలో మార్పు లేకుండా మనస్సు మారదు. మాకు చెయ్యాలనుంది మాష్టారు. కాని చెయ్యలేకపోతున్నాం. చెయ్యలేకపోవటానికి కారణం మీ ఆహారమే. అంచేత ఇవి మార్చుకోవాలి. సాధనలో భాగాలు కావివి. కాని ఇది లేకుండా సాధన చెయ్యలేరు మీరు. అంచేత ఆహారాన్ని చాలా స్పష్టంగా అర్థం చేసుకుని ఈ నవరాత్రిళ్ళలోనే కాకుండా ఇంక జీవితాంతం మీ ఆహారం అలా మారాలి. 10 రోజులు అమృతం తీసుకుని 11వ రోజు కాలకూట విషాన్ని తీసుకుంటే ఏమంటాం వాడిని! అలాగ ఈ 9 రోజులూ అమృతాహారం తీసుకుని మళ్ళా మీరు రివర్ట్ అయిపోయారనుకొండి. అంటే మీకందరికీ 'శివుడు' అవ్వాలనుందన్నమాట. శివత్వం లాభం లేదు. శివుడని ఎందుకంటున్నానో అర్థం అయిందా! విషం త్రాగుతాడు కనుక. మనం విషం త్రాగఖ్ఖర్లేదు.

ఆహారమే మానసిక స్థితిని మారుస్తుంది, బంధాలను ఏర్పరుస్తుంది. ఆహారాన్ని మార్చుకోండి. ఆహారాన్ని మార్చుకోకుండా ఖచ్చితంగా మీరు ఏ సాధనలోనూ ఉచ్ఛస్థితికి చేరుకోలేరు. - మనయేవ



మనుష్యాణాం కారణం బంధ మోక్షయోః - అంటే ఇటు ముక్తికి, ఇటు బంధానికీ కూడా కారణం ఇది. తెలుస్తూనే ఉందిగా ఇది మంచి పని, ఇది చెయ్యాలి అని. బయటికి వెడితే నాతో చాలా మంది చెపుతారు మాష్టారు మేం అనుకుంటున్నాం "గురు చరిత్ర" పారాయణకి రావాలని, కానీ రాలేకపోతూన్నాం అని. నేను చాలా స్పష్టంగా వాళ్ళకి చెపుతా, మీరు అనుకోవటం లేదు అని. అనుకుంటే ఎందుకు రాలేరు. సమయానికి రైలుకి వెడుతున్నాం కదా. సినిమాహాల్‌కి వెడుతున్నాం కదా. పరీక్షకి వెడుతున్నాం కదా. పిల్లలని బడికి పంపిస్తున్నాం కదా ఎల్.కె.జి.కి దానికి. అంచేత ఈ చెయ్యలేనితనం ఉన్నదే, ఉంది కాని చెయ్యలేరు. పాపం దుర్యోధనుడి బాధ అదే. "జానామి ధర్మం నచమే ప్రవృత్తిః" నాకు ధర్మం అంటే ఏంటో తెలీక కాదు. నాకు ప్రవృత్తి లేదన్నాడు. చెయ్యలేనన్నాడు. మన పరిస్థితి కూడా అదే. అదే దుర్యోధనుడు అంటాం. అంచేత ఆ బుద్ధిని మీరు సవరించుకోవాలంటే ఖచ్చితంగా మీరు ఆహారంలో మార్పు తీసుకురండి. ఇక్కడ తినండి, ఇళ్ళల్లో తినండి. సగం పచ్చికూరలు సగం మామూలు వంటకాలు. మనస్సు మార్చేటటువంటి ఆహారం 50% మీరు ఖచ్చితంగా తిని తీరాలి. రుచిగా లేదు మాష్టారు. మీ మనస్సులు మారి అద్భుతమైనటువంటి యోగస్థితి పొందటం మీకు ఇష్టమో, ఇప్పుడున్నటు వంటి జీవిత విధానంలో జీవించటం ఇష్టమో దాన్ని బట్టి మీరు తినగలుగుతారో, తినలేరో అన్నదుంటుంది. కాని ప్రక్క వాళ్ళని తిట్టుకుంటూ, ప్రక్కవాళ్ళని వెక్కిరిస్తూ ఎదురుగుండా లేనివాళ్ళ మీద అభాండాలు వేసుకుంటూ తిన్నారనుకోండి - అమృతాహారం - కూడా విషం అయిపోతుంది.

గాంధీ గారికి బ్రిటీష్ వారి కాలంలో కూడా ఆయన జైలులో ఉన్నప్పుడు ఆయన సాత్వికాహారం తింటారని, వేరుగా వండించి పెట్టే

వారు. సరే మామూలుగానే జరుగుతోంది. ఒకరోజు ఈయనకి ఎవడైతే వండిపెట్టే వాడున్నాడో ఖైదీ, వాడు బయటకి వచ్చాడు జైలు నుంచి. అప్పుడింకొక ఖైదీ చేత వండించారు. ఆ రోజు రాత్రి గాంధీ గారికి కల వచ్చింది. ఏమని కల వచ్చింది? గాంధీగారు వాళ్ళమ్మని హత్య చేస్తున్నట్టు కల వచ్చింది. అహింసావాది గాంధీ. గాంధీ గారి ధృఢ మానసిక సంకల్ప శక్తి మీకు అవగాహన ఉంది కదా. అంత అద్భుతమైనటువంటి మనోబలం కలిగినటువంటి వ్యక్తికి కూడా ఆ రోజు రాత్రి కల వచ్చింది - ఆయన తల్లిని హత్య చేస్తున్నట్టు. ఈ కల ఎందుకొచ్చింది? నా మనస్సులో ఏమన్నా దుర్భావనలు చెలరేగుతున్నాయా అని గందరగోళం పడిపోయాడు పాపం గాంధీ. గాంధీగారు కదా. సహజంగానే అందరికీ ఆయనంటే గౌరవమే. సాధారణంగా న్యాయస్థానాల్లో జడ్జిగారు వస్తే అందరూ లేచి నుంచుంటారు. జడ్జిగారు కూర్చునేంత వరకూ ఎవరూ కూర్చోరు. బ్రిటీష్ జడ్జి కూడా గాంధీగారు బోనులోకి వస్తే లేచి నుంచునేవారు. అదీ ఆయన గొప్పతనం. ఆయన్ని తిట్టేవాళ్ళు ఇప్పుడు చాలామంది తిడతారు. తిట్టటానికేముంది. రాముడిని, కృష్ణుడినీ కూడా తిడతారు. రవి అస్తమించని సామ్రాజ్యంలో ఖద్దరు బట్టలు వేసుకుని పైన బట్టలు లేనటువంటి ఒక ఫకీరు గాంధీ. ఆయన సాక్షిగా బోనులోకి వస్తే అందరూ లేచి నుంచునేవారు న్యాయస్థానంలో. ఇప్పుడు లెక్చరర్స్ తరగతి గదిలోకి వస్తే ఎవరూ లేచి నుంచోవటం లేదు.

అంత మనోబలం కలిగినటువంటి గాంధీ గారికి ఆ కల వచ్చింది. అందుకూ ఇదంతా చెప్పుకొస్తున్నాను. మనమెంతో ఊహించుకోండి. కనుక్కున్నారు ఏంటైందని. క్రితం రోజు రాత్రి వండి పెట్టినటువంటి అతను తల్లిని చంపి జైలుకొచ్చాడు. అంచేత పచ్చికూరలు తినేసినంత మాత్రాన మీ మనస్సు మారిపోతుంది అన్న భ్రాంతి మాత్రం మీరు



ఊహించుకోకండి. సంస్కారం ఉండాలి. చేసే వాళ్ళ సంస్కారం తినేవాళ్ళ సంస్కారం ఇద్దరి సంస్కారము ముఖ్యమే.

**'అచ్యుత' 'అనంత' ' గోవింద' - ప్రసాదాల పరమార్థ వివరణ :-**

కాని చేసేవాళ్ళ సంస్కారం కంటే తినే వాళ్ళ సంస్కారం చాలా ముఖ్యం. భగవంతుడికి నివేదన చేసి ఏది తిన్నా చెడు సంస్కారాలు పోతాయి. దాని కోసం ఏం చెపుతాం ముందు మనం.

అచ్యుతానంత గోవిందా నామోచ్చారణ భేష జాత్
నశ్యంతి సకలారోగా సత్యం సత్యం వదామ్యహమ్॥ (అగ్ని . పు)

అచ్యుత, అనంత, గోవింద - ఇవి 3 అద్భుతమైనటువంటి దీక్ష ప్రక్రియల యొక్క నామాలు. బి. ఏ. - యమ్. ఏ. - పిహెచ్. డి. 3 విభిన్న మానసిక స్థాయిలు కదా. బి. ఏ. చదివిన వాడికంటే యమ్. ఏ. చదివిన వాడు ఎన్నేళ్ళు ఎక్కువ చదివాడు? రెండేళ్ళు. పిహెచ్. డి. ఇంకో 3 సంవత్సరాలు ఎక్కువ. అలాగే అచ్యుత - అనంత - గోవింద - పై నుంచి క్రిందకి వస్తున్నాం.

అచ్యుత - పిహెచ్ . డి.

అనంత - యమ్. ఏ.

గోవింద - బి.ఎ.

ఆ దీక్షా విజ్ఞానం మీకు తెలియాలి ఆహారం తీసుకునేటప్పుడు. ఏంటో కొంత మంది కూర్చుని ఎంత బాధ పడుతూ తింటారో. మీ బాధ చూస్తే, కాలేజీకి వెళ్ళినప్పుడల్లా నాకు ఆ మొహాలే గుర్తొస్తాయి. ఆ బాధ ఉందే, బాధా వీచికలు మీ మొహాల్లో భోజనం చేస్తుంటే కనిపిస్తాయి.

అంత బాధ పడుతూ ఎందుకు తింటారో నాకు తెలీదు. పచ్చి కూరలే తినాలి మీరు. ఆనందంగా తినాలి. 50 - 50 అంటున్నాంగా. మరి ఫలాహారంలో మొత్తం పచ్చికూరలే. భోజనంలోనే సగం పచ్చికూరలు, మిగతాది వండిన ఆహారం. చాలా నిక్కచ్చిగా ఉండండి ఈ విషయంలో.

- అచ్యుత - అనంత - గోవింద - అనేటటువంటి నామోచ్చారణ భేషజాత్ నశ్యంతి సకలా రోగా సత్యం సత్యం వదామ్యహం - - ఋషి యొక్క మాటలు ఇవి. భారతీయ ఋషుల యొక్క మాటలు అవి. అవి అగ్ని పురాణంలోనివి.

ఋషి అంటే ఎవరు? అతను చెప్పినది అబద్ధం కాదు. ఒకవేళ అతను తెలిసో తెలియకో ఏం చెప్పినా అది జరిగిపోతుంది. అతని వాక్కులో అంత శక్తి ఉంటుంది. ఋషుల వాక్కులోని శక్తి అది.

" వాచ మర్థోను ధావతి "

అతని నోట్లోంచి ఏ మాట వస్తే అది జరిగిపోతుంది. సత్యం.......... అలాంటి అతను ఈ మాటలు అంటున్నాడు. నేను నిజమే చెపుతున్నాను. నేను నిజమే చెపుతున్నాను. "సత్యం సత్యం వదామ్యహం" నశ్యంతి సకలా రోగాః అని చెప్పాడు. మరి మాకు పోవటం లేదు కదా! కారణం చెప్పాను కదా. మీ యొక్క మానసిక స్థితిలో అదొక అద్భుతమైనటువంటి ఆహారం అనుకొని తింటే ఈ పది రోజులలోనే మారిపోతారు మీరు.

కాని ఆ మార్పు మీ ఆచరణతో కలవాలి. ఆహారం తీసుకుంటే సరిపోతుందా మాష్టారు. సరిపోదు. బరువు ఎత్తాలి అని బలమైన ఆహారం తీసుకుని, వాడు పడుకున్నాడనుకోండి. బలమైన ఆహారం తింటం పడుకోవటం, తింటం పడుకోవటం....... ఇంక 4వ రోజు ఏమవుతాడు?



అంచేత సాత్వికమైనటువంటి, మనస్సులు మార్చేటటువంటి ఆహారం తీసుకుంటూన్నప్పుడు, మీ మనస్సులన్నీ మార్చుకోవటానికి కూడా మీరు ప్రయత్నం చేస్తూండాలి. మీ ప్రయత్నం మీరు చెయ్యండి. అర్థం అయ్యిందా చెప్తోంది! మరి మనస్సులు మార్చటం ఎలా? కాలం మారుస్తుంది.

కాలోస్మి లోకక్షయ కృత్ప్రవృద్ధో
లోకాన్స మాహర్తు మిహ ప్రవృత్తః॥
ఋతేపి త్వాం న భవిష్యంతి సర్వే
యే వస్థితాః ప్రత్య నీకేషు యోధాః॥ (భ॥గీ॥ 11 - 32 )

అర్థం :- శ్రీ భగవానుడు : లోకసంహారానికి విజృంభించిన కాల స్వరూపుణ్ణి నేను. ప్రస్తుతం ఈ ప్రపంచంలో ప్రజలను సంహరించడమే నా సంకల్పం నీవు యుద్ధం చేయక పోయినా శత్రు సైన్యంలోని వీరులంతా వినాశం పొందటం ఖాయం.

కృష్ణుడు నేను కాలుడిని అన్నాడు. భగవంతుడి గురించి ఏమీ అవగాహన లేనటువంటి వ్యక్తి కూడా భగవంతుడు = కాలం అని ఈక్వేషన్ వేసుకుని చేసుకుంటూ పోతే సరైన దారిలో వెళ్ళిపోతాడు. కాలాన్ని దుర్వినియోగం చెయ్యకండి. ప్రతి నిమిషం మీకు లెఖ్ఖలో తేలాలి. ఈక్వేషన్ అని నేను చెప్పింది మీరు పదవ తరగతిలో చదివుంటారు. మాకు బెనారస్‌లో పాఠ్యాంశంలో ఉంది. మరి ఇక్కడ పాఠ్యాంశంలో ఆ పద్యం ఉందో లేదో?

If అని పద్యం పేరు. అలాగ జరిగివుంటే If you can fill the un forgiving minute. క్షమించదు నిముషం. Un forgiving కాలం వెళ్ళిపోయింది. ఆయన ఐన్‌స్టీన్ అయినా కావచ్చు. ఎందుకూ పనికి రానటువంటి పేదవాడైనా కావచ్చు. వెళ్ళిపోయిన నిముషాన్ని వాళ్ళు తిరిగి తీసుకురాలేరు. క్షమించదది. un forgiving minute అలాంటి ఎన్ని

నిముషాలు మనం వృథా చేసుకున్నామో? ఈ క్షణం నుంచైనా మీరు వృథా చేసుకోకండి. If you can fill the un forgiving minute with 60 seconds worth of distance run. ఒక నిముషం అనుకోకండి. అది. 60 సెకండ్లు అనుకోండది. ఆ ప్రతీ సెకండుని కూడా నువ్వు సద్వినియోగం చేసుకో, yours is the earth and every thing in it. ఈ భూమి అంతా నీదే. అందులో ఉన్నదంతా నీదే అన్నాడు.

అది మీరు ఇక్కడ నేర్చుకొండి. నేర్చుకొని ఇంటి కెళ్ళి మళ్ళా మామూలుగా జీవించొద్దు. ప్రక్కవాళ్ళని ఏదైనా అనుకోనివ్వండి, వెక్కిరించనివ్వండి, హేళన చెయ్యనివ్వండి మీరు మారవద్దు. దీని వల్ల మా జీవితాలు మారతాయి అని మీకు నమ్మకం ఉంటే ఆచరించండి. ప్రతీ నిమిషం ఉపయోగపడాలి. ఇంకో సూత్రం ఇవాళ చెప్పబోతున్నాను నిన్న చెప్పలేదది. As above so below.

**అంతర్ జగత్తు దర్పణం – బాహ్యజగత్తు :-**

బాహ్య జగత్తులో ఏమి ఉన్నదో అది మీ అంతర్ జగత్తులో ఉన్నది మాత్రమే అని గుర్తుంచుకొండి. ఎప్పుడైనా కూడా. ఎవరేం చెప్పినా నమ్మకండి. **మీకు కష్టాలు వస్తే ఆ కష్టాలు మీ వల్లనే వచ్చాయి. ముందు ఈ సూత్రాన్ని అర్థం చేసుకోండి.** బయట దోమలు కుడుతున్నాయి దానికి కారణం ఏంటంటే మీలో దోమలున్నాయి. మీకు సుఖంగా లేదు కారణం మీరే. వాడి వల్ల పాడైపోయాను, వీడి వల్ల పాడైపోయాను, వాడు నా జీవితాన్ని నాశనం చేశాడు, ఈ మాటలు మన నోట్లోంచి రాకూడదు. ఎవరూ ఎవరినీ ఏమీ చెయ్యలేరు. అసంభవం అది. ఇది అర్థం చేసుకోండి. మరి మాకిన్ని దుఃఖాలున్నాయి కదా! "మీరే" కారకులు. సుఖానికైనా మీరే కారకులు. మీ దుఃఖానికైనా మీరే కారకులు.



ఫలానా వాళ్ళు నా మాట వినటం లేదు మాష్టారు. ఫలానా వాళ్ళు ఏంటో, ఏదేదో చేసేస్తున్నారు మాష్టారు, అసలు ఆశ్రమం ఆశ్రమం లాగ లేదు మాష్టారు. "నీ వల్ల లేదు". అలాగే నేనేమనుకోవాలి? నా వల్ల లేదనుకోవాలి. అంతే కదా. మీకు చెపుతున్న నియమాలే నాకూ వర్తిస్తాయి. ప్రకృతి యొక్క నియమాలను దాటి వెళ్ళలేం మనం. ఈ నియమాలు మనస్సులో ఉంచుకోండి మీరు. ఇందులో మార్పేమీ ఉండదు.

మనం చెయ్యబోయే సాధనలో మీకు ఇవి పృష్ఠ భూమిలో ఉండాలి. **బాధ్యతలు విస్మరించకూడదు. కాలాన్ని దురుపయోగం చేసుకో కూడదు. ఆహారం యొక్క నాణ్యత మారాలి.** ఇదంతా సాధారణమే అందరికీ. ఇందులో మాత్రం కన్సెషన్స్ ఏమీ లేవు. ఒక్క .......పోనీ, లేదు మాష్టారు. మాకు వయసు వచ్చేసింది. పళ్ళూడి పోయాయి. నేను చిన్న పిల్లని, నేను పెద్ద వాడిని....... సరే మానేయండి. కాని మానేయటం వల్ల ఖచ్చితంగా మీరు ఈ అవకాశాన్ని మాత్రం కోల్పోతారు.

నిరంతరం మీరు చర్చించుకోండి. బాధ్యతలు, కాలాన్ని పరిపూర్ణంగా వినియోగించుకొనుట, ఆహారాన్ని ఖచ్చితంగా నేను చెప్పిన విధానంలో మార్పు తెచ్చుకొనుట. ఇదంతా అయ్యాక ఏం చెప్పాను నేను?

మీ ఆలోచనలు ఎలా ఉండాలి? ఏదైనా ఒక పని జరగకపోతే ......... రైలు గేటు పడిపోయింది మాష్టారూ, అందువల్ల ఆలస్యమయ్యింది. అలాంటి కారణాలు చెప్పకోకండి. రావటం ఆలశ్యం అయ్యింది అంటే అది నీ వల్లే అయ్యింది. మీరు సరిగా ఉంటే రైల్వే గేట్ పడదు. వాడు వేద్దామన్నా పడదు. మీరు దాటిపోయాక పడుతుంది.

**అనుకున్నది అనుకున్నట్లు చెయ్యండి :-**

గోరఖ్‌పూర్‌లో 1962లో ఇంటర్మీడియట్‌లో ఉన్నాను నేనప్పుడు. అయోధ్యకి వెళ్ళాను. అయోధ్య నుంచి ఏదో పనిబడి గోరఖ్‌పూర్ వెళ్ళాను. ఓ రైలు ఎక్కాం మేం. మేమే రైలు ఎక్కామో అందులో ఒక అవధూత కూడా ఎక్కాడు. సరే టిక్కెట్టు కలెక్టరు వచ్చాడు. అవధూతల దగ్గర బట్టలూ అవీ ఏం ఉండవు. ఇంక టిక్కెట్టు ఏం ఉంటుంది. టిక్కెట్టు లేదని ఆయనని దింపేశాడు. ఇది నిజంగా జరిగిన సంఘటన. రైలు కదలలేదు. అప్పుడు ఆ టిక్కెట్టు కలెక్టరుకి చుట్టు ప్రక్కలున్న వాళ్ళు ఎవరో చెప్పారు ఆయనెవరో నీకు తెలీదు,ఆయనతో పిచ్చి పిచ్చిగా ఉండబాక, ఆయనని రైలు ఎక్కించేసుకో, లేకపోతే ఇంక రైలు వెళ్ళదు అని.

ఏంటి మహిమ అక్కడ! ఏమీ లేదు మాయాజాలం అక్కడ. మీరు ఎప్పుడైతే అనుకున్నది అనుకున్నట్లు చెయ్యగలుగుతారో ఒక 5,6 ఏళ్ళు అప్పుడు, మీరు అనుకున్నది జరుగుతుంది. నా అనుభవం అది. నా స్నేహితుల అనుభవం అది. అనుకున్నది అనుకున్నట్లు జరగటానికి మీరు ఏ మంత్ర తంత్రాలు నేర్చుకోవఖ్ఖర్లేదు. **మీరు అనుకున్నది తక్షణమే చెయ్యగలిగితే చాలు.** మీరు అనుకున్నది అయిపోతుంది. పెద్ద పెద్ద నియమాలు ఏం పెట్టుకోవఖ్ఖర్లేదు. రేపు ప్రొద్దున్న 12-00 గంటల వరకు నేను మంచం దిగను అనుకున్నారనుకోండి, దిగకండి. దిగకండి ఇంక. ఏదైనా సరే అనుకున్నది చెయ్యండి అంతే. ఏదైనా కావచ్చు అది. ఎదుటి వాడింటికి వెళ్ళి 4 లెంపకాయలు వేసి వస్తాను. వేసిరండి. తర్వాత వాడు మిమ్మల్ని కొడితే నేనేం చెయ్యలేను. నేను చెప్పింది అర్థమైందా మీకు! ఇదే చెయ్యాలి, మంత్ర జపమే చెయ్యాలి. తంత్రమే చెయ్యాలనేం లేదు. మనసులో వచ్చిన ఆలోచనను తక్షణమే మీరు కార్య రూపంలోకి పెట్టగలిగితే, మీరు అనుకున్నవి ఖచ్చితంగా జరుగుతాయి. ఇదీ నియమం.



దానికే పైథాగరస్ ఏం చెప్పాడంటే (energy follows thought) శక్తి భావానుసారంగా ప్రవహిస్తుంది. మీ శక్తి ఎటు వెళుతుంది? మీ ఆలోచనలు ఎటు వైపు వెడితే అటు వేపు వెడుతుంది. ఇది అర్థం చేసుకోండి. నేను చదవలేను. నేను చెయ్యలేను. నా మాట ఎవరూ వినటం లేదు. నేను వెడితే పని జరగదు అనుకుంటే జరగదు. మరైతే నేను వెళితే జరుగుతుందనుకుంటాను అంటాడు. జరిగిపోతుందని అన్నాక వాడు నన్ను ఏం అడుగుతాడో తెలుసా? జరిగిపోతుందా అని! అంటే వాడు ఏం అనుకున్నట్టు జరుగుతుందనా? జరగదనా? అర్థమైందా ఎక్కడ లొసుగొచ్చిందో. అనుకున్నాను జరగలేదు అంటారు. **అనుకున్నాక జరగక పోవటం అంటూ ఉండదు. అనంభవమది - గుర్తుంచుకోండి.**

**కూర్మావతారం :-**

మీరు చాలా సార్లు అనుకుంటారు గుర్తుందా - అనుకున్నాను ఇలా జరుగుతుందని, జరిగిపోయిందని. ఈ అనుభవం మీలో అందరికీ ఉంది. అది ఎలా అనుకున్నారో మీకు గుర్తులేదు. ఆ తీవ్రత అనుకునేటప్పుడు ఉంటే మీరేమనుకుంటే అది జరిగిపోతుంది. మీరే మనుకుంటే అది జరిగిపోతుంది. (energy follows thought ) శక్తి భావాను సారిణి - నిరంతరం మీకిది జ్ఞప్తి ఉండాలి.

అంచేత మీకు సుఖంగా లేదు. మీకు బాధలు ఉన్నాయి. మీరే కారణం. ఇంకోళ్ళని తిట్టబాకండి మీరు. మిమ్మల్ని ఇంకోళ్ళు బాధ పెట్టలేరు. ప్రహ్లాదుడిని ఏం చెయ్యగలిగాడు అంత పెద్ద హిరణ్యకశ్యపుడు. ఏమైనా బాధ పడ్డాడా. విసుగెత్తిపోయింది ఆయనకి. అంచేత హిరణ్య కశ్యపుడి లాంటి మహాతపస్వి ఓ 5 ఏళ్ళ కుర్రాడిని ఏం చెయ్యలేక పోయాడు. సరిగా ఆలోచించటం నేర్చుకుంటే, అదే కూర్మావతార ప్రక్రియ.

నిన్న మత్స్యావతారం చెప్పాను కదా. ఇవాళ కూర్మావతారం గురించి చెపుతున్నాను నేను. ఈ మార్పు మీలో రావాలి.

యదా సంహరతే చాయం కూర్మోంగానీవ సర్వశః।

ఇంద్రియాణీంద్రియార్థేభ్యః తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా॥ ( భ॥ గీ॥ 2-58)

అర్థము:- తాబేలు తన అంగములను చాపి పనిలేనపుడు బొరుసులోనికి ముడుచుకొనునట్లు ఎవడు తన ఇంద్రియములను విషయ సుఖములనుండి మరల్పగలుగునో అట్టివాడు స్థితప్రజ్ఞుడు.

ఇంద్రియాలను మనం లోపలి వైపుకు తిప్పుకోవటం నేర్చుకుంటే! మన ఇంద్రియాలన్నీ ఎటు వెళుతున్నాయి? బయటికి వెళుతున్నాయి. మీరు కళ్ళు మూసుకున్నా కృష్ణుడు అక్కడ కనిపిస్తాడు మీకు. లేదండీ నేను ఈ సారి నుంచీ హృదయంలో చూస్తాను. హృదయం కూడా బయటే ఉంది. ఇక్కడేగా మీకు అర్థం కాలే. ఆ లోపలికి వెళ్ళేటటువంటి కూర్మావతార ప్రక్రియ సరిగ్గా 180 డిగ్రీలకి తిరిగిపోవాలి. బయటికి వెళుతున్నటువంటి ఇంద్రియాలు లోపలికి తిరగాలి.

**కూర్మావతారం - రామబాణం :-**

ఋజు కోణం అని తెలుగులో అంటారా? సంస్కృతంలో అలా అంటారు దాన్ని. తెలుగులో ఆ మాట ఉందా - ఋజు కోణం - అంటే? 180 డిగ్రీలు, ఇలాగా 180 డిగ్రీలు, 180 డిగ్రీలు. అలా 180 డిగ్రీలు మార్చుకోగలిగినటువంటి వ్యక్తిని ఋషి అంటాం. ఋజు ప్రవర్తన అంటాం దాన్ని. దాన్నే రామబాణం అని కూడా అంటాం. రామబాణం ఏం చేస్తుందో తెలుసా! ఏం చేస్తుంది రామబాణం? (పబ్లిషర్: లక్ష్యాన్ని ఛేదిస్తుంది అని ఎవరో జవాబు చెప్పారు.) ఆ.......... అంతేనా ఇంకేమైనా చేస్తుందా. మళ్ళీ తిరిగి అమ్ముల పొదిలోకి వస్తుంది. అదీ - కూర్మావతారం- అంటే. బయటికి



వెళ్ళనివ్వండి మీ ఇంద్రియాలన్నింటిని. కాని మళ్ళా ఎక్కడికి వెళ్ళిపోవాలి? మీలోకొచ్చెయ్యాలి. అంతర్ముఖం అవ్వాలి.

అంతుర్ముఖ సమారాధ్యా బహిర్ముఖ సుదుర్లభా - దుర్లభం అని కూడా అనలేదు. దానికో విశేషణం కూడా పెట్టాడు 'సు' అని. ఈ విశేషణాలు చాలా అద్భుతమైనటువంటి విశేషణాలు.

అపిచేత్సు దురాచారో భజతే మామనన్యభాక్ ।
సాధు రేవ స మంతవ్యః సమ్య గ్వ్యవసితో హి సః ॥ ( భ॥ గీ॥ 9-30)

అర్థం:- ఎంతటి పాపి అయినప్పటికీ ఏకాగ్రచిత్తంతో నన్ను సేవించేవాణ్ణి సాధువుగానే భావించాలి. ఎందువల్లనంటే ఆతని సంకల్పం మంచిది.

దురాచారి అంటే తప్పుదోవలో వెడుతున్న వాడు. 'సుదురాచారి' - అద్భుతమైనటువంటి తప్పుదోవ.

నన్ను ఎవడైతే నిరంతరం స్మరిస్తాడో - సాధురేవ సమంతవ్యం.

జగద్గురువు యొక్క మాటలివి. ఋషి యొక్క మాటలు కూడా కావవి. ఋషి అంటే ఇంకా వాడు మానవ మాత్రుడే. ఈయన జగద్గురువు గారు. ఆయనలోంచి అన్నీ వస్తాయి. ఆయనలోకి అన్నీ వెళ్ళిపోతాయి. కూర్మావతారం. అర్థం అవుతోందా కూర్మావతారం అంటే ఏంటో మీకు మెల్లి మెల్లిగా. అది చెయ్యగలగాలి మీరు ఇప్పుడు.

అపిచేత్సు దురాచారో భజతే మామనన్యభాక్ ।
సాధు రేవ స మంతవ్యః సమ్య గ్వ్యవసితో హి సః ॥ (భ॥ గీ॥ 9-30)

అర్థం:- ఎంతటి పాపి అయినప్పటికీ ఏకాగ్రచిత్తంతో నన్ను సేవించేవాణ్ణి సాధువుగానే భావించాలి. ఎందువల్లనంటే ఆతని సంకల్పం మంచిది.

ఎందుచేత? వాడు సరిగా అర్థం చేసుకున్నాడు. అదే శిరిడీ సాయి చెప్పాడు, నేను 12 ఏళ్ళ పాటు గురువుని మాత్రమే చూశాను అని. మీ

గురువుని మాత్రమే చూస్తూ మీరు మీ పనులు చేసుకోగలిగితే, ఏ పనులైనా చేయవచ్చు మీరు. బట్టలు ఉతుక్కోవచ్చు. తరగతి పుస్తకాలు చదువుకోవచ్చు. వంట చెయ్యవచ్చు.

అనన్యాశ్చింతయంతో మాం యేజనాః పర్యుపాసతే ।
తేషాం నిత్యాభియుక్తానాం యోగ క్షేమం వహామ్యహమ్॥(భ॥గీ॥9-22)
అర్థం:- ఏకాగ్రచిత్తంతో నిరంతరం నన్నే స్మరిస్తూ సేవించేవాళ్ళ యోగ క్షేమాలు నేనే చూస్తాను.

మనం అనుకున్న పని జరిగితే ఏమంటాం? యోగం ఉందంటాం కదా! మీరేది అనుకుంటే అది జరుగుతుంది. మీరు మంచి అనుకున్నారా, చెడు అనుకున్నారా? అసలా ప్రశ్న తేకండి మీరు. నాన్సెన్స్ అది. భగవంతుడి ముందుకొచ్చి, జగద్గురువు దగ్గరకొచ్చి ఇది జరుగుతుందా, జరగదా? భలే ప్రశ్న. గురువు దగ్గరకొచ్చి అడుగుతుంటారు. ఇది జరుగుతుందంటారా మాష్టారూ? ఎన్నాళ్ళలో అవుతుందంటారు మాష్టారు."నువ్వే అడ్డు కుంటున్నావు" ఎన్నాళ్ళేంటి? తక్షణం జరిగిపోవాలి గురువు దగ్గరకు వచ్చాక. మరి జరగటం లేదుగా. అసలు జరగటం మీకు ఇష్టం లేదుగా.

చాలా మందికి నచ్చవు నేను చెప్పిన మాటలు. మీరు ఆలోచించు కోండి. నిజంగా చాలామందికి ఇష్టంలేదు. నేను చెప్పబోయే సంఘటన ఇక్కడే కాదు, నేను ఏ ఏ ఊళ్ళలో ఉన్నానో, అన్ని ఊళ్ళలోనూ జరుగుతుంది. గ్యాస్ట్రిక్ ట్రబుల్ - కడుపు మంట తెలుసు కదా. ఏం తిన్నా ఇంక వాడు భరించలేడు. వాంతులు అయిపోతుంటాయి. 1980లో ఒక వ్యక్తి వచ్చాడు నా దగ్గరికి. ఇప్పుడూ ఉన్నాడు ఆ వ్యక్తి. ఇప్పటికీ వాడి కడుపు మంట నేను తగ్గించలేకపోయాను ఇన్ని మందులు వాడినా. వాడికి తగ్గాలని లేదు. ఎందుకంటే తగ్గిన మరుక్షణం వాడికొక బ్రహ్మాస్త్రం



పోతుంది. నా కడుపు మండుతుంటే, 'వెధవల్లారా మీరింత గొడవ చేస్తున్నారా' అని అనొచ్చు వాడు. వాడి కడుపు మంట తగ్గిపోయింది అనుకోండి......

మనలో ఈ రోగం చాలా మందికుంది. అందువల్ల మీకు చాలా బాధలుంటాయి. అందుకు చెప్పానీ ఉదాహరణ. కూర్మోంగా నీ వ సర్వశః ఇది మీది. మీ మీదికే తిరిగొస్తుంది. మంచీ మీ మీదికే వస్తుంది. చెడూ మీ మీదికే వస్తుంది. ఎదుటి వాడి వల్ల రాదు. వాడు నా మీద వేశాడు కథా బాణం. అహ మళ్ళా తిరిగి వాడికే వెడుతుంది బాణం. నువ్వు అద్దానివే. అద్దానికేమవుతుంది బాణం తగిలితే. ఒకడు నుంచున్నాడు అద్దం ముందు. వెక్కిరించాడు, ఏమౌతుంది? అంతే ఈ ప్రకృతి అంతా.

విశ్వం దర్పణ దృశ్యమాన నగరీ తుల్యం నిజాంతర్గతం
పశ్యన్నాత్మని మాయ యా బహిరి వోద్భూతం యధా నిద్రయా।
యస్సాక్షాత్కురుతే ప్రబోధ సమ యే స్వాత్మానమే వాద్వయం
తస్మై శ్రీ గురుమూర్తయే నమ ఇదం శ్రీ దక్షిణామూర్తయే। (ద॥మూ॥స్తో)
అర్థం: అద్దమునందు ప్రతిబింబించు నగరము వలె తనలో ఉన్న ప్రపంచమును ఎవడు మాయచేత స్వప్నగత విషయములను చూచినట్లు తనకు బయట ఉన్నట్లు చూచి జ్ఞానోదయము కల్గి సమయాన అద్వయమైన ఆత్మతత్త్వమును తనయందే సాక్షాత్కరించుకొనునో అట్టి గురుమూర్తియగు దక్షిణామూర్తికి నమస్కారము.

ఇదంతా కూడా మీ యొక్క ప్రతి రూపాలే. మీరు అలా తయారు చేసుకున్నారు ప్రపంచాన్ని. మనకీ బాధలన్నీ ఉన్నాయి. శిరిడీ సాయికి బాధలు లేవు. వివేకానందునికి బాధలు లేవు. రామకృష్ణ పరమహంసకి బాధలు లేవు. వాళ్ళు అలాంటి ప్రపంచాన్ని సృష్టించుకున్నారు. ఇక్కడే ఇప్పుడే. ఇంద్రియాలు బయటికి వెడుతున్నాయి. లోపలికి వస్తున్నాయి. అది నేర్చుకోండి. అలా చెయ్యగలం మనం. ఎలా నేర్చుకుంటాం?

మూడు ఉదాహరణలున్నాయి మన ముందు. మహాభారతంలో కూర్మంలాగ ఎలా జీవించవచ్చో ఉంది. కూర్మావతారం లాగ. మొదటిది మహాభారతం యుద్ధం జరుగుతున్నప్పుడు భీష్ముడి చరిత్ర. రెండవది అర్జునుడి చరిత్ర. మూడవది కృష్ణుడి చరిత్ర.

దేనికి ఉదాహరణగా చెపుతున్నానిది? కూర్మావతారానికి. కూర్మావతారం అంటే ఏమిటి? మీ దగ్గిరికి మీరే తిరిగి ప్రతిబింబించి వస్తారు. మీకున్న కష్టాలు కాని, మీకున్న సుఖాలు కాని మీవే. మీరు తయారు చేసుకున్నవే అన్నది అర్థం చేసుకోండి. శిఖండి ఎదురుగుండా ఉంటే బాణం వేయను అని ఎవడన్నాడు - భీష్ముడు. ఇంకోడెవడైనా అన్నాడా? అంతేకదా. అందుచేత ఆ బాణం తిరిగి భీష్ముడి మీదకి ఎవరి వల్ల వచ్చింది? అర్జునుడి వల్ల వచ్చిందా? నువ్వే అనుకున్నావు. మనం చదవం మహాభారతం. ఏదేదో చెపుతాం. అసలు చాలా మంది అంటారు మహాభారతం ఏం జరగలేదు అది కవి కల్పన అని. అది కవి కల్పన అయ్యుండవచ్చు, కాకపోవచ్చు, కాని నీ దగ్గిరకొచ్చే ప్రతి మాటా మాత్రం నువ్వు ఉచ్చారణ చేసినదే. **నువ్వు ఉచ్చారణ చెయ్యని మాట నీ ముందు ఉచ్ఛరించబడదు.**

చాలా చోట్ల గురువుల దగ్గరికి వెళ్ళినప్పుడు మీకొక విచిత్రమైన అనుభూతి ఎదురొస్తుంది. ఏదేదో అడుగుదామని వెడతారు. మర్చిపోతారు. ఆలోచనారహిత స్థితిలో ఉన్నటువంటి వ్యక్తి ముందుకెళ్ళాక మీ ఆలోచనలు ఏమౌతాయి? పోతాయి. బయటికెళ్ళాక మళ్ళీ గుర్తుకొస్తాయి. అదే ఇది. అడగలేదే అని. అందుచేత మళ్ళీ అక్కడేం జరుగుతోంది? మళ్ళా అంతే. ఎవరి ఆలోచనలు వాళ్ళవి.



అర్జునుడు - నా వాళ్ళ మీద నేను బాణం ఎలా వేయగలను అన్నాడు. చేతులు, కాళ్ళూ వణికాయి. పడిపోయాడు. మళ్ళీ ఆ అర్జునుడే నుంచున్నాడు. ఎవడి వల్ల? తన వల్లే. అతనే మార్చుకున్నాడు. తనే మనసు మార్చుకున్నాడు. -- కరిష్యే వచనం తవ -- జగద్గురువు ఏమన్నాడు? -- యథేచ్ఛసి తథాకురు -- అన్నాడు. నీ ఇష్టం వచ్చినట్టు చెయ్యి అన్నాడు. ఏమన్నాడు అర్జునుడు? చెప్పింది చేస్తానన్నాడు. అందుచేత కృష్ణుడేం చెయ్యలేదు. నువ్వు ఏమనుకున్నావో అదే జరుగుతోంది. నేనదీ మీకు చెప్పదలచుకున్నది. మీరెలా ఉన్నారో దానికి కారణం మీరే. అనారోగ్యంగా ఉన్నా మీరే. సుఖంగా ఉన్నా మీరే. ఇది పట్టుకోటానికి చాలా పద్ధతులున్నాయి. చాలా తేలిక పద్ధతులు.

సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం వ్రజ।
అహం త్వా సర్వపాపేభ్యో మోక్షయిష్యామి మా శుచః॥ (భ॥గీ॥18-66)
అర్థం:- సర్వ ధర్మాలనూ విడిచిపెట్టి నన్నే ఆశ్రయించు. పాపాలన్నింటి నుంచీ నీకు విముక్తి కలుగజేస్తాను. విచారించకు.

భయపడవద్దు. ఏడువ వద్దు -- మా శుచః-- ఏడవకు. మరేం చెయ్యాలి? -- సర్వ ధర్మాన్ పరిత్యజ్య -- చెయ్యి. సరే మాష్టారు నేను చదవడం మానేసి సినిమాకి వెడతాను. -- సర్వధర్మాన్ పరిత్యజ్య - అదా మీకు అర్థం అయ్యింది? ఇది మానేశావు. కానీ అసలైన ధర్మాన్ని పట్టుకోమంటాడు జగద్గురువు. ఇంకో ధర్మాన్ని పట్టుకున్నావు.

బహూని మే వ్యతీతాని జన్మాని తవ చార్జున ।
తాన్యహం వేద సర్వాణి న త్వం వేత్థ పరన్తప॥ (భ.గీ. 4 - 5)
అర్థం:- శ్రీ భగవానుడు: అర్జునా! నాకూ, నీకూ ఎన్నో జన్మలు గడిచాయి. వాటన్నిటినీ నేను ఎరుగుదును. నీవు మాత్రం ఎరుగవు.

మీరక్కడున్నారు అన్నదానికి నిరూపణ ఏంటో తెలుసా? మీ జన్మలన్నీ గుర్తుకు వస్తాయి. మీరు ఆ అంతర్ముఖమైనటువంటి బిందువు దగ్గిరకి వెళ్ళగలిగితే. మాకర్థమైపోయింది మాష్టారూ. "ఆజ్ఞాచక్రం" దగ్గిర చూడాలి. ఆజ్ఞా చక్రం ఎక్కడుంది? మరది అంతర్ముఖం ఎలా అవుతుంది? బయటిదిగా అనుకునేటటువంటి భ్రమ ముందు మీరు తొలగించుకోవాలి. మీకు ఏం తెలియదు? అక్కడికి ఎలా వెళ్ళాలో మనకు మార్గం తెలియదు. మరేం చెయ్యగలం? -- అనన్యచింత-- చేయగలం. "నేను అక్కడికి వెళ్ళలేకుండా ఉన్నాను. నేను అక్కడికి వెళ్ళలేకుండా ఉన్నాను అని". అయితే ఇదే మంత్రం మాష్టారూ మేం చేస్తుంటాం. అయితే విశుద్ధి దగ్గరే ఉంటావు. అర్థం చేసుకోండి ఆ విషయం. ఎంత తేలికో. చెప్పటానికింత కష్టంగా ఉంది కాని చెయ్యటం చాలా సులభం అది. అందుచేత ఏమీ చెయ్యద్దు. మీరు ఆ అభ్యాసం చెయ్యాలి. మరి చేతులు ఎక్కడ పెట్టుకోవాలి మాష్టారూ? నా కంఠశోష మీ కర్థం కాలేదు. ఎక్కడైనా పెట్టుకోవచ్చు. కావాల్సిందేమిటి?

-- అంతర్ముఖ యాత్ర -- మీరు లోపలికి వెళ్ళిపోతే మీ చెయ్యి ఎక్కడుంటేనేం, మీ కాలు ఎక్కడుంటేనేం? బిగుసుకోవటం అదీ, ఏం అఖ్ఖర్లేదు. లోపలికి వెళ్ళిపొండి. లోపలికి వెళ్ళిపోయిన తర్వాత

తాన్యహం వేద సర్వాణి న త్వం వేత్థ పరన్తప ॥ (భ.గీ. 4 - 5)

అన్న మాట మీ నోట్లోంచి రాకపోతే మిమ్మల్ని మీరు మోసం చేసుకుంటున్నారు. మీ పూర్వజన్మలు, మీ రాబోయే జన్మలు మీకు తెలుస్తాయి అక్కడికి వెళితే. అంత వరకూ మీరు అభ్యాసం చేసుకోండి. ఏవేవో రూపాలు కనిపించేశాయి మాష్టారూ. రూపాలు కనిపిస్తే ఎక్కడ ఉన్నట్టు? ఇంక మాటలకంటే ఘోరం. ఇంకా క్రిందికి దిగిపోయారు.



దివ్యమైనటువంటి విభూతి వాసన వచ్చింది మాష్టారూ అంటే ఎక్కడున్నారు? మూలాధారం వద్ద. మీ ఖర్మ. నా ఖర్మ. నేను చెప్పింది మీకర్థం కాలేదు. అర్థం అవుతోందా? ఇవేమీ లేదు. బయటికిరండి మీరు. వెనక్కిరండి మీరు. కూర్మావతారం అని నేను చెప్పేది చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి. ఆ కూర్మావతారంలోకి ఎప్పుడైతే వెడతారో రెండు ప్రమాదాలు జరుగుతాయి.

ఇటు దైవీ ప్రకృతికి, అటు ఆసురీ ప్రకృతికి కూర్మావతారం ఆధారం. కథ తెలుసు కదా కూర్మావతారంది. మందరాచల పర్వతాన్ని దేని మీద ఉంచి చిలుకుతాం? కూర్మం మీద. అందుచేత ఈ కూర్మావతారంలోకి వెళితే రెండు ప్రమాదాలు జరుగుతాయి. మీలో ఉన్నటువంటి మంచి ప్రోది అయ్యి మీరో మహాగురువు అయిపోవచ్చు. ఎక్కడ? బాహ్య జగత్తులో. లేదా మీలో ఉన్నటువంటి దుర్గుణాలు ప్రోది అయ్యి రాక్షసుడూ అయిపోవచ్చు. కాని ఎప్పుడలా అవుతారు మీరు? అక్కడ నుంచి 'చ్యుతి' చెందితే. ఎక్కడ నుంచి? బిందువు నుండి చ్యుతి చెందితే. అందుచేత అచ్యుతానంత గోవింద. ఆ బిందువు దగ్గర చ్యుతి చెందకుండా ఉంటే

అచ్యుతానంత గోవిందా నామోచ్చారణ భేష జాత్।
నశ్యంతి సకలారోగా సత్యం సత్యం వదామ్యహమ్ ॥ (అగ్ని పురాణం)

అర్థం :- అచ్యుత, అనంత, గోవిందాయను నామమును పలుకగానే సకల రోగములు నశింపగలవు. ఇది సత్యము, సత్యమని అగ్ని పురాణంలో, అగ్ని దేవుడు చెప్పాడు.

ఆ భావనతో ఆహారం తీసుకోవాలి మీరు. అచ్యుత అంటే అర్థం అయిందా ఇప్పుడు. ఆ స్థితి నుంచి చ్యుతి. చ్యుతి అంటే తప్పటం. అచ్యుత స్థితి అది. ఏ స్థితిలో అయితే మీ అనేక అనేక అనేక అనేక ---- జన్మల

యొక్క వృత్తాంతం నిబిడీకృతమై ఉన్నదో, దాన్నే శాస్త్రవేత్తలు పట్టుకోగలిగారు. డి.ఎన్.ఎ. - ఆర్.ఎన్.ఎ. జెనెటిక్ ఎఫెక్ట్. దాన్ని అక్కడే మార్చేస్తే మీరు మారిపోతారు. క్లోనింగ్ ఎఫెక్ట్ అని ఇప్పుడు కనిపెడు తున్నారు. ఒకే రూపుగల వ్యక్తులను తయారుచేయవచ్చు. అదెంత ప్రమాదమో మీరు ఊహించు కోండి. 'రక్త బీజ వధ' అదీ చదువుతాం కదా! ఇప్పుడు నిజమే అది చెయ్యొచ్చు మీరు. దాన్ని అమెరికాలో కోర్టులు ఆపాయి ఓ శాస్త్రవేత్త చేస్తానంటే. చేస్తానంటే ఏమైపోతుంది క్లోనింగ్ ఎఫెక్ట్. సినిమాలో చూపించే అన్ని మేజిక్కులూ జరిగిపోతాయి. అదే రూపు ఉంటుంది వాడు అక్కడికి వెళ్ళిపోతాడు. ఇక్కడ ఉంటాడు. అక్కడ ఎవడినో చంపేస్తాడు వాడు. ఎక్కడున్నాడు వాడు? పోలీస్ స్టేషన్‌లో ఉంటాడు. క్లోనింగ్ అది. అర్థం అయిందా ఏం చెప్పానో. డి.ఎన్.ఎ. - ఆర్.ఎన్.ఎ. బిందువు. జెనెటిక్ ఎఫెక్ట్‌లోకి వెడతారు మీరు.

వెళితే ఏమౌతుంది? అన్నీ తెలుస్తాయి మీకు.

బహూని మే వ్యతీతాని జన్మాని తవ చార్జున ।
తాన్యహం వేద సర్వాణి న త్వం వేత్థ పరన్తప॥ (భ.గీ. 4-5)

అర్థం:- శ్రీ భగవానుడు: అర్జునా! నాకూ, నీకూ ఎన్నో జన్మలు గడిచాయి. వాటన్నిటినీ నేను ఎరుగుదును. నీవు మాత్రం ఎరుగవు.

కాని శాస్త్రవేత్త బహిర్ముఖీ ప్రవృత్తితో దాన్ని పట్టుకోగలిగాడు. మీరు అంతర్ముఖ ప్రవృత్తితో దాన్ని పట్టుకోగలుగుతారు. అది ఋషుల గ్యారంటీ. మీరు చేసి చూడండి. ఇందులో కష్టం ఏం లేదు. మీరు చెయ్యకపోవడమే కష్టం. చెప్పటానికి నేనింత అవస్థ పడ్డాను కాని, సైకిల్ బ్యాలెన్సింగ్ లాగే ఇదీ. అంతే అలా ఉంటారు. అలా ఉన్నప్పుడు అకస్మాత్తుగా ఏం జరుగుతుంది అంటే.



మన్మనా భవ మద్భక్తో మద్యాజీ మాం నమస్కురు ।
మామేవైష్యసి సత్యం తే ప్రతిజానే ప్రియో ऽసి మే ॥ (భ.గీ. 18 - 65)

అర్థం:- నా మీద మనసు ఉంచి, నా పట్ల భక్తితో నన్ను పూజించు, నాకు నమస్కరించు. నాకు ఇష్టుడవు కనుక ఇది నిజమని శపథం చేసి మరీ చెబుతున్నాను. నీవలా చేస్తే తప్పకుండా నన్ను చేరుతావు.

ఆ బిందువుకి నువ్వంటే చాలా ఇష్టం. అసలా మాట కూడా తప్పే. నువ్వే ఆ బిందువసలు. అది లేకపోతే అసలీ శరీరాలే ఉండవు. లోపలున్నటువంటి ఆత్మ ఆ బిందువు. దాని వల్లే కదా ఈ శరీరాన్ని పొందుతావు నీవు. అదేం చెయ్యగలుగుతోంది? సంపూర్ణ సృష్టినీ నిర్మించగలుగుతోంది. నువ్వేం చెయ్యగలవు. నువ్వూ సంపూర్ణ సృష్టిని చెయ్యగలవు. -- కూర్మావతార ప్రక్రియ -- ఎంత తేలికో అది.

ఆ బిందువుని శరీరంలో వెతుక్కోకండి. శరీరంలో లేదది. శరీరం భగవంతుడికి చాలా దూరంలో ఉన్నటువంటి ఆవరణ కదా! మరెందుకు మీరు శరీరంలో వెతుక్కుంటారు. కారు యజమాని కారులో ఉండడు. ఎప్పుడు? కారు పార్క్ చేసినప్పుడు. బయటికి వెళ్ళినప్పుడు కారులోనే ఉంటాడు. ఇంటికొచ్చేశాడు వాడు. కారు దిగనన్నాడనుకో అప్పుడేమంటాం వాడిని. అందుచేత ఈ శరీరాన్ని మీరు మామూలుగా ఉపయోగించుకుంటే సరే. కాని మీరు దిగం అంటున్నారే? అదీ వచ్చిన గొడవ. ఈ శరీరాన్ని మేం వదలం. ప్రకృతి చావగొట్టి మిమ్మల్ని నిద్రలోకి పంపిస్తుంది. అప్పుడైనా వదులుతారేమోనని. అహ. అక్కడే తిరుగుతూ ఉంటాం.

కూర్మావతారంలో - రివర్సల్ ఆఫ్ ఐడియాస్ -- నేను చెప్పే భావాన్ని అర్థం చేసుకోటానికి ప్రయత్నించండి. అది అర్థం అయిపోతే చాలా సులభం. అదంతే - లెక్కల సమస్యలాగా - ఇదా చెయ్యాల్సింది

అనిపిస్తుంది. ఏ మానసిక వృత్తినీ కూడా బయటికి వెళ్ళనివ్వకండి. అంతే మీరు చెయ్యాల్సింది. ఏ ఆలోచన వచ్చినా ఎస్.ఎస్.వై.లో ఏం చెప్పారు దాన్ని? ఆలోచనల వెంట నువ్వు వెళ్ళద్దు. పుట్టించుకోవద్దు. అద్భుతమైన విద్య. అందుకే ఎస్.ఎస్.వై. చెయ్యమన్నాన్నేను. ఏదన్నా ఒకటే. ఎవడు చెప్పినా అదే చెపుతాడు. క్రొత్తది ఏం చెపుతాడు? కెమిస్ట్రీ వాడు రష్యన్ భాషలో చెప్పినా కెమిస్ట్రీయే చెబుతాడు. జర్మనీ భాషలో చెప్పినా ఆ కెమిస్ట్రీయే చెబుతాడు. ఎస్.ఎస్.వై. వాడు చెప్పినా ఒకటే. శ్రీకృష్ణుడు చెప్పినా ఒకటే. విషయం సరిగా చెప్పదలచుకుంటే.

బహూని మే వ్యతీతాని జన్మాని తవ చార్జున ।
తాన్యహం వేద సర్వాణి న త్వం వేత్థ పరన్తప॥ (భ.గీ. 4 - 5)

అర్థం:- శ్రీ భగవానుడు: అర్జునుడు నాకూ, నీకూ ఎన్నో జన్మలు గడిచాయి. వాటన్నిటినీ నేను ఎరుగుదును. నీవు మాత్రం ఎరుగవు.

అలాంటి స్థితిలో ప్రవర్తన ఎలా ఉంటుంది? భీష్ముడు - అర్జునుడు కొట్టుకుంటున్నారు. విపరీతంగా కొట్టేసుకుంటున్నారు. ఎంతలాగ కొట్టేసుకుంటున్నారు అంటే,

కుప్పించి యెగసిన గుండలంబుల కాంతి గగన భాగంబెల్లగప్పిగొనగ
నురికి నోర్వక యుదరంబులో నున్నజగముల వ్రేగున జగతి గదల
జక్రంబు చేపట్టి చనుదెంచు రయమున బైనున్న పచ్చని
పటముజాఱ నమ్మితి నాలావు నగుబాటు సేయక మన్నింప మనిక్రీడి
మరల దిగువ
గరికి లంఘించు సింహంబు కరణి మెరసి నేడు భీష్ముని జంపుదు
విడుగాతు
విడువు మర్జున యనుచు మద్విశిఖ వృష్టిదెరలి చనుదెంచు దేవుండు
దిక్కునాకు॥ (భాగవతం - ప్రథమ స్కంధం - భీష్మస్తుతి )



ఆయుధం చేతిలో పట్టను అనేటటువంటి కృష్ణుడు ఏమన్నాడు?

వీళ్ళు ముగ్గురూ యుద్ధం చేయడం లేదు, మీరది అర్థం చేసుకోండి. ఎవరికీ ఎవరి మీదా ద్వేషం లేదు. మహాభారత యుద్ధం జరిగిపోతోంది కదా. కక్ష ఉందా ఎవరి మీదైనా. అర్జునుడికి భీష్ముడి మీద కక్ష ఉందనా మీ ఉద్దేశ్యం? భీష్ముడికి అర్జునుడి మీదుందా కక్ష. కృష్ణుడికి వాళ్ళిద్దరి మీదుందా? అయినా కొట్టేసుకుంటున్నారు.

ఆ మానసిక స్థితి మీకు వస్తే ఆ బిందువు దగ్గరికి వెళ్ళినట్టు. లేకపోతే మీరు వెళ్ళలేరు. ద్వేషాలు, రాగాలు ఉన్నాయంటే వెళ్ళలేరు. అందుకు చదవాలి ఈ మహాభారతాలు అవీ. ఆ మానసిక స్థితి తెచ్చుకోండి. కసి వద్దు ఎవరి మీదా. కోపాలు వద్దు ఎవరి మీదా. వాడి ప్రవృత్తి అంతే అది. ఉప్పు ఉప్పుగా ఉందని మనకి కోపం రావడం లేదు. కారం కారంగా ఉందని కోపం రావడం లేదు. ఉప్పు, కారం ఎక్కువవైతే కోపం వస్తుంది. అంతేగా! ఉప్పు ఉప్పుగానే ఉంటుంది. కారం కారంగానే ఉంటుంది. దాని మీద కోపం రాదు మనకి ఎప్పుడూ. అలాగే ఎదుటి వాడి స్వభావం మీద ఎందుకు ఆంక్షలు పెట్టుకుంటారు వీడిలా ఉండాలి, వాడలా ఉండాలి అని. వద్దు. మీకర్థం కావడం లేదు. కొట్టేసుకుంటూ ఉంటేనే వాళ్ళకి ద్వేషం లేదు. మామూలుగా కొట్టుకుంటున్నారా! చంపేసుకోవటానికి కొట్టుకుంటున్నారు. అర్జునుడో, భీష్ముడో ఎవడో ఒకడే మిగులుతాడు. అది వాళ్ళకి తెల్సు కదా. కాని ద్వేషం ఉందా. అలా కొట్టుకుంటున్న వాళ్ళకే ద్వేషం లేకపోతే మనకెందుకిన్ని ద్వేషాలు. 90% ఊహలో ఉన్న ద్వేషాలే. నిజానికి ఏం ఉండదక్కడ. ఊహించుకుంటాడు అంతే. వాడు ఇలా అంటాడా. దాని ఉద్దేశ్యం ఏంటి? 5 గంటల చర్చ.

విశుద్ధి చక్రం యొక్క అద్భుతమైనటువంటి దురుపయోగం. అర్థమైందా కూర్మావతారం అంటే ఏం చెపుతున్నానో.

ఏ ఇంద్రియాన్నీ కూడా అవసరం లేకపోతే ఉపయోగించను అని ఒక ధృఢమైనటువంటి నిశ్చయానికి రండి ఇప్పుడు. అందుచేత నన్ను మీరు చూడడం ముఖ్యం కాదుగా. అందుచేత కళ్ళు మూసుకుని కూర్చోవాలి. అంతేగా. ఆ ఏకాగ్రత. ఏది చెయ్యాలనుకుంటున్నారో అది తప్ప మిగతా అంతా చెయ్యడం మానెయ్యాలి. తర్వాత విషయం. -- ఏది చెయ్యాలనుకున్నామో, ఎంతసేపు చెయ్యాలనుకున్నామో అది అంత సేపూ చేసి తీరడం -- ఇవన్నీ కూడా ఈ కూర్మావతారం సాధనకి ఉపయోగపడతాయి. 5 గంటలు జపం చేశాను మాష్టారూ. పుస్తకం తీయగానే నిద్రొస్తోంది మాష్టారూ అంటే అర్థం ఏమిటి? 5 గంటలు జపం చేయగలిగారు. పుస్తకం తీయగానే నిద్రొచ్చింది. అంటే నా అనుమానం ఏంటంటే వాళ్ళు నిద్ర పోతూనే జపం చేశారని. ఎందుచేతనంటే జపం చేస్తున్నప్పుడు బుర్ర పని చెయ్యఖ్ఖర్లేదుగా.

మనలో ఉన్నటు వంటి ఈ బలహీనతను మీరు అర్థం చేసుకోండి. ఈ బలహీనతల మీద మీరు విరుచుకు పడాలి. దాన్నేం ఏమంటాం - మంథన - సముద్ర మంథన. మనకి మనవి చాలా ఇష్టంగా అనిపిస్తాయి. చాలా సరైనవిగా కనిపిస్తాయి. సరైనవి కావవి. సరైనవి అయ్యుంటే ఇలా ఉండి ఉండేం వాళ్ళం కాదు.

అందుచేత ఆ మంథన - కవ్వం - చిలకటం. అది అలవాటు చేసుకోండి కూర్మావతార ప్రక్రియకి. మిమ్మల్ని మీరు శస్త్రచికిత్స చేసుకోవాలి. కోసుకోవాలి. బైసెక్ట్ చేసుకుంటూ కూర్చుని గంటలు గడిపేశాం మాష్టారూ. పేజీలు నింపేశాను అన్నీ. ఇప్పటికి 5 పుస్తకాలు



వ్రాసాను. ఇంకో 5 పుస్తకాలు వ్రాస్తాను అంటే కాలాన్ని వృథా చేసుకున్నారు కదా. మంథన చెయ్యటంలో నా ఉద్దేశ్యం ఏమిటి?

మీరు రాగద్వేషాలతో పని చేస్తున్నారు అని గుర్తించిన మరుక్షణం ఆపేయండి అది. ఆ ఆలోచన ఆపెయ్యండి. రాగమూ వద్దు, ద్వేషమూ వద్దు. చెయ్యాలి కనుక చేసేయ్యండి. కొంచెం అలవాటు చేసుకోవాలి ఆ ఆలోచనా విధానాన్ని. దాన్నేమంటాం మనం. " వివేకం - వైరాగ్యం" అని పెద్ద పెద్ద మాటలు వాడతాం. పెద్ద మాటలేం వాడఖ్ఖర్లేదు మనం - సుఖంగా జీవించటానికి కావాల్సినటువంటి రెండవ మానసిక స్థితి నేను చెప్పానివాళ. నిన్న ఏం చెప్పాను -- మత్స్యావతారం -- గురించి చెప్పాను. మత్స్యావతారంలో ఏంటి? రుచి. రుచి తిండి మీదే కాదు. ఇంద్రియాల మీద రుచి. ఏం చేస్తాం దానికి. చేపకి గాలం వేస్తాం. ఏం చూపిస్తాం దానికి. ఎర చూపిస్తాం. తిండనే కాదు. ప్రతి ఇంద్రియానికి దానిక్కావలసి నటువంటి గాలం ఉంది. ఆ అహంకారాలు - మమకారాలు వదిలేసు కుందాం. నిన్న చెప్పిందది. ఇవాళేం చెప్పాను? వదిలేసుకున్న తర్వాత బహిర్ముఖ ప్రవృత్తిని ఆపుకోండి. అంతర్ముఖ ప్రవృత్తిలోకి వెళ్ళండి. ఎక్కడ కూర్చున్నా అక్కడ ప్రయత్నించండి. ముఖ్యంగా ఈ ఆశ్రమానికి వచ్చినప్పుడు, ఇక్కడికి వచ్చినప్పుడు అసలు మాట్లాడుకోవద్దు మీరు. చర్చించుకోకండి మీరు. చర్చించుకుంటే జ్ఞానం వచ్చేసుంటే ఈ పాటికి అందరికీ వచ్చేసి ఉండేది. ఇది చర్చల వల్ల వచ్చేది కాదు. ఈశావాస్యోపనిషత్తులో ఓ మంత్రం ఉంది. అది ఎవరిని వరిస్తుందో వాళ్ళకి వస్తుంది తప్ప నీ ప్రయత్నం వల్ల రాదన్నాడు. నేను సాధనలు చేసేస్తున్నాను. నేను ధ్యానాలు చేసేస్తున్నాను. దానివల్ల నాకేదో భగవధ్యానం వస్తుంది అంటే రాదు.

యత్ర యోగేశ్వరః కృష్ణో యత్ర పార్థో ధనుర్ధరః
తత్ర శ్రీర్విజయో భూతిః ధ్రువానీతి ర్మతిర్మమ ॥ (గీత 18-78)

అర్థం :- యోగేశ్వరుడైన శ్రీకృష్ణ భగవానుడూ, ధనుస్సు ధరించిన అర్జునుడూ ఉండేచోట సంపద, విజయం, ఐశ్వర్యం, నీతి నిలకడగా ఉంటాయని నా విశ్వాసం.

ఆ బాస్‌ని కాకా కొట్టుకోవచ్చు కదా. దానికింత మీరు కష్టాలు ఏం పడఖర్లేదు. ఆ సమత్వం. అలా ఉండిపోవడం అభ్యాసం చేయండి. కాని భోం చేస్తూ అలా ఉండిపోతే? మరి వడ్డించే వాళ్ళకి కష్టం. పెట్టే వాళ్ళకి కష్టం. అందుచేత అప్పుడు కాదు. అర్ధమైంది కదా. సాధ్యమైనంత వరకూ ఆ మానసిక స్థితిని తెచ్చుకోటానికి ప్రయత్నించండి. కూర్మావతార ప్రక్రియను. మనం ఈ 10 రోజుల్లో కల్కి అవతారం వరకూ వెళ్ళాలి. అందుచేత ఈ మానసిక స్థితులు మీరు చర్చించుకోవాలి. గంటలు, గంటలు కాదు. ఓ 5 నిముషాలు, 10 నిముషాలు. మాట్లాడుకోవడం ఆపేసుకోవడం........ ఉండిపోవడం. అలా ఉండి పోయినప్పుడే

యదా యదా హి ధర్మస్య గ్లాని ర్భవతి భారత ।
అభ్యుత్థాన మధర్మస్య తదాత్మానం సృజామ్యహమ్॥ (భ. గీత 4-7)

అర్థం :- ఈ లోకంలో ధర్మం అధోగతి పాలై ఆ ధర్మం ప్రబలినప్పుడల్లా నేను ఉద్భవిస్తుంటాను.

నువ్వు దాన్ని పుట్టనివ్వాలి. దానికి సమయం ఇవ్వాలిగా. ఎదుటి వాడిని మాట్లాడనిస్తేగా పాపం వాడు మాట్లాడేది. మనం ప్రశ్నల మీద ప్రశ్నలు వేస్తాం. మాటలు మీద మాటలు. ఉదాహరణకి నయాగారా జలపాతానికి వెళ్ళారట కొంతమంది భారతీయులు. నయాగారా జలపాతం తెలుసా మీకు. ఏంటి దాని గొప్పదనం! ప్రపంచంలో అన్నింటికంటే ఎత్తునుంచి పడేటటువంటి జలపాతం. చాలా పెద్దగా చప్పుడవుతుందిట. అప్పుడు గైడు అన్నాడుట, మీరొక్కసారి మాట్లాడడం ఆపేస్తే నయాగారా



జలపాతం హోరు వినిపిస్తుందయ్యా అన్నాడుట. కొంచెం ఆలోచనలు ఆపగలిగితే ఆ భగవంతుడి యొక్క 'ఓం' అనే నాదం వినిపిస్తుంది. లేకపోతే వినిపించదు.

నయాగారా జలపాతం హోరే వినిపించకపోతే ఈ ఓంకారం ఎక్కడ నుంచి వినిపిస్తుంది మీకు. మనస్సులో- ఇన్ని ఆలోచనలుంటే. మరైతే ఇంక మేం కూర్చుంటాం మాష్టారూ. కాలేజీకి వెళ్ళను. గంగలో దిగుతారు. వంట చెయ్యను. మొత్తం గంగలో దిగుతారు కలిసి. బాధ్యతలు పూర్తి అయ్యాక కూర్చోండి. అర్ధమైంది కదా! ఇది ఈ విషయం అర్థం చేసుకున్నాక. ఇంకొక్క విషయం మాత్రం గుర్తుంచుకోండి మీరు. నిన్న నేనో ప్రశ్న వేశాను మీకు. గురువుని మీ కోసమే అడుగు తున్నారు తప్ప ఇతరుల కోసం మీరు ఎప్పుడైనా ఏదైనా అడిగారా.

ఆహారం తిన్న తర్వాత వజ్రాసనం ఎంత మంది వేస్తున్నారు. ఈసారి నుంచి వరుసగా క్రమంగా వెయ్యండి. మానకండి. చెప్పినవి వదిలేయకండి. వజ్రాసనం వేసిన తర్వాత, నేను తిన్న ఈ ఆహారం ఆకలిగా ఉన్న ప్రాణులకి చెందుగాక అని మీరు మనస్ఫూర్తిగా అనుకుంటే అనేక ఆకలి చావుల నుండి అనేకులను మీరు తప్పించిన వాళ్ళవుతారు. ఆ మాత్రం సహాయపడలేరా మీరు గురువులకి. మీరు కడుపునిండా తింటున్నారు కదా! తిన్నాకేపన్నీ చెయ్యండి వాళ్ళకి. సామూహికంగా చెయ్యండి. మా ఇంటి దగ్గర చేస్తాం మాష్టారూ. రాదు ఫలితం. ఎవడింట్లో కూర్చుని సైనికుడు యుద్ధం చేస్తే ఏమౌతుంది? ఎవడింట్లో వాడు కూర్చుని యుద్ధం చేయగలడా? ఎప్పుడీ పిచ్చి భ్రమ నుంచి మీరు బయట పడతారు? ఎవరింట్లో వాళ్ళు కూర్చుని ఏమీ చెయ్యలేరు. ఉత్తినే నటన చెయ్యగలరు మీరు. మిమ్మల్ని మీరు మోసగించుకుంటారంతే. ఆహారం అయిపోయిన

తర్వాత సామూహికంగా కూర్చుని నేను కడుపునిండా తిన్నాను. భగవంతుడి యొక్క అనుగ్రహం ఉంటేనే మనం తినగలం.

నాకు చాలా సార్లు అలా జరిగింది. అంతా సిద్ధంగా ఉంటుంది. ఏదో పని వస్తుంది తినలేను. అందుచేత మనం తినేశాం కనుక ఏదో గొప్ప అనుకోకండి. అది అనుగ్రహమే. ఈ అనుగ్రహం లేనటువంటి వాళ్ళు చాలా మంది ఆకలి చావులు చచ్చిపోతున్నారు విదేశాలలో అక్కడా. వాళ్ళకోసం ఈ మాత్రం కష్టపడలేరా మీరు. మాకేం లాభం అని అడిగాడొకడు. బ్రహ్మానంద పడిపోయాను. అమ్మయ్య. ఈ ప్రశ్న తట్టలేదు. ఈసారి మా గురువుగారిని అడుగుతాను. కాని మా గురువుగారు నాకంటే తెలివైన వారు. ఆయన 1990లోనే పోయారు. ఆయన్ని ప్రశ్నించకుండా. ఇంక నేను మా గురువుని అడగలేనుగా.

అందుచేత మీ మనస్సునలాగ మోసగించుకోకండి. చెప్పింది చెయ్యండి. దాని యొక్క ఫలితం మీకు తర్వాతర్వాత తెలుస్తుంది ఈ చిన్న భావన. ఓ విశాలమైనటువంటి క్షుదార్తుల ఆకలిని సామూహికంగా రూపు మాపుతుంది.

ఇది మొదలెట్టిన క్రొత్తలో అప్పుడు భూకంపం రాలేదూ, మధ్యప్రదేశ్‌లో. ఇక్కడ చేయించినవి మీకు చాలా అర్థం కావు. అర్థం అయ్యేసరికి నేనుండను. కాని అప్పుడు భూకంపం వచ్చాక వార్తా పత్రికలో పడింది. మీకు గుర్తుందో లేదో. అప్పటికి వారం రోజుల నుండి చేస్తున్నాం మనం. ఈ ప్రక్రియ వార్తా పత్రికలలో పడింది. 7 రోజుల బట్టి మేం ఇరుక్కుపోయాం. కాని మాకు ఆహారం ముడుతూనే ఉంది. ఆకలి లేదని పేపర్లో పడింది. మరి అంత అద్భుతమైనటువంటి ప్రక్రియ ఎందుకు చెయ్యలేరు మీరు? అంటే మన మానసిక స్థితి ఎంత నీచంగా ఉందో



అర్థం అవుతోందా! కడుపునిండా తిన్నాం. ఓ 10 నిముషాలు వజ్రాసనంలో కూర్చుని నేను తిన్నటువంటి ఆహారం ప్రపంచంలో ఏ ప్రాణికైనా ఆకలిగా ఉంటే వాడికి కూడా కడుపు నిండుగాక అనుకోండి. ఏంటి ఇందులో మీకు కష్టం. అనలు ఆ ఉదాత్తమైన భావన మన మనస్సులోకి దూరడం లేదు. చెయ్యాలనిపించడం లేదు. అంత అద్భుతమైన భావన. దానికి కారణం ఆహారంలో దోషం. అందుకే ఇది చెప్పడం.

పచ్చికూరలు తింటే సులభంగా వస్తుంది. పచ్చి కూరలు తిని బ్రహ్మోపదేశం తీసుకున్నప్పుడు మీరు చేసిన ప్రతిజ్ఞ ఏంటి? గుర్తుందా అసలు? తల్లీదండ్రీగా ఉంటాము అని. తల్లి, తండ్రి తిండేగా ముందు పెట్టేది. పెట్టండి తిండి. నేను మీకు పద్ధతులు చెపుతున్నానుగా ఎంత సులభంగా ప్రపంచానికి తిండి పెట్టవచ్చో. ఏమీ చెయ్యట్లేదు. ఎందుకు చెయ్యలేరది. కాని మా ఇంటి దగ్గర చేస్తాం మాష్టారూ అని మోసగించకండి. అది పద్ధతి కాదు. ఇక్కడికి రావాల్సిందే. ఇక్కడి కంటే ఇక్కడకు కాదు. మీరొక గుంపు తయారుచేసుకోండి. కనీసం పది మంది. ఇక్కడికే వచ్చేయమని నేను అనను. ఇక్కడి కొచ్చి చేస్తే ఇలాంటి చర్చలు మనం ఇక్కడ చేసుకుంటూ ఉంటాం కనుక వాతావరణం ఇంకా అనుకూలంగా ఉంటుందని అర్థం. లేదు, మీరు ఇంటి దగ్గరే చేసుకోదలచుకుంటే మీరు ఇంటి దగ్గరే గుంపు ఏర్పాటు చేసుకోండి. 50% పచ్చికూరలు తినండి. ఆ ఆహారం మాత్రమే వెడుతుంది. పచ్చికూరలే వెళతాయి. మిగతా కూరలు పంపించలేం. ఆకు కూరలే శ్రీకృష్ణుడు పంచగలిగాడు. చాలా రహస్యాలు ఉన్నాయి మహాభారతంలో. అందుచేత చాలా పద్ధతున్నాయి. మీకు చాలా పద్ధతులు ఎందుకు చెపుతున్నానో వివరించి చెప్పేంత సమయం లేదసలు. ప్రస్తుతం థియరీ చెబుతున్నాను! ప్రయోగాలు చెయ్యండి. మరి గుంపులేదు ఏం చేద్దాం. ఒక్కడినే కూర్చుని చేసుకోవద్దన్నారుగా అని పడుకుంటే నేనేం చేసేంది. ఎవరూ లేకపోతే ఒకళ్ళు

చేసుకోండి. కాని అది అధమం. మధ్యమం ఏంటి? కుటుంబ సభ్యులందరూ కలిసి చేసుకోవడం. ఉత్తమం ఏంటి? ఆశ్రమంలో చేయడం.

-- కూర్మాంగా నీవ సర్వశః --

భావన అర్థం చేసుకోండి. మత్స్యావతార ప్రక్రియలో ఉండేటటువంటి అహంకార మమకారాలను వట్టులోంచి బయటవడి, ఇంద్రియాలను అంతర్ముఖ యాత్రగా మార్చుకుని, మనం తిన్నటువంటి ఆహారం పది మందికీ అందుగాక, ప్రపంచంలో ఉన్నటువంటి ప్రతి ప్రాణికీ అందుగాక అనేటటువంటి భావనతో ఇవాళకిక్కడ కామా పెడదాం. రేపు కొనసాగిద్దాం.

**స్వస్తి ప్రజాభ్యః పరిపాల యంతాం**

**న్యాయేణ మార్గేణ మహిం మహీశాః।**

**గో బ్రాహ్మణేభ్యః శుభమస్తు నిత్యం**

**లోకాః సమస్తాః సుఖినో భవంతు॥**

**కాలే వర్షతు పర్జన్యః పృథ్వీ సస్యశాలినీం**

**దేశోయం క్షోభరహితో బ్రహ్మణాః సంతునిర్భయాః।**

**సర్వే భవంతు సుఖినః సర్వేసంతు నిరామయాః**

**సర్వభద్రాణి పశ్యంతు మా కశ్చిత్ దుఃఖ మాప్నుయాత్॥**

**అపుత్రాః పుత్రిణః సంతు పుత్రిణః సంతు పౌత్రిణః।**

**నిర్ధనాః సధనాః సంతు జీవంతు శరదాం శతం॥**

**ఓం శాంతిః శాంతిః శాంతిః -**



ఈ 'మంత్రం' వరాహవతారానికి మొదలు. మత్స్యకూర్మవరాహ అంచేత రేపు ఈ మంత్రంతో మొదలుపెడదాం. వరాహ అవతార ప్రక్రియ. మత్స్యకూర్మ అవతారాలు అంతరిస్తే ఏం జరగాలో చెప్పాను కదా. అహంకారం - మమకారం మిమ్మల్ని నియంత్రించకూడదు. దాని తర్వాత ఇంద్రియాలు అంతర్ముఖం అవ్వాలి.

# వరాహా అవతారం

తేది : 30 - 9 - 2000 6 - 30 టు 7 - 30 పి. యం.

**నవరాత్రుల కాలం యొక్క గొప్పదనాన్ని గుర్తించండి :-**

భారతీయ చేతనత్వ విజ్ఞానంలో 9 చేతనత్వ స్థాయిలుంటాయి, 10వది, ఈ 9 చేతనత్వస్థాయిల యొక్క కలయిక. దీనిని పది అవతారాలుగా మనం గుర్తించాం. ఈ 10 అవతారాలు మీలో జరగాలి. 'అవతరణ', దిగుట అనేది మీలో జరగాలి. 'విద్య' అనేది బయట జరుగదు. లోపల జరుగుతుంది. బి.ఎ. చదివారు. బి.ఎస్సీ. చదివారు. ఎమ్.ఎ. చదివారు. ఇంగ్లీష్ చదివారు. మీ మస్తిష్కంలో ఉంటుంది కదా. మీ బుర్ర లోపల ఉంటుంది. బయట ఎంత గొప్ప ఉపన్యాసం విన్నా అది మీకర్థం కానంత వరకూ వృధాయేగా.

ఐన్‌స్టీన్ జర్మనీ భాషలో మాట్లాడాడు. థియరీ ఆఫ్ రిలటివటీ గురించి అద్భుతంగా మాట్లాడాడు. మనకేం అర్థం కాదు. ఎందుకర్థం కాదు? జర్మన్ భాష రాదు కనుక. ఎక్కడ లేదు జర్మన్ భాష - మన మస్తిష్కంలో లేదు. అది అర్థం చేసుకోండి. చెప్పేదేదో మీలో ఉండాలది. అది మర్చిపోయాం మనం. బయట వెతుక్కుంటాం. బయట ఉన్నది మీలోకి వెళితే, మీకు ఉపయోగపడుతుంది, కాని బయట ఉన్నది మీకు ఉపయోగపడటానికి కొన్ని నియమాలున్నాయి. అవి మర్చిపోయాం మనం. ఈ ఇంగ్లీషు చదువులు చదివి భారతీయ ఆధ్యాత్మిక సూత్రాలు మర్చిపోయాం. బయట ఉపయోగపడేటటువంటి విషయాలు మీ ఇష్టం వచ్చినట్టు జరగవు. విత్తనాలు నాటాలి. ఎండాకాలంలో నాటితే ఏమౌతుంది? మీకు పంట రాదు. మీ ఇష్టం వచ్చినప్పుడు నాటటానికి



వీలు లేదు కదా. అలాగే చేతనత్వ విజ్ఞానమును " నవరాత్రుల్లో " మాత్రమే నాటుకోగలరు. అది అర్థం చేసుకోండి. ఇంకో దారేం లేదు. మాకు సమయమున్నప్పుడు మేం నేర్చుకుంటాం మాష్టారు అంటే మార్చిలో వాడు పరీక్ష రాయలేదు. మళ్ళా ఎప్పుడు వ్రాయాలి? సెప్టెంబర్‌లో వ్రాయాలి. మేం మధ్యలో వ్రాసేస్తాం మాష్టారు అంటే నువ్వు వ్రాయలేవు. నువ్వు స్వయంగా వైస్ ఛాన్సలర్‌వే అవ్వొచ్చు. విద్యాశాఖామంత్రివే అవ్వొచ్చు. అయినా వ్రాయటం కుదరదు. మార్చ్‌లో వ్రాయకపోతే సెప్టెంబర్. సెప్టెంబర్‌లో వ్రాయకపోతే - మార్చ్.

అలాగే చేతనత్వ విజ్ఞానమును మీరు అర్థం చేసుకోవలసిన కాలం "నవరాత్రులే". ఇంకో కాలంలో మీకు చేతనత్వ విజ్ఞానం అర్థం కాదు. మరి అయితే చేతనత్వ విజ్ఞానమును మిగతా కాలాల్లో చదువుకోవచ్చా! చదువుకోవచ్చు. పరీక్ష వ్రాయటానికి ముందు మధ్యలో జూన్, జులై నుంచి చదవటం మొదలుపెడతారు మీరు. ఎందుకు జూన్, జులై నుంచి చదవటం మొదలుపెడతాం? పరీక్ష ఒక గంట ముందు మొత్తం పాఠ్యాంశం చదవలేం కనుక.

**చేతనత్వ విజ్ఞానంలోని ఐదు నవరాత్రులు :-**

అలాగే ఐదు నవరాత్రుళ్ళు ఉగాది నుంచి మొదలౌతాయి మీ చేతనత్వం విజ్ఞానంలో. ప్రతి సంవత్సరము ఒకటే సిలబస్ కదా ఏ విశ్వవిద్యాలయానికి అయినా. జూన్, జులైల్లో వాటిని తెరుస్తారు. మార్చ్, ఏప్రియల్‌లలో పరీక్షలయిపోతాయి అంతేగా. అదే విధంగా ప్రకృతిలో ఉగాది నుంచి మొదలైనటువంటి "రామ నవరాత్రులు", జ్యేష్ఠ మాసంలో వచ్చేటువంటి "గాయత్రీ నవరాత్రులు", తర్వాత భాద్రపద మాసంలో వచ్చేటటువంటి "గణేశ నవరాత్రులు" , ఆషాఢ మాసంలో వచ్చేటటువంటి

"జగద్గురు నవరాత్రులు" ఇంత వరకూ ఎప్పుడు రాలేదు ప్రపంచంలో. మనమే మొదలుపెట్టాం. మొట్టమొదటిసారిగా ఈ సంవత్సరము "జగద్గురు నవరాత్రులను". ఇప్పుడు ఆశ్వీయుజ మాసంలో వచ్చే "దేవీ నవరాత్రులు". ఇవి కాక ఇంకో అద్భుతమైన కాలం రాబోతోంది.

**బృహత్సామ తథా సామ్నాం గాయత్రీ ఛందసామహమ్।**
**మాసానాం మార్గశీర్షోహం ఋతూనాం కుసుమాకరః॥ (భ॥గీ॥ 10-35)**

అర్థం: నేను సామవేద గానాలలో బృహత్సామాన్ని, ఛందస్సుల్లో గాయత్రిని, మాసాలలో మార్గశిరాన్ని, ఋతువులలో వసంతాన్ని.

భగవద్గీతలో జగద్గురువైనటువంటి శ్రీ కృష్ణుడు చెపుతాడు మాసాలలో మార్గశీర్ష మాసమును నేనే అని. అది డిశెంబర్ నెలలో వస్తుంది. ఆ పూర్ణిమ "దత్తజయంతి". జగద్గురువుకి - దత్తుడికి ఉన్నటువంటి సంబంధం. నా కోరిక ఆ నెల రోజులూ అపూర్వంగా జరగాలని. కాని ఆ నెలరోజులూ ఎలా జరగాలంటే అపూర్వంగా జరగాలి. "మాసానాం మార్గశీర్షోహం" (I am the way ) అన్నాడు క్రీస్తు. ఆ తారీకుల్లోనే పుట్టాడు క్రీస్తు కూడా. డిశెంబర్ 25 క్రీస్తు యొక్క నిజమైన పుట్టిన రోజు కాదది. ఆధ్యాత్మిక పుట్టినరోజు. కాని ఈ కాల వివరణ మీరు చాలా జాగ్రత్తగా గుర్తుంచుకోండి.

1. శ్రీరామ నవరాత్రులు 2. శ్రీగాయత్రీ నవరాత్రులు 3. శ్రీగణపతి నవరాత్రులు 4. శ్రీజగద్గురు నవరాత్రులు. 5. శ్రీదేవీ నవరాత్రులు.

దీని యొక్క పరిణితి మార్గశిర మాసంలో జరిగి, సంక్రాంతిలో ఫలిస్తుంది. జనవరిలో సంక్రాంతి జరుగుతుందంటే? ఒక అడుగు పైకెక్కుతారు మీరు. భీష్ముడుకి కూడా కుదరదు నా ఇష్టం వచ్చినప్పుడు చేసుకుంటానంటే. అంచేత మాకు వీలు పడటంలేదు మాష్టారు అంటే



నేనేం చెయ్యలేను. వీలు కలుగచేసుకోవాలి మీరు. అంచేత వీలు కలుగచేసుకోవటానికి నియమాలు చెపుతూ వస్తున్నాను.

**శరీర శాస్త్రం మొదటి అవతారం :-**

మొట్టమొదట - మత్స్యావతార - ప్రక్రియ చెప్పాను నేను మీకు. మత్స్యావతార ప్రక్రియ అంటే ఏం చెప్పాను? మన శరీరంలో ఉండేటటువంటి న్యూరోట్రాన్స్‌మీటర్స్. మన శరీరంలో ఉంది మత్స్యావతారం. దాని ప్రక్రియ అంతా కూడా మన శరీరంలోనే ఉండేటటువంటి "న్యూరాన్స్". ఏదైతే ఈ ఎమ్.డి. వైద్యులు చెపుతున్నారో, అంతకంటే ఎక్కువ వైద్య విజ్ఞానం మీకు మత్స్యావతారంలో దొరుకుతుంది. దాని గురించి ఇష్టం ఉన్నవాళ్ళు. (పబ్లిషర్: డాక్టరు వేంటేశ్వర రావుగారు చెపుతూ ఉంటారు) నేర్చుకోవచ్చు మీరు. శరీర శాస్త్ర విజ్ఞానం అంతా మత్స్యావతారంలో చెప్పబడింది. కూర్మావతారం నుంచి అవతార ప్రక్రియలో మీకు బుద్ధుడి కంటే ముందు వరకు చేతనత్వ విజ్ఞానం చెప్పబడింది. బుద్ధుడు తరువాత చేతనత్వ విజ్ఞానం అయిపోతుంది. - బుద్ధి - అంచేత మనం ఏదో ఆధ్యాత్మికత గురించి మాట్లాడుతున్నాం అన్నది మర్చిపోండి మీరు.

మీ జీవితాలలో ఉపయోగపడనటువంటిది ఎంత గొప్పదైనా వృథాయే. కానీ ఈ విద్య ఉందే మనం ఇప్పుడు నేర్చుకునేటటువంటి విద్య రాబోయే రెండు, మూడు సంవత్సరములలో ప్రపంచంలో ఈ ఒక్క విద్యే మిగులుతుంది. మిగతా విశ్వ విద్యాలయాలన్నీ మూతపడిపోతాయి. చేతనత్వ విజ్ఞానం ఇంకో పేరుతో రావచ్చు. అది వేరే విషయం. దానికి పేరు వాళ్ళు బయోటెక్నాలజీ అని పెట్టవచ్చు. జెనటిక్ ఇంజనీరింగ్ అని పెట్టొచ్చు. కాన్షియస్‌నెస్ టెక్నాలజీ అని పెట్టేయవచ్చు. దాని యొక్క

సుదూర ప్రతిధ్వని, ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీగా వచ్చింది. నేను చెప్పేఈ ఐ.టి. విద్యకి చాలా దూరంగా ఉంది. అక్కడ నుంచే ఆవిర్భవిస్తుంది ఇదంతా. అంచేత మనం నేర్చుకున్నటువంటి పురాతన మైనటువంటి, నిత్యనూతనమైనటువంటి, శాశ్వతమైనటువంటి విద్య, ఎలా జీవించాలో తెలిపేటటువంటి విద్య, మీకు అమృతత్వాన్ని ప్రసాదించేటటువంటి విద్య.

**రాబోయే మార్పులు, ప్రమాదం :-**

అతి త్వరలో ప్రపంచంలో మృత్యువు ఉండదు. దాన్ని మీరు ఖచ్చితంగా గమనించగలుగుతారు. మనలోనే చాలామంది అటువంటి వ్యక్తులని చూడగలుగుతారు. అది మీరే కావచ్చు. నేర్చుకుంటే సంభవమే అది. జెనటిక్ ఇంజనీరింగ్ చాలా దగ్గరకు వచ్చేసింది. దానికి కేవలం మన ఋషులు చెప్పినటువంటి ఈ చేతనత్వ విజ్ఞానమును కలుపుకోగలిగితే "అమరులు" అయిపోతారు. కానీ 2,3 నిమిషాలలో అమరులవ్వరు. 2,3 గంటలు పారాయణ చేసి అమరులవ్వరు. కష్టపడాలి. బాగా కష్టపడాలి. కష్టపడదలచుకున్న వాళ్ళకి ఈ ఆశ్రమం పెట్టాను నేను. ఆ విధంగా కష్టపడదలచుకున్న వాళ్ళకే ఈ ఆశ్రమం. వీలు దొరకటం లేదు మాష్టారు. వీలు చేసుకోవాలి మాష్టారు!!! క్రొత్త విజ్ఞానం ఏది వచ్చినా కూడా ముందు కష్టంగానే ఉంటుంది. ఇప్పుడు కంప్యూటర్ సైన్సెస్ ఉన్నాయి ఎవరు చదువుతున్నారు? బి.ఏ. చదివిన వాడూ చదువుతున్నాడు. బి.కాం. చదివిన వాడూ చదువుతున్నాడు కదా. అందరూ చేసేస్తున్నారు. కానీ ఖచ్చితంగా ఇంకో 2,3 ఏళ్ళలో నియమం, ప్రతిబంధకం వస్తుంది బి.ఎస్సీ. కంప్యూటర్స్ చదివిన వాళ్ళు మాత్రమే కంప్యూటర్ నేర్చుకోవాలి. మిగతావాళ్ళు కంప్యూటర్ నేర్చుకునేందుకు వీలుండదు అని. సహజం అది.



ఇక్కడ అలా జరిగే ప్రమాదం ఉన్నది. ఓ నియమం పెట్టి చేతనత్వ విజ్ఞానంలో మీరు ఈ స్థాయికి వచ్చినప్పుడు మాత్రమే ఈ కోర్సుకి హాజరుకావచ్చు అనే నియమం పెట్టే ప్రమాదం ఉన్నది. దాన్ని గమనించి నా ప్రయత్నాలు నేను చేస్తున్నాను. సాధ్యమైనంత వరకు మీకు ఈ విద్యను అథారిటేటివ్‌గా నేర్చుకునేటటువంటి విధంగా తయారుచేస్తాను. ఇప్పుడు భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం వాటిల్లో చెపుతున్నాం కదా. 8వ తరగతి రసాయన శాస్త్రం, 9వ తరగతి రసాయన శాస్త్రం, ఇంటర్మీడియట్ రసాయన శాస్త్రం, బి.ఎస్సీ. రసాయన శాస్త్రాలలో తేడాలు ఉన్నాయి కదా. అలాగే మీరు చేతనత్వ విజ్ఞానం యొక్క అవధులు నేర్చుకుని ఇక్కడ నుంచి ఆ సర్టిఫికెట్స్ తీసుకుని వెళ్ళాలి. కాయితం ముక్కలని కాదు, ఆ జ్ఞానాన్ని పొందాలి. అయితే ఏం ఉంది మాష్టారు ఫీజ్ చెప్పేయండి. మేము సర్టిఫికెట్స్ తీసుకుంటామంటే ఎందుకు పనికి రావు ఆ సర్టిఫికెట్స్. ఆ జ్ఞానాన్ని కనుక మీరు నేర్చుకుంటే ఖచ్చితంగా రేపు ప్రపంచానికి మీరే మార్గదర్శకులు అవుతారు.

**మత్స్యావతారం - స్పందనలు :-**

అదీ ఈ నవరాత్రుల్లో నేనిచ్చే గ్యారంటీ. కాని కష్టపడాలి మీరు. ఇక్కడ ఏం చెపుతాను ఈ 9 రోజుల్లో. నేను సూచనలను మాత్రమే ఇవ్వగలుగుతాను.

మత్స్యావతారం - న్యూరోహార్మోన్స్ - న్యూరో ట్రాన్స్‌మీటర్స్. బయోకెమిస్ట్రీ భాష అది. మన భాషలో ఏం చెప్పుకుంటాం? బాహ్య జగత్తులో జరుగుతున్నటువంటి సంఘటనలు మనం ఎలా ప్రతిస్పందిస్తాం? బాహ్య జగత్తులో ఒక సంఘటన జరుగుతోంది అని ఎలా తెలుస్తోంది? ఎన్ని రకాలుగా మీరు స్పందించగలరు. వాసనలను బట్టి స్పందించగలరు

కదా. ఎవరు స్పందించలేరు వాసనలకి? అందరూ. అది ఒక న్యూరో హార్మోన్స్ , న్యూరో ట్రాన్స్‌మీటర్స్ .

రుచి - ఉప్పెక్కువయిందా? కారం ఎక్కువైందా? అని ఎవరికి తెలీదు. అందరికి తెలుసు కదా. అది ఒక రకమైనటువంటి న్యూరో ట్రాన్స్‌మీటర్. శాస్త్రవేత్తలు న్యూరో ట్రాన్స్‌మీటర్ అన్నారు. మనం రుచి అన్నాం. ఎన్ని రకాల రుచులున్నాయి? ఆరు రకాల రుచులు. అది కూడా మీకు తెలుసు కదా. ఎన్ని రకాల న్యూరో ట్రాన్స్‌మీటర్స్ ఉన్నాయన్నమాట రుచులకి - ఆరు రకాలైనటువంటి న్యూరో ట్రాన్స్‌మీటర్స్ ఉన్నాయి. ఎక్కడ ఉన్నాయి అవి? రుచి చెప్పేదెక్కడుంది? దేని మీదుంది? బొటకన వ్రేలి మీదా! కాదు. నాలిక మీద. అంచేత నాలికను ఎన్ని భాగాలుగా చేసుకోవచ్చు మీరు. ఆరు రకాలుగా. అంతే కదా. ఇది విజ్ఞానం.

**మనస్సులు మార్చే వశీకరణ విజ్ఞానం :-**

ఈ విజ్ఞానం క్రమబద్ధంగా నేర్చుకుందాం మనం. ఇక్కడ నేర్చుకోని ఇతరులకి నేర్పుదాం. మిగతా విజ్ఞానాలన్నీ గంగలో దిగిపోతాయి. ఈ విజ్ఞానం మాత్రం ఎప్పటికీ నాశనం కాదు. ఎంచేతనంటే ఈ విజ్ఞానం బాహ్యజగత్తులో చెప్పబడినా, చెప్పబడకపోయినా రుచి రుచిగానే ఉంటుంది. అంతేగా. వాడు విజ్ఞానం చదవలేదు. పంచదార నోట్లో పెట్టుకున్నాడు. చేదుగా అనిపిస్తుందా అతడికి. జ్వరంగా ఉంటే రుచి మారుతుంది. అయినా తెలుసు కదా మీకు జ్వరంగా ఉంటే రుచి మారుతుందని. అంచేత శాశ్వత, సత్యనూతన, సనాతనమైనటువంటి శాస్త్రం ఇది. అందుకు చెప్పేది. దీని గురించి అవగాహన మీరు అభివృద్ధి చేసుకోవచ్చు. అవగాహన వృద్ధి చేసుకొని ఈ రుచుల మీద మీరు ఆధిపత్యం సంపాదించుకుని, మనుషుల యొక్క మనస్సులు మార్చవచ్చు.



అందువల్ల ఆహారం ద్వారా ఏం మారుతుంది? "మనస్సు". దాని కోసం చెప్తున్నా, ఈ విజ్ఞానం నేర్చుకోండి. ఈ విజ్ఞానానికి డిగ్రీ అవసరం లేదు. ఈ విజ్ఞానం ఉంటే మీరు ఇతరుల మనస్సు మార్చేయవచ్చు. ఎలా మారుస్తారు?

శిరిడీ సాయి విభూతి ఇచ్చి అలా మార్చగలిగేవాడు. ఆ విద్య మీరూ నేర్చుకోవచ్చు. కానీ ఆ విద్యను నేను ఇంక ఇలాగ చెప్పలేను కదా. ఇంక అది నేర్చుకోవాలంటే చాలా కష్టపడాలి. మీకు నాలుక యొక్క మ్యాప్ తెలియాలి. "వజ్రోలి" ప్రక్రియ ఒకటుంది. నాలుక వెనకాతల మడతపెట్టేటటువంటి పద్ధతి ఉంది. నాలుకను కోసుకుని సాధన చేసేటటువంటి అనేక చిత్రవిచిత్రమైనటువంటి సాధనలున్నాయి. ఇదంతా ఏంటి? మీ ఇష్టం అభివృద్ధి చేయటానికి చెప్తున్నా. కానీ ఇష్టం అభివృద్ధి చేయలేదని అర్థమైంది. ఎంచేతంటే తరువాత ఎవరూ వచ్చి అడుగలేదు నన్నింతవరకూ అది ఎలా చేయాలి చెప్పండి మాష్టారు అని. అది విసుగొస్తుంది. లెక్కలు చేసి ప్రపంచ ప్రఖ్యాతి చెందవచ్చు రామానుజం లాగా అంటే - ఓ సరే కానీ అలా అవ్వాలంటే ఏం చెయ్యాలి మీరు? కష్టపడాలి. మీరు కష్టపడగలిగితే ఎంత లాభమో మీకు అర్థం అవుతుంది కదా.

**మత్స్యావతార పరాకాష్ఠ ఏంటి? :-**

దృష్టి-అది వేరేరకమైనటువంటి న్యూరో ట్రాన్స్‌మీటర్స్. అవి ఎక్కడున్నాయి? కళ్ళలో ఉన్నాయి. ఎరుపు రంగుకి, ఎరుపు అని పేరు పెట్టలేనివాడికి కూడా ఎర్రగానే కనిపిస్తుంది. తెలుసున్నవాడికీ ఎర్రగానే కనిపిస్తుంది. అంతే కదా. నిత్యనూతన, శాశ్వత, సనాతన సత్యాలంటే ఇవే. మత్స్యావతార ప్రక్రియలో ఈ ఐదు ఇంద్రియాలు ముక్కు - వాసన,

నాలుక - రుచి, కన్ను - దృష్టి, చెవులు - శబ్దం, స్పర్శ - చర్మం. వీటి విజ్ఞానాన్ని మీరు నేర్చుకుంటే మీలో మత్స్యావతార అవతరణ జరిగినట్టు లెక్క. అప్పుడు ఏమౌతుంది? "సప్త ఋషులు" మీరు చెప్పిన దారిలో నడుస్తారు. మత్స్యావతార ప్రక్రియ యొక్క పరాకాష్ఠ ఏంటి? సముద్రంలో ప్రకృతి మునిగిపోయినా, సప్త ఋషులని చేప తీసుకెళ్ళింది కదా. మనలో ఉన్నటువంటి 7 చక్రాలను ఈ న్యూరో ట్రాన్స్‌మీటర్స్‌ని కదిలింపచేస్తాయి. ఆ విద్య నేర్చుకుందాం. మొదట్లో చెప్పాను నేను.

**అంతర్ జగత్ కదలిక సౌభాగ్య సూర్యోదయం :-**

నిన్న ఏం చెప్పాను? కూర్మావతార ప్రక్రియ చెప్పాను. అంటే ఏంటి? మీలో మత్స్యావతరణ జరిగిపోయిన తరవాత ఇది జరుగుతుంది. మత్స్యావతరణ అంటే ఏంటి - బాహ్య జగత్తు నుంచి వచ్చేటటువంటి స్పందనలకి మీరు పరిపూర్ణంగా స్పందించగలిగినప్పుడు, వాసనలకి స్పందించగలరు, రుచులకి స్పందించగలరు. రంగు , ఆకృతికి స్పందించ గలరు. స్పర్శకి స్పందించగలరు. శబ్దానికి స్పందించగలరు. కానీ ఇదంతా ఏంటి. బయట నుంచి వస్తుంది కదా. బయట నుంచి వస్తున్నటువంటి ఈ విజ్ఞానం వల్ల మీలోపల ఏదో కదులుతుంది. ఆ లోపల జరిగేటటు వంటి కదలికలు పట్టుకోవటం "కూర్మావతార ప్రక్రియ" అది నిన్న చర్చించాను. అంటే ఏంటి? ఎరుపు రంగు అక్కడ ఉంది. దాన్ని చూస్తే రాజకీయవేత్త అయితే ఏం గుర్తొస్తుంది వాడికి. కమ్యూనిస్ట్ పార్టీ గుర్తొస్తుంది. ఎరుపు రంగులో ఏమీ లేదు. కమ్యూనిస్ట్ పార్టీ లేదు, ఏమీ లేదు దానిలో. కానీ వీడి లోపల ఉన్నటువంటి మానసిక స్థితి వల్ల ఆ బయట నుంచి వచ్చినటువంటి ఆ ఎరుపు రంగు, లోపల ఏదో కదలికను తయారు చేస్తుంది. లోపల నుంచి వచ్చిందది. ఆధ్యాత్మికవేత్త చూశాడు.



'సింధూరారుణ విగ్రహా' అని వాడికి లలితాదేవి గుర్తుకు వస్తుంది. బయట ఎరుపు రంగులో లేదు లలితా దేవి. ఎక్కడుంది? లోపలుంది కదా.

అంచేత ఈ ఇంద్రియాలను ఎప్పుడైతే మీరు లోపలికి తీసేసుకో గలుగుతారో అప్పుడేమౌతుంది? బయట నుంచి ఏ విధమైనటువంటి స్పందనలూ లేకుండా, లోపలున్నటువంటి స్పందన బయటకొస్తుంది. ఇన్‌ట్యూషన్ అంటాం. ట్యూషన్ అంటే పాఠం. ఇన్‌ట్యూషన్ అంటే లోపల్నుంచి వచ్చేటటువంటి పాఠం. అంతరాత్మ యొక్క ప్రబోధం. గురుదేవులు దాన్ని ఏమన్నారు **"సౌభాగ్య సూర్యోదయం"**. అది జరగాలి. నేను కళ్ళు మూసుకుని కూర్చున్నాను మాష్టారు మీకేం తెలుసు దోమలెంత కుట్టాయో నన్ను అంటారు. కుడతాయి. కుడితే మీరు గోక్కోవచ్చు. అది వేరే విషయం. గోక్కున్నా మీ మనస్సు మార్చుకోవచ్చు. సినిమా హాల్లో దోమలు కుట్టటం లేదా. నల్లులు కుట్టటం లేదా. అయినా సినిమా చూస్తున్నాం కదా! అలాగ మీలోపలున్నటువంటి ప్రబోధాన్ని బయట ఉన్నటువంటి పరిస్థితులు ఆపజాలవు. మీకా పద్ధతి తెలియాలి. అదెలా వస్తుంది. సైకిల్ బ్యాలెన్స్‌లాగే. ఈత కొట్టటం లాగే. అభ్యాసం చేస్తేనే వస్తుందది. ఇవాళ ఒకసారి కళ్ళు మూసుకుని కూర్చుని మళ్ళా 20 రోజుల తరువాతో, లేకపోతే ఇంకో సంవత్సరమో తర్వాతో మీరు కళ్ళు మూసుకుని కూర్చుంటే రాదు. ప్రొద్దున్నా, సాయంత్రం మీరు కూర్చోవాల్సిందే. ఆ **కూర్చున్నప్పుడు ఏం జరుగుతోంది మీలో? "కూర్మావతరణ"** జరుగుతుంది అని గుర్తుంచుకోవాలి మీరు. "కూర్మావతరణ" అంటే లోపలికి ఇంద్రియాలన్నీ "కూర్మోంగానీ వసర్వశః" అని చెప్పాను కదా. ఇలా ఇంద్రియాలన్నీ లోపలికి వెళ్ళిపోయి అప్పుడు ఆ లోపలున్నటువంటి చేతనత్వం ప్రతిస్పందించినప్పుడు వచ్చేటటువంటి ప్రక్రియ. బాహ్య

జగత్తులోంచి వచ్చేది కాదది. బయట నుంచేం రాదు. దాన్నే ఇన్నర్ వాయిస్ అనేవాడు గాంధీ. క్రీస్తు అనేవాడు లార్డ్ డైవిల్ బి డన్. అర్జునుడు అన్నాడు - కరిష్యే వచనం తవ. లోపల నుంచి వచ్చేటటువంటి వాక్కు అది. బయట నుంచి ఏ గురువూ చెప్పడు. బయట నుంచి ఎంత అద్భుతమైన టువంటి గురువు మీకు చెప్పినా కూర్మావతారం అవుతుందా అది. అవదు. ఎంచేత! మీరు బయట నుంచి విన్నారు. ఆ తేడా అర్థం చేసుకోండి, చాలా జాగ్రత్తగా మీరు. ఏంటా తేడా అర్థం చేసుకోవాలి. బయటనున్నటు వంటి కాంతి కాకుండా, బయట నున్నటువంటి కాంతి మారిపోతుంది ఇది చేస్తుంటే, కూర్మావతారం చేస్తుంటే, అప్పుడేమొస్తుంది! లోపలున్నటు వంటి వెలుగొస్తుంది. ఖచ్చితంగా ఆ వెలుగు "దివిసూర్య సహస్రశః" ఎలా ఉంటుందట అంటే బయట ఉన్నటువంటి సూర్యుడి కంటే 1000 రెట్లు ఎక్కువుంటుంది. అంచేత ఆ వెలుగు రానంత వరకూ అభ్యాసం చేసుకుంటూ ఉండటమే.

**"అజోపి సన్నవ్యయాత్మా"............ అర్థం చేసుకోండి :-**

అంచేత ఆ కూర్మావతార ప్రక్రియ అంటే ఏంటన్నమాట కళ్ళు మూసుకుని ఆ శాంతమైనటువంటి స్థితిలో, ఇంక బయట ఉక్కగా ఉందా, చల్లగా ఉందా, దోమలు కుడుతున్నాయా మర్చిపోండి దాన్ని. ప్రయత్నించండి మర్చిపోవటానికి. ఒకరోజులో రాదు. రెండు రోజుల్లో రాదు. 3 రోజుల్లో రాదు. వచ్చేంత వరకూ చెయ్యటమే. ఎంతవరకూ చెయ్యాలి? ఆ వెలుగు కనిపించేంత వరకు. ది ఇన్నర్ లైట్ అందరికీ కనిపించింది. ప్రతీ సాధకుడికీ కనిపించిందది. అంచేత ప్రపంచంలో లోపలి వెలుగు, బాహ్య వెలుగు కంటే అనేక రెట్లు ఎక్కువ అనేది ప్రతీ సాధకుడూ చెప్పాడు. అందరూ చెప్పారు కదా. మనకెందుకు కనిపించదు. ఎందుకు



కనిపించదు అంటే ప్రయత్న లోపం. ఇక్కడికొచ్చినా ఆ తీవ్రత కావాలి. ఆ తీవ్రత - దాని కోసం ప్రయత్నం చేయండి. బాహ్యామైనటువంటి ఇంద్రియాలనన్నింటినీ ఆపేశాం. ఆ లోపల. ఎక్కడ లోపల? మళ్ళా అజ్ఞాచక్రం దగ్గర చూడమంటారా, సహస్రారం దగ్గర చూస్తారా. చూసినా బయటేగా ఉందది. ఇదంతా మీరు బయట చూస్తున్నారు కదా. శరీరం లోపలే చూసినా బయటే చూస్తున్నారు అది. ఇప్పుడు అర్థం అయిందా చెప్పిన భావం. అంచేత ఇంక వదిలెయ్యండి వీటిని. మరి ఎలా వదులుతాం? అభ్యాసం అది. చెపితే వచ్చేది కాదది. కళ్ళు మూసుకుని ఆ శాంతతమైనటువంటి స్థితిలో ఉంటే

అజోపి సన్నవ్యయాత్మా భూతానామీశ్వరోపి సన్ ।
ప్రకృతిం స్వామధిష్ఠాయ సమ్భవామ్యాత్మమాయయా ॥(భ॥గీ॥ 4 -6)

అర్థం:- జనన మరణాలు లేని నేను సర్వప్రాణులకూ ప్రభువునైనప్పటికీ నా పరమేశ్వర స్వభావం విడిచిపెట్టకుండానే నేను మాయాశక్తి వల్ల జన్మిస్తున్నాను.

అనేటటువంటి తత్వం మీకు అర్థం అవుతుంది. మీలో ప్రతి ఒక్కరికీ అర్థం అవుతుందది. ప్రతి ఒక్కడూ అంత గొప్పవాడు అవ్వొచ్చు. మనస్ఫూర్తిగా ఇది చేస్తున్నప్పుడు మాత్రమే. 24 గంటలూ కృష్ణుడిని తలుచుకోవఖ్ఖర్లేదు. 24 గంటలూ కళ్ళు మూసుకుని కూర్చోవఖ్ఖర్లేదు. ప్రొద్దున్నే 20 నిమిషాలు, సాయంత్రం ఓ 20 నిమిషాలు, వీలయితే సూర్యోదయ, సూర్యాస్తయమ సమయాలలో. వీలైతేనే. వీలుపడదని మానేయఖ్ఖర్లేదు. మీకెప్పుడు వీలైతే అప్పుడు ఇళ్ళల్లో అయితే. ఇక్కడ మాత్రం వచ్చిందే అందుకోసం కనుక ఇక్కడ వీలు పడలేదు అంటే అర్థం ఏంటన్నమాట? ఇంక దానిని ఎవడూ ఏం చెయ్యలేడు. ఇక్కడికొచ్చి కూడా వీలు పడలేదంటే ఎవరేం చేస్తారు. మీరొచ్చిందే అందుకు ఇక్కడికి. అంచేత ఆ తీవ్రత తెచ్చుకోండి ఆ ధ్యాన స్థితిలో. అప్పుడేమౌతుంది?

"అజోపిసన్" పుట్టుకలేని వాడినైనప్పటికీ. ఎవరు? శ్రీ కృష్ణుడు కాదు నువ్వే. శ్రీ కృష్ణుడో, అర్జునుడో అయితే మనకేంటి లాభం? మనలో కూడా ఆ శాశ్వత, నిత్యనూతన, సనాతనత్వం ఉన్నది కనుక, ఆ తత్త్వాన్ని గుర్తించినటువంటి వ్యక్తులు, ఖచ్చితంగా మనమందరినీ కూడా ప్రేమ స్వరూపులూ, ఆత్మ స్వరూపులూ అనే సంబోధిస్తున్నారు. వాళ్ళకీ అనుమానం లేదు మనమీద. మనకి అనుమానం మన మీదే కదా. అంచేత ఆ మానసిక స్థితి

అజోపి సన్నవ్యయాత్మా భూతానా మీశ్వరోపి సన్ ।
ప్రకృతిం స్వామధిష్ఠాయ సమ్భవామ్యాత్మమాయయా ॥ (భ॥గీ॥ 4 -6)
అర్థం:- జనన మరణాలు లేని నేను, సర్వప్రాణులకూ ప్రభువునైనప్పటికీ నా పరమేశ్వర స్వభావం విడిచిపెట్టకుండానే నేను మాయాశక్తి వల్ల జన్మిస్తున్నాను.

ఈ సృష్టి ఉందే, బయట ఉన్నటువంటి సృష్టి అంతా మీరు సృజించుకున్నటువంటి మాయాజలమే. మీరెంత గొప్పవాళ్ళో మీకు తెలియటం లేదు. ఈ సంపూర్ణ సృష్టి నీవు సృష్టించినదే అని చెపుతోంది విజ్ఞానం. ఆధ్యాత్మిక విజ్ఞానం ఏం చెపుతోందంటే శ్రీ కృష్ణుడే కాదు. నువ్వే సృష్టించుకున్నావు ఇదంతా కూడా. అంచేత దీన్ని ఎవడు మార్చగలడు? నువ్వే. కాని ఆ విజ్ఞానం తెలియాలి. ఎలా తెలుస్తుంది!

అజోపిసన్ - పుట్టుకలేని వాడినైనప్పటికీ

అవ్యయాత్మా - వ్యయం లేని, నాశనం లేని వాడినైనప్పటికీ

భూతానామీశ్వరోపిసన్ - పంచతత్త్వాల మీద అధికారం ఉన్నప్పటికీ

ప్రకృతిం స్వామధిష్ఠాయ - ప్రకృతి యొక్క నియయాలను అనుసరించి

సమ్భవామి - పుడుతున్నాను



ఆత్మయామయు - ఆత్మమాయతో

యదా యదా హి ధర్మస్య గ్లాని ర్భవతి భారత ।
అభ్యుత్థాన మధర్మస్య తదా త్మానం సృజామ్యహమ్ ॥ (భ॥గీ॥ 4 -7)
అర్థం :- ఈ లోకంలో ధర్మం అధోగతిపాలై అధర్మం ప్రబలినప్పుడల్లా నేను ఉద్భవిస్తుంటాను.

**చనిపోవటం మీకు అలవాటు అయిపోయింది :-**

ఆ మానసిక స్థితి. మీ అంతట మీరే పుడుతున్నారు. మీ అంతట మీరే చచ్చిపోతున్నారు కూడా. చావు కూడా మీరు తెచ్చుకున్నదే అన్నది అర్థం చేసుకోండి. అమృతత్వం మీ జన్మ హక్కు అసలు. జ్వాలాకూల్ మహర్షి ఒక పుస్తకంలో వ్రాశాడు మీరెందుకు చచ్చిపోతున్నారు అంటే మీకు అలవాటు అయిపోయింది కనుక. అదేంటి మాష్టారు అలవాటయి పోయిందంటారు. మేం చావకూడదు అనుకుంటే చచ్చిపోకుండా ఉంటామా? ఉంటారు. మరైతే ఎందుకు ఉండలేకపోతున్నాం. ఏదీ సిగిరెట్టు మానేసి చూపించు. సిగిరెట్టు మానగలమా? మానలేమా? ఎంత మంది మానగలరు! ఇదీ అంతే. సిగిరెట్టు మానటం ఎంత సులభమో చచ్చిపోకుండా ఉండటం కూడా అంత సులభం. కాని సిగిరెట్టు మానలేక పోవటం ఎంత కష్టమో సిగిరెట్టు త్రాగేవాడికి తెల్సుకదా! చావకుండా ఉండటం కూడా అంత కష్టం. చచ్చిపోవలసిందే కారణం ఏంటి ! అలవాటు. ఆ అలవాటు మారిపోవటానికి - కూర్మావతారం - తెలియాలి.

ఈ బహిర్ముఖమైనటువంటి వృత్తుల వల్ల మీకు ఆ అవ్యయ తత్వంలో వ్యయం కనిపించుచున్నది. ఇది నిన్న మనం అర్థం చేసుకోవటానికి ప్రయత్నం చేశాం. ఇంద్రియాలను బయటికి వెళ్ళనివ్వకండి. ఇంద్రియాలను అంతర్ముఖం చేసుకోండి ఏమౌతుంది? ఇవాళ ఏం చదువుదామనుకున్నాం. ఏం చెపుతానన్నాను.

# - వరాహ అవతారం -

**శిఖా ప్రదేశంలో ఉన్న వరాహావతార వెలుగు :-**

వర అంటే మంచి. అహ అంటే రోజు - పగలు. బయట ఉదయిస్తూన్నటు వంటి సూర్యుడి కంటే లోపలి ఉదయించినటువంటి సూర్యుడు ఎన్ని వేల రెట్లు ఎక్కువన్నాను 1000 కదా. అది వరాహం. ఆ సూర్యోదయం కనుక మీలో జరిగితే మీలో ఏ అవతారం వచ్చింది. వరాహావతారం అంటే మంచి రోజు -Good Morning అనటంలో ఉద్దేశ్యం అదీ అసలు. ఆ వెలుగుని ఏ రోజు మీరు ధ్యానంలో చూసేస్తారో ఆ రోజు ఏంటి మీకు! This is a good day . ఆ రోజు మీలో ఏం అవతరణ చెందింది - వరాహ అవతరణ - జరిగింది. మన శరీరంలో ఓ విచిత్రమైనటువంటి స్థలంలో ఆ వరాహావతార ప్రక్రియ జరుగుతుంది. ఏమంటారు దాన్ని? పిలక పెట్టుకుంటామే. పిలకకి ఒక అంగుళం క్రింద జరుగుతుంది.

అలాగే ఆ ముచ్చన గుంట దగ్గర వరాహావతారం ఉంది. కాని మీరు ఈ శాంత స్థితిలో సమస్త ఇంద్రియాల యొక్క అంటే మూలాధారం యొక్క వాసనలు వదిలెయ్యగలగాలి. స్వాధిష్టానం యొక్క రుచులు వదిలెయ్యగలగాలి. మణిపూరకం యొక్క రంగు, రూపాన్ని వదిలెయ్య గలగాలి. అనాహతం యొక్క స్పర్శని వదిలెయ్యగలగాలి. విశుద్ధి యొక్క శబ్దములను వదిలెయ్యగలగాలి. అంటే టెక్నికల్‌గా బాహ్య ప్రపంచానికి మీరు ఏమైపోయినట్టు? - మౌనం - అయిపోయినట్టు. నిశ్శబ్దం అయిపోయినట్టు కదా. ఆ నిశ్శబ్దంలో -



మౌనవ్యాఖ్యా ప్రకటిత పరం బ్రహ్మతత్త్వం యువానం।
వర్షిష్ఠాం తేవసదృషిగణై రావృతం బ్రహ్మనిష్ఠైః
ఆచార్యేంద్రం కరకలితచిన్ముద్రమానందమూర్తిం।
స్వాత్మారామం ముదితవదనం దక్షిణామూర్తి మీడే।(ద॥మూ॥స్తో)

ఆ మౌనం, ఆ నిశ్శబ్దం. ఎలాంటి మౌనం?

వాసన ఉండదు, రుచి ఉండదు, రంగు, రూపం ఉండదు. స్పర్శ ఉండదు, వాక్కు ఉండదు. మరి నిద్ర పోతున్నప్పుడు మీరాస్థితిలోనే ఉంటారు కదా! ఏం తెలీదు మీకు. ఎరుకలేదు. నిద్రలో మీ చేతనత్వం గమనించుకోరు మీరు. మన చేతనత్వాన్ని ఎప్పుడు గమనించగలుగు తున్నాం మనం! బయట నుంచి స్పందనలు వస్తూంటే మనం మెలకువగా ఉంటేనే, అర్థం ఏంటి బాహ్య స్పందనలుకి స్పందిస్తాం. బాహ్య స్పందనలు అంటే ఏ అవతారం అని చెప్పాను నేను! - మత్స్యావతారంలో - ఉన్నాం మనమిప్పుడు. అందువల్ల అది మొదటి అవతారం.

**ధ్యానంలో "నిద్రా స్థితి"లోకి వెళ్ళటానికి ప్రయత్నించండి :-**

మత్స్యావతారంలో అందరూ ఉన్నారు. మనం అందరం ప్రస్తుతం ఉన్నది - మత్స్యావతారమే - కాని కూర్మావతారంలో కూడా ఉన్నాం. ఎంచేతంటె అలాంటి ఒక స్థితి ఉన్నది అని మనం గమనించుకోగలిగాం కదా! అనుభూతి చెందలేకపోవచ్చు కాని ఆ ఊహ ఉంది కదా అలాంటి ఒక స్థితి ఉన్నదని. ఈ నిద్ర పరిపూర్ణమైనటువంటి - కూర్మావతారం - అది. బయట ఉన్నటువంటి ఈ ఐదింటిలో లేవు. మూలాధారం నుంచి విశుద్ధి వరకూ లేవు. కాని ఎరుకా లేదు. unconsiouness. బాహ్య జగత్తుకి స్పందనా లేదు. కాని లోపలున్నటువంటి జగత్తుకి కూడా మీరు స్పందించటం లేదు నిద్రలో ఉన్నప్పుడు.

కానీ ఎప్పుడైతే మీరు ప్రొద్దున్నా, సాయంత్రం కళ్ళు మూసుకుని నిద్ర పోవటానికి ప్రయత్నం చేస్తారో, కాని నిద్ర పోకుండా ఆగుతారో అప్పుడేమౌతుంది! బాహ్య స్పందనలు ఆగిపోయాయి. పడుకోలేదు మీరు. పడుకోవటానికి ప్రయత్నించరు. అప్పుడేం జరుగుతుంది? ఖచ్చితంగా లోపలున్నటువంటి "ఎరుక" కదలటం మొదలెడుతుంది. విద్యుత్తు వచ్చేస్తుంది అంతేగా. కాని అది ఎక్కడ నుంచి వచ్చింది - లోపల నుంచి వచ్చింది. బయట నుంచి రాలేదు. ఆ తేడా మీకు చాలా స్పష్టంగా అర్థం అవుతుంది. - కరిష్యే వచనం తవ - అన్నమాట అప్పుడు మాత్రమే మీరు అనగలరు. ఇప్పుడు మీరనుకుంటారు కానీ చెయ్యలేరు. నాకంతా చెయ్యాలనుంది మాష్టారు ఎందుకో చెయ్యలేకపోతున్నాను అంటారు. ఎందుకు చెయ్యలేకపోతున్నారు? కూర్మావతారం మీలోకి రాలేదు. ప్రయత్నిస్తే వస్తుంది. సాధన చెయ్యమని అందుకేగా చెప్పేది. కాని కూర్మావతారం తర్వాత ఏం జరగాలి? ఆ లోపలున్నటువంటి వెలుగు, బయట ఉన్నటువంటి సూర్యుడు మీకు ఎలాగైతే మేలుకొలుపులు పాడుతున్నాడో ఖచ్చితంగా, ఈ ఉదాహరణ అర్థం చేసుకోండి, తు.చ తప్పకుండా అదే జరుగుతుంది. బయట సూర్యుడు లేస్తే ప్రపంచం అంతా లేస్తోందా లేదా. సూర్యోదయంతో పాటేగా లేచేది.

అదే విధంగా వరాహావతారం ఎప్పుడైతే జరుగుతుందో మీలో ఉన్నటువంటి సూక్ష్మ లోకాలు మీకు తెలుస్తాయి. ఖచ్చితంగా జరుగుతుంది అలా. అదీ "వరాహావతారం" అంటే. అది శిరస్సు పైభాగంలో జరుగు తుంది కనుక రకరకాలైనటువంటి అనుభూతులొస్తాయి. వివేకానందకి ఆ అనుభూతి ఎలా వచ్చింది. ఈ క్రింద నున్న భాగం ఎక్కడికో పోయిందని ఏడ్చి మొత్తుకున్నాడు. నాశరీరం ఎక్కడికో పోయిందని వెతుక్కున్నాడు. మంచి శాస్తి అయింది అన్నాడు రామకృష్ణ పరమహంస. నేనలా ఏం



అనలేను. అంచేత నా దగ్గరికి పరిగెత్తుకు రాకండి అలాంటి అనుభూతులు వస్తే. అందుకే ఈ సాయినీ వాళ్ళనీ పిలుచుకొచ్చేది. బాబూ మాకు తెలీదు మా వాళ్ళలో ఎవరికైనా వరాహావతారం అయితే........ తర్వాత అవతారం ఏంటి! వరాహావతారం తర్వాత ఆ అవతారం నువ్వెత్తు బాబు నేను చీల్చి చెండాడలేను వీళ్ళని, నా మాట వినరు అని. అంచేత ఆ వరాహావతారం అంటే ఏంటో అర్థం అయిందిగా.

**సామూహిక ధ్యానాలే ఋషుల శక్తి :-**

బాహ్య జగత్తులో సూర్యోదయంతో మీ జీవితాలు ఎలాగ స్పందిస్తున్నాయో, ఎవరి జీవితాలు! నీ ఒక్కడి జీవితమేనా! సూర్యోదయం అయితే ని ఒక్కడి జీవితమేనా స్పందించేది. మరి ఎంత మంది జీవితం స్పందిస్తోంది.

- ధియో యోనః ప్రచోదయాత్ -

అర్థం: మా యొక్క బుద్ధులను ప్రచోదనం చేయి.

అందరి జీవితాలు మేల్కొనాలి. ఒక్కడి జీవితం మేల్కోదు. అసంభవం అది. అందుకని కల్సి చెయ్యమనేది. ఒక్కడితో అయ్యేది కాదిది. నేను ఇంటి దగ్గర కూర్చుని చేసుకుంటాను అంటే నువ్వు రాక్షసుడివి అన్నమాట. ఒంటరి తపస్సు చేసిన వాళ్ళు అందరూ నాశనం అయ్యారు. అందరూ నాశనం అయ్యారు. పురాణాలు చదువుకోండి. ఒంటరిగా చెయ్యకండి. కలసి చెయ్యండి. ఋషులు, ఋషుల ఆశ్రమాలలో ఎప్పుడూ కలసి ధ్యానం చేశేవారు. రాక్షసులు బాధ్యతలన్నీ వదిలేసి తపస్సులు చేసుకునే వాళ్ళు. సరే శక్తులొస్తాయి. వస్తే ఏమయ్యేది? నరసింహావతారానికి లొంగిపోయే వాళ్ళు. తప్పదద. ఆ తర్వాత మట్టు అదే. అంచేత మేం ఒంటరిగా చేస్తాం అనేటటువంటి మూర్ఖత్వం నుంచి మీరు బయట

పడండి. మీకు అర్థం అవ్వటంలేదు. అదే కలియుగం అంటే. అదే రాక్షసయుగం అంటే.

**వరాహస్వామి ఇచ్చే డిగ్రీ :-**

వరాహం కాదది. అంచేత వరాహావతారం ఏం చేస్తుంది - ఆ రాక్షసుల నుంచి పృధ్వీతత్వాన్ని బయటికి తీసింది. తెలుసు కదా. అది దర్శిస్తే తప్ప తిరుపతి యాత్ర చేయటం వృధా. ఎంత మంది వరాహస్వామిని దర్శిస్తారు? తెలుసా ఆయనని చూడాలని? తిరుపతి వెళతారు, శుభ్రంగా గుండు గీయించుకుంటారు. తప్పేంలేదు. కానీ ఆ వరాహస్వామిని నిజంగా, మనస్ఫూర్తిగా దర్శించి వస్తారా. మీలో ఎంత మంది తిరుపతి వెళ్ళినప్పుడు వరాహస్వామిని దర్శించి వస్తారు? దాని విలువ తెలీదు. " వరాహ అవతారం" అయితేనే తిరుపతికి వెళ్ళాలి. అలా అయితే అక్కడికి వెళ్ళటం ఎందుకు! డిగ్రీ కోసం వెళ్ళాలి. కాలేజీకి వెళ్ళి హాజరు అయితేనే కదా డిగ్రీ ఇచ్చేది. లేకపోతే పరీక్ష రాయనివ్వరు. వచ్చిన పెద్ద గొడవది. మీకు ఇంత తెలివి తేటలు ఉన్నా, అక్కడ ప్రిన్స్‌పాల్ మీ అప్లికేషన్ forword చెయ్యడు. తిరుపతికి వెళ్ళండి. కానీ అక్కడ హాజరు పట్టీలో మీరు సంతకం పెట్టకుండా వస్తే ఎట్లా? నేను కాలేజీకి వెళతాను. నేను హాజరు పట్టీలో సంతకం పెట్టను. నాకు జీతం రాదు. కాని నేను రోజు వెళతున్నాను, కావాలంటే విద్యార్థులనడగండి నేను పాఠం చెపుతున్నాను అన్నా ప్రిన్స్‌పాల్ ఒప్పుకోడు. ఆ ప్రిన్స్‌పాల్ అసలు ఒప్పుకోడు. ఎందుకంటే వరాహస్వామిని దర్శించు కోలేదు కనుక. ఏ వరాహ స్వామిని!

మీలో ఉన్నటువంటి ఆ సౌభాగ్య సూర్యోదయం - యొక్క వరాహావతారాన్ని మీరు చూసుకుంటే అది నిజమైనటువంటి వరాహావతారం. మిగతాదంతా ప్రతీకలు. కాన్వోకేషన్‌కి వెడితే డిగ్రీ ఇస్తారు.



పరీక్ష రాసిన వాడు కాన్వోకేషన్‌కి వెళ్ళకపోయినా డిగ్రీ ఇంటి కొస్తుంది కదా. ఆ కష్టపడి తెల్సుకున్నటువంటి జ్ఞానం యొక్క విలువ అందులో ప్రతిస్పందిస్తోంది. ఇప్పుడు మనకి తెల్సు కదా, మనమేం చదవలేదని. అంచేత అది దొందుకు దొందే. మేం చెప్పటం లేదా, మీరు నేర్చుకోవటం లేదా అన్నది ప్రశ్న కాదు. ప్రకృతిలో వరాహావతారం అంటే మరి జ్ఞానం రావాలి. మన ఇష్టం వచ్చినప్పుడు సూర్యోదయం అవదు. ఆ కాలం వచ్చినప్పుడు సూర్యోదయం అవుతుంది.

నవరాత్రుళ్ళలో 3వ రోజు వరాహావతార ప్రక్రియ గురించి మీకు తెలిసినా, తెలీకపోయినా జరుగుతుంది. హాజరు వేసుకున్నట్టేగా, నవరాత్రి సాధన సామూహికంగా జరుపుకోవాలి అన్న దానికి ఉద్దేశ్యం ఇది. ఇంకోటేమిటంటే, దుర్గాదేవి అవతరణ సమూహంలో జరుగుతుంది తప్ప ఒంటరిగా జరుగదు. కథ ఉందిగా. దుర్గాదేవి ఎలా అవతరించింది- అన్ని దేవతా శక్తులు కలిస్తేనే. మరి ఎవరిళ్ళల్లో వాళ్ళు కూర్చుని మేం అద్భుతంగా నవరాత్రి సాధన చేస్తున్నాం మాష్టారు అంటే అసలు మీకు అర్థం కాలేదది, ఆ భారతీయుల యొక్క scientific aspect. అంచేత ఈ వరాహావతారం జరగాలంటే సామూహిక ధ్యానం మాత్రమే చెయ్యాలి.

**శివాభిషేకం - వరాహావతారం :-**

పారిస్ దగ్గర శివార్లలో ఆ ఊరి పేరు నాకు గుర్తు రావటం లేదు. ఇ. కె. గారు వెళ్ళారు 1960లో. ఈ వరాహావతారానికి పునాది "శివాభిషేకం". శివుడి యొక్క అభిషేకానికి, వరాహ అవతారానికీ చాలా దగ్గర సంబంధం ఉంది. అందుకు ఆ ధుసి పెట్టింది. చెప్పానా సంబంధం ఎలా ఉంటుందో. మీరు మీ శిరస్సుని కనుక వెనకాతల వేపు నుంచి చూస్తే, ముచ్చిన గుంట వేపు నుంచి చూస్తే శివలింగాకృతిలోనే ఉంటుంది. అంతేగా! దాని అభిషేకం

యొక్క విశిష్టత తెలుపుతూ ఆయన ఒక ఉపన్యాసం ఇచ్చారు 1960లో. ఇవాళే సంవత్సరం 2000. ఈ రోజు వరకూ కూడా అక్కడ శివాభిషేకం జరుగుతోంది వరుసగా ఆగకుండా. ఒకసారి విన్నారంతే వాళ్ళు దాని ప్రాముఖ్యత, తేడా అది. అంతకంటే ఇంకేం లేదు. ఏమైందక్కడ. వరాహావతారం జరిగింది. జ్ఞానోదయం అయింది. సూర్యోదయం అయింది. అర్థమైంది వాళ్ళకి. చెప్పినా చెయ్యలేకపోతే అర్థం ఏంటి? అర్థం కాలేదని అంతే.

బాబూ సిగిరెట్టు త్రాగితే నువ్వు చస్తావు అని ఎముకల గూడు కూడా చూపిస్తాడు వాడు, కొనమంటాడు దాన్ని. మనమేం చేస్తాం. దయార్ద్ర హృదయులం కనుక పాపం మనం కొనకపోతే వాడు చచ్చిపోతాడని, కొని మనం చచ్చిపోతాం. అంటే అర్థం కాలేదని. మీకు నిజంగా అర్థం అయితే సిగిరెట్టు త్రాగితే చస్తామని తాగుతారా ఏంటి! నెమ్మదిగా విషపానం ఇస్తానంటే మీరు వస్తారా ఆశ్రమానికి. రారు. కాని సిగిరెట్టు వదల లేకుండా ఉన్నారు. వరాహావతారం లేదు. జ్ఞానం లేదు. బుద్ధి లేదు. వదలాలంతే అది. నాకు వదిలెయ్యాలనుంది మాష్టారు. nonsense వదిలెయ్యాలి అనుకుంటే ఎందుకు వదలలేరు మీరు. అదేమైనా మంచి అలవాటా ఏంటి. అర్థం అవుతోందా వరాహావతారం అంటే ఏంటో. వదిలెయ్య గలగాలి దాన్ని మీరు. అంటే ఎక్కడ నుంచి బయటపడాలి మీరు? స్వాధిష్టానం అనేటటువంటి జలాలలోంచి బయటపడాలి. క్రోకొలంటే స్వాధిష్టానం కదా! జల తత్వానికి ప్రతీక సూక్ష్మ శరీరం. ఆ జలాలలోంచి ఆ వరాహావతారం రావటానికి కావల్సినటువంటి సరంజామా అంతా కూడా "శివాభిషేకం" లో ఉంటుంది. అందుకు అక్కడ శివలింగాన్ని పెట్టాం. నాకు అనవసరం శివుడితో. కాని మన శరీరంలోనున్నటువంటి వరాహావతారం నాకు కావాలి. మన అందరికీ కావాలి.



అంచేత ఆ శివ లింగాలలో ఉన్నటువంటి, ఆ ప్రతీకని అర్థం చేసుకోగలిగితే జ్ఞానం వస్తుంది. ఆ ప్రతీక తెలియాలి మనకి. 'A' ఎలా వ్రాస్తాం. 'B' ఎలా వ్రాస్తాం. ఇలా అనుకున్నాం మనం ఇది 'A' ఇది 'B' అని. నేనొక్కడినే అనుకున్నాననుకొండి ఇలా వ్రాస్తే 'A' అని ప్రక్కవాడికి అర్థం అవుతుందా. ఎప్పుడర్థం అవుతుంది. మనం ఏర్పరచుకున్నటువంటి సంకేతం ఎలా ఉండాలి - విశ్వజనీనమై - ఉండాలి. అందరికీ ఆ సంకేతాన్ని చూస్తే అదే భావన రావాలి కదా! అప్పుడు కదా ఆ భాషకి విలువ. ఆధ్యాత్మికతలో ఉన్నటువంటి విచిత్రత ఏంటేంటే ప్రకృతిలోని సంకేతాలే ఎన్నుకున్నారు వాళ్ళు. అంచేత నువ్వు కనిపెట్టిందేం లేదక్కడ. ప్రకృతిలో ఉందా సంకేతం, ఆ భాష ప్రకృతిలో ఉంది. ప్రకృతిలో సూర్యోదయానికి సంకేతం - పంది - ఎలా అయ్యింది? పంది ఎలా ఉంటుంది తెలుసు కదా మీకు! తమాషా ఏంటంటే పంది ఎలా ఉంటుందో మీ ముచ్చుకోలు దగ్గర వరాహావతార ప్రక్రియ జరిగేటటువంటి కణజాలం సరిగ్గా అలానే ఉంటుంది. అదే రూపంలో ఉంటుంది. మీకది చూపిస్తాను నేను record చేశాను నేను. ఆ కణజాలం కదలినప్పుడు మీకా దివ్యస్మృతి వస్తుంది. రేపు మీలో ఎవరైనా సాహసం చేయగలిగి ఆ పరిశోధన చేయగలిగితే electrodes పెట్టి లేపొచ్చు దాన్ని. చెయ్యొచ్చు అది ఆ electrical impulses వరాహావతారం. పంది లాగే ఉంటుంది. అంచేత ప్రకృతిలో ఉన్నటువంటి పంది వరాహావతారానికి సంకేతం అందువల్ల అయ్యింది ఇంకా చాలా చాలా ఉన్నాయి. ఆ వరాహావతారం, ఆ వరాహ పురాణం మొదలగునవి. అదొక విజ్ఞానం. మనకి పనికి వచ్చేటటువంటి విజ్ఞానం. ఉపయోగపడదంటారా ఇది. ఇదీ ఉపయోగ పడేది మిగతాదంతా వృథాయే. రాబోయే రోజులలో అదే వస్తుంది. ఇంత వరకు వచ్చింది కదా! ఇవాళ కొంత మంది వింటున్నారు. ఇక్కడనే కాదు చాలా చోట్ల ఇది

చెప్పబడుతోంది. భారతదేశంలోనే చెప్పబడటం లేదు. ఎంచేతంటే అందరికీ అన్నీ తెలుసు కనుక ఇక్కడ. ఏదైనా అన్నారనుకొండి మాకు తెలుసు అంటారు.

ఏం తెలుసయ్యా? అంతా మా వేదాలలో ఉంది అంటారు. వేదాలలో ఎక్కడ ఉందో తెలీదు. మరేం తెలుసు! మరదే.... అది వరాహావతారం కాదు. అంచేత నేను చెప్పేటటువంటి దాన్ని అర్థం చేసుకోండి. మీరు చాలా దివ్యమైనటువంటి, అద్భుతమైనటువంటి వ్యక్తులుగా మారవచ్చు. లోపలున్నటువంటి విజ్ఞానం, బయట ఉన్నటు వంటి విజ్ఞానం కంటే కొన్ని కోట్ల రెట్లు, కోట్ల కోట్ల రెట్లు ఎక్కువ. కాని చదవాలి మీరు. కష్టపడాలి. అంచేత ఈ వరాహావతార ప్రక్రియ ఎలా జరుగుతుంది. ఏం చేస్తే జరుగుతుంది! అంటే మొదటేం చెప్పాను నేను?

బాధ్యత - కాలం - ఆహారం సవ్యంగా తీసుకుంటూ మన ఇంద్రియాలను బహిర్ముఖం కానివ్వకుండా, అంతర్ముఖం చేస్తూ ధ్యానం రెండు పూటలా చేస్తూ ఉంటే, ఎప్పుడో అప్పుడు లోనున్నటువంటి వెలుగు వెలుగుతుంది. తీవ్రత ఉంటే చాలు నేను చెప్పేదది. గంటలు గంటలు చెయ్యక్ఖర్లేదు మీరు. నాణ్యత రావాలి ధ్యానం చేస్తున్నప్పుడు. ఇప్పుడు నేను చెప్పిన విషయాలు గుర్తుంచుకొండి. యాంత్రికంగా చెయ్యకండి.

ఈ నవరాత్రుళ్ళలో మాత్రం ఇక్కడున్నంతసేపు ఎక్కడో అక్కడ గోడనానుకుని కళ్ళు మూసేసుకోండి. చెప్పింది అర్థం చేసుకోండి. ఏమంటున్నాను? ఆ లోపలి వెలుగు మీకు కనిపించాలి. కళ్ళు మూసుకుంటే చీకటేగా కనిపించేది. కళ్ళు తెరిస్తే వెలుతురు కనిపిస్తుంది బయట నుంచి. కాని మీరు కళ్ళు మూసుకుని కూర్చుని మొండి పట్టు



పట్టి లోపలున్నటు వంటి వెలుగుని చూడటానికి ప్రయత్నం చేస్తే ఖచ్చితంగా కనిపిస్తుందది. మీరు గమనించటం లేదు. నేను చాలా సార్లు ఉదాహరణ చెప్పాను కదా! ఇక్కడ ఎన్ని స్తంభాలున్నాయంటే మళ్ళా లెక్క పెడతారు. ఇక్కడ ఉన్నాయిగా చెప్పగలరా మీరు ఖచ్చితంగా ఎన్నున్నాయో లెక్క పెట్టకుండా. ఎక్కడ ఉన్నాయి? మీ కళ్ళ ముందే ఉన్నాయి. కాని ఎందుకు చెప్పలేరు? చూడలేదు కనుక. అలాగే మీరు లోపల కనుక చూడటం మొదలెడితే కనిపిస్తుంది. దాన్నే అంతర్ దృష్టి అన్నాం మనం. ప్రయత్నించండి. ఎంత అద్భుతమైన జ్ఞానం మీకు ఇస్తుందో అది. ఇంక బయటి నుంచి మీకు ఏ విద్యా అఖ్ఖర్లేదు. ఏ ఒక్కటి తెలిస్తే అన్నీ తెలుస్తాయో. ఆ విద్య ఇది.

**వరాహావతారానికి కావల్సిన స్థితి :-**

ఓ వెంకయ్య స్వామి, ఓ శిరిడీ సాయి ఎన్ని రోగాలు నయం చెయ్య గలిగారు. వైద్యుడు నయం చెయ్యలేని రోగాలు కూడా వాళ్ళు నయం చేశారు కదా! మీ కళ్ళ ముందే జరిగింది కదా. మరి మీరు ఎందుకు చెయ్యలేరది? చెయ్యగలరు. మరి ఆ సాధన కావాలి. ఏ సాధన? తీవ్రత. కాని ఆ తీవ్రత ఎప్పుడొస్తుంది?

బాధ్యతలు - ఆహారం - కాలం సరిగా ఉపయోగించుకుంటేనే లేకపోతే రాదు. మత్స్యావతారమే సరిగా లేకపోతే, వరాహావతారం ఎక్కడొస్తుంది. వరుస క్రమంలో రావల్సిందే ఎవరైనా. ఎవడికైనా అంతే. అందుకే ఆ సాయి చరిత్రలూ అవీ పారాయణ చెయ్యమనేది. సాయితో పాటే ఉన్నటువంటి వ్యక్తులు మేకలుగా పుట్టారు, పాములుగా పుట్టారు, కప్పలుగా పుట్టారు అవునా?

మరి ఆ ప్రమాదంలో ఉన్నారు మీరు. మరా ప్రమాదం అర్థం చేసుకోవటం లేదు మీరు. వరాహావతార మంటే ఆ జ్ఞానం తెలుసుకోండి మీరు. కాని ఈ వరాహావతారానికి మీకే చదువులు అఖ్ఖర్లేదు. ఏ భాషా అఖ్ఖర్లేదు. కళ్ళు మూసుకుని లోపలున్నటువంటి ఆ దివ్యమైనటువంటి ప్రబోధాన్ని పట్టుకోగలిగితే అదే చెపుతుంది. భగవద్గీత అదేగా. మీకే భాషా అఖ్ఖర్లేదు. మాకు చదువు రాదు మాష్టారు, మీరేదో న్యూరోట్రాన్స్‌మీటర్స్ అంటున్నారు. అసలిది అఖ్ఖర్లేదు మీకు. చెప్పాలి కనుక చెప్పటం. అది చాలా గొప్పదని చెప్పటానికిది చెప్పటం అంతే.

కాని ఆ ప్రమాద ముంది. ఓ అద్భుతమైనటువంటి గురువు దగ్గర ఉన్నా, ఓ అద్భుతమైనటు వంటి వ్యక్తి దగ్గర ఉన్నా, మీరు పాములైపోవచ్చు, కప్పలైపోవచ్చు. ఎందుకయ్యారో తెలుసు కదా! అందుకే పారాయణ చెయ్యమనేది.

ఇంకోటేంటి - నా ఆశ శబ్దబ్రహ్మం యొక్క ఉపయోగం. అందరికీ శబ్దం యొక్క సృజనాత్మకత తెలుసు కదా. అంచేత కనీసం ఇక్కడ నేను అనుకుంటూన్నటువంటి సాయి చరిత్ర పారాయణ ఆగకుండా సంవత్సరముల తరబడి జరిగితే, సాయి యొక్క మార్గదర్శనం మీ అందరికీ లభిస్తుంది. ఎంచేతంటే ఆయన అమరుడేగా. కాని ఆ తరంగాలు మీరు పట్టుకోగలగాలి కదా. అంచేత ఒకసారి చదివితే లాభం లేదు. కనీసం అది చేసుకుందాం మనం. అది ఆగకుండా చూసుకోండి.

నా కోరిక ఏంటి? 24 గంటలూ, 365 రోజులూ ఈ ఆశ్రమం ఉన్నంత వరకు శిరిడీ సాయి చరిత్ర పారాయణ జరగాలి. జరిగితే ఈ వరాహావతారం చాలా సులభంగా జరిగిపోతుంది. ఎప్పుడు? అది చేస్తూ దయచేసి మీ బాధ్యతలని విస్మరించకండి. సమయాన్ని వృథా చేసుకోకండి.



ఎవరి పనులు వాళ్ళు సరిగా చేశాకే ఇక్కడికి రండి. సమయం లేదు అనే అబద్ధపు మాటలు మాట్లాడకండి. చాలా సమయముంది. నిద్రలో వృథా చేస్తారు. ప్రక్కవాళ్ళతో మాట్లాడుతూ వృథా చేస్తారు. ఆ సమయాన్ని ఇక్కడ ఉపయోగించండి. దేనికి ఉపయోగిస్తున్నారో అర్థం అయింది కదా.

**అద్భుత మంత్రరాజం :-**

వరాహావతార ప్రక్రియ నుంచి రేపు నరసింహావతార ప్రక్రియకి వెడదాం. కాని ఈ వరాహావతార ప్రక్రియలో ఓ అద్భుతమైనటువంటి మంత్రం ఉంది. కొత్తా రామ కోటయ్యగారని మీలో చాలా మందికి తెల్సు. తాతయ్యగారని నేను పిలుస్తూ ఉంటాను. అద్భుతమైనటువంటి రోగ నివారణ చేశారాయన. క్యాన్సర్స్, డయాబెటిస్ మొదలైన నయం కాని రోగాలు ఎన్ని తగ్గాయో ఈ లోచూపు వల్ల. వరాహావతారమది. ఆయన గుంటూరు ఎప్పడొచ్చినా, ఆయన దగ్గరే కూర్చునే వాడిని నేను.

ఒకసారి ఏదో మాటల సందర్భంలో ఆ శక్తి ఆయనకి ఎలా వచ్చిందో చెప్పాడాయన. ఓ మంత్రం అది. ఆ మంత్రం మీకూ చెపుతున్నాను. మీరు ఉపయోగించుకుంటే ఉపయోగించుకోండి. ఏంటా మంత్రం అంటే అదొక మానసిక స్థితి. ఎప్పుడూ మన కోసమే మనం అడుగుతాం తప్ప ఇతరుల కోసం ఏమీ అడగం మనం. ఎప్పుడడిగినా నా వాళ్ళు ఇది అయిపోవాలి, నా వాళ్ళు అది అయిపోవాలి, నాకిది అయిపోవాలి అని అడుగుతాం. ఒక్కసారి దయచేసి ఆ గురువుల కోసం ఇది కోరుకొండి. ఆయన ఇదే కోరుకున్నాడుట. ఈ రోగాలన్నీ నేను నయం చెయ్యగలుగు తున్నాను రామకృష్ణా దీని వల్ల అన్నాడు. ఏంటది! నిన్న చదివాను ఆ మంత్రం.

స్వస్తి ప్రజాభ్యః పరిపాల యంతాం

న్యాయేణ మార్గేణ మహీం మహీశాః।

గో బ్రాహ్మణేభ్యః శుభమస్తు నిత్యం

లోకాః సమస్తాః సుఖినో భవంతు॥

కాలే వర్షతు పర్జన్యః పృథ్వీ సస్యశాలినీం

దేశోయం క్షోభరహితో బ్రహ్మణాః సంతునిర్భయాః।

సర్వే భవంతు సుఖినః సర్వేసంతు నిరామయాః

సర్వేభద్రాణి పశ్యంతు మా కశ్చిత్ దుఃఖ మాప్నుయాత్॥

అపుత్రాః పుత్రిణః సంతు పుత్రిణః సంతు పౌత్రిణః।

నిర్ధనాః సధనాః సంతు జీవంతు శరదాం శతం॥

ఓం శాంతిః శాంతిః శాంతిః -

ఒక్కసారి మనస్ఫూర్తిగా ప్రభుత్వాన్ని తిట్టకుండా

స్వస్తి ప్రజాభ్యః పరిపాల యంతాం

న్యాయేణ మార్గేణ మహీం మహీశాః।

గో బ్రాహ్మణేభ్యః శుభమస్తు నిత్యం

లోకాః సమస్తాః సుఖినో భవంతు॥

కాలే వర్షతు పర్జన్యః పృథ్వీ సస్యశాలినీం

దేశోయం క్షోభరహితో బ్రహ్మణాః సంతునిర్భయాః।



సర్వే భవంతు సుఖినః సర్వేసంతు నిరామయాః

సర్వేభద్రాణి పశ్యంతు మా కశ్చిత్ దుఃఖ మాప్నుయాత్॥

అపుత్రాః పుత్రిణః సంతు పుత్రిణః సంతు పౌత్రిణః।

నిర్ధనాః సధనాః సంతు జీవంతు శరదాం శతం॥

ఓం శాంతిః శాంతిః శాంతిః -

ఒకడు ఎన్నుకోబడ్డాడు. వాడు ఎవడైనా కావచ్చు. తెలుగుదేశం వాడు కావచ్చు. కాంగ్రెస్ వాడు కావచ్చు. ఎవడో ఒకడు ఎన్నుకోబడ్డాడు కదా. ఆ లోపలున్నటువంటి వెలుగు వాడిలోనూ ఉంది కదా. వాడేం చెయ్యాలి.

స్వస్తి ప్రజాభ్యః పరిపాల యంతాం

న్యాయేణ మార్గేణ మహీం మహీశాః।

గో బ్రాహ్మణేభ్యః శుభమస్తు నిత్యం

లోకాః సమస్తాః సుఖినో భవంతు॥

కాలే వర్షతు పర్జన్యః పృథ్వీ సస్యశాలినీం

దేశోయం క్షోభరహితో బ్రహ్మణాః సంతునిర్భయాః।

సర్వే భవంతు సుఖినః సర్వేసంతు నిరామయాః

సర్వేభద్రాణి పశ్యంతు మా కశ్చిత్ దుఃఖ మాప్నుయాత్॥

**అపుత్రాః పుత్రిణః సంతు పుత్రిణః సంతు పౌత్రిణః।**

**నిర్ధనాః సధనాః సంతు జీవంతు శరదాం శతం॥**

**ఓం శాంతిః శాంతిః శాంతిః -**

ఈ మంత్రములూ, వీళ్ళు ఈ ప్రపంచాన్ని , ఈ పృధ్వీని, భారత దేశాన్నే కాదు ఎక్కడెక్కడో ఉన్నారు కదా రాజకీయవేత్తలు, వాళ్ళందరూ ఏం చెయ్యాలి?

న్యాయమైనటువంటి మార్గంలో ఈ దేశాన్ని ఈ ప్రపంచాన్ని పరిపాలించుగాక అని ఎందుకు అడగలేరు ఒక్కసారి మీరు? ఏం పోతుంది అడిగితే.

**స్వస్తి ప్రజాభ్యః పరిపాల యంతాం**

**న్యాయేణ మార్గేణ మహీం మహీశాః।**

**గో బ్రాహ్మణేభ్యః శుభమస్తు నిత్యం**

**లోకాః సమస్తాః సుఖినో భవంతు॥**

**కాలే వర్షతు పర్జన్యః పృథ్వీ సస్యశాలినీం**

**దేశోయం క్షోభరహితో బ్రహ్మణాః సంతునిర్భయాః।**

**సర్వే భవంతు సుఖినః సర్వేసంతు నిరామయాః**

**సర్వేభద్రాణి పశ్యంతు మా కశ్చిత్ దుఃఖ మాప్నుయాత్॥**

**అపుత్రాః పుత్రిణః సంతు పుత్రిణః సంతు పౌత్రిణః।**



**నిర్ధనాః సధనాః సంతు జీవంతు శరదాం శతం॥**

**ఓం శాంతిః శాంతిః శాంతిః -**

కాలే వర్షతు పర్జన్యః అంటే ప్రాణ శక్తి. ప్రాణ శక్తి లోపం వల్ల ఈ రోగాలన్నీ వస్తున్నాయి. -- కాలే వర్షతు పర్జన్యః పృథ్వీ సస్యశాలినీ దేశోయం క్షోభ రహితో -- ఈ దేశంలో నక్సలైట్స్ ఉండకూడదు. కాశ్మీర్ మిలిటెంట్స్ ఉండకూడదు. టెర్రరిస్ట్లు ఉండకూడదు.

-- దేశోయం క్షోభరహితో బ్రాహ్మణా నిర్భయః--

బ్రాహ్మణులకి మాత్రమే భయం ఉండకూడదా. మిగతావాళ్ళు భయపడుతూ ఉండాలి. దీని అర్థం అదేగా.

-- బ్రాహ్మణాస్సంతు--

అంటే? బ్రాహ్మణం అంటే ఏం చెప్పాను నేను!

-- మంత్ర బ్రాహ్మణయో వేద నామ ధేయం--

బ్రాహ్మణం అంటే ఏం చెప్పాను? - మౌనం - మౌనం గురించి ఇప్పుడు చెప్పాను కదా! కూర్మావతార ప్రక్రియలో ఉన్నటువంటి మౌనాన్ని పాటించేవాళ్ళు భయరహితులు కాగాక! అదొక కాస్ట్ కాదు. అదొక స్టేట్ ఆఫ్ మైండ్ అంటే మానసిక స్థితి.

**స్వస్తి ప్రజాభ్యః పరిపాల యంతాం**

**న్యాయేణ మార్గేణ మహీం మహీశాః।**

**గో బ్రాహ్మణేభ్యః శుభమస్తు నిత్యం**

**లోకాః సమస్తాః సుఖినో భవంతు॥**

కాలే వర్షతు పర్జన్యః పృథ్వీ సస్యశాలినీం

దేశోయం క్షోభరహితో బ్రహ్మణాః సంతునిర్భయాః।

సర్వే భవంతు సుఖినః సర్వేసంతు నిరామయాః

సర్వేభద్రాణి పశ్యంతు మా కశ్చిత్ దుఃఖ మాప్నుయాత్॥

అపుత్రాః పుత్రిణః సంతు పుత్రిణః సంతు పౌత్రిణః।

నిర్ధనాః సధనాః సంతు జీవంతు శరదాం శతం॥

ఓం శాంతిః శాంతిః శాంతిః -

ప్రపంచంలో ఎవడికీ ఏ దుఃఖమూ రాకూడదని ఎందుకు ప్రార్థన చెయ్యలేరు. అదేగా శ్లోకం.

స్వస్తి ప్రజాభ్యః పరిపాల యంతాం

న్యాయేణ మార్గేణ మహీం మహీశాః।

గో బ్రాహ్మణేభ్యః శుభమస్తు నిత్యం

లోకాః సమస్తాః సుఖినో భవంతు॥

కాలే వర్షతు పర్జన్యః పృథ్వీ సస్యశాలినీం

దేశోయం క్షోభరహితో బ్రహ్మణాః సంతునిర్భయాః।

సర్వే భవంతు సుఖినః సర్వేసంతు నిరామయాః

సర్వేభద్రాణి పశ్యంతు మా కశ్చిత్ దుఃఖ మాప్నుయాత్॥

అపుత్రాః పుత్రిణః సంతు పుత్రిణః సంతు పౌత్రిణః।



నిర్ధనాః సధనాః సంతు జీవంతు శరదాం శతం॥

ఓం శాంతిః శాంతిః శాంతిః -

పిల్లలు లేని వారికి పిల్లలు కలగాలి. అంటే పెళ్ళిళ్ళవ్వాలనేగా అర్థం. తిన్నగా అడగలేదు. ఇన్‌డైరెక్ట్‌గా అడిగారు.

స్వస్తి ప్రజాభ్యః పరిపాల యంతాం

న్యాయేణ మార్గేణ మహీం మహీశాః।

గో బ్రాహ్మణేభ్యః శుభమస్తు నిత్యం

లోకాః సమస్తాః సుఖినో భవంతు॥

కాలే వర్షతు పర్జన్యః పృథ్వీ సస్యశాలినీం

దేశోయం క్షోభరహితో బ్రహ్మణాః సంతునిర్భయాః।

సర్వే భవంతు సుఖినః సర్వేసంతు నిరామయాః

సర్వేభద్రాణి పశ్యంతు మా కశ్చిత్ దుఃఖ మాప్నుయాత్॥

అపుత్రాః పుత్రిణః సంతు పుత్రిణః సంతు పౌత్రిణః।

నిర్ధనాః సధనాః సంతు జీవంతు శరదాం శతం॥

ఓం శాంతిః శాంతిః శాంతిః -

డబ్బులేని వాడు ధనవంతులగుదురు.

-నిర్ధనా స్సధనా సంతు జీవంతు శరదాంశతమ్--

100 ఏళ్ళు ఆరోగ్యంగా బ్రతుకు గాక. తర్వాత

‘జీవంతు’ - తర్వాత ఏంటి? ‘శరదామ్ శతమ్’ మరి ఇది మనం కోరుకుందాం ప్రతి రోజూ ధ్యానం అయిపోగానే

-- “శ్రీ మాతా శ్రీ మహారాజ్ఞీ శ్రీమత్సింహాసనేశ్వరి చిదగ్నికుండ సంభూతా దేవకార్య సముద్యతా” అంటే ఏంటి? అంటే మనం ఏం చేద్దామనుకుంటున్నాం. దేవతల యొక్క పనిని చెయ్యటానికి నాకు కావాల్సిన శక్తినియ్యి. ఎందుకు? నేనేదో కోటీశ్వరుడై పోవాలని కాదు. నేనేదో డబ్బున్న వాడిని అయిపోవాలని కాదు! ఎందుకు? కళ్ళు మూసుకోండి. ఈ భావన అర్థం అయింది కదా! మనస్ఫూర్తిగా నిజంగా ప్రార్థన చేద్దాం. ఆషామాషీగా వద్దు. అందరూ కలిసి చేస్తే దీని ఎఫెక్ట్ అద్భుతం.

**స్వస్తి ప్రజాభ్యః పరిపాల యంతాం**

**న్యాయేణ మార్గేణ మహీం మహీశాః।**

**గో బ్రాహ్మణేభ్యః శుభమస్తు నిత్యం**

**లోకాః సమస్తాః సుఖినో భవంతు॥**

**కాలే వర్షతు పర్జన్యః పృథ్వీ సస్యశాలినీం**

**దేశోయం క్షోభరహితో బ్రహ్మణాః సంతునిర్భయాః।**

**సర్వే భవంతు సుఖినః సర్వేసంతు నిరామయాః**

**సర్వేభద్రాణి పశ్యంతు మా కశ్చిత్ దుఃఖ మాప్నుయాత్॥**

**అపుత్రాః పుత్రిణః సంతు పుత్రిణః సంతు పౌత్రిణః।**

**నిర్ధనాః సధనాః సంతు జీవంతు శరదాం శతం॥**

**ఓం శాంతిః శాంతిః శాంతిః-**



# మత్స్య, కూర్మ, వరాహ అవతారాలు

సాయి చరిత్ర

తేది : 7 - 10 - 2000 6 - 30 టు 7 - 30 పి. యం

**ఈ అనంత బ్రహ్మాండ విస్తారమే కూర్మం :-**

నవరాత్రుళ్ళలో చేతనత్వ విజ్ఞానం గురించి తెల్సుకుంటూ గత 3 రోజులుగా మన శరీరంలో ఉన్నటువంటి మత్స్యావతారం - అంటే ఏమిటో చెప్పుకున్నాం. న్యూరోట్రాన్స్‌మీటర్స్ - ఇక్కడ నుంచి మన శరీరంలో వాటి యొక్క విశాలమైన రూపం బాహ్యజగత్తులో - సప్తఋషి మండలం - అని తెల్సుకున్నాం మనం. అది మత్స్యావతార ప్రక్రియ. కూర్మావతార ప్రక్రియ - బహిశ్చేతనత్వం ఆపి వేసిన తర్వాత గాఢ నిద్రా స్థితిలో మనం ఉన్నప్పుడు అజ్ఞానులం, నిద్రపోతాం, లేస్తాం కదా ప్రతిరోజూ. అంటే ఏమైందక్కడ! కూర్మావతారం జరుగుతుంది మనలో. కూర్మావతారం జరిగినప్పుడు - కూర్మం యొక్క లక్షణం ఏంటంటే ఇంద్రియాలను లోపలికి తీసేసుకుంటుంది. అంచేత ఆ కూర్మావతార ప్రక్రియన్నా, నిద్రా స్థితి అన్నా ఒకటే. దాని గురించి తెల్సుకున్నాం. కూర్మావతారంలో ఏం చెప్పుకున్నాం? బాహ్య జగత్తులో మీరు చూస్తున్నటువంటి ఈ అనంత విశ్వం కంటే కొన్ని కోట్లానుకోట్ల రెట్లు విస్తరించినటువంటి లోకాలు కూర్మావతారంలో ఉన్నాయి. శాస్త్రవేత్తలు ఈ పాలపుంతల్ని, కాంతి సంవత్సరాలని కనిపెట్టారు. కాంతి సంవత్సరాలు అంటే ఎంత దూరమంటే ఒక సెకండులో కాంతి 1,86,354 కి.మీ. ప్రయాణం చేస్తుంది. ఇలా అనేసరికల్లా 1,86,354 కి.మీ. వెళ్ళిపోతుంది. మరి నిమిషంలో ఎంత దూరం వెళుతుంది! 1,86,354 కి.మీ.X 60. గంటకి ఇంకో 60. 365 రోజులలో 1,86,354X60X60X

24X365. ఈ దూరాన్ని కాంతి సంవత్సరం అంటాం మనం. ఆ దూరాన్ని మనం లెక్కకట్టలేం. మీరెప్పుడైనా కాలిక్యులేటర్ పెట్టి చూసుకోవాలి. అంటే సుమారు 2,00,000X60X60X24X360 కి.మీ. దూరం కాంతి ఒక సంవత్సరంలో ప్రయాణిస్తుంది. అలాంటి అనేక వేల కాంతి సంవత్సరముల దూరంలో ఉన్నటువంటి విశ్వాంతరాళంలో ఉన్నటువంటి సూర్యులని, చంద్రులని, గ్రహాలను శాస్త్రవేత్తలు ఈనాడు గుర్తిస్తున్నారు. అంటే విశ్వం ఎంత దూరం ఉందో అర్థమైంది కదా మీకు. కాని ఇది అంతా కూడా అతి సూక్ష్మమే.

" మమైవాంశ స్థితో జగత్ "

నా యొక్క ఒక అంశ మాత్రమే ఈ విశ్వ విస్తారమంతా కూడా అంటాడు శ్రీ కృష్ణుడు.

**గురువు - ధ్యాన విజ్ఞానం :-**

కూర్మావతారంలోకి మీరు వెళ్ళినప్పుడు, నిద్రా స్థితిలోకి మీరు వెళ్ళినప్పుడు ఆ అనంతమైనటువంటి జ్ఞాన సంపద పొందగలిగేటటువంటి చేతనత్వ గ్రంధులు మీలో మేల్కొంటాయి. అదీ ధ్యానం యొక్క విజ్ఞానం. కళ్ళు మూసుకున్నాం, కూర్చున్నాం అది బాహ్యంగా కనిపించేది.

చిన్నప్పుడు నేను ఇంటర్మీడియట్ చాలా సీరియస్‌గా చదువుతున్నప్పుడు మా తాతగారు చాలా ఆనందించేవారు, రాత్రి పగలు చదువుతున్నాడు నా మనవడు అని. పాపం అమాయకుడు. కాని టెక్స్ట్ బుక్ లోపలేముండేది నవల. కాని మీరు అలా చెయ్యబాకండి. అది మంచి అలవాటు కాదు.



అలాగ మీరు ధ్యానం చేస్తున్నాం అనుకుంటె ఎట్లా! అది ధ్యానం కాదు. కళ్ళు మూసుకుని కూర్చున్నారంతే. ఏదో నవల కనిపిస్తూంటుంది మీకు. రకరకాల రూపాలు కనిపిస్తూంటాయి. అంచేత ఆ కూర్మావతార ప్రక్రియ ఎప్పుడైతే మీలో వెలుగుతుందో అజ్ఞానాంధకారం పోతుంది కనుక ఆ అంతర్గత యాత్రకి తీసికెళ్ళేటటువంటి వ్యక్తిని భారతదేశంలో "గురువు" అన్నారు. గురువు అక్కడికి తీసికెళ్ళాలి మిమ్మల్ని - అంతర్గత యాత్ర - ఎందుకు ముఖ్యమైందీ! మీరు బాహ్య జీవితంలో ఎన్ని కాంతి కాంతి సంవత్సరముల దూరం ప్రయాణం చేసినా ఏమీ లాభం లేదు. ఏమీ లాభం లేదు. ఎంచేత? రాష్ట్రపతి అయ్యారు భారతదేశానికి. లేదూ నవగ్రహాలకి అధిపతి అయిపోయారు. రావణాసరుడు. వాళ్ళు ఏమయ్యారు? మృత్యువు వస్తుంది మీకు. మృత్యువు వచ్చిన తర్వాత ఏమౌతుంది ఇదంతా.

అర్జునుడు మహా గొప్పవాడు. కలియుగంలో ఎలా పుట్టాడో తెల్సు కదా మీకు. ఎలా పుట్టాడు? కిరాతకుడిగా పుట్టాడు. అది తెల్సా మీకు. ఎవరు ఏ కిరాతకుడు, కన్నప్ప. కన్నప్ప కదా! మరి ఆ అర్జునుడి స్థాయి ఏంటి, కన్నప్ప స్థాయి ఏంటి? బాహ్య జగత్తు అలానే ఉంటుంది. అంచేత మీరు ఎంత ఎదిగారు అని చూసుకుంటే మూర్ఖత్వం మీది. తినటానికి తిండి ఉండి, ఆకలి లేకుండా ఉండి, కట్టుకోవటానికి బట్టలు ఉండి ఉంటే ఇంకక్కడ ఆగండి. అక్కడ ఆగిపోండి చాలది. ఈ జీవితానికది చాలు. కాని ఎప్పుడది చాలు.

**జీన్స్ - సముద్ర మంథన :-**

కూర్మావతార ప్రక్రియ మీలో ప్రవేశించినప్పుడు అక్కడ - సద్గురువు - యొక్క అవతరణ జరుగుతుంది. సముద్ర మంథనం జరుగుతుంది.

సముద్రం అంటే ఏంటి! ముద్ర అంటే సీల్. "స" అంటే సంస్కృతంలో అర్థం ఏంటి! కూడా. "సముద్ర" అంటే ముద్రలలో అని అర్థం. ఈ ముద్రలు జీన్స్‌లో ఉంటాయి. మన యొక్క శరీరంలో అతి చిన్న కణాలుంటాయి. "జీన్స్" అని పిలుస్తుంటాం మనం. వాటిని కనుక మీరు మార్చగలిగితే మీ కళ్ళు ఏ రంగులో ఉండాలో, మీ ఐ - క్యూ ఎంత దూరం ఉండాలో, మీ జుట్టు కుడివైపు తిరుగుండాలా, ఎడంవైపు తిరిగి ఉండాలా అని ఇవంతా చేసేయవచ్చు. - సముద్ర - మంథనం చేయగలిగి నప్పుడు. ఎప్పుడు చేయగలరు మీరు. కూర్మం మీద మీరు ఉండగలిగితే. అద్భుతమైన విజ్ఞానం ఉంది అందులో. అది నేర్చుకోకుండా మేం ధ్యానం చేస్తున్నాం అంటే నటనే అవుతుంది. కాని మంచి నటనే చేయండి. పాత్రలు వేస్తే, విలన్ పాత్ర వెయ్యకుండా హీరో పాత్ర వెయ్యటం నేర్చుకోండి. కాని హీరో పాత్ర వేసినా, విలన్ పాత్ర వేసినా నువ్వు నువ్వే. నువ్వేం మారవు. కాని బయటకు వచ్చేశాక మామూలు వ్యక్తే నువ్వు. కాని కూర్మావతారంలోకి ప్రవేశించినప్పుడు చేతనత్వ విజ్ఞానంలోని ఒక అద్భుతమైనటువంటి మైలు రాయి భారతదేశంలో మాత్రమే ఉన్నది. అది సాయి చరిత్ర - పారాయణ. అద్భుతమది. పరమాద్భుతమది. కానీ దాన్ని ఉపయోగించుకోవాలి. అదే రసాయన శాస్త్రం పుస్తకం అందరూ చదువుతారు కానీ ఒకడు మొదటి స్థానం తెచ్చుకుంటాడు, ఇంకోడు క్రింద నుంచి మొదటి స్థానంలో వస్తాడు. అంతే కదా. పుస్తకం అదే. ఉపాధ్యాయులూ వాళ్ళే.

అంచేత ధ్యాన పద్ధతి ఇదే. ధ్యాన పద్ధతిలో మార్పేం లేదు. కానీ తెలుసుకొని కనుక మీరు ఈ కూర్మావతార ప్రక్రియ కనుక చేసుకోగలిగితే వరాహ అవతారంలోకి ప్రవేశిస్తారు. అది నిన్న చెప్పుకున్నాం మనం. సాయి చరిత్ర మనకేం చెబుతుందో అర్థం చేసుకుంటే సాయి యొక్క పాత్ర



రాబోయేటటువంటి ప్రపంచ చరిత్రలో ఎంత అద్భుతమైనదో అర్థం అవుతుంది. King of the Kings అంటున్నాడు అని ఒక వ్యక్తిని దేని మీదకు ఎక్కించేశారు! శిలువ. క్రీస్తుని ఏమి చేశారు! సాయి చరిత్రే అక్కడ పునరావృతమైంది. 3 రోజుల తరువాత మళ్ళా లేచాడు. సాయి చరిత్రలోనూ అదే జరుగుతుంది, మీరు అవగాహన చేసుకుంటే.

**బ్రహ్మవిత్ బ్రహ్మైవభవతి :-**

అది ఎంత అద్భుతమైనటువంటి చరిత్రో. చేతనత్వంలో ఎంత అద్భుతమైనటువంటి మార్పు భారతదేశంలో జరిగిపోయిందో దానిని పట్టుకోకుండా వెర్రివాళ్ళలాగా మనం ఈ కంప్యూటర్ టెక్నాలజీ అని అదనీ, ఇదనీ తిరుగుతున్నాం. ఇదంతా వదిలేసి ఒకచోట అతను కూర్చుంటే - శరీరం - వదిలేసినటువంటి వ్యక్తి యొక్క సమాధి పలుకుతుంది. మీకందరికీ తెలుసు కదా పలుకుతోందని. అందులో అపనమ్మకం ఏమీ లేదు మనకి. కానీ నేను మిమ్మల్ని ప్రార్థించేదేంటంటే మీకది తెలిస్తే మరి మనమెందుకలా అవలేం. **బ్రహ్మవిత్ బ్రహ్మైవభవతి** అన్నది సిద్ధాంతం. బ్రహ్మమును తెలుసుకున్నవాడు బ్రహ్మే అయిపోతాడు. రసాయన శాస్త్రం చదువుకున్న వాడు రసాయన శాస్త్రవేత్త అయిపోతాడు. ఇంజనీరింగ్ చదివినవాడు ఇంజనీర్ అవుతాడు. వైద్యం చదివినవాడు వైద్యుడు అవుతాడు. మరి బ్రహ్మ జ్ఞానం మీలో వచ్చిన తరువాత - సర్వ సమర్థత రాకపోతే, సర్వజ్ఞత రాకపోతే, సర్వ వ్యాపకత్వం రాకపోతే మీరు చదవలేదన్నమాట. ఆ దృష్టితో సాయి చరిత్ర చదవాలి మనం. ఇంక ఎవరి చరిత్ర చదివినా లాభం లేదు. ఎందుకు లాభం లేదు అంటే మన భారతదేశ చరిత్రలో రెండు పదాల యొక్క స్పష్టమైన అవగాహన మనకుండాలి. "గురువు" - "అవతారం".

ఇవి భారతదేశం యొక్క స్వంతం. ఈ రెండు పదాల యొక్క వెనకాతల ఉన్నటువంటి కోట్లానుకోట్ల యుగముల చరిత్ర, సంస్కృతి ఇంక ఏ సంస్కృతికీ లేదు. వాళ్ళని నేను కించపరచటం లేదు. అర్థం చేసుకోండది. ఎంచేతనంటే ఇవాళ హిందువుగా పుట్టినవాడు రేపు ముస్లింగా పుడతాడు. రేపు ముస్లింగా పుట్టినవాడు తరువాత క్రిస్టియన్‌గా పుడతాడు అన్నది మనకు తెలుసు. అంచేత ఈ వేర్పాటు ధోరణి ముందు మీరు పోగొట్టుకోలేకపోతే, కబీర్‌దాస్ దగ్గర నుంచి, సాయి దగ్గర నుంచి, రామకృష్ణ పరమహంస దగ్గర నుంచి గురువులందరు చేస్తున్నటువంటి ప్రయత్నం బూడిదలో పోసిన పన్నీరే అవుతుంది. మీరు ఈ అవగాహన చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి. అప్పుడు కానీ ఆ సాయి చరిత్ర పారాయణ యొక్క ఆనందాన్ని, సాయి చరిత్ర పారాయణ యొక్క లాభాలను మీరు పూర్తిగా పొందలేరు.

**కబీరు సహజ సమాధి స్థితి :-**

కబీర్‌దాస్ ఎక్కడ పుట్టాడు? ఎక్కడ పుట్టాడో ఎవరికీ తెలియదు. అంటారు ఫలాన చోట పుట్టాడు అని. కానీ ఎవడికీ సరిగ్గా తెలియదు. కానీ ఒక ముస్లిమ్ ఇంట్లో పెరిగాడు. అనేకమంది శిష్యులు వచ్చారు, పండితులు వచ్చారు. సహజంగానే శత్రువులూ ఉంటారు. కాశీ రాజుకి ఆయన గురించి ఆయన శత్రువులు చెప్పారు. కాశీలో ఉండేవాడు ఆయన మహఘర్ అనేచోట. అక్కడ అప్పుడు ఉన్నటువంటి కాశీరాజుకి చెప్పారు కబీర్ ధర్మాన్ని నాశనం చేస్తున్నాడు, ఇదంటాడు, అదంటాడు, ఏంటో అంటాడు అని.

" సాధో సహజసమాధి భలీ "



కబీరుదాసు చెప్పేదది. సహజమైనటువంటి సమాధి. చెప్పిన తరువాత ఏమైంది. రాజుగారి దగ్గరికి ఫిర్యాదు వెళితే కట్టేయండి ఇనుప గొలుసులతో, గంగా నదిలో పడేయండి అన్నాడు. పడేశారు. ఒడ్డు మీదకు వచ్చాడు సంకెళ్ళు తెగిపోయి.

" యోగక్షేమం వహామ్యహమ్ "

మీకూ అది జరుగుతుంది. ఈ ఉదాహరణలు ఎందుకు చదువుకోవాలంటే, ఎందుకు తెలుసుకోవాలంటే మీ జీవితాలలో కూడా ఖచ్చితంగా అలాంటి సంఘటనలు జరుగుతాయి. ఇంతకంటే పెద్ద పెద్ద సంఘటనలు జరుగుతాయి. ఖచ్చితంగా జరిగితీరుతాయి. శాస్త్రమది. విద్యుత్‌ని ముట్టుకుంటే షాక్ కొట్టినట్టే గురువు దగ్గరకు వెళితే "యోగక్షేమం వహామ్యహమ్". మరి మాకు "యోగం - క్షేమం" రాలేదు. నీకు గురువు అక్కర్లేదు. గురువుని ఎక్కడ పట్టుకున్నావు. గురువు ఇచ్చేటటువంటి పదోన్నతులో, గురువు ఇచ్చేటటువంటి పిచ్చి పిచ్చి చాక్లెట్లో కావాలి కానీ, గురువు అక్కర్లేదు. ఎందుకు ఇది చెప్తున్నా ఇంత సీరియస్‌గా? శరీరం వదిలేసిన తరువాత అటు హిందువులు, ఇటు ముస్లింలు వచ్చారు. దేనికి కొట్టుకున్నారో తెలుసు కదా. కబీరుదాసు శరీరాన్ని కాల్చాలా? సమాధి చేయాలా అని కొట్టుకున్నారు. ఏంటా మూర్ఖత్వం? ఎప్పుడు మనం ఈ మూర్ఖత్వంలోంచి బయటపడతాము. ఇప్పటికీ ఉంది ఆ ఛాదస్తం మనకి. కబీరుదాసు "ఆ శరీరం కాదు" అని అర్థం అవటం లేదు మనకి. సరే ఒక నిర్ణయానికి వచ్చారు వాళ్ళు. ఓ నిర్ణయానికి వచ్చిన తరువాత వాళ్ళు ఆ శరీరం మీద కప్పినటువంటి బట్ట తీశారు. బట్ట తీస్తే కబీరుదాసు లేడు అక్కడ. మల్లెపూలున్నాయి. "పరమభక్తులు". మల్లెపూలని పంచుకున్నారు. సగం మల్లెపూలని కాల్చారు. సగం మల్లెపూలని సమాధి చేశారు. రెండూ చూపిస్తారు కాశీలో. నేను కాశీలో ఉన్నాను 20 ఏళ్ళు. అప్పుడు చూశాను. ఎంత మూర్ఖత్వమో అది.

అదే మూర్ఖత్వం శిరిడీ సాయి జీవితంలో కూడా మనకి కనిపిస్తుంది. శరీరం వదిలేస్తాను, 3 రోజుల తరువాత మళ్ళా తిరిగి వస్తాను అంటాడు సాయి. ఈ 3 రోజులలో గలాటాలు జరిగిపోయాయి. బలా బలాలు తేల్చుకోటానికి సిద్ధమైపోయారు. మీరు చదవండి సాయి చరిత్ర జాగ్రత్తగా. పార్టీలు సిద్ధమైపోయాయి. బలగాలు పుంజుకుని మరీ వచ్చారు. కానీ గురువుల చేతనత్వంలో మార్పు చాలా వేగంగా వస్తుంది. ఇంక వీళ్ళు కొట్టుకు ఛస్తారని ఏం చేశాడు సాయి? అయనే లేచి కూర్చున్నాడు వద్దులే బాబు మీరు నన్ను కాల్చవద్దు, ఏమీ చేయవద్దు అని.

**స్వర్గావతరణకి కావల్సిన వ్యక్తిత్వం :-**

అంటే ఏంటి నేను చెపుతున్నాను! భువి పైన స్వర్గావతరణ జరిగే రోజు దగ్గిర పడింది అని చెపుతున్నాను కదా! మీ అందరికి. భువిపై స్వర్గావతరణ జరుగుతుంది అంటే ఒకటే జరగాలి. మీక్కావల్సినటువంటి కోరికలు తీరిపోవటం కాదు. మీరు మృత్యువుని జయించగల్గిననాడు భూమి మీద స్వర్గావతరణ జరుగుతుంది. ఇంకో దారి లేదు స్వర్గావతరణ జరగటానికి. అంచేత! స్వర్గావతరణ జరగాలంటే ఏం జరగాలి? స్వర్గంలో ఎవరుంటారు? దేవతలుంటారు, అమరులుంటారు. అమరులంటే ఎవరు? మృత్యువు లేనివాళ్ళు. అంచేత భువిపై స్వర్గావతరణ జరుగు తుందీ అంటే అర్థం ఏంటి అంటే మీకు మృత్యువు ఉండదు. ఖచ్చితంగా ఉండదు. చేసి చూపించాడు సాయి. కాని చేసి చూపించినటువంటి ఆ సాయి చుట్టూరా ఎలాంటివాళ్ళున్నారు!

ఒక వ్యక్తి సాయికి వచ్చినటువంటి దక్షిణలో రెండు రూపాయిలు దొంగిలించాడు. పేర్లవీ మనకొద్దు. చరిత్ర పారాయణ చేస్తున్నప్పుడు జాగ్రత్త పడాల్సిన అంశం. అర్థం చేసుకునేటటువంటి అంశాలు ఇవి. ఖచ్చితంగా



మీరు కూడా సమృత్యుంతరతి, సమృత్యుంతరతి..... మీరు ఖచ్చితంగా మృత్యువుని దాటేస్తారు. ఆ సాయి చరిత్ర పారాయణలో ఆ శక్తి ఉంది ఉపయోగించుకుంటే. నియమం ఏంటంటే మీరది ఉపయోగించుకోవాలి. అతను రెండు రూపాయిలు దొంగిలించాడు. ఏమైందో తెల్సు కదా మీకు. దొంగలు పడ్డారు అతనింట్లో రూ. 200/- పోయాయి. బాబా దగ్గరకి వెళ్ళి అడిగాడు ఏంటిలా జరిగిందని.అంటే పాపం ఆయనకి ఏం తెలీదు కదా! నా రెండు రూపాయిలు ఎవడో దొంగిలించేశాడయ్యా అంటాడు. అంటే నేను రెండు రూపాయిలే కదా దొంగిలించాను, ఇంత శిక్షా అన్నాడు. నా డబ్బు విలువ అంత అన్నాడు. ఆ కాలంలో రెండు వందలు అంటే ఇప్పుడు లక్షలలో ఉంటుంది. అంటే ఎందుకు చెపుతున్నాను. సాయితో ఉండి, సాయి లాంటి అద్భుత వ్యక్తితో ఉండి నువ్వు చేస్తున్న ఘనకార్యం ఏంటంటే నీ రెండు వందలు పోగొట్టుకున్నావు. మీరది అర్థం చేసుకోవాలి. ఆ మూర్ఖత్వం అర్థం చేసుకోండి.

**నిత్యం మనలో జరిగే ప్రక్రియే సాయితత్వం :-**

కాని రెండు వందలు ఎందుకు పోయాయి? వస్తువుని సరిగా ఉపయోగించుకోక, సాయి తత్వాన్ని అర్థం చేసుకోలేకపోవటం వల్లే కదా!

అంచేత సాయి డబ్బులు మనం తీసుకోవటం కాదు. సాయికి ఎంత ఇవ్వగలవు? ఆ భావన అర్థం కావాలి. మరి సాయి అంటే ఎవరు? శిరిడీలో ఉన్న వ్యక్తా? 1918లో చనిపోయినటువంటి వ్యక్తా? మీలో కూర్మావతార ప్రక్రియ జరిగినప్పుడు బాహ్య జగత్తుతో మి సంపర్కం తెగిపోయినప్పుడు, మీరు ఇంకా నిద్రా స్థితిలోకి వెళ్ళకుండా ఉన్నప్పుడు ఉన్నటువంటి చేతనత్వం. మళ్ళీ చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి. ప్రతీ రోజూ జరిగేదే ఇది. ప్రతి వ్యక్తి జీవితంలో జరిగేదే ఇది. అందుకే సాయి

ఏమంటాడు? - సర్వాంతర్యామిని - అని. అబద్ధం ఏం చెప్పటం లేదు. మనకి అయన సర్వాంతర్యామిత్వం అర్థం కావటం లేదు. రెండు రూపాయిల దొంగతనంతో స్పష్టంగా అర్థమవటంలే! అది మీరు ఆ చరిత్ర పారాయణ అనేక సార్లు చేస్తూంటే, నిరంతరం చేస్తూంటే కాని అర్థం కాదు. ఒకసారి చదివితే రాదు. ఎందుకూ పనికి రాని డాల్టన్ నియమాలు కంఠతా పడతాం. ఎందుకూ పనికి రాదది. కాని ఈ చేతనత్వం కనుక మీలో జాగృతమైతే సర్వ సమర్థులు అయిపోతారు మీరు. సర్వాంత ర్యామిలు అయిపోతారు. మరి దీని గురించెందుకు శ్రమ పడరు. అంటే అర్థమేంటి. మీకిది ఇష్టం లేదు. దానికి అనేక ఉదాహరణలున్నాయి. సాయి చరిత్రలో ఆయన "గురుభాయిాలే" ఆయనతో పాటే ఒకే గురువు దగ్గర సాధన చేస్తున్నటువంటి వాళ్ళు మేకలుగా వెళ్ళారు ఆయన ముందు నుంచి. అక్షరాలా "మేకలుగా". చాల జాగ్రత్తగా ఉండండి. మన మింత వరకూ వచ్చి ఈ విషయాన్ని అర్థం చేసుకోకపోతే, సాయి తత్వాన్ని అవగాహన చేసుకోకపోతే మనం గాడిదలమే, మేకలమే, కుక్కలమే, పాములమే. కప్పలమే. అదే చెపుతోంది సాయి చరిత్ర.

అయితే చదవటమెందుకు? ఆ ప్రమాద స్థితి ఏక్షణంలో అయినా మనకి జరగవచ్చు. అనేక సార్లు దిగజారతాం మనం. అప్పుడు ఈ సంఘటన మీరు గుర్తు తెచ్చుకోవాలి.

**శిరిడీ వాసుని చూడు :-**

సాయితో పాటు ఉన్నటువంటి వ్యక్తులే పాములు, కప్పలు అయితే సాయిలేడుగా ఇప్పుడు. మరి మనమేం అవుతాం? మీకు భయం వేయటం లేదా ఏమౌతామో అని. మరి ఆ అవకాశం ఇచ్చినప్పుడు ఏం చేసుకోవాలి. అలా చేసుకోవటానికి సాయి ఒక అద్భుతమైనటువంటి ప్రక్రియ చెప్పాడు.



ఏంటా ప్రక్రియ చెప్పింది ఆయన. - నన్నే నీవు చూస్తూ ఉంటే నేను నిన్ను చూస్తాను -అని. అదేగా అన్నాడు. నీవు నా వేపు చూస్తూండు నేను నిన్ను చూస్తూంటాను అన్నాడు. దీన్నే కృష్ణుడేం చెప్పాడు?

అనన్యాశ్చింతయంతో మాం యే జనాః పర్యుపాసతే ।
తేషాం నిత్యాభియుక్తానాం యోగక్షేమం వహా మ్యహమ్॥(భ॥గీ॥9-22)

అర్థం :- ఏకాగ్రచిత్తంతో నిరంతరం నన్నే స్మరిస్తూ సేవించే వాళ్ళ యోగక్షేమాలు నేనే చూస్తాను.

ఆ చూడటం అలవాటు చేసుకోండి నిరంతరం. సైన్యంలోకి కుర్రాడు వెళ్ళాడు. సెలవలొచ్చాయి ఇంటికి రాబోతున్నాడు. ఆ విషయం తెల్సిన తల్లి వంటకాలు అవీ చేస్తోంది. కాని మనస్సెక్కడుంటుంది.

ఆ మానసిక స్థితి తెచ్చుకోండి. మీ పనులేం మానేసుకోకూడదు కూడా. మీ బాధ్యతలు మీరు మానేశారంటే అసలు మీరెందుకూ పనికి రారు సాయికి. అసలు ప్రపంచానికే పనికి రారు మీరు. ఇంక గురువులకేం పనికొస్తారు. అంచేత అనన్యశ్చింత ఏ మానసిక స్థితిలో ఉండాలి?

**అశ్వత్థామహతః - కుంజరః స్థితి :-**

బాహ్యమైన పనులన్నీ చేసుకోవాలి. మీరు వ్యాపారస్థులైతే, వ్యాపారం సరిగా చేసుకోండి. ఆ దేశకాల పరిస్థితులకి అనుగుణ్యంగా చెయ్యండి. నన్ను చాలా మంది అడుగుతుంటారు ఇలా చెయ్యెచ్చా, అలా చెయ్యెచ్చా అని. అందరూ ఎలా చేస్తున్నారో అలా చెయ్యి. తప్పొప్పులు ఎంచొద్దు. ధర్మ సూక్ష్మాలు మనకంత సులభంగా అర్థం కావు. తాత మీద బాణాలు వెయ్యెచ్చా! గురువు మీద బాణాలు వెయ్యవచ్చా! అర్జునుడు వీరుడు. మరి కర్ణుని రథ చక్రం బురదలో కూరుకుపోయిందంటే బాణాలు వెయ్యవచ్చా! మరి ఇవన్నీ తప్పే కదా. మరి వెయ్యవచ్చా, వెయ్యకూడదా.

నీ కెందుకు గొడవ, సాయిని అడుగు. సాయి అన్నా కృష్ణుడన్నా ఒకటె. అందుకే ఎప్పుడెప్పుడు కృష్ణుడిని పెట్టాలనుకుంటే అక్కడక్కడ సాయి వస్తాడు. ఇక్కడా అదే జరిగింది. కాని ఆ చేతనత్వం యొక్క ప్రకటీకరణ అర్థం చేసుకోండి. నిర్ణయించుకోకండి ఏది తప్పు ఏది ఒప్పు అని.

**అశ్వత్థామహతః కుంజరః -**

అని అనను అన్నాడు ధర్మరాజు. అంటే అబద్ధాలు చెప్పండి అని నేను మీకేం సలహా ఇవ్వటం లేదు. ధర్మ సూక్ష్మాలు మనకి అర్థం కావు. అర్థం చేసుకోవటానికి ప్రయత్నించవద్దు. ఏది ఉచితమో, ఏది అనుచితమో నాకు తెలీదు. ఏం తెలుసు నాకు?

**కరిష్యే వచనం తవ -**

నువ్వేది చెప్తే అది చేస్తా, నాకు తెలిస్తే కదా ఏది తప్పో, ఏది ఒప్పో అన్న దమ్మంటే మీరు సాయి భక్తులే. కాని ఆయన చెప్పింది చెయ్యాలి. మళ్ళా వివరణలొద్దు.

**హంతకులొచ్చిన వేళ :-**

ఉపాసనీ బాబా - పేరు విన్నారు కదా. ఎంత గొప్ప వ్యక్తి అంటే అతను ఎలా ఆడుకునే వాడో మనుష్యులతో. నాగపూర్ దగ్గర ఏదో ఊర్లో ఉపాసనీ బాబా ఉండేవాడు. అక్కడ ఇలాగే ఒక ఆశ్రమం ఉంది. ఆశ్రమంలో అందరితోనూ కూర్చుని మాట్లాడుతున్నాడు. సరే ప్రతీ గురువుకి వాళ్ళని చంపాలనుకునే వ్యక్తులు ఖచ్చితంగా ఉంటారు పాపం. సరే వచ్చారు. వాళ్ళు చంపటానికి వస్తే సరే ఓ తమాషా చూపిస్తానన్నాడు. మీరు కదలకండి, చప్పుడు చెయ్యకండి, చాలా నిశ్శబ్దంగా కూర్చొండి



చూడండి ఏమౌతుందో అన్నాడు. అందరూ కదలకుండా కూర్చున్నారు. చంపటానికి వాళ్ళొచ్చారు. అరగంటసేపున్నారు ఆ హంతకులు. వీళ్ళు ఇలాగే కదలకుండా కూర్చున్నారు శాంతంగా చప్పుడు చెయ్యకుండా. వీళ్ళెవ్వరూ కనిపించలేదు ఆ హంతకులకి. అంత శక్తి ఉపాసనీ బాబాది. మామూలు వ్యక్తులు కాదు. భారత దేశం యొక్క ఆ ఆధ్యాత్మిక శక్తి కిరణాలు ప్రతీచోటా అద్భుతంగానే ఉన్నాయి. కాని ఆ ఉపాసనీ బాబాకి సాయి ఏం చెప్పాడంటే నువ్వు 4 ఏళ్ళు ఉండయ్యా నాదగ్గర నువ్వు నా అంతటి వాడివి అయిపోతావన్నాడు. 3 1/2 సంవత్సరాలే ఉన్నాడు. అప్పటికే ఎంతటి వాడయ్యాడో. 3 1/2 సంవత్సరాలు కాకుండా 4 సంవత్సరాలు ఉంటే ఏమయ్యేవాడో. చాలా కష్టం గురువు చెప్పినట్టు చెయ్యటం. ఎంచేత అది చాలా కష్టం. చేయాలని లేదు కనుక.

**మనస్సుకున్న 7 ద్వారాలను తెరవండి :-**

మీ మనస్సులు అడ్డున్నాయి. మీ కోరికల వైపు మీ అభిప్రాయాలు అటుంటాయి. ప్రక్క వాళ్ళే మనుకుంటారో అనే గందరగోళం మీకు చాలా బాధకలుగ చేసేస్తుంది. మీకు నేను చాలా సార్లు చెపుతాను చాలా మంది బాధపడుతారు. మా అమ్మాయికింకా పెళ్ళి కాలేదే అని బాధపడరు - "ప్రక్కవాళ్ళు అడుగుతున్నారు మాష్టారూ - మీ అమ్మాయికింకా పెళ్ళి చెయ్యరేం అని". ప్రక్కవాళ్ళు అడుగుతున్నారు కనుక వీళ్ళకి బాధ. గురువు దగ్గరది కుదరదు. - కరిష్యే వచనంతవ -. కొంచెం ఆ భావం అర్థం చేసుకోండి. మీలోనే ఉన్నాడు ఆ సాయి. అందుకు ఆ చరిత్ర పారాయణ చెయ్యమన్నది.

మీలోనే ఉన్నాడా! దోమలో ఉన్నాడు, కుక్కలో ఉన్నాడు. ప్రతీ ప్రాణిలో ఉన్నాడు. ఆ చేతనత్వం యొక్క కణం ఎక్కడెక్కడ ఉన్నదో

అక్కడ ఆ గురు చేతనత్వం ఉంది. ఆ గురు చేతనత్వానికి ఇంకో పేరు "సాయి". కాని అంత అద్భుతమైనటువంటి గురు చేతనత్వం, పూర్వ కాలం ఋషులలో ఉండేదేమో నాకు తెలీదు. ఎంచేతంటే ఋషుల మీద వ్యాఖ్యలు ఇచ్చేటంత స్థాయీ లేదూ, జ్ఞానం లేదు. కాని ఆ సాయి అవతరణ తర్వాత అంత అద్భుతమైన గురు చేతనత్వ ప్రకటీకరణ భారతదేశంలో కాని, ఇతర దేశాలలో కాని జరగలేదు. ఆఖరికి రామకృష్ణ పరమహంస కూడా - భక్తుల బాధ - భరించలేకపోయాడు.. గురువులని శిలువ ఎక్కించేది శిష్యులే. గురువులని చంపేది శిష్యులే. అది అర్థం చేసుకోండి. లేకపోతే గురువులకి చావులేదు. అమరులు. గురువుకి చావెక్కడుంది. వాళ్ళ శరీరాలని నాశనం చేసే వాళ్ళం మాత్రం మనమే. కొంచెం అది మీకు నచ్చకపోయినా అర్థం చేసుకోండి. రామకృష్ణ పరమ హంసకి క్యాన్సర్ వచ్చేసింది. ఇంక 2,3 గంటలలో శరీరం వదిలేస్తాడు. గొంతు క్యాన్సర్. ఇప్పుడు క్యాన్సర్‌కి మందు లేదు. ఆ కాలంలో అసలేం మందు లేదు. విపరీతమైనటువంటి బాధ. అప్పటికే ఓ 40,45 రోజుల నుంచీ మంచి నీళ్ళు కూడా గొంతు దిగటం లేదు ఆయనకి. కాని భక్తులొస్తూంటే మాట్లాడుతుండే వాడాయన. వీళ్ళు మాట్లాడిస్తూనే ఉండే వాళ్ళు. కాని ఈ సంఘటన నేనెందుకు చెపుతున్నానంటే వివేకానంద అప్పుడక్కడ ఉన్నాడు. ఇంక తెలిసిపోయింది ఇవాళా రేపట్లో శరీరం వదిలేసే సమయం వచ్చేసిందని. విపరీతమైన బాధ పడిపోతున్నాడు రామకృష్ణ పరమహంస. అలాంటి పరిస్థితుల్లో వివేకానంద 'ఏంటో ఆత్మనీ, పరమాత్మనీ, కాళికాదేవీ అని కబుర్లు చెప్తారు ఆయన. మంచి నీళ్ళు తాగలేకపోతున్నాడు, ఆహారం లోపలికి వెళ్ళటం లేదు. ఎగశ్వాస వస్తోంది. ఇప్పుడు గనుక ఈయన దేవుణ్ణి అని చెప్పగల్గితే'-అని మనస్సులో అనుకున్నాడు, అంతే గబుక్కున లేచికూర్చున్నాడు అంత బాధలోనూ.



ఎవడైతే రాముడో, ఎవడైతే కృష్ణుడో వాడే వీడు - అద్వైత పరంగా కాదు శారీరకంగానే - అని చెప్పాడు. ఆ మాటలని మనం పట్టించుకోం. మన ఈ పిచ్చి పిచ్చి వేదాంత కబుర్లున్నాయే సర్వ నాశనం చేసి పారేశాయి భారతదేశాన్ని.

శంకరాచార్యుల వారు చెప్పిన అద్వైత స్థితిలోకి ఆయన శిష్యులు, ప్రశిష్యులూ ఎవడూ వెళ్ళలేదు. అది శంకరాచార్యుల తర్వాత కాస్త ఆయన యొక్క ఆ సుపీరియర్ చేతనత్వం యొక్క కణం మనకి కాస్త పరమాచార్యులలో కనిపిస్తుంది. చంద్రశేఖర్ సరస్వతీ స్వామిలో అంతేగా. మిగతా శంకరాచార్యులందరూ ఏంటి! అందమైన కుర్చీ వేసుకుని కూర్చోవటమే. లోపలేం లేదు.

అంచేత ఏమన్నాడు - ఎవడైతే రాముడో ఎవడైతే కృష్ణుడో వాడే వీడు. ఈ శరీరధారి అద్వైత పరంగా కాదు. నిజమైన చేతనత్వ పరంగా ఆ అనుభూతి విశ్వానుభూతి. అంత అద్భుతమైన వ్యక్తి బాధను కూడా నేను తీరుస్తాను అనే దమ్మున్నటువంటి గురుచేతనత్వం శిరిడీ సాయి. శిరిడీ సాయికీ అదే గొడవ. మూడు రోజుల పాటు శరీరం వదిలేసి వెళ్ళి పోదామను కున్నాడు. వెళ్ళి పోదామనుకుంటే కాళికాదేవి 'నా భక్తుడున్నాడు గదాధరుడు వాడు శరీరాన్ని వదిలేద్దామనుకుంటున్నాడు, కాని పని పూర్తవ్వలేదు. నువ్వు బాధ్యత తీసుకో' అంటుంది. ఒప్పుకుంటాడు సాయి. చాలా జాగ్రత్తగా మీరు అర్థం చేసుకోండి. ఇందులో ఓ చిన్న మెలిక ఉంది. అందుకు చెపుతున్నాను ఈ సంఘటనను.

సరే! లేచి కూర్చుంటాడు శిరిడీ సాయి మూడు రోజుల తర్వాత. కథ తెలుసు కదా మీకు! సాయి లేచి కూర్చున్న రోజు రాత్రే రామకృష్ణ పరమ హంస శరీరం వదిలేశాడు. ఈయన ఇక్కడ చెపుతాడు. గదాధరుడి

యొక్క బాధ్యత నేను తీసుకోవాల్సి వచ్చింది. అంచేత వచ్చానని. సంబంధాలు అవి. ఆ గురు చేతనత్వం యొక్క లింక్ అర్థం చేసుకోండి. వేరు వేరుగా చూడకండి, సాయి వేరు, రామకృష్ణ పరమహంస వేరు అని.

అలా గురువులు ఒకళ్ళ పనిని ఒకళ్ళు, ఒకళ్ళ పనిని ఒకళ్ళు తీసుకున్నారు. శాస్త్ర వేత్తలు ఒకడు చెప్పిన స్థాయి నుంచి ఇంకాస్త ముందుకెళతారు. తర్వాత వాడు ఇంకాస్త ముందుకు వెళ్ళినట్టే సాయి అందరి చేతనత్వం యొక్క గురుత్వం యొక్క పరాకాష్ఠకు చిహ్నం. ఇంక ఎవడూ లేడు ప్రపంచంలో. ఇంక రాడు. ఆ రూపంలో రాడు. ఆయన చెప్పింది మనమందరం అర్థం చేసుకుని ఒక సమూహం కనుక ఏర్పడితే మళ్ళీ వస్తాడు. ఏ రూపంలో వస్తాడు?

సాయి తత్వం యొక్క సామర్థ్యం కంటే మీరు ఊహించలేనటు వంటి అద్భుతమైనటువంటి సామర్థ్యంతో వస్తాడు. సాయినే మనం అర్థం చేసుకోలేకపోతున్నాం కదా! అదీ కల్కి అవతారం. అది ఇవాళ రావచ్చు, రేపు రావచ్చు. రాకపోవచ్చు అసలు. మీమీదుందది. సమూహం కావాలి. సాయికి భక్తులు అఖ్ఖర్లేదు. సాయి తత్వాన్ని అర్థం చేసుకున్నటువంటి వ్యక్తులు కావాలి. ఏంటి మొట్ట మొదట అర్థం చేసుకోవాలి మీరు? - ఋణానుబంధం - గురు చేతనత్వంలో, సాయితత్వంలో మనం అర్థం చేసుకోవాల్సిందేంటంటే ఋణానుబంధం. ఇంత మందిమి మనం ఇక్కడ కలిసి కూర్చున్నాం. దానికి కారణం ఏంటీ! "- ఋణమే -" సర్వాంతర్యామి తత్వం మీద ఉన్నటువంటి ప్రేమతో చేరేటటువంటి స్థాయి మనకి ఇంకా రాలేదు. ఆ స్థాయిలో కూర్చోలేదు మనమిక్కడ. ఏ స్థాయితో కూర్చున్నాం. ఋణానుబంధం ఉంది మనకి. ఎన్ని జన్మల బంధమో మనది, ఎన్ని రకాలుగా ఉన్నామో. ఎన్ని రకాలైనటువంటి సంబంధ బాంధవ్యాలు



ఉన్నాయో. ఆ సంబంధ బాంధవ్యాలను కనుక గుర్తించి, దానిని తీర్చి వేసుకోగలిగితే మొదటి చరణం సాయి అవతారాన్ని అర్థం చేసుకోవటానికి జరుగుతుంది. ఎలా తీర్చివేసుకోగలం! సాయి చరిత్ర ఏం చెప్పింది?

కొన్ని నాణాలు ఆయన పోసుకునే వాడుట. అందుకనే సాయి చరిత్ర 24 గంటలూ చదవండి. కనీసం 24 గంటలూ ఇక్కడ జరిగేటట్టు చూడండి మీరు. దాని వల్ల ఏమౌతుందంటే ఆ కంపనలు ఇక్కడ ఏర్పడతాయి. వచ్చిన వాళ్ళకి సులభంగా విషయం అర్థం అవుతుంది. మా ఇంట్లో చేసుకుంటాం. చేసుకో. నా కొవ్వొత్తి నా ఇంట్లో, మీ కొవ్వొత్తి మీ ఇంట్లో పెట్టుకుంటే ఒక్క కొవ్వొత్తి వెలుతురే వస్తుంది. 100 మంది కలసి వాళ్ళ ఒకొక్క కొవ్వొత్తి ఇక్కడ వెలిగిస్తే ప్రతీ ఒక్కడికీ 100 కొవ్వొత్తుల వెలుగొస్తుంది. మరి అదెందుకు అర్థం కాదు. అసలు ఆ వ్యక్తిగతమైనటు వంటి tendencies పోగొట్టుకుని రావాలిక్కడికి. కుప్ప పోసుకునేవాడు నాణాలు. తెలుసు కదా పారాయణ చేస్తున్నారు కదా మీరు. గమనించండి ఏం చేసేవాడు. ఇది నాది - ఇది ఇంకోడిది అని దాని మీద రాసేవాడు. దేంతో వ్రాసేవాడు. వేళ్ళు ఎలా ఉపమోగించుకునే వాడు. అది ప్రస్తుతం నేను చెప్పదలచుకోలేదు ఇక్కడ. కాని కొంచెం పామిస్ట్రీలో, ఆ కోణంలో సంబంధం ఉన్న వాళ్ళకి అర్థం అవుతుంది. శుక్రగ్రహం - గురు గ్రహం. అమరత్వానికి, సంజీవనీ విద్యకి ఇవి రెండూ ముఖ్యం. శుక్రాచార్యుల వారు - దేవతల గురువైనటువంటి బృహస్పతి. అద్భుతమైనటువంటి విజ్ఞానం సాయి యొక్క ప్రతి ఆచరణలో ఉంది ఉపయోగించుకోంగా. అంచేత ఏం చెయ్యగలగాలి మీరు! ధనమును సవ్యంగా ఉపయోగించు కోగలగాలి, ఋణానుబంధం పోగొట్టుకోవటానికి, ఋణానుబంధం పెంచుకోవటానికి. ఏ ఋణానుబంధాలు పోవాలి మీకు! కుటుంబపరమైన

ఋణానుబంధాలు పోవాలి. ఏ బంధం పెరగాలి! సాయికి మీకూ ఋణానుబంధం పెరగాలి. ఎలా పెరుగుతాయి ఋణానుబంధాలు.

సామూహికమైనటువంటి భోజనం ద్వారా చేతనత్వం యొక్క బంధాలు పెరుగుతాయి. మళ్ళీ చెపుతున్నాను అర్థం చేసుకోండది. సామూహిక భోజనాల అలవాటును ఎప్పుడైతే మీ అంతట మీరది చెయ్యలేక పోయారో హోటల్స్ వచ్చాయి. హోటల్స్ అంటే అంతేగా. సామూహికంగా తినటమేగా. కాని అక్కడ చేతనత్వం తప్పిపోయింది. కాని గురువులేం చేస్తారు పాపం. ఉన్నదాంతో సర్దుకోవాలి. ఉన్న వాళ్ళకే కదా పాఠాలు చెప్పాలి. ఇప్పుడు మన కాలేజీకి ఫలితాలు రావటం లేదు అంటారు. విద్యార్థులకి చెప్పగలం కాని 90% వచ్చిన విద్యార్థులను మాకిస్తే మేమేం పాఠాలు చెప్పఖర్లేదు. వాళ్ళకే వస్తుంది. అలాగ ఉన్నటువంటి వ్యక్తులను ఉపయోగించు కోవటానికి గురువులు ఏం చేశారు? సామూహికంగా చచ్చినట్టు జీవించాలి మీరు ఒకే చోట వందల మంది. అమెరికాలో అయితే 13 అంతస్తులు, 15 అంతస్తులు. ఇంకా ఎంతో మంది కలసి జీవిస్తున్నారు. అది మీకు చెప్పాను. ఆహారం తీసుకునేటటువంటి దాంట్లో కలసి తినటం ఒకటి నేర్చుకోండి. ఈ పండుగలన్నీ కలసి తినటానికి చెయ్యవల్సినటువంటి సాధనలంటే మా ఇంట్లో తింటాం మాష్టారు అంటారు. మీరు రాక్షసులు. రాక్షసులు వ్యక్తిగతంగా సాధన చేసుకుంటారు. ఋషులు ఎప్పుడూ సామూహికంగానే సాధన చేసుకున్నారు.

దుర్గావతరణ, సామూహిక దేవతా శక్తుల అవతరణ. కాని వ్యక్తిగతమైనటువంటి సాధన కాదు.



ఋణానుబంధం గురించి చెపుతూ చెపుతున్నాను. ఆహారం కలసి తీసుకుంటే బంధం పెరుగుతుంది. మాకు బంధం అఖ్ఖర్లేదు. అంటే జంతువులౌతారు మీరు. ఆ సాయి తత్వాన్ని అర్థం చేసుకోండి మీరు. ఎంత అద్భుతంగా చెప్పాడో, ఆచరణ చేసి చూపించాడో ఉపన్యాసాలి వ్వకుండా. ఈ ఋణానుబంధం తర్వాత సాయి యొక్క గొప్పతనం ఎక్కడుంది! - రోగనివారణ -

**రోగనివారణః-**

రోగనిర్మూలనకి - అమరత్వానికి చాలా దగ్గర సంబంధముంది. సాయి చరిత్ర పారాయణ నిరంతరం ఎక్కడ జరుగుతూంటుందో అక్కడ ఖచ్చితంగా రోగాలు రావు. మొదటది నేర్చుకోండి. ఎందుకు రావో తర్వాత అర్థం చేసుకుందాం. దాని కోసం ఇక్కడ ఆ సాయి అఖండ చరిత్ర పారాయణ చెయ్యమన్నది. చెయ్యలేం మాష్టారు. సీటు రాదు మన అబ్బాయికి అని తెల్సు. వర్షం కురిసింది.అప్పుడు విజయవాడలో ఉన్నాను నేను. క్రిందటి సంవత్సరమో ఎప్పుడో ఎమ్సెట్ వ్రాయలంటే బెంగుళూరు వెళ్ళాలి. టాక్సీ చేసుకుని వెళ్ళారు. వాళ్ళందరికీ తెల్సు వాళ్ళ పిల్లలకి సీటు రాదని. వాళ్ళు ఎంత చదివారో తెలుసు కదా. అంత వర్షంలో టాక్సీ వేసుకుని వెళ్ళారు. ఎంచేతంటే రైళ్ళు ఆగిపోయాయి. ఆరోజు బెంగూళూర్ వెళ్ళాలి. హోటల్లో ఉండాలి అయినా దానికి పరిగెట్ట కలరు కానీ, మీ జీవితంలో రోగరహితమైనటువంటి, అమరత్వం వేపు తీసికెళ్ళేటటువంటి ఒక కేంద్రం ఉంది ఇక్కడికి రండి, అంటే మాకు వీలులేదంటారు. మీరు చాలా గొప్ప వాళ్ళసలు. మీకు అమరత్వం అఖ్ఖర్లేదు. మీ యొక్క త్యాగశీలత గురువులకి అర్థం కావటం లేదు. అది అర్థం చేసుకోండి. అది ఎప్పుడొస్తుంది - వరాహావతారంలో - వస్తుంది. వరాహావతార మంటే నిన్న చెప్పాను నేను.

రోగ రహిత స్థితి మీలో కనుక ఆ వెలుతురు రావటం మొదలెడితే వస్తుంది. ఏ వెలుతురు! బాహ్య జగత్తులో, అంతర్‌జగత్తు మీలో ఇంకా ప్రతి స్పందన జరగలేదు. అది నిద్రా స్థితి. నిద్రా స్థితి లోంచి మళ్ళా మనం ఏం చేస్తూంటాం - జాగ్రదావస్థ - లోకి వచ్చేస్తూంటాం. ఇటు రాకుండా జాగ్రదావస్థలోకి, నిద్రా స్థితిలోకి వెళ్ళిపోకుండా మీరు కనుక ఆగగలిగితే - వర అంటే మంచి - అహం అంటే రోజు వరాహావతారం జరుగుతుంది. ఆ రోజు మీ జీవితాలలో - సౌభాగ్య సూర్యోదయం - అవుతుంది అని శ్రీరామ శర్మ ఆచార్య చెప్పారు. అది నిజమైనటువంటి సంధ్యా ఉపాసన. ఏంటి సంధ్య అక్కడ. జాగ్రదావస్థ- సుషుప్తావస్థ - తురీయావస్థ మధ్య సంధి. ఈ సంధ్య లోంచి, మనం మళ్ళీ మళ్ళీ నిద్రానవస్థలోంచి ఎక్కడికి వెడుతూంటాం. జాగ్రదావస్థలోకి వచ్చేస్తుంటాం. కూర్మావతారంలోకి వెళ్ళారు, మళ్ళీ మత్స్యావతారంలోకి వచ్చారు. అది అర్థం చేసుకోండి.

మత్స్యావతారం అంటే ఏంటన్న మాట? ఇంద్రియాలకి లొంగి పోవటం. పాపం చేప ఏం చేస్తుంది. గాలం వేస్తాడు వాడు. దానికి దొరికితే మృత్యువు వచ్చేస్తుంది. కూర్మావతారంలో మృత్యువురాదు. ఎంచేత? ఇంద్రియాలు గాలానికి తగలుకోవు. అంచేత ఏమౌతుంది? ఆ భాష అర్థం చేసుకోండి.

The Consciouness Technology మీలో జరుగుతోంది. దాన్ని గుర్తిస్తే చాలు. ఇప్పుడు ఈ వైద్యులూ వాళ్ళు చదివేది మీలో జరగనిది కాదు. జరిగేదే చదువుతున్నారు వాళ్ళు కదా. హృదయం గురించి చదివినా, డైజెషన్ గురించి చదివినా, ఈ ఎమ్.డి.లు, డి.ఎం.లు వాళ్ళూ దేని గురించి చదువుతున్నారు! శరీరంలో జరుగుతున్న దాని గురించి చదువుతున్నారు.



కాని జరిగిపోయిన తర్వాత ఏం చెయ్యాలను కుంటున్నారు వాళ్ళు. రోగం వచ్చేశాక నివారించగలరు కాని రోగం రాకుండా నివారించలేరు.

కాని మనం భారతదేశంలో ఆరోగ్యానికి ఒక పదం ఉంది. సంస్కృతంలో - స్వాస్థ్యం - స్వస్థత- ఆరోగ్యం- స్వ - స్థితి ఆత్మ చేతనత్వంలో ఉండేటటువంటి స్థితి ఆరోగ్యం ఇస్తుంది. అది వరాహావతారం. ఎప్పుడైతే మీలో వరాహావతారం వస్తుందో ఏం జరిగిందన్న మాట! సాయి జీవిత విధానంలో ఏం జరిగిందన్న మాట. కుక్కలో, దోమలో ఎదుటి వాడిలో కూడా ఆ వెలుగుని దర్శించగలిగావు. దానికి ఎన్ని ట్రైనింగ్‌లు ఇచ్చాడాయన.

కాని మనకి కుక్క కనిపిస్తే ఇవాళ ఆ కథ చదివాం అనుకోండి కుక్క కనిపిస్తే దణ్ణం పెట్టేస్తాం. మీ కర్థం కాలేదు సాయి. ఆయన ఎంత బాధ పడుతూ ఉండుంటాడో అసలు. కుక్కలోనే ఉన్నాడా సాయి.

- సర్వాంతర్యామిత్వం - అంటే ప్రతి చోటా ఉన్నాడు.

ఇందుగలడందు లేడను నందేహము
వలదు చక్రినర్వోపగతుండెందెందు
వెదకి చూచిన అందందే కలడు
దానవాగ్రణి వింటే (భాగవతం)

అదే చేసి చూపించాడు. ప్రహ్లాదుడు హిరణ్యకశ్యపుడికి చెప్పాడు. సాయి అందరికీ చెప్పాడు. విన్న వాళ్ళందరికీ చెప్పాడు. ఉదాహరణలతో సహా చెప్పాడు, నిరూపించాడు. మరి మనం అది గమనించగలుగు తున్నామా? అదెప్పుడైతే మనం చెయ్యగలుగుతున్నామో, ఆ రోజు నుంచీ మనం వరాహావతారం స్థితికి వెళ్ళామన్న మాట. అంటే సాయి జీవితంలో ఏంటక్కడ.

ఋణాను బంధములు దాటేసి ప్రతీ ప్రాణిలో కూడా ఆ చైతన్య కణాలు పట్టుకో గలుగుతున్నామా? ఆ చైతన్య కణాలని పట్టుకుంటే ప్రతీ వ్యక్తి కూడా గురువే. అందరూ సాయిలే. ఆ చేతనత్వంలోకి ప్రవేశించటానికి ఎన్ని అద్భుతమైనటువంటి సంఘటనలు చెపుతాడో. ఉపాసనీ బాబాతో అంటాడు, నేనొస్తే నువ్వు గుర్తు పట్టగలవా అని. తప్పని సరిగా గుర్తు పడతానంటాడు. నల్ల కుక్క వచ్చింది కర్ర విసిరాడు. ఇంకోడెవడికో చెప్పాడాయన "బాబూ నువ్వు పెరుగుతినకు" అని. గురువు చెప్పింది చెయ్యకూడదుగా మరి. గురువు కాళ్ళు పట్టుకుని లాగేస్తాం కాని చెప్పింది చెయ్యం. అప్పుడు ఆ గురువు ఏం చేస్తాడు పాపం! ఏ పిల్లి రూపంలోనో వచ్చి ఆ పెరుగు తినేసి వెళ్ళి పోతాడు. ఎప్పుడు వచ్చి తినేవాడు - వీళ్ళందరూ ఆరతి కొచ్చిన సమయంలో - పిల్లి వస్తోందని వీళ్ళేం చేశారు ఆరతి మధ్యలో వెళ్ళిపోయి కొట్టారు దాన్ని. అంటే ఏమన్నాడాయన చస్తావురా బాబు అని - నేను చావకుండా ఆపితే వీడు నన్ను కొట్టాడు అన్నాడు. గురువులకి మనం ఇచ్చే treatment అది. శిశుపాలుడే కాదు. మన మందరం శిశుపాలురమే. కాదా ఊహించుకోండి మన ప్రవర్తన ఎలా ఉందో. మన కుటుంబంలో కాని, మన సమాజంలో కాని ఎవరైనా ఈ దారంబట వెళితే, వాళ్ళకి మనం ఆదరణ ఇస్తున్నామా. ఇంట్లో వాళ్ళే ముందు అడ్డు తగలుతారు. ఏం చేస్తాం! అంచేత ఆ సర్వాంతర్యామిత్వం గుర్తించాలి మీరు, nature is always right అనేటటువంటి సూత్రం నేను అందుకు చెప్పింది. ఏం జరిగినా అది సరైనదే. దెబ్బ తగిలినా సరే, దెబ్బ తగలకపోయినా సరే, పని జరిగినా సరే, పని జరగక పోయినా సరే. ఎంచేత?

మీకు ఇష్టం ఉన్నా, లేకపోయినా దుర్లభమైనటువంటి ఈ మానవ జన్మ మీకు ఎవరి వల్ల వచ్చింది? గురువు వల్ల. మీరెవరైనా కోరుకున్నారా



మనిషి జన్మ ఎత్తాలని? నా ఉద్దేశ్యం మీలో చాలా మంది ఇప్పుడు కోరుకుంటూ ఉండి ఉండరు. చచ్చిపోతున్నాం బాబూ ఈ మానవ జన్మతో ఇది వద్దు అనుకుంటున్నారు కదా? అయినా దేవతలకి కూడా దుర్లభమైనటువంటి ఈ మానవజన్మ ఎవరి వల్ల వచ్చింది? మీలో ఉన్నటువంటి ఆ వరాహవతారం వల్ల. అది గుర్తించండి. సాయి తత్వం అది. దాన్ని మీరు పట్టేసుకోగల్గితే ఖచ్చితంగా 7 సంవత్సరములలో మీరు సాయి అంత వాళ్ళు అయిపోతారు. ఖచ్చితమే అది. కాని ఆ తీవ్రత ఉండాలి మీకు. ప్రతి క్షణం, ప్రతి అడుగునా, ప్రతి చోటా మీకు ఆ చేతనత్వాన్ని పట్టుకోవాలనే తపన ఉంటే చాలు. దర్శింపచేసేటటువంటి బాధ్యత మళ్ళా ఆయనదే. మనకి అంత వస్తే ఇంకెందుకు ఆయన దగ్గరకు వెళ్ళటం. కానది ఎప్పుడు జరుగుతుంది. మనకున్నటువంటి ఋణాను బంధాలు తీరాలి. విద్యార్థులుగా కాని, తల్లిదండ్రులుగా కాని రకరకాలైనటువంటి తమ్ముళ్ళు అన్నలు, బావలు, బావమరదులు, స్నేహితులు .... మొదలైన రకరకాల ఋణానుబంధాలుంటాయి. వాటిని సవ్యంగా చేసినప్పుడే కదా మీకు కొత్త బాధ్యత ఇచ్చేది. మీకు ఇప్పటికే ఒక కుటుంబ బాధ్యత ఇచ్చి ఉన్నాడు భగవంతుడు. దాన్ని మీరు సవ్యంగా చెయ్యాలి. వాళ్ళు మీకెన్ని ఇచ్చారేం అని అడగొద్దు. మీ ఆత్మ తృప్తి సరిగ్గా ఉన్నదా! లేదు మీ కుటుంబానికి కాని, తండ్రిగా కాని, విద్యార్థిగా కాని, తల్లిగా కాని, స్నేహితుడిగా కాని రకరకాల సంబంధ బాంధవ్యాలు. రకరకాలైనటువంటి ఋణానుబంధాలు, ఈ ఋణానుబంధాలు నేను సవ్యంగా చేసుకున్నానా లేదా, అన్న తర్వాత రోగ నివారణ జరుగుతుంది. రోగ నివారణ జరిగిపోగానే "వరాహ అవతారం" అందరిలోను ఉన్నటువంటి ఆ వెలుగు తెలుస్తుంది. ఇవన్నీ కూడా సాయి జీవితంలో ఒక్కొక్కడికి ఎలా వాయించి నేర్పాడో మీకు తెలుస్తుంది. మామూలుగా కూడా చెప్పలేదు. వాయించాడు. ఎలా

వాయించాడు? మీరు భరించగలిగేంత వాయింపుడే.

దారి తప్పితే తర్వాత జన్మే. 4 ఏళ్ళుంటే చాలు అన్నాడు. నేను వెళ్ళిపోతాను అన్నాడు ఉపాసనీ బాబా. మళ్ళా తిరిగి వస్తావు అన్నాడు సాయి. వెళితే ఏమైంది? మళ్లా 8వ రోజు తిరిగి వచ్చాడు. కాని మూడున్నర సంవత్సరాల తర్వాత వెళ్ళిపోతే ఆపలేదు. ఎందుకు? యోగశక్తి ప్రకటితమై పోయిన తర్వాత మీరు దాన్ని దురుపయోగం చెయ్యడం మొదలెడితే ఏ గురువూ మిమ్మల్ని ఆపలేడు. ముందు ఆపగలడు. చెప్పగలడు. శక్తి చేతిలోకి వచ్చాక ఏ గురువు ఆపగలడు? మళ్ళా మొట్టికాయలు పడ్డాక మళ్ళీ తర్వాతి జన్మే. ఆ పరిస్థితి ఎందుకు తెచ్చుకోవాలి మీరు? ఇంత వివరంగా అర్థమయ్యేటట్టు చెప్పేవాళ్ళున్నప్పటికీ కూడా, సాయియే నేను చెపుతాను అన్నప్పుడు. కాని మళ్ళా శిరిడీలో ఉన్నటువంటి ఆ దేశకాల పరిస్థితులలో పుట్టినటువంటి వ్యక్తి మాత్రమే సాయి అని మీరనుకుంటే దయచేసి ఆ సాయిని వదిలెయ్యండి. ఆ సాయి వద్దు మనకి. శరీరధారి అయినటు వంటి సాయిని గురించి నేను మాట్లాడడం లేదు. ఆ శరీరం ద్వారా ప్రకటితమైనటువంటి ఏ కృష్ణ చైతన్యం అయితే ఉన్నదో అది. అందువల్ల ఆ కృష్ణ విగ్రహం బదులు ఆ విగ్రహం కూర్చోబెట్టగలిగే దమ్ము వచ్చింది. కృష్ణ చేతనత్వం సాయి చేతనత్వం ఒకటే. ఏమీ తేడా లేదు. అది అర్థం చేసుకోండి.

సాయి చరిత్ర పారాయణలో 3 విషయాలు - చెప్పాను నేను మీకు. --ఋణాను బంధం -- పోగొట్టుకోండి.

-- సాయితో ఋణానుబంధం పెంచుకోండి. ఎక్కడున్న సాయితో? మీలోపలున్నటు వంటి సాయితో. ఎలా పెంచుకుంటారు?



బహూని మే వ్యతీతాని జన్మాని తవ చార్జున।
తాన్యహం వేద సర్వాణి న త్వం వేత్థ పరన్తప॥ (భగీ. 4-5)

అర్థం: అర్జునా నీకు నాకూ, ఎన్నో జన్మలు గడిచాయి. వాటిన్నిటినీ నేను ఎరుగుదును. నీవు మాత్రం ఎరుగవు.

అర్జునుడు శ్రీకృష్ణుడే కాదు, మీరు, మీ గురువు కూడా కలిసే పుడుతున్నారు. ఆజ్ఞాచక్రం దగ్గిర మన యొక్క గురువు మనతో పాటే ఉన్నాడు నిరంతరం అన్నీ చూస్తూ. పాపం హెల్ప్‌లెస్ అతను. అతని సలహా అడిగితే కదా అసలెప్పుడైనా. సలహా ఇచ్చినా వినంగా! ఓపికతో ఎదురు చూస్తూంటాడు. దాన్నే సాయి ఏమన్నాడు?

-- సబూరి --

ఆ ఓపిక. అనేక జన్మ సంసిద్ధత. అన్ని జన్మల బట్టి ఎదురు చూస్తూనే ఉన్నాడు. అవకాశం దొరికింది మీకు ఈ మాటలు వినటానికి. సాయి అనేటటువంటి అద్భుతమైనటువంటి, సర్వాంతర్యామి అయినటు వంటి కృష్ణ చేతనత్వం, మనల్ని తలుపులు తట్టి నిద్ర లేపటానికి వచ్చినప్పుడు కూడా మేం లేవం అంటే నో వర్రీ, వర్రీ ఏం అఖ్ఖర్లేదు. మళ్ళా లేపుతాడు. మళ్ళీ మళ్ళీ లేపుతాడు. కాని నష్టపోయేది మనం. ఇంత అర్థం అయ్యాక కూడా, ఇంత తెలిశాక కూడా దాన్ని ఎలా ఉపయో గించుకోవాలి?

అజోపి సన్నవ్యయాత్మా భూతానా మీశ్వరోపి సన్।
ప్రకృతిం స్వామధిష్ఠాయ సమ్భవామ్యాత్మమాయయా॥(భ।గీ।4-6)

అర్థం: జనన మరణాలు లేని నేను సర్వ ప్రాణులకూ ప్రభువునైనప్పటికి నా పరమేశ్వర స్వభావం విడిచిపెట్టకుండానే నేను ఈ మాయాశక్తి వలన జన్మిస్తున్నాను.

నీలోనే ఉన్నటువంటి ఆత్మశక్తి ఆ మాయ కలుగచేస్తుంది. ఎలా కలుగచేస్తుంది? ప్రస్తుతం మనం దాని గురించి చర్చించవద్దు. కలగ చేసినప్పుడు

యదాయదా హి ధర్మస్య గ్లాని ర్భవతి భారత।
అభ్యుత్థాన మధర్మస్య తదాత్మానం సృజామ్యహమ్॥ (భ॥గీ॥ 4-7)
అర్థం: ఈ లోకంలో ధర్మం అధోగతి పాలై అధర్మం ప్రబలినప్పుడల్లా నేను ఉద్భవిస్తుంటాను.

ఆ సాయితత్త్వమే, ఆ కృష్ణతత్త్వమే, ఆ గురు తత్త్వమే ఆజ్ఞాచక్రం వద్ద మీ యొక్క పిలుపు కోసం ఎదురుచూస్తూన్నటువంటిది నువ్వు అడిగితే కదా ఇవ్వబడేది. నువ్వ తలుపు తడితే కదా తెరిచేది. కొట్టండి తలుపు, అడగండి జ్ఞానం. మేం అడిగామండి. మీరు అడగవల్సిన రీతిలో అడగాలి. ప్రతిదానికి ఓ పద్ధతుంటుంది.

కంచం పెట్టి, 'వెధవ తిను' అన్నామనుకోండి. ఏ మాత్రం ఆత్మాభిమానం ఉన్నవాడైనా తినడు. ఆకలితో పోతాడు. గురువుని కూడా మీరు అలాగే పిలుస్తున్నారేమో చూస్కోండి. ఏమైనా గౌరవం ఉందా! ప్రేమ ఉన్నదా? ఆ చేతనత్వపు స్థాయి మనతో చూసి అసలు మీరు ఎంతలాగ స్పందించాలి ఆ శక్తికి. ఉందా ఆ స్పందన? ఆ స్పందనతో అడగాలి. ఆ స్పందన రావటానికి ముఖ్యమైనటువంటి అడ్డు మీ ప్రేగులలో ఉంది. ఇంటర్‌స్టెయిన్స్‌లో ఉన్న అడ్డు పోవటానికి కావాల్సినటువంటి చేతనత్వంలో మార్పే నరసింహావతారం. అంచేత నరసింహావతారం మీలో జరగాలి. వరాహావతారం మీలో జరగాలి. కూర్మావతారం మీలో జరగాలి. మత్స్యావతారం మీలో జరగాలి. ఈ 10 అవతారాలూ మీలో జరగాలి. నవరాత్రి సాధన అదే. నువ్వు ఒక్కొక్క రోజులో ఒక్కొక్క అవతార స్థాయికి వెళ్ళిపోవచ్చు. ఎందువల్ల?

ఎందువల్లంటే ఈ మాటలు మీరు మొదటిసారి వినడం లేదు. ఎన్ని జన్మలబట్టి వింటున్నారో మీకు తెలీదు. మీ ఉద్దేశ్యం బయట ఇలా మాట్లాడితే వింటారనా ఎవరైనా! ఏంటీ పిచ్చిమాటలు అంటారు. మీరెందుకు వింటున్నారు?

--క్లీం-- గొప్పగా చెపుతున్నానని కాదు. ఆధ్యాత్మికత యొక్క నిజమైన స్వరూపాన్ని మీరు విని అర్థం చేసుకోగలిగితేనే, దాని రుచిని మీరు పట్టుకోగలుగుతున్నారు అంటే ఎన్ని జన్మల సంసిద్ధత మీలో ఉన్నదో! కాని అది ఉపయోగించు కోవడం లేదు మీరు.

మత్స్యావతారంలో బాహ్య ఆకర్షణలకి లొను కాకండి. సాయి దానికి ఏం చెప్పాడు? సబూరి - నిష్ఠ. ఓపిగ్గా జరుగుతోంది. జరగనివ్వండి. ఏం జరిగినా అదంతా మంచికే. 'అల్లా మాలిక్' అడక్కండి ఇది జరగాలి, అది జరగాలి అని బాహ్య జగత్తులో, జీవితంలో ఎంత గొప్పది జరిగినా వృథాయే. తాజ్‌మహల్ కట్టించాడు షాజహాన్. ఎక్కడున్నాడు అతను? అక్కడే కూలీగా ఉన్నాడేమో చెప్పలేం. అలాగే అమెరికాలో మొదటి ప్రెసిడెంట్ అయిన వాషింగ్టన్ ఐదు సంవత్సరాల క్రిందట అమెరికాలోనే కూలివాడిగా ఉన్నాడు. అందుచేత ఈ పదవులు ఉన్నాయే, ఈ ఐశ్వర్యాలు ఉన్నాయే బాహ్యజగత్తులో ఉన్నవి అప్పటి వరకే అవి. దాని మీద వెంపర్లాట వద్దు. వస్తే సరి. ఉంటే పోగొట్టుకోమని నేను చెప్పడం లేదు. కాని సదుపయోగం చేయండి దానిని. లేకపోతే దాని జోలికి వెళ్ళద్దు. మరెక్కడకి వెళ్ళాలి?

కూర్మావతారంలోకి రండి. కూర్మావతారం అంటే ఏం చెప్పాను? సాయి వైపే చూడండి. మొత్తం ప్రపంచాన్ని మరచిపోండి. సాయి వైపే మీరు చూస్తూ ఉండగలిగితే ఎన్ని అద్భుతాలు జరుగుతాయో తెలుసా మీకు! సాయి ముందు కూర్చున్నాడొకతను. కోర్టులో పనిచేస్తున్నాడు. సాయి దగ్గరికి వెళితే నువ్వు కోర్టుకు వెళ్ళొద్దు అన్నాడు. 10, 15 రోజులు అయిపోయింది. తర్వాత వెళ్ళు అన్నాడు. మరి ఈయన గారు సంతకం పెట్టాలిగా అటెండెన్స్ రిజిస్టర్‌లో. సూపర్నెంట్ దగ్గరకు వెళ్ళి మరి నేను ఓ నెల రోజుల బట్టి లేనండి. సెలవు పెట్టాలి అన్నాడు. రోజూ వచ్చి సంతకం పెడుతున్నావు కదయ్యా, ఆఫీసు

పని చేస్తున్నావు కదయ్యా అంటాడు సూపర్నెంట్. శ్రీకృష్ణుడు ఆ మాయాజాలం చేశాడు. బ్రహ్మదేవుడికి అనుమానం వచ్చింది. ఈ బాలుడెవరు? వీడు జగద్గురువు ఏంటని? చిన్న కుర్రాడు చద్దన్నం తింటున్నాడు. గోపబాలకులతో అవులను మేపడానికి అడవికి వెళ్ళాడు. అది చూసి బ్రహ్మ వీడికేముందిలే అనుకుని ఏం చేసాడు? ఆ గోపాలకులని, ఆవులని ఒక గుహలో బంధించేసాడు. శ్రీకృష్ణుడేం చేశాడు? అన్నీ తానయి పోయాడు. ఓ సంవత్సరం పాటు జరిగింది ఈ లీల.

భాగవతం చదవాలి మనం మళ్ళా. అప్పుడు కాని ఆ సాయి చరిత్ర అర్థం కాదు. సాయి చేసి చూపించాడు అలా. ఈయన ఇక్కడ ఉన్నాడు, అక్కడెవడు ఉన్నాడు? ఇంకోడెవడో ఆ పని చేస్తున్నాడు. (నకిలీ వేషధారి) నాకూ అలా చేస్తే బాగుంటుంది మాష్టారూ. ఋణానుబంధం తెలుసు కోవాలి. అందరికీ చేయలేడు. సంబంధం ఉంటేనే చేయగలడు. లేకపోతే ఎలా చేయగలడు? ఏ ఋణానుబంధం ఉందో, ఎందుకు అలా చేసాడో తెలియదు మనకి.

అందుచేత ఈ మత్స్య, కూర్మ, వరాహ అవతారాల యొక్క ప్రక్రియ సాయి చరిత్రలో మనకు ఎలా తెలుస్తోంది?

ఋణానుబంధనివారణ - రోగ నివారణ - సర్వాంతర్యామిత్వం-

సర్వప్రాణుల్లో ఒకే చేతనత్వం ఉన్నది అని మనం గుర్తు చేసుకుంటూ సాయి చరిత్ర గనుక పారాయణ చేస్తే నరసింహావతార ప్రక్రియ జరుగుతుంది. కాని ముందు సాముహికంగా ప్రపంచమంతా సుఖంగా, శాంతంగా ఉండాలని కోరుకుందాం. ఆ కూర్మావాతార ప్రక్రియ, ఆజ్ఞా చక్రంలో ఉన్నటు వంటి చేతనత్వంలో మనసు ఉంచుకుని ఇక అక్కడే ఉండిపోటానిక ప్రయత్నిస్తూ ప్రపంచశాంతి కోరుకోండి.



# నరసింహావతారం

తేది : 2 - 10 - 2000 6 - 30 టు 7 - 10 పి. యం

**మార్గశీర్ష నవరాత్రులు :-**

శ్రీకృష్ణతత్త్వం, శ్రీకృష్ణుడు ఉపయోగించుకున్నటువంటి మహా యోగీశ్వరి దేవి తత్త్వం, సమర్థ సద్గురులవుందరూ ఉపయోగించు కునేటటువంటి తత్త్వం, భారతీయ ఆధ్యాత్మికత, 'నవరాత్రులుగా' మనకందిస్తూ ఉంది. ఆ నవరాత్రుళ్ళలోనే మీరు ఈ విద్య యొక్క అనుభూతిని పొందగలరు. అది మీరు గుర్తుంచుకోవాలి. ఉగాది నుండి మొదలవుతాయి 'నవరాత్రులు'. రామనవరాత్రులు - అదొక అనుభూతి. జ్యేష్ఠమాసంలో వచ్చేటటువంటి గాయత్రీ నవరాత్రులు అదొక అనుభూతి -భాద్రపద మాసంలో వచ్చేటటు వంటి వినాయక నవరాత్రులు - అదొక అనుభూతి. ఆషాడ మాసంలో వచ్చేటటువంటి, ఇది వరకు ప్రపంచంలో ఎన్నడూ చెప్పబడనటువంటి జగద్గురు నవరాత్రులు మనం మొదలుపెట్టాం - అదొక అనుభూతి. ప్రస్తుతం ఆశ్వీయుజ మాసంలో జరగుతున్నటువంటి 'దేవీ నవరాత్రులు' - అదొక అనుభూతి.

ఇదంతా కాకుండా - మాసానాం మార్గశీర్షోహం- జగద్గురువే గీతలో మార్గశీర్ష మాసమును నేను అంటాడు. అంటె ఆ గురుతత్త్వం యొక్క ప్రచండమైనటువంటి, అద్భుతమైనటు వంటి అనుభూతి ఆ నెల మొత్తం వస్తుంది మీకు. అది మనం ఈ సంవత్సరం మొదలెట్టబోతున్నాం. డిశెంబర్ నెలలో దత్త పూర్ణిమ నాటికి మరి అది ఎక్కడ, అపూర్వంగా అంటే ఇది వరకు జరగనటువంటి రీతిలో ప్రతి సంవత్సరము 3 రాత్రులు - సహస్ర కుండీ యజ్ఞంతో 'దత్త జయంతి' నాడు పూర్ణాహుతి జరగాలి.

భారతీయ ఆధ్యాత్మికత ప్రపంచమంతటికీ కూడా ఆ 3 రోజులూ సంవత్సరానికి దత్తజయంతి - మార్గశిర మాస పూర్ణిమ దాని ముందున్నటు వంటి త్రయోదశి, ఈ 3 రోజులలో త్రిరాత్రి వ్రతంగా, అశ్వమేధ యజ్ఞంలో భాగంగా ప్రపంచానికి అందచేయవలసినటువంటి బాధ్యత ఉంది. మీకు తెలిస్తే మీరు ఇందులో పాలు పంచుకుంటారు, నేను చెప్పింది అర్థం అయితే. మాకు సమయం లేదు అన్నారంటే నేను చెప్పింది మీకు అర్థం కాలేదు. అంతకన్నా ఇంకేం లేదు. ఇంకా సరిగ్గా చెప్పాలంటే నేను మీకు అర్థం అయ్యేటట్టు చెప్పలేకపోయాను అని అర్థం. అంటే తప్పు ఎవరిదన్నమాట - నాదే - అందుచేత మీరు చెయ్యగలిగా రనుకోండి క్రెడిట్ మీది. చెయ్యలేకపోయారనుకోండి తప్పునాది. ఎందుచేత? దీని యొక్క ప్రాముఖ్యత మీకు చెప్పలేకపోయాను.

**చిత్రగుప్తుడి చిట్టా - యజ్ఞ విద్య-**

మానవజాతి యొక్క ప్రాముఖ్యత తెలుసుకుని మానవ శరీరం యొక్క ప్రాముఖ్యతను తెలుసుకుని, అందులో భారతదేశంలో పుట్టి, పుట్టాక కూడా చాలామందికి మన సంస్కృతి గురించి కాని పెద్దగా అనుభూతులేం లేవు. పుడుతుంటారు అంతే. ఇక్కడ మనం తీవ్రమైనటువంటి ప్రయత్నం చెయ్యటానికి ప్రయత్నం చేస్తున్నాం.

అందుచేత ఈ నవరాత్రులు. ఈ నవరాత్రులు అయిపోగానే మీరు మార్గశిర మాసంలో డిశెంబర్ నెలలో 3 రాత్రులు 'సహస్రకుండీ యజ్ఞం' చెయ్యటానికి సిద్ధం అవ్వాలి. కాని యజ్ఞం చెయ్యటం ముఖ్యం కాదక్కడ. మీరు చాలా జాగ్రత్తగా గుర్తుంచుకోండి. యజ్ఞం అంటే ఒక పనిని మేం పరిపూర్ణంగా చేశాము అనేటటువంటి పూర్ణాహుతి. ఎప్పుడూ మనం నవరాత్రుల యొక్క పూర్ణాహుతిగా యజ్ఞం చేస్తాం. అంటే అర్థం ఏంటి?



పూర్ణాహుతంటే? మేం ఒక అద్భుతమైనటువంటి కార్యక్రమాన్ని సాధించాం. దాని యొక్క ఫలితాన్ని యజ్ఞ విధానం ద్వారా ప్రపంచానికి అందచేస్తున్నాం. పూర్వ కాలంలోని ఈ యజ్ఞ విధానాలే ఈనాడు వెబ్ సైట్‌గా రూపొందింది. వెబ్‌సైట్‌లో ఏదైనా పెట్టారనుకోండి అది ఎవరికి చెందుతుంది. ఎవడు తెరిస్తే వాడికి. యజ్ఞ విధానం ద్వారా పర్జన్య శక్తిని ఉపయోగించుకుని అంతరిక్షంలో ఉన్నటువంటి చిత్రగుప్తుడి చిట్టాలని, మనం వాడుక భాషలో చెపుతాం. ఆధ్యాత్మిక భాషలో దాన్ని చెప్పుకోవాలంటే మన జీవితాల యొక్క లైఫ్ బుక్. మన జీవితం యొక్క ప్రతి పేజీ మీరేం ఆలోచించారో ఖనిజ జగత్తులో ఉన్నప్పటి నుంచి భవిష్యత్తులో మీరు ఏ ఏ జన్మలు తీసుకో బోతున్నారో అవంతా రికార్డ్ అయి ఉంటాయి. దానికి పంపిస్తాం మనం ఈ యజ్ఞవిధానం ద్వారా కంప్యూటర్‌లోలాగా. కంప్యూటర్‌లో ఎలాగైతే పాస్‌వర్డ్, లాగిన్ నేమ్ అని ఇప్పుడు వాడుతున్నాం కదా. ఆ పేరే వాడాలి - ఇదం మహాకాలాయ ఇదం నమమ- అంటే ఆ పద్దులోకి వెళ్ళిపోతుంది. -ఇదం గాయత్ర్యై ఇదం నమమ - అంటే ఆ పద్దులోకి వెళ్ళిపోతుంది. ఈ విద్య

-- అంతరిక్ష విద్య --

వెబ్‌సైట్ అంతా అంతరిక్ష విద్యే. అందుచేత ఈ పూర్ణాహుతి మనం 3 రోజులు చేసేది.సాధన చేయటం లేదు మనం.

**మన శరీరంతో వచ్చిన సహాయజ్ఞం :-**

2000 సంవత్సరము నుంచి ప్రపంచంలో వచ్చేటటువంటి అద్భుతమైనటు వంటి మార్పు ఏంటంటే యజ్ఞవిద్యను "ఆకాశపు రికార్డ్స్" అంతరిక్షంలో ఉన్నటువంటి వ్యక్తిగత మైనటువంటి చిత్రగుప్తుడి లెక్కలలో వీలైన మార్పులు తీసుకురావటానికి కావాల్సినటువంటి విధానంగా వస్తుంది. పిల్లలుండరు - పుత్రకామేష్టి యజ్ఞం ద్వారా ఎక్కడ మారుస్తున్నాం మనం అంతరిక్షంలో మార్పు తీసుకు వస్తున్నాం. వర్షం రావడం లేదు

"వరుణ యజ్ఞం" ద్వారా ఏం చేస్తున్నాం మనం? అంతరిక్షంలో మార్పు తీసుకు వస్తున్నాం. ఉదాహరణలు అర్థం అవుతున్నాయి కదా. అందుచేత ఈనాడు రాబోయే రోజులలో మనం నేర్చుకోబోయేటటువంటి ఈ విద్యను యజ్ఞ విధానం ద్వారా సంపూర్ణ ప్రపంచానికి అందచేయటానికి కావాల్సినటువంటి

సహ యజ్ఞాః ప్రజా స్సృష్ట్వా పురోవాచ ప్రజాపతిః
అనేన ప్రసవిష్యధ్వం ఏష వోస్త్విష్టకామధుక్॥ (భ.గీ. 3-10)

అర్థం: ప్రాచీన కాలంలో ప్రజలనూ, యాగాలను సృష్టించి ప్రజాపతి ఇలా అన్నాడు: యజ్ఞం కోర్కెలను నెరవేర్చే కామధేనువు. దీనివల్ల మీరు పురోభివృద్ధి చెందండి.

ఈ యజ్ఞ విధానాన్ని మనిషి తన పుట్టుకుతోనే నేర్చుకుని వస్తాడు. కళ్ళు ఉపయోగించడం ఎప్పటి నుంచి నేర్చుకున్నారు మీరు! పుట్టుకతోనే దృష్టి వస్తుంది. మీరు దాన్ని ఉపయోగించకునే దాంట్లోనే నిష్ణాతులు అవడం అనేది క్రమ క్రమంగా జరుగుతుంది. కాని ఇవన్నీ కూడా - సహ యజ్ఞా - మీతో పాటే పుట్టాయి. ఇవంతా చూడడం, వినడం, స్పర్శ ఇవంతా ఏంటి! -- సహ యజ్ఞా -- జ్ఞ అంటే తెలుసకొనుట. య ఎవరైతే, జ్ఞ తెలుసుకుని చేస్తున్నాడో, వాడు యజ్ఞం చేస్తున్నాడు. తెలీకుండా చేసేవాడు యజ్ఞం చేయడం లేదు.

**శక్తి కేంద్రాలను కదిలిస్తాం :-**

అందుచేత మార్గశిర మాసంలో తలపెట్టినటువంటి ఆ 2000 సంవత్సరం యొక్క పూర్ణాహుతిగా జరగబోయేటటువంటి యజ్ఞంలో మీరు భాగస్వాములు అవ్వాలి. ఆ భాగస్వాములు అవ్వటానికి అనేక సార్లు ఆ నియమాలు మనం చెప్పకున్నాం. ఈ సారి మళ్ళీ నియమాలు చెప్పకోండి. రోజుకి ఇంత డబ్బు, ఇంత వనరులు అని ఏ రోజుకారోజు మీరు వేరు



చేసి పెట్టాల్సిందే. ఒకే రోజు ఇస్తామంటే మేం ఒప్పకోం. వాళ్ళు ఒకళ్ళు రావచ్చు, ఇద్దరూ రావచ్చు, 30 మంది రావు. ఈ నవరాత్రులూ అయిపోయే లోపల మీరు దానికి కావాల్సినటువంటి మాన్‌పవర్ మీరే రూపొందించు కోవాలి. ఇదంతా కాకుండా కొన్ని విశేషమైనటువంటి శక్తికేంద్రాలను ఆంధ్రప్రదేశ్‌లో మనం గుర్తించాం. "అనుగ్రహ నగర్" ఒకటి మేదరమెట్లలో. నంబూరు దగ్గిర సూర్యవిజ్ఞానానికి, చీరాల వేటపాలెం దగ్గర దత్తక్షేత్రాలుగా, సమర్థ సద్గురువుల యొక్క చేతనత్వమును గుర్తించటానికి వీలుగా కాకివాయిలోనూ ఇలాగ ఉన్నాయని కేంద్రాలు మీకు తెలుసు కదా. కాని ఇంక తర్వాత సంవత్సరం నుంచి ఈ పూర్ణాహుతితో ఇవన్నీ కదిలించ గలగాలి. దానికి మానవ శక్తి కావాలి. సిన్సియర్ మానవశక్తి కావాలి. అవగాహన ఉన్నటు వంటి మానవశక్తి కావాలి. నేనేం చెప్పాను.

ఇదివరకు ప్రపంచంలో ఈ విధమైనటువంటి సామూహిక ప్రయోగం ఇప్పటికి జరగలేదు. ఎవ్వడూ చేయలేదింత వరకూ. వశిష్ఠుడూ చేయలేదు. విశ్వామిత్రుడూ చేయలేదు. అంటే వాళ్ళ కంటే మనం గొప్పవాళ్ళమా?

న్యూటన్ ఏమంటాడు? నేను చాలా పొట్టివాడిని. కాని నేనింత గొప్పవాడిని ఎందుకయ్యాను. రాక్షసుల యొక్క భుజాల మీద కూచున్నాను కనుక. అందుచేత ఆ ఋషుల యొక్క భుజస్కంధాల మీద నుంచున్నటువంటి మహనీయులలో ఒకరు

-- పండిత శ్రీరామశర్మ ఆచార్య--

ఆయన భుజాల మీదకెక్కి మనం నుంచున్నాం. అందుచేత ఋషులు పొడుగు, ఈయన పొడుగు కంటే మనం ఇంకా పొడుగు.

మనకున్న పొడుగు ఒక ఇంచ్‌యే. మీరు చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి. ప్రతిసారీ, నేను ఎన్నిసార్లు చెప్పినా మళ్ళా నన్నే అడుగుతారు. **ఈ ఉపన్యాసం విన్నాక మీ అంతట మీరు నిర్ణయాలు తీసుకుని పనిచెయ్యడం అన్నది మీకు రాకపోతే గురువుల యొక్క ప్రణాళికలో మీరు భాగస్వామ్యం పంచుకోలేరు**. వ్యక్తిత్వం మరియు సృజనాత్మకత ఉండాలి. వీటన్నింటినీ మించి ఏముండాలి? గురువుల యొక్క ప్రణాళికకి పరిపూర్ణమైనటువంటి సమర్పణ ఉండాలి. ఈ మూడు చాలా జాగ్రత్తగా గుర్తుంచుకోండి.

**ముద్రలు - విశ్వప్రణాళిక:-**

వ్యక్తిగతమైనటువంటి ముద్ర. ఒక్కొక్కడు ఒక్కొక్కలాగ చేస్తాడు. బాలసుబ్రహ్మణ్యం ఒకలాగ పాడతాడు. ఘంటసాల ఒకలాగ పాడతాడు. లతామంగేష్కర్ ఒకలాగ పాడుతుంది. అందరూ బాగా పాడేవాళ్ళే. ఒక్కొక్కళ్ళకి ఒక్కొక్కళ్ళు చాలా గొప్ప.

అలాగ మీ వ్యక్తిగతమైనటువంటి గుర్తింపు ఈ మార్గశిరమాసం లోపల కనిపించాలి. డిశెంబర్ లోపల వ్యక్తిత్వపు ముద్ర కనిపించాలి.

సృజనాత్మకత - ఇప్పుడు నేనేదో చెప్పాననుకోండి అలాగే చెయ్యాలా అని నన్నడుగుతుంటారు. వ్యక్తిగతంగా మీరు ఇంట్లో సాధనలు చేసుకుంటే మీరు రాక్షసులు అని అన్నా నేను. ఇంటి దగ్గర చేసుకునేదా మాష్టారూ. అద్భుతం. అంటే సృజనాత్మకత లేదు. అదీ నేను చెప్పేది. విని వదిలేస్తే లాభం లేదు. మీరు విని అర్థం చేసుకున్నాక వీలుపడడం లేదు మాష్టారూ! ఎవడేం చేస్తాడు, ఏ గురువూ ఏం చెయ్యలేడు. ఈ జన్మలో కాకపోతే ఇంకో జన్మలో, ఇంకో జన్మలో కాకపోతే ఇంకో జన్మలో



చేసుకోండి. వీలుకానప్పుడు ఎవడేం చేస్తాడు. మీ వీలు కోసం ప్రపంచం ఆగదు కదా! సృష్టి ఆగదు కదా. అందుచేత మీకు వీలుందా, లేదా అనే దానికి ఏ గురువుల ప్రణాళికలోనూ తావులేదు.

**గురువులకి మీమీద పరిపూర్ణమైన విశ్వాసం ఉంది:-**

అంచేత ఏం చెప్పాను నేను. మీ వ్యక్తిత్వం మీరు చేసే ప్రతి పనిలో కనిపించాలి. మీరు చేస్తూన్నటు వంటి పనుల్లో ఇది ఫలానా వ్యక్తి చేసినటువంటి పని అని తెలియాలి.. గాయత్రి మాత్రం మిమ్మల్ని ఆ స్థితికి తీసుకెడుతుంది. మీకు తెలీదు వెళ్ళారు. వచ్చిన పెద్ద గొడవది. హనుమంతుడిలాంటి వాళ్లమే మనమంతా కూడా. శక్తి ఉంది కాని చెయ్యలేమేమో. గురువులేమో గొంతు చించుకుని చెపుతున్నారు అందుకోసమే పుట్టారయ్యా మీరు, ఈ మానవజాతిలో ఈ కాలంలో. మీరు పుట్టింది మమ్మల్ని ఉద్ధరించటానికే అంటే - కాదు గురువుగారు మీరు మమ్మల్ని ఉద్ధరించండి. ఒకొళ్ళనొకళ్ళు ఎవరు ఉద్ధరించుకుంటారో నాకు తెలియదు కాని గురువులకు మీమీద పరిపూర్ణమైనటువంటి విశ్వాసం ఉన్నది. విశ్వాసం కాదది వాళ్ళకి తెలుసు మీరు సరైన వ్యక్తులని. మీరు ధైర్యం చేయలేకపోతున్నారు. ఆ సాహసం చూపించలేకపోతున్నారు. అంతే. దూకెయ్యటమే. అంతకంటే ఇంకేం లేదు. నాకు సైకిల్ నేర్పినతను సైకిల్ పట్టుకుని నువ్వు తొక్కు రామకృష్ణా అని వాడు వెనకాల పరిగెట్టాడు. వెనక్కి తిరిగి చూడక, ముందుకు చూస్తుండు అన్నాడు. ఎప్పుడు వదిలేశాడో నాకు తెలీదు. దార్లో ఎవడో వ్యక్తి అడ్డొస్తే నేను ఏం చెయ్యాలని వెనక్కి తిరిగి చూస్తే వాడెక్కడో ఉన్నాడు. ఎప్పుడో వదిలేశాడు వాడు నన్ను. అదీ మీ పరిస్థితి. ఎప్పుడో వదిలేశారు మిమ్మల్ని గురువులు. ఎందుకు!

-- సరిగా ఉన్నారు కనుక --

కాని మీరు గబుక్కున వెనక్కి తిరిగి చూసుకుంటే కొంపలంటు కుంటాయి. వెనక్కి తిరిగి చూసుకోకండి.

**చూడచూడ రుచుల్ల జాడ వేరయా :-**

అందుచేత మన యొక్క ప్రతి ఆశ్రమాలలో ఆ వ్యక్తిత్వం ఉంది. వాటిని అభివృద్ధి చెయ్యండి మీరు. దానికి మీ యొక్క వ్యక్తిత్వం కావాలి. వ్యక్తిత్వం అంటే నేను చెప్పింది మీకు అర్థమవుతోందా? మీరు వ్యక్తిగతంగా నిర్ణయాలు తీసుకోండి. అదీ నేను చెప్పేది. ఒక మంచి పని మనం చెయ్యాలి. **భారతీయ ఆధ్యాత్మికతను ప్రపంచంలో ఉన్నటువంటి సమస్త మానవజాతికీ అందించాలి. అదీ మన బాధ్యత**. నువ్వు ఎలా చేస్తావన్నది నీ నిర్ణయం.

శ్రీరామశర్మ ఆచార్య ఒకలాగ నిర్ణయం తీసుకున్నాడు. శిరిడీ సాయిబాబా ఒకలాగ నిర్ణయం తీసుకున్నాడు. అరవిందో ఒకలాగ నిర్ణయం తీసుకున్నాడు. వాళ్ళు తీసుకున్నటువంటి నిర్ణయాల మీద వాళ్ళ వ్యక్తిత్వం యొక్క ముద్ర వేసేసుకుని చివరికి ఏమయ్యింది? ఆ ముద్ర వెనకాలత పడ్డాం మనం. ముద్ర వెనకాతల పడకండి మీరు. ఏ విశ్వవిద్యాలయంలో చదివారు అని ఉద్యోగం ఇచ్చేవాడు అడగడు. మీ దగ్గర డిగ్రీ ఉందా లేదా అని అడుగుతాడంతే. ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో బి.ఎ. చదివినా, నాగార్జునా విశ్వవిద్యాలయంలో బి.ఎ. చదివినా ఇద్దరూ గ్రాడ్యుయేట్ ఉద్యోగానికి అర్హులే. అలాగే మీరు అరవిందో చైతన్యంలో ఉన్నా, రామకృష్ణ పరమహంస చైతన్యంలో ఉన్నా, శ్రీరామ శర్మ ఆచార్య చేతనత్వంలో ఉన్నా ఒకటే. వేరు వేరు కాదు. అదీ మీకు ఈ "నవ రాత్రులు" చెప్పేది.



మత్స్యావతారం నుంచి కల్కి అవతారం వరకూ వెళ్ళాలి. ఆధ్యాత్మికత యొక్క మొత్తం రహస్యం అదే. పదే తరగతులు ఉన్నాయి.

**-- అత్యతిష్ఠ దశాంగులమ్ --**

11వ తరగతి రాలేదు. ఆ పది తరగతుల్లో ఏ విధంగా అభివృద్ధి చెందాలి మనం?

**లక్ష్మణ రేఖ దాటండి?:-**

వరాహ అవతారం వరకూ వచ్చి, నరసింహావతార ప్రక్రియ మధ్యలో ఇది చెపుతున్నాను నేను. ఎందుచేతనంటే మనం నరసింహావతారం యొక్క లక్ష్యం "గడప" వద్ద ఉన్నాం. భౌతికత, వ్యక్తిగత జీవితం ఒక గడప. కుటుంబంలో బయటికి రాలేదు మనం. ఏం చేస్తారు. మీ బాధ్యతలన్నీ ఎక్కడున్నాయి? ఇంట్లోనే చూసుకుంటారు. ఇది బాగానే ఉందా లేదా, అది కట్టించామా లేదా? పిల్లవాడికి బట్టలున్నాయా లేదా, ఇంట్లో సరుకులున్నాయా లేదా....... ఏదో రకరకాలు. ఎంత వరకు చూసుకుంటారు మీరు. వ్యక్తిగతంగా, కుటుంబపరంగా. గడప దాటారు. ఏమైంది? ప్రపంచం మీకు చుట్టుకుంటుంది. యు ఆర్ ఆఫ్ టోటల్ వరల్డ్. గడప దాటటం అది నరసింహావతార ప్రక్రియ. అది ఇప్పుడు మిమ్మల్ని అడుగుతున్నది -గడప - దాటగలరా - అని. కాని గడప దాటాలి అంటే ఏం చెయ్యాలి. -- ఖండ యోగం -- నేర్చుకోవాలి మీరు. సాయి చరిత్ర నిరంతరం పారాయణ చేయమనేది అందుకు.

సాయి దగ్గరకి ఒకడు వచ్చాడుట, అర్ధరాత్రి పూటో ఎప్పుడో వచ్చాడు. చూస్తే సాయి చెయ్యి ఒక మూల పడుంది, తల ఒక మూల పడుంది. మొండెం ఒక చోట పడుంది. వీడు ఖంగారు పడిపోయాడు. చదువుతారు కదా రోజూ పారాయణంలో. మరి మీరెందుకు చెయ్యలేరది.

సాయి మాత్రమే చెయ్యగలడనా మీ ఉద్దేశ్యం. మానవశరీరధారి ఎవడైనా చేయగలడు అది నేర్చుకుంటే. నేర్చుకుంటే నియమం అది. ఏమైంది నేర్చుకుంటే. "ఊళ్ళో పెద్దలకి చెపుదాం, సాయిబాబాని ఎవడో హత్య చేసేశాడు అనుకుని మళ్ళా ఏమో నా మీద చుట్టుకుంటుందేమో నువ్వే చంపేశావని పెద్ద గొడవని ఊరుకున్నాడు. రెండవరోజు పొద్దున్నే లేచాడు. మసీదుకి వెడుతున్నారు మనుషులు. ఎవడూ సాయిబాబా చచ్చిపోయాడని బాధపడడం లేదు. ఏమీ లేదు. ఆశ్చర్యంగా వెళితే, సాయిబాబా ఏమన్నాడు, 'రాత్రంతా భయపడ్డావా' అన్నాడు.

నరసింహావతారమంటే అంతే. మిమ్మల్ని మీరు ముక్కలు చేసుకోగలగాలి. మీరు ఏ అద్భుతమైన పని చేసినా అంతే. పెళ్ళి చేసి చూడు - ఇల్లు కట్టి చూడు అన్న ప్రక్రియలో మీకు నరసింహావతారం బాగా అర్థం అవుతూ ఉంటుంది. ఇటు కూలీలు, అటు ఇంజనీరు లాగేస్తుంటారు. అటు మున్సిపాలిటి వాడు లాగేస్తుంటాడు. ముక్కలు ముక్కలై పోతుంటారు కదా. మరి ఇదీ అంతే. ఇప్పుడు గురువుల కోసం మీరు ముక్కలు ముక్కలైపోండి అని అడుగుతున్నాను నేను.

**భగవంతుడు బాధ్యత వహించడు :-**

ఏం చెయ్యాలి మీరు! మీ వ్యక్తిగతమైనటువంటి ముద్రలు ఉంచుకుంటూ సృజనాత్మకత మీలో అభివృద్ధి చేసుకోవాలి. సృజనాత్మకత అంటే ఏమిటి? ఒక లక్ష్యం మీకు చెప్పబడి ఉంది. ఏమిటా లక్ష్యం. ఒకే వరుసలో చెప్పాను నేను.

**గురువుల యొక్క విశ్వప్రణాళిక ప్రపంచానికి అందచేయుట:-**

అంతే లక్ష్యం. ఏ గురువుదైనా అదే. శిరిడీ సాయిబాబానే కాదు.



ఏ మహాయోగి ప్రపంచంలో అవతరించినా ఒక క్రీస్తు కావచ్చు, మహావీరుడు కావచ్చు, బుద్ధుడు కావచ్చు, ఓ మహమ్మద్ ఏ మహనీయుడికైనా ఒకటే లక్ష్యం ఉంటుంది. ఏమిటా లక్ష్యం అంటే -- విశ్వం యొక్క విశ్వపరిణామ క్రమాన్ని ప్రపంచానికి అందచేయాలి -- అందచేశాక ఏం చేయాలి! ఖనిజ, వృక్ష, జంతు జగత్తులో మార్పులకి మనిషి బాధ్యత వహించాలి. మళ్ళీ జాగ్రత్తగా అర్థం చేసుకోండి. భగవంతుడు బాధ్యత వహించడు. అకాలం అయిపోయింది.

**సనాతన భారతంలో జంతువుల ఉపయోగం :-**

సృజనాత్మకత మీకు అక్కడ కావాలి. వృక్షసంపదను దుర్వినియోగం చేశాం మనం. ఖనిజ సంపదను దుర్వినియోగం చేశాం. జంతు సంపద అసలు మనకి ఉపయోగించు కోవడమే చేతకాలేదు. మహా అయితే ఒక గేదెనో, ఒక ఎద్దునో ఉపయోగించుకుంటూ ఉంటాం మనం. అది కూడా సరిగా ఉపయోగించుకోవడం చాతకాలేదు మనకి. కాని మన భారతీయ ఆధ్యాత్మికత సింహాలని, పెద్ద పులులని వాటిని ఉపయోగించుకోమని చెబుతుంది. దుర్గాదేవి యొక్క వాహనం పులి. వాటిని ఉపయోగించు కోవాలి మీరు. భారతదేశం యొక్క గొప్పదనం అదే. భరతుడు వేటితో ఆడుకున్నాడు. పులులతో, సింహాలతో. రాజు దేని మీదకెక్కుతాడు? ఏనుగు మీద. ఇక్కడో రెండు సింహం బొమ్మలు పెట్టడం కాదు. జంతు స్థాయిలోని మనిషి యొక్క బాధ్యత ఏంటి అంటే ఈ వృక్ష, ఖనిజ, జంతువులని మీరు ఉపయోగించుకోవాలి. చేతకాలేదు మనకి. కొంతకాలం ఏనుగులని ఉపయోగించుకున్నాం. యుద్ధాలకీ వాటికే. చతురంగ సేన అంటామే తెలుసు కదా. ఈ ఎద్దు, ఒంటె తాత్కాలికంగా ఉపయోగించుకున్నాం. అసలు వాటిని ఉపయోగించుకోవడమే మానేశాం.

మళ్ళీ తిరిగి విశ్వ ప్రణాళికలో వృక్షముల యొక్క పాత్ర, ఆయుర్వేద శాస్త్రం యొక్క వనౌషధీ విజ్ఞానం యొక్క, వనముల యొక్క ఉపయోగం మనం బయటకి తీసుకురావాలి.

**వాడు నవరత్నాల ఉపయోగం :-**

ఖనిజం - ఖనిజాలలో పరాకాష్ఠ రత్నాలు. రత్నముల యొక్క ఉపయోగం - అట్లాంటిస్‌లో - రెండు క్రిష్టల్స్ ఉండేవి. ఆ రెండు క్రిష్టల్స్ మొత్తం ప్రపంచానికి కావల్సినటువంటి విద్యుత్ శక్తిని సరఫరా చేసేవి ఉచితంగా. జాగ్రత్తగా వినండి మళ్ళీ ఆ రోజు రావాలి. రెండే క్రిష్టల్స్. పెద్ద పెద్ద క్రిష్టల్స్ ఏం కాదు. అరచేతిలో పట్టేంత క్రిష్టల్స్. దాంతో విమానాలు ఎగిరేవి, రైళ్ళు నడిచేవి. అంటే శక్తి ఎక్కడెక్కడైతే కావల్సి వచ్చేదో అక్కడంతా వీటి శక్తి ఉపయోగపడేది. ఇళ్ళలోకి కావల్సిన గ్యాస్ అదీ వాటితో వచ్చేవి. రెండే ఉండేవి. ఒకటి ఉత్తర ధృవం వద్ద ఉండేది. ఇంకోటి దక్షిణ ధృవం వద్ద ఉండేది. కాని మామూలుగా మనిషి ఎవడో ఉంటాడు కదా యంత్రాన్ని నియంత్రించేవాడు. హై వాల్యూమ్‌లో పెట్టేశాడు. 1900 బి.సి.లో జరిగిందీ సంఘటన. దానికి పెట్టవలసిన దానికంటే ఎక్కువగా వోల్టేజ్‌లో పెట్టాడు. ఆ క్రిష్టల్స్ ఎలాంటివి? మొత్తం ప్రపంచానికి శక్తినిచ్చేటటువంటి క్రిష్టల్స్ విలువ కొంచెం హై పవర్ పెడితే ఏమౌతుంది! సర్వనాశనం అయిపోతుంది. క్రిష్టల్ పవర్ - ఉపయోగించుకోవాలే తప్ప మేం జపం చేస్తూ కూర్చుంటాం, కళ్ళు మూసుకుని కూర్చుంటాం అంటే ఎట్లా? ఏమౌతుంది కళ్ళు మూసుకుని కూర్చుంటే. కళ్ళు మూసుకుని కూర్చున్నారు ఏమీ అవదు మీకు. మీ ఆలోచనా విధానం ఇంత అద్భుతంగా మారాలి. దానికి తగినటు వంటి వనరులు మీరు సమకూర్చుకోవాలి. పుస్తకాలు సమకూర్చుకోవాలి. దానిక్కావల్సినటువంటి ఇన్‌ట్యూషనల్ సాధన సమకూర్చుకోవాలి. ఎంచేతంటే బయట నుంచి వచ్చేటటువంటిది కాదిది. లోపలి నుంచి వచ్చేటటువంటి విజ్ఞానం. దాని కోసం ఏం చెప్పాను నేను!



సృజనాత్మకత ఉండాలి. మీ వ్యక్తిగతమైనటువంటి ముద్ర మీ పనిలో కనిపించాలి. సృజనాత్మకత మీలో కనిపించాలి. ఎక్కడ సృజనాత్మకత కనిపించాలి! ఖనిజాన్ని ఎలా ఉపయోగించుకుంటారు. వృక్షాలను ఎలా ఉపయోగించుకుంటారు. శాపగ్రస్థమైనవే వృక్షాలన్నీ. భాగవతం చదివితే తెలుస్తుంది మీకు. శ్రీ కృష్ణుడు ఏ చెట్లని లాగుతాడు! తాళ వృక్షాలను రోలుతో లాగుతాడు. చెట్లు పడిపోతాయి కదా. ఆ రెండు చెట్లే కాదు శాపగ్రస్థమైనవి. అన్ని చెట్లూ శాపగ్రస్థమైనవే. వాటిలో ఉన్నటువంటి దైవత్వాన్ని మీరు చూడాలి. గంధర్వ తత్వాన్ని చూడాలి. జ్ఞానాన్ని చూడాలి. శబ్ద విజ్ఞానాన్ని మీరు పట్టుకోగలగాలి. ఇది ప్రపంచానికి అందచేయాలి. నెల రోజులు జరిగేటటువంటి ఆ సాధనా శిబిరంలో నేర్పబడతాయి ఇవి. అవి నేర్చుకునే ఇష్టం ఉన్నవాళ్ళు రండి. ఇలా కూర్చుని మేం కళ్ళు మూసుకుని కూర్చున్నాం అంటే కుదరదు అక్కడ. మరా నెల రోజులు మేం ఎలా వస్తాం మాష్టారూ? కూతురికి పెళ్ళి చెయ్యాలి, నెల రోజులు సెలవు పెట్టాలి. ఎలా సెలవు పెడుతున్నారు, అలాగే సెలవు పెట్టుకోండి. మాకు వీలు పడదు. మీ ఇష్టం. నేనేం చేయగలను. అదీ కావల్సింది. అర్థం అయింది కదా!

**అశ్వమేధ యజ్ఞం అంటే గొప్పదా! :-**

మార్గశిర మాసం తిథుల ప్రకారం చేస్తాం మనం. మార్గశీర్ష పాడ్యమి నుంచీ సాధనా శిబిరం ప్రారంభించి మార్గశీర్ష శుద్ధ త్రయోదశి, చతుర్దశి,

పూర్ణిమలని చేస్తాం. అంటే ఆ నెలంతా మనం నేర్చుకున్న టువంటి ఖనిజ జగత్తు యొక్క జ్ఞానాన్ని ప్రపంచానికి అందచేస్తాం, రీసెర్చ్ పేపర్ సబ్మిట్ చేసినట్టు.

వృక్ష జగత్తు యొక్క జ్ఞానాన్ని ప్రపంచానికి అందచేస్తాం. జంతు జగత్తు యొక్క జ్ఞానాన్ని ప్రపంచానికి అందచేస్తాం మొదటిరోజు - రెండవ రోజు - మూడవరోజు. ఇది అశ్వమేధ యజ్ఞ ప్రక్రియగా అప్పుడు జరిగింది. కాని అశ్వమేధ యజ్ఞం అని నేను దీనికి పేరు పెట్టను. ఎంచేత? అశ్వమేధ యజ్ఞం కంటే అనేక రెట్లు ఉచ్ఛ స్థాయిలో జరిగేటటువంటి యజ్ఞం ఇది.

**" నర " - " సింహ " అవతారం :-**

దాన్ని మీరు మనస్సులో ఉంచుకొని Threshold, సైన్స్‌లో చాలా చోట్ల చెపుతాం. Threshold స్థాయి వరకు శక్తినిస్తే భూమి లోపలే తిరుగుతూ ఉంటుందది. అంతకంటే ఎక్కువ శక్తినిస్తే రాకెట్ ఎక్కడికి వెళ్ళిపోతుంది. భూమిని దాటి పైకి వెళ్ళిపోతుంది. దానినే Threshold అంటాం - నరసింహావతారం. ఖనిజ జగత్తుకి, మానవ జగత్తుకీ మధ్య Threshold. దాన్ని పట్టుకోవాలి మీరు. మీలో ఆ చేతనత్వం ఉంది.

బొడ్డు క్రింద ఉంటుందా చేతనత్వం. మన జీవితం అంతా కూడా బొడ్డు చుట్టూరానే తిరుగుతూ ఉంటుంది. మనం మన శరీరం చెప్పింది, బుద్ధి చెప్పింది వినం. వింటున్నాం అనే భ్రమలో ఉన్నారు మీరు. సిగిరెట్టు త్రాగితే ఛస్తావురా అన్నా సిగిరెట్టు త్రాగుతూ ఉంటే మీరెక్కడ జీవిస్తున్నట్టు. బొడ్డు క్రింద జీవిస్తూన్నట్టు. అంచేత మనం ఏదో ఉచ్ఛ స్థితిలో ఉన్నాం అనుకోకండి. నరసింహాతార ప్రక్రియ దాటితేనే మొట్టమొదటిసారి మీలో



మానవీయ చేతనత్వం వామనావతారంగా ఏర్పడుతుంది. మత్స్య, కూర్మ వరాహ, నారసింహ - 4 అవతారాల గురించి చెప్పాను కదా! ఈ 4 అవతారాలు చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి మీరు. కొన్ని విషయాలు మీకు వివరించడానికి ప్రస్తుతం నాకు సమయం లేదు.

**మన శరీరంలోని కాంతి కిరణాల నెట్‌వర్క్ :-**

అన్నమయకోశం ఈ భౌతిక శరీరం కాదు. అది గుర్తుంచుకోండి. శరీరంలో నాడులు ఎలా ఉంటాయి. దాని నెట్‌వర్క్ తెల్సా? మర్రి ఆకు రాలిపోతే ఓ నెట్‌వర్క్ కనిపిస్తుంది దాంట్లో. మీరెప్పుడైనా గమనించారా, సన్న సన్న.....గా, అలాంటి ఒక కాంతి కిరణాల నెట్‌వర్క్ మన లోపలుంటుంది. మెష్ కడతాం చూశారా స్లాబ్స్ అవీ వేస్తున్నప్పుడు అప్పుడేం చేస్తాం మనం! సిమెంట్ పోతపోసే ముందు ఒక మెష్ వేస్తాం. అలా మన శరీరంలో నాడుల నిర్మాణం ఉంటుంది.

అది 3 కేంద్రాల మీద ఆధారపడి ఉంటుంది మన శరీరంలో. మూలాధారం, స్వాధిష్ఠానం, మణిపూరకం. ఈ మూడూ దాటితే మీరు నరసింహావతారం దాటినట్లే అంటే ఏంటన్నమాట! మీ యొక్క వాసనలు - వాసనలంటే ముక్కు యొక్క వాసనలు కాదు నేను చెప్పేది. వాసనలు - ఏంటి! పూర్వ జన్మ వాసనల బట్టి కదా. ఈ శరీరాలు నిర్మితం అవుతాయి. అవి మీ మీద ప్రభావం చూపించకూడదు. రుచులు మీ మీద ప్రభావం చూపించకూడదు. నామ రూపాలు మీ మీద ప్రభావం చూపించకూడదు. నామరూపాలంటే మణిపూరక చక్రం. రుచులు అంటే స్వాధిష్ఠాన చక్రం. వాసనలంటే మూలాధారచక్రం. ఈ మూడింటిలోనే తిరుగుతున్నాం మనం. దాటలేదు.

**పేర్ల వివరణ :-**

ఇది దాటితే డయాఫ్రెమ్ ఉంటుందిక్కడ. దానిపైన ఊపిరితిత్తులుంటాయి. దానిక్రిందన Intestains, Liver, Spleen ఉంటాయి. చాలా విచిత్రమైనటువంటి పేర్లు ఇవి. - లివర్ - ఎప్పుడైనా చూశారా! లివర్ అంటే అర్థం తెలుసా? జీవించేవాడు. గివర్ అంటే ఏంటి? ఇచ్చేవాడు. రన్నర్ - పరిగెత్తేవాడు. మరి లివర్ ఏం చెయ్యాలి? జీవితం ఇవ్వాలి. జీవితం ఇస్తుందది. కాలేయం ఒక్కటే మీరు 7,8 వంతులు కోసెయ్యండి మళ్ళీ పెద్దదైపోతుంది. ప్రపంచంలో ఇంక ఏ అవయవానికి కూడా ఇలాంటి లివింగ్ aspect లేదు. లివర్‌కి ఉంది. పేరులోనే ఉందక్కడ.

**గురువుగారి " విచార క్రాంతి ", " సంక్రాంతి " :-**

కాని చెప్పాను కదా ఇదంతా ఎందుకు చెపుతున్నాను నేను! రాబోయేటటు వంటి మార్గశిర మాసంలో మిగతావన్నీ వదిలేసుకుని మీరక్కడికి రాగలిగితే, దీనిని ఒక విశిష్టమైనటువంటి పద్ధతిలో కలిసి అందరం నేర్చుకుందాం. ఒక నెలలో ఎంత నేర్చుకోగలమో అంత. ప్రతీ సంవత్సరం మనం తిరిగి చేస్తాం. నవరాత్రులలో మార్గశిరమాసంలో నేర్చుకున్నది ఉగాదిలో తిరిగి చెప్పుకుంటాం. ఉగాదిలో నేర్చుకున్నది గాయత్రీ నవరాత్రులలో తిరిగి చెప్పుకుంటాం. గాయత్రీ నవరాత్రులలో చెప్పుకున్నది వినాయక నవరాత్రులలో తిరిగి చెప్పుకుంటాం. వినాయక నవరాత్రులలో నేర్చుకున్నది దుర్గా నవరాత్రులలో తిరిగి చెప్పుకుంటాం. మళ్ళా మార్గశిర మాసంలో కొత్త కోర్స్.

"సంక్రాంతి" - క్రాంతి - మహాక్రాంతి అన్నమాట. ఈ జీవితంలోంచి అద్భుతమైనటువంటి జీవితంలోకి అడుగు పెట్టేటటువంటి క్రాంతి.



జనవరిలో జరిగేటటువంటిది. కానీ అది ఎప్పుడు జరుగుతుంది అంటే నరసింహావతార ప్రక్రియ అంటే డయాఫ్రేమ్‌ని మీరు దాటగలిగితే.

**హృదయం - రాజులు - వామనుడు :-**

ఇంకొక్క విషయం సైంటిఫిక్‌గా, మనకి ప్రస్తుతమది సందోర్భచితం కాకపోయినా చెప్పేదేంటంటే మన ఊపిరితిత్తులు కూడా ఐదు భాగాలుగా ఉంటుంది. ఊపిరితిత్తులని మీరు కోసి చూస్తే ఖచ్చితంగా ఐదు భాగాలుంటాయి. మనం పీల్చుకున్నటువంటి వాయువు కూడా మనలో ఐదు ప్రాణ వాయువుగా మారతాయి. - ప్రాణ, అపాన, వ్యాన, ఉదాన, సమాన. ఆ విజ్ఞానం వామనావతారంలో నేర్చుకుంటాడు. చిన్నగా నేర్చుకుంటాడు. నేర్చుకున్నాక ఏమౌతుంది? ఆ వామనావతారం - మొట్టమొదట మూలాధారం మీద అడుగు వేస్తాడు. తన యొక్క పృథ్వీ తత్వాన్ని ఎప్పుడైతే గెల్చుకుంటాడో నియమం ఏంటి? - బయట ఉన్నటు వంటి పృథ్వీ తత్వాన్ని కూడా నువ్వు గెలవగలవు. నీ హృదయం మీద నీకు నియంత్రణ వస్తే ప్రపంచంలో ఉన్నటువంటి అన్ని హృదయాల మీదా నియంత్రణ వస్తుంది. హృదయాన్ని నియంత్రించే రాశి ఏదో మీకు తెలుసా ఎవరికైనా? "సింహరాశి". హృదయాన్ని నియంత్రించే రాశి జ్యోతిష్య శాస్త్ర పరంగా, ఆ రాశి మీద రాజు కూర్చోవాలి. అంటే ప్రజల యొక్క హృదయం మీద కూర్చుంటాడు రాజు. సింహాసనం మీద కూర్చోడు.

ఏ రాజు అయితే సింహాసనం మీద అంటే సింహరాశి మీద కూర్చుంటాడో, వాడిని ఎవడూ ఓడించలేడు. ఎవడు ఓడించగలడు? ఓడించగలడా వాడిని. చాలా చాలా నేర్చుకోవాలి మనం. కాని పాయింట్ ఇది ఎందుకు చెప్పుకొచ్చాను అంటే వామనావతార ప్రక్రియలో ఇవంతా

వస్తాయి మనకి. హృదయం అక్కడే ఉంది కదా. ఊపిరితిత్తుల క్రిందనే డయాఫ్రేమ్ ఉంది. స్ప్లీన్, లివర్ దాని క్రింద ఉన్నాయి.

**అవి కాకమ్మ కథలా - ఋషుల జ్ఞానమా :-**

అంచేత ఇవంతా కథలు కావు. ఏవో ఎందుకూ పనికిరాని కథలు, పిచ్చి పిచ్చి కథలు, ముసలాళ్ళు చదువుకునేటటువంటి కథలు కావు.

మీ జీవితంలో మీకు పనికొచ్చేటటువంటి జ్ఞానాన్ని అందించేటటు వంటి అద్భుతమైన విజ్ఞానాన్ని ఋషులు ఆ విధంగా అందించారు. మర్చిపోలేరు మీరిక. టెస్ట్ బుక్ చదివితే మనం మర్చిపోతాం కాని ఈ వామనావతారం కథ అందరికీ తెల్సు. నరసింహావతారం కథ అందరికీ తెల్సు. కాని దాని వెనకాతల ఉన్నటువంటి మన శరీరంలో జరిగేటటువంటి మార్పులు మీరు గమనించకపోతే ఆ కథలు మీకు ఉపయోగపడవు. కాని ఆ కథలు చదువుకోవటం వల్ల (చిన్నప్పటి నుంచి ఈ కథలు తెలుసుకుంటున్నాం) ఈనాడు దాని యొక్క వివరాలు అర్థం చేసుకోగలుగుతున్నాం మనం. ఆ విధంగా పురాణాలు చాలా మంచివి. పురాణాలు, ఇతిహాసాలు అంటే ఇది వరకు జరిగినవి. అంచేత ఈ నరసింహావతార ప్రక్రియకి కావల్సినటువంటి లక్షణాలు మిమ్మల్ని నేను కోరుతున్నాను ఇవాళ.

**20 ఏళ్ళ బట్టీ మాష్టారు చెప్పినా మనం చెయ్యలేని పనులేంటి?:-**

వ్యక్తిగతంగా మీ ముద్ర ఉండాలి. సృజనాత్మకత నాకు కనిపించాలి. మూడోది ఏంటి?

వనరులు - ఆ యజ్ఞానికి కావల్సినటువంటి వనరులు ఏ రోజుకా



రోజు మీరు వేరుగా పెట్టాలి. ఏ రోజుకారోజు. మళ్ళీ మళ్ళీ 20 ఏళ్ళ బట్టి చెపుతున్నాను నేను మీతో. నేనేమీ చెయ్యలేదు. కాని ఆ తరగతులు జరుగుతాయి. నేను ముందే చెప్తున్నాను. ఇక్కడ జరగకపోతే మొన్న వేసవికాలంలో 60 రోజుల తరగతులు హైదరాబాదులో చేశాను. అక్కడ జరగకపోతే ఢిల్లీలో జరుగుతాయి. ఢిల్లీలో జరగకపోతే ఆస్ట్రేలియాలో జరుగుతాయి. తరగతులు జరగటం ఖాయం. కాని మీరు మారకపోతే చెప్పినట్టు మీరు చెయ్యకపోతే! మీ వ్యక్తిత్వాన్ని ఉంచుకోండి. నేను చెప్పినట్టే మీరు చెయ్యఖర్లేదు. మీరు ఆ లక్ష్యాన్ని సాధించగలిగితే చాలు.

**అంశదానం - సమయ దానం :-**

భలే భలే దానాలు చేశారు నాకు చాలామంది. ఇక్కడ కూర్చున్న వాళ్ళు, ఇక్కడ కూర్చోనివాళ్ళు చాలామంది 4 గంటలు నాకు దానం ఇచ్చిన వాళ్ళున్నారు. మా జీవితమంతా మీదే మాష్టారు అన్నారు. వాళ్ళెక్కడున్నారో నాకు కనిపించటం లేదు. దానం ఇచ్చారు వాళ్ళు. ఇచ్చేసిన దానాన్ని ......... ఓ ముష్టివాడికి మీరో రూపాయి ఇచ్చి మళ్ళా కాస్త దూరం వెళ్ళి తిరిగి వచ్చి తీసేసుకుంటే మిమ్మల్ని ఏమంటారు! మీరు చేసిన పనేంటి! గురువుకి దానం ఇచ్చి ఆ డబ్బుని కాని, ఆ సమయాన్ని కాని మళ్ళీ మీరు ఉపయోగించుకున్నారంటే, మీరు చేసిన పనేంటి అంటే ముష్టివాడికి అర్ధరూపాయి ఇచ్చి, మళ్ళా నాలుక కరుచుకుని అమ్మో అర్ధ రూపాయి ఇచ్చానా అని తీసేసుకుని వెళ్ళిపోయిన వాళ్ళయ్యారు మీరు. ఆ నీచత్వం జరిగింది. ఇంక అందులో క్షమించేది లేదు, ఏమీ లేదు. కాని కొంచెం సిగ్గుంటే దాన్ని సవరించుకోండి. చెప్పినటువంటి దాన్ని ఆచరణలో పెట్టలేకపోతే చెప్పకండి. వ్రాసి ఇచ్చేయకండి గబుక్కున. అదీ నేననేది.

ఇది బాగుంది మాష్టారు మేం వ్రాసి ఇవ్వం. వ్రాసివ్వకపోతే అసలు చెయ్యలేరు. వ్రాసిస్తేనే ఇలా ఉంది మన పరిస్థితి. వ్రాసి ఇవ్వకపోతే ఏముంది, ఆ గడప దాటగానే నరసింహావతారం దగ్గర నుంచి మణిపూరక చక్రం, మణిపూరక చక్రం నుంచి స్వాధిష్ఠానం, స్వాధిష్ఠానం నుంచి మూలాధార చక్రంలోకి వెళతారు. నాకు అసలు అనుమానం మూలాధారం కంటే క్రిందన ఎక్కడో ఉన్నామని. అసలది అర్థం కావటం లేదు ఆ క్రిందన ఎక్కడున్నామనేది.

అంచేత ఈ మార్గశిర మాసంలో నేను మీ నుంచి కోరుకుంటోంది అర్థం చేసుకోండి. చాలా వనరులు కావాలిమనకి. ఆహారపరమైనటువంటివి కావాలి. పుస్తకాలూ, కాయితాలు పరమైనటువంటివి కావాలి. ప్రింటెడ్ మేటర్‌కి కావల్సినటువంటి వనరులు కావలి. ఆ రోజు కాదు. ఆ రోజుకి సిద్ధం చెయ్యాలి మీరు. ప్రణాళిక వేసుకోండి . నన్ను మాత్రం అడగకండి. నేను చాలాసార్లు చెప్పాను మీకు 1999 డిశెంబర్ తరువాత నేను మీకు ఏమీ చెప్పను. ఇప్పుడు ఏం చెయ్యాలో చెప్పడం లేదు. ఏం కావాలో చెప్తున్నాను.



# వామనావతారం

## మీరు మూడు అడుగులు వెయ్యండి :-

నరసింహావతార ప్రక్రియ నుంచి మీరు వామన స్థితికి వెళతారు. ఇది చెయ్యగలమా మనం, పొట్టివాళ్ళం కదా, చిన్నవాళ్ళం కదా! మనతో ఎలా అవుతుంది అని అనుకోవద్దు. అవుతుంది మూడు అడుగులు కనుక మీరు వేసేయగలిగితే ఏంటా మూడు అడుగులు వెయ్యాలి మీరు!

మీలో ఉన్నటువంటి పృధ్వీ తత్వానికి సంబంధించినటువంటి వనరులు, అంతరిక్షానికి సంబంధించినటువంటి వనరులు, మస్తిష్కానికి సంబంధించినటువంటి వనరులు కావాలి. మూడో కాలు ఎక్కడ పెట్టాడు. తల మీద పెట్టాడు. మీ తల మీద మీరు పెట్టుకోవాలి కాలు. మన కాలు కాదు పెట్టుకోవాల్సింది, పెట్టుకోగలిగే వాళ్ళున్నారు సర్కస్‌లో అలా. పెట్టుకున్నా తప్పు లేదు. కాని అది కాదు కావల్సింది. మీ మస్తిష్కంలో సమస్త దేవతా శక్తుల కేంద్రాలు కొన్ని ఉన్నాయి. నేను చెప్పాను కదా. మీకా నవరాత్రి అయ్యేలోపు క్యాసెట్ చూపిస్తా. నా దగ్గర సిద్ధంగా ఉంది. కానీ మొత్తం చెప్పదల్చుకున్నది నేను చెప్పాక చూపిస్తే మీకు సులభంగా అర్థం అవుతుంది. మన శరీరంలో ఎక్కడ ఏ దేవతా శక్తులున్నాయో ఆ దేవతాశక్తులన్నింటినీ చూపించవచ్చు.

## భారతీయులందించిన రహస్యం ఏంటి :-

ఆ దేవతా శక్తుల యొక్క పట్టు మనకి లేకపోతే, ఆ దేవతా శక్తుల మీద నియంత్రణ మనకి లేకపోతే.......... దేవతా శక్తులంటే ప్రకృతిలో ఉన్నటువంటి శక్తులు. విద్యుత్తు అనేది ఓ దేవతా శక్తి. గాలి ఒక దేవతా

శక్తి. అగ్ని ఒక దేవతా శక్తి. "అగ్నిర్ దేవతా, వాతో దేవతా ......" అని చెప్పుకుంటుంటాం కదా. అంటే దేవతా శక్తులంటే ఏదో అనుకోకండి మీరు. ప్రకృతిలో ఉన్నటువంటి శక్తులే. మీ మస్తిష్కంలో ఉన్నాయవి. చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి.

భారతీయ ఆధ్యాత్మికత ప్రపంచానికి అందచేసినటువంటి అద్భుతమైనటువంటి రహస్యం ఉంది. జలతత్వం మీలో ఉంది కనుక నియంత్రించగలరు జలాన్ని మీరు. వాయుతత్వం మీలో ఉంది కనుక వాయువును నియంత్రించగలరు మీరు. మీలో లేకపోతే నియంత్రించలేరు మీరు. అలాగే సమస్త దేవతా శక్తులు మీ మస్తిష్కంలో ఉన్నాయి. అంతరిక్షంలో ఉన్నటువంటి అన్ని దేవతా శక్తులు మీ మస్తిష్కంలోనే ఉన్నాయి. నిజంగా మీ మస్తిష్కంలో ఉన్నాయి. వాస్తవికంగా మీ మస్తిష్కంలోనే ఉన్నాయి. అక్షరాలా మీ మస్తిష్కంలోనే ఉన్నాయి. అక్షరాలా అంటే అర్థం ఏంటి? అక్షరాలు మీరు ఎలా వ్రాస్తారో అవే అక్షరాలు సంస్కృత అక్షరాల రూపంలో మీ మస్తిష్కంలో భూతద్దం పెట్టి చూస్తే కనిపిస్తాయి మీకు. అవే అక్షరాలు నిజంగా కనిపిస్తాయి మీకు. ఆ అక్షరాలు సంస్కృత అక్షరాలుంటాయే అవి మస్తిష్కంలో కనిపిస్తాయి మీకు. అది కనిపెట్టి చెప్పినటువంటి వాడిని జర్మనీలో బంగారంతో తూచారు. ఇక్కడ దాని గురించి మాట్లాడితే తంతారు. సెక్యులర్ అంటారు. శివ శివ అంటారు మరి శివ శివ అంటే ఏంటో. మరది తెలీదు కాబోలు. శివ శివ అనకూడదు కాబోలు అనుకుంటా సెక్యులర్‌లో స్టేట్‌లో.

**" ఇంతింతై వటుడింతై " :-**

కాని ఆ మూర్ఖత్వం లోంచి మీరు బయట పడి, ఇతరులని బయట పడెయ్యాలి. సంస్కృత భాష మీ శరీరంలో ఉంది. దేవతలు మీ శరీరంలో



ఉన్నారు. ఎవరి శరీరంలో! హిందువుల శరీరంలోనేనా. హిందువులే కాదు, మానవ శరీరం ఎక్కడున్నా అక్కడ సకల దేవతలూ ఉన్నారు. అది మీకు అర్థం అవ్వాలి. ఆ అర్థం అవ్వటంలో మీరేం అర్థం చేసుకోవాలి? దేవతా శక్తులన్నీ ప్రాకృతిక శక్తులే.వాటికి లేనిపోనివన్నీ మీరు కల్పించకండి. విష్ణువు ఎక్కడో వైకుంఠంలో ఉన్నాడు. ఎక్కడా ఏం లేవు మీ మస్తిష్కంలో ఉన్నాయి. మీ మస్తిష్కంలో ఉన్నటువంటి ఆ దేవతా శక్తులని అర్థం చేసుకున్నటువంటి వాడు,ఆ వామనుడు ఏమౌతాడు?

"ఇంతింతై వటుడింతై" అన్నట్టు పెరుగుతాడు. దేవతా శక్తుల అధీనంలో ఉన్నవాడు ఎంత చిన్నగా ఉంటే ఏం! ఎంత పొట్టిగా ఉంటే ఏం! సర్వం నియంత్రించగలడు కదా. ఆ వామనావతారం తర్వాత ఒక అద్భుతమైనటువంటి ప్రక్రియ జరుగుతుంది. "సాయిరాం" అనేటటు వంటి ప్రక్రియ.

**రామో రామశ్చ రామశ్చ :-**

" రామో రామశ్చ రామశ్చ "

పరశురాముడు - శ్రీరాముడు - బలరాముడు. ఈ ముగ్గురు రాముళ్ళు. అనాహతం - విశుద్ధి - ఆజ్ఞకి, విశుద్ధికి మధ్య ఉన్నటువంటి ఒక లయబిందువు. మనమిప్పుడు చర్చించవద్దది. ఆ 3 పాయింట్స్ గురించి చెపుతున్నాను. నరసింహావతారం వరకూ ఏ చక్రాలను దాటుతున్నాం మనం!

మూలాధారం దాటెయ్యండి ఇంక. మీ వాసనలున్నాయే ...... హిందుత్వపు వాసనలకి వీడ్కోలు, ముస్లిం వాసనలకి వీడ్కోలు. బుద్ధ ధర్మ వాసనలకి వీడ్కోలు. అవంతా మర్చిపోండి. మానవత్వం, మానవ శరీరం యొక్క వేదమూర్తిత్వం కావాలి. శ్రీరామ శర్మ ఆచార్య ఒక్కడే

వేదమూర్తి కాదు. మీరు కూడా వేదమూర్తులే. శరీరాలు వేదవాఙ్మయ నిర్మితాలే. మీ శరీరాలే వేదాలు. అక్షరాలా వేదాలు. ఋగ్వేదం మీ శరీరంలో ఉంది. సామవేదం మీ శరీరంలో ఉంది. యజుర్వేదం మీ శరీరంలో ఉంది. న్యాయం మీ శరీరంలో ఉంది. అక్షరాలా నేను మీకు చెపుతున్నాను. ఈ 3,4 రోజులలో వీలున్నప్పుడు ఆ క్యాసెట్ చూపిస్తా. ఇప్పుడు ఎందుకు అది చూపించటం లేదంటే అంతా చెప్పాక చూస్తే మీకు సులభంగా బోధపడుతుంది.

అంచేత ఈ యోగ శాస్త్రం, మీ యొక్క హైపోథాలమస్ న్యాయశాస్త్రం సామవేదం. శిక్ష, కల్పం, వ్యాకరణం, నిరుక్తి ఇవన్నీ ఎక్కడో లేవు. మీ శరీరంలోనే ఉన్నాయి. ఏ శరీరంలో ఉన్నాయి? మానవ శరీరంలోనే ఉన్నాయి. ఏ మానవ శరీరంలో ఉన్నాయి? అందరి మానవ శరీరాలలోనూ ఉన్నాయి. మనిషైతే చాలు వాడు. కాని నేర్చుకుంటే.

**సమృత్యుంతరతి - వేదఘోష :-**

ఈ విషయాన్ని మనం ప్రపంచానికి ఈ మార్గశిర మాసం నుంచీ అందిస్తాం. బట్టబయలుగా చెపుతాం. విన్నవాడు వింటాడు, విననివాడు వినడు. నేనెప్పుడూ మీకు చెపుతాను కదా ఫారడే విద్యుత్తుని కనిపెట్టాడు. దీనివల్ల ఏం లాభం అని అడిగింది అప్పుడున్న ఎలిజబెత్ రాణి. అప్పుడు ఎలిజబెత్ రాణి 1 ఉండేది. ఆమె ఇదెందుకు, పనికిరానిదంది.

"ఏమో రేపు దీని మీద పన్ను వేస్తారేమో" అన్నాడు. ఆ విద్యుత్తుకి ఇప్పుడు ఛస్తున్నాం పన్ను కట్టలేక. ఫారడే కనిపెట్టకుండా ఉండుంటే బావుండేది.



అలాగే మనం ఈ చెప్పేటటువంటి వేదమూర్తిత్వం, మన శరీరాలే వేదాలు అనేటటువంటి విద్య కనిపెట్టడం వల్ల భూమి మీద మృత్యువు ఉండదు. "సమృత్యుంతరతి, సమృత్యుంతరతి......" అది వేద ఘోష. దాన్ని అందిద్దాం ప్రపంచానికి. విన్నవాళ్ళు వింటారు. విననివాళ్ళు వినరు.

**రెండుగా చీలండి :-**

కాని దానికి కావల్సినటువంటి ప్రణాళిక మీరు వెయ్యండి. ఎక్కడ పెట్టాలి, ఏమీ చెయ్యాలి అనేది. తరగతులు జరగాలి కదా! యజ్ఞం జరగాలి కదా! దానికి కావల్సినటువంటి వనరులు కావాలి కదా! కాని ఏం చెప్పాను ఒకే నియమంలో ఇది జరగాలి. రాదల్చుకున్నవాళ్ళు ఒక తారీకు వేసుకోండి. మీరే చెప్పండి ఆ డేట్ నాకు. ఆ తారీకు నుంచీ వాడు అంశదానం - సమయదానం క్రమం తప్పకుండా ఏ రోజుకారోజు ఇవ్వాలి. అంతే తప్ప మాష్టారు చూడలేదని చెప్పి, వెనకాలకొచ్చి నా గంటలు నాకు ఇచ్చేయండి మాష్టారు అంటే నేను ఇవ్వలేను కాని మీరు తీసేసుకుంటున్నారు. వచ్చిన గొడవ అది. నాకిచ్చేసిన సమయం మీరు ఉపయోగిస్తే ఎట్లా. మీరు మాకు చెప్పటం లేదు కదా మాష్టారు. మీ వ్యక్తిత్వం, మీ సృజనాత్మకత కావాలి నాకు. నేను చెప్తే చేసే బానిసత్వపు బ్రతుకు వద్దు. అలాంటి గురు శిష్య సంబంధాలు వద్దు ఇక్కడ. బానిసబ్రతుకులొద్దు. అర్థం చేసుకోండి ఏం చెపుతున్నానో. నరసింహావతార ప్రక్రియ ఈ రోజు జరగాలి మీలో.

రెండు ముక్కలుగా చీలిపోండి మీరు. ఒకటి - బాహ్య జగతుల్తో ఎలా జీవిస్తున్నారో అలాగే జీవించండి. రెండవది - ఇప్పుడు చెప్పినటువంటి నవరాత్రి సాధనలు చేసుకుంటూ మార్గశిర మాసాన్ని ఒక అద్భుతమైనటు వంటి మాసంగా, దేవతల యొక్క మాసంగా మార్చండి. దేవతల యొక్క బ్రాహ్మీ ముహూర్తం. అది గుర్తుంచుకోండి మార్గశిర మాసం అని

ఎందుకన్నాడో. ఆ బ్రాహ్మీ ముహూర్తాన్ని మనమందరం ఉపయోగించుకోవాలని తెలుసుకుంటూ వామనావతారంలో మీరు మెల్లిమెల్లిగా ఎదుగుతూ ఈ రాబోయే 4 రోజులలో అంతరిక్షాన్ని మొత్తాన్ని ఆవరించేసుకునే ఏ మంత్రాన్ని మీరు ప్రార్థన చెయ్యాలి.

ఋచో అక్షరే పరమేవ్యోమన్
యస్మిన్ దేవా అధివిశ్వేనిషేదుః॥
యస్తన్న వేదా కింఋచా కరిష్యతి
య ఇత్తద్విదుస్త ఇమే సమాసతే॥

(ఋగ్వేదం ప్రథమ మండలం 158 సూక్తం.)

" యతీనాం బ్రహ్మాభవతి సారధిః ". (ఋగ్వేదం 1. 158-6)

అర్థం : మనలో ఉన్నటువంటి ఆ గురువు, మనలో ఉన్నటువంటి ఆ దైవీ ప్రేరణ ఏ విధంగా మనల్ని జీవించమంటున్నదో ఆ విధంగా జీవించాలి.



# విశ్వ ప్రణాళికకు అనుగుణ్యంగా జీవించగలరా!

తేది : 4 - 10 - 2000 11 - 08 టు 12 - 00 పి. యం

**రెండు చీలికలలో ఏం చేయాలి ? :-**

భారతీయ సంస్కృతి యొక్క పునర్జాగరణ,పునర్ స్మృతి గురించి మనం చర్చించుకుంటున్నాం.

సర్వ ధర్మాన్పరిత్యజ్య మామేకం శరణం వ్రజ ।
అహం త్వా సర్వపాపేభ్యో మోక్ష యిష్యామి మా శుచః॥ (భ॥గీ 18-66)

అర్థం:- సర్వ ధర్మాలను విడిచి పెట్టి నన్నే ఆశ్రయించు. పాపాలన్నింటి నుంచి నీకు విముక్తి కలుగ జేస్తాను. విచారించకు.

ఇవీ ప్రిన్సిపుల్స్, మార్గదర్శక సూత్రాలు. ఇది ధర్మం, ఇది అర్థం అని మనకి తెలీదు. ఖచ్చితంగా మనం చెప్పలేం ఎంచేత! మహాభారతం కాని, రామాయణం కాని చూస్తే విభీషణుడి ద్రోహం వల్ల రావణాసురుడు చనిపోయాడు. లేకపోతే రావణాసురిడిని ఎవరూ చంపలేరు. మరది ఉచితమా! అనుచితమా! అన్నని మోసం చెయ్యవచ్చా, చెయ్యకూడదా! మరి ఇంకో ప్రక్క ఏం చూపిస్తున్నాం? 'అన్నా నువ్వు రాజ్యం ఏలుకో' అన్నా రాజ్యం ఏలుకోవటం లేదు. ఎవరు రాముడు. అంచేత భరతుడికి ఏది ధర్మం? "రామ పాదుకలు". నంది గ్రామంలో రామ పాదుకుల నుంచి పాద పూజ చేశాడు. మరి విభీషణుడు ఆ పని చెయ్యలేదు. మరది తప్పెలా అయింది! భరతుడు చేసింది ఒప్పా, విభీషణుడు చేసింది ఒప్పా.

అంచేత ఈ మాట ఎందుకు నేను తీసుకురావల్సి వచ్చిందంటే

20 ఏళ్ళు నాతో ఉన్నా కూడా మీరు ఎక్కడ చూడాలో అక్కడ చూడటం లేదు. చెయ్యవచ్చా మాష్టారు! చెయ్యకూడదా మాష్టారు! మాష్టారికీ తెలీదు. ఆ క్షణంలో ఏది సరైనదో అది ఒప్పు. ధర్మ శాస్త్రాలు ఒప్పు కావు.

**ఉచితానుచితాల వివేకం :-**

Code of Contact - వీరులు అనుసరించవల్సినటువంటి విధానమే సరైనదే అయితే అర్జునుడి అంత దద్దమ్మ ఇంకోడెవడూ లేడు. ఎంచేత! స్వయంగా వాళ్ళ తాత మీద, బాణం వేశాడు. ఎలాంటి తాత మీద? చిన్నప్పటి నుంచీ లాలించి, పోషించి, రక్షించిన వాడి మీద బాణాలు వేశాడు కదా! అందులో శిఖండిని ముందు ఉంచుకుని! ద్రోణాచార్యుడిని చంపారు. తను కాకపోతే దృష్టద్యుమ్నుడు చంపాడు. ఎవరైతే ఏముంది? దానికి కారకుడు అర్జునుడే అయ్యాడుగా.

కర్ణుడు - మహావీరుడు. రథం కూరుకుపోయింది. కూరుకుపోతే వీరుడేం చెయ్యాలి. ఈ కాలంలో కూడా మనం అసహ్యించుకుంటాం అది. ఆ వీరుల యొక్క జాబితా తీసేద్దాం మనం. మామూలుగా చావు బ్రతుకుల మధ్య మన శత్రువు ఎవడోకొట్టు మిట్టాడుతూ ఉంటే నువ్వు చంపేయవచ్చు నీకు తృప్తి రావచ్చు. కాని అసహ్యం వేస్తుంది కదా! మరి అర్జునుడి లాంటి మహావీరుడు ఆ పని చేశాడు. మరి ఏది! ఎలా నిర్ణయించుకోవాలి? అది మీరు నేర్చుకోలేనంత వరకు ఏ గురువూ మీకు సహాయపడలేడు. అసంభవం అది. గురువు మీకు ఆ ట్రిక్ చెప్పగలడు. అంటే శాశ్వతమైనటువంటి, సనాతనమైనటువంటి ఒక ఎన్‌సైక్లోపీడియా ఉంది మీలోనే. దాన్ని అడగటం నేర్చుకోండి మీరు. అది చెపుతుంది ఏది ఉచితమో, ఏది అనుచితమో. అది తెల్సుకోలేనంత వరకు బాహ్య జగత్తులో



ఉన్నటువంటి గురువేం చెయ్యగలడు - మిమ్మల్ని అక్కడికి తొయ్యగలడు. ఎప్పుడు తొయ్యగలడు - మీరక్కడికి వెళితే.

**నేను గంగ వీరు త్రాగుతా కాని గంగలో మునగను :-**

కాని అక్కడికి వెళ్ళి మళ్ళా ఆ గురువుని పట్టుకుని వ్రేలాడారనుకొండి రెండు ప్రమాదాలున్నాయి. 1 - ఆ గురువుని మీరు గంగలో దింపిన వాళ్ళవుతారు. ఎంచేత? 1 సంవత్సరం, 2 సంవత్సరాలు, 3 సంవత్సరాలు, 4 సంవత్సరాలు గురువుకి ఆ ఎరుక ఉంటుంది నేను చెయ్యటం లేదు, ఆ లోపలున్నటువంటి అంతర్యామి ఇదంతా చేయిస్తున్నాడని. కొన్నాళ్ళు పోయాక ఆ గురువుకి ఏం వస్తుంది! అహంకారం వస్తుంది. నేను గదా ఇంత మందికి చెపుతున్నాను అని. చివరికి వాడు గంగలో దిగుతాడు. వాడిని నమ్మిన వాళ్ళు ఇంకాస్త గంగలో దిగుతారు. అదీ ఆ ప్రమాదం ఖచ్చితంగా ఇక్కడ జరగదు. ఏంచేత అంటే నేను గంగలో దిగదల్చుకోలేదు, మీరు ఎంత దింపాలనుకున్నా. నేను దిగను. వీలయితే పుల్ల పెట్టి దూరంగా అందిస్తాను, పుల్లని మీరు గట్టిగా లాగారనుకొండి వదిలేస్తా. మీరు మునుగుతారు తప్ప నేను మునగను. అంచేత మీరు ఇక్కడ ఉన్నంత మాత్రాన మీరు వరుసలోనే ఉంటారా! ఖచ్చితంగా వరుసలో ఉండరు. ఎంచేతంటే 10 సార్లు చెప్పేటటువంటి అలవాటు మిగతా గురువులకి ఉండొచ్చు. కాని నాకు లేదు. ఇంత వరకూ కూడా ఇన్ని సార్లు ఎందుకు చెప్పానంటే మిమ్మల్ని చూసి కాదు. ఆ గురువు సత్తాని చూసి. వాళ్ళు అన్ని సార్లు చెపుతూంటే మధ్యన నాకేంటని? కాని నాకు నా సమయం అయిపోతోంది. నేను చెయ్యవల్సినటువంటి పనులు నేను చేసుకోవాలి. దానికి ఓ ఆధారం కనిపించాలి గదా. నట్టేట ముంచేటటువంటి ఖర్మ నాకొద్దు. అంచేత ఒక్కడు విన్నా, ఆ ఒక్కడి కోసం చెప్పటానికి సిద్ధమే.

అది మీరు/ఈ నవరాత్రులలో చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి. మాకు వీలుపడలేదు మాష్టారు అంటే ఖర్మ నేనేం చేసేది, మీకు సమస్యలుంటే. ఎవరు చేసుకున్నది వాళ్ళకి.

**ఉద్ధరే దాత్మనాత్మానాం :-**

ప్రశ్న అది కాదు. ప్రశ్న "మీరు జీవితాన్ని అర్థం చేసుకున్నారా?" అది ముఖ్యం. జీవితాన్ని అర్థంచేసుకున్న వాడు ఎప్పుడూ ఆనందంగానే ఉంటాడు. వాడికి దుఃఖం ఉండదు. రోగాలు ఉండవు. వాడి శరీరానికి రోగాలు ఉంటాయి. కారు డ్రైవింగ్ నేర్చుకున్నాడు. కారు పాడైపోయింది. ఇంకో కారు వేసుకుని వెళతాడు. ఆ కారు వదిలేయవచ్చు. అది వేరే విషయం. అది అర్థం చేసుకోండి.

అంచేత గురువులతో మీరు చాలా జాగ్రత్తగా ఉండండి. మీరు గురువులకి ఏం చెయ్యలేరు. గురువులకి కాదు మీరు చేసేది. మిమ్మల్ని మీరు ఉద్ధరించుకుంటారు.

**ఉద్ధరేదాత్మనాత్మానం నాత్మాన మవసాదయేత్ ।**
**ఆత్మైవ హ్యాత్మనో బన్ధుః ఆత్మై వ రిపు రాత్మనః ॥ ( భ॥గీ॥ 6- 5)**

అర్థం :- తన మనస్సే తనకు బంధువూ, శత్రువూ కూడా. కనుక మానవుడు తనను తానే ఉద్దరించుకోవాలి. తన ఆత్మను అధోగతి పాలు చేసుకోకూడదు.

కానీ మీరు ఇక్కడి కొచ్చి కూడా ఉద్ధరించబడటం లేదు. ఎందుకు మీరు ఉద్ధరించబడటం లేదు.

**రాక్షసులు మీరు...........? :-**

మీకు అర్థం కావటం లేదు ఏంచెపుతున్నానో. మీకోసమే చేసు కుంటున్నారు. అలాంటి వాళ్ళు రాక్షసులు. పరమ కిరాతకులు. నరరూప



రాక్షసులు. పురుగులు. జంతువులు. ఎందుచేత? అది తప్పు ఆధ్యాత్మికతలో. తన కోసం తను బ్రతకకూడదు. అక్కడ మిలటరీలో వాడు, వాడి కోసం బ్రతకటం లేదు. వాడు మీ కోసం చస్తున్నాడు. కదా! ఒక మామూలు వ్యక్తి దేశ ప్రేమ కోసం తన ప్రాణాలు అర్పించేస్తుంటే, మీరు గురువుల పేరు మీద మీ స్వార్థం చూసుకుంటామంటారేంటి? ఎప్పుడు అర్థం అవుతుంది మీకు! అది మీకు అర్థం కానంత వరకూ మీకేం రాదు. మరైతే జరుగుతుందటున్నారు కదా మాష్టారు. మరి మిలటరీలో చేరిన వాడికి, చేరని వాడికి తేడా ఉంది కదా! మిలటరీ వాడికి చాలా సౌకర్యాలు ఇస్తారు. మిలటరీ వాళ్ళకి , వాళ్ళ పిల్లలకి వైద్యశాలల్లో అక్కడ, ఇక్కడ మన కంటే చాలా అద్భుతమైనటువంటి వనరులు ఎందుకిస్తారు? దేశాన్ని ప్రేమిస్తున్నాడు కనుక. నిజంగా ప్రేమిస్తున్నాడో, తిండి కోసం చేరాడో మనకి తెలీదు. కానీ వాడు చేసే పని దేనికుపయోగపడుతోంది. దేశానికి ఉపయోగపడుతోంది.

అలాగే మీరు ఆశ్రమానికి ఎందుకొచ్చారో తెలీదు. కానీ మీరు చేసేటటువంటి పనులు ప్రపంచమంతటికి అనుకూలమైనటువంటి పనులైతే ధన్యులైపోతారు మీరు. మీ జీవితాలు ధన్యత్వం పొందుతాయి. అది అర్థం చేసుకోవటానికి చెపుతున్నాను. మిమ్మల్ని తిట్టే హక్కు మాత్రం నాకు లేదు. మీరు వచ్చారు కనుక తిడుతున్నాను. రాకపోతే ఎవడిని తిడతాను నేను.

**'భలే భలే' అన్న గురువు :-**

కాని తిట్ట వల్సిన అవసరం ఎందుకుందీ అంటే ఎంత చెప్పినా బండి తప్పు దోవలో వెడుతోంది. అనేక నవరాత్రులు వచ్చాయి పోయాయి. వచ్చాయి పోయాయి...మీరు కూరుకుపోయినటువంటి ఆ స్వార్థపరమైనటువంటి

ఆలోచనల నుంచి బయట పడటం లేదు. పరమార్థం వేపు వెళ్ళటం లేదు. బాధలున్నాయి. మీకు చాతనైనది చేసుకోండి. మీకు అనుకూలమైనటువంటి కర్మ ఉంటే మీరు అడగకుండానే మీకు సానుకూలత వస్తుంది. కర్మ లేదు. ఏ గురువూ ఏమీ చెయ్యలేడు. ఎవడూ ఏం చెయ్యలేడు.

శ్రీకృష్ణుడు పంచపాండవులు బాధపడుతుంటే ఏం చేశాడు? భలేభలే అన్నాడు, అభిమన్యుడు చచ్చిపోతాడని తెల్సి ఏం చేశాడు? అర్జునుడిని దూరం తీసుకుపోయాడు. అంచేత ఆ సంకుచిత స్వభావం నుంచి మీరు బయట పడాలి. ఎప్పుడు బయట పడతారు?

**నా మాటలు అర్థం కాకపోతే మీరు జీవచ్ఛవాలే :-**

మీకు తెలిసున్నది సరైనదే అనేటటువంటి భ్రాంతిలోంచి ముందు బయట పడండి. మనకేం తెలీదు. అనుగ్రహ మాలా మంత్రం చేసేస్తున్న వాళ్ళు మీరేం గొప్పవాళ్ళు కాదు. గాయత్రీ మంత్రం చేస్తున్నటువంటి వాళ్ళు ఎవరూ గొప్పవాళ్ళు కాదు. మాకెవ్వరూ అఖ్ఖర్లేదు - సాయిరాం- అనుకుంటాం అంటే వాళ్ళూ గొప్ప వాళ్ళు కాదు. ఎంచేత? అలా చెప్పి కుటుంబ బాధ్యతే వదిలేసిన వాళ్ళు చాలా మంది తెలుసు నాకు. బాబా చూస్తాడుట వాళ్ళ కూతురికి పెళ్ళి అవుతుందో లేదో. చనిపోయినటువంటి బాబాకి మనం ఇచ్చేటటువంటి బాధ్యతలవి. భక్తులం. ఏం నీచత్వం అది? ఎప్పుడు బయట పడతారు మీరు! ఎందుకు మీరు బయట పడలేకపోతున్నారు! ఏంటి మీలోపం! మీకేం అర్థం కావటం లేదా నేను చెపుతున్నది. నేను చెప్పిన భాష అర్థం కావటం లేదా! లేకపోతే నేను ఏం కోరుకుంటున్నానో అర్థం కావటం లేదా. ఉంటాయి బాధలు. బాధలు లేని వాళ్ళు ఎవరూ లేరు. బుద్ధుడి దగ్గరకి వచ్చిందిట ఒకావిడ. నాకొడుకు చచ్చిపోయాడు బ్రతికించు అంది. ఎంచేతంటే ఆయనెవరినో



బ్రతికించాడుట. ఏం చెప్పాడో తెల్సు గదా! అది ముఖ్యం కాదు.

మనం బ్రతికున్నా, చచ్చిన వాళ్ళమే. ఎంచేతంటే మనం ఎవ్వరికీ ఉపయోగపడటం లేదు. బుద్ధుడు పోయి 2500 సంవత్సరాలు అయినా ఇంకా జీవించే ఉన్నాడు. ఎంచేత? అనేక కోట్లాను కోట్ల మందికి దారి చూపించగలిగాడు. ఆ మార్పు రావాలి మీకు. నేను వత్తిడి చేస్తున్నది ఆ మార్పు కోసం. దానికి మీరు కొంచెం ధైర్యం చూపిస్తే చాలు. కొంచెం ధైర్యం.

**"ఆకలి " జ్వాలల్లో శలభాలవ్వకండి :-**

ఇంక చాలు. అనేక మానవ జన్మలు ఎత్తారు. అనేకమైనటువంటి భౌతిక వాంఛలు తీర్చుకున్నారు. ఎన్నాళ్ళు భోం చేస్తారు! మళ్ళా సాయంత్రానికి ఆకలి వేస్తుంది. ఎంత పరమాన్నాలు మీరు తిన్నా ఖచ్చితంగా సాయంత్రానికి ఆకలి వేస్తుంది. ఆకలి వేస్తే అర్థం ఏంటంటే మీరు రోగగ్రస్థులు కారు. మీకు రోగం ఉంటే ఆకలి వెయ్యదు అది వేరే విషయం. తిన్నది ఆ విధంగా అరిగిపోతే ఆకలి వేస్తుంది. ఎంత పంచభక్ష్య పరమాన్నాలు తిన్నా. అంచేత పంచభక్ష్య పరమాన్నాలు కాదు మీరు తినాల్సింది. అసలు ఆకలి లేకుండా ఉండే విధానం ఏమైనా ఉందా? అది కనుక మీరు పట్టుకో గలిగితే గొడవపోతుందిగా. ఆకలి అన్నది నేను అన్ని కోరికలకూ వర్తింప చేస్తున్నా. - ఆప్తకాములు - అన్ని కోరికలు లేని వాడు కాదు. లేని వాడు దరిద్రుడు. దరిద్రుడి గురించి నేను మాట్లాడటం లేదు. చాతకాని వాడి గురించి నేను మాట్లాడటం లేదు. సర్వవిజేత అయినటువంటి, ఈ సమస్త భూమండలం నాదే, అవసరమైతే ఎప్పుడు ఏది కావాలో అది ఈ భూమి మీద నేను పొందగలను అన్న వాడి గురించి. రామకృష్ణ పరమహంస అది చేశాడు కదా. రామతీర్థ అది చేశాడు కదా!

సాయి అది చేశాడు కదా! వాళ్ళకి ప్రపంచంలో వాళ్ళకి కావల్సింది వస్తుందన్న నమ్మకముంది కదా మీకు. సాయి చరిత్ర చదువుతున్నారు కదా.

వర్షం కురుస్తోంది. భోరుమన్నారు. పిచ్చిగా వర్షం కురుస్తోంది. ఏదన్నా తినాలనిపించింది వాళ్ళకి. హల్వా తినాలనిపించింది. అనిపిస్తే తప్పులేదు. కాని వర్షం కురుస్తోంది ఎలా. ఆయనేం చేశాడు! పైకి చూసి నవ్వాడు. ఏమైంది! హల్వా వచ్చింది. మరి మీకెందుకు రాదది? దరిద్రులం కనుక - అంతకంటే ఏం లేదు. ఎందుకు దరిద్రులం అయ్యాం.

**నా " అరుపు " కూడా వినిపించలేదా! :-**

మనలో ఉన్నటువంటి ఆ ఐశ్వర్యాన్ని, ఆ విభూతిని ఉన్నా పట్టుకోవటం లేదు. జరుగుతుందా? మేం అనుకుంటే జరుగుతుందా? అనే అనుమానం ఉంది మీకు. ఎందుకు జరగదు. మీరనుకున్నా జరుగుతుంది. సాయి అనుకుంటే జరగటం, కృష్ణుడు అనుకుంటే జరగటం, రాముడు అనుకుంటే జరగటమేం లేదు. కాని మీరు అనుకునే టప్పుడు మీ మానసిక స్థితి ఎలా ఉండాలి?

- స్వార్ధ రహితమై - ఉండాలి. దాని గురించి మాట్లాడుతున్నాను. " స్వార్ధ రహితమై ". అంటే ఏం అవ్వాలి! గురువుల యొక్క విశ్వ ప్రణాళికను మీరు ఈ భారతదేశపు పౌరులుగా ప్రపంచానికి అందచేయటానికి మీరేం చేస్తున్నారు మొర్రో అని నేను అరుస్తున్నాను. ఏం చేస్తున్నారు మీరు! నేను గొంతుకు చించుకోవటమే తప్ప ఏం చేశారు మీరు? అంటే అందుకేగా ఇంక మేం చెయ్యం! కాదు. ధైర్యం తెచ్చుకోండి. ప్రణాళిక వేసుకోండి. ఏం చెయ్యాలి మనం. దేనికి?



వాళ్ళెవరో అక్కడ కాశ్మీరులో కొట్టుకుంటున్నారు. మిలటరీలోకి వెళ్ళి "గురువుగారు నాకు మీ మీద నమ్మకం ఉంది, నాకు ఒక్క తూటా తగలకూడదు, ఏమీ తగలకూడదు, నాకు రెండు పూటలా పంచభక్ష్య పరమాన్నాలు వచ్చెయ్యాలి, కాని నేను గెలిచెయ్యాలి" అంటే జరుగుతుందా అలా? ఇదే జరగని కాడికి మీరు ఆధ్యాత్మిక జగత్తులో ఎలా గెలుస్తారు! అంతకంటే చాలా పెద్ద రణరంగం అది. పిరికి దద్దమ్మలు అందరూ వచ్చి చేరుతున్నారు, ఆధ్యాత్మికతలో. దాన్ని భంగపరచండి. రానివ్వకండి అందరిని. బలహీనులకి, మానసికమైనటువంటి బలహీనత ఉన్న వాళ్ళకి ఆధ్యాత్మిక జీవితంలో అవకాశం లేదు. గంట సేపు కుదురుగా కూర్చో లేని వాడు ఆధ్యాత్మికతలో ఏం చేస్తాడు? మీరే ఇచ్చేయండి మాష్టారు ఇలా చెయ్యి పెట్టేయండి అంటారు. అలా చెయ్యి పెట్టేసి ఇచ్చేయగలిగితే ఎప్పుడో జరిగిపోయేది అంతా. అలా ఏం జరగదది. నువ్వు నేర్చుకోవాలి. మీ అంతట మీరు మారాలి. కాని లక్ష్యం చాలా వివరంగా గుర్తుంచుకోండి. ఎన్ని సార్లు చెప్పినా మీకు ఏమీ అర్థం కావటం లేదు.

**మీవి ఎలాంటి బ్రతుకులు :-**

గురువుల యొక్క విశ్వ ప్రణాళిక భారతదేశం నుంచి ప్రపంచానికి అందచేయాలంటే అసలు ఆ విశ్వ ప్రణాళికలో లాగ మీరే జీవించటం లేదు. ఇంక మీరు ప్రపంచానికి ఏం అందచేస్తారు. ఏంటా విశ్వ ప్రణాళిక! మళ్ళా మొదలు. మారత్నాకర్‌తో చెపుతుంటాను నేను. వస్తాడు బొంబాయి నుంచి. ఉపన్యాసం ఏదో వింటాడు. అయితే నన్ను ఏం చెయ్యమంటారు అంటాడు. అంటే ఇప్పుడు నేను చెప్పిన ఉపన్యాసం మళ్ళా మీరు సాయంత్రం వినరు. మీకు పెట్టుకోవటానికి మళ్ళా సమయం లేదు. ఒకసారి విని చెప్పగలిగితే ఏమంటారు దాన్ని " ఏకసంధాగ్రాహు" లాయె. రెండవసారి

ఎక్కడ వింటారు? **నా ఖర్మ నేను వినాలి ఆ టేప్. నేను ఆ టేప్‌లు అన్నీ విని, నేను మళ్ళా నరిచేనుకుని ప్రింట్ చేనుకోవాలి. మళ్ళా నేనే చదువుకోవాలది. జరుగుతోందంతేగా.**

ఏం ఎందుకు చెయ్యలేరు మీరు జాగ్రత్తగా టేప్‌ని విని. ఏ రోజు టేప్ ఆ రోజు ఎందుకు వ్రాయలేరు. వ్రాయమంటే మళ్ళా మిగతా వన్నీ మానేస్తారు. ఒకవేళ చెప్పాననుకోండి మిగతావన్నీ మానేస్తారు. అసలు ఎలాంటి బ్రతుకులో మనవి. అర్ధరహితమైన, నిస్సారమైన, పనికిరానటు వంటి, పురుగులకంటే హీనమైనటువంటి బ్రతుకులు. ఎందుకంటే కనీసం పురుగులకో పద్ధతుంది. జంతువులకో పద్ధతుంది. ప్రకృతికి అను గుణ్యమైనటువంటి నియమాల ప్రకారం జీవిస్తాయి. మనం దాని ప్రకారం జీవించం. సిగిరెట్టు త్రాగకూడదు అంటే త్రాగుతాడు వీడు. ప్రభుత్వం ఎందుకు బ్యాన్ చెయ్యదు మాస్టారు. త్రాగుడు త్రాగకూడదు - ప్రభుత్వం బ్యాన్ చెయ్యవచ్చు కదా. చాలా మంచి వాళ్ళు వస్తారు నా దగ్గరికి. ఈ ప్రభుత్వం వాటిని బ్యాన్ చెయ్యాలిట. వీడు త్రాగుడు త్రాగటం ఎప్పుడు మానతాడుట అంటే ప్రభుత్వం వాడికి దొరకకుండా చేస్తే మానతాడుట. మీరేం అడుగుతున్నారో మీకర్థం అయ్యిందా అసలు. మీరే మంటున్నారో మీకు అర్థం అవుతోందా! అంటే మీకు దొరకకుండా చేస్తే అప్పుడు మీరు మంచి వాళ్ళన్న మాట. దొరికితే మాత్రం వెధవ పనులు చేసి తీరుతారు.

**విలక్షణమైన జీవితం గురించి 80 ఏళ్ళప్పుడు తెలుస్తుందా!:-**

ఆ భావం, ఆ తీవ్రత, ఆ వేడి అర్థం చేసుకోండి ఏం చెపుతున్నానో. తప్పు చేస్తాం అందరం కాని విశ్వ ప్రణాళిక ఏమిటి అన్నది మీరు చర్చించు కోకపోతే, ఈ మొత్తం భూమి - భూమి మీద మాత్రమే మానవజాతుంది.



ఇంక ఎక్కడా లేదు. కోట్లానుకోట్ల సూర్యులున్నారుట. కోట్లానుకోట్ల సౌర మండలాలున్నాయిట. మరి శాస్త్రవేత్తలు ఇంత అభివద్ధి చెందినా కూడా ఎక్కడా ఇంకొకచోట మానవుడు కనిపించటం లేదు. అంటే - విలక్షణమై నటువంటి - వాడేగా వీడు. చాలా గొప్పవాడేగా వీడు. మరి వీడి బ్రతుకేంటి ఇంత నిస్సారంగా అర్ధరహితంగా ఉంది! ఎందుకుందీ అంటే ఎందుకు పుట్టాడో, ఎందుకు చనిపోతున్నాడో వీడికి తెలీదు. తెలిసున్నటువంటి ఋషులు, మహాత్ములు చెపితే వాళ్ళ మాట చచ్చేముందు వింటాడుట. 80 ఏళ్ళ వాడయ్యాక, ఖళ్ళుమని దగ్గుతూ, మోకాలి నొప్పితో అడుగు తీసి అడుగు వేయలేని వాడు వెళతాడు గురువు దగ్గరకికి. ఎందుకు వెళతాడుట అంటే ఇంకా బ్రతకాలిట వాడు.

ఏంటా అర్ధరహితమైనటువంటి కోరికలు? ఇక్కడ మీరు ఏం నేర్చుకున్నారని. మిగతా వాళ్ళ సంగతి నాకు అనవసరం. ఇక్కడేమర్థమైంది మీకు? అన్నీ వదిలేసి ఓ వివేకానంద తన జీవితాన్ని ఇచ్చేశాడని కదా చెప్పుకుంటున్నాం. కాని వివేకానంద 1893లో ఇచ్చినటువంటి రికార్డెడ్ ఉపన్యాసం నా దగ్గరుంటే, ఇంత వరకూ అది వింటాం అని ఎవడూ అడగలేదు నేను చెప్పినా. తమాషా అది. మాకొద్దు, అమ్మో వివేకానంద ఉపన్యాసం వింటే ఎట్లా.

**భాగవత సప్తాహం - " బాగోగులు " :-**

గీతాప్రెస్ గోరఖ్‌పూర్‌లో-గోయాంకా-అనుకుంటా ఆయన పేరు. ఆయన తండ్రికి తండ్రి అంటే వాళ్ళ తాతగారు నుంచీ భాగవతం సప్తాహం చెయ్యటం వాళ్ళ ఇంట్లో ఆనవాయితీ. అంటే తాత ముత్తాతల దగ్గర నుంచి వస్తోంది భాగవత సప్తాహం. భాగవత సప్తాహం అంటే తెలుసు

కదా మీకు. మీరు సాయి చరిత్ర ఇక్కడ అఖండంగా చేస్తున్నట్టే అక్కడ భాగవత సప్తాహం అఖండంగా ఆయన చేసేవాడుట. అంటే వారం అయిపోగానే మళ్ళా మొదలు, మళ్ళా మొదలు............

ఒకరోజు ఏదో పని మీద ఆయన ఊరు వెళ్ళాల్సి వచ్చింది. ఊరు వెళ్ళాల్సి వస్తే ఆ భాగవత కథ చెప్పేవాడు, మీ బదులు మీ పెద్ద కొడుకు వినొచ్చునయ్యా అన్నాడు. దానికి "వాడు చెప్పింది చేస్తాడు మాకు చాలా ప్రమాదం అన్నాడు" ఆయన. ఎంచేతంటే భాగవత సప్తాహంలో వాడేం చెపుతాడంటే అన్నీ వదిలేసి భగవంతుడి వేపు వెళ్ళిపో అంటాడు. నా కొడుకుకి ఓ పిచ్చి అలవాటుంది చెప్పింది చేస్తాడు. నువ్వు ఇది చెప్తే వాడు అన్నీ వదిలేసి వెళ్ళిపోతాడు. నేను దానికి చచ్చినా ఒప్పుకోను అన్నాడు. కాని భాగవత సప్తాహం మాత్రం తరతరాలుగా వింటారు. కానీ వాళ్ళ కొడుకు ప్రహ్లాదుడు అవ్వకూడదు. వాళ్ళ కొడుకు ఓ ధృవుడు అవ్వకూడదు. అవి వద్దు మాకు. యమ్. బి. బి. యస్. లో సీటు కావాలి, ఫలానా చోట సీటు కావాలి. మా కొడుకులు ఇలాగే ఉండాలి. కాని వివేకానందంత గొప్పవాడు కాకూడదు. ధనం ఉన్న పరమ స్వార్థపరుడు కావాలి. మమ్మల్ని కూడా తన్ని బయటికి నెట్టాలి.

అంటే మీరెవరిని గొప్పవాడు అన్నట్టు! మీ ఆత్మని మీరు అడగండి. నిజంగా మీకు వివేకానంద గొప్పవాడు అనిపిస్తున్నాడా! మీలో ఎంత మంది మీ పిల్లలని వివేకానందలని చేస్తారు? దమ్మున్న వాళ్ళు చేతులు ఎత్తండి నిజంగా. ఇప్పుడే నేను తీసుకుపోతా వాళ్ళని. పంపించు నీ పిల్ల వాడిని. తప్పించుకోవటం వద్దు నాగ్గర చెప్పా కదా నేను చాలా సీరియస్‌గా ఉన్నాను. విశ్వ ప్రణాళిక అంటే ఏంటో తెలీదు - ఏం చేస్తావు? అంటే గురువుగారు మీరు చెప్పండి. ఇంక నాకు ఇదే పని వచ్చిన ప్రతీ వాడికి



బొట్టు కాటుకా పెట్టి చెప్పాలి - విశ్వ ప్రణాళిక అంటే ఏంటో. ఇంక అది చెపుతూ నేను కూర్చోవాలి. ఎదగండి కాస్త. మీ ఆచరణలలో నాకు కనిపించాలి మీ మాటలలో కాదు. ఎలా కనిపించాలి? విశ్వ ప్రణాళిక అంటే ఏంటి? - సామూహికంగా జీవించటం - ఆశ్రమంలో. మీరు కలసి జీవిస్తున్నారా. నా గురించే నాకు ఎప్పుడు ఏది కావాలో ఇక్కడి వాళ్ళకి తెలీదు. మిగతా వాళ్ళ సంగతి ఎందుకు! నా గురించే నేను ఎందుకు చెపుతున్నానంటే నా మీద ప్రేమ గౌరవం ఉంది అని ఒక అపోహ ఉంది నాకు. **అది అపోహ అని నాకు తెలును.** ప్రేమ ఉంటే పరిస్థితి మరి ఇలా ఉండదుగా. కాని నేర్చుకోండది. ఎందుకది అంత కఠోరంగా చెపుతున్నానంటే "విజయదశమి" తర్వాత ఇది కూడా నేను చెప్పను. నేను క్లాసెస్ ఎప్పుడో ఆపేశాను. కొత్తవేం చెప్పట్లేదు. 1999 తర్వాత నా అంతట నేను ఒక్క క్లాస్ పెట్టలేదు.

పరివ్రాజకాశిబిరం అని పెట్టాను. భాగవత సప్తాహం చెప్పాను. దానికి బొమ్మలు కావాలి అని చెప్పాను నేను. ఆ క్లాస్‌కి హాజరయిన వాళ్ళు ఎవరైనా ఉన్నారా ఇక్కడ. ఉన్నారు కదా, అడిగాను కదా. ఏం చేసారు మీరు? రోజుకి ఓ 2,3 గంటలు దాని కోసం శ్రమ పడలేరా! ఇప్పుడు కాలేజీలో మరొక క్లాస్ పెట్టారనుకోండి. ఎన్. సి. సి. క్యాంప్ పెట్టారనుకోండి. చచ్చినట్టు వెళ్తున్నాం కదా. అలా ఎందుకు చేసుకోలేక పోతున్నారు. ఇక్కడికొచ్చి సమయం ఎంత వృధా అయిపోతోంది. మికు అర్థం అయిందా ఎందుకు చెపుతున్నానో. అందులో ఈ నవరాత్రి చాలా విచిత్రమైనటువంటి నవరాత్రి. శిరిడీ సాయి జన్మ దినంతో మొదలయ్యే శిరిడీ సాయి మహా సమాధి చెందిన రోజుతో అంతమయ్యే నవరాత్రులు ఇవి. అందుకు ఇంత తీవ్రంగా చెపుతున్నాను.

**తప్పటడుగుల నుంచి ఎదగండి :-**

వామనావతారం నుంచి - రామో రామశ్చ రామశ్చ - ఆ కోణంలో చెపుతున్నాను నేను. వామనావతారం అంటే చిన్న పిల్లలులాగ ఉన్నారు. చేస్తున్నారు ఏదో, అవస్థ పడుతున్నారు. మరి ఇంకా అలాగే ఉంటారా! ఈ విగ్రహాలు కదలాలి. ఈ విగ్రహాలు నడవాలి. నడిచి వస్తున్నాయి కదా. మీ కళ్ళ ముందే వచ్చాయిగా. రోజుల్లో వస్తున్నాయి కదా పెద్ద పెద్ద విగ్రహాలు. ఇంక ఎంత సేపు నడిపించమంటారు నన్ను. నేను నడిపించ గలిగేవి చాలా ఉన్నాయి. మీరు ఉపయోగించుకోవాలి గదా వాటిని. నేనేం చేసేది. ఒక్కరి మధ్య సయోధ్య ఉండదు. నవగ్రహ శాంతి ఉంది. నవగ్రహ శాంతి యజ్ఞం, ప్రపంచ శాంతి కొరకు, నవగ్రహ శాంతి జరగాలి అంటే దేనికి జరుగుతోంది? జరగవచ్చు. ఇప్పుడు లైట్ వెలిగించుకున్నాం. అందరికీ వెలుతురు వస్తుంది అని వెలిగించుకుంటే నీకూ వెలుతురు వస్తుంది. రాదా! ప్రక్కవాడికి లైట్ లేదు. మీరు లైట్ వేశారు. మీ లైట్ అక్కడ పెట్టారు. ఆ వెలుగు మీకు రాదా! అంచేత నవగ్రహ శాంతి, ఖచ్చితంగా మీ నవగ్రహాలను శాంత పరుస్తుంది. అందులో అనుమానం ఏం ఉంది. కాని దాని ఉద్దేశ్యం అంత వరకేనా. మరి ఆ నవగ్రహ శాంతి ఎలా ఉపయోగిస్తారు మీరు? జరుగుతోంది అదే చెయ్యాలి పని అంతే. దాంతో పాటు హిందీలో ఓ సామెత ఉంది.

బహతీ నదీమే హాత్ ధోనా

నీళ్ళు ప్రవహిస్తూంటాయి. కాని నీకు దమ్ముంటే చేతులు కడుక్కో. కడుక్కుంటే ఏమౌతుంది. గంగానదికి ఏమీ అవదు. గంగానది ప్రవహిస్తూనే ఉంటుంది. కాని నేను ఒడ్డున కూర్చుంటాను అంటే! మీకూ ఏం అవదు, ప్రక్కవాడికీ ఏమీ అవదు. నవగ్రహ శాంతి యజ్ఞం ప్రపంచానికి శాంతి



తీసుకురావాలి. అంచేత! గ్రహాలు బయటున్నాయి. మీలో లేవు. బయట ఉన్నటువంటి గ్రహాలు శాంతినిస్తే ఆ శాంతి ఎక్కడ కనిపించాలి మనకి! ప్రపంచశాంతిగా కనిపించాలి. మరి దానికేం చేస్తున్నారు మీరు? ఇంకా బయట వెళ్ళేవరో వచ్చి గ్రహశాంతి యజ్ఞంలో పాలుపంచు కుంటున్నారు. కాని ఇక్కడి వాళ్ళు ఎవరూ పాలుపంచుకోవటం నాకు కనిపించటం లేదు. ఏదైనా అంటే వీళ్ళు చాలా తెలివైన వాళ్ళు చాలా చాలా పనులున్న వ్యక్తులు. పాపం శిరిడీ సాయి ఖర్మ కాలింది. ఆయనలా రాయిలాగ కూర్చుంటాడు. ఆ వెంకటేశ్వర స్వామి? కాని మనకి భలే దొరికారులే గురువులందరూ, చాలా మంచి వాళ్ళు. మీరేం చేసినా వాళ్ళు మాట్లాడరు. అందువల్లే వాళ్ళు రాళ్ళు అయిపోయారేమో మాట్లాడాల్సి వస్తుందని. పాయింట్ అర్థం అవుతోందా నేను చెప్పేది. చెయ్యండి మీరేం చేస్తున్నారో, ఆ కొంచెమయినా మీకు ఉపయోగ పడవచ్చు.

**సి. వి. వి. ధ్యానం - అన్నం తీసుకునే ప్రక్రియ :-**

భోజనం చేసిన తర్వాత ఒక 20 నిమిషాలు పాటు స్థిమితంగా కూర్చుని నేను తిన్న ఆహారం అన్నార్తులకి, 10 మందికి వెళ్ళాలి. అంటే ఖచ్చితంగా 20 నిమిషాలు పాటు కూర్చుంటున్న వాళ్ళు ఎంత మంది మీలో రెండు పూటలా. అద్భుతమైనటువంటి ప్రయోగం అది. ప్రపంచంలో ఇంక ఏ ఆశ్రమాలలోనూ ఆ ప్రయోగం లేదు. సి. వి. వి. యొక్క శక్తి మొత్తం తీసుకొచ్చి అందులో పెట్టి నువ్వు కడుపునిండా తినుబాబు, తిన్న తర్వాత ఒక 20 నిమిషాల పాటు వజ్రాసనంలో కూర్చుని మనసులో ప్రపంచంలో ఆకలి గొన్న ప్రతి ప్రాణికి ఈ ఆహారం చెందుగాక అని అనుకునేటటువంటి మానసిక స్థితి రావటం లేదు, విశాలత్వం రావటం లేదు. మళ్ళీ మళ్ళీ నేను చెప్పాల్సి వస్తుందది. ఎన్నేళ్ళ బట్టీ చెపుతున్నానిది.

ఎందుకలా జరుగుతోంది! అది మీరు ప్రశ్నించుకుని బాధ పడకండి. **నేను చెప్పిన దానికి మీరు బాధపడుంటే మీరు చేసి చూపించండి** అది. అబ్బా అని కళ్ళంబట నీరు కార్చకండి. అంత పెద్ద కొంగ జపం ఇంకే ఉండదు. వేషాలంటే అవే. మీకే బాధా లేదు, నటనంతే అది. మీకు బాధ ఉంటే చేసి చూపించండి. చేసి చూపిస్తే ఆనందిస్తా నేను. నేను ఆనందించినా ఆనందించకపోయినా మీరు ధన్యులు అయిపోతారు. అర్థం అవుతోందా. ఇక్కడ చాలా పెద్ద పెద్ద రహస్యాలు చాలా తేలికగా మీకు అందచేయటం వల్ల దాని విలువ మీకు తెలియటం లేదు. దానికో ఫీజ్ పెట్టి చావగొట్టి చెవులు మూయించి, ఓ మూడు రోజులు కడుపు మాడ్చి, అప్పుడు తిండి పెడితే మీకు దాని విలువ తెలుస్తుంది. అంతేగా ఎప్పుడైనా. అన్నార్తులు, క్షుదార్తులూ ఎంత మందున్నారో? మనకు భోజనం దొరుకుతోంది. అది అనుగ్రహమే కదా!

అది మీరు తినాలన్నా తినలేరు. కాని ఈ పద్ధతి కనుక మీరు చేసుకోగలిగితే మీకే తిండి లోపం ఉండదు. అంతేకాక తరతరాలుగా మీ వంశజులకి తిండి ఉంటుంది. మాకెందుకండి, మా వంశజులకి తిండెందుకండి అని అంటున్నారు మీరు, మీ చేతలెలా ఉన్నాయి. మీకు తిండి అఖ్ఖర్లేదు. మీ వంశజులకి తిండి అఖ్ఖర్లేదు అని మీ చేతలు నిరూపిస్తున్నాయి.

**శిరిడీ వాసుని క్షుద్బాధ :-**

మీరు తినగానే వజ్రాసనంలో కూర్చుంటే ముందు తిన్నది అరుగుతుంది. అది ఖచ్చితమే గదా. రెండవది ఏం చెప్పాను. ఆకలి గొన్న వాళ్ళకి తిండి పెడితే అది నాకు తిండి పెట్టినట్టే అవుతుందన్నాడు సాయి. అవునా. సాయి భక్తులమే కదా మనం. ఈ మాట అన్నాడా లేదా. నాకు



ఆకలి వేస్తోంది అని లక్ష్మిని అడిగాడు. టిఫిన్ తీసుకొచ్చి పెట్టింది. ఎవడికి పెట్టాడు? కుక్కలకి, దోమలకి, ఈగలకి పెట్టాడు. కడుపు నిండింది. అన్నాడు. అంటే లక్ష్మి ఏమంది? ఆహా.. సాయి తింటే కడుపు నిండుతుంది. అంచేత మీరు తిన్నారు సరే. మీరు అంటే నేను మిమ్మల్ని తినొద్దు అనటం లేదు. ఆ తిన్నది ఎందుకు పంచి పెట్టలేరు మీరు. మీరు తినేశారు కదా. ఒక్క 20 నిముషాల పాటు శాంతమైన మనఃస్థితిలో కూర్చుని చెయ్యండి. మా మాష్టారు చెప్పారురా బాబూ........ ఏదైనా అంటే నా కాళ్ళు నొప్పి పుడుతున్నాయి. వజ్రాసనంలో మీరు కూర్చుంటే కాళ్ళ నొప్పి పోతుంది. తెలిసున్న వాళ్ళని అడగండి దాన్ని. కాళ్ళ క్రింద ఏమిటది? రోల్ చేసి తీసి దుప్పటి అదీ పెట్టుకుంటే ఖచ్చితంగా మోకాళ్ళ నొప్పులు పోతాయి మీకు. మీ రోగాలు పోతాయి. తగ్గుతాయంటే మాత్రం చేస్తారు. ప్రపంచంలో ఉన్న వాళ్ళందరికి ఆహారం వెళ్ళుతుందిరా బాబూ అంటే చచ్చినా చెయ్యరు.

ఎంత మానసికమైనటువంటి నీచ దౌర్భల్య మనోస్థితిలో ఉన్నామో ఊహించుకోండి. కాదా! కాని దీని వల్ల మీకు ఏమౌతుంది. మీకు కనీసం తెలిసినా, తెలియకపోయినా అదిచేస్తే మీ కుటుంబంలో తిండికి లోటుండదు. ఎందుచేతంటే మీరు ప్రపంచం అంతటికీ తిండి పెడుతున్నారు. **తిండికి లోటుండదు. ప్రకృతి నియమం అది.** రెండవది ఏం చెపుతున్నాను నేను!

**కర్మ - జన్మల బంధం :-**

పరిణామక్రమాన్ని అర్థం చేసుకోండి. పరిణామక్రమంలో గురుతత్వం యొక్క ఋణానుబంధం అర్థం చేసుకోండి. రోగ నివారణా శక్తి అర్థం చేసుకోండి. జన్మ, కర్మల జీవిత పరిణామ క్రమంలో మీరు ముందుకు ఎలా వెళ్ళవచ్చో అర్థం చేసుకోండి. దాన్ని చర్చించుకోండి మీరు.

అసలు మీకు అది చర్చించుకోవాలని తపన ఎక్కడుంది. వివేకానంద చాలా చిన్నవాడు. చాలా ఎత్తుకు ఎదగాలి మీరు వివేకానంద కంటే. ఎందుచేత నంటే అయిపోయిందది. అది 1893 లో చెప్పాడాయన. 100 సంవత్సరాలు దాటిపోయినా ఆ రామకృష్ణ మిషన్ వాళ్ళే వివేకానంద శత దినోత్సవాలు చేస్తారట.

అంటే ఏమిటి? 1893 తర్వాత మళ్ళీ నువ్వు ఇంకో వివేకానందుని పుట్టించలేకపోయావు, అంత పెద్ద రామకృష్ణ మిషన్‌లో. ఇంకో వివేకానంద వచ్చి ఉంటే, ఈ వివేకానంద ఎప్పుడో ఎగిరిపోయేవాడు. అర్థం అవుతోందా చెపుతున్నది. పాకులాడకండి ఈ గురువుల వెనుక. వృధా. వాళ్ళు అయిపోయారు. గతించిన తరం వాళ్ళు వాళ్ళు. వాళ్ళెందుకు మీకు? కాని వాళ్ళు నడిపించిన దారిలో వెళ్ళండి మీరు. చర్చించుకోవాలి దాన్ని మీరు. చర్చించుకోవటానికి అసలు నేను చెప్పిన టేప్ రెండవసారి వింటేగా మీరు. వాళ్ళెవరో కూర్చుని ఆ గురుచరిత్ర లేవో వ్రాయడం తప్ప. ఆ క్యాసెట్స్ వింటే 1999లో నేను చెప్పింది, మాష్టారూ మీరు ఉపన్యాసం ఇవ్వండి అని అడగరు. ఏ ఉపన్యాసం ఇచ్చేది నేను. ఎన్నిసార్లు ఇచ్చేది ఉపన్యాసం. మాట మార్చాలి కదా ఇంక. ఇంకేం చెప్పమంటారు నన్ను. చెప్పిందేమి చెయ్యటం లేదు కదా! ఏం చెప్పారు మీరు అని మళ్ళా నన్నే అడుగుతారు.

**'నా జీవితకాలపు పని' ఏంటో చెప్పాను తెలుసా? :-**

నాకు ఎంత నవ్వు వస్తుందంటే ఎందుకు తిప్పి తిప్పి ఇన్నిసార్లు చెపుతానంటే నేను - పరివ్రాజకా శిబిరం - జరుపుతున్నప్పుడు చెప్పాను. ఇది నా లైఫ్ వర్క్. మీరు పరివ్రాజకులుగా మారగలిగేటటువంటి దమ్ము ఉంటే ఇక్కడికి వచ్చి ఉండండని. ఒక్కడూ రాలేదు. రాడనీ నాకు తెలుసు.



అదే నా ధైర్యం. నాకు చాలా ప్రమాదం మీరు వచ్చారంటే. ఎందుచేతంటే నేనిప్పుడు నేర్చుకోవాలిగా. మీరేమీ నేర్చుకోకండి. నేనిలాగే తిట్లు తిడుతూ ఉంటా. మీరా తిట్లు తింటూ ఉండండి. ఎక్కడ తప్పు జరుగుతోందో ఆలోచించండి మీరు. భయపడిపోకండి. అసంభవం ఏం కాదు ఇది చెయ్యటం. అసంభవం అయిన పనులు గురువులు చెప్పరు. ఇది జరుగుతుందనే చెప్పారు.ఎక్కడో మనకి చేతకావటం లేదు అది. ఈ సైక్లింగ్‌లాగే. స్కూటర్ డ్రైవింగ్‌లాగే. కార్ డ్రైవింగ్ లాగే. తెలిస్తే కార్ లేకుండా వెళ్ళలేవు. తెలియని వాడికి కారు ఇస్తే ఏమంటాడు? బాబోయ్ నాకు కారు వద్దు, నేను నడిచే వెడతాను అంటాడు. ఎందుకూ? డ్రైవింగ్ రాదు కనుక. డ్రైవింగ్ వస్తే నడిచి వెళ్ళడసలు వాడు.

**గురువుల సామూహిక ప్రణాళిక మీకు తేలిగ్గా అర్థం అవ్వదు :-**

అందుచేత మిమ్మల్ని ఖంగారు పెట్టటానికి మాత్రమిది చెప్పలేదు. రెండు విషయాలు మీకు మళ్ళీ మళ్ళీ గుర్తు చేయటానికి చెప్పాను నేను. మాష్టారు ఏం చెప్పారు అన్న దానికి క్యాసెట్లు ఉన్నాయి. గంటలు గంటలు తిరిగి తిరిగి వాటిని వినండి. ఒకసారితో అర్థం అయిపోయేవి కావు. నేను చెప్పేవి మీకు అర్థం కావడం లేదు. అందరి గురువుల యొక్క సమిష్టి గతమైనటు వంటి ప్రణాళిక మీరొకసారి వినేసి వెళ్ళిపోతే ఏం అర్థమవు తుంది. తరగతిలో మన పిల్లవాడు పాఠం విన్నాక ఫిజిక్స్, ఆ బోడి రసాయనిక శాస్త్రానికి ట్యూషన్స్ పెడతారు. తరగతికి వెళ్ళాడు కదా. మళ్ళా ట్యూషన్స్ ఎందుకు? ఇది మాత్రం మీకు ఒకసారి చెపితే వచ్చేస్తుందా? ఎన్నిసార్లు వింటే వస్తుంది. ఏం వింటున్నారు మీరు. మరేది వినాలి? ఎలా వినాలి? అది మీరు నేర్చుకోండి. చెప్పాను కదా. అది మీరు నిర్ణయించుకోవాలి.

**నేను ఈ జీవిత కాలంలో లోటు లేకుండా చెప్పాను- అది నాకు ఆనందమే:-**

నేను ఇవ్వాల్సినటువంటి మార్గదర్శకత్వం నేను ఇచ్చేశాను. ప్రపంచంలో ఏ గురువూ ఇవ్వనంత స్పష్టంగా అర్థం అయ్యేటటువంటి భాషలో తిట్టాను. చెప్పాను. నాలో లోటు ఏమీ లేదు. అందుకోగలిగారా రండి. లేదా నటించు కోండి. నటించినా మంచిదే. వేసేది విలన్ పాత్రలెందుకు, భక్తుల పాత్రలే వెయ్యండి. ముఖ్యమంత్రులైనా అవ్వొచ్చు. అంతేకదా. పోనీలే ఆ పాయింట్ అర్థం చేసుకోండి.

**ఎన్ని సంవత్సరాలు పాడిందే పాటరా........**

విశ్వ ప్రణాళిక స్పష్టంగా ఉండాలి. విశ్వ ప్రణాళికలో మీ పాత్ర ఏంటో చాలా స్పష్టంగా ఉండాలి. కాని మీ పాత్ర ఎప్పుడు స్పష్టంగా ఉంటుంది. మీరు మీ కుటుంబ సభ్యుల బాధ్యతలను మనస్ఫూర్తిగా తీర్చగల్గితే. వీడికి చెప్పామా అసలు పని జరగదు అనకూడదు. ఇంట్లో వాళ్ళు వీడికి చెప్తే ఖచ్చితంగా మన పని జరుగుతుంది. వీడిని నమ్మవచ్చు అనుకోవాలి. ఏంటి! కుటుంబ విషయంలో. ఆధ్యాత్మిక విషయంలో కాదు. మళ్ళీ మళ్ళీ చెపుతున్నాను అర్థం చేసుకోండి. మీరు హీరో అవ్వాలంటే ముందు కుటుంబంలో హీరో అవ్వాలి. ఆ కోణంలో అర్థం చేసుకోండి. అర్థం అయిందా. అయితే చెయ్యటానికి ప్రయత్నం చేయి. ఎన్ని సంవత్సరాలు మీరది చేస్తూ కూర్చుంటారు. నాకు అర్థం కావడం లేదు మీకెలా చెప్పాలో. రోజులు మాత్రం వెళ్ళిపోతున్నాయి. జాగ్రత్తగా మీలో మీరు చర్చించుకోండి. అవగాహనకి రండి. ఏం చేద్దామో ఆలోచించండి. ఏం చెయ్యాలో అర్థం కావడం లేదు మాష్టారు. మీరు దీనికి తగరు ఇంక. దణ్ణం పెట్టేయండి. ఇంక వద్దు. మీ యజ్ఞాలేవో మీరు చేసుకోండి. మీ జపాలేవో మీరు చేసుకోండి. ఈ ఆశ్రమానికి రాకండి. ఎందుచేతనంటే



20 ఏళ్ళ బట్టి విన్నాక కూడా మీకు ఏం చెయ్యాలో అర్థం కాలేదంటే ఈ విజయదశమి మీకు అంతిమ విజయదశమి అవ్వాలి. మళ్ళా మీ మొహాలు నాకు చూపించవద్దు. నా మొహం మీరు చూడకండి.

తెలిసిందా తప్పటడుగులు వేయగలగా మోకాలికి దెబ్బ తగిలిందా మందు వేస్తాను రండి. తప్పటడుగులు వేశాక. నియమం అది. కాని ఆ భావం అర్థం చేసుకోండి. గాభరా పడి పోయి, భయపడిపోకండి. చాలా సులభం మంచి మార్గంలో వెళ్లటం, అబద్ధం చెప్పకుండా ఉంటే. అసలు మీరు కధలేం అల్లఖ్ఖర్లేదు. ఉన్నదున్నట్లు చెపితే. కధలల్లాల్సిన అవసరం ఎప్పుడు వస్తుంది? ఒక అబద్ధం చెబితే. దాన్ని గుర్తుంచుకోవాలి మీరు ఆ అబద్ధం చెప్పానని. ఆ అబద్ధం ఎక్కడేది చెప్పామో గుర్తుంచుకోవాలి.

అంత గందరగోళం ఏం పడఖ్ఖర్లేదు. సాయి చరిత్ర చదవమనేది అందుకు. అద్భుతమైన జీవిత విధానం అది. ఆ సాయి చరిత్ర చదువుతూ గురువుగారి అష్టోత్తర శతనామాలు 9 సార్లు ఆవృత్తి చేయమన్నాను నేను. అప్పుడు సాయి చరిత్రకి, శ్రీరామ శర్మ ఆచార్య చరిత్రకి సంబంధం దొరుకుతుంది. ఆ సంబంధం దొరకటానికి చదవమన్నాను. పారాయణ చెయ్యటానికి కాదు. అది చదివి మీరు మహనీయులుగా మారాలి.

**సత్వగుణం - క్రియాశక్తినిస్తుంది**

కాని ఇంత చెప్పినా ఒక చాలా తేలిక విషయముంది. సత్వ గుణంలో కనుక ఉంటే క్రియాశక్తి లభిస్తుంది.

-- క్రియా సిద్ధి సత్వే భవతి మహతానో పకరణే--

ఉపకరణాలు అఖ్ఖర్లేదు. సాత్వికమైనటువంటి మానసిక స్థితి ఉంటే. ఈ స్థితిలో కనుక మీరు ఉండగలిగితే ఉపకరణాలతో పనిలేకుండా అన్నీ జరిగిపోతాయి. దాన్నే ఏమన్నాం మనం

" యతీనాం బ్రహ్మభవతి సారధిః ". (ఋగ్వేదం 1, 158-6)
సర్వ ధర్మాన్పరిత్యజ్య మామేకం శరణం వ్రజ ।
అహం త్వా సర్వపాపేభ్యో మోక్ష యిష్యామి మా శుచః॥ (భ॥గీ 18-66)
అర్థం:- సర్వ ధర్మాలను విడిచి పెట్టి నన్నే ఆశ్రయించు. పాపాలన్నింటి నుంచి నీకు విముక్తి కలుగ జేస్తాను. విచారించకు.

బాధపడకండి మీరు, మాకు అర్థం కావడం లేదు. బాధవద్దు. చెప్పింది చెయ్యండి. ఆ చెయ్యటంలో ఉన్న సూత్రం అర్థం చేసుకోండి. తేలికైన ట్రిక్ అది. సమత్వంగా ఉండడం.

**సమత్వం యోగ ఉచ్యతే --**

అందుచేత గాభరా పడిపోయి ఏదేదో చేసెయ్యాలని పరుగెట్టకండి ఎక్కడికి? మీరు ఎక్కడున్నారో అక్కడే ఉండండి. ఆశ్రమానికి వచ్చారు కదా. ఆశ్రమంలో ఉండండి. ఇంటికెళ్ళినప్పుడు ఆశ్రమంలోను, ఆశ్రమంలో వచ్చినప్పుడు ఇంట్లోను ఉండకండి. మీరు ఆశ్రమంలోకి రాలేదే అని ఇంట్లో బాధపడవద్దు. ఆశ్రమంలోకి వచ్చాక ఇంట్లో ఏమైపోతుందో అని ఆలోచించవద్దు. ముందది నేర్చుకోండి. మీరెక్కడ ఉన్నారో అక్కడుండండి. పరిపూర్ణంగా నేర్చుకోండి అక్కడ. అందుకే ఈ విజయదశమికి ముందు వీలైతే రోజుకి మూడు క్లాసెస్ తీసుకుంటానని చెప్పాన్నేను. మీకు ఏం చెప్పినా అర్థం కావడం లేదు.

**"సాయి చరిత్ర" పారాయణ అధ్యయనం :-**

సామూహికమైనటువంటి ఆ సాయి చరిత్ర ఎంత అద్భుతమైనటువంటి శక్తి ఉత్పత్తి చేస్తోందో మీకు తెలియదు. అటు చూస్తే కదా మీకు తెలియటానికి. అందుచేత అది ఎలాగూ ఉత్పత్తి అవుతోంది అక్కడ. ఆపకండి దాన్ని. నిరంతరంగా జరిగేటట్టు చూడండి. మీ ఊళ్ళ నుంచి రండి. 10 మందిని పంపించండి. 15 మందిని పంపించండి. ఈ ఊరి వాళ్ళం వస్తాం



అని ముందు చెప్పండి. మూడు రోజులకో, నాలుగు రోజులకో కాదు. తెలుసు కదా ఇక్కడ గంట గంట చదవాలని. ఒకళ్ళు చదువుతూ ఉంటారు సాయి చరిత్ర. మరి మిగతా వాళ్ళు ఏం చెయ్యాలి. ఆశ్రమంలో జరుగుతున్న కార్యక్రమాలు చేస్తారు.

**దత్తుని 16 అవతారాలు - శరీర భాగాలు :-**

ఏం చెయ్యాలి ఆశ్రమంలో. దత్తావతార ప్రక్రియ యొక్క అంతరార్థం ఏంటి! శ్రీపాద శ్రీవల్లభుడు - మొదటి అవతారం, రెండవ అవతారం - శ్రీ నృశింహ సరస్వతి స్వామి, మూడవది - అక్కల్ కోట స్వామి , నాలుగవది - మాణిక్యప్రభు, ఐదవది - శిరిడీ సాయి..... ఈ దత్తావతారాల యొక్క ప్రక్రియ ఏంటో చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి. రాముడు, కృష్ణుడు ఈ దశావతారాలు ఉన్నాయో, దశావతారాలు ఎలాంటి వంటే మనకి టైఫాయిడ్ వచ్చిందనుకోండి. ఎవడు చికిత్స చేస్తాడు దానిని? టైఫాయిడ్ నిపుణుడు చికిత్స చేస్తాడు. టి.బి. వస్తే? అదీ అంతే కదా? అందుచేత ఈ రాముడూ, కృష్ణుడూ, నరసింహస్వామి .... ఇదంతా ఏమిటంటే నిపుణత్వం. మానవజాతికి రోగాలొస్తే ఆ రోగాలను నయం చేసే నిపుణులు.

కాని రోగం నయం అయిపోయాక కూడా తిన్నది అరగాలి కదా. కళ్ళు చూడాలి. కేటరాక్ట్ వస్తే కళ్ళతో చూడలేము కదా. అందుచేత ఈ రోగాలు లేకపోయినా మీ శరీరం ఆరోగ్యంగా సహజస్థితిలో ఉండటానికి కొంత శక్తి కావాలి. దానిని నిత్యావతారమైన శక్తి అంటాం. దాన్నే దత్త శక్తి అని కూడా అంటాం. అందుచేత నిత్యావతారుడైన దత్తుడు 24 గంటలూ మనకవసరమే. ప్రమాద కరమైన రోగాలు వస్తేనే నిపుణులైన డాక్టర్లు కావాల్సి వస్తుంది. మంచం మీద పడిపోయి కదలలేని స్థితిలో ఉన్నప్పుడు ఈ దశావతారాలు రావాలి.

mission
SSS-
Phone ...474

మరి దత్తావతారాలు ఎప్పుడు ఉపయోగించు కోవాలి? నిత్యం. అన్నం అరగాలంటే దత్తావతారం ఉండాలి. అందుకే నిత్యావతారం అంటాం.

**ఆచార్యులు - అవతారమైన వేళ :-**

అందుచేత ఆ గురుతత్త్వంలో గురువు రెండు రూపాలు దాలుస్తాడు. అవసరమైనప్పుడు ఆయనే నిపుణుడైన డాక్టర్, మామూలప్పుడు ఆయనే గురువుగా పాఠాలు చెపుతాడు, పరీక్షలు పెట్టి చావగొడతాడు. **చావగొడుతున్నప్పుడు అవతారం, చెప్పున్నప్పుడు గురువు**. ఆ తేడా అర్థం చేసుకోండి. అంచేత అవతారాలన్నీ కూడా మనకవసరమే. దేవతా శక్తులు కూడా మనకవసరమే. దేవతా శక్తులు ఎక్కడున్నాయి? మన శరీరంలో ఉన్నాయి. నాకు కుడి చేయి చాలా బలహీనంగా ఉంది, ఎడం చేయి బలంగా ఉంది అంటే ఒప్పుకుంటావా? ఏం చేస్తామప్పుడు? అంచేత ఒక దేవతని మాత్రమే నేను పూజిస్తాను, మిగతా దేవతలు అక్కర్లేదు అంటే మీకేమర్థమైనట్లు? ఆ మూర్ఖత్వం భారతదేశంలో జరిగింది. దాని నుంచి మనం బయటపడాలి. సకలదేవతా స్వరూపుడు గురువు. కాని గురువు యొక్క శరీరం కాదు. గురువు యొక్క జ్ఞానం. గురువు యొక్క శరీరం బలహీనమైందే. సాయిని పొడిచినా నెత్తురొస్తుంది. కృష్ణుడికి బాణం తగిలినా చనిపోతాడు. రాముడికి బాణం తగిలినా చనిపోతాడు. వాళ్ళ శరీరాలు పోతాయి కాని, వాళ్ళ జ్ఞానం మాత్రం పోదు. ఆ కాన్సెప్ట్ని అర్థం చేసుకోండి. ఇదేదో క్రొత్తది కాదు పాతదే. ఈ విషయం చాలా సార్లు చెప్పాను. క్లాస్ రూంలోలాగ అలవాటు పడాలి తప్ప, వినేసి వెళ్ళిపోకండి. భోజనాలు చేస్తున్నప్పుడు కూడా మళ్ళీ మళ్ళీ ఈ క్యాసెట్ పెట్టుకుని వినండి. వినమన్నారు. విన్నాము. ఏం చేయమంటారండి అని మళ్ళీ అడక్కండి. కాని అన్నింటి కంటే ముఖ్యమైంది ఏమిటంటే మన జీవిత విధానంలో చేయాల్సింది కళ్ళు మూసుకోండి, ధ్యానస్థితిలోకి వెళ్ళండి.



# మత్స్య, కూర్మ, వరాహ, నారసింహ, వామన, పరశురామ

శ్రీకృష్ణుడంటాం, జగద్గురువు అంటాం. అంతా మర్చిపోండి. ఆ పరమ శాంత స్థితి --'ఓంకారం'--

**-- సఃపూర్వేషామపి గురుః కాలేవ అనవచ్ఛేదాత్--(ప।యో।సూ।)**

కాలాతీతమైన బ్రహ్మకు కూడా గురువు, సృష్టి కర్తకు కూడా గురువు. అది మీలోనే మీ దగ్గరుండగా ఎక్కడని వెతుకుతారు. ప్రతి క్షణం మీకది చెపుతూనే ఉంది ఏం చేయాలో. దాన్నడగండి.

**సర్వధర్మాన్పరిత్యజ్య మామేకం శరణం వ్రజ।**
**అహం త్వా సర్వపాపేభ్యో మోక్షయిష్యామి మా శుచః॥ (భ.గీ. 8-66)**

అర్థం:- ధర్మాధర్మ విమర్శలన్నింటినీ వదిలి నన్నే అనన్యశరణు పొందుము. నిన్ను సర్వ పాప విముక్తుడిని చేయుదును. చింతించకుము.

మీరెన్ని పాపాలైనా, పిచ్చిపనులైనా చేసి ఉండవచ్చు. నిరాశ చెందవద్దు. మా శుచః - బాధ పడవద్దు.

**అనన్యాశ్చింతయంతోమాం యే జనాః పర్యుపాసతే।**
**తేషాం నిత్యాభియుక్తానాం యోగక్షేమం వహామ్యహమ్॥(భ.గీ. 9-22)**

అర్థము:-ఏ జనులు నన్ను అనన్య మనస్సుతో సదా స్మరించుచూ ఉపాసింతురో అట్టి నిత్య యోగిష్టులగు వారి యోగ క్షేమములను నేనే వహింతును.

వదిలేయండి మీ బరువులన్నింటిని, మీ జీవితాలను గురువుల చెంత

**-- యతీనాం బ్రహ్మ భవతి సారధిః --(ఋగ్వేదం 1, 158-6)**

సారధ్యం అతనికి అప్పచెప్పండి. ఆ ట్రిక్కు నేర్చుకోండి. ఏదుచితమో, ఏదనుచితమో కొడుకు మాట వింటున్నాడా లేదా, మన పరువేంటి, అట్లాగైతే చదువు వస్తుందా, లేదా ఇలాంటి వన్నీ వదిలేయండి. అంతా

మన్మనా భవ మద్భక్తో మద్యాజీ మాం నమస్కురు।
మామేవైష్యసి సత్యం తే ప్రతిజానే ప్రియో సి మే॥ (భ.గీ.18-65)
అర్ధము:- నా భక్తుడవు కమ్ము. నాకు నమస్కరింపుము. నన్ను అర్చింపుము. నీ మనస్సును నాతో నింపుము. తప్పక నన్నే పొందెదవు. ఇది ముమ్మాటికీ సత్యం. శపథము చేయుచున్నాను. నీవు నాకు అత్యంత ప్రియుడవు.

నీవు నాకు ప్రియుడవు. కనుక చెప్పాను. ఆ చెప్పింది నీకే. అర్జునుడికి కాదు. నాకు చాలా ఇష్టం నువ్వంటే. దాన్ని హాయిగా, నిశ్చింతగా గమనించుకోండి. ఆ అద్భుతమైన ఆ చేతనత్వం యొక్క సాన్నిహిత్యాన్ని అనుభవించండి. ఆ చేతనత్వానికి మీరే పేరైనా పెట్టుకోండి. అభ్యంతరం లేదు కాని, చేతనత్వ ప్రాప్తి మీకు కావాలి.

మన్మనా భవ మద్భక్తో మద్యాజీ మాం నమస్కురు।
మామేవైష్యసి సత్యం తే ప్రతిజానే ప్రియో సి మే॥(భ.గీ.18-65)
అర్ధము:- నా భక్తుడవు కమ్ము. నాకు నమస్కరింపుము. నన్ను అర్చింపుము. నీ మనస్సును నాతో నింపుము. తప్పక నన్నే పొందెదవు. ఇది ముమ్మాటికీ సత్యం. శపథము చేయుచున్నాను. నీవు నాకు అత్యంత ప్రియుడవు.

సత్యంతే - ఇది సత్యం. ఖచ్చితంగా నన్నే పొందుతావు. ఆ జగద్గురువు మీ జీవిత రథసారధి అయితే, మీకెందుకు అనుమానాలు వస్తున్నాయి, దుఃఖాలు వస్తున్నాయి. రాకూడదు. రావు కూడా.

**త్రిపదా గాయత్రి వామన తత్త్వం :-**

హేయం దుఃఖ మనాగతం - (పతంజలి యో.సూ 2 - 16) ఇంక దుఃఖాలు రావు. అది పతంజలి మహర్షి యొక్క వాక్కు. ఇంక ఇక్కడికి వచ్చిన తర్వాత దుఃఖాలు రావు. మరి మాకెందుకీ కష్టాలు మాష్టారూ. చ్యుతులవుతున్నారు ఆ స్థితి నుంచి.





దాని గురించి చెబుతున్నాను. మత్స్య, కూర్మ, వరాహ, నరసింహావతారం గురించి చెప్పాను. వామనావతారం ఈ ప్రక్రియ. ఇప్పుడు మీరున్న స్థితి ఆ బడుగు స్థితి. ఎదగలేదు. చిన్నగా ఉంది. అధ్యాత్మికత మీద రుచి. కాని ధైర్యం చేసి అడుగులు వేస్తే మూడడుగుల్లో ముల్లోకాలనీ దాటేస్తారు. మూడే అడుగుల్లో. నాలుగో అడుగు అఖ్ఖర్లా. త్రిపదా గాయత్రి. త్రిపదా అంటే ఈ వామన తత్త్వమే. వామనావతార ప్రక్రియ మూడే అడుగుల్లో దాటేస్తారు. మొదటి అడుగు మత్స్య,కూర్మ,వరాహ, నారసింహ స్థితులను దాటుట. మత్స్యావతారం-- ఇంద్రియ నిగ్రహం, మత్స్యం రుచి కోసం వెంపర్లాడి ఇరుక్కుంటుంది గాలానికి. ఇరుక్కోకండి మీరు ఈ ప్రపంచంలో. మీరు ఇరుక్కుని గురువుని ఎందుకు నిందిస్తారు? మనిషి తెలిసే ఎందుకు తప్పు చేస్తాడు? అది అర్జునుడు అడిగిన ప్రశ్న.

అథ కేన ప్రయుక్తోయం పాపం చరతి పూరుషః।
అనిచ్ఛనపి వార్ష్ణేయ బలాదివ నియోజితః॥ (గీత 3-36)
అర్థం: కృష్ణా! నరుడు పాపమాచరించుకు హేతువేమి? ఇష్టం లేకున్ననూ మనుజులు ఎవరో బలాత్కారముగా చేయించినట్లు పాపము లాచరింతురే? అనగా పాపాచరణకు కారణము బాహ్యమా? ఆంతరంగికమా?

ఇది తప్పని తెలుసు. అయినా చేస్తాం. ఒక నెల రోజుల పాటు యోగాభ్యాసం నేర్చుకున్నాం. నేర్చుకున్న తర్వాత గుడి కట్టడం గంట వాయించేయడం. నేనెందుకో చేయలేక పోతున్నాను మాష్టారూ అంటారు. ఎందుకు చేయలేక పోతున్నావు అంటే ఇష్టంలేదు కనుక చేయలేక పోతున్నావు. గురువు ఏం చేస్తాడు దానికి. గురువు చెప్పాడు కదా ఇలా చేయాలి అని. మీ యొక్క బలహీనతలను దయచేసి గురువు మీద నెట్టకండి. నన్ను ఆశీర్వదించేయండి గురువుగారు. ఏ గురువూ ఎవర్నీ

ఆశీర్వదించి పైకెత్తలేడు. నువ్వు మారాల్సిందే. కాని మిమ్మల్ని తిట్టగలడు, మీరు చేసే తప్పుల్ని ఎత్తి చూపగలడు. మీరు బాధపడితే ప్రయోజనం లేదు, నా తప్పుల్ని చూపిస్తావా అని.

**పరశురాముడిగా ఖండించవలసినదే :-**

"రామో రామశ్చ రామశ్చ" దశావతారాల్లోని ఆ అవతారం గురించి చెపుతున్నాను. పరశురాముడు - శ్రీరాముడు - బలరాముడు అనేటటు వంటి రామో రామశ్చ రామశ్చ అంటారు. పరశురాముడంటే ఏమిటి? ఆ జ్ఞాన పరశువుతో ఈ కుంతలుంటాయే, ఈ కాంప్లెక్సెస్‌ని నరికేస్తాడు. 21 సార్లు నరికాడట. మన శరీరంలో ఖచ్చితంగా 21 సంస్కారాలు ఉంటాయి. 22వది లేదు. ఆ 21 అవే పిల్లలను పెడుతూ ఉంటాయి. అవి 21 కోట్లు అవ్వచ్చు. కాని 21 ఉంటాయి. అవి ఎప్పుడు మీరు పరిసమాప్తి చేసుకుంటారో అప్పటి వరకూ మీలో శ్రీరామతత్త్వం జాగృతం కాదు. శ్రీరామతత్త్వం ఎప్పుడు జాగృతమవుతుందంటే పరశురామ తత్త్వం సమర్పణ చేసుకుంటే. శివ ధనుర్భంగ మయిపోతే. రామాయణంలోని ఆ బిందువుని గురించి - ఆ చేతనత్వపు బిందువును గురించి మాట్లాడుతున్నాను. శరీరంలో దయచేసి ఆ బిందువును వెతుక్కోకండి. లేదు. ఏకాగ్రత బిందువులో ఎక్కడ ఉంటుంది. ఏకాగ్రత మనస్సులో ఉంటుంది. మనస్సెక్కడుంది? శాస్త్రవేత్తలకే తెలియదు మనస్సెక్కడుందో.

**పరశరాముడు - కర్మేంద్రియాలు :-**

మనసు యొక్క భౌతికంగా పనిచేసే భాగం మస్తిష్కం. మనస్సులో వచ్చే ఆలోచనలను మస్తిష్కంలో పట్టుకున్నాక, ఆ జ్ఞానం మీలో ప్రతిస్పందన చెందాక - మోటారు నెర్వస్ అంటే కర్మ క్షేత్రానికి సంబంధించినటువంటి



అంగాలు కదులుతాయి, ఉత్సాహవంతమవుతాయి. ఇవంతా మనసులో జరిగాక మస్తిష్కంలోకి వస్తాయి. అందుచేత మస్తిష్కంలో ఉన్నటువంటి పిట్యూటరీ గ్లాండ్, పీనియల్ గ్లాండ్‌లను పట్టుకుని ఆజ్ఞా చక్రమని, సహస్రార చక్రమని అంటే ఆ మూర్ఖత్వాన్ని మనమేం చేయగలం. జెమిని టి.వి.గాని, ఈ టి.వి.గాని మీ టీ.విలో లేదు. బయట ఎక్కడో ఉంది. అయితే మీ టి.వి. ఆ ఛానల్‌లో దాన్ని పట్టుకుంటోంది. అందుచేత ఆజ్ఞా చక్రాలవీ మీ శరీరంలో లేవు. బయటెక్కడో ఉన్నాయి. వాటి యొక్క ప్రతిరూపాలివి. ఇది లేకపోయినా అది ఖండితమవుతుంది. **పరశురామ తత్త్వం మీ కర్మేంద్రియాల యొక్క సమర్పణాభావాన్ని సూచిస్తోంది.** మీ కర్మేంద్రియాలు మీరు చెప్పినట్టు వినడం లేదు. మీరనుకుంటారు అవి వింటున్నాయని. అది భ్రమ మాత్రమే. ఏదీ రెండు గంటల పాటు కదలకుండా కూర్చోండి చూస్తాను. ఈ చిన్న విషయమే మీరు చేయలేరాయే. 14 రోజులు పచ్చికూరలు తినమంటే కారం లేకుండా మమ్మల్ని చంపేస్తున్నారు మాస్టారూ అని చాలామంది నాతో చెప్పారు. నిజానికి నేను మిమ్మల్ని బాగు చేస్తున్నా. మీ ఇంట్లో వాళ్ళు కారాలవి పెట్టి చంపుతుంటే మీకు వాళ్ళు మంచివాళ్ళే. పరశురాముడు రావాలి వధించడానికి. ఎవర్ని? మీలో ఉన్న కాంప్లెక్స్‌ని. ఈ దశావతార ప్రక్రియ ప్రతి నవరాత్రికి జరుగుతుంది. ప్రకృతిలో అవి సహజంగా జరుగుతాయి. మీ ఇష్టం వచ్చినపుడు చేసుకోటానికి వీల్లేదు. ఆ మాసంలో ఆ తిథుల్లోనే నవరాత్రులు జరుపుకుంటారు. మీకిష్టం వచ్చినప్పుడు మూడొచ్చేసింది మాష్టారూ మేం పెట్టేసుకుంటాం అంటే కుదరదు. మరి నవరాత్రులప్పుడు మాకు సెలవులు లేవు కదా. చాలా బ్రహ్మాండమైన ప్రశ్న వేసారు. నవరాత్రలప్పుడూ మీ కూతురికి పెళ్ళి చేయాల్సి వస్తే ఏం చేస్తారు? అప్పుడు సెలవులొస్తాయా? చెప్పింది అర్థమయిందా? **నవరాత్రులలో మాత్రమే**

**ప్రజ్ఞావతరణ జరుగుతుంది. మిగతా రోజుల్లో దానికి కావలసిన సాధన చేసుకుంటూ ఉండాలి.** డిగ్రీ రావాలంటే పరీక్ష మూడు గంటలు సరిగ్గా రాస్తే చాలుకదా. కాని దాన్ని సరిగ్గా రాయటానికి ఒక సంవత్సరం పాటు చదవాలి. పరీక్ష ముందు రెండు గంటలు చదువుతానంటే కుదరదు కదా. అందుకే నవరాత్రికి ముందు నుండే సిద్ధపడాలి. ఇక్కడకు వచ్చి మీరు ఊరికే వింటే ఏ లాభం? మీకు ముందే అన్నీ తెలియాలి. ఈ రోజు ఇది అవుతుందని. అందుచేత అమ్మవారి సాధనలో కూడా ఈ దశావతారాల ప్రక్రియ పెట్టారు.

**'ప్రధమం శైల పుత్రీచ ద్వితీయం బ్రహ్మ చారిణి'**

దేవీభాగవతంలో చదువుతాం కదా. మరి నోటికి రాలేదా! శైల పుత్రి అంటే ఏమిటి? ఖనిజ జగత్తునుండి ఆవిర్భవించింది. మనందరం కూడా మొట్టమొదటి ఖనిజ జగత్తునుండే కదా అవిర్భవించాం. అందుచేత దుర్గా సప్తశతి చదువుకున్నా, థియాసఫి చదువుకున్నా మత్స్య, కూర్మ వరాహ అవతారాల ప్రక్రియలు చేసుకున్నా బయో కెమిస్ట్రీ చదివినా ఇవే ఉంటాయి. పద్ధతంతే.

**మొదటి చరణం :-**

మొట్ల మొదట మనస్సు ద్వారా మీ జ్ఞాన, కర్మేంద్రియాల మీద ఆధిపత్యం వహించుట. అది మొదటి చరణం. అది లేకుండా ఏ విద్యా రాదు. భౌతిక విద్యకూడా రాదు. క్లాసులో కూచుని మనస్సెక్కడికో వెళ్ళిపోతే, భౌతిక విద్యా రాదు. అధ్యత్మిక విద్య యొక్క నియమాలే కాదు నేను చెపుతున్నది. ఏ విద్య నేర్చుకోవలన్నా ఇదే నియమాళి. ఏమిటా నియమాలు మీరు పాటించాల్సినవి? ముందు ప్రకృతిలో ఉన్నటు వంటి జ్ఞానాన్ని మీరు పట్టుకోగలగాలి మనస్సు ద్వారా. ప్రకృతిలో ఉన్న ఆ జ్ఞానాలు



రెండు రకాలుగా మనకు లభిస్తాయి. ఒకటి పుస్తకాల ద్వారా, రెండు దర్శనం ద్వారా. పుస్తకాలు ఎవరు రాస్తారు - ఈ ప్రకృతి నియమాలను దర్శించిన వాళ్ళు రాస్తారు. అంతేకదా. ఓ న్యూటన్ కాని, ఓ డాల్టన్ కాని, ఓ ఐన్‌స్టీన్ కాని ఈ ప్రకృతి శక్తుల నియమావళి దర్శించి వాటిని మనకు అందించారు. కాని మన ఋషులు ఓ అద్భుతమైనటు వంటి శాస్త్రాన్ని కనిపెట్టారు - పారాయణ- పాఠమాత్రేణ సిద్ద్యంతి- మీరు పారాయణ చేసుకుంటూ పోతే చాలు అల్లాగైపోతారని. కాని ఎప్పుడు, దాని మీద మనస్సు లగ్నం చేసి పారాయణ చేసినప్పుడు. అది మర్చిపోకండి. ఋషులు పాపం అమాయకులు. మీకు తెలుసనుకుంటారు.

ఎలా తెలుసనుకుంటారు. మావాడికి ఇంజనీరింగ్ సీటు రాలేదని ఒకడన్నాడు. దానికేముంది ఫలానా వాళ్ళు నాకు తెలుసు నేనిప్పిస్తానని అన్నాడు ఇంకెవడో ఒకడు. అంతకంటేనా నీ ఫోటో పెట్టుకు పూజిస్తా సీటిప్పిస్తే . శిరిడీ సాయి చిత్రపటం తీసేస్తాం. తప్పేం లేదది సరైందే. సాయి బాబా నుండి మనం కోరేది సీట్లేగా. సరే వాడు తీసుకెళ్ళాడు ఒకరి దగ్గరికి. అక్కడ ఆ వ్యక్తి అరవై వేల రూపాయలు ఇవ్వాలన్నాడు సీటుకి. దానికి మీరు సిద్ధమై వెళతారా? లేకపోతే తెలియదంటారా? ఇంజనీరింగ్ సీటు కావాలంటే డబ్బు కట్టాలనేది మీకు తెలియదా! నువ్వు సీటిప్పిస్తానన్నావు కాని, డబ్బు సంగతి నాతో చెప్పలేదని అన్నాడా ఎవడైనా. ఆ మాట ఎవడైనా అన్నాడు అనుకోండి. వాడినేమంటాం ? ఒకడు మా అమ్మాయికి పెళ్ళి సంబంధం కుదరడం లేదన్నాడు. సరే నే కుదిరిస్తా పదా అని తెలిసిన వాళ్ళ దగ్గిరికి తీసుకెళ్ళాడు. వాడేమన్నాడు? సరే మీ అమ్మాయి మాకు నచ్చింది కాని, రెండు లక్షలిమ్మన్నాడు. అంటే పెళ్ళి సంబంధం కుదిరిస్తావనుకున్నాను గాని, కట్నం ఇవ్వాల్సి వస్తుందని మాకు చెప్పలేదే అని ఏ పిచ్చివాడైనా అంటాడా. కాని ఆధ్యాత్మిక జగత్తులో

మాత్రం పాఠ మాత్రేణ సిద్ధ్యంతి - అంటే చదవగానే అంతా వచ్చేయాలి. ఆ మూర్ఖత్వాన్ని ఏమనాలి? ఎక్కడో తప్పుచేస్తున్నాము అని అర్థమవుతోందా! చదువుకుంటే చాలు వస్తుందిరా అంటాం. చదువు కోటానికి మీరు సీటుకు డబ్బు కట్టాలి, బట్టలకి డబ్బు కట్టాలి, ప్రయోగ శాలకి డబ్బు కట్టాలి. కాదా. నేను చెపుతోంది ఏంటో అర్థమవుతోందా? పాఠ మాత్రేణ సిద్ధ్యంతి అన్న మాటలలో ఋషుల యొక్క ఉద్దేశ్యం ఏమిటంటే పాపం వాళ్ళు వీడికి తెలుసు అనుకుంటారు ఇంకా చాలా తతంగాలు ఉన్నాయి తర్వాత అని. ఇక్కడేం చేయరు. మేము వచ్చేశాం మాష్టారూ, పాఠం చదివేశాం అంటే ఏమవుతుంది. పరశురామ తత్త్వం అదే. వుయ్ హావ్ టు గివ్ సంథింగ్. మీరు చాలా ఇవ్వాల్సి ఉంటుంది నేర్చుకోవాలంటే.

**నకిలీ వజ్రాల హారం :-**

ఒకడు భార్యకు వజ్రాల నక్లెస్ తెచ్చాడు. హాట్ నేను నమ్మను అంది. మీరు నాకెక్కడ వజ్రాల హారం తెస్తారు. తేలేదు అంది. కాదు నే తెచ్చాను అన్నాడు. సరే ధగధగ మెరిసే వజ్రాల హారం ఇచ్చాడు. వాడి దురదృష్టం రసీదు దాచడం మరిచిపోయాడు. రసీదులో పది రూపాయల నుంది ఖరీదు. వజ్రాల హారమేనా అది? అది వజ్రాల హారమవునా కాదా? ఎందుచేత కాదు? దానికి మీరు పెట్టిన ఖరీదు చాలా తక్కువ కాబట్టి. అలాగే ఐదు రూపాయలు, రూపాయి పావలా ఇచ్చి మీరేం కావాలని కోరుకుంటున్నారు. అటు ఏడు తరాలకి, ఇటు ఏడు తరాలకి ముక్తి కావాలని కోరుకుంటున్నారు. వస్తుందా ముక్తి! వుయ్ హావ్ టు పే ది ప్రైస్. మీరు ఏది పొందదలచుకొన్నారో దానికి తగిన పెట్టుబడి లేకపోతే మీకు ఖచ్చితంగా నకిలీదే వస్తుంది. అసలైంది మీకెలా వస్తుంది.



**అర్జునుని ఏకాగ్రత రావాలి :-**

పాఠ మాత్రేన సిద్ధ్యంతి అని ఋషుల వాక్కు. అందుచేత ఈ నవరాత్రులలో మీరు చేస్తున్న సాధన మీద మనస్సు పూర్తి లగ్నం చేసి చేయండి. మళ్ళీ పిచ్చిపనులు చేయకండి. ఇంటికెళ్ళిపోయి ఏ సాధనలూ చేయవద్దు. ఇక్కడ సాధన చేస్తున్నప్పుడు మాత్రం పరిపూర్ణమైన ఏకాగ్రతతో చేయండి. పక్కవాడు చేయనీయట్లేదు మాష్టారూ. అసలు పక్కవాడు మీకెందుకు కనిపించాలి. ఒకసారి ద్రోణాచార్యుల వారు తన శిష్యులకి పరీక్ష పెట్టాడు. కథ తెలుసు కదా. చెట్టు కొమ్మ మీద ఉన్న చిలక కన్ను కొట్టాలన్నాడు. అందరిని పిలిచాడు. ఏం కనిపిస్తోంది అంటే, అందరూ మాకన్నీ కనిపిస్తున్నాయని చెప్పారు. ఒకళ్లిద్దరు మాత్రం శిరస్సు కనిపిస్తోందన్నారు. మిగతాదేదైనా కనిపిస్తున్నాయా అంటే లేదన్నారు. అయితే మీరెవరూ పనికిరారు. ధనుర్బాణాలు అక్కడ పెట్టేసి వెళ్ళిపొండన్నాడు ద్రోణాచార్యుడు. ఒక్కడు మాత్రమే చెప్పాడు ఏం కనిపిస్తోందట వాడికి? చిలకా కనిపించడం లేదు, ద్రోణాచార్యుడూ కనిపించడం లేదు. ఎవ్వరూ కనిపించడం లేదు. ఒక్క కన్ను మాత్రమే కనిపిస్తోందన్నాడు. అదెందుకు మీరు చేయలేకపోతున్నారు. మనస్సు ఎక్కడెక్కడో తిరుగుతుంటుంటుంది. కోర్కెల భాండారాల చుట్ట ఇంత పెద్దది పెడతారు. పెట్టుకోండి. నేనేం వద్దనను. కాని దానికి మూల్యం చెల్లించండి.

**శాంత స్థితిని సూచించే యోగుల కళ్ళు :-**

ఆ మానసిక స్థితియే పరశారామ స్థితి. దృష్టిని మీఆజ్ఞా చక్రం దగ్గర ఉంచుకొని అంతా మర్చిపోయి,హాయిగా నిశ్చింతగా ఆ మౌనంలోకి ప్రవేశించండి. బాబాను గురించి ఆలోచించవద్దు, దత్తాత్రేయుడిని గురించి

ఆలోచించవద్దు. రామకృష్ణుని గురించి గాని మంత్రాల గురించి గాని ఆలోచించకుండా ఆ మౌనంలోకి ప్రవేశించండి. పరిపూర్ణమైన శక్తిని ఉపయోగించండి ఆమౌనంలోకి వెళ్ళటానికి. ప్రొద్దున్నే ఉత్తినే కూర్చోవటం కాదు. ఆ మౌనంలో నుంచి అనంతమైనటువంటి శక్తి బహిర్గతమౌతుంది.

"స్పీచ్ ఈజ్ సిల్వరి - సైలన్స్ ఈజ్ గోల్డెన్" ఆ మౌనంలో అసంభవము అనేది ఉండదు. ఏదైనా జరిగిపోతుంది అక్కడ. తక్షణమే జరిగిపోతుంది. మరి జరగటంలేదే మాష్టారు - అంటే మీరు మౌనంలోకి వెళ్ళటం లేదు. దాని లక్షణం ఇది. ఆ మౌనం మీలోనే ఉంది బయట వెతుక్కోకండి. మీకు యోగుల కళ్ళు చూస్తే తెలుస్తుంది అది. మిగిలింది చూడరు వాళ్ళు. ఆమౌనాన్ని మాత్రమే చూస్తారు వాళ్ళు. వాళ్ళ కళ్ళలోకి చూస్తే ఆ తేడా మీకు తెలిసిపోతుంది. అంచేతే వాళ్ళ ముందుకు వెళ్ళగానే మీకు శాంతి వచ్చేస్తుంది. ఎందుచేత - వాళ్ళు ఆ పరమ శాంత స్థితిలో ఉన్నారు కనుక. కారం నోటికి రాసుకుంటే మంట పుట్టినట్టే, తీపి నోట్లో పెట్టుకుంటే తియ్యగా ఉన్నట్టే, ఆ మౌన స్థితిలో ఉన్నటువంటి వ్యక్తుల దగ్గరకు వెళితే, ఆసంకల్పితంగానే, వారి సమక్షంలో మీకు శాంతి వచ్చేస్తుంది.

**భారతీయుల - అజేయత్వం :-**

"- తత్సన్నిధౌ వైరత్యాగః-" పతంజలి యోగ సూత్రాలలో చెపుతాడు. వారి సన్నిదిలో వైర భావాలు పోతాయి. శాంత స్థితి వస్తుంది. మీరు నిజంగా అలాగే ఉండండి. అలా ఉంటే మీ మీద ఏ బాణాలు పనిచెయ్యవు. అలాంటి వెయ్యి మంది వ్యక్తులు ఒక దేశంలో ఉంటే ఆ దేశాన్ని ఏ శత్రువులు దురాక్రమణ చెయ్యలేరు ఆసంభవం అది. అజేయత్వానికి సూత్రమది. భారతీయ ఆత్మను, భారతీయ సంస్కృతిని



అందుచేతనే ఎవరు దురాక్రమణ చెయ్యలేకపోయారు. శత్రులు వచ్చారు. సమిసిపోయారు. ఎందుచేతంటే ఋషులలో ఉంది ఆ అజేయత్వం. అందుచేత మీరు కూడా మనస్సులు మార్చుకుని ఆ అంతర్ యాత్ర మొదలుపెడితే మీరు అజేయలు అయిపోతారు. మిమ్మల్ని ఎవరు ఏమీ చెయ్యలేరు. విశ్వామిత్రుడికి, వశిష్టుడికి మధ్య జరిగిన గంగరగోళం అదే. విశ్వామిత్రుడు తనకు తెలిసిన బాణాలన్నింటిని వశిష్టుడి మీద వేశాడు. ఒక్క బాణమూ తగలలేదు. ఆకాశానికి మీరు ఎన్ని బాణాలు వేస్తే ఆకాశానికి ఏమౌతుంది? ఆకాశంలో మంట మండిస్తే ఏమౌతుంది? నీళ్ళు పోస్తే ఏమౌతుంది? వారుణాస్త్రం వేస్తే, ఆగ్నేయాస్త్రం వేస్తే ఏమౌతుంది? ఆకాశానికి ఏమవదు. అస్త్రం మండినంత సేపు మండుతుంది తర్వాత ఖాళీ.

**వజ్రాన్ని వజ్రంతోనే కొయ్యాలి :-**

ఆ మౌన స్థితి యొక్క గొప్పతనం మీకెందుకు అర్థం కావటం లేదు? ఆ శాంత స్థితి, ప్రశాంత స్థితి, అభయ స్థితి - ఇంక అక్కడ మీకు భయం ఉండదు. మీకు భయము ఉంది అంటే మీరు ఆ స్థితిలో లేనట్టేగా. ఆ స్థితికి వెళ్ళటానికి మీరు ఏం చెయ్యాలి అంటే - ఏమీ చెయ్యకుండా ఉండటమే కావాలి. ఏ మంత్ర జపం చెయ్యాలి? అసలు ఈమంత్రాలు అన్నీ ఎందుకు? మరైతే ఈ యజ్ఞాలు, అవీ ఎందుకు చేస్తున్నాము. ముల్లును ముల్లుతోనే తీయాలి కనుక.

మీకు ముల్లు గుచ్చుకుంది. ముల్లు తీస్తేనే కదా బాధ పోయేది. బాధ పోతేనే కదా మౌనంలోకి వెళ్ళేది. అందుచేత ఈ వాగాడంబరం వల్ల, మాటల వల్ల, బాహ్య ప్రపంచంలో ఉన్నటువంటి పదార్థం, పదార్థం అంటే వాక్కు అవన్నీ మిమ్మల్ని భంగం చేస్తున్నాయి కనుక ఈ యజ్ఞాలు,

మంత్రాలు వాటిని తీసేస్తాయి. తీసేసాక ఏం చేయాలి ఆ ముల్లుని - పారేస్తాము. అప్పుడే మీకు ఆ శాంత స్థితి వస్తుంది. ఆ శాంత స్థితి వచ్చాక ఇంక కావల్సింది ఏముంటుంది? ఆ ప్రశాంత స్థితిలో ఏం జరుగుతుంది. రామాయణాన్ని కనుక మీరు జాగ్రత్తగా చదివితే రామాయణ మొత్తం మీద రాముడు మాట్లాడిన మాటలు పదో, పదిహేనో ఉంటాయి. నేను లెక్క పెట్టలేదు అనుకోండి. కాని పండితులు చెప్పినది ఓప్పే అయి ఉంటుంది కదా. అందరూ ఉపన్యాసాలు ఇస్తారు కాని రాముడు చేయాల్సింది మాత్రమే చేస్తాడు. ఎప్పుడూ ఆ పరమ శాంత స్థితిలోనే ఉంటాడు. రావణాసుడి దగ్గరా ఆ పరమ శాంత స్థితే. పట్టాభిషేకం జరగ బోతుందన్నా ఆ శాంత స్థితే. పట్టాభిషేకం ఆగిపోయి అడవులకు వెళ్ళాలన్నా అదే శాంత స్థితి. లక్ష్మణుడికి దెబ్బ తగిలి చనిపోతాడు అన్నా ఆ శాంత స్థితే. హనుమంతుడు సంజీవిని తీసుకు వచ్చి ఆయన్ను బ్రతికించినా అదే శాంత స్థితి. "ఆత్మా రామ స్థితి" దాన్ని పట్టుకోవాలి మనం. ఆ మౌనం, ఆమౌనం వల్ల ఏమౌతుందంటే, మీరేదంటే అది జరుగుతుంది. రామబాణం అంటే అదే. బాణం వేస్తే ధనామని చప్పుళ్ళేం అవ్వవు. మౌనంలో ఉన్నటువంటి వాక్కుకి ఆ శక్తి ఉంది. ఆ మౌనంలో ఉన్నటువంటి వాక్కే "రామబాణం" ఏమంటే అది జరుగుతుంది. శిరిడీ సాయి గనుక నువ్వు ఇక్కడ ఉండిపో వారం రోజులు అంటే ఉండిపోవాలి. నువ్వు తక్షణమే వెళ్ళిపో అంటే వెళ్ళిపోవాలి. అంతే. కారణం ఏంటి? ఆయన ఆ మౌనంలో ఉండి మాట్లాడుతాడు కనుక. అందుచేత మౌనంలో మనం మాట్లాడేటప్పుడు మనకు నచ్చిన మాటలు మాట్లాడరు. వాళ్ళు ఏది మాట్లాడితే అదే ఒప్పు. దాన్ని అభ్యాసం చేసుకోండి.

శ్రీరామ తత్త్వం- 'ఆ ఆత్మారామ తత్త్వం' అది భారతీయుల యొక్క సొంతం. అలాంటి వ్యక్తులు ఎక్కడెక్కడ ఉన్నారో అక్కడ అది రామ



రాజ్యమే. అయితే రామరాజ్యంలో నా ఇష్టం వచ్చింది జరిగిపోతుందా? అదా నేను చెప్పింది. మీరు మౌనంగా ఉంటే మళ్ళా మీ ఇష్టమేమిటి అక్కడ - మీరైనా ఉండాలి లేకపోతే మౌనం అయినా ఉండాలి. ఇంక మీ ఇష్టాయిష్టాలతో ప్రమేయం లేదక్కడ. ఆ మౌన స్థితిలో ఉన్నప్పుడు 'మీరు' లేరక్కడ. అయితే ఎవరున్నారు - తెలియదు మనకి. ఋషులు ఏదో చెపుతారు. ఆత్మ ఉంది, పరమాత్మా ఉంది అంటారు. అది మనకు తెలిస్తే కదా. ఏదో తెలిసినట్టు పెద్ద ఫోజులు కొడతాము. కాని మనకు తెలియదు ఎవడున్నాడో. అంచేత మిమ్మల్ని చాలా సార్లు అడిగాను. శాంత స్థితిలో లేకపోతే కనీసం ఉన్నట్టు నటించండని. అక్కడ రాగాలు ఉండవు, ద్వేషాలు ఉండవు, ప్రేమలు ఉండవు. ఏమీ ఉండవు. మరి ఏముంటుంది అక్కడ - ఏముండాలో అది ఉంటుంది అక్కడ. సరైన ప్రవర్తన ఉంటుంది. ఏది ఉచితమో అదే ఉంటుంది. ఏది జరిగితే అదే సరైంది.

**యోగక్షేమం వహామ్యహమ్ :-**

మీకే ఆ ఫలితాలు తెలుస్తాయి. అక్కడ యోగమూ ఉంటుంది. క్షేమమూ ఉంటుంది. ఏం పోదు మీకక్కడ. ఇంకా కలుస్తుంది. మూడు లోకాల అధిపత్యం ఉందక్కడ. ఆ మౌనంలో ఉన్న ఋషులు చెప్పిన మాటలవి. ఆ శ్రీరామతత్త్వం అదే. అందుకే నిరంతరం రామనామం చేయమనేది. దానికి సాయి అనేటటువంటిది కలిపారు. సాయి అంటే తల్లి అని అర్థం. తల్లితో కూడినటువంటి రామతత్త్వం. దానినే ఆది శంకరాచార్యులవారు సౌందర్యలహరిలో

**శివశ్శక్త్యా యుక్తో యది భవతి శక్తః ప్రభవితుం**
**నచేదేవం దేవో నఖలు కుశలః స్పందితుమపి!**
**అతస్త్వా మారాధ్యాం హరిహర విరించాదిభి రపి**
**ప్రణంతుం స్తోతుం వాకథ మకృత పుణ్యః ప్రభవితుం!!(సౌ॥)**

ఆ శివ శక్తి అన్నా, సాయిరాం అన్నా ఒకటే. ఏ వాక్కుతో అన్నా ఒకటే. దేశ కాల పరిస్థితులను బట్టి పేర్లు మారుతుంటాయి. వాటర్ అన్నా, పానీ అన్నా, నీరు అన్నా ఒకటే కదా. ఆ మౌన వ్యాఖ్యా ప్రకటిత పరబ్రహ్మ తత్త్వం. ఆ మౌనంలోనే పరబ్రహ్మ తత్త్వం ప్రకటీకృతమవుతుంది. చూసుకోండి మీరు. మాటల ద్వారా ఆ పరబ్రహ్మ తత్త్వం రాదు. ఆప్తకామః అంటే అన్ని కోరికలు తీరిపోతాయి అక్కడ. ఏం కోరినా జరిగిపోతుంది అక్కడ. కాని ఆ మౌనంలోకి వెళ్ళాక మాత్రమే. అయితే ఆ మౌనంలోకి వెళ్ళడానికి మీరేం చేయాలి! మీరు అభ్యాసం చేయాలంతే. సులభమైన, తేలికైన అభ్యాసం చేసుకోండి. మీరెంత తీవ్రంగా చేసుకోగలిగితే ఈ విజయదశమి మీకు అంత అద్భుతమైనటువంటి విజయదశమి అవుతుంది. చేతనత్వ విజ్ఞానం యొక్క క్లాసులు చెపుతున్నాను. ఇవంతా ప్రాక్టికల్ టిప్స్. అంటే ఆచరాణాత్మక మైన సూత్రాలు. ఎవరైనా చేసుకోవచ్చు దీన్ని. దీనికే చదువు సంధ్యలూ అక్కర్లేదు. మీరేం చదువుకున్నారు. మీ పృష్ఠ భూమి ఏమిటి?...... మౌనంగా ఉండటానికి ఏం కావాలి? ఏ భాష కావాలి? మాట్లాడానికి అయితే భాష కావాలి కాని, మౌనంగా ఉండటానికి భాష ఎందుకు? పక్కవాడు మాట్లాడిస్తున్నాడు మాష్టారూ అంటారు! మీ దృష్టి ఎప్పుడూ పక్కవాని మీద ఉంటే ఎలా? చాలా మందికి మనస్సులో మెదిలేది ఏంటంటే మా ఇంట్లో వాళ్ళు రాలేదండి. ముందు వాళ్ళకి చెప్పేసి వస్తాను అంటారు. అది వద్దు. ముందు మిమ్మల్ని మీరు సరి చేసుకోండి. మీరు నేర్చుకుంటే చాలు. మీరు ఇంకొకళ్ళకు చెప్పక్కర్లేదు. ఎవరికి ఎప్పుడు ఏ జ్ఞానం రావాలో, అప్పుడు ఆ జ్ఞానం వారి అర్హతలను బట్టి వస్తుంది. వాళ్ళు నేర్చుకున్నారా లేదా, వాళ్ళు వింటున్నారా లేదా ఇదా ఇన్నాళ్ళ బట్టి మీరు వింటున్నది. దయచేసి ఇతరులకు చెప్పడానికి ప్రయత్నించకండి. మీరు నేర్చుకోండి. మీరు వృద్ధిలోకి వచ్చి, ఆత్మబల సంపన్నులై మీరు ఆ



స్థాయికి వెళ్ళగలిగితే మీ దగ్గరికే వచ్చి అందరూ అడుగుతారు. ఈనాడు ఆశ్రమాల్లో అంతటి వ్యక్తులు లేరు కనుకే ఎవరూ వెళ్ళడం లేదు.

ఆత్మ జ్ఞానం రావాలి అంటే సర్వ సమర్పణ చేయాల్సి ఉంటుంది మీరు. చిన్న గడ్డిపోచను మిగుల్చుకున్నా మీకు ఆత్మజ్ఞానం రాదు. అసంభవం అది. మూల్యం చెల్లించటానికి మీరు సిద్ధమైన క్షణంలో మీకు వస్తుందది. తక్షణాత్ 'తీవ్ర సంవేగానాం ఆసన్నః'(పతంజలి యోసూ॥ 1-21) తీవ్రమైన సంవేగం ఉంటే ఈ క్షణంలోనే వస్తుందది. మీకది లేదాయే.

మీకెప్పుడూ నేను బీర్బల్ కథ చెపుతుంటాను కదా. బియ్యం, నీరు పోసిన గిన్నెను పైన చెట్టుకు వేలాడ దీసి కింద అగ్గిపుల్లలు ఎన్ని గీస్తే మాత్రం అది ఎప్పటికి ఉడుకుతుంది. మీరు అలాగే గీసుకుంటూ కూర్చోండి. ఎన్ని నవరాత్రులు వెళ్ళిపోతాయో మీకు. అందుచేత ఆ తీవ్రమైనటువంటి సంవేగం తెచ్చుకోండి. విశ్వ ప్రణాళికను అర్థం చేసుకోండి. ఎందుకు పుడుతున్నామో, ఎందుకు చస్తున్నామో తెలియనంత వరకు ఏ సాధనా మీకు పనికిరాదు. కారణం తెలియాలి. అది తెలుసు కోటానికే ఋషులు అనేక జ్ఞాన, విజ్ఞానాలు అందించారు. దాన్ని ధ్యానంలో మనం నేర్చుకోవచ్చు. జ్యోతిష్య శాస్త్రంతో నేర్చుకోవచ్చు. మణులతో నేర్చుకోవచ్చు. వన ఔషధులతో నేర్చుకోవచ్చు. ఎందుకు పుట్టామో? అసలు ఎందుకు పుట్టామో తెలియకుండా నాకు కంప్యూటర్‌లో సీటు వస్తుందా, నేను కోటీశ్వరుని అయిపోతానా, మా అమ్మాయికి పెళ్ళై పోతుందా, మా అబ్బాయికి పిల్లలు పుడుతారా మాష్టారూ - పెళ్ళైవుతుంది, పిల్లలు పుడుతారు, అన్నీ అవుతాయి. అయ్యాక ఏమవ్వాలి అని.

ఎంతకనీ, ఎన్నాళ్ళనీ చక్రం తిప్పుతారు మీరు . తిప్పుకోండి మీ ఓపిక. ఎవరి రుచి వాళ్ళది. మీ రుచిని నేను ఆక్షేపించడం లేదు కాని

ఇంతకంటే పెద్ద రుచి ఒకటి ఉన్నదని కదా ఇక్కడికి వచ్చారు మీరు. లేకపోతే ఎందుకు వచ్చారు మీరు! అన్నీ వదులుకుని ఇక్కడకు ఎందుకు వచ్చారు మీరు. అంటే ఖచ్చితంగా ఎక్కడో మీ లోపల అంకురం ఉదయిస్తోంది. దాన్ని ప్రోది చేసుకోండి. నేను చేసే పిచ్చిపనులన్నీ చేస్తూనే ఉంటాను. ఆత్మజ్ఞానం వచ్చేయ్యాలి నాకు అంటే రాదు. దానికి నేనేం చెయ్యలేను. మీకు దగ్గర మార్గాలు చెప్పే ఆశ్రమం మాత్రం ఇది కాదు. కాని చెప్పింది చేస్తే మాత్రం మీకు తక్షణమే ఆత్మజ్ఞానం వస్తుందని ఖచ్చితంగా చెప్పగలను. ఈ క్షణంలోనే వస్తుంది. ఇది మీకు అర్థమయితే మీరు ఆత్మజ్ఞానులే.

నేనేం చేయలేకపోతున్నాను మాష్టారూ అని ఎందుకు నటన? మిమ్మల్ని ఏం చెయ్యద్దనే కదా అంటున్నది. మీరు చెయ్యాల్సిందల్లా మౌనంలో ఉండడమే. ఆశ్రమంలోనే వచ్చి ఉండాలా? మౌనంగా ఉన్నవాడు ఎక్కడన్నా మౌనంగానే ఉండవచ్చు. అందుకే దుర్గా సప్త శతిలో ఏం చెవుతాడు? 'అగ్ని మధ్యే' అగ్ని నాలుగు వైపులా మండిపోతున్నా, దుర్గా సప్త శతి చదువుకోవచ్చు. నేను స్నానం చేసి పట్టుబట్టలు కట్టుకుని చేయాలా మాష్టారూ అని అడిగితే నేనేం చెప్పేది. దుర్గా సప్త శతిలోనే రాసుందది.

కారాగృహంలో రాజు బంధించ బడినప్పుడు ఇది చదువుకో అని చెప్పబడింది. కారాగృహంలో భగవంతుని చిత్రపటాలు ఏమైనా పెడతారా? మరి అక్కడ చదువుకోవచ్చని చెబితే - నేను స్నానం చేయలేకపోయాను కనుక ఇది చేయను - అని మీరు అంటున్నారంటే మీరు చాలా మంచివాళ్ళు. ఎందుచేతనంటే మీరు స్నానం చేసేసి సాయి బాబా లాగా ఖండయోగం చేసేసి, పేగుల్లోని మలానంతా తీసి ఎండబెట్టే సమర్థులు అన్నమాట. స్నానం చేసి పట్టుబట్టలు కట్టుకుని కూర్చుని చేస్తే మీ కడుపులో



ఉన్న మలం ఎక్కడకు పోతుంది. అలా అని స్నానం చేయకుండా పారాయణాలు చేయమని నేనడం లేదు. స్నానం చేయలేదు కనుక పారాయణ చేయను అనే భ్రాంతి దర్శనం వద్దు. సమయానికి వచ్చేయండి. చేతనైనంత వరకూ చేయండి.

**మౌనం - శాంతి :-**

ఆ "పరమశాంతి సుఖ నిధాన దివ్యరామనామ్" ఆ పరమ శాంత స్థితికి తీసుకెళ్ళేటటువంటి నామం. అది మీకు అశాంతిని కలుగచేస్తోంది. అదే తమాషా. అంటే పంచదార చేదుగా ఎప్పుడు ఉంటుంది అంటే జ్వరం వచ్చినప్పుడు. రామనామం మీద మీకు రుచి ఎందుకు కలగడం లేదంటే జ్వరంగా ఉంది కనుక. కాని దీని మీద రుచి మీరు పెంపొందించు కోగలిగితే జ్వరాలు పోతాయి, అన్ని భవరోగాలు పోతాయి. తక్షణమే పోతాయి. కాని మీరు తక్షణ మౌనంలోకి వెళ్ళిపోవాలి. మౌనం అన్నా, శ్రీరామ తత్త్వం అన్నా ఒకటే. ఇవాళ చెప్పింది అదే. ఒక్కసారి మళ్ళీ అంతా గుర్తు చేసుకుందాం. **మత్స్యావతారమంటే అహంకార మమకార నాశనం, కూర్మావతారమంటే ఇంద్రియాలు బహిర్గతాలు కాకుండా అంతర్ముఖం చేసుకోవడం, వరాహావతారం అంటే అంతర్ముఖం చేసుకున్న ఇంద్రియాలలో వెలుగును చూడగలగడం వర + అహం = గుడ్‌మార్నింగ్. అంటే సౌభాగ్య సూర్యోదయం అన్నారు శ్రీరామ శర్మ ఆచార్య. స్వగురు దర్శనమంటాం. గురువంటే అర్థం ఏమిటి? అంధకారాన్ని పొగొట్టేవాడు.** అంటే వెలుతురేగా. అంటే వరాహావతారమేగా. అంటే పందులన్నీ గురువులేగా? వరాహం అంటే పందేగా, కాదా! మరైతే వరాహం అని దానికి ఆ పేరు ఎందుకు వచ్చింది? నేను చెప్పానుగా ముచ్చలగుంట దగ్గర వెలుతురు నిచ్చేటటువంటి న్యూరాన్స్ ఉంటాయి. ఈ పది అవతారాలు గురించి చెప్పేశాక, టేప్ చేసిన క్యాసెట్ ఉంది అది

చూపిస్తాను. అందుచేత వరాహావతారం అంటే ఏమిటి అన్నా మాట. మీకు ఆ వెలుగు కనిపించాలి. కళ్ళు మూసుకున్నాం, శాంత స్థితిలో ఉన్నాం, బాహ్యమైనటు వంటిది ఏది మీకు కనిపించకూడదు.

కళ్ళు మూసుకోగానే శిరిడీ సాయి విగ్రహం కనిపించింది మీకు. అంటే ఏ చక్రం క్రియావంతంగా ఉంది! మణి పూరకం. బాహ్య జగత్తులో ఉన్నారు మీరు. కాకపోతే కళ్ళు మూసుకుని బాహ్య జగత్తులో ఉన్నారు. అంచేత ఆ లోపలున్నటువంటి ఆ చీకట్లు పోయి ఆ వరాహావతారం ఎప్పుడైతే వస్తుందో తర్వాత ! ఏం వస్తుంది? - నరసింహస్థితి - అంటే ఏంటి అది? ఆధ్యాత్మికతకు అడ్డు తగిలేది, గడపలోపలికి రానివ్వకుండా చేసేది. ఏ గడప దాటి లోపలికి రావాలి. మనసనే గడప దాటి లోపలికి రావాలి. మనసు దేని ద్వారా నిర్మితమవుతుంది? ఆహారం ద్వారా నిర్మితమవుతుంది. ఆహారం మనసుగా మారుతోందెక్కడ. ఇంటెస్టైయిన్స్‌లో మారుతుంది. ఎందువల్ల అంటే అహం అక్కడ జీర్ణమవు తుంది కనుక. **అందుచేత మీ మనస్సు యొక్క గడప ఎక్కడుంది?** ప్రేగుల్లో ఉంది. అదీ గడప. అదీ చీలుస్తాడు నరసింహ అవతారం. అందుకు దాన్ని మీరు చీల్చుకోవాలి. అందుకు మిమ్మల్ని పచ్చి కూరలు అహారంగా తినమనేది. ఉత్తినే కాదు. సగం పచ్చికూరలు, సగం ఉడికించిన ఆహారం తీసుకోవాల్సిందే. ఎలా అలవాటు పడతారో మీ ఇష్టం. నరసింహావతార ప్రక్రియే పచ్చి ఆహారమంటే. పచ్చి కూరలు తినగలిగితే, కందమూలాలు తినగలిగితే వచ్చేస్తుందది. ప్రతి ఋషి అదే చేశాడు. మీరూ అదే చేయాలి. మీకు తెలియడం లేదు మీరెంత గొప్పవాళ్ళో. వచ్చిన గొడవది. మీరందరూ కూడా అనేక జన్మల నుంచి ఈ మార్గంలోనే ప్రయాణం చేస్తున్నారు. లేకపోతే ఈ మాటలు వినరు. ఏదో కారణంతో వస్తారిక్కడికి. బాహ్య కారణాలేవో ఉంటాయి ఇక్కడకు రావటానికి.



మీరా వాతావరణాన్ని నిర్మించుకోండి. ఇంటి దగ్గర కూర్చుంటె మీకా వాతావరణం వస్తుందా. ఇక్కడకు వచ్చి, దానికి తగిన వాతావరణం నిర్మించుకోండి. కసకసా కూరలు తరుగుతారు. దాని గురించి సత్య సాయిబాబా చాలా అద్భుతంగా చెప్పాడు. కూరలు తరిగేస్తున్నప్పుడు అహంకారం తరిగేస్తున్నాము అనుకోండి అన్నాడు. కాని అలా అనుకుంటూ తరిగా మనుకోండి మీ వేలు తెగిపోతుంది జాగ్రత్త. తెగాక నా దగ్గరకు వచ్చింది. మాష్టారూ కూరలు తరుగుతుంటే నా వేలు తెగింది అని ఏ పని చేసినా శ్రభంగా చేయండి. జాగ్రత్తగా చేయండి. పరధ్యాన్నంగా మాత్రం చేయద్దు. అందుచేత నరసింహావతారం అంటే ఏమిటి? పచ్చి కూరలు తినడం వల్ల మనస్సులో ప్రేగుల ద్వారా వచ్చేటటువంటి మార్పు. ఎంత అద్భుతమైనటువంటి మార్పు అంటే మీ ప్రేగులు బయటికి తీయవచ్చు - శిరిడీ సాయి అదే చేసేవాడు - ఖండయోగం - ప్రేగులనే కాదు అన్ని అవయవాలను పక్కన పెట్టేయచ్చు. నేర్చుకోండి అది. ముక్క ముక్కలుగా చీల్చి చెండాడేసి, మళ్ళీ దాన్ని అతికించ వచ్చు. అదీ నరసింహావతారం. తర్వాత ఏం చెప్పాను?

వామనావతారం. వామనావతారం అంటే ఏమిటి? ముందు చిన్న బిందువుగా ఉండే ఆ మౌనం మెల్లిమెల్లిగా పెరుగుతుంది. దాన్ని మూడువ అడుగుల్లో దాటేయాలి. మొదటి చరణం, రెండవ చరణం, మూడవ చరణం తో అయిపోవాలి. నాలుగో చరణం ఉండకూడదు. వామనావతార ప్రక్రియను మీరు మూడే మూడు అంచెల్లో దాటేయాలి. అదికూడా మీ మస్తిష్కంలో జరుగుతుంది. ఛత్రం, కుడికాలు పైకెత్తడం...... వాటికి చాలా అర్థాలున్నాయి. వాటిని గురించి తర్వాత చర్చించుకుందాం. కాని భౌతికంగా మీరేమీ చెయ్యక్కర్లేదు. ఆ మానసిక స్థితి మీకర్థమైతే మెల్లిమెల్లిగా మీలో ఉన్నటువంటి ఆ మౌన స్థితి ఎదుగుతుంది. ఎదిగాక ఏమౌతుందది?

పరశురామస్థితిలోకి వెళుతుంది. పరశురామస్థితిలో ఏం జరుగుతుంది? ఖండన - 21 సార్లు జరుగుతుంది. సమర్థ సద్గురు స్పర్శ ధ్యానంలో మీరు చేసే 21 ఓంకారాలు అవే. దాంట్లో పరశురామావతార ప్రక్రియ ఉంది. అది దీనికి పునాది. ముందు అది చేసుకుంటూ ఉంటే ఇది అని తర్వాత చెప్పవచ్చు. శ్వేతకేతు - తత్వ మసి - అన్నాడు. ఎప్పుడు? ఆయన అనేక సాధనలు చేసి వచ్చిన తర్వాత చెపితే అర్థమయిందది. అది చెపుతూనే ఉన్నాగా - అహం బ్రహ్మాస్మి - ఏం అర్థమైంది? అవి అర్థమవ్వాలంటే మీ ఆహారంలో మార్పు రావాలి, మీ మానసిక స్థితిలో మార్పు రావాలి, మౌనంగా ఉండే క్షణాలు పెరుగుతూ ఉండాలి. ధ్యానం చేసే ముందు 21 ఓంకారాలు ఉచ్ఛరించాలి. ఆ 21 (కుంఠలు) కాంప్లెక్సులని ఖండించాలి. ఇనిఫిరియారిటి కాంప్లెక్స్ అని, సుపీరియారిటీ కాంప్లెక్సని ఉంటాయి. తర్వాత మీకు చెబుతాను అవి ఎలా అభివృద్ధి చెందుతాయో.

నేనేం చేయఖర్లేదు మాష్టారూ అంతా గురువుగారే చూసుకుంటారు. పరమ సుపీరియారిటీ కాంప్లెక్స్ అది. ఆ మాట ఎలా చెప్పాడు వాడు? పెద్ద అనామకుడిలా చెప్పాడు. కాని వాడి ఉద్దేశ్యం ఏంటి? మీరు వాణ్ణి గుర్తించాలని. లోపల చాలా చాలా గందర గోళాలు జరుగుతాయి. మీ మాటలు, మీ చేతలు మీకు తెలియకుండానే మీ అహంకారాన్ని ప్రకటీకృతం చేస్తాయి. నిజంగానే మీకు ఆ అహంకారం వచ్చేసింది అనుకోండి. గురువు చూసుకోగలడు. మీరేం చెయ్యఖర్లేదు. 21 ఓంకారాలలో ఉన్నటు వంటి ఆ పరశురామ స్థితిని అర్థం చేసుకోవాలి. పరశురాముడి ధనస్సు ఎవరిది? విష్ణువుది. రాముడు ఎవరి ధనస్సు భంగం చేసాడు? శివుడిది. అటు శివుడి ధనస్సును, ఇటు విష్ణువు ధనస్సును రాముడు ఆ పరమశాంత స్థితిలో, శివాస్థితిలో భంగం చేసాడు. దాన్ని మనం అర్థం చేసుకుందాం. దానికి తగిన వాతావరణం కూడా వచ్చింది. పరమశాంత స్థితి వచ్చింది.



కళ్ళు మూసుకుని అందరూ ఆ పరమ శాంత స్థితిలోకి ప్రవేశించండి. అదీ ఇవాళ మనం నేర్చుకుంది.

మత్స్య, కూర్మ, వరాహ, నారసింహ, వామన, పరశురామ స్థితి నుండి రామ స్థితి. అందులో అందరూ ఉండిపోండి. ఎంత సేపు ఉండగలరో అంతసేపు ఉండిపోండి. త్వరగా బయటికి రావటానికి ప్రయత్నించవద్దు. మళ్ళీ మళ్ళీ ఇలాంటి అవకాశమూ రాదు, వాతావరణమూ రాదు.

స్వస్తి ప్రజాభ్యః పరిపాలయంతాం
న్యాయేన మార్గేణ మహీం మహీశః
గో బ్రాహ్మణేభ్యః శుభమస్తు నిత్యం
లోకాః సమస్తాః సుఖినోభవంతు।
కాలే వర్షతు పర్జన్యః పృథ్వీ సస్యశాలినీ
దేశోయం క్షోభరహితో బ్రహ్మణాః సంతునిర్భయః।
సర్వే భవంతు సుఖినః సర్వేసంతు నిరామయాః
సర్వేభద్రాణి పశ్యంతు మా కశ్చిత్ దుఃఖ మాప్నుయాత్॥
అపుత్రాః పుత్రిణః సంతు పుత్రిణః సంతు పౌత్రిణః
నిర్ధనాః సధనాః సంతు జీవంతు శరదాం శతం ॥
ఓం శాంతిః శాంతిః శాంతిః శాంతిః

# శ్రీరామ అవతారం

తేది : 5 - 10 - 2000　　　　7 - 00 టు 8 - 00 ఏ. యం

**దేవాలయాలు భారతీయ సంస్కృతి :-**

భారతీయ సంస్కృతి యొక్క ఆధారభూతమైన విజ్ఞానాన్ని అర్థం చేసుకోవటానికి మనం ప్రయత్నిస్తున్నాం. ఏమిటా ఆధారభూతమైన నియమం అంటే "దేహో దేవాలయ ప్రోక్త జీవో దేవా సనాతనః" - దేహమే దేవాలయం ఇది మీకు నిరంతరం చెపుతూనే ఉన్నాను. లలితా సహస్రనామం చదివినా, విష్ణు సహస్రనామం చదివినా, సాయిరాం అన్నా, శ్రీరామ శర్మ ఆచార్య అన్నా, దేన్ని గురించి చదివిన అది భారతీయ ఆధ్యాత్మికత యొక్క ఏకైక సూత్రం - దేహో దేవాలయ ప్రోక్తః - అనేదే తెలుపుతుంది. అందువల్ల దేవాలయం లేనటువంటి భారతీయ ధర్మం లేదు. విద్యాలయం లేకుండా ఆధునిక నాగరికత ఎలా లేదో, దేవాలయం లేకుండా సనాతన ధర్మం లేదు. అందుచేత అది ఏ ధర్మం అయినా దానికి ఏ పేరు పెట్టినా - అది హిందు ధర్మం కావచ్చు. బౌద్ధ ధర్మం కావచ్చు, ఈజిప్షియన్ సంస్కృతి కావచ్చు, ఏదైనా కావచ్చు "ది బుక్ ఆఫ్ ది డేడ్" ఇవన్నీ కూడా దేహం యొక్క దేవాలయతత్వాన్ని తెలిపేటటు వంటివే. అది ఏ మతమైనా కావచ్చు. ఈ విషయమే చేప్తుంది. దేహం దేవాలయంగా ఎలా ఘనీభవించిందీ చెప్తుంది. దేవాలయమంటే మానవశరీరమే. దేవాలయమంటే వెలుతురు ఇచ్చేటటువంటి స్థలం. దేవతలంటే వెలుగునిచ్చేవారని అర్థం. దశావతార ప్రక్రియలో మనం వరాహావతారం గురించి చర్చించుకున్నాం. వరాహం అంటే - వరమైనటువంటి అహం - గుడ్ మార్నింగ్ ఎప్పుడా మంచి రోజు? మీలో



గురువు ఆవిర్భవించిన క్షణం. గురువు అంటే శరీరం కాదు - వెలుగు. అంధకారాన్ని తీసేటటువంటి శక్తిని 'గురువు' అంటాం. అంచేత ఎప్పుడు మీకు గురువు యొక్క సాక్షాత్కారం లోపల జరుగుతుందో అది మీకు వరాహావతారం. అంచేత గురుతత్త్వం యొక్క ప్రబోధన ఎక్కడెక్కడ జరుగుతుందో, అక్కడక్కడ స్థాన దేవత వరాహ స్వామి అవుతాడు. అంచేత తిరుపతికెళ్ళిన వారు వేంకటేశ్వర స్వామిని చూడాలంటే వరాహ స్వామి అనుమతి తీసుకోవాలి. అప్పుడు వేంకటేశ్వర స్వామి ఏమౌతాడు? గురుతత్త్వమౌతాడు. దత్తతత్త్వం. అదే జగద్గురు తత్త్వం. రాబోయే కల్కి అవతారానికి నాందీ అవుతుంది. వేంకటేశ్వర స్వామి తత్త్వమంటే మీరది అర్థం చేసుకోవాలి. అయితే మేమిప్పుడే తిరుపతి కెళ్ళి కొబ్బరి కాయలు కొట్టి వస్తామండీ జగద్గురు తత్త్వమర్థమౌతుందా? - ఖచ్చితంగా మీ కర్థం కాలేదన్న మాట. మీలో అవతరించాలి. మీ లోపల అవతరించాలి. ఎంచేత? మీలో కూర్మావతారం తర్వాత వరాహావతర ముంది కనుక. కూర్మావతార మంటే ఏం చెప్పాను. మీలోని పంచేంద్రియాలు లోపలి కెళ్ళిపోవాలి. స్థిత ప్రజ్ఞత్వమంటే అదే. సాంఖ్యయోగంలో ఈ స్థిత ప్రజ్ఞత్వం గురించి ఇలా చెప్పాడు.

**స్థిత ప్రజ్ఞస్య కా భాషా సమాధిస్థస్య కేశవ ।**
**స్థితధీః కిం ప్రభాషేత? కిమాసీత వ్రజేత కిమ్? ॥ (భ॥గీ॥ 2 - 54)**

అర్థం :- కేశవా! సమాధినిష్ఠ పొందిన స్థిత ప్రజ్ఞుడి లక్షణాలేమిటి? అతని ప్రసంగమూ, ప్రవర్తనా ఎలా ఉంటాయి.

స్థిత ప్రజ్ఞుడు ఎలా కూర్చుంటాడు? ఎలా నడుస్తాడు? ఎలా మాట్లాడుతాడు? ఎలా మాట్లాడుతాడంటే? లోపలున్న వెలుగులో మాట్లాడుతాడు. కూర్మావతారమంటే అదీ భావం. అంచేత మీరు బాహ్య పూజ చెయ్యాలనుకున్నారనుకోండి.-ఎందులో ఉన్నారు? మత్స్యావ

తారంలో ఉన్నారు. --అంతర్ముఖ సమారాధ్యా బహిర్ముఖ సుదుర్లభా-- (లలిత సహస్రనామం) ఇదంతా ఎందుకంటే లోపలున్న దాన్ని స్పష్టంగా చెప్పటానికి మాట్లాడుతూ, మాట్లాడుతూ చెయ్యి ఇలా, ఇలా త్రిప్పుతుంటాం ఎందుకూ? చెయ్యి తిప్పటమనేది భావం యొక్క బాహ్య ప్రకటీకరణ. భావం లేకుండా బాహ్య ప్రకటీకరణ చేశామనుకోండి చెయ్యి తిప్పటమే మిగులుతుందంతే! ఈనాటి పూజలు అలా తయారయ్యాయి. ఎంత అద్భుతమైన పూజలు చేసినా, ఎంత అద్భుతంగా మంత్రాలు ఉచ్ఛారణ చేసినా ఏమీ అవదు. మీకే ప్రమాదాలు జరుగవు. ఎంచేతనంటే అసలు భావం లోపలికి వెళ్తేగదా ప్రమాదం. విద్యుత్ ఉంటే కదా షాక్ కొట్టేందుకసలు.

**మత్స్యావతారం - కర్మలు :-**

మత్స్యావతార ప్రక్రియనెప్పుడు దాటుతారూ? మీ యొక్క సప్త ఋషులు, మీ యొక్క చేతనత్వానికి అధీనులుగా ఉంటే. దాన్ని మత్స్యావతారం యొక్క పరాకాష్ఠగా చెప్పుకున్నాం. అంచేత బాహ్య పరిస్థితులు మిమ్మల్ని శాశించగల్గినంత వరకు మీరు మత్స్యావతారంలో ఉన్నట్లే! సముద్రంలో ఉన్నట్లే. సముద్రం అంటే విత్ సీల్. మీ సంస్కారాలు మిమ్మల్ని ఏ విధంగా ప్రతిస్పందించమంటున్నాయో మీరలా ప్రతి స్పందిస్తారు. మీరు స్పందిస్తున్నట్లుగా ఫోజు కొడతారు, స్పందించలేరు. మీ యొక్క సంస్కారాలు స్పందిస్తున్నాయి. మీకలసలు తెలీదెలా స్పందించాలో.

**కర్మణ్యే వాధికార స్తే మా ఫలేషు కదాచన ।**
**మా కర్మఫల హేతుర్భూః మా తే సంగో స్త్వ కర్మణి ॥(భ॥గీ॥ 2- 47)**



అర్థం :- కర్మలు చేయడం వరకే నీకు అధికారం. కర్మఫలంతో నీకు సంబంధం లేదు. కనుక ప్రతి ఫలం ఆశించి కర్మ చేయకు. అలా అని కర్మలు మానడానికి చూడకు.

అని శ్రీకృష్ణుడు చెప్పింది మీ గురించి కాదు. మీరసలు కర్మలెక్కడ చేస్తున్నారు? స్పందిస్తున్నారంతే. ఆకలేస్తే తింటారు. ఆకలి లేదు. తిని చూపించండి చూద్దాం. తినలేరు. మిగతా సంగతులు తర్వాత చూద్దాం. తిండి తినటం కూడా ప్రతిస్పందనే అయింది మీకు. అర్థమవుతోందా? - - కర్మణ్యేవాధి కారస్తే - అని పెద్ద పెద్ద శ్లోకాలు వల్లె వేయకండి. మీకసలు కర్మ చేసే అధికారమే లేదు. మీరసలు కర్మ చెయ్యలేరు. మీరను కుంటున్నారు. మేము కర్మ చేస్తున్నామని. కర్మ చెయ్యటం లేదు. ప్రతి క్రియ చేస్తున్నారు. అంటే ఎవరైన సూది గుచ్చటానికి దగ్గరికి వస్తే మీ చెయ్యి ఆటోమాటిక్‌గా వెనక్కి వెళ్ళి పోతుంది. సెల్ఫ్‌రియాక్షన్ అంతే! మత్స్యావతారమంటే అంతే. జ్ఞానంద్రియాలు, కర్మేంద్రియలు సముద్ర జలాలకి స్పందిస్తున్నాయి. ప్రతి క్రియ చేస్తున్నాయి. **ఆ ప్రతి క్రియకి మీరు భక్తి అనే గొప్ప పేరు పెట్టుకుంటున్నారు**. ఆ పేరుకు విలువేం లేదు. ఎందుకు విలువ లేదన్నానంటే - ప్రొద్దున్నే లేచి యోగాసనాలు వేద్దామనుకున్నారు - మెలుకువ రాలేదు - అంటే మీరెందులో ఉన్నట్లు -మత్స్యావతారంలో ఉన్నట్లేగా-అనుకున్నది చెయ్యగల్గారు- కూర్మావతారం స్మగ్లర్స్‌కీ, వాళ్ళకీ భగవంతుడి అనుగ్రహం మీకంటే ఎక్కువ లభిస్తుంది. ఎందుకంటే అనుకున్నది వాళ్ళు చెయ్యగల్గుతున్నారు. అంచేత వాళ్ళు మీ కంటే ఖచ్చితంగా ఓ మెట్టు పైనున్నారు. స్మగ్లర్స్, దొంగలు, వీళ్ళంతా మనకంటే చాలా గొప్పవాళ్ళు. ఎంచేతంటే వాళ్ళు రాత్రుళ్ళు మెలకువగా ఉండగలరూ, అన్నీ వేపులా ఎంతో ఆవేర్‌నెస్‌తో ఉండగలుగు తున్నారు. నువ్వు నిద్ర పోతుంటే వాడు నీ నిద్రను ఉపయోగించుకోగల్గుతున్నాడు.

నువ్వు నిద్ర పోయి దొంగని తప్పంటావేంటి? యు డిజర్వుడ్ టు బి రాబ్‌డ్. నువ్వు దోచుకోబడడానికి అర్హుడవే! అదీ మత్స్యావతార ప్రక్రియ. విశ్లేషించుకోండి. మీరు నిద్రపోతూ ఎంత గొప్పపని చేసినా ఒకటే. కల్లో దర్శనం అయిందండీ అంటాడొకడు. కలలో దైవ దర్శనం అయ్యాక నిద్ర లేచావో, మీరు మళ్ళీ మత్స్యావతారంలోనే ఉంటే మీకు దర్శన మైనట్లా? కానట్లా? ఏదో పీడకల రాకుండా ఏ భగవంతుడో కన్పించాడ నుకోండి. కనీసం మీకు శాంతైనా ఉంటుంది. శాంతి అనేది ప్రతిక్రియ మాత్రమే. మత్స్యావతారం మాత్రమే. అంతకంటే ఇంకేం లేదు. మీరాముద్రలు వేసుకున్నారంతే. ఆ ముద్ర కన్పిందక్కడ అంతే!

**అలవాట్లు :-**

కూర్మావతారంలోకి వెళ్ళగల్గితే - అంటే బాహ్య జగత్తులోకి వెళ్తున్న ఇంద్రియాల్ని లోపలికి మరల్చుకోగల్గితే - కళ్ళు మూసుకోండి. కళ్ళు మూసుకున్నారు ఏమైందది? ప్రతి క్రియేగా. సాయిరాం అన్నా ప్రతిక్రియే. అలా అలవాటు చేసుకున్నారంతే. మీరేం భక్తులు కాదు. దాన్ని అర్థం చేసుకోండి. సాయిరాం అనుకోటం మంచిదే! కానీ 'సాయిరాం' అనేసరికల్లా మీరు భక్తులు అనేటటువంటి ఓ అపోహ బయల్దేరి మిమ్మల్ని గంగలో దింపేస్తోందది. సాయి మీద నమ్మకమున్న వాళ్ళ జీవిత విధానమే వేరుగా ఉంటుంది. సాయి వాళ్ళ గురువుని నమ్మాడు, సాయి అయిపోయాడు. వివేకానంద వాళ్ళ గురువుని నమ్మాడు, వివేకానంద అయిపోయాడు. చంద్రగుప్తుడు చాణిక్యుణ్ణి నమ్మాడు, చంద్రగుప్తుడై పోయాడు. మాకూ నమ్మకముంది మాష్టారూ? ఉందా? మిమ్మల్ని మీరు మోసగించుకోవద్దు. మీ మాటల మీద మీకే నమ్మకం లేదు. ఉదయాన్నే లేచి సాధన చేసుకుందా మనుకుంటారు లేవలేరు. ఎందుచేత ఇష్టం లేదు కనుక. అదే ఏ క్రికెట్



మ్యాచ్ టి. వి. లో వస్తుంటే అందులో టెండూల్కర్ బాటింగైతే అందరూ లేచి కూర్చుని చూస్తారు. క్రికెట్ తెలియని వాళ్ళు కూడా. అదేంటో తమాషా. అంచేత ఆ బలహీనత అర్థం చేసుకోండి. ఈ నవరాత్రులలో మీ ఇష్టమెచ్చినట్టు సాధన చేసుకుంటామంటే కుదరదు. మొట్ట మొదట మీరర్థం చేసుకోవాల్సిందేమిటంటే -

**కూర్మావతారంలోకి వెళ్తే సంస్కారాలు మారతాయి :-**

ప్రథమం శైలపుత్రీచ - మనం మినరల్స్ నుంచీ బయటకొచ్చాం. ఖనిజ జగత్తు లక్షణ మేమిటంటే - హైడ్రోజన్, హైడ్రోజనే. నువ్వు మార్చలేవు. కుక్కతోక కుక్కతోకేగా, మార్చలేవు. ఎప్పుడు మార్చగలవు? కూర్మావతారం లోకి వెళ్ళితే మార్చగలవు. అంచేత మీ యొక్క సప్తర్షులు చేప మీద ఆధారపడకూడదు. చేప ఎక్కడికి తీసుకెళ్తే అక్కడికి వెళ్ళకూడదు. సముద్రంలో కూర్మం మీద ఆధార పడాలి. కూర్మావతారం అంటే సముద్ర మంథన కథ మీకు తెల్సు గదా. చేప తిరుగుతున్న ఈ సముద్రమే మథింపబడుతుంది. రెండూ ఉన్నాయి. అసురులూ ఉన్నారు. దేవతలూ ఉన్నారు. వాళ్ళిద్దరూ మనలోనూ ఉంటారు. ప్రస్తుతం మనలో ఖచ్చితంగా దేవతలు లేరు. " దట్ ఈజ్ ద టైమ్ వెన్ గాడ్స్ అవేక్ "- అరవిందో (సావిత్రిలో) ఆ మాట అనటంలో ఉద్దేశ్యమది. ఇంక దేవతలు నిద్ర లేచే సమయమైంది. అంటే దేవతలెప్పుడు పడుకుంటారనా?వాళ్ళనలు పడుకుంటే దేవతలే కారు. చాలా చోట్ల గుళ్ళలో సుప్రభాతం టేప్ రికార్డు పెట్టేసి ఎంచక్కా వెళ్ళిపోతారు. ఎందుకంటే వేంకటేశ్వర స్వామిని నిద్ర లేపాలిట. ఎంత మూర్ఖత్వమో అది. వేంకటేశ్వర స్వామినా నీవు నిద్ర లేపేది? ఆయన పడుకుంటేనే గదా - నీవు లేపేది. లేపటానికి వాళ్ళు అని మేషులయ్యే. అనిమేషులంటే ఏమిటో తెలుసా? - మీరింక నిద్ర

లేపటమేంటీ వాళ్ళను. మరీ సుప్రభాతాలన్నీ ఎవరికి? మత్స్యావతారం చేయించాలి కదా? అంతకంటే ఏం చేస్తాం? ఎవరి స్థాయిని బట్టి వాళ్ళ కార్య క్రమాలుంటాయి తప్ప గురువు స్థాయిని బట్టి కార్యక్రమాలుండవు. అది జాగ్రత్తగా అర్థం చేసుకోండి. మన మత్స్యావతారాన్ని బట్టి కార్య క్రమాలుంటాయంతే. ముందు మత్స్యావతారాన్ని పెరగనివ్వండి. అంటే కోరికలనైనా పెద్దవిగా ఆలోచించండి.

వివేకానంద జీవిత చరిత్రలో, ఒకసారి రాజస్థాన్‌లో ఇరుక్కు పోయాడు ఆయన. రాజస్థాన్‌లో నీళ్ళు చాలా తక్కువ. మంచి నీళ్ళ కోసం వెళుతున్నాడుట. అక్కడ ఒక బావి దగ్గర ఒక కూలి వాడు ఎండిపోయిన రొట్టె ముక్కను చేతిలో ఇలా అద్దుకొని తింటున్నాడు. ఈయనికి ఆకలిగా ఉంది. ఎంత వివేకానంద అయినా, ఎంత ఎండిపోయిన రొట్టె అయినా ఆకలి వేస్తే ఖచ్చితంగా లాలాజలం ఊరుతుంది. దాన్ని ఆపుకోలేరు. అది ప్రతిక్రియ కనుక. అంచేత వెళ్ళాడు. ఇక్కడ భారత దేశంలో మనం చాలా సంస్కారవంతులం కనుక తినేబోయే సమయంలో ఎవరొచ్చినా, 'మేం భోజనం చేసి వస్తాం మీరు కూర్చోండి' అంటాం. కాని వివేకానంద ఉన్నటువంటి ఆ కాలంలో ఎవరైనా, ఏదైనా తింటుంటే, ఎవరైనా వస్తే ఉన్నది సర్దేసుకొని తినేసేవాళ్ళు. మళ్ళా వండుకోరు. మనం కూడ అది నేర్చుకోవాలి. మళ్ళా వండుకోకుండా ఉన్నది సర్దుకుంటే చాలు. సరే వివేకాంద కూలివాడి దగ్గరికి వెళ్ళాడు. ఎందుకు, ఆ ఎండిన రొట్టె ముక్క అయినా పెడతాడేమోనని. దగ్గరకి వెళ్ళి చూస్తే చేతిలో ఏం లేదు కాని నంజుకుంటున్నాడు. "ఏంటి తింటున్నావు" అన్నాడు. ఉప్పు నంజుకుని తింటున్నాను అన్నాడు. ఉప్పులేదు అక్కడ. అప్పుడు వివేకానంద అంటాడు. ఆ అనుకునేదేదో ఉప్పు అనే ఎందుకు అనుకోవటం. వేరే ఏదైనా ఊహించుకోవచ్చు కదా. మీ ఆలోచనల స్థాయిని బట్టి మీ కోర్కెలుంటాయి. - మత్స్యావతారం - అది కూడా పెద్దగా ఆలోచించలేదు తమాషా అది. మత్స్యావతారం అంటే నువ్వు ఎంత ఆలోచిస్తే అంతా ఎదుగుతుంది. కమడలంలోనైనా ఇరుక్కోగలదు. సముద్రజలాలు సరిపోవు. అవి కూడా అర్థం కావటం లేదు. పెద్ద పెద్ద కోర్కెలు కూడా కోరుకోలేము మనం. చాలా చిన్న కోర్కెలు కోరుకుంటాయి. త్యాగ మూర్తులం కదా! ఆ పాయింట్ అర్థం చేసుకోండి. మన బలహీనత ఎక్కడ ఉందో. కోరుకునేది పెద్దదే కోరుకుంటే పోలా. అలాగని వెంటనే ఏమి అడుగుతారు? నాకు ఒక కోటి రూపాయలు ఇవ్వండి మాష్టారు అంటారు. ఇస్తే మళ్ళా నన్నే అడుగుతారు ఎలా ఖర్చుపెట్టాలని. ఖచ్చితంగా అడుగుతారు. తెలుసుగదా అర్జునుడి కథ నేనెప్పుడు చెపుతుంటాను.

**అర్జునుడి దాన శీలత :-**

కర్ణుడిని అర్జునుడి ముందు పొగుడుతాడు శ్రీకృష్ణుడు. వచ్చిన పెద్ద గొడవది. ఏ విషయంలో? దానం విషయంలో. నేను ఆ మాత్రం దానం చేయలేనా అన్నాడు అర్జునుడు. ఒక బంగారపు రాశి పోసింటుందిక్కడ. సరే ఉదయాన్నే సంధ్యా వందనానికి శ్రీకృష్ణుడు, అర్జునుడు బయల్దేరారు. "నువ్వు ముందు ఇది దానం ఇచ్చేసిరా" అని శ్రీకృష్ణుడు స్నానం చేయటానికి వెళ్ళాడు. ఇంక అర్జునుడు -, ఈయన పండితుడా, వీడు బ్రహ్మణుడా, వేదాలు వచ్చా....... ఎంచేతంటే దానం సరైన వ్యక్తికి ఇవ్వాలిట. 4 వేదాలు అతనికి సరిగా వచ్చో లేదో, నీకు ఎలా తెలుస్తుంది. అంచేత మీకు సరైన మనిషి దొరుకుతాడా ఎప్పుడైనా దానం ఇవ్వాలి అంటే. నీవు ఎవ్వడికీ ఇవ్వలేవు. ఎంచేతంటే సరైన మనిషిని నీవు గుర్తించలేవు. అసంభవం అది. నీవు గుర్తించగలిగావు అంటే చాలా గొప్పవాడివై ఉండాలి. భగవంతుడు ఒక్కడే

ఎవరు తప్పో, ఒప్పో సరిగ్గా గుర్తించగలడు ప్రపంచంలో. మిగతా వాళ్ళంతా ఎవరినీ గుర్తించలేరు. మరి అర్జునుడు గుర్తించడానికి ప్రయత్నం చేస్తున్నాడు. అందులో జగద్గురువు తయారు చేసినటువంటి బంగారు కుప్ప అది. అర్జునుడు ఇస్తున్నాడు. మళ్ళా నిండిపోతోంది కదా!

మనం అయితే ఏం చేసి ఉండేవాళ్ళం ఎవరికీ ఇవ్వం. అర్జునుడు మన కంటే కొంచెం ఒక అడుగు వెనకాతల ఉన్నాడు. సరే ఇస్తున్నాడు. ఒకరోజు అయిందిట. రెండవరోజు అయిందిట. ఒకే ఊరిలో అందరూ ఉండేవారు కనుక ఆ దారంబట వెళ్తున్న కర్ణునికి అనుమానం వచ్చింది ఇది చూసి. ఏంచేస్తున్నావు అన్నాడు అర్జునుణ్ణి.'దానం చేస్తున్నాను' అన్నాడు. 'సరే' అని వెళ్ళి పోయాడతను. సరే కృష్ణుడు వచ్చాడు. "ఏంటి అర్జునా బంగారం ఇచ్చి చెయ్యి నెప్పి పుడుతోందా. ఆర్నికా మాంట్ వేసుకుంటావా' అన్నాడు. ఉండు దానం చేస్తున్నాను అన్నాడర్జునుడు. పోనీ కర్ణుడు అటు వెళుతున్నాడుగా ఒక సారి అతనిని పిలుద్దాం అన్నాడు. ఇంక అప్పుడు అర్జునునికి ధైర్యం వచ్చేసింది. మనం చేయలేని పని ప్రక్కవాడు చేయలేడని మన నమ్మకం. నేను రెండు రోజుల బట్టీ దానం చేస్తున్నాను. నేనే చెయ్యలేకపోయాను కదా! కర్ణుడు ఏం చేస్తాడు ఇప్పుడు తెలుస్తుంది సత్తా ఏంటో ఆ శ్రీకృష్ణుడికి కూడాను, ఉత్తినే పొగడటం కాదు అనుకున్నాడు. సరే పిలిచాడు కర్ణుణ్ణి. ఏంటి సమస్య అన్నాడు అతను. దానం చెయ్యాలోయ్,రెండు రోజుల బట్టీ చేస్తున్నాను, చెయ్యి నొప్పి పుట్టేస్తోంది నాకు అన్నాడు. అంతేనా అన్నాడు కర్ణుడు. చిన్న కుర్రాడున్నాడు అక్కడ. పిలిచి ఇది తీసికెళ్ళిపో అన్నాడు. అయిపోయే.

**స్థలం వదలని దేవుడు:-**

దానం చేయటానికి కూడా మనకి చాలా సమస్యలు. నీది కాదు



కదా! ఎవరో ఒకరికి ఇచ్చిపోవచ్చు కదా. వాడు ఎలా ఎత్తుకుపోయాడో కర్ణునికి పట్టలేదసలు. ఇచ్చేశాడు వెళ్ళిపోయాడు అయిపోయింది అంతే. అ మత్స్యావతార ప్రక్రియలో మీ హృదయం విశాలం అయితే తప్ప అవదు. భగవంతుడిని మీ హృదయంలో ఎలా ఇరికిస్తారు. ఎక్కడ దూరతాడతను పాపం. జాగా ఉంటేగా అయినా ఎక్కడో నక్కి కూర్చున్నాడు. ఆయనిది మహా మంకు పట్టు. వదలడు స్థలం ఒకసారి ఇచ్చామా? అసలు మన రాజకీయ వేత్తలందరినీ "నా విష్ణుః పృథ్వీ పతిః" అని అందుకు అంటారేమో!

ఒకసారి హృదయంలో దూరాడో ఇంక వదలడు మనని ఎంత అవస్థ పెట్టినా. అదీ మన అదృష్టం. ఆయన పోడు ఆ హృదయంలోంచి. అంచేత ఈ మత్స్యావతార ప్రక్రియ అర్థం చేసుకోండి ఎక్కడ తప్పు చేస్తున్నామో. విశాలంగా పెద్ద పెద్ద ఆలోచనలు ఆలోచించలేనివాడు కూర్మావతార ప్రక్రియకి తగడు. ఎంచేతంటే అక్కడున్నదే విశాలత్వం. విష్ణువు అంటే ఎక్కడుంటాడు? సర్వత్రాఉంటాడు. అంచేత ఆ స్థాయికి తగిన ఆలోచనలుండాలి తప్ప మీ స్థాయికి తగిన ఆలోచనలు ఆలోచించి ఆయనని రమ్మంటే పాపం ఆయనెక్కడొస్తాడు? అది మనం చేసేది ఆ కూర్మావతార ప్రక్రియలో. ఆ మంధన చేసుకోండి. మన ఆలోచనలు ఎంత సంకుచితమైన, సంకీర్ణమైన ఆలోచనలో.

**ఇతరుల పని - మీ ఆలోచనలలోని వ్యంగ్యం:-**

ఎదుటి వాడిని చూడండి. నా ఆలోచనే సరైంది అందరూ తప్పే మాష్టారూ...... పరమ నీచమైన ఆలోచన అది. వాడి సంగతి నీకందుకు. నీ సంగతి నీవు చూసుకో. నీవు కదా ఎదగాల్సింది. వాడెదిగితే మళ్ళా నీకు ఇబ్బంది. నీకు జాగా ఉండదు. అందుచేత ఆ కూర్మావతారంలో ఇంద్రియాలనన్నింటినీ కూడా మీరు లోపలికి తీసుకుని, బయట జరుగు

తున్నటువంటి దానికి సహకారం ఇవ్వటం నేర్చుకోండి. ఎవడో వచ్చి మీకు చెప్పాక చెయ్యటం కాదు. మీ అంతట మీకు తట్టాలి. అది నేర్చుకోండి. మీకు తట్టాలి శుభ్రంగా ఉండాలని. మీరు సహకారంతో జీవించగలగాలి. సహకరించగలగాలి " పరస్పరం భావయంతః ".

ఎవడో చేస్తే మేం వచ్చి తింటాం. అదీ ఎలా తింటాం! వాడు సరిగ్గా తరగలేదండీ కూరలు, చాలా పెద్ద పెద్ద ముక్కలు తరిగేసాడు. వీడి చేతికిస్తే అసలు తరగడు. వచ్చిన గొడవది. తరగని వాళ్ళే ఆ మాట అంటారసలు. తరిగే వాడికి తెల్సు ఆ కష్టం ఎలా ఉంటుందో. అందుచేత ఆ మాట అనడు. ఇవి సరికానంతవరకు మీరు ఎదగలేరు. నేను ఏమీ చేయలేను. మీలో ఈ మార్పులు రావాలి. మీరు జపాలు, తపాలు, మంత్రాలు చెయ్యటం కాదు. మీకు కలసి ఆనందంగా జీవించగలటం రావాలి. ఒళ్ళు మండించుకుంటూ జీవించటం కాదు.

దుర్యోధనుడికి-పాండవులకి తేడా అదే. దుర్యోధనుడు చని పోయేంతవరకూ రారాజే. కానీ ఏడ్చుకుంటూ తిన్నాడు. పాండవులు నాకు తెల్సునంత వరకు రాజ్యం ఎప్పుడూ చెయ్యలేదు. వాళ్ళెప్పుడూ అడవిలో ఉండటమో, విరాటుడి కొలువులో చేరటమో, ఏదో అవస్థ పడుతుండే వారు. కానీ వాళ్ళెంత సుఖపడిపోతున్నారో అని వీడు ఏడ్చేవాడు.

ఒకసారి దుర్వాసుడు వచ్చాడు. నా మీద మీరు అనుగ్రహం చూపించారు. అలాగే పాండవుల మీద అనుగ్రహం చూపించండి అన్నాడు. కుళ్ళు లోపల. ఎందుకు? వాడికి తెల్సు దుర్వాసుడు శపిస్తాడని. పాండవులేం పెట్టలేరుగా! తర్వాత ఏం జరిగిందో తెల్సు కదా కథ.



అంచేత ఆ రాజరికం మనకి అఖ్ఖర్లేదు. సుఖం వద్దు. మీరు అనుకుంటారు అంతే. ప్రక్కవాళ్ళ గురించి వద్దు. మన సుఖాలు ఎలా ఉంటాయంటే ఎదుటి వాడు మనం సుఖంగా ఉన్నాం అని భ్రమ పడితే చాలు మీకు. మీకు సుఖంగా ఉండాలని మాత్రం ఖచ్చితంగా లేదు. నేను చెప్పింది చాలా జాగ్రత్తగా ఆలోచించి సరిగ్గా చెప్పానో లేదో ఆలోచించు కోండి.

**కూర్మావతారంలో మీ ఆలోచనా మంథనమెలా ఉండాలి? :**

మీకు అవమానం పది మంది ముందు జరగకపోతే చాలు. నేను తప్పు చేశానని బాధ పడరు మీరు. ఎప్పుడు బాధ వస్తుంది? పది మంది ముందు నన్ను దోషిగా నిలబెడతావా అయ్......... అంటే ఏంటా ఆ మానసిక స్థితి? అర్థం చేసుకోండి. మీకు మారాలని లేదు. కాని ఎదుటి వాడికి మీరు మారిపోయారు అని అనిపిస్తే చాలు. నటన అంతా నటన.

ఆ మానసిక స్థితి నుంచి బయట పడాలి. కూర్మావతారం అంటే అంతర్గత ప్రవేశం. లోపల ఉన్నటువంటి ఈ హాలాహలమంతా బయటికొస్తే తప్ప అమృతం రాదు. పోవాలి అది. మనల్ని మనం ధైర్యంగా విశ్లేషణ చేసుకోగలగాలి. మీకేం అఖ్ఖర్లేదు. ఉన్నట్టు నటిస్తే చాలు. డబ్బున్న వాడి లాగా బట్టలు వేసుకుంటే చాలు. తమాషా ఏంటంటే డబ్బున్న వాడు అసలు వేసుకోడు. ఎంచేతంటే వాడికి భయం ఎవడైనా వచ్చి కొడతాడే మోనని. డబ్బున్నవాడు అసలు డబ్బున్నట్టు ప్రవర్తించడు. అంచేత ఆ విశ్లేషణ చేసుకోండి మీరు. మీ మానసిక స్థితి ఏంటంటే ఎదుటి వాడు మిమ్మల్ని గొప్పవాడనుకుంటే చాలు. మీలో గొప్పతనం ఉందా, లేదా అని కూడా మీరు చూసుకోరు. నాకు పది మంది దణ్ణం పెట్టేస్తే చాలు. కాని నాకు అర్హత ఉన్నదా లేదా అని కూడా గమనించుకోరు మీరు. నీకు

అర్హత ఉంటే పెట్టినా పెట్టకపోయినా ఒకటే. అర్హత లేదు అప్పుడు అంతే. ఈ ఉదాహరణ ప్రతీ దానికి విశ్లేషించుకొండి. కూర్మావతారమిది.'మంథన' ఆలోచనల మంథన, ఆలోచనల యొక్క విశ్లేషణ. ఎక్కడ తప్పు చేస్తాం మనం. తపా మని ఎదుటి వాడి తప్పు పట్టుకుంటాం మనం. అది పోవాలి. అందుకు ఇన్నిసార్లు చెప్పేది. అదొక్కటి పోతే చాలు మీకు. మీరందరూ కూడా భగవంతుడి అంశావతారాలే. కాని అది పోవటం లేదు. ఎంత చెప్పినా ఎదుటి వాడిలో లోపాలు పెద్దవిగా కనిపిస్తూంటాయి భూతద్దంలో లాగా. ఏ శాస్త్రవేత్తా అలాంటి గాజు అద్దం కనిపెట్టలేడు. మన దగ్గరున్నట్టు వంటి కళ్ళు ఎలాంటివంటే ఎదుటి వాడి లోపాలు ఇంత కనిపిస్తాయి. మన లోపాలు అసలు కనిపించవు. తమాషా కళ్ళవి. ఎలా పెట్టాడో దేవుడు. దాన్ని నువ్వు వెనక్కి త్రిప్పగలిగితే చాలు.

**మనం పోతే పోలా అన్న స్థితిలోనే కనిపించే వెలుగు :-**

కూర్మావతారం అంటే అంతర్గత యాత్ర కదా! అప్పుడేమౌతుంది? మీ లోపాలు చాలా పెద్దవిగా కనిపిస్తాయి. ఎదుటి వాడిలో లోపాలు కనిపించవు. అది అలవాటు చేసుకోండి. మరుక్షణం మీ లోపల వెలుగు మీకు కనిపిస్తుంది.

**దివి సూర్య సహస్రస్య భవేద్యుగపదుత్థితా।**
**యది భాస్సదృశీ సా స్యాత్ భాసస్తస్య మహాత్మనః॥ (భ॥గీ॥ 11-12)**

అర్థం:- ఏకకాలంలో ఆకాశంలో వేయిమంది సూర్యులు వెలువడితే కలిగే ఆ కాంతి మహాత్ముడి విశ్వరూప తేజస్సుకు సాటి కావచ్చు.

అనంతమైనటువంటి వెలుగు - అఖండమైనటువంటి వెలుగు ఖచ్చితంగా కనిపిస్తుందక్కడ. చూడగలిగే దృష్టి ఉండాలంతే. మీరు అటు చూడగలగాలి. అప్పుడు ఎదుటి వాడిలో లోపాలు మనకు అసలు



కనిపించవు. వెంకయ్య స్వామి అద్భుతమైనటువంటి మాటంటాడు-'మనం పోతే పోలా'! ఇద్దరు శిష్యులు కొట్టుకుంటుంటారు. ఒకడు రెండోవాడి చెవి కొరికేశాడు. రెండో వాడు గొడ్డలెత్తాడు. అంత వరకు మనం బెటర్. మనం పిరికివాళ్ళం గనుక కొట్టుకోవడం లేదేమో. అది తర్వాత ఆలోచిద్దాం. పెద్దలు వెళ్ళారు ఏంటి స్వామి 'మీ శిష్యులు ఇలా ఉన్నారు? వాళ్ళని పంపించేయండి' అని అంటే, 'మనం పోతే పోలా వాళ్ళక్కడే ఉంటారు' అని అన్నాడు స్వామి. అందుచేత నేనేం చేయాలి ఇప్పుడు ఆ కోణంలో? నేను వెంకయ్య స్వామిని అనుసరిస్తే - ఏమో ఏం జరుగుతుందో చూద్దాం.

ఎందుకది చెపుతున్నాను? అన్వయం చేసుకోండి! ఎంత సులభమో అలా జీవించడం. మీరెందుకింత కష్టపడిపోతారో నాకు తెలియదసలు. **మనం పోతే పోలా అన్న మానసికస్థితి వచ్చేస్తే ఎదుటి వాడ్ని గురించి మీరసలు పట్టించుకోరు.** ఇదంతా మనకే అనుకునే సరికే వస్తుంది ఈ గందరగోళం అంతా. అసలు ఈ పృథ్వే మీది కాదు. ఈ కుటుంబం మీది కాదు. అలాంటప్పుడు మనం పోతే పోలా ! అన్న మానసిక స్థితి వస్తే ఎంత హాయో! సాయిలాంటి వాళ్ళు పోతే పోలా అనరు. ఎక్కడకు పోతారు వాళ్ళు. పొమ్మనండి దమ్ముంటే వాళ్ళని. ఛాలెంజ్ చేయండి. అదొక్కటే వాళ్ళు చేయలేరు. ఎక్కడికీ పోలేరు వాళ్ళు. ఎందుచేత? సర్వవ్యాపకులు కనుక, ఎక్కడకు పోతారు. ఆ విశ్లేషణ కనుక మీకు వచ్చేస్తే ఈ మంత్రాలు, ఈ జపాలు ఏవీ మీకఖ్ఖర్లేదు. అయితే ఇవ్వాళ నుంచి అది చేస్తాం మాస్టారూ! అవంతా మానేస్తాం. మానేసి ఏం చేస్తారు. మానేసి మీరు ఆ వెలుగులో ఉండగలిగితే ఇవి అఖ్ఖర్లేదు. కాని ఇది మానెయ్యాలి అని అనిపించిందంటే మీరు చీకట్లో ఉన్నారనే అర్థం.

సినిమా చూస్తున్నాం. ఒక టిక్కెట్ మీద మూడాటలు చూపిస్తే మీ సంగతి నాకు తెలియదు కాని, నేను మాత్రం వెళ్ళి చూసొస్తా. ఇది వరకు శివరాత్రి రోజు అలా చేసేవారు. ఇప్పుడు నాకా ప్రకటన కనిపించడంలేదు.

**అభ్యాసంతో సాధించండి:-**

అందుచేత ఎప్పుడు మీరా వెలుగులో ఉంటారో దాన్ని మీరు వదులుకోలేరు. ఇంకా పూజలు, జపాలు, అనుష్ఠానాలు ఇంకా ఎక్కువ అవుతాయి. మీకు విసుగనిపించింది అంటే అర్థం ఏంటన్నమాట! యు ఆర్ అన్‌ఫిట్. అందుచేత ఏం చేస్తాం - అభ్యాసం.

అసంశయం మహాబాహో మనో దుర్నిగ్రహం చలమ్।
అభ్యాసేనతు కౌన్తేయ వైరాగ్యేణ చ గృహ్యతే॥ (భ॥గీ॥ 6-35)

అర్థం:- మనస్సు చంచల స్వభావం కలిగి ఉంది. నిగ్రహించటానికి శక్యం కానిది. అయితే దానిని అభ్యాస వైరాగ్యాల వల్ల వశపరచుకోవచ్చు.

ఆ అభ్యాసం నేను చెబుతున్నది. ఇది మానమని కాదు. బాహ్య దృష్టిని మార్చుకుని మీరు ఎంత సవ్యంగా జీవించగలరు. ఎదుటి వారిలో తప్పు కనపడకూడదు. మీ యొక్క తప్పులు చాలా పెద్దవిగా కనిపించాలి. --'మత్సమో పాతకీ నాస్తి '-- శంకరాచార్యుల వారికి ఆయనకంటే పెద్ద పాపి ఎవరూ కనిపించలేదట. సాధారణంగా మంత్ర జపం మొదలు పెడతారు. పాప ఏడ్చింది మాష్టారూ! లేచి వెళ్ళిపోయానంటారు చాలా మంది. పిల్ల ఏడిస్తే లేచి వెళ్ళిపోతే మంత్రం జపం ఎందుకు చేసుకోకూడదో నాకు తెలియదు? అలా ఎన్ని తప్పులు చేస్తామో! ఆ తప్పులు చేయకండి ఇక్కడ. అది చెయ్యనప్పుడే వరాహావతారం వస్తుంది. వరాహావతారం అంటే - బయట ఉన్న సూర్యుడి కంటే వెయ్యిరెట్ల కాంతి మీలో కనిపిస్తుంటుంది. అప్పుడు ఏం చేయాలో మీకే తెలుస్తూ ఉంటుంది.



నన్నడగఖ్ఖర్లేదు ఏం చెయ్యాలని. ఆ వెలుతురే ఏం చేయాలో మీకు చెబుతూ ఉంటుంది. అంతవరకూ అడగండి. చేసుకోండి. మహనీయులు చెప్పినటువంటి దారిలో వెళ్ళండి. ఆ వెలుతురు కనిపించనంత వరకూ మహనీయుల దగ్గరకు వెళతాం. అది కనిపించాక నువ్వేం అడగఖ్ఖర్లేదు ఎవ్వరినీ. ఆ వెలుతురే మిమ్మల్ని నడిపిస్తుంది. అదే అవతారమయింది? - వరాహావతారం అయింది. వరాహావతారం తర్వాత !

**నరసింహావతారం :-**

నరసింహావతారమంటే ఆహార నియమాలు. ఎందుకు ఆహార నియమాలు? ప్రకృతికి మనకి మధ్య ఒక గడప ఉంది. మనస్సనే గడప. ఆ గడపే అడ్డుకుంటూ ఉంటుంది మనల్ని.

మనేయేవ మనుష్యాణం కారణం బంధమోక్షయోః

మనస్సు దేని ద్వారా నిర్మితమవుతుంది? ఆహారం ద్వారా. నరసింహావతార ప్రక్రియలో ఆ గడప మీద చీల్చి చెండాడాడు. అందుచేత ఆహారానికి ఆ ప్రాముఖ్యత ఇచ్చేది. ప్రసాదానికి అంత ప్రాముఖ్యత నిచ్చేది. ఏ ప్రసాదం పడితే ఆ ప్రసాదం పెట్టకూడదు. ఆహార నియమాలు చాలా అద్భుతంగా ఉంటాయి మీకు తెలిస్తే. అల్లరి చేస్తున్న పిల్లాడ్ని మూడు రోజులలో శాంత పరిచేయవచ్చు. ఇంక వాడు అల్లరి చేయడు. అలాంటి టెక్నిక్స్ ఉన్నాయి.

ఈ నరసింహావతారం మనస్సు. మనస్సుదే గొడవ. ఇదంటే అదంటుంది. అదంటే ఇదంటుంది. మనస్సు యొక్క లక్షణం అది. ఆ మనస్సును సంహరించేటటువంటి స్థాయి నరసింహావతార ప్రక్రియ. సంధ్యాకాలం, గోళ్ళు - దేహోదేవాలయో ప్రోక్తః-, నరసింహావతారం

అనేటటువంటి మొత్తం ఈ అవతారం యొక్క శక్తి గోళ్ళలో ఉంటుం ఉపయోగించుకోగలిగితే. ఓ బ్రెయిన్ సర్జన్ ఉన్నాడు. వాడు సర్జరీ చేయాలంటే దేనితో చేస్తాడు? చేతి వేళ్ళతోనే కదా. గోళ్ళలో ఉంది మీకా శక్తి అంతా. అలాగే ఆహారాన్ని స్వీకరించే శక్తి కూడా గోళ్ళలోనే ఉంది. మరి తింటున్నప్పుడు ఇవంతా నేర్చుకోవాలి మీరు. అప్పుడు మీరు ఎంత సేపు తినాలి? ఇది నచ్చింది మాష్టారూ! 24 గంటలూ తింటూ ఉండవచ్చు ఇలా ఆలోచించుకుంటూ. కాని 24 గంటలూ మీరు ఆలోచించినా ఏం తినాలి- పచ్చికూరలు మాత్రమే. అవే మిమ్మల్ని క్రమంలో ఉంచుతాయి. నరసింహావతార ప్రక్రియకి, పచ్చి కూరలకి చాలా దగ్గర సంబంధం ఉంది. ఎలా ఉంది ఆ సంబంధం?

దుర్గా సప్తశతిలో నేను శాకంబరీ దేవి అవతారంగా ఆవిర్భవిస్తాను భవిష్యత్‌లో అని చెప్పింది. ఆవిర్భవించి ఆమె ఆ పనిని చేసుకుంటూ పోతోంది. ఎస్.ఎస్.వై. వాళ్ళు దానిమీద ఎక్కువ దృష్టి సారిస్తున్నారు. వాళ్ళు మాత్రమే చేయడంలేదది. మీరు ఎప్పుడైతే దానిని చేయగలుగుతారో ఆ రాబోయేటటువంటి అవతార ప్రక్రియ, ఆవిడ చెప్పినటువంటి భవిష్యవాణి సఫలీకృతమవుతుంది. పచ్చికూరలు - ఆవిడే దుర్గావతార మంటే. మీరిప్పుడు తినగూడదు అంటారేమో- అమ్మో దుర్గాదేవి అవతారమా పచ్చికూరలు - మేము తినమండి అంటారా ! మీ ఇష్టం.

**రామకృష్ణ పరమహంస - వామనావతారంలో మూడడుగుల వివరణ :-**

అందుచేత ఈ నరసింహావతార ప్రక్రియ తర్వాత ఏం చెప్పుకున్నాం- వామనావతారం. మంచి అలవాట్లున్నాయే ఇవి చాలా నెమ్మదిగా ఎదుగుతాయి. హైపోథాలమస్ అని, పిట్యూటరీ, ఫ్లీనియల్ గ్లాండ్‌కి పునాదిగా ఒకటుంటుంది. ప్రతి మనిషి శరీరంలోనూ వామనావతారం



అక్కడే జరుగుతుంది. కాని అది ఎలా ఉంటుంది? చాలా చిన్నదిగా ఉంటుంది. దాన్ని మీరు మూడడుగుల్లో దాటెయ్యాలి. అదీ నియమం. అంతకంటే నాలుగో అడుగు వేస్తామంటే వెనక్కు వెళ్ళి పోయి,అటు నరసింహావతారానికైనా వెళ్ళాలి లేదా ఇటు పరశురామావతారానికైనా వెళ్ళాలి. అందువలన త్రిపదా గాయత్రి చేయాలి మీరు. అంటే ఏంటి? నాలుగోరోజు మీరు గాయత్రీ చేసారంటే మీరు మత్స్యావతారంలో ఉన్నట్లేగా. అంటే రిపిటేషనే అది. దిగడం లేదు. లేకపోతే మూడు రోజులు చాలు. అందుకే రామకృష్ణ పరమహంసకి ఏ సాధనైనా మూడు రోజులే. అసలు సిసలైనటువంటి పరశురామావతారంలో ఉన్నారాయన. ఆ శ్రీరామకృష్ణ పరమహంస చెప్పేటటువంటి ఆ జ్ఞానం, ఆ అవతార రహస్యం ఎంత తవ్వితే అంత వస్తుంది. మళ్ళీ ఎక్కడకు వెళ్ళాం మనం, గాయత్రీలోకి వెళ్ళాం. అందుచేత ఆయన మరో జన్మ ఎత్తితే కాని సార్వజనీనం చేయలేకపోయాడు,గాయత్రీ. తెలుసుగా మీకు ఆ సంఘటన. ఎందుచేత? ఆయనైతే మూడు రోజుల్లో చేయగలిగాడు. ప్రపంచమంతా మూడురోజుల్లో చేయాలి అంటే ఈ త్రిపదా గాయత్రిని ఎవరికి ఇవ్వాలి? అందరికి ఇవ్వాలి. రామకృష్ణ పరమహంసగా ఇవ్వలేకపోయాడు ఆయన. శ్రీరామశర్మ ఆచార్య గురుదేవులుగా వచ్చి అందరికీ గాయత్రిని ఇవ్వాల్సి వచ్చింది. ఇస్తే మనమేం చేశాం-

పంచముఖీ గాయత్రిని ఏకముఖి గాయత్రిగా మార్చుకోగలిగాం. అందువల్ల అటు పంచముఖీ పోయే, ఇటు ఏకముఖీ పోయే. షేర్ మార్కెట్‌లో వచ్చిన గొడవదే. గాయత్రీ దేవిని కూడా షేర్ మార్కెట్‌లో పెట్టేసాం మనం. ఆ భావ పరంపర అర్థం చేసుకోండి. పంచముఖి గాయత్రి అంటే నరసింహావతారం. పంచముఖీ గాయత్రి ఎక్కడ మీకు దర్శన మిస్తుంది? నాభిలో ఇస్తుంది. ఏకముఖి గాయత్రి సహస్రారంలో ఇస్తుంది.

ఆ తేడాలున్నాయి రెండు గాయత్రీలకి. ఆ రహస్యాలవి తెలుసుకోండి. ప్రతిదీ మాష్టారు చెప్పాలి అంటే ఎలా?

ధియోయోనః ప్రచోదయాత్ దానికి ఉదాహరణ ఇస్తున్నాను. ప్రచోదన అంటే ధీ శక్తి మీలో ప్రచోదన చెందిందంటే మీలో ప్రజ్ఞావతరణ జరగాలి. ఈ సంబంధాలు ఏర్పరచుకోగలగాలి. ఇది ఏర్పరచుకున్న తర్వాత పంచముఖి నుంచి ఏకముఖి ఆయన చేసిన తర్వాత అది త్రిముఖిగా మారి తర్వాత సప్తముఖిగా ఎందుకయింది? ఎందుకలా మారుస్తున్నాం? ఎందుకు రామకృష్ణ పరమహంస పంచముఖీ నుంచి ఏకముఖీలోకి వెళ్ళారు. ఎందుకు మనం త్రిముఖీ నుంచి సప్తముఖికి వచ్చాం. ఇదంతా తర్వాత తరాల వాళ్ళు పట్టుకుంటారు. మీరెందుకు పట్టుకోలేకపోతున్నారు. మీ ఆలోచన అసలు ఆ దిశలో వెళ్ళడం లేదు. ఆ దృష్టి కోణం లేదసలు. మీకేమీ అర్థమవడం లేదు.

**శక్తిని లాక్కోవాలి పరశురామ స్థితిలో :-**

ఏదో జపం చేసుకుంటాం. మాకీ ప్రపంచం వద్దండి. ముసలాళ్ళమై పోయామని అంటున్నారు చాలామంది. ఎనభైయేళ్ళ ఆయన ప్రధానమంత్రి నొప్పులున్నా, బాధలున్నా వదలడం లేదా పదవిని. మీరేమో ముసలాళ్ళమై పోయాం. మాకు ముక్తి కావాలంటారు. మీ మానసిక స్థితి యొక్క సంకుచితత్వం అర్థం అవుతోందా? అధికారం కావాలి కాని, దాని వెనకాల ఉన్నటువంటి బాధ్యతలు మీకక్ఖర్లేదు. అందుచేత మీకు శక్తి (అధికారం) రావడం లేదు. శక్తి ఇవ్వబడదు. లాక్కోబడుతుంది. అదెప్పుడూ గుర్తుంచుకోండి. ఎవడూ ఎవ్వరికీ చేత్తో అందించడు. లాక్కుంటాడు. రాజకీయవేత్తలైనా అంతే. నిజమేమిటంటే మీకు శక్తి ఇవ్వబడదు. శక్తిని ఏం చేయాలి మీరు లాక్కోవాలి . ఇక్కడా అదే చేయాలి మీరు. అదే



పరశురామ అవతారమంటే. లాక్కోవాలి మీరు శక్తిని. శక్తిహీనుడు దేనికీ పనికిరాడు. ఆధ్యాత్మిక జగత్తుకే కాదు.

**"నయమాత్మా బలహీనేన లభ్యతే.."**

బలహీనులకు ఆత్మజ్ఞానం రాదు. అసలేమీ రాదు. అందుచేత పరశురామావతారంలో ఆ తేజస్సు, ఆ శక్తి నేను సాధించి తీరతాను అనేటటువంటి దివ్యత్వం ఉంది. అది 21 రకాలుగా ప్రకటీకృతమవుతుంది కనుక మన ధ్యాన విధానంలో 21 ఓంకారాలు చేస్తాం. పరశురామావతార ప్రక్రియకి అది అద్భుతమైనటువంటి పృష్టభూమి. ఆ 21 ఓంకారాలతో పరశురామావతారం పరిసమాప్తి అయిపోవాలి. అయిపోయాక ఇంక ఏం జరగాలి మీలో.

**ఇతరులు చెప్పింది చెయ్యి, నీవు రాముడివి అయిపో :-**

మౌనం ఆవిర్భవించాలి. మౌన వ్యాఖ్యా ప్రకటిత పరబ్రహ్మతత్త్వం - మౌనం యొక్క వ్యాఖ్యే పరబ్రహ్మ తత్త్వం. ది వాయిస్ ఆఫ్ సైలెన్స్ - అంటుంది బ్లావెట్స్కీ. మీరు మౌనం అయిపోవాలి. మీరేం చేయరు. మీరు ప్రతిధ్వనిస్తారు. కరిష్యే వచనం తవ. గురువు చెబుతాడు. శిష్యుడు చేస్తాడు. ఏం చెప్పినా చేస్తాడు. ఎన్నుకోవడం అనేది ఉండదు అక్కడ. అదే రామావతార ప్రక్రియ. ఎవడేం చెబితే అది చేస్తాడు. ఎవడేం చెబితే అది చేస్తాడు. కైకేయి నువ్వు అడవులకి వెళ్ళిపో అంది - వెళ్ళిపోయాడు. విభీషణుడు వచ్చి నీవు రావణాసురుడిని వధించు అంటే వధించేశాడు. కరిష్యే వచనం తవ అన్నది రామావతారంలో ఎంత అద్భుతంగా ఉందో మీరు చూడండక్కడ. తనేం నిర్ణయించుకోడు. మీరు జాగ్రత్తగా చూడండి రాముడు ఏదైనా నిర్ణయించుకున్నాడా? ఇతరులు చెప్పింది చేశాడు అంతే.

మీరు చెప్పండి, రాముడు స్వయంగా ఆలోచించి ఈ పని చేశాడు అని. సీతాదేవిని అడవికి పంపించేయాలి. చాకలాడు చెబితే చేశాడాపని. తనకే ఆ అనుమానం ఉంటే ముందే పంపించేసే వాడుగా. తనంతట తను నిర్ణయించుకుని పక్కవాడిది చెయ్యి అని చెప్పకుండా రాముండే చేశాడు? ఆలోచించి చెప్పండి. రావణాసురుడిని ఎలా చంపాలి అని దిగులు చెందుతుంటే ఎవరు వచ్చారు? అగస్త్యుడు కదా వచ్చాడు. ఇంతకీ రాముడు ఏం చేశాడు స్వయంగా? ఆ స్థితి రామరాజ్య స్థితి. విశ్లేషించుకుంటే తేలికే రామావతారం. అసలు మీరేం చెయ్యక్కర్లేదు. కృష్ణావతారం చాలా కష్టం. ఎందుకంటే ఏం చెయ్యాలి అన్నది కృష్ణుడు నిర్ణయించాలి. రాముడేం నిర్ణయించుకోడు. విభీషణుడు వచ్చి అదుగో వాడి బొడ్డుమీద బాణం వెయ్యి అన్నాడు, వేసేశాడు. అంతవరకు ఏం చేయాలో తెలియలేదు. లక్ష్మణుడు మూర్ఛపోయాడు. ఏం చేయాలో తెలియలేదు. ఎవరు చెప్పారు సంజీవినిని తెమ్మని. రాముడు చెప్పాడా? సుషేణుడు చెప్పాడు. ఎవరు వెళ్ళాలో దాని కోసం. అదీ తెలియదు. ఎవరిని పంపించాలి, అదీ ఇంకెవడో చెప్పాలి.

మీరూ అలా జీవించండి. మీరు రాములవుతారు. అదే కదా మాష్టారూ మిమ్మల్ని అడుగుతున్నాం. మీరు అడుగుతున్నారు కాని, చెప్పింది చేయడం లేదు. ఆ 21 ఓంకారాల తర్వాత ఆ మౌనంలోంచి వచ్చే స్పందన 'రామరాజ్య స్థాపన' అదీ శ్రీరాముని అవతారం. అక్కడ నుండి బలరామతత్త్వం, దానిలో నుండి శ్రీకృష్ణుని తత్త్వంలోకి మీరు ప్రవేశించాలి. దశావతారాలే ఉన్నాయి. పదకొండో అవతారం లేదు చేతనత్వంలో. అంటే పృథ్వికి సంబంధించినంతవరకూ. మిగతావి ఉన్నావో లేదో తెలియవు.



**మత్స్యకూర్మవరాహనారసింహావతారాల వివరణ:-**

అందుచేత మత్స్యావతార ప్రక్రియ ఏంటి? ప్రకృతికి మీ కోరికలు అనుగుణ్యంగా మార్చుకుని ప్రతిస్పందించడం. అక్కడ మనం చేసే తప్పేంటి. పెద్ద కోరికలు కోరలేం. కూర్మావతారంలో ఏం చేస్తున్నాం? మన తప్పులు పెద్దవిగా కనిపించాలి. ఎదుటి వారి తప్పులు కనిపించ కూడదు. వరాహావతారం అంటే ఏమిటి? లోపలున్నటువంటి వెలుగులో మీరు పనిచేయడం నేర్చుకోవాలి. అందుకే దేవాలయాలకి వెళ్ళినప్పుడు ఎంత అద్భుతమూర్తినైనా చూసి కళ్ళు మూసుకుంటారు. అలా అలవాటు పడిపోయాం మనం. ఎందుకు మూసుకుంటామో తెలియదు. లోపల ఆ వెలుగు కనిపించాలి. ఎదురుగా ఉన్నటువంటి ఆ దేవత యొక్క వెలుగు మనలో ప్రతిబింబించాలి. హనుమంతుడు మీలోకి దిగాలి. వేంకటేశ్వరుడు మీలోకి దిగాలి. గాయత్రి మీలోకి దిగాలి. ఆ వెలుతురు మీలో దిగాలి. ఆ వెలుతురు అంటే ఏమిటి? ఆ రూపాలు కనిపించాలి. అప్పుడది అవతారమైంది వరాహావతారం, తర్వాత అవతారం నారసింహావతారం . ఆహారం ద్వారా మనసుని మార్చుకోవడం. ఇంటెస్టైయిన్స్‌లో వచ్చే మార్పులు. దానికి అద్భుతమైనటువంటి ఉదాహరణ ఖండయోగం. మీ ఇంటెస్టైయిన్స్ తీసి బయటపడేసి, కడిగి ఆరబెట్టుకుని మరలా లోపలికి పెట్టుకోండి. అలా చేసే మహనీయులు ఉన్నారు. కాని మీరు ఎప్పుడది చేయగలరు? తిండి మీద యావ పూర్తిగా పోతే. అంతవరకూ మీరది చెయ్యలేరు. ఎంత పెద్ద గురువొచ్చి మీచేత చేయించాలన్నా చేయించలేదు. కాని సిద్ధప్ప లాంటి వాళ్ళు చేయగలరు. ఎందుచేత? కుళ్ళిపోయిన కుక్కమాంసం కూడా గురు అనుగ్రహమే అనుకుని తినగలరు. మనం పాయసం తయారు చేసి ఇస్తే ఇందులో ఇంకొంచెం తీపి పడితే బాగుండేది అనకుండా తినలేం. ఎందుచేత? కూర్మావతారం తల్లకిందులైంది. సరే.

ఇప్పుడు చెప్పింది నరసింహావతారం. ఆహారం ద్వారా మనస్సు మారాలి. ఖచ్చితంగా మార్చుకోవచ్చు. పొద్దున్నే లేవాలి అంటే ఏ ఆహారం తినాలి, పొద్దున్నే లేవకూడదు అనుకుంటే ఏ ఆహారం తినాలి ఇవంతా పూర్వకాలంలో ఈ విద్య అందరికీ వచ్చేది. అసలు నిజమైన తాళం చెవి వంటిల్లే. ఏదైనా చేయించవచ్చు. ఎవరిచేతనైనా ప్రక్రియ తెలిస్తే. నేను చాలా సార్లు చెప్తాను కదా. పి.వి.నరసింహారావు ఏం తింటాడో, చెప్పినందుకు గాను వంటవాడ్ని ఉద్యోగంలో నుండి తీసేసారు. ఎందు చేతనంటే ఆహారం ద్వారా మనస్సు మార్చేటటువంటి నిపుణులు ఉన్నారు. అయనచేత దేనిమీదైనా సంతకం పెట్టించాలనుకోండి, ఆయన ఆహారపు అలవాట్లు తెలిస్తే సంతకం పెట్టించేసుకోవచ్చు. మనస్సు ఆ క్షణంలో మారిపోతుంది. ఆహారంలో తీసుకొచ్చుకునే మార్పు, ఆ ప్రక్రియే నరసింహావతారం. ఎందుచేత? ఎదురుగా ఉన్నటువంటి భగవంతుణ్ణి చూడలేకపోవడానికి కారణం మన ఆహారమే. ఆ కథలేంటో చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి మీరు. చాలా మారిపోతుంది విద్యా విధానం. రాబోయే రోజుల్లో ఈ విద్యా విధానం చెప్పబడుతుంది. రెండు, మూడేళ్ళలో ఈ విద్యావిధానం ఖచ్చితంగా వింటాం మనం. ఆ విద్యా విధానానికి ఎక్కువ మంది వెళతారు. ఇప్పుడు విశ్వవిద్యాలయాలకి పిల్లల్ని ఎలా పంపు తున్నామో, అప్పుడు ఆ విద్యకి అలా వెళతారు. రాజులు అందుకు పంపించేవారు గురుకులానికి తమ సంతానాన్ని. ఈ విద్య చాలా ముఖ్యం కదా రాజులకి.

**ముగ్గురు రాములు - మూడు ధనస్సులు:-**

నరసింహావతారం తర్వాత ఏం చెప్పాను, వామనావతారం. త్రిపదా గాయత్రి. ఆ త్రిపదా గాయత్రి గురించి చెబుతూ గురుదేవులు పంచముఖిని,



ఏకముఖి చేస్తే, మనం త్రిముఖి నుంచి సప్తముఖికి ఎలా వెళ్ళాం. త్రిముఖి గాయత్రి ఎక్కడ ఆగింది? త్రిముఖీ గాయత్రిని కూడా పరిచయం చేశాం కదా. మరది వెఱ్ఱివాడి చేతిలో రాయి కనుక తలలు మార్చేసామా, లేకపోతే ఆవిడ మారడానికి కారణం ఏమైనా ఉందా? దానికసలు విలువుందా? ఇదంతా ఎందులో వస్తుంది మీకు? వామనావతారంలో వస్తుంది. వామనావతారం తర్వాత 21 ఓంకారంలో పరశురామావతారం వస్తుంది. ఈ అవతారంలో శివధనుర్భంగం అయిపోవాలి. విష్ణువు యొక్క ధనస్సు రాముడి యొక్క చరణాల మీద పెట్టేయాలి. ఇవి చాలా అద్భుతమైనటు వంటి సంగతులు. కథ అందరికీ తెలిసిందే కదా. శివధనుర్భంగం ముందు జరుగుతుంది. "ఎవదురా వాడని" పరశురాముడు వస్తాడు 21 ఓంకారాలు చేసి. తర్వాత ఏం చేస్తాడు? ఆ విష్ణువు యొక్క ధనస్సు - సీతారాముల కళ్యాణమప్పుడు విరిచింది శివధనుస్సు. ఇదేమో విష్ణుధనుస్సు. మరి మధ్యనున్న వాడు ఎవడు? మరి రాముడి చేతిలో ధనస్సులు ఏమైపోవాలి. అక్కడ మళ్ళీ మనకు దత్తాత్రేయావతారం కనిపిస్తుంది చూడగలిగితే 'రామోరామశ్చ రామశ్చ' ముగ్గురు రాములు. పరశురాముడు, శ్రీరాముడు -బలరాముడు. మీలో ఈ మూడు ధనస్సులు విరగాలి. అందులో ఒక ధనస్సు విరిగిపోతుంది. ఏదది. శివధనస్సు. విష్ణు ధనస్సుని రాముడికి ఇచ్చేస్తాడు కదా పరశురాముడు. అంటే అంతరార్థం ఏంటి? ఆ చేతనత్వ పోకడలు తెలుసుకుని కృష్ణతత్త్వం యుద్ధం చేస్తూ ఉంటే బలరామతత్త్వం తీర్థయాత్రలు చేస్తోంది. మహాభారత యుద్ధంలో బలరాముడు లేడు. ఉద్ధవుడు లేడు. బలరాముడే మహాభారత యుద్ధంలో ఉండి ఉంటే అసలు దమ్ముండేది కాదు దుర్యోధనుడికి. శ్రీకృష్ణుడిని తప్పు పట్టు కుంటాడు. మనం ఇప్పుడు ఆ తప్పొప్పులు నిర్ణయించుకోవద్దు. అవతార రహస్యం ఎంతవరకూ చెప్పుకున్నాము?

బలరాముడికంటే ముందున్న రాముడు అంటే ఎవరు? నువ్వు నిర్ణయించుకోవద్దు. నేచర్ ఈజ్ ఆల్వేస్ రైట్. ప్రకృతి ఏం చెబుతుందో మౌనంగా అది చేయండి. మత్స్యావతారంలా ప్రతిస్పందించకండి. డయాబెటీస్ ఉంది. ఎవరో స్వీట్ తెచ్చిచ్చారు తినమని. 'శ్రీరామ' మానసిక స్థితిలో తింటే రోగం పోతుంది. మత్స్యావతార ప్రక్రియలో తింటే రోగం పెరుగుతుంది. రోగం ఉన్నా ఓ శిరిడి సాయి, ఓ వెంకయ్యస్వామి తిను అన్నారనుకోండి తినకూడని వస్తువులేవో, ఏమీ అవదు. తాతయ్యగారు ప్రాణాలొదిలేస్తే ముందురోజు 300 మంది డయాబెటీస్ రోగులు ఆయనను కలుసుకున్నారు. వాళ్ళెవరికీ ఇప్పుడు డయాబెటీస్ లేదు. అందరి నోట్లోనూ ఆయన పంచదార పోసారు. అయన పోసారు గదా అని, నేనిప్పుడు పంచదార తిన్నాననుకోండి షుగర్ పెరుగుతుంది. తేడా అది. ఆ చేతనత్వ స్థాయిని అర్థం చేసుకోడానికి **మీరి నవరాత్రులలో ప్రయత్నం చేయండి. నవరాత్రులలోనే అవతార రహస్యాలు బోధపడతాయి.** మిగతా రోజులలో బోధపడవు. ఇక్కడ విన్న తర్వాత ఇంటికెళ్ళి మీరు బాగా చదువుకోవచ్చు, నెమరు వేసుకోవచ్చు. కాని పాయింట్స్‌ని మీరు ఇక్కడ నవరాత్రులలో పట్టుకోవాలి.

అందుచేత మత్స్య,కూర్మ, వరాహ, నారసింహ, వామన, పరశు రామ, రామ తత్త్వం వరకు వచ్చాం. ఇవాళ అష్టమి. మరి శ్రీకృష్ణుడిని దింపాలి మనం. దానికి ఇప్పుడు సమయం అయిపోయింది. రోజుకు మూడు క్లాసులు తీసుకుంటున్నాను. ఈ రోజు దుర్గాష్టమి. ఆ దుర్గాష్టమి మన పరివార్ వాళ్ళకి చాలా ముఖ్యం . ఎందుచేతంటే అనుగ్రహ మాలా మంత్రం దిగింది ఆరోజే. ఎందుకు దిగింది? అనుగ్రహమాలా మంత్రానికి మనం మాట్లాడు కుంటున్నటువంటి ఈ నవరాత్రులకి సంబంధం ఏంటి? ఇంత నేను చెప్పినా, ఆ అద్భుతమైనటువంటి, ప్రేమపూరితమైనటువంటి, ఆనందకర మైనటువంటి, నాట్యం చేసేటటువంటి వాతావరణాన్ని మీరు



నిర్మించాలి. ఆనందంతో నాట్యం చేయాలి మనం. మేము సాధన చేస్తున్నా మంటూ ఆ షేక్స్పియర్ ముఖాలు పెట్టవద్దు. ఆనందంగా ఉండండి. గంభీరత్వం వద్దు. ఇతరుల మీద జోక్స్ వేసి నవ్వుకోవద్దు. జోక్స్ వేయదలచుకుంటే గురువుల మీదే వేద్దాం. ఎందుచేతనంటే భలే హాయి మనకి. వాళ్లకి కోపం రాదు.

# పంచనవరాత్రుల విశిష్టత

తేది : 6 - 10 - 2000 10 - 50 టు 11 - 40 పి. యం

**గురువులు నిరూపించింది :-**

భారతదేశం తన బాధ్యతను గుర్తించి ప్రపంచానికి తన శాశ్వతమైన, సనాతనమైన, నిత్యనూతనమైనటువంటి చేతనత్వాన్ని అందచేయవలసినటువంటి బాధ్యతను కలిగి ఉన్నది. కొత్త విషయాలను ఏ ఒకరో, ఇద్దరో కనిపెడతారు. మెల్లిగా ఒక సమూహం దాన్ని ఉపయోగించుకుంటుంది. ఆ సమూహం ఇంకో పది సమూహాలకు దాన్ని గురించి చెపుతుంది. ఇంకా విషయం సార్వజనీనమైపోతుంది. మన టి.వి., కంప్యూటర్స్‌లాగా. ఒక పదేళ్ళ కిందట టి.వి.లు లేవు, కంప్యూటర్స్ లేవు. మరిప్పుడో అవి లేకుండా పని జరగడం లేదు. చూస్తుండగానే మార్పులు వచ్చేస్తున్నాయి. తెలివైన వాళ్ళు, అవగాహన ఉన్నవాళ్ళు విషయం యొక్క ప్రాముఖ్యతను అర్థం చేసుకుని తొందర పడాలి. గుడ్డిగా ఎవరో చెబితే అలాగా అనుకోకుండా విషయం యొక్క ప్రాముఖ్యత అవగాహనకి రావాలి ముందు. చెప్పుతున్నటువంటి విషయం అంత అద్భుతమైనది అయినప్పుడు నిజంగానే తెలుసుకోవాలి.

నిజంగా అది అద్భుతమైనటువంటిది అయినప్పుడు, నిజంగా చావనేది లేకుండా మనం చేయగలమని నమ్మినప్పుడు, ఆ విషయం మనకి అవగాహన అయినప్పుడు మనమేం చేయాలి. అది తప్ప ఇంకోటి చెయ్యగూడదు. మృత్యువును అధిగమించవచ్చు అని గురు పరంపరలో నిదర్శనం **చూపించనటువంటి** ఒక్క గురువునైనా మీరు చూపించగలరా? ప్రతి గురువూ దానిని చేసి చూపించాడు. దేశ, విదేశీ పరంపరలో



ఆధ్యాత్మికత గురించి అవగాహన ఉన్న ఏ గురుత్వమైనా మృత్యువును దాటవచ్చు అని చూపించినా మనం దాని మీద దృష్టి సారించలేకపోవడానికి కారణం ఏమిటి? అది ఈ నవరాత్రుల్లో మిమ్మల్ని మీరు ప్రశ్నించుకోవలసిన విషయం దాని అర్థం ఏమిటని? చిరంజీవిత్వం సంభవమే. మృత్యువును దాటవచ్చు. అది అందచేయటానికే వచ్చాను అని కృష్ణుడు దగ్గర నుంచి ఈనాటి గురువులు వరకు అందరూ చెబుతుంటే అది తప్ప మనం అన్నీ అడుగుతున్నామంటే అర్థం ఏమిటి? అది మీరు ఈ నవరాత్రుల యొక్క నవమి నాడు ప్రశ్నించుకోవాలి.

**కార్యప్రణాళిక - మానవీయ చేతనత్వం యొక్క గొప్పదనం:-**

ఎందుకు ప్రశ్నించుకోమని చెప్తున్నానేను? భారతీయ ఆధ్యాత్మికత ఖచ్చితంగా అత్యంత సనాతనమైనది, నిత్యనూతనమైనది. నిజమే భారతీయ ధర్మం భూమిపై స్వర్గావతరణ చేయగలదు. మనిషి అశాంతిగా జీవించాల్సిన అవసరం లేదు. మీరు నిజంగా దానిని నమ్మితే మీ ఆచరణ ద్వారా దాన్ని నిరూపించండి. నోటితో చెప్పడం కాదు. అది మీ ఆచరణలో కనిపించాలి.

అమెరికా వెళ్ళటానికి, లక్షలు ఖర్చు పెట్టడానికి మనుషులు సిద్ధంగా ఉన్నారు. చాలామంది ఖర్చు పెట్టి వెళ్ళను వీలుపడక మళ్ళీ ఇంకో ప్రయత్నం చేస్తున్నారు. అంటే ఈ లక్షకి తిలోదకాలే కదా. తీరా వెళ్ళి అక్కడ ఏం చేస్తారు వీళ్ళు? కాని ఇక్కడే మీకు చాలా చేరువులో మీ లోపలే అనంతమైనటువంటి శాంతి, అనంతమైనటువంటి సమృద్ధి, అనంతమైన, అనంతమైనవి ఎన్నో అందుబాటులో ఉన్నా 'మేం చెయ్యమది' అంటే ఇంక చెయ్యగలిగిందేంలేదు. నేనే కాదు ఎవరూ ఏం చేయలేరు. ఇది ఉందిరా బాబూ అని చెప్పగలం అంతే. కాని లక్ష్య సాధన కొరకు ఒక నిర్దిష్టమైన దశలో కార్యప్రణాళిక వేసుకోవడం అనేది

మానవీయ చేతనత్వం యొక్క గొప్పదనం. మిగతా ఏ జంతువూ భవిష్యత్తును గురించి ఆలోచించదు. దానికి కడుపు నిండా తిండి పెట్టేయండి, అది మిగిలిన దానిని దాచదు. ఏం చేస్తుంది? భూమి మీద పారేస్తుంది. సాయంత్రం మళ్ళీ ఆకలేస్తుంది. అప్పుడు ఈ తిండి దొరుకుతుందో, దొరకదో అని దాచదు. ఎందుచేత? భవిష్యత్ ప్రణాళిక ఆలోచించదక్కడ. అది తప్పో, ఒప్పో అని నేను ప్రశ్నించడం లేదు.

మనిషి భవిష్యత్తును గురించి ఆలోచించగలడు. ఆలోచించగలిగినపుడు మనం ఈ నవరాత్రులలో అవగాహన చేసుకున్నటువంటి విషయాలు నిజమే అని నమ్మినప్పుడు మిమ్మల్ని ప్రణాళిక వేసుకో అనడమే కాకుండా నేను ఇవాళ మీకొక ప్రణాళిక అందిస్తున్నాను. ఈ ప్రణాళిక కొత్తదేం కాదు. ఇరవై ఏళ్ళ బట్టి చెపుతున్న ప్రణాళికే. రాజకీయ నాయకులు ఓట్లు అడిగినట్లుగానే పాపం గురువులు కూడా మిమ్మల్ని అడుగుతూనే ఉంటారు. మీరు వాళ్ళకి ఓటు వేస్తారో, లేక మళ్ళీ మామూలు గానే మీ నిత్య దైనందిన జీవిత విధానానికి అలవాటు పడతారో మీయిష్టం. దానికి గురుదేవులు అందించినటువంటివి మూడు మార్గాలు ఉన్నాయి.

1. అంశదానం 2. సమయదానం 3. ప్రతిభా దానం

ఇవన్నీ నాటు, కోసుకో దానాలు. గత ఇరవై సంవత్సరాలుగా నా అనుభవం అనేక సంస్థలతో నాకు తిన్నగా సంబంధం ఉన్నటువంటి సంస్థల్లో జరుగుతున్నది చూస్తుంటే 'ఆదాయం పన్ను ఎగ్గొట్టడానికి దానం చేసే వాళ్ళ సంఖ్యే నాకు కనిపిస్తున్నది తప్ప, దానం చేసేటటువంటి, ఇది చాలా మంచిదని దానం చేసే వాళ్ళ సంఖ్య నాకెక్కడా కనిపించలేదు. ఇంజనీరింగ్‌లో సీటు కావాలంటే రెండు లక్షలు ఇచ్చి, రసీదు కూడా అడగని వాళ్ళు ఎక్కువ మంది నాకు కనిపిస్తారు. చూసుకోండి ఆ ఆలోచనా



విధానంలో ఉండే లోపాలు. మీ జీవితాలు ఎందుకింత బాధాకరంగా ఉన్నాయి అంటే కారణం ఇదే. అమృతత్వం అందుబాటులో ఉన్నా మాకు అమృతత్వం వద్దు అని మనం ఆచరణ ద్వారా నిరూపిస్తున్నాం. అది నిరూపించకుండా ఉండడానికి గురుదేవులు మూడు మార్గాలు సూచించారు.

## అంశదానం - సమయదానం - ప్రతిభా దానం

'దాన'మనే పదం కూడా భ్రష్టుపట్టి పోయినటువంటి పదం అయింది భారతదేశంలో. దానం అనేటటువంటి పదానికి మన అర్థం ఏమిటంటే, మీకు పనికి రానిది, మిగిలిపోయిన దానిని ఖరాబు చేసి రెండవ రోజు రాత్రికి ఇచ్చేది. ఇప్పుడు ఆహారం ఏదైనా మిగిలినది అనుకోండి ఆ రోజు రాత్రే ఇచ్చేస్తే పాపం వాడు సవ్యంగా తింటాడు కదా. కాని దాన్ని మనం చీమలు పట్టాక ఇస్తాం. మరి దానం అంటే సవ్యమైన వస్తువును ఇస్తేనే కదా. తామసికమైనటువంటి దానం ప్రమాదం, ఆలస్యం, నిద్ర వైపుకు తీసుకువెళ్ళేటటువంటి దానాలు. భగవద్గీత 17 వ అధ్యాయంలో దీన్ని గురించి వర్ణిస్తారు బాగా చదువుకోండి.

**దానమంటే మీ దగ్గరున్నటువంటి సర్వ శ్రేష్ఠమైన వస్తువును సమాజానికి ఇవ్వడం. మీకున్నటువంటి సర్వశ్రేష్ఠమైన వస్తువును సమాజానికి ఇవ్వడం భారతదేశంలో దానమనిపించుకుంటుంది. మిగిలిపోయింది, పనికిరాని వాటిని దానమనడం సరికాదు. అందుకే సత్రాజిత్తు స్వయంగా కష్టపడి సంపాదించిన శమంతక మణిని కృష్ణుడు సమాజానికి ఇవ్వమనడం.**

అందుచేత ప్రతిభా దానం, సమయదానం, అంశదానం అని నేను అడిగినప్పుడు మీ మిగుళ్ళు అక్ఖర్లేదు. అలాంటివి మాకనవసరం. ఇంకోటి గుర్తుంచుకోండి మీరు ఇతరులను ఉద్ధరించడానికి దానమివ్వడం లేదు. మిమ్మల్ని మీరు ఉద్ధరించుకోవడానికి చేస్తున్నారది. చాలా స్పష్టమైన అవగాహన ఉండాలీ విషయంలో. దానాలిచ్చి మీరు ఏ గురువునూ ఉద్ధరించడం లేదు. మీ యొక్క ఈ దానాలు గురువులకు అక్ఖర్లేదు. మరైతే ఇవంతా ఎందుకు చెపుతున్నారు మాష్టారు? మీ జీవితాలను అమృతత్వం వైపుకు తీసుకెళ్ళాలి అంటే ఇది తప్ప ఇంకో మార్గం లేదు. నువ్వు ఏది నాటుకుంటావో అదే కోసుకుంటావు. **నీయొక్క సర్వశ్రేష్టమైనటువంటి వస్తువును నాటితే నీ జీవితంలో సర్వ శ్రేష్టమైనటువంటి వస్తువులే వస్తాయి. పనికిరాని వస్తువులు, నీకు అక్ఖర్లేనటువంటి వస్తువులు, నీవు ఎప్పుడైతే ఇవ్వటం మొదలుపెడతావో, నీకు పనికిరానటువంటి, అక్ఖర్లేనటువంటి వస్తువులే వస్తాయి అన్న నియమం మీకు అర్థం అవడం లేదు.** అర్థం అయినా కాకపోయినా జరిగేదదే. ఆ నాటేటటువంటి విషయాలు మనం మూడుగా చెప్పుకున్నాం.

**అంశదానం:-**

అంటే ఏంటన్నమాట? డబ్బు, వనరులు. వనరులు అంటే ఏంటవి? ఏదివ్వగలిగితే అది. డబ్బే ఇవ్వక్ఖర్లేదు. మానవశక్తి కావాలి. సమయమిచ్చి డబ్బు ఇవ్వలేని వాళ్లు, అలాగే డబ్బు ఇచ్చి సమయంమివ్వలేని వాళ్ళు, ఒకరికొకరు సహాయం చేసుకుంటూ పనులు చెయ్యండి. అలాగే ప్రతిభ. మీలో ఉన్న రకరకాల ప్రతిభల్ని విశ్వ ప్రణాళికకు అందించండి. ఎవరు ఎంత ఎక్కువ ఇవ్వగలరో అంతా ఇవ్వండి. ప్రతిభ



గాని, సమయంగాని, కాలాన్ని గాని, మీకు ఏది వీలైతే అది ఇవ్వండి. లేదా మూడూ ఇవ్వండి. కాని పనికి వచ్చేవి ఇవ్వండి. ఆరేళ్ళ బట్టి పక్కన పడుంది, తుప్పు పట్టి ఉంది ఇస్తాం మాష్టారూ! దయచేసి అలాంటివి ఇవ్వకండి. అది సంకీర్ణమైనటువంటి మానసిక స్థితిని సూచిస్తుంది. అది దానం అనిపించు కోదు. జాగ్రత్తగా అర్థం చేసుకోండి అది. మీరిచ్చేవి నాణ్యత కలిగి ఉండాలి. ఎంత పరిణామమిస్తున్నాము అనే దానికంటే ఎంత నాణ్యత కలిగి ఉన్నదనేదే ముఖ్యం. కాని ఈ రెండూ ఉంటే ఇంకా అద్భుతం. ఈ మూడు విషయాలు జాగ్రత్తగా గుర్తుంచుకోండి. ఈ మూడూ ఇచ్చేటటువంటి వ్యక్తులు కావాలి.

మొదటి సమూహం : - ప్రతిభ, సమయం, ధనం మూడూ ఇవ్వగలవారు. ఎంత అంటే నీ శక్తి. ఎంతైతే అంత. ప్రశ్నేంటంటే ఇస్తామని ఇవ్వకపోవడమనే లక్షణం నుండి ముందు మీరు బయటపడితే చాలు నాకు. అప్పుడప్పుడు అంశదానాలు పంపని వాళ్ళ లిస్టు చూపిస్తుంటారు నాకు. పంపించక పోతే ఏంటంట. నువ్వెళ్ళి వాళ్ళను పదిసార్లు అడగాలా? బడిలో స్కూలు ఫీజు కట్టకపోతే ఏం చేస్తారో తెలుసు కదా? ఇక్కడ జరిగేది కూడా అదే. ఖచ్చితంగా చాలా అద్భుతాలు జరుగుతాయి ఇక్కడ. ఇక్కడంటే ఇక్కడ కాదు, ప్రపంచంలో జరుగుతాయి. ఆధ్యాత్మికత యొక్క స్వరూప స్వభావాలు మాత్రమే మానవజాతి ఉపయోగించుకుంటుంది. ఇప్పుడున్న భౌతికతకి తిలోదకాలు ఇవ్వాల్సిన సమయం వచ్చేసింది.

ఇవాళా, రేపా అని తప్ప పెద్ద ఎక్కువ కాలం దానికి మనుగడ లేదు. కాని తమాషా ఏంటంటే విదేశీయులు అందరూ ఆ దారంబడ వచ్చాక మీరూ వస్తామంటారు. నాకేం అభ్యంతరం లేదు. కానీ అప్పటికీ ఎంట్రీస్ ఆగిపోయే ప్రమాదం ఉంది. సంధ్యాకాలం అంటేనే అర్థం అది.

ప్రమాదం గురించి మీకు ఎన్నిసార్లు చెప్పినా అర్థం కావడం లేదు. అది ఎంత ప్రమాదకరమైన విషయమో, ఎలా పొంచి ఉన్నదో గమనించండి. మీరు అన్నీ సర్దుకు వచ్చేసరికి రైలు వెళ్ళిపోవచ్చు. వెళ్ళిపోతే ఏమౌతుంది? రేపు ఇంకో రైలు వస్తుంది. అది వేరే విషయం. ఆ జీవితంలో ఆ రోజున ఇంక మీరు వెళ్లలేరు. తర్వాత జీవితంలో ఇలాంటి అవకాశం వస్తుందా? ఏమో!

సాయి చరిత్ర, రామకృష్ణ పరమహంస యొక్క చరిత్ర, లాహిరీ మహాశయ, సి.వి.వి., బ్లావెట్స్కీ వీరి యొక్క చరిత్రలు చదివితే మనకేంటి అర్థమవుతోంది? మరి అలాంటి అవకాశం కొన్ని కోట్ల సంవత్సరాల తర్వాతే వస్తుంది. అందుచేత మీరేదో తర్వాత చేస్తామంటే మీ ఇష్టం. కోట్ల సంవత్సరాల తర్వాత చేసుకున్నా ప్రమాదం ఏం జరిగిపోదు కాని, ఆ అవగాహన లేదు, మాకు తెలిసుంటే ఏదో చేసేవాళ్ళం అనేదానికి, నేను చెప్పేది రికార్డెడ్ ఎవిడెన్స్‌గా ఉంటుంది. ఈ ప్రమాదం పొంచి ఉన్నది. అందుకే ఇంతమంది గురువులు ఇంతగా తాపత్రయ పడుతున్నారు.

**బహూని మే వ్యతీతాని జన్మాని తవ చార్జున।**
**తాన్యహం వేద సర్వాణి న త్వం వేత్థ పరన్తప॥ (భ॥గీ॥ 4-5)**

అర్థం:- అర్జునా! నాకూ, నీకూ ఎన్నో జన్మలు గడిచాయి. వాటినన్నింటినీ నేను ఎరుగుదును. నీవు మాత్రం ఎరుగవు.

గురువులతో పాటు శిష్యసముదాయం కూడా అవతరిస్తూంటుంది. గురువుకి జన్మజన్మల ఆ బంధాలు తెలుసు. తెలీటం వల్ల ఏం చేస్తాడు? వీళ్ళందరినీ కూడా ఆ మహాకాలుని యొక్క మెడలో ఒక అందమైనటువంటి మాలగా వేద్దాం అని ఆలోచిస్తాడు. ఎందుచేత? అనేక జన్మల బట్టీ వీళ్ళు ఈ పనే చేస్తున్నారు. ఈ జన్మలో కూడా కలిశారు. సరే కలిసి పని చేద్దాం. కాని ఆకర్షణ ... విచిత్రమైనటువంటి ఆకర్షణకి లోనవుతాం మనం. పనికి



కానటువంటి వాటి మీద ఆకర్షణ. దానిని మీరు సవరించుకో గలిగితే ఎంత హాయో!

సాయి ప్రపంచం అంతటి కోసం వచ్చాడు, అది సరే కాని ఆయన శిష్యుల కోసం, ఆయన గురుభాయీల కోసం ఎక్కువ వచ్చాడు. గమనించు కున్నాడు. కాని ఆయన గురుభాయీలు ఏ స్థాయిలో ఉన్నారు? కొందరు మేకలులాగా ఉంటే కొందరు కప్పలులాగా ఉంటే, కొందరు పాములుగా ఉంటే...... మరి ఈ కప్ప, పాము, మేక ఏం సమయందానం చేస్తాయి? ఏం అంశదానం చేస్తాయి. చెయ్యలేవు. ఏం చెయ్యగలవు అవి. కాని ఇవన్నీ కూడా సాయి యొక్క గురుభాయీలే. అంటే సాయి ఆ స్థితికి ఎదిగినప్పుడు వీళ్ళంతా కూడా ఏమవ్వాలి? సాయి స్థితికి ఎదగాలి కదా! ఎందుకు ఎదగలేదు? కారణం మీకే తెలుస్తోంది కదా. ఎందుకు ఎదగలేదో. ఆ ప్రమాదం మీకు వస్తుందేమో మీ ఇష్టం. మరి ఎలా ప్రవర్తిస్తారో. కాని ఇది మీకు అవగాహనుంటే ఆ ప్రమాదం రానివ్వకుండా చూసుకుంటారేమో నని నా ఆతృత. అది నవరాత్రుళ్ళలోనే చెప్పాలి. మిగతా కాలాలలో చెపితే దానికి విలువ ఉండదు. మీరు దీన్ని అర్థం చేసుకోండి.

## 'మీకోసం' అడుగులు ముందుకు వేయండి:-

అంశదానం, సమయదానం, ప్రతిభాదానం చేసినప్పుడే మీరు గురువులకి ఉపయోగపడతారు. గురువుల కోసం మీరు ఇవ్వడం లేదు. అది మీరు చాలా జాగ్రత్తగా గుర్తుంచుకోండి. వాళ్ళ కోసం మీరేం ఇవ్వడం లేదు. మీకోసం ఇస్తున్నారు. ఇంజనీరింగ్ కాలేజీలో సీటుకి మీరు డబ్బు ఎవరి కోసం కుమ్మరిస్తున్నారు. కాలేజి మేనేజ్‌మెంట్ కోసమా ఇచ్చు కుంటున్నారు. మీ కోసం ఇచ్చుకుంటున్నారు. మరి ఇక్కడో! వెనక్కెళతారు. ఒక అడుగు ముందుకు వెళ్ళరు. కాని నియమం ఏంటీ! నువ్వు ఒక

అడుగు ముందుకు వేస్తే గురుతత్వం పదిఅడుగులు ముందుకు వస్తుంది. అది వందశాతం సరైనదే. అలాగే మీరు ఒకడుగు వెనక్కి వేస్తే గురుతత్వం పది అడుగులు వెనక్కి వేస్తుందన్న రెండో నియమం మీరు మర్చిపోయారు.

అలాగ జీవితంలో ఎన్ని అడుగులు వెనక్కి పడ్డాయో. ఇప్పటికీ మీరు ఎంత వెనక్కి పడ్డారో ఆలోచించుకోండి. మీరు చాలా నిర్లక్ష్యంగా, అవగాహనా రాహిత్యంతో జీవిస్తున్నారు. నా ఆవేదన అర్థం చేసుకోండి. మీకు ఆ ఆవేదన రావడం లేదు. ఆ ఆవేదనకి 'అగ్నిదీక్ష' అని పేరు పెడతాం మనం. **నమయం అయిపోతుంది అన్న ఆవేదన ఉందే అది -'దీక్ష'-**

పరీక్ష రోజులలో పిల్లల్ని చూడాలి. అంతవరకూ వాడు సమయాన్ని వృధా చేసుకుంటాడు. అటూ ఇటూ తిరుగుతుంటాడు. పరీక్షలు వచ్చేసరికల్లా ఇంక టెన్షన్స్ వచ్చేస్తాయి వాడికి. రాత్రీ పగలు చదువుతాడు.

**త్యాగం చెయ్యవలసిన వేదిక:-**

ఆ విధమైనటువంటి ప్రయత్నం ఇక్కడ ఈ విషయాలలో మనమెందుకు చెయ్యలేకపోతున్నాం? ఎందుకు చేయలేకపోతున్నాము అంటే మనకి స్పష్టమైన అవగాహన లేదు కనుక. అది కూడా మీరు అర్థం చేసుకోండి. ఇది చేస్తే ఇది వస్తుంది. ఇదీ మన విషయం, దీన్ని చదువుకుంటే మనం ఆ స్థితికి వెళ్ళగలం అనేటటువంటి స్పష్టమైన అవగాహనుంటే నా ఉద్దేశ్యంలో చాలామంది తొందరగా ముందుకు వస్తారు. ఏం చెయ్యాలో చాలా గందరగోళంగా ఉంటుంది. ఎన్ని నేను మాట్లాడినా, ఎన్నిసార్లు నేను ఏ విధంగా చెప్పినా మళ్ళీ వెంటనే నా దగ్గరికి ఏ ప్రశ్నలతో వస్తారంటే అయితే ఏం చెయ్యమంటారు మాష్టారు



నన్ను ఇంతకీ అని? ఎందుకు అలాంటి ప్రశ్న వస్తోంది మీకు? ఎక్కడ లోపం ఉంది? నేను చెప్పటంలో అయినా లోపం ఉండాలి లేదా మీకు అవగాహనలోనైనా తప్పుండాలి. ఇదీ మీరు చెయ్యవలసింది. ఇది తప్ప ఎక్కువ మీరు చెయ్యక్కర్లేదు. అది మీరు చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి ఈ నవరాత్రులలో. అర్థం చేసుకోవడమే కాకుండా దీని మీదే మీ జీవిత సర్వస్వాన్ని వెచ్చించండి. -- నా కోరిక అది--

మొత్తం దీని మీద ప్రయత్నం చెయ్యండి. మొత్తం దాని మీద త్యాగం చేసేయండి. ఈ వేదిక మీద, ఆధ్యాత్మికత అనేటటువంటి వేదిక మీద త్యాగం చేయండి. కాని వివేకంతో. వివేకం మాత్రం ఉండాలి. ఎందుకు వివేకం అంటున్నాను అంటే మీరు నిజంగా అంత త్యాగం చేయగలిగితే వివేకం అక్కర్లేదు. ఇచ్చేయచ్చు అన్నీ. కాని ఆ త్యాగం చేయమని నువ్వు చెప్పావు కనుక తర్వాత బాధ్యత నీది అని నామీద పడితే మాత్రం చాలా కష్టం. నాది కాదది. మీరది ఆలోచించుకోవాలి. మీరు, మీ గురువు నిర్ణయించుకోవాల్సిన విషయం అది. అందుచేత ఏం చెపుతున్నాను నేను?

మీకున్నటువంటి పరిస్థితులను భంగపరచుకోకుండా ఎక్కువ శాతం మీరు ఈ కార్యక్రమాలకి వినియోగించండి. మొట్టమొదట నేను మీ నుంచి కోరేదది. చాలా జాగ్రత్తగా దాన్ని అండర్‌లైన్ చేసుకోండి.

**మీ నివేదిక పంపండి:-**

ఈ విషయం మీద మీ ఆచరణతో కూడిన నివేదిక పంపండి నాకు. వాళ్ళ బాధ్యత ఖచ్చితంగా నేను తీసుకుంటాను. ఇంత చేశాను నేను, ఇంకా ఏం చెయ్యాలి అని పంపండి. కాని చెయ్యలేక పోయాను అని పంపవద్దు.

అందుచేత ఈ ప్రణాళికలు వేస్తున్నప్పుడు మొట్టమొదట నేను మీ నుంచి ఆశించేదేమిటంటే ఈ కార్యక్రమాలకి ఎక్కువగా ఆ మూడింటిని మీరు ఎంత ఉపయోగిస్తున్నారు అని.

(1) మీ ప్రతిభని ఎంత వెచ్చించారు? ప్రపంచంలో ప్రతివాడికి బంధువులతో, స్నేహితులతో ... మొదలైన సంబంధ బాంధవ్యాలుంటాయి. వాళ్ళు మీరు చెప్పింది చేస్తారు. పదరా సినిమాకి అని వాడు రానన్నా బలవంతంగా తీసికెళతాం కదా! మరి ఆ సంబంధాలను మీరేం ఉపయోగించు కుంటున్నారు? (2) మీ కాలాన్ని ఎలా ఉపయోగించుకుంటున్నారు? (3)మీ వనరులని ఎలా ఉపయోగించు కుంటున్నారు?

దాన్ని మీరు ప్రణాళికా బద్ధంగా వ్రాసి నాకు చూపించండి. అంతే నేను చెప్పేది. ఇది ఇలా చెయ్యండి అని మాత్రం నేను చెప్పదలచుకోలేదు. దానికి మీరు ఎన్ని రకాలైన రూపకల్పనలు చేసుకోగలరు - దానికి చర్చలు కావాలి. దాని కోసం మీరు కలిసి ప్రణాళికలు వేసుకోండి.

వచ్చాం - వెళ్ళిపోయాం - అంటే ఏమీ లాభం లేదు. ఆ ప్రణాళికలు కూడా ఎలా ఉండాలి? సమయబద్ధమైన ప్రణాళికలు ఉండాలి. అంటే ఇదిగో ఈ సమయం లోపల ఇది అయిపోవాలి అనుండాలి ఆ ప్రణాళిక రచన.

--'నేనేం కోరుకుంటున్నాను మీ నుంచి ?'--

ఈ డిశెంబర్‌లో మార్గశిర పూర్ణిమ, దానికి ముందున్నటువంటి చతుర్దశి, దానికి ముందున్న త్రయోదశి - ఈ మూడు రాత్రిళ్ళు 'త్రిరాత్రి వ్రతముగా' మనం సాధనలు చేసుకుంటూ మూడు రోజుల పాటు సహస్ర కుండీ యజ్ఞం చేయాలి - ప్రతి సంవత్సరము. మన పరివార్ వాళ్ళకి



ఇంక అదొక స్టాండింగ్ ఆనవాయితి అయిపోవాలి. నవరాత్రిళ్ళలో సాధనలు జరుగుతాయి అని మనకెలా తెలుసో ఇదీ అంతే. ఎక్కడ జరుగుతాయన్నది మనం నిర్ణయించుకోవచ్చు. అది వేరే విషయం.

--'మాసానాం మార్గశీర్షోహం'-- ఇది -- దత్త జయంతి --

దత్తుడిది నిత్యావతారం. ఆ అవతార ప్రక్రియ ప్రపంచానికి అందచేయటానికి గాను, గురుసత్తాను ప్రపంచానికి అందచేయటానికి గాను, బ్రహ్మ - విష్ణు - మహేశ్వర స్వరూపుడైన గురువుని ప్రపంచానికి అందచేయటానికి గాను మూడు రోజుల పాటు సహస్రకుండీ యజ్ఞం ఉదయం జరగాలి. సాయంత్రం ఆ సహస్రకుండీ యజ్ఞం వల్ల వచ్చినటు వంటి శక్తిని తర్వాత సంవత్సరం మళ్ళీ 3 పగళ్ళు సహస్రకుండీ యజ్ఞం చెయ్యటానికి! కావాల్సిన ప్రణాళికలు మీరు చర్చించుకోవాలి అని చెప్పండి. ప్రణాళిక స్పష్టంగా అర్థమైంది కదా! తారీఖులు నాకు తెలియదు కాని ప్రతి సంవత్సరం ఇది ఖచ్చితంగా మార్గశిర త్రయోదశి - చతుర్దశి - పూర్ణిమ - దత్తజయంతి ఉత్సవాలు జరుగుతాయి.

**గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః**
**గురుసాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవే నమః**
**అఖండ మండలాకారం వ్యాప్తం యేన చరాచరం**
**తత్పదం దర్శితం యేన తస్మైశ్రీ గురవేనమః**

అంటే దత్తుడే. దత్తస్వరూపాన్ని మీరక్కడ కొలుస్తున్నారు. - బ్రహ్మవిష్ణుమహేశ్వర - రూపంగా. ఈ గురుతత్వమును ప్రపంచానికి అందచేయటానికి మీరు ప్రణాళికలు వేసుకోండి. ఈ ప్రణాళిక మీ జీవితాన్ని మార్చటమే కాకుండా ప్రపంచం యొక్క భవిష్యత్తును మార్చి వేయగలదు. ఈ ఐదు నవరాత్రులు చాలా అద్భుతంగా జరుపుకోవాలి

మనం. అంటే ఎంత వైభవంగా డబ్బు పెట్టి ఖర్చు చేశాం అని కాదు. ఎంత వైభవంగా విషయాన్ని అర్థం చేసుకోగలిగాం. రామ నవరాత్రుల్లో రామ చేతనత్వాన్ని ఎలా పొందగలిగాం? గాయత్రీ నవరాత్రుల్లో గాయత్రీ చేతనత్వం ఎలా దిగుతుంది? గణేశ నవరాత్రుల్లో గణేశ చేతనత్వం ఎలా దిగుతుంది? జగద్గురు నవరాత్రుల్లో 'కల్కి అవరతరణ' ఎలా జరుగుతుంది? దేవీ నవరాత్రుల్లో సమస్త దేవతా శక్తుల యొక్క మూర్తీభవించినటువంటి శక్తి అవతరణ ఎలా జరుగుతుంది? ఇదంతా తెలుసుకోవాలి. ఇదంతా మళ్ళా దేనికుపయోగపడాలి? మళ్ళీ వచ్చేటటువంటి మార్గశిరమాసానికి. ఈ జగద్గురు తత్వమును ప్రపంచానికి అంద చేయటానికి కావాల్సినటువంటి ప్రజా **ఉత్సవాలు** ఇవి. అర్థమైందా ఏం చెపుతున్నానో. ఇవి చేసుకుంటూ ఉంటాం మనం అలా. ఈ విషయాలు చాలా స్పష్టంగా ప్రపంచానికి అందచేయటానికి వ్యక్తులు కావాలి. దానికి కావల్సినటువంటి వనరులు కావాలి. దానికి మిమ్మల్ని ఏర్పాట్లు చెయ్యమని అడగుతున్నాను నేను.

**విలక్షణ ప్రయోగాలు ఎక్కడున్నా చేయవచ్చు మీరు :-**

ఎవడో వీధిలో వాడు ఆదాయపు పన్ను రాయితీ కోసం ఇస్తే నాకు నచ్చదు. కాని మనమే పరిపూర్ణంగా, ఇది సరైన జీవితం విధానం, ఇలాగే మనం జీవిద్దాం. అనుకునేటటువంటి వాళ్ళు జీవించి చూపించండి. మా కుటుంబంలో ఒప్పుకోరు దీనికి అంటారు. ఇంట్లో వాళ్ళు ఒప్పుకోకపోయినా వీడు సిగరెట్టు త్రాగుతుంటాడు. మరి దానికి ఎలా ఒప్పుకుంటారో, వీళ్ళెలా చేస్తారో నాకు తెలియదు.

పిచ్చి జవాబులిచ్చి మిమ్మల్ని మీరు సమర్థించుకోకండి. దానికింక ఎవ్వడూ ఏం చెయ్యలేడు. ఇష్టం ఉంది కాని నాకు నా భార్య ఒప్పుకోదు...



అనకండి. పరిస్థితుల వల్ల చెయ్యలేకపోయాను అని అనొద్దు. మీరు ఎక్కడున్నా అక్కడ ఇది చెయ్యవచ్చు. ఇక్కడికే రావాలనీ నియమం ఏం లేదు కదా!

యంత్రం వేసుకుని, మంత్రం చదువుని ఆహారం తిన్న తర్వాత ఓ 20 నిముషాల పాటు మీరు వజ్రాసనంలో కూర్చుని మీరు తిన్నటువంటి ఆహారం ప్రపంచంలో ఆకలి ఉన్న వారికి అందరికీ అందుగాక అన్నదే ఒక విలక్షమైనటువంటి ప్రయోగం. దానికెక్కడికి వెళ్ళాలి మీరు? ఎవరు ఒప్పుకోవాలి?

మీరు చెయ్యగలిగేటటువంటివి సాధారణమైనవి ఉన్నాయి. దానికి సమూహంగా చెయ్యటం కావాలి తప్ప ఎక్కడికీ వెళ్ళఖ్ఖర్లేదు. వ్యక్తిగతంగా మాత్రం వద్దు. సామూహికంగా చెయ్యడం నేర్చుకోండి. మరి సమూహంగా ఏర్పడలేకపోతున్నాం మాష్టారూ అంటారు. దీనికి చెయ్యటం కారణం ఇష్టం లేదు కనుక. ఇష్టం లేకపోతే నేనే కాదు ఎవడూ ఏం చెయ్యలేడు.

అందుచేత మీరు వేసుకునేటటువంటి ప్రణాళికలో వాడు లేడు, పరిస్థితులు బాగా లేవు అని చెప్పకండి. చాలా పనులు మీరు వ్యక్తిగతంగా ఇంట్లో కూర్చుని చేసుకోవచ్చు. వీలైతే కుటుంబసభ్యులని కలుపుకోవచ్చు. మీరు పిలిస్తే ఖచ్చితంగా వస్తారు. ఎందుచేతనంటే కాలం అలాంటిది. అంత ఉడుకుతోంది చేతనత్వం.

**అవతార ప్రక్రియ విశ్లేషణ - మూడు ధ్యానాలు:-**

నవరాత్రి ప్రణాళికలో మీరు చెయ్యవలసిందేమిటంటే మత్స్య, కూర్మ, వరాహ, నారసింహ, వామన, పరశురామ, రామ, బలరామ, శ్రీకృష్ణ, బుద్ధ, కల్కి చేతనత్వముల యొక్క విశ్లేషణ. మీరు నల్గురు కూర్చుని

చర్చించుకోండి. ఆ పట్టుదల తెచ్చుకోండి. రోజూ కుదరక పోతే వారానికొక సారి చెయ్యండి. నవరాత్రి సాధనలో మత్స్యావతారం గురించి చెప్పింది మీరు మళ్ళీ జాగ్రత్తగా క్యాసెట్ పెట్టుకుని వినండి. నోట్స్ వ్రాయండి. అది అందరికీ చెప్పండి. ఆ ప్రక్రియ మీ చేతనత్వంలో ఎలాంటి మార్పు తెస్తుందో వ్రాసుకుని ఈసారి మార్గశిర మాసం శిబిరానికి తెచ్చుకోండి. చాలా విశాలమైనటువంటి ప్రణాళిక మత్స్యావతార ప్రక్రియ.

తర్వాత రోజూ 3 ధ్యానాలు ఖచ్చితంగా చేసి తీరవల్సిందే మీరు. (1) ప్రేమ - ప్రజ్ఞ. ఇది మన సౌరమండలం యొక్క విశేషమైనటువంటి కాంతి కిరణం. అంటే మన సూర్యుడు ఆ విశేషమైనటువంటి కాంతి కిరణం మీద పరిభ్రమిస్తున్నాడు. ఆ సూర్యుడి నుండి మనం అన్నీ పొందుతున్నాం కనుక మనం, ముందర ఈ కిరణానికి సంబంధించిన వాళ్ళం అవుతాం. అందుచేత ఈ ప్రేమ-ప్రజ్ఞ గురించి మీరెన్ని రకాలుగా ఆలోచించగలరో అన్ని రకాలుగా ఆలోచించండి. ఏ పుస్తకంలో అయినా, క్యాసెట్‌లో అయినా దీని మీద మీకు నచ్చిన వాక్యం కనిపిస్తే వ్రాసి పెట్టుకోండి. మెల్లిగా అదే ధ్యానం అయిపోతుంది రోజూ మీరది చూసుకుంటూ ఉంటే. మెటీరియల్ కలెక్ట్ చేసి ఇక్కడికొచ్చి చర్చించుకోండి.

(2) వనరులని దైవీ ప్రణాళికకి అనుగుణ్యంగా ఉపయోగపడేటట్టు చెయ్యడం అనేది మానవజాతి నేర్చుకోవాలి.

అరవిందో చాలా అద్భుతమైనటువంటి విషయాలు దీని గురించి వ్రాసాడు. ప్రస్తుతం లక్ష్మీదేవి ఆసురీశక్తుల చేతిలో ఉన్నది. సీతాదేవి వనవాసం అన్నా అదే అర్థం. అసుర శక్తుల చేతిలో ఇరుక్కుపోయింది సీత. దానిని బయటికి తీయాలి. ప్రకృతి యొక్క వనరులు ఈనాడు ఎవరి చేతిలో ఉన్నాయి? రాజకీయ నాయకుల చేతిలో ఉన్నాయి. వ్యాపారవేత్తలు,



స్వార్థపూరితమైనటువంటి ఆలోచనలు చేసే వాళ్ళ చేతిలో ఉన్నాయి. వాళ్ళ నుంచి ఇది బయటపడాలి. దానికి ఒక విశేషమైనటువంటి ధ్యాన పద్ధతి నేను మీకు చెప్పాను. సామూహిక ఆహార ప్రక్రియ అది. ఇదంతా కాకుండా 3వది ఏం చెప్పాను?

(3)కల్కి అవతార ప్రక్రియ మనలో జరగాలి. కల్కి అవతరణ శ్రీకృష్ణ నిర్యాణం అయిన మరుక్షణం జరిగిపోయింది. అందుచేత కల్కి అవతరణ ఎప్పుడో జరుగుతుంది అని కాదు కావాల్సింది. మీరు అర్థం చేసుకోవాల్సిందది కాదు. దిగినటువంటి కల్కి అవతారాన్ని మీరు గుర్తించ గలగాలి. పరిపూర్ణమైనటువంటి కల్కి అవతారం ఎప్పుడొస్తుంది? అన్ని ఆధ్యాత్మిక సంస్థలూ కల్సి ఒక సంస్థగా మారితే ఇప్పుడు ప్రపంచంలో ఉన్న విశ్వవిద్యాలయాలన్నీ ఒక నియమావళికి అనుగుణ్యంగా నడుస్తాయి. అలా నడవడం వల్ల ఏమౌతుంది? ప్రతి విశ్వవిద్యాలయం గుర్తింపు ఇచ్చుకుంటాయి నా డిగ్రీలను నువ్వు గౌరవించు, నీ డిగ్రీలు నేను గౌరవిస్తానని. అన్నింటి స్టాండర్డ్స్ ఒకేలాగ ఉంటాయి కనుక. అప్పుడే విశ్వవిద్యాలయంలో చదివినా ఒకటే.

అలాగే ప్రపంచంలో అనేక ఆధ్యాత్మిక సంస్థలు ఉన్నాయి. అతి పురాతనమైనటువంటి ఆధ్యాత్మిక సంస్థ ఒకటి ప్రపంచంలో ఈనాటికీ ఉంది. కృష్ణుడి కంటే 1000 సంవత్సరాల ముందునుంచీ ఉందది. కృష్ణుడు కూడా ఆ ఆధ్యాత్మిక సంస్థలోని సభ్యుడే. వివేకానంద ఆ ఆధ్యాత్మిక సంస్థలోని సభ్యుడే. జవహర్‌లాల్ దానిలో సభ్యత్వం అడిగితే ఇవ్వబడ లేదు. చాలా విచిత్రమైనటువంటి ఆధ్యాత్మిక సంస్థ అది. అదిప్పటికీ నడుస్తూనే ఉంది. ఎందుకీ విషయం చెప్పానంటే ఆ ఆధ్యాత్మిక సంస్థకి అనుబంధంగా ఉన్నటువంటి ఆధ్యాత్మిక సంస్థలు మాత్రమే ఖచ్చితమైనటు

వంటి ఆధ్యాత్మికతను ప్రపంచానికి అందివ్వగలవు. యు.జి.సి. గుర్తింపు వచ్చిందా! లేదా! అని మనం అడుగుతున్నాం కదా. ఈ డిగ్రీకి గుర్తింపు వస్తే ఆ డిగ్రీలో చేర్పిస్తాం. ఎందుకు చేర్పిస్తాం?

అలాగే సనాతనమైనటువంటి

ఇమం వివస్వతే యోగం ప్రోక్తవానహ మవ్యయమ్।
వివస్వాన్ మనవే ప్రాహ మనురిక్ష్వాకవే బ్రవీత్॥ (భ॥గీ॥ 4 -1)

అర్థం:- వినాశంలేని ఈ యోగం నేను పూర్వం సూర్యుడికి ఉపదేశించాను. సూర్యుడు మనువుకి, మనువు ఇక్ష్వాకుడికీ బోధించాడు.

దాన్ని మీరు అవగాహన చేసుకుని ఆ సంస్థ యొక్క క్రియా కలాపాలకి అనుగుణ్యమైనటువంటి జీవితం మీకుంటే... ఎలా జీవిస్తాం? గురుచరిత్ర పారాయణకి మించి ఇంకో దారి లేదు. రామాయణం 'రాముడి' యొక్క జీవిత చరిత్ర. భాగవతం 'జగద్గురువు' యొక్క జీవిత చరిత్ర. అందుచేత గురుచరిత్రంటే శిరిడీసాయి జీవిత చరిత్రే కాదు. మన భారతీయ సంస్కృతిలో రామాయణం కూడా గురుచరిత్రే. భాగవతం కూడా గురుచరిత్రే. కృష్ణుడు, రాముడు, శిరిడీ సాయి చేసినటువంటి అద్భుతాలు అవి.

అందుచేత మీరు శాశ్వతమైనటువంటి, సనాతనమైనటువంటి, నిత్యనూతనమైనటువంటి, ఆ పురాతన యు.జి.సి. గురుకులాన్ని కనుక పట్టుకోదలచుకుంటే గురుచరిత్ర పారాయణని మించిన మార్గం లేదు. దానికి భాగవతం యొక్క సాప్తాహిక పారాయణ కనుక మొదలుపెట్టగలిగితే అంతకంటే అద్భుతమైనటువంటిది ఇంకోటేం లేదు. దీని గురించి క్రిందటి సంవత్సరం పరివ్రాజకా శిబిరంలో చెప్పాను. ఆ బీజాలే మళ్ళీ మళ్ళీ చెపుతున్నాను. మర్చిపోయి ఉంటారు గుర్తుచేసుకోండి దాన్ని.



రేపు పూర్ణాహుతిలో మీ సంకల్పాన్ని కలిపి ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు జరిగేటటువంటి ఆ యజ్ఞియ ప్రక్రియలో మీ భావాలను ఆహుతిగా వేయండి. మంత్రాలు చదవటం కాదు. ఇది విశ్వజనీనమైనటువంటి భావముగా ప్రపంచానికి అందచేయటానికి మీరేం చేయగలరు!

మార్గశిరమాసంలో జరిగేటటువంటి జగద్గురు సత్తాను అందచేసే సహస్రకుండీ యజ్ఞాలకి మీరు ఏం చెయ్యాలి? ఐదు నవరాత్రులలో ఎలాంటి కార్యక్రమాలు జరుపుకోవాలి? వాటికి కావలసిన ధనం, వనరులు సమకూర్చుకోండి పై వాటిని ఆలోచించి.

## నవరాత్రిసాధన - పంచనవరాత్రులు

తేది : 5 - 10 - 2000

భారతీయ ఆధ్యాత్మిక విజ్ఞానాన్ని తెల్సుకోటానికి ప్రయత్నం చేస్తూ ఆ ప్రయత్నంలో "నవరాత్రుల" యొక్క ప్రాముఖ్యతను గుర్తించడానికి ప్రయత్నిస్తున్నాము. సాధారణ విద్యా విధానంలో మనకు వీలైన లేదా ఆ విశ్వ విద్యాలయానికి చెందిన వైస్ ఛాన్సలర్స్ వాళ్ళూ నిర్ణయించిన తేదీలలోనే పరీక్షలు పెడుతుంటాము. ఎందుచేత అలా చేస్తాం? అవి పౌరుషేయాలు కనుక అంటే మనిషి నిర్ణయించినది కనుక. కాని ఆధ్యాత్మికత అపౌరుషేయం. అంటే మనిషి చేత నిర్ణయించబడదు ప్రకృతే దాన్ని నిర్ణయిస్తుంది. ప్రకృతి నిర్ణయించినటువంటి ఆ నవరాత్రులు - ఆ విజ్ఞానం - జీవించేటటువంటి విజ్ఞానం నేర్పుతుంది. అది అమరత్వాన్ని సాధించేటటువంటి విజ్ఞానం. కోరుకున్నది జరిగేలా చూసుకునేటటువంటి విజ్ఞానం.

### "హేయం దుఃఖ మనాగతం ":-

దుఃఖమును రాకుండా చేసే విజ్ఞానం. ఇంక దుఃఖాలు రావు. ఈ దారిలో ఎవరైతే ఉంటారో వాళ్ళకింక దుఃఖాలు రావు. అది ఖచ్చితం. దానిక్కావల్సిన జీవిత విధానాన్ని ప్రకృతి నవరాత్రుల ద్వారా మనకందిస్తుంది. ప్రతీ సంవత్సరము, ప్రతీ పక్షం, ప్రతీ అయనము కాలగణనలో ఉంది గదా! ప్రతీ రోజు కాల గణనలో ఉంది కదా! రోజు కంటే కాల గణనలో కాస్త పెద్దది చేసుకోవాలంటే ఒక వారం. వారం కంటే ఇంకాస్త పెద్దది పక్షం. పక్షం కంటే ఇంకాస్త పెద్ద కాల గణనం కావాలంటే మాసం. మాసం కంటే ఇంకా పెద్దది కావాలంటే అయనం. ఉత్తరాయణ, దక్షిణాయనాలు 6+6 - షణ్మాసాలు. ఇంక తర్వాత చక్రమే అది. అందుచేత



ఒక సంవత్సర కాలంలో, ఒక మాసంలో, ఒక పక్షంలో, ఒక వారంలో, ఒక రోజులో నిష్పత్తిలో తగ్గించుకుంటూ వస్తాం మనం. అదెలా తగ్గిస్తామనే విషయం ఈ తరగతులలో నేను చెప్పబోవడం లేదు. దాన్ని గురించి డిశెంబరు నెలలో అంటే మార్గ శీర్ష మాసంలో జరగబోయే సాధనా శిబిరంలో తెల్సుకో వటానికి ప్రయత్నం చేద్దాం.

### దశావతార ప్రక్రియ :-

కానీ ఇప్పుడు చెప్తున్నదేంటి? మొత్తం భారతీయ ఆధ్యాత్మికత దశావతారాల చరిత్ర. విద్యావిధానమంతా అంతే! భారతీయ సంస్కృతి ఈ అవతార ప్రక్రియతో బాగా ముడిబడి ఉంది.ఈ అవతారాల కథను తెలియని భారతీయుడు లేడు. మత్స్యావతార కథ అందరికీ తెల్సినదే! కూర్మావతారం - మోహినీ కథ - అంటే దేవతలకమృతం పంచి పెట్టే కథ అందరికీ తెల్సిందే. వరాహావతారం - హిరణ్య కశ్యపుడు, హిరణ్యాక్షుడు వీళ్ళ కథ అందరికీ తెల్సిందే. తర్వాత నరసింహావతారం, వామనావతారం, పరశురాముడు, రాముడు ఇంత వరకు మనం చదువుకున్నాం. ఇది ప్రతిరోజూ జరగాలి మన జీవితాలలో. ప్రతీ వారం జరగాలి. ప్రతీ సంవత్సరం జరగాలి. ప్రతీ పక్షం జరగాలి. ప్రతీ మాసం జరగాలి. జరుగుతూ ఉండాలి. ఆధ్యాత్మికత మానవ జాతికి - మానవ జీవితం యొక్క పరిపూర్ణతా, సమగ్రతను అందించే విద్య ఇదే.

### పంచ నవరాత్రులు :-

ఈ పరిపూర్ణతను గురించి నేర్చుకునే విద్యను ఉగాది నుంచీ మొదలుపెట్టే 9 రాత్రులు ఏంటవి? -రామ నవరాత్రులు. అదే శ్రీరాముని యొక్క నవరాత్రులు లేక వసంత నవరాత్రులంటాం. దాని తర్వాత జ్యేష్ఠ

మాసంలో గాయత్రీ నవరాత్రులు. అది ఇంకా అంత విస్తృతమైన ప్రచారంలోకి రాలేదు. ఎందుకంటే ఆ విద్యా విధానం బాగా దెబ్బతింది. దాని తర్వాత ఆషాఢ పూర్ణిమ - జగద్గురు నవరాత్రులు - దాన్ని అసలు మర్చిపోయాం. వ్యాస పూర్ణిమగా మాత్రమే గుర్తుంచుకుంటాం తప్ప దానికి ముందున్న తొమ్మిది రోజులు - ఆషాఢ పంచమి నుంచీ ఆషాఢ పూర్ణిమ వరకు జరిగేటటువంటి నవరాత్రులను ఎవరూ పట్టించుకోరు. కానీ మనం ఈ 2000 సంవత్సరంలో చీరాల, వాడరేవులో గల సహ్యాద్రి దత్తక్షేత్రంలో మొట్టమొదటిసారిగా జరుపుకున్నాం. ప్రపంచమసలు దాన్ని గురించే మర్చిపోయింది. అయితే దాని బీజాలున్నాయి, 'వ్యాసపూర్ణిమ' బీజాలుగా. 'గురుపూర్ణిమా' బీజాలుగా ఉన్నాయి. ఇంక దాని తర్వాత గణేశ నవరాత్రులు-ఇది భాద్రపద మాసంలో జరుపుకుంటాం. వాటి తర్వాత వచ్చే నవరాత్రులు - ఆశ్వయుజ నవరాత్రులు - అదే దేవీ నవరాత్రలనిప్పుడు మనం జరుపుకుంటున్నాం. వీటన్నింటి పరాకాష్ట మార్గశీర్షమాసంలో, దత్తుని యొక్క పూర్ణిమగా - దత్త జయంతికి జరుపుకుంటాం. ' మాసానాం మార్గశీర్షోహం-' మార్గాలకు శీర్షం అనుకోవచ్చు. దాన్ని గురించి మహాత్ములేం చెప్తారంటే ఈ మాసం మొత్తం సంవత్సరానికి వేకువఝాములాంటిది, బ్రాహ్మీముహూర్తం లాంటిది అని చెప్తుంటారు.

ఆ బ్రాహ్మీముహూర్తంలో చేసేటటువంటి సాధన ప్రతీ సంవత్సరము అలా తిరుగుతూనే ఉంటుంది. నిజానికి డిసెంబరు అంటే పదవ మాసం అని అర్థం. డెకా అంటే పది అని అర్థం. - గందరగోళం అయ్యాయి నెలలు ఎక్కడెక్కడో. కానీ మనం నేర్చుకోవాల్సింది ఏమిటంటే ఉగాది నుంచీ వచ్చేటటువంటి శ్రీరామ నవరాత్రులు, గాయత్రీ నవరాత్రులు, గురు నవరాత్రులు, గణేశ నవరాత్రులు, దేవీ నవరాత్రులు- ఈ ఐదు



నవరాత్రులను ఉపయోగించుకుని సంవత్సరం చివరలో వచ్చేటటువంటి మార్గశీర్ష మాసంలో పరిపూర్ణతను మీరు పొందెయ్యాలి. ఒక సంవత్సర చక్రం మీకు పూర్తైపోతుందన్న మాట ఆధ్యాత్మికతలో.

మళ్ళీ రెండవ చక్రం ఉగాది నుంచీ మొదలౌతుంది. సంక్రాంతి విశ్రాంతి సమయం. సంక్రాంతి నాటికి ఫలితాలు వచ్చేస్తాయి. ఫలితాలు వచ్చేశాక మళ్ళీ ఏం చేస్తారు మీరు ఉగాది వరకు? మళ్ళీ ఎక్కడికి అప్లికేషన్స్ పెట్టుకోవాలి? ఏ ఆశ్రమాలకు వెళ్ళాలి? ఏం సాధనలు ఈ సంవత్సరంలో చేయాలి? ఎలా వెళ్ళాలి? అని ఆలోచించాలి. అంటే ఇక్కడ కాలం మన చేతిలో లేదు. అదీ ఇక్కడ నేను చెప్పదల్చుకున్నదీ - మీరు అర్థం చేసుకోవాల్సిందీ, మీ జీవితాలను మార్చుకోవాల్సిందీను. The time is fixed in nature. ప్రకృతిలో ఈ నవరాత్రులనేవి స్థిరీకరించబడి ఉన్నాయి. వాటిని ఎవ్వరూ మార్చలేరు. దాని కనుగుణ్యంగా మన జీవితాలు మారేటటువంటి కాలం రాబోతోంది. ఈ సంవత్సరానికి కాకపోయినా ఆపై సంవత్సరానికి ఖచ్చితంగా వచ్చి తీరుతుంది. ఈ మార్పులు విద్యా విధానంలో కూడా వస్తాయి. రావాలి కూడా! అంత వేగంగా జరుగుతున్నది. మీకది తెలియటం లేదు. కానీ మీకు కాస్త తెలివి తేటలు ఉంటే, నేను చెప్తున్నది మీకు అవగాహన అవుతూ ఉంటే ఈ నవరాత్రులు - ఎన్ని నవరాత్రులు వచ్చాయి మనకి? - ఐదు నవరాత్రులు వచ్చాయి. ఈ ఐదు నవరాత్రుల్లో చెప్పే విద్యను గనుక మీరు గమనిస్తే అది **"పంచముఖీ విద్యగా"** రూపొందించబడుతున్నది. ఈ విద్యను మీరే ప్రచారంలోకి తేవాలి. ఆ స్థాయిని మీరు ఈ మార్గశీర్ష మాసం నాటికి తెచ్చేసుకుంటే మీరే ప్రొఫెసర్స్- ప్రపంచానికి ఇంకోదారి లేదు. మీ దగ్గర నేర్చుకోవాలి. ఈ కాన్సెప్ట్ చెప్తున్నాను. మీరు నేర్చుకోండి అని చెప్పగలనే గానీ నేర్చుకోవాల్సిన బాధ్యత మీదే.

**బాధ్యతలు ఎవరికి వారే స్వీకరించాలి :-**

అంచేత దానిక్కావల్సిన ప్రణాళికలు వేసుకోండి. నేనెప్పుడూ చెప్తుంటాను గదా! బాధ్యత ప్రకృతి ఇవ్వదు. ఎవరికి వాళ్ళే తీసుకోవాలి. తీసుకునే వాడికే పేరు వస్తుంది. గాంధీ గారి దగ్గరకు వచ్చి "స్వాతంత్ర్య మిప్పించండని" ఎవ్వరూ ప్రాధేయపడలేదు. ఝాన్సీ లక్ష్మీబాయి నెవరూ అడగలేదు. "మేం చేస్తామీ పని" అని వాళ్ళే నిర్ణయించుకుంటారు. క్రీస్తుని ఎవరూ వచ్చి మా దుఃఖాలు బాపమని అడగలేదు. ఆయనే శిలువ ఎక్కాడు. ఎక్కాక ఏమైంది? ఇప్పటికీ చెప్పుకుంటున్నాం ఆయన శిలువ ఎక్కాడని. అది మాత్రం అందరికీ తెల్సు కానీ ఆయనేం చెప్పాడో ఎవరికీ తెలీదు. తెల్సిందేమిటీ? - ఆయన శిలువ ఎక్కాడనీ మాత్రం అందరికీ తెల్సింది. ఎందుకో అర్థమైంది గదా! - బాధ్యతలు మీరే తీసుకోవాలి. మార్గశిర్ష మాసంలో ఒక నెల పాటు మనందరం కల్సి ఉండి ఈ ఐదు నవరాత్రులలో చెప్పబడే విద్యను కూలంకషంగా చర్చించుకుని - ఆ మహా విద్యను ఇంకొకళ్ళకు అందజేసే టెక్నిక్స్‌ని మీరు రూపొందించగల్గే భవిష్యత్ ప్రణాళికను తయారుచేస్తే దానికి మీరే బోధకులు, మీరే గురువులు - మీరే అన్నీ అవుతారు. దానికి మీరే పేరైనా పెట్టుకోవచ్చు. దాన్ని గురించి అందరూ మీ దగ్గరకు వచ్చి మిమ్మల్ని అడగాల్సిందే తప్ప మీరెవరి వద్దకు వెళ్ళనవసరం ఉండదు. ఆ పని మీరు చెయ్యకపోతే జరగదా? ఆగుతుందా? ఖచ్చితంగా ఆగదు. ఇంకొకడెవడో ఆ ఛాన్స్ కొట్టేసి పెద్ద ఫోజ్ పెట్టేస్తాడు మీదగ్గర. ఇంకోళ్ళు ఫోజు కొడితే ఆ ఫోజుని మీరు భరిస్తారా? అన్నది మీరు నిర్ణయించుకోండి. చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి. అందుకే అకస్మాత్తుగా ఈ క్లాసులు ప్రారంభించాను. 'అసలు క్లాసులు తీసుకోను' అని గదా ముందు చెప్పాను. కానీ సమయం దాటి పోతోంది. మీకైతే ఏ చీకూ, చింతా లేకుండా ఉన్నది. తమాషా ఏంటంటే-



మళ్ళీ మళ్ళీ చెప్పటమనేది గురువుల సాంప్రదాయం. విన్నారా? అర్థమైందా? నువ్వు వినలేదేమో మళ్ళీ చెప్తున్నాను విను నాయనా! ఈ మాటలు మీకు ప్రతీ గురుపరం పరలోనూ విన్పిస్తూనే ఉంటాయి. చెప్పి మళ్ళీ ఏమంటాడు? - "యథేచ్ఛసి తథా కురు" అంటాడు. నీ ఇష్టం బాబూ - చెప్పాల్సింది చెప్పాను. మేమేమీ బలవంతం చెయ్యము. "అర్థం చేసుకోండి ఇది ఎంత ముఖ్యమైందో" అని మాత్రం చెప్పి వదిలేస్తారు.

**ఇదొక మహాత్మ్య పూర్ణమైన అవకాశం :-**

ప్రపంచ చరిత్రలో ఇటువంటి అవకాశం గత 24 కోట్ల సంవత్సరాలుగా మానవ జాతికి రాలేదు. మరి రాబోదు కూడా. మీకు కావల్సింది ఏమిటీ? '5' సంఖ్య - అందుకేనేమో ప్రహ్లాదుడికీ వాళ్ళకి 5 సంవత్సరాలు అని చెప్తాం. 5 సంవత్సరాల వాడు అలా ఎలా చేశాడో మరి మనకి తెలియదు. ఇంజనీరింగ్ కోర్సు ఎన్ని సంవత్సరాలు? మెడికల్ కోర్సు ఎన్ని సంవత్సరాలు? -ఇదీ అంతే 5 నవరాత్రులు. అది పూర్తి చేసినవాళ్ళు ప్రహ్లాదుడు, ధృవుడూను. ఆ ఐదేళ్ళ పాఠ్యాంశం, ఆ పంచనవరాత్రులలో పూర్తి చేసినటువంటి వ్యక్తులు వాళ్ళు. ఒక్కొక్క నవరాత్రిలో ఒక్కొక్క విషయానికి ప్రాముఖ్యతనిస్తూ వాళ్ళు ఐదు సంవత్సరములలో వాళ్ళ, వాళ్ళ జీవితానికి పరిపూర్ణతను సంతరించుకున్నారు. ప్రహ్లాదుడి వయస్సు నిజంగా ఎంతో మనకు తెలియదు. ఆ కాలంలో 70 వేల సంవత్సరాలైనా ఉండి ఉండవచ్చు. అప్పుడు మొదలు పెట్టాడేమో సాధన. మీ నిజమైన వయస్సు ఎప్పుడు అంటే ........... గురువు గారు శ్రీరామ శర్మ ఆచార్య "నా గురువు నాక్కన్పించిన రోజునే నేను పుట్టానంటారాయన".

మనం ఎన్నిసార్లు పుట్టాం, చచ్చాం జంతువుల్లాగా. దానికి పుట్టినరోజులు అదీ ఎందుకు? విషయం అర్థం చేస్కోండి ఏం చెప్తున్నానో!

ఈ నవరాత్రులు దాంతో కలిపి మీ దగ్గర కావల్సినంత matter ఉంది. matterకి ఏ లోటూ లేదు. 1980 నుంచీ ఒకే విషయాన్ని తిరిగి తిరిగి చెప్తున్నాను. క్రొత్త విషయాలేం చెప్పటం లేదు. కానీ అంతా కలగా పులగంగా ఉండి ఉంటాయి. మీరు కాస్త దానిని క్లియర్ కట్‌గా మార్చుకోవాలి. ఈ ఐదు నవరాత్రులలో దశావతార ప్రక్రియ పరిపూర్ణంగా జరిగిపోవాలి. ఎవరిలో జరగాలీ! ప్రతీ వ్యక్తిలో జరిగిపోవాలి. ఇంజనీర్ అని ఎప్పుడు అంటాం! ఇంజనీరింగ్ విద్య వాడి బుఱ్ఱలోకి దూరి పోయినప్పుడు. డాక్టర్ ఎప్పుడు అవుతాడు? - రోగానికి తగిన మందులు సరిగ్గా ఇవ్వగల సామర్థ్యం ఆ వ్యక్తిలోకి దూరిపోయినప్పుడు.

అలాగే దశావతారాలు మీలో జరిగిపోయిన నాడు మీరా ప్రక్రియను మానవ జాతికి అందజేయడానికి సమర్థులౌతారు. మానవ జాతి 10వ అవతారానికి సిద్ధంగా ఉంది. అంటే అర్థమేంటన్నమాట? మత్స్య, కూర్మ, వరాహ, నారసింహ, వామన, పరశురామ, రామ, కృష్ణ అవతారాలు అయిపోయాయి. బుద్ధుడు వచ్చి వెళ్ళిపోయాడు కదా! సాధారణ విద్యా విధానం అయిపోయింది. ఇప్పుడు కంప్యూటర్ టెక్నాలజీ వచ్చేసింది. మీరా టెక్నాలజీ చదివారా? లేదా? అన్నది ప్రపంచానికి పట్టదు. అర్హత ఉన్నవాళ్ళు, ఇంట్రస్ట్ ఉన్నవాళ్ళు చదువుతారు. దాంట్లో అభిరుచి లేని వాళ్ళు ఇంజనీరింగ్ చదువుతారు. అదీ వద్దనుకునేవాళ్ళు ఇంకో కోర్సు చదువు తున్నారు. కానీ విద్యా విధానంలో ఈనాడున్న పరాకాష్ట ఏంటీ? - Information technology అంతే కదా? అలాగే బుద్ధుడు వచ్చాడు. వెళ్ళిపోయాడు. ఆధ్యాత్మిక జగత్తులో బుద్ధావతార ప్రక్రియ కూడా అయిపోయింది.



**ఇంక జరగాల్సింది ఏమిటీ? - కల్కి అవతారం :-**

కల్కి అవతారం జరగాలి. దానికి మనం అంటే మానవ జాతి సిద్ధమౌతోంది. ఈ మానవ జాతి కల్కి అవతారానికి కావాల్సిన సరంజామాను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది, కంప్యూటర్‌ని ఉపయోగించుకోటానికి ముందు కంప్యూటర్‌లో ఒకటి ఫీడ్ చేస్తాం అదేంటో మీకు తెల్సా? -software అంటాం. కంప్యూటర్ పని చెయ్యాలంటే దానిక్కావల్సినటు వంటి softwareని లోడ్ చేస్తే ఇంక అది మహిమలు చేయటం మొదలెడుతుంది. అలాగే వచ్చే మార్గశిర మాసంలో జగద్గురువైనటువంటి శ్రీకృష్ణుడు తన మహిమల్ని చూపించాలీ అంటే, దేవీ నవరాత్రులలో సామూహిక దైవత్వ అవతరణ జరగాలి. దుర్గావతరణ జరగాలి. మహాభారత యుద్ధం కూడా డిసెంబర్ నెలలోనే జరిగింది. దానికి ముందు అర్జునుడి చేత శ్రీకృష్ణుడు "దుర్గాసప్తశతి" పారాయణ చేయిస్తాడు. ఈ నవరాత్రులలో మీరూ దుర్గాసప్తశతి పారాయణ చేస్తున్నారు. ఆ విద్యా విధానంలో ఉన్న లోటు పాట్లను ఈ నవరాత్రులలో అంటే ఈ 2,3 రోజులలో సరిచేసుకోవాలి. దాన్ని మీరు సరిచేసుకోవటానికి దుర్గాష్టమిని మించిన సమయం రాదు. ***కనుక మంత్ర దీక్షలు సామూహికంగా ఇవ్వబడతాయి.అలా ఇవ్వబడినటు వంటి మంత్రాలు శక్తివంతంగా పని చేస్తాయి కనుక ఒక్కసారి కళ్ళు మూసుకోండి. ఆ మంత్రాలను దీక్షగా స్వీకరించండి.*** దీక్ష తీసుకునే విధానం మీకు తెల్సు గదా! రెండు బొటనవేలి గోళ్ళు ఒక దగ్గరకు తీసుకు వచ్చి దృష్టిని అంగుష్టముల మీద కేంద్రీకరించండి. మనస్సు మారాలి. ఏ భంగిమలో ఉన్నా ఫరవాలేదు. గోళ్ళ మీదే దృష్టిని కేంద్రీకరించండి. నన్ను చూడొద్దు. దీక్ష స్వీకరించమనటంలో మీరు చెయ్యవల్సింది జాగ్రత్తగా అర్థం చేసుకోండి. మంత్ర దీక్ష నేను ఇవ్వటం లేదు. ఒక బాధ్యతను మీరు స్వీకరిస్తారనే నమ్మకంతో మీకది చెప్తున్నాను.

**ఏంటో మీరు స్వీకరించాల్సిన బాధ్యత ః-**

ఈ ఐదు నవరాత్రుల విజ్ఞానాన్ని వచ్చే మార్గశీర్ష మాసంలో (అంటే 27 - 11 - 2000 నుండీ) పరిపూర్ణంగా ఒక వర్క్ షాప్ లాగా మనం చర్చిస్తాం. నేను క్లాసులు చెప్పటం కాదు - మీరు తరగతులు చెప్పటమూ కాదు. మీరే పరిశోధకులు. వర్క్ షాప్ అనే పదాన్ని తెలుగులో కార్యశాలలు అంటారు. ఆ కార్యశాలల్లో మనందరం కూర్చుని చర్చించుకుని, నిర్ణయించుకోవాలి- ఏంటీ- ఉగాది నవరాత్రులలో ఏ సిలబస్ పూర్తి చెయ్యాలి. దీనికి ఈఈ పుస్తకాలు pescribed text books. దీనికి నోట్స్ ఇలా తయారు చెయ్యాలి. కార్యక్రమాలు, టైమ్ టేబుల్ ఇలా ఉండాలి అని పరిపూర్ణంగా విషయాన్ని కూలంకషంగా చర్చించి చివరిగా ఒక నిర్ణయం చెయ్యాలి. అలాగ మిగిలిన 4 నవరాత్రులకు దాని దాని ప్రాముఖ్యతననుసరించి సిలబస్ టెక్స్ట్ బుక్స్, కార్యక్రమాలు గురించి సమగ్రమైన అవగాహనతో మీరే ప్రణాళికలు తయారు చేసుకొని తీసుకురావాలి. ఐదు నవరాత్రులకీ సిలబస్ పూర్తిగా తయారు చెయ్యాలి. ఈ బాధ్యత మీరు స్వీకరిస్తున్నదే! మరి మాకు రాను వీలు కుదరదేమో మాష్టారూ? - బాధ్యత తీసుకున్నాక రావటానికి వీలుపడుతుందా? వీలువడదా? అన్న దానికి నేనేం చెయ్యలేను. అది మీరు చూసుకోవాల్సిందే. సరే దృష్టి గోళ్ళమీదనే ఉంచండి...... మంత్రం ఉచ్ఛరిస్తాను.

శ్రద్ధగా మంత్రాన్ని స్వీకరించండి. దృష్టిని అటూ, ఇటూ పోనీయకుండా, ఏకాగ్రతా చిత్తంతో మంత్రం మీద మనస్సును లగ్నం చేయండి.



**ఓం భూర్భువః స్వః హ్రీం శ్రీం క్లీం తత్సవితుర్వరేణ్యం**
**భర్గోదేవస్య ధీమహి ధియో యోవః ప్రచోదయాత్ హీం శ్రీం క్లీం ఓం**
**క - ఏ - ఈ - ల - హ్రీం హ - స - క - హ - ల - హ్రీం**
**స - క - ల - హ్రీం - శ్రీం -**

ఈ రెండు మంత్రాలు రాబోయే రోజులలో ప్రపంచమంతటికీ మార్గ దర్శనం చేసేటటువంటి ఆధ్యాత్మిక - వైజ్ఞానిక మతానికి ఆధారభూతమౌతాయి. ఇంక మూడు నాల్గు సంవత్సరాలలో ఈ మార్పులు మీరు చూస్తారు. అంతకంటే ఎక్కువ సమయం పట్టదు. అంచేత మీరు భవిష్యత్‌ను చూడగల్గి అర్థం చేసుకోగల్గితే - ఈ విద్య యొక్క stepwise gradation మొదటి సంవత్సరంలో పాఠ్యాంశాలివి. 2వ సంవత్సరంలో పాఠ్యాంశాలివి. 3వ సంవత్సరంలో పాఠ్యాంశాలివి. అని పాఠ్యాంశాలను ముందు వర్గీకరించు కొని గదా ఇప్పుడు చదువులు చదువుతున్నాం.అలాగే ప్రకృతిలో ఒక సంవత్సరంలో వచ్చేటటువంటి ఐదు నవరాత్రులలో మనం ఏం చదువుకోవాలి! ఎలా చదువుకోవాలి? అది చదువుకోవటం వల్ల మన చేతనత్వంలో ఎలాంటి మార్పు వస్తుంది? మృత్యువును ఎలా దాటవచ్చు చాలా జాగ్రత్తగా వినండి. ఇవంతా చాలా సంభవమైన విషయాలే! అందరూ అమరులవ్వటానికి కావల్సిన అర్హతలు పుట్టిన ప్రతి వాళ్ళకీ ఉంది. మానవుడి భవితవ్యం ఏమిటంటే - అమరత్వం -

అరవిందో దానికోసమే జీవించాడు. రామకృష్ణ పరమహంస దాని కోసమే జీవించాడు. శిరిడీ సాయి దానికోసమే జీవించాడు. వాళ్ళందరూ అమరులే! ఇప్పటికీ వాళ్ళు సశరీరంగా వాళ్ళ వాళ్ళ భక్తులకి కనిపిస్తూనే ఉన్నారు. ఇప్పటికీ - ఊహల్లో కాదు నిజంగా వాళ్ళని ముట్టుకొని మాట్లాడిన వాళ్ళు ఉన్నారు. ఆశ్రమాలలో జరిగే ప్రక్రియ ఇదే. తీర్థ ప్రదేశాలను ఎలా ఉపయోగించుకోవాలి! మీరు కావాలనుకుంటే ఆ తీర్థాల దగ్గిరకు వెళ్ళి

చిరంజీవులను చూడవచ్చు. కాశీలో గంగ ఒడ్డున ఈ రోజుకీ వ్యాసుణ్ణి మీరు చూడవచ్చు. చూసిన వాళ్ళు ఉన్నారు. సాక్షాత్ శంకరాచార్యుల వారికి అనుమానం వస్తే వెళ్ళి చూశాడాయన. చూడటమే కాదు ఆయనతో వాదనకు కూడా దిగాడుట. మరి మీరో! మీరేం చేస్తారు! ఒకవేళ వ్యాసుడే మీకు కనిపిస్తే, మీరు ఆయనని ఏమి అడుగుతారు. ఏవో పిచ్చి పిచ్చి కోరికలుంటాయి కదా వాటిని అడగటం మెదలెడతారు. అదీ ఆయన భయం. అంచేత ఆయన మీకు కనిపించడు. మీరు ఆయన వ్రాసిన భగవద్గీతనో, వేదాల గురించో అడగరు. దాన్ని గురించి చర్చించరు.

**చిరంజీవత్వం అంత కష్టమైనదేమీ కాదు :-**

అగస్త్యుల వారు ఇప్పటికీ కనిపిస్తారు. శ్రీశైలం అడవులలో ఆయన ఇప్పటికీ తిరుగుతూనే ఉంటున్నాడు. చూసిన వాళ్ళు ఉన్నారు. హనుమంతుడూ అంతే.

యత్ర యత్ర రఘునాధ కీర్తనం తత్ర తత్ర కృత మస్తకాంజలిం

రామా అని ఎప్పుడైతే కీర్తిస్తామో అక్కడ హనుమంతుడు ఉండి తీరతాడు. నేను ఇప్పుడు రామా అంటాను హనుమంతుడు ఉంటాడా, అసంబద్ధమది. మరి నాకెందుకు కనిపించడు? కనిపిస్తే నీవేమడుగుతావో అదీ ప్రమాదం. ఆయన కాదనలేడు. అందుచేత నువ్వు రాముడి మీద ఆన అన్నా ఫర్వాలేదు. అదే హనుమంతుడైతే తప్పించు కోలేడు. అందుకని కనిపించడు. అంచేత చిరంజీవత్వం అనేది మీరు అనుకున్నంత కష్టమైంది ఏమీ కాదు. ఆ టెక్నిక్ 2, 3 సంవత్సరాలలో సార్వజనీనం కాబోతున్నది. కానీ అందరూ మృత్యువుని దాటగలరా? ఆ గ్యారెంటీ లేదు కంప్యూటర్ టెక్నాలజీ అభివృద్ధి చెందింది. అందరికీ సీటు వస్తుందా? మరది చెప్పలేం. కానీ మీరు ఖచ్చితంగా అదిగో ఫలానా విశ్వవిద్యాలయంలో దీని గురించి



చెపుతారు అని మాత్రం చెప్పగలుగుతారు. శ్రీకృష్ణుడికి ఒకసారి వాళ్ళ గురువు పెద్ద పరీక్ష పెట్టాడు.

**పునర్దత్తుడి కథః-**

ఇదొక విచిత్రమైన, విశిష్టమైనసాధనా విశేషం. ఈ సాధనకి కావల్సినటు వంటి,తగినటువంటి పృష్టభూమి రేపల్లెలో తయారవుతోంది. అక్కడ చాలా విచిత్రాలు జరుగుతున్నాయి. దాన్ని గురించి మనం గమనించం. మనకి చమత్కారాలు అంటే photo లోంచి విభూతి రాలటం అంతవరకే - కానీ మనక్కావల్సినటువంటి విగ్రహాలు నదిలో దొరికితే మాత్రం అది మనకి చమత్కారమనిపించదు. ఎంచేతనంటే మనకి చమత్కారం మన స్థాయిని బట్టే ఉంటుంది. విభూతి వస్తేనే మనం చమత్కారం అంటాం కానీ నిజమైన విగ్రహాలు దొరికాయనుకోండి. దాన్ని మనం చమత్కారమనం. అదీ మన స్థాయి. ( పబ్లిషర్: రేపల్లెకి దగ్గరగా ప్రవహిస్తున్న కృష్ణా నదిలో నవరాత్రులకు ముందు శ్రీ కృష్ణుడు, హనుమంతుడు, గణేశుడు, శివలింగం......మొదలైన విగ్రహాలు దొరకటం, వాటిని కొత్తపాలెంలో గల అగస్త్యాశ్రమంలో ఉంచటం - వాటికి నిత్య పూజా, ఉపాసనాది కార్యక్రమాలు నిర్వహించమని మాష్టారు గారు అక్కడి కార్యకర్తలను నిర్దేశించారు. అదీ సందర్భం.)

సముద్ర తీరంలోనే జరిగిందీ పునర్దత్తుడి కథ. ఏం జరిగిందీ? సాందీప మహర్షి వద్ద శ్రీకృష్ణుడు 64 రోజులలో 64 విద్యలు నేర్చుకుంటాడు. దొంగతనం చేయటంతోనహా! సరే అది చిన్నప్పటి నుంచీ చేస్తూనే ఉన్నడనుకోండి. కనుకనే అందులో ఆయనకు బంగారు పతకమొచ్చి ఉంటుంది. నాకు తెలియదు, వచ్చిందో లేదో. కానీ కథ ఏమిటంటే శ్రీకృష్ణుడు 64 రోజుల్లో 64 విద్యలు నేర్చుకుంటాడు. వచ్చే ముందు

గురుదక్షిణ ఇవ్వాలనే ఉద్దేశంతో గురువు గారి దగ్గరికి వెళ్ళాడు. గురుదక్షిణ ఇవ్వటమనేది తప్పని సరైన ధర్మం. it is a must దాన్ని మీరు చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి. శిరిడీ సాయి అయితే ముక్కు పిండి మరీ వసూలు చేస్తాడు. కానీ తప్పించుకోకుండా తెల్సిన వెంటనే ఇచ్చేస్తే మనకి చాలా లాభాలు. తప్పకుండా తక్కువలో పోతాం. తప్పించు కోవాలను కున్నావో మొత్తం ఇవ్వాల్సి వస్తుంది. మీరక్కడది అర్థం చేసుకోండి. అంచేత శ్రీకృష్ణుడు గురువు గారు, గురుపత్ని కూర్చుని ఉండగా వెళ్ళి - "అమ్మా మరి మాకు విద్య నేర్చుకోవటం అయిపోయింది గదా! మీకు గురుదక్షిణగా ఏమివ్వమంటారూ?" అంటే ఆవిడ ఆయనను అడుగు బాబు నేనేం చెప్తాను అంది. సాందీప మహర్షి గారు చాలా విచారంగా కొన్ని సంవత్సరముల క్రిందట అదే సముద్రంలో అదే రోజున సముద్రపు రాక్షసుడు ఆయన కుమారుణ్ణి ఎత్తుకు పోయాడు అని చెప్పి తన విచారాన్ని వ్యక్తం చేస్తాడు. "సరే తీసుకు వస్తాను" అని చెప్పి వెళ్ళాడు శ్రీకృష్ణుడు. గురువు గారి కుమారుణ్ణి తీసుకు వచ్చాడు.

అలాగే ఇంకో సందర్భంలో సావిత్రి, సత్యవంతుల కథ. అదీ అందరికీ తెల్సిందే. చనిపోయిన భర్త ప్రాణాలు తెచ్చింది సావిత్రి. బాబర్ కూడా హుమయూన్ ప్రాణాలను అలా తేగలిగాడు. అదీ కాలం నాటి సంఘటనే కదా!అందుచేత అది అసంభవమనుకోకండి. చాలా మందీ ఈ కాలంలోనూ చేశారీ పని. అంచేత మృత్యువులోంచి బయట పడట మనేది ఒక అసంభవమైన పని కానేకాదు. చిరంజీవిత్వం సంభవమే. దాని యొక్క వైజ్ఞానిక మెట్లు....... ఇది చేసాక ఇది....... ఇది చేసాక ఇది......అని తెల్సుకోవాలి. సప్తర్షి ఆశ్రమంలో, నవగ్రహ మంటపంలో, నవగ్రహాలకి సంబంధించిన పిరమిడ్స్‌ని పెట్టాం. అందులో కూడా



చిరంజీవత్వానికి సంబంధించిన సూత్రాలున్నాయి. కానీ ఆ సూత్రాలన్నీ నేనెక్కడ చెప్పేది? మీకా తపన పుట్టుకు రావాలి. అది ఒకటి రెండు రోజుల్లో వచ్చేసే పనైతే అందరికి ఈ పాటికి వచ్చేసి ఉండేది. మీరా తపన పుట్టించుకొని ఈ నవరాత్రుళ్ళలో మీరు మొదలుపెట్టి మార్గశిర మాసం లోపల మీరెక్కడ ఏ ఊర్లలో ఉన్నారో, ఆయా ఊళ్ళలో సమూహంగా ఏర్పడి నేను చెప్పిన వన్నీ క్యాసెట్స్ ద్వారా వింటూ ఉంటే మీకందులోనే తెలుస్తుంది ఏఏ పుస్తకాలు చదవాలో. నేనేం చెయ్యమన్నానేది స్పష్టంగా అర్థమైపోతుంది. ఇందులో నాదీ అంటూ ఏదైనా ఉంటే - అది ఏకసూత్రత - అందరూ చెప్పిందంతా ఒక చోటుకి చేర్చి చెప్తున్నాను. నేను స్వయంగా చేసిందంటూ ఏమీ లేదు. మీరు పరిగెట్టుకెళ్ళి ఎక్కడెక్కడో వెతుక్కో నఖ్ఖర్లేదు. మాష్టర్ సి.వి.వి. అమరత్వానికి ప్రయత్నించి సాధించారు. అది మీకు తెల్సు కదా! గురు పరంపరలో ఆయన్ని ఒకడిగా ఎంచుకున్నాం మనం. మూడుసార్లు చనిపోయాను ఓంకార ఉచ్ఛారణతో బ్రతికానంది బ్లావెట్స్కీ. ఆవిడా అమరత్వం పొందినామే కదా! లాహిరీ మహాశయులు - 'క్రియా యోగం' - ద్వారా చనిపోతున్న వాళ్ళనెందరినో బ్రతికించారని మీకూ తెల్సుకదా! అవంతా మీరూ చదివారు, ఈ కాలం వాళ్ళేగా వాళ్ళందరూ. మరి మీరా దిశలో ఎందుకాలోచించటంలేదు! 'భువిపై స్వర్గావతరణ' అనే గురువుల యొక్క లక్ష్యం అదే. మీరమరులైతేనే భువిపై స్వర్గావతరణ జరుగుతుంది. మీరు చనిపోతూంటే ఇక్కడ స్వర్గమెలా ఏర్పడుతుంది? మృత్యువు లేనటువంటి వాళ్ళిక్కడ ఉంటే అదే స్వర్గం అవుతుంది. అది అర్థం అవ్వటంలేదు మీకు.

**స్వర్గావతరణ అంటే? :-**

స్వర్గావతరణ అంటే కామధేనువు, కల్పవృక్షం....... అంటారేంటో?

అసలైన విషయం నుంచి తప్పించుకోవటం మనకు చాలా ఇష్టం. లాహిరీ మహాశయుల యొక్క గురువు - ఎవరాయన - ఆయన ఏమని ప్రతిజ్ఞ చేశాడు? ఒకానొక సందర్భంలో బాబాజీ "నేను శరీరం వదిలేస్తాను అన్నాడు" దశాశ్వమేధఘాట్‌లో. అప్పుడు మేము కాశీలో ఉండే ఇంట్లోనే మాతాజీ ఉండేది దశాశ్వమేధఘాట్‌లో. ఆవిడ కూర్చుని తపస్సు చేసిన గుహ కూడా నేనున్న గదిలోనే ఉండేది. దశాశ్వమేధఘాట్ దగ్గిరగా ఉన్న గుహలో జరిగిందా సంఘటన.

లాహిరీ మహాశయ భగవద్గీత గురించి చెపుతున్నారు. ఆయన మాట్లాడుతూనే ఉన్నారు. ఆయన సూక్ష్మ శరీరం బయటి కొచ్చింది. - మాతాజీ - బాబాజీ చెల్లెలు - ఆయనని అక్కడ కలుసుకున్నారు వీళ్ళిద్దరు. ఎక్కడ? గంగానది మధ్యలో సమావేశ స్థలం పెట్టుకున్నారు వాళ్ళు. ఎవరూ భంగం కలిగించకుండా నది మీద నడుచుకుంటూ గంగ మధ్యకు వెళ్ళారు. " సరే ఎందుకు పిలిచావు" అడిగింది చెల్లెలు అన్నని. "నేను వెళ్ళిపోతాను విసుగేస్తోంది" అంటాడు బాబాజీ. అప్పుడు మాతాజీ అంది, "నీకు విసుగని పిస్తే అనిపించవచ్చు. కానీ నీ అవసరం ఉన్నవాళ్ళు చాలామంది ఉన్నారు. నీకు పుట్టినా చచ్చినా ఒకటే కదా! నీవెందుకు బ్రతకలేవు"అని అడిగింది. 'సరే అయితే బ్రతుకుతా'నంటారు బాబాజీ.

మరణాన్ని గురించి ఎంత సహజంగా అనేశారో చూసుకోండి. మృత్యువు మీద అంతటి ఆధిపత్యం కల్గిన దేవతలను, గురువులని ఉంచుకొని మృత్యువంటే ఎంత భయపడతామో మనం. మన యొక్క దీన స్థితిని ఊహించుకొండి. వీళ్ళందరూ మృత్యువును జయించిన వాళ్ళే. సి.వి.వి., బ్లావెట్స్కీ, తర్వాత లాహిరీ మహాశయ గురించి చెప్పున్నాను కదా! లాహిరీ మహశయులని ఆయన గురువు ( బాబాజీ ) దీక్ష ఇస్తూ ఒక



మాట అన్నారు. "నువ్వు నన్ను ఎప్పుడు పిలిస్తే అప్పుడు వస్తానని" తెలుసు కదా! ఏం చేశాడాయన, ఇప్పుడు మీరు నన్ను అడగవచ్చు అయితే పిలుచుకురండి మాష్టారు అని! పిలిచాననుకోండి. నన్ను తిడతాడాయన, నేనా పిచ్చి పని చేయను. అయినా నేను పిలిస్తే ఆయన రాడనుకొండి అది వేరే విషయం. కానీ లాహిరీ మహాశయ పిలిచాడు. బాబాజీ వచ్చాడు చూస్తాం అన్న వాళ్ళంతా చూశారు. తర్వాత బాబాజీ "లాహిరీ నీవేదో తెలివైన వాడివనుకున్నాను. నన్ను వీళ్ళ కోసమా పిలిచావు ఇంక నువ్వు పిలిస్తే నేను రాను. నీ అవసరమైనప్పుడే వస్తాను" అని చెప్పి వెళ్ళిపోయాడు.

గురువంటే అది. నీ అవసరమున్నప్పుడు వాళ్ళు ఖచ్చితంగా వస్తారు. ఆ గురు పరంపర ఎలాంటిదో ఊహించుకొండి. వీళ్ళందరూ ఈ కాలపు వాళ్ళే ఎప్పటి వాళ్ళో కాదు. వీళ్ళందరూ మృత్యువుని జయించి అమరత్వం పొందిన వాళ్ళే ఆ విద్యను ప్రపంచం ఇంక 4,5 సంవత్సరములలో గుర్తించబోతున్నది. ఇందులో ఆశ్చర్యపడవల్సింది ఏమీలేదు.

అసలింత వరకు ఎందుకు గుర్తించలేకపోయామా అని ఆశ్చర్య పోవాలి మీరు. క్రియాయోగ దీక్ష తీసుకున్న తర్వాతే కాశీలో ఉండగా ఒక ముఖ్యమైన కాయితం ఇవ్వాలని వాళ్ళ ఆఫీసు దగ్గరికి వెళ్ళాడు లాహిరీ మహాశయ. ఆ ఆఫీసర్ గారు చాలా విచారంగా కూర్చుని ఉన్నారు. "ఏమైంది సార్ అలా విచారంగా ఉన్నారు" అని అడిగాడు. " ఏముంది అంతా అయి పోయింది, నా భార్య చనిపోయింది. ఇదిగో ఇప్పుడే టెలిగ్రామ్ వచ్చింది" అని చెప్పాడు. ఆ రోజుల్లో టెలిగ్రామ్ రావాలన్నా 3,4 నెలలు పట్టేది. సరే ఈయన కళ్ళు మూసుకున్నాడు. తెల్లదొరగారు బాధలో ఉన్నారు కదా! అంచేత ఏ పుట్టలో ఏ పాముందో అని చూస్తూ ఊరుకున్నాడు. కాసేపయ్యాక లాహిరీ మహాశయ కళ్ళు తెరచి చెప్పాడు "ఆవిడ క్షేమము, 2,3 నెలల్లో వచ్చేస్తుంది."

" అందుకే నిన్ను అందరూ వెర్రి వాడంటారు. నా భార్య పోయింది మొర్రో అని చెప్తుంటే, ఆవిడ వస్తుందని చెప్తారేంటి - వస్తుందని చెప్తున్నారు కదా! సరే పోనీయండి అని, కాస్త ఆశతో ఏమవుతుందో చూద్దాం" అనుకున్నాడు. చెప్పినట్టుగానే ఆవిడ మూడు నెలల తర్వాత వచ్చేసింది. ఒకే ఆఫీసు కదా! ఆ సమయంలో లాహిరీ మహాశయ బయటికి వెడుతున్నారు. ఈవిడ లోపలికి వస్తూ చూసింది. "ఈయనే నేను మృత్యు ముఖంలో ఉన్నప్పుడు రక్షించాడు" అని చెప్పింది భర్తతో.

ఈ కాలంలో జరిగిన సంఘటనే. అందులోనూ మనకు నచ్చిన విదేశీయులు చెప్పింది. మన వాళ్ళు చెపితే మనం వినం కదా! అనుమానాలు వస్తాయి. అదే విషయం విదేశీయులు చెపితే వాళ్ళు అబద్ధం చెప్పినా అది నిజమేననిపిస్తుంది ఎందుకో మరి. - తెల్లతోలు మహిమేమో!! లాహిరీ మహాశయుల శిష్యుడు పరమహంస యోగానంద " ఒక యోగి ఆత్మ కథ" లో ( అందరూ చదివే ఉంటారు ఇంక దాని గురించి విపులంగా చెప్పేదేముంది ) వాళ్ళందరూ మృత్యువు మీద ఎలా విజయం సాధించారో చదివారు కదా! మరి వాళ్ళు ఈ కాలపు వాళ్ళేగా!

రామకృష్ణ పరమహంస విసిగెత్తి పోయాడు. ఆయన చనిపోవాలని చనిపోలేదు. విసిగెత్తి పోయాడు ఇంక చాల్లే అని. కానీ పోతూ పోతూ తన బరువునంతా శిరిడీ సాయి మీద వేసి వెళ్ళాడు. ఎవరు గొప్ప అని చెప్పటం లేదు నేను. వాళ్ళలో వాళ్ళు ఒకరి బాధ్యత మరొకరు ఎలా స్వీకరిస్తున్నారో మీకు అర్థం అయితే, ఆ అమృతత్వం గురు పరంపరలో ఎలా వస్తుందో మీకు అర్థం అయితే - అది ఈ 2,3 సంవత్సరములలో ప్రపంచం గుర్తిస్తుంది. ఇది మీరు ముందు అర్థం చేసుకుని, దానికి కావల్సిన వనరులు సంపాదించుకొని, మీరే దానికి అగ్రగణ్యులై దాన్ని ప్రపంచానికి మేం



నేర్పుతామని నిర్ణయం తీసుకోలేకపోతే యధేచ్ఛసి తథాకురు - ఇంక నేనేం చెపుతాను? నేనేం చేస్తాను? స్పష్టంగా కనిపిస్తోంది కదా! written on the wall అంటామే - అదే మనకి జరుగుతోంది. ప్రపంచానికి మృత్యువు మీద ఆధిపత్యం సాధించే సమయమాసన్నమైంది. భువిపై స్వర్గావతరణ జరిగి తీరుతుంది. భువిపై స్వర్గావతరణ జరిగి తీరుతుంది అంటే అర్థం ఏంటి? మీరు అమరులైపోతారు.

**ఎన్నిక మీకే వదిలేశారు: -**

ఒకటి మానవ జాతి అమరత్వాన్నైనా పొందాలి లేదా పృథ్వీ గ్రహాన్నైనా వదిలెయ్యాలి. అంతకంటే మీకు వేరే మార్గం లేదు. అది కూడా జాగ్రత్తగా ఆలోచించుకోండి. ఇంకో 5,6 సంవత్సరాలలో అదీ తేల్చుకోవాల్సి వస్తుంది. పెద్ద ఎన్నికలివి. ఏమి ఎన్నుకుంటారనేది మీ ఇష్టం. కానీ ఇంత స్పష్టంగా చెప్తున్నా, చెప్పలేదని మాత్రం ఎవరూ అనకండి. ఇలాంటి పరిస్థితులు వస్తాయని తెలిస్తే మేమిలా చేసి ఉండే వాళ్ళం కాదు మాష్టారు... - నేను ఎదురు గానే ఉండి తిన్నగానే చెపుతున్నాను గదా! రెండే రెండు మార్గాలు ఉన్నాయి రాబోయే రోజుల్లో. చాలా వేగంగా పని జరుగుతోంది. చాలా చోట్ల ఈ పని జరుగుతోంది. వెబ్‌సైట్స్ అవీ చూస్తే మీకే అర్థం అవుతుంది. ఎంత అద్భుతమైన ప్రయోగాలు జరుగుతున్నాయో! ఆరుగుర్ని ఎన్నుకున్నారు.

మాస్టర్ మౌర్య చిత్రపటం ఇందాక చూశారు కదా! అద్భుతమైన పరంపర అక్కడనుంచి జరుగుతున్నది విదేశాలలో. మన సొత్తు ఇంకోళ్ళ చేతిలోకి వెళ్ళి, వాడు మనకి దానిని లాలీపాప్ లాగా అందిస్తుంటే, తీసుకునేటటువంటి దౌర్భాగ్య స్థితి మన కెందుకు పట్టాలో నాకు అర్థం కావటంలేదు ఇప్పటికీ. ఎన్ని రకాలుగా చెపుతున్నాను. దాన్ని అవగాహన చేసుకోండి. అది మీకు రావాలి అంటే నేను ప్రొద్దున్నే ఏం చెప్పానో గుర్తుందా!

# రామ తత్త్వం అంటే ఏమిటి?

శ్రీ రామతత్వం మీకు అర్థం కాకపోతే ఆధ్యాత్మికతకు అసలు విలువ లేదు. ఏంటి రామ తత్వం అంటే?

- కరిష్యే వచనం తవ -

అంటే రామ తత్వం నుంచే రాముడు స్వయంగా ఏ నిర్ణయం తీసుకోడు. విశ్వామిత్రుడు వచ్చి నాతో పద అన్నాడు. వెళ్ళాడా! తను వెళ్ళలా. వశిష్టుడు "వెళ్ళు" అంటేనే వెళ్ళాడు. తాటకిని స్వయంగా చంపాడా! విశ్వామిత్రుడు చెప్పాడు చంపమని. అహల్యనేమైనా మార్చాడా! విశ్వామిత్రుడు చెప్పాడు నాయనా ఇలా ఒక తాపుతన్ను అని. అప్పుడు తన్నాడు. శివ ధనుర్భంగం చేయాలి. విశ్వామిత్రుడు చెప్పాడు చేయమని చేసాడు.

- కరిష్యే వచనం తవ -

యుక్క పరాకాష్ట రామావతారం. అద అర్థం కాదు. ఆ దృష్టితో మనం అసలు చూడం. చూస్తే అర్థం అవుతుంది బాగానే. రాముడు దేన్నీ స్వయంగా నిర్ణయించుకోలేదు. వాలిని స్వయంగానే చంపాడా! ఎవరు చెప్పారు వాలిని చంపమని! మీ అంతట మీరు ఏమీ చేయకుండా ప్రకృతి ఏమి చెపుతుందో అది చేయటం రామావతారం. నేను నీకు రేపు పట్టాభిషేకం చేస్తాను - సరే. నువ్వు అడవికి వెళ్ళిపో - సరే. అదీ రామావతారం. ఆ దృష్టికోణంలో చూడం మనం. ఎందుకు చూడం మనం అంటే ఆధ్యాత్మిక సాధనా సంపత్తి అంటే ఏంటో మనకి తెలీదు. కానీ రామాయణం అంతా అంతే. రాముడు స్వయంగా ఏదీ నిర్ణయించుకోడు. వనవాసం అయిపోయాక సీతను అయోధ్యకు తీసుకుని వచ్చాడు. ఎవడో అనేశాడు



సీతను ఎందుకు తీసుకు వచ్చావని, అయితే సరే అని అడవులకి పంపేశాడు. ఒక చాకలి వాడన్నా దాన్ని ఒప్పేసుకున్నాడు. అదీ రాముడి పరిస్థితి.

**రామ రాజ్యం :-**

ఏంటక్కడ? స్వయం నిర్ణయమేమీ ఉండదు. ప్రకృతి నిర్ణయాను సారం నీవెప్పుడైతే జీవించటం మొదలు పెడతావో నీకు ఇంక చావురాదు. యముడు చూస్తూ కూర్చున్నాడు. - " రాముడెప్పుడు వస్తాడా అని." - రాడే! చనిపోవటం సైతం రాముడు మర్చిపోయాడు. He forgot to die. చనిపోవాలనేది కూడా మర్చిపోయాడు. మీకు తెల్సా ఈ కథ! అప్పుడు యముడే స్వయంగా వచ్చి చెప్పాల్సి వచ్చింది. "నాయనా నీ సమయం అయిపోయింది. ఇంక నీవు చనిపోవాలయ్యా" అని. ప్రకృతి నియమానుసారం జీవించేవాడికి చావు రాదు. దానికి పెద్ద సాధనలేం అఖ్ఖర్లేదు. అసలే సాధనలు అఖ్ఖర్లేదు. రాముడి చరిత్ర సరిగ్గా అర్థం చేసుకుంటే అక్కడ ఒత్తిడిలేం లేవు. రావణాసురుడితో యుద్ధం చెయ్యాలా? అయితే చేసేద్దాం. సేతుబంధనం చెయ్యాలి. సరే చేసేద్దాం. ఏం చెయ్యాలన్నా సరే చేసేద్దాం. ఆ మానసిక స్థితే " రామ రాజ్యం " శ్రీ రామ రాజ్యం. అదెప్పుడైతే మీలో దిగుతుందో - అంటే అదెన్నో అవతారం - నవరాత్రుల్లో ఇది ఎన్నో రోజు? - మత్స్య - మొదటిరోజు. కూర్మ, వరాహ, నారసింహ, వామన, పరశురామ, రామ - 7వ రోజు. దాని తర్వాత అష్టమి నాడు బలరామ, కృష్ణుల యొక్క అవతారం. దుర్గాష్టమి యొక్క ప్రాముఖ్యత అది. అందుకూ ఆ మంత్రదీక్ష చెప్పింది నేను. రామ తత్వంలో ఎంత వరకు వచ్చాం? ప్రకృతి చెప్పింది చెయ్యటం వరకు. శ్రీకృష్ణుడు వచ్చేసరికి ఏమైంది?

# శ్రీకృష్ణ తత్త్వం

శ్రీకృష్ణ తత్త్వం వచ్చేసరికి ప్రకృతిని శాసించటం మొదలు పెడతారు. సాయి తత్వం అంతే కదా! పంచతత్వాలను శాసించేవాడు. ఇప్పుడొచ్చే గురు పరంపర అంతేకదా! పంచతత్వాల మీదా వారికి ఆధిపత్యం వచ్చేస్తుంది.

అజో పి సన్నవ్యయాత్మా భూతానా మీశ్వరోపిసన్ ।
ప్రకృతిం స్వామధిష్టాయ సమ్భవామ్యాత్మమాయయా॥ (భ. గీ. 4-6)
అర్థం:- జనన మరణాలు లేని నేను సర్వప్రాణులకూ ప్రభువునైనప్పటికీ నా పరమేశ్వర స్వభావం విడిచిపెట్టకుండానే నేను మాయా శక్తి వల్ల జన్మిస్తున్నాను.

అందుచేత శ్రీకృష్ణ తత్త్వం రావాలంటే అంతరిక్షంలో ఒక శక్తి ఉండాలి ఉపయోగించు కోవటానికి. ఆ శక్తిని రకరకాల పేర్లతో పిలిచారు. మనము దాన్ని - యోగ మాయగా పిలుస్తున్నాం. శ్రీకృష్ణుని కాలంలో కూడా ఆ శక్తిని యోగమాయగా పిలిచేవాళ్ళు. యోగేశ్వరనే పిలిచేవారు.

" సంభవామి ఆత్మ మాయయా " అంటే!

ఈ ఆత్మ చేసేటటువంటి చమత్కారాలన్నీ, అంటే శ్రీకృష్ణుడు చేసే చమత్కారాలన్నీ మీరూ చెయ్యవచ్చు. ఎప్పుడు? ఆ యోగేశ్వరీ దేవి యొక్క software ని మీ బుర్రలోకి దింపుకుంటే. జాగ్రత్తగా అర్థం చేసుకోండి. చాలా తేలికే అది.

ఋచో అక్షరే పరమే వ్యోమన్ -

అంతరిక్షంలో అన్ని దేవతా శక్తులూ ఉన్నాయి. యెగమాయా శక్తులన్నీ కూడా ఉన్నాయి. అది మీకు తెలియక పోతే - కిం ఋచా కరిష్యతి - నన్నేం చెయ్యమంటావు అంటుందిట ఆ మంత్రం. - ఇది



మంత్రం. ఇది తంత్రం. ఇది నువ్వు చెయ్యలేవు. అయితే నన్నేం చెయ్యమంటావ్? శ్రీకృష్ణుడు-

" భగవద్గీత యొక్క శాసనాలను ఉపయోగించుకొని మూడు లోకాలను నేను పరిపాలిస్తున్నాను నారదా" అని చెప్పాడు.

త్రీన్‌లోకాన్ పాలయామ్యహం -

అంటే శ్రీకృష్ణుడి యొక్క శక్తులు రావాలీ అంటే మీకు ముందు శక్తులు రావాలి. భగవద్గీతలో చెప్పిన ప్రాకృతిక నియమాలన్నీ మీకు తెలియాలి. దానికి మూడు లక్షణాలు చెప్పాను నేను. ఆ మూడూ చెప్పి ఆపుతాను నేను. తర్వాత తరగతులలో మిగతావి కొనసాగిస్తాను. మొట్ట మొదటిది - "క్లీం" - ఆ క్లీం ఉపాసనే మహాకాళీ ఉపాసన - దానిని శ్రీ రామకృష్ణ పరమహంస చేసాడు. మహాకాళీ ఉపాసన అంటే - కాలం యొక్క సద్వినియోగం. కాలం యొక్క సద్వినియోగం అంటే ఏమిటి?

ఇప్పుడు నేను చెప్పిన ఈ ఐదు నవరాత్రులు - ఈ ఐదు నవరాత్రులనెలా ఉపయోగించుకోవాలో, దాన్ని గురించి చర్చించుకొండి. మీ దగ్గిర దానికి సంబంధించి చాలా మేటర్ ఉంది. మేటర్ లేదని మాత్రం అనకండి. ఆలోచిస్తూ ఉంటే అదే దిగుతుంది. ఇంతకీ ఏం నేర్చుకోవాలి మీరు?

కాలాన్ని పరిపూర్ణంగా సద్వినియోగపరచడం నేర్చుకోండి.

**రెండవది శ్రీం:-**

వనరులేమున్నాయి మీకు? పంచకర్మేంద్రియాలు, పంచజ్ఞానేంద్రియాలు ఉన్నాయి. ఇవి మన వనరులు కాబట్టి - పంచముఖ గాయత్రీగా - గాయత్రీ సాధనను ఋషులు అందచేశారు. అవి గాయత్రీ నవరాత్రులు - దాని

తర్వాత మూడవది 'హ్రీం' అంటే ఏమిటి? వనరులు లేవు. వనరులు మీరు సృష్టించుకున్నారు. ఓ 10 ఏళ్ళ క్రిందట కంప్యూటర్ లేదు. మరిప్పుడది ఎలా వచ్చింది. ప్రకృతిలో ఇది వరకు లేదు ఇప్పుడొచ్చింది. అంచేత మూడు మెట్లున్నాయి.

1. కాలాన్ని సద్వినియోగం చేసుకోవటం - శాంభవీ శక్తి

2. ఉన్న వనరుల్ని ఉపయోగించుకోవడం. - వైష్ణవీ శక్తి.

3. లేని వనరుల్ని సృష్టించుకోవటం.- బ్రాహ్మీ శక్తి

అదే మంత్ర దీక్షగా మీకిచ్చాను. క్లీం, శ్రీం, హ్రీం. అంచేత ఈ అష్టమి నాడు ఆ మహాయోగేశ్వరీ శక్తి - పునర్దత్తుడు యొక్క శక్తితో - దత్తావతారమంటే నిత్యావతారమని చెప్పాను నేను - కాలం ఎక్కువైంది అనుకున్న దానికంటే - కానీ చెప్పాల్సిన subject చెప్పెయ్యాలి. పాఠ్యాంశం పూర్తి అవ్వాలి గదా పరీక్షలకి ! అంచేత దాన్ని అర్థం చేసుకోవాలి. తర్వాత దత్తావతారం - శ్రీకృష్ణుడి అవతారం తర్వాత వచ్చినటువంటిది. బుద్ధావతారం -

రాబోయేటటువంటి అవతారం - దీన్ని మార్గశిర మాసంలో మనం నేర్చుకుంటాం. రేపు మహర్నవమినాడు దానిని గురించి చర్చించుకుందాం. భారతీయ సనాతన, నిత్య నూతన, శాశ్వత విజ్ఞానాన్ని అందిచటానికి కావల్సిన ప్రయత్నాలు మనం చేస్తున్నాం. తెలిసో, తెలీకో అనేక సంస్థలు ఈ ప్రయత్నం మీదే ఉన్నాయి. ఆ ప్రయత్నాలన్నీ మనం మూడు భాగాలుగా వివరించవచ్చు. మొదటిది శరీరమే వేదముల సముచ్ఛయము



మానవ శరీరధారియైన ప్రతీ వాడూ వేదమూర్తే అన్న విషయాన్ని మొదట ప్రపంచానికి చెప్పాలంటే అది మీకు ముందు అర్థమవ్వాలి. ఆ విషయం పుస్తకాలలో లేదు. శబ్దం, కాంతి, వేడి అని ఫిజిక్స్‌లో వీటి గురించి వ్రాస్తారు. అయితే ఆ Text Books దేని మీద ఆధారపడి వ్రాస్తారు? ప్రకృతిలో ఉన్నటువంటి ధ్వని, ప్రకృతిలో ఉన్నటువంటి కాంతి, ప్రకృతిలో ఉన్నటువంటి వేడి - ప్రకృతిలో ఉన్న ఈ శక్తుల యొక్క విజ్ఞానం మనం చదువుకుంటున్నాం. వాటి నియమాల్ని తెలుసుకుంటున్నాం. ప్రకృతిలో లేంది విజ్ఞానం చెప్పలేదు. వేదములు కూడా ప్రకృతిలో ఉన్నటువంటి నిత్యనూతనమైనటువంటి, శాశ్వతమైనటువంటి 40 రకాలైన నియమావళులు. 40 రకాలైనటువంటి నియమావళులు - 40 రోజుల్లో రావాలి. అందుకే ఏ మంత్ర దీక్షలలైనా మండల దీక్ష అని 40 రోజుల్లో పూర్తి చెయ్యాలి. 40 రోజులలో దీక్షలు ఎందుకు పూర్తి చేస్తామో చాలా మందికి తెలియదు. మండలమని ఎందుకంటామో చాలా మందికి తెలియదు. వేదవిజ్ఞానం 40 రోజులలో ప్రకృతిలో దర్శించబడింది. నాలుగు వేదాల గురించే మనకి తెల్సు. మిగిలిన 36 భాగాలూ 4 వేదాలతో సహా ఎక్కడున్నాయంటె మన శరీరంలో ఉన్నాయి. ప్రతి వేద మంత్రం మానవ శరీరంలో ఉంది. కాబట్టి అది మీరు నేర్చుకుంటే ఉపయోగించుకోగల్గుతారు. కన్నుంటేనే కదా వెలుతురు ఉపయోగం. కన్నులేని వాడికి కాంతి గురించి ఎంత అద్భుతంగా చెప్తే ఏం లాభం? చెవులలో వినికిడి శక్తి ఉంటేనే కదా శబ్దం యొక్క ఉపయోగం. ఎప్పుడూ దానిని అర్థం చేసుకోండి.

అందుచేత మానవ శరీరంలో వేదం ఉంటేనే వేద విజ్ఞానమర్థమౌతుంది. ఇది మీకు అర్థం అయితేనే మీరు వేద మూర్తులు. - స్మృతిర్లబ్ధా - అంటే అర్థం అది. నిరంతరం మీకు గుర్తుండాలి మీరే వేదమూర్తులని.

అది తెలుసుకున్నవాడు మాత్రమే తెలియని వాడికి రక్షణ ఇవ్వగలడు. డైజష్టివ్ సిష్టమ్ ఎలా ఉంటుందో తెల్సిన వైద్యుడే మీలోని జీర్ణ వ్యవస్థను బాగు చెయ్యగలడు. ఎందుచేత? వైద్యుడి జీర్ణ వ్యవస్థ, మీలోని జీర్ణ వ్యవస్థ ఒక్కటే కాబట్టి. వైద్యుడి హృదయం ఎలా కొట్టు కుంటుదో మీ హృదయమూ అలానే కొట్టుకుంటుంది. నియమాలవే కదా ! తేడా ఏమిటి అంటే వైద్యుడికి దాని గురించిన విజ్ఞానం తెల్సు మీకు తెలియదు. గురువులు వేద విజ్ఞాన మూర్తులు. అందుచేత మీరు వేదాలని సంస్కృతంలోనే చదవనఖ్ఖర్లేదు. విజ్ఞాన శాస్త్రాన్ని మీరు ఇంగ్లీష్ మీడియంలో చదివారా? రష్యన్ భాషలో చదివారా? జర్మన్ భాషలో చదివారా? అని ఎవరూ ప్రశ్నించటంలేదు కదా. ఏ భాషలో చదివితే ఏముందీ? విజ్ఞాన శాస్త్రం తెలిస్తే చాలు. కొందరు ఇంగ్లాడు వెళ్ళి వైద్య శాస్త్రం చదివి వస్తారు. కొందరు రష్యా వెళ్ళి వైద్య శాస్త్రం చదివి వస్తారు. ఎక్కడ, ఏదేశంలో, ఏభాషలో చదివినా విషయం మారదు. భాష మారిందంతే. విషయం తెల్సి ఉన్న వాడికి ఏ భాషలో చెప్పినా అర్థమౌతుంది. జర్మనీలో వైద్యం చదివిన వాడు, జర్మన్ భాషలో చదువు కుంటాడు. రష్యాలో వైద్యం చదివిన వాడు,రష్యన్ భాషలో చదువు కుంటాడు. వాళ్ళిద్దరూ ఒక విషయం గురించి మాట్లాడుకుంటున్నారను కొండి వాళ్ళకి అర్థమౌతుంది కదా! ఎందుకని? దర్శించారు కనుక.

అదీ మీరు చెయ్యవల్సింది. వేదాలని మీ శరీరంలో దర్శించాలి. మొత్తం వేదాలని సమగ్రంగా దర్శించాలి. ఇది మొదటి చరణం. వేదమూర్తులై పోయినా మృత్యువు తప్పదు. నియమావళి తెల్సిందంతే మీకు.



**రెండవ చరణం ఏమిటి?**

భువిపై స్వర్గావతరణ. ఇది దర్శించినా, తర్వాత చరణం ఏంటి? ఈ నియమావళికి అతీతంగా ఉన్నటు వంటి చేతనత్వం యొక్క విజ్ఞానం అర్థమవ్వాలి. వేదములు భౌతికమైనవే. కానీ అవి అపౌరుషేయాలు. అంటే ఏమిటి? ప్రకృతి యొక్క నియమాలు.

భువిపై స్వర్గావతరణ ఎప్పుడు జరుగుతుంది? ఈ భౌతికమైన నియమాలు శరీరానికి సంబంధించిన నియమాలు మాత్రమే. శరీరమున్నంత వరకే అవి ఉంటాయి. శరీరం లేక పోతే ఈ నియమాలతో సంబంధం లేదు మనకు. అయినా నువ్వుంటావు. నీకు మృత్యువు లేదు. మహాత్ములు, గురువులు ఏం చెపుతున్నారు? గత 50 సంవత్సరాల నుంచీ నీతో నాకు పరిచయముంది అని. కప్ప, పాముగా ఎందుకిప్పుడు కొట్టుకుంటున్నారు? ఎందుకు దిగజారారు? దేన్ని గురించి చెప్తున్నానో అర్థమైందా? ( పబ్లిషర్ - సాయి చరిత్రలో చెన్న బసవప్ప, వీరప్ప అనే వాళ్ళ యొక్క పూర్వ జన్మల గురించి వివరిస్తూ సాయి అన్న మాటలివి.) ఆయనకు తెల్సు ఒకప్పుడు వీళ్ళూ వాళ్ళూ మనుష్యులే! ఇప్పుడు కప్ప, పాముగా జన్మించారు అని. అంటే ఏం జరిగిందక్కడ? - చిరంజీవిత్వం వచ్చేసింది -

బహూనిమే వ్యతీతాని జన్మాని తవ చార్జున।
తాన్యహం వేద సర్వాణి నత్వం వేత్థ పరంతప॥ (భ.గీ. 4-5)

అర్థం:- మనకు అనేక జన్మల అవగాహన లేదు. ఈ జన్మ యొక్క అవగాహనే సరిగ్గా లేదు. అలాంటప్పుడు అనేక జన్మల అవగాహనెలా వస్తుంది? కానీ మీరు వేదమూర్తులు. వేద విజ్ఞానం తెలుస్తే ఈ శరీరం సరిగ్గా వుంటుంది.

అమరత్వమెప్పుడు వస్తుంది? ఈ

బహూనిమే వ్యతీతాని జన్మాని తవ చార్జున।
తాన్యహం వేద సర్వాణి నత్వం వేత్థ పరంతవ॥ (భ.గీ. 4-5)

అర్థం:- మనకు అనేక జన్మల అవగాహన లేదు. ఈ జన్మ యొక్క అవగాహనే సరిగ్గా లేదు. అలాంటప్పుడు అనేక జన్మల అవగాహనెలా వస్తుంది? కానీ మీరు వేదమూర్తులు. వేద విజ్ఞానం తెలుస్తే ఈ శరీరం సరిగ్గా వుంటుంది.

ఇదినా చిన్నతనంలోని ఫోటో, ఇది నా పెళ్ళినాటి ఫోటో అని ఒక ముసలాయన చూపిస్తాడు. అలా చూపించినప్పుడు ఆ చిన్నవాడు, ఈ పెళ్ళైన వాడు - నేను ఒకటేననే భావనతోనే కదా? చెప్తున్నాడు. వేరు వేరని అనుకోవడం లేదు కదా! అయినా ఇది 'నేను' అని గర్వంగానే చెప్తూకుంటాడు గదా! చూపించుకుంటాడు గదా ఫోటోల్ని. ఎందుచేత? అక్కడ చేతనత్వం యొక్క కొనసాగింపు ఉంది. చేతనత్వం భంగం కాలేదు. చిన్నతనంలో ఉన్న చేతనత్వం, యౌవన దశలో ఉన్న చేతనత్వం, ముసలి తనంలోని చేతనత్వం- శరీర గతమైన మార్పులు వచ్చాయే తప్ప - చేతనత్వానికి మార్పు రాలేదు గదా! చేతనత్వాన్ని గుర్తించగల్గుతున్నాము మనం. అనుభవాలు పెరిగాయి. చేతనత్వం పెరగలేదు.





నేను - 'నేను' అనేది మారలేదు. 5 ఏళ్ళ వాడినీ నేనే. 30 ఏళ్ళ వాడినీ నేనే. 90 వాళ్ళ వాడినీ నేనే. వీడు నిద్రపోయాడు రాత్రి. నిద్రపోయి - లేచే మధ్యలో వీడికి గుర్తులేదు కదా 'నేను' - లేచాకేమైంది? తక్షణమే 'నేను' గుర్తుకు వచ్చింది. అంచేత రాత్రేం జరుగుతోంది మీకు - చైతనత్వంలో భంగం వస్తోంది. కొనసాగింపు లేదక్కడ. కొనసాగింపుందని మీరును కుంటున్నారు. నిజానికి కొనసాగింపు లేదు. చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి. అమరత్వం వేపుకు తీసుకువెళ్ళే ప్రయత్నంలో 'శ్రీకృష్ణ చేతనత్వం - బలరామ చేతనత్వం' గురించి మీకిది చెప్తున్నాను.

బలరాముడేం చేసినట్లు కన్పించదు మనకి. చేతనత్వంలో భంగం. బలరాముడేం చేశాడు? చేసిందేం లేదు పెద్దగా. కానీ బలరాముడు లేకుండా కృష్ణుడు లేడు. అయితే బలరాముడి ఆయుధమేంటి?- నాగలి - ఎందుకు నాగలి ఆయుధంగా పెట్టుకున్నాడు? నాగలేం చేస్తుంది? - భూమిలో నిద్రాణమై ఉన్నటువంటి బీజాల్ని అంకురింప చేసే శక్తిని దున్ని బయటికి తీస్తుంది.. అంచేత మీరే గురువు దగ్గరకెళ్ళి అడగఖ్ఖర్లేదు. కాస్త బుఖ్ఖి పెట్టి ఆలోచిస్తే మీకే అర్థమవుతుంది. ఎవరు - ఏ పనిముట్టు ఎందుకు ఉపయోగిస్తారో? ఆ పనిముట్టును బట్టి వాడి పనేంటో అర్థమైపోతుంది.

వంటవాడ్ని పిలుచుకురావాలి. అక్కడో 10 మంది వున్నారు. ఒకడి చేతిలో మాత్రమే గరిట వుంది. చేతిలో కలం వున్న వాణ్ణి పిలుచుకొస్తారా? గరిటె వున్న వాణ్ణి పిలుచుకు వస్తారా? (పబ్లిషర్: ఎదుట ఉన్న వారు జవాబిచ్చారు గరిటె ఉన్న వాణ్ణి పిలుస్తామని.)

అలాగే దేవతల ఆయుధాలు చేసేటటువంటి పనిని చెప్తాయి. బలరాముడి ఆయుధం ఏమిటి? -నాగలి- నాగలేం చేస్తుంది? - భూమిలో నిద్రాణంగా వున్న శక్తుల్ని - బీజాలు నాటితే ప్రోదిచేయడానికి కావాల్సిన పరిస్థితుల్ని కల్పిస్తుంది. అంతే! ఆ విషయమర్థం చేసుకోండి. దున్నినంత మాత్రాన అక్కడేం వచ్చేయదు. విత్తనాలని మీరు నాటుకోవాలి. కానీ దున్నకుండా నాటితే? దాన్నే పునాది అంటాం మనం. మనం చేస్తున్న పని అదే! భవనాలు, అవీ కట్టేప్పుడు నాగలి చేసే పనే చేస్తున్నారు. కాకపోతే పేర్లు మార్చారంతే! పునాది వేసి గోడ కట్టలేదనుకోండి ఏమౌతుంది?

బలరాముడ్ని పూర్తిగా మరచిపోయాం మనం. అంత ముఖ్యం కాదనుకుంటాం కానీ అసలు ముఖ్యమైన వాడతనే. పునాది లేందే భవనం లేదు కదా! అలాగే బలరాముడు లేకపోతే శ్రీకృష్ణుడూ లేడు. భాగవతంలో చూడండి - ఎక్కడికెళ్ళినా వాళ్ళిద్దరూ కల్సే వెళ్ళారు. ఒకే ఒక్కచోటికి ఇద్దరూ కల్సి వెళ్ళలేదు అదే మహాభారత యుద్ధానికి ,మహాభారత యుద్ధంలో బలరాముడు లేడు. మిగతా అన్ని చోట్ల ఉన్నారు. కంసవధ జరిగినప్పుడు కువలయా పీడనమనే ఏనుగును చంపేటప్పుడున్నాడు. నిరంతరం కూడా ఉంటుండేవాడు.పునాది లేందే ఇల్లు లేదు కదా!

అంచేత ఆ మౌనంలో నుంచి - ఆ శ్రీరామ తత్త్వంలో నుంచి - శ్రీకృష్ణ తత్త్వం వస్తుంది - శ్రీరాముడేం చేస్తాడు? నేచర్ ఈజ్ ఆల్వేస్ రైట్ - అని చెప్పుకున్నాం గదా! అంటే ఏంటి? ఇంకోడు చెప్తే కాని చెయ్యడు. తనంతట తనే నిర్ణయాలు తీసుకోడు రాముడు. ఎవరు చెప్పాలి? ఎవరేం చెప్పినా చేసేస్తాడు. ప్రకృతిచ్చేటటువంటి మార్గదర్శకత్వాన్ని స్వీకరించ గల్గుతున్నాడు రాముడు.



బలరాముడేం చేస్తున్నాడు? ప్రకృతిలో నిబిడీ కృతమైనటువంటి విత్తనాల్ని ప్రోది చేస్తే దాన్ని కలియ పెడుతున్నాడు. కూరలు వేయించే టప్పుడు సరిగ్గా కలియబెట్టకపోతే ఏమౌతుంది? అలాగే పృధ్విని 'సంకర్షణ' అనే ఆయుధంతో బలరాముడు కలియబెడుతున్నాడు. ఈ కలియబెడు తున్నాము అనేటటువంటి మట్టే 'చేతనత్వం'. అలా మీ చేతనత్వాన్ని మీరు కలియబెట్టుకోవాలి.

మట్టితో ఎలాగైతే మనకు కావాల్సిన ఆకృతిలో గోడలూ అవీ కట్టుకోగల్గుతున్నామో, మీరు మీ చేతనత్వాన్ని అలా మల్చుకోగల్గాలి. అలా ఇష్టం వచ్చినట్లు మార్చుకునే శక్తి 'ఊదితే చాలు' వస్తుంది. సత్యసాయి బాబా 'ఉంగరం' ఇస్తారు. అది సరిగ్గా పట్టలేదనుకోండి. ఏం చేస్తాడు? ఆ ఉంగరాన్ని చేతిలోకి తీసుకుని 'ఉఫ్'మని ఊదుతాడు. కావాల్సిన ఆకారం వచ్చేదాకా ఊదుతుంటాడు. శ్రీకృష్ణతత్వం మీకర్థమవ్వాలి అంటే - గాలిని ఊది ఆయన రకరకాల ఆకారాల్ని సృష్టించగల్గుతున్నాడు. మేఘాల్ని చూస్తే మనకా పరిస్థితి అర్థమవుతుంది. మేఘాల్లో రకరకాలైనటు వంటి అకృతు లేర్పడుతుంటాయి గదా - దేనివల్లో తెల్సు కదా-గాలి వల్ల.

అందుచేత శ్రీకృష్ణుని వేణువు - ఆకాశతత్వంతో గాలి యొక్క ప్రవాహాన్ని తెలుపుతుంది. అంతేగా. మురళిలో ఏం వుంది? ఖాళీ ప్రదేశముంది. ఆ ఖాళీ ప్రదేశంలోకి ఏం ప్రవహింపచేస్తున్నాడు శ్రీకృష్ణుడు - గాలి ప్రవహింప చేస్తున్నాడు. అలా ప్రవహింప చేసిన గాలి వలన సంపూర్ణ సృష్టి ఉద్భవిస్తోంది. మీరూ అదే చేస్తున్నారు. మీ నాశికా రంధ్రం గుండా గాలి లోపలి కెళ్ళి బయట కొస్తోంది. మీరూ ఆ వేణువునే ఆ మురళినే వాయిస్తున్నారు. మీకది తెలియడం లేదు. దాన్నే మనం ప్రాణాయామం అంటాం. ఎంత అద్భుతమైనటువంటి విద్య అయినా అది ఎందుకో తెలియకపోతే ఎవరూ దాన్ని ఉపయోగించుకోలేరు.

అందుకే స్మృతి కావాలనేది. జరుగుతున్న ప్రక్రియదే? కాని జ్ఞప్తికి తెచ్చుకోవాలి. ఖనిజ జగత్తునుంచి మానవుణ్ణి వదిలేసి, జంతు జగత్తు వరకూ ప్రతిదీ శ్రీరాముడే అన్నాననుకోండి - అంటే అర్థమేంటి? అవన్నీ ప్రకృతి చెప్పినట్లే జీవిస్తున్నాయి గదా! శ్రీరాముడు అంటే అర్థమదే గదా! అంచేత శ్రీరాముడెక్కడున్నాడు? ప్రకృతి అంతా నిండి వున్నాడు. సర్వవ్యాప్తి -అందుకే 'రామ'నామం సర్వవ్యాపకమైంది.



# "రామ-కృష్ణ" చేతనత్వాలు

'రామ' నామమంటే మన భావమేంటి- ప్రకృతేం చెప్తే అది చేస్తాడు అని. చచ్చిపోవాలన్నా ఎవరో వచ్చి చెప్పాలాయనకు. 'బాబూ నీ టైం అయిపోయిది. ఇంక శరీరం వదిలిపెట్టు' అని. లేకపోతే చనిపోడు. రామాయణంలో గల అద్భుతమైన పరాకాష్ఠ అది. ఇక్కడెందుకు చెప్తున్నానంటే - ప్రతిజీవి చనిపోతుంది ఎందుకంటే ప్రకృతి చెప్పేదాన్ని వినబట్టే కదా!

శ్రీకృష్ణుడేం చేస్తాడు-దానికి వ్యతిరేకం-చావడు-ప్రకృతి వాక్యాన్ని పరిపాలించి మీరు చనిపోతున్నారు. రాముడికి పితృవాక్య పరిపాలనెలా పాటిస్తాడో, మనమూ ప్రకృతి వాక్య పరిపాలన చేస్తాం. అంచేత రాముడు ఎక్కండుంటాడు? ఆత్మారాముడు - ప్రకృతి చెప్పింది వింటాడు. ప్రకృతి చెప్పినప్పుడు చనిపోతాడు.

కానీ ఈ గాలి పీల్చడం వల్ల క్రొత్త క్రొత్త ఆకృతులు రావాలీ అంటే రాముడి నుండి బలరామతత్త్వం మీలో ప్రవేశించాలి. అంటే ఏమిటి? క్రొత్త భవనాలు కట్టాలి అంటే ముందేం చేయాలి? పాత పునాదులు తీసి వేసి క్రొత్త పునాదులు వెయ్యాలి. ఏ విధమైన భవంతి కట్టాలనుకున్నారో దానికి అనువైన జామెట్రిక్ డిజైన్ నేల మీద వేయాలి. అంతేగా! ఆ డిజైన్ నేలమీద వేస్తారు. దానిని బట్టి ఎలాంటి భవంతి అక్కడ కట్టబోతున్నారో - ఏ డైమన్షనో అర్థమవుతుంది - టూ డైమన్షన్ - అదీ యంత్రమేగా - అందుచేత కృష్ణతత్త్వం మీ మీద అవతరింప చేయగల్గేటటువంటి యంత్రం - అంటే దాని డిజైన్ - శ్రీ చక్రం -

దాన్ని బలరామతత్త్వంలో కలపాలి. అది తెలియకుండా అందరూ శ్రీయంత్ర పూజలు చేస్తుంటారు. సరే! ఇక్కడ మీరు చెయ్యాల్సిందేమిటి. మీ శరీరాల్ని దున్నుకోవాలి. ఇప్పుడున్న ఈ ఆకృతి మాకక్కర్లేదు. ఈ రూపం మాకక్కర్లేదు. మాకు అద్భుతమైన రూపం కావాలి. దానికి మీరు శ్వాసను ఉపయోగించుకోగల్గాలి. 'కుబ్జ' కథ తెలుసు గదా! కుబ్జ అనే స్త్రీ కంసుడి ఆస్థానానికి సువాసనా ద్రవ్యాలిచ్చేటటు వంటి పరిచారిక. శరీరంలో మూడో, నాలుగో వంకరలుండేవి. ఆమె కృష్ణ భక్తురాలు. శ్రీకృష్ణుడేం చేశాడో తెలుసు గదా! కావాల్సిన ఆకృతికి గాలి ఊదడం. మీరూ అది చెయ్యవచ్చు. కానీ ఎప్పుడు? పునాదులు కావాలి. ఇది ఉంటే అది రాదు. ఇది ఇలాగే వుండాలి. కానీ ఇక్కడ అద్భుతమైన భవంతి కట్టాలి మాష్టారు అంటే కుదరదు. శ్రీ చక్రమక్కడ ఉపయోగపడుతుంది. అర్థంచేసుకోండి ఏం చెప్తున్నానో. అద్భుతమైన విజ్ఞానం ఇది. 'క్లూస్' అన్నీ ఇచ్చేస్తున్నాను. అదెలా మార్చు కోవాలో. సరిగ్గా వింటే దానంతట అదే అర్థమవుతుంది.

**శ్రీకృష్ణ బలరామ తత్త్వం**

బలరామతత్త్వమంటే ఏమిటి - పునాది.

శ్రీకృష్ణతత్త్వమంటే - పునాది మీద వేసిన భవంతి

కానీ భవంతి పునాది మీద ఉంటుంది. బలరాముడ్ని బట్టి శ్రీకృష్ణుడుంటాడు. అంచేత వాళ్ళిద్దర్నీ వేరు చేయలేం. శ్రీకృష్ణుడు పసుపు రంగు ధోవతి కడితే, బలరాముడు నీలం రంగు ధోవతి కడతాడు. ఆ రంగుల మార్పిడిని గమనించండి.

మణిపూరక చక్రం - విశుద్ధి చక్రం: పసుపు - నీలం వ్యతిరేకం



అందుచేత మన శాస్త్రాలన్నీ కూడా (జీవ విజ్ఞానమే) చేతనత్వ విజ్ఞానమే. బట్టలలో, ఆయుధాలలో సమస్త విజ్ఞానాన్ని చెప్పేశారు ఋషులు. అందుచేత ప్రతి వాడికీ ఈ విషయాలు తెలియాలి. ఈ సూత్రాలు తెలియాలి. అంచేత ఏమిటి? ఇప్పుడు రెండు రకాల ఆయుధాల గురించి తెలుసుకున్నాం. ఒకటి నాగలి. రెండవది వేణువు.

నాగలేం చేసింది - దున్నుతుంది భూమిని. దున్నింతర్వాత దాని మీదకి వాయువు యొక్క ప్రవాహం లేకపోతే అంతా వృధాయే. మీరు బాగా దున్నారు భూమిని - విత్తనాలు నాటలేదు. ఏమౌతుంది? పంట రాదు. మనమూ ఇలాంటి పిచ్చి పనులే చేస్తున్నాం. సాధనలు, పూజలు, వ్రతాలు ఏం చేసినా ఎక్కడున్న వాళ్ళం అక్కడే వున్నామండి. మాకేం ఫలితాలు రావడం లేదండీ అంటారు చాలామంది. ఎందుకు రావడం లేదూ? చెప్పింది చెప్పినట్లు చేసినా (కళ్ళు మూసుకుని) ఫలితాలు వచ్చేస్తాయి. ఎందుచేత? ఎందుచేతంటే ఋషులు ఒక పూజా విధానాన్ని పెట్టేశారు. పంచోపచార పూజనీ, షోడశోపచార పూజా విధానమనీను. అసంకల్పింతంగా ఈ ప్రక్రియలు జరిగిపోతూనే వున్నాయి. ఒక పద్ధతి ప్రకారం ఈ స్విచ్ నొక్కు, దీం తర్వాత ఈ స్విచ్ నొక్కు, ఆ తర్వాత ఈ స్విచ్ నొక్కాలి అన్నాడనుకోండి. అది మీకు తెలియాల్సిన పని లేదు. కానీ అలా ఎందునొక్కాలి: దాని బదులు దీన్ని నొక్కితే ఏమౌతుంది అని మీరేదో చెయ్యబోయారనుకోండి - అక్కడంతా సర్వనాశనమౌతుంది. భారతీయ సంస్కృతి పూర్తిగా నాశనమైపోయిందక్కడే. ఎందుచేతనంటే ప్రతివాడూ చెప్పేవాడే!

సాధారణంగా డాక్టర్ దగ్గరికెడతాం. వాడే మందు వ్రాసి ఇస్తే అది కొనిపడతాం. అంతేకాని, అదిచాలా పవర్‌ఫుల్ అండి. ఆరోగ్యానికి

భంగమని ఎవరూ వాదించరు. నోరు మూసుకుని మందెసుకుంటాడు. కానీ ఇక్కడ ఈ సాధన ఇంట్లో చెయ్యవచ్చా అండీ. బయట చెయ్యవచ్చా అండీ? అంటారు. మరి మీరు పిల్లల్ని బడికెందుకు పంపిస్తున్నారు. ఎందుకూ పనికిరాని దద్దమ్మ చదువులకి లక్షలు, కోట్లూ ఖర్చు పెట్టి పంపిస్తారు. చిరంజీవిత్వాన్ని ప్రసాదించే విద్య, మీ జీవితాల్ని మార్చివేసే విద్య నేర్చుకోండి బాబూ అంటే మీకు చదవాలనిపించడం లేదు. ఎంతటి మానసిక దైన్యస్థితి వచ్చిందో ఊహించుకోండి. మళ్ళీ మీకే బాధలు, కష్టాలు వచ్చినా ఆ గురువుల దగ్గరకి పరిగెడతారు. వైద్యులూ, వాళ్ళూ చెయ్యలేక పోతే మళ్ళీ ఆ బాబాలే కావాలి మీకు. ఎంత మూర్ఖత్వమో ఆలోచించండి. కొంపలంటుకు పోయాక, చెయ్యి జారి పోయాక చాలాసార్లు వాళ్ళూ ఏం చెయ్యలేరు. కొన్ని సార్లు ఆ చెయ్యి జారిపోయిన పరిస్థితుల్ని కూడా సరి చెయ్యగల్గుతున్నారు. ఎందుచేతనంటే వాళ్ళకాశక్తి వుంది. కానీ ముందే మీరు వాళ్ళ దగ్గరికి వెళ్ళిపోగల్గితే అసలీ గొడవెందుకొస్తుంది? వెళ్ళలేక పోతున్నాం మాష్టారూ అంటూ ఎన్నో వంకలు చెప్తుంటారు. ఇప్పుడు నేను ఇంత చెప్తున్నా రేపు మార్గశిరంతో జరిగే క్లాసులకి చాలా తక్కువ మంది వస్తారు. కొత్త వాళ్లుంటారన్నది ఖచ్చితం. అనుభవంతో చెప్తున్నానీ విషయం. ఎందుచేత నంటే నేర్చుకోవాలీ విద్య - 'శ్వాస' మార్చుకుంటే మీ జీవితాలు మారిపోతాయి అని చెప్పినా శ్వాసను గమనించుకోండి అని చెప్పినా, అజపాగాయత్రి అంటే మీ'శ్వాసే' అని చెప్పినా -

'ఏం చెయ్యాలి మాష్టారూ' అంటారు. చాలామంది ప్రాణాయామం చేస్తారు. కుంభిస్తారు 1, 2,3, 4 అని లెక్కపెట్టుకుంటూ. అదంతా నటనే. ఏమీ అవదు. అసలు రావాల్సింది శ్వాస ద్వారా మీలో మార్పులు రావాలి. అంటే ముందు మీరు దున్నుకోవాలి. ప్రాణాయాయం మీకు ఫలితాలను



ఇవ్వాలి అంటే ముందు మీ శరీరాల్ని మీరు దున్నుకోవాలి. అలా దున్నుకుంటేనే ఏమైనా జరుగుతుంది. ఎలా దున్నుకోవాలి అంటే మళ్ళీ నియమాలున్నాయి. అవేం క్రొత్త నియమాలు కావు. ఆహారం మార్చుకోవాలి. మనస్సును మార్చుకోవాలి. యమ, నియమాలు పాటించాలి. ఆసనాలు వెయ్యాలి. యమ, నిమ, ఆసన, ప్రాణాయామ, ప్రత్యాహార, ధారణ, ధ్యాన, సమాధి - ఇవి యోగశక్తి యొక్క అష్టాంగాలు. అంచేత యోగం కావాలి అంటే మొదట ఏం కావాలి?

యమ, నియమాలు కావాలి. అవి పాటించకుండా ప్రాణాయా మాలు, ఉపవాసాలు చేసేస్తామంటారు. దాని వల్ల ఏమీ రాదు. అన్నిటికంటే దయనీయమైన స్థితి ఏమిటంటే ఆసనాల యొక్క స్థితి. యమ, నియమాలు పాటిస్తూ ఆసనం అనేది - ఒక మానసిక స్థితి తప్ప అదొక శరీర భంగిమ కాదనే విషయం అర్థమవడం లేదు. మారాల్సింది చేతనత్వం. శరీరం కాదు. మన సాధన మొత్తం ఆధ్యాత్మిక జగత్తులో ఎటుకెళ్తున్నాం?-

మన మనస్సు మారాలి. మన చేతనత్వం మారాలి. శరీర భంగిమలను మార్చుకోవడం వల్ల చేతనత్వంలో మార్పురాదు కానీ, చేతనత్వాన్ని మార్చుకోవటానికి ప్రయత్నిస్తే శరీరం యొక్క భంగిమలు ఖచ్చితంగా మారతాయి. ఇది చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి. ఎందుచేతనంటే

**కృష్ణం వందే జగద్గురుం :-**

కృష్ణుడికి జగద్గురువుతో పాటు ఇంకో బిరుదుంది యోగేశ్వరుడని.

యత్ర యోగేశ్వర కృష్ణో యత్ర పార్థో ర్ధనుర్ధరః
తత్రశ్రీర్విజ యోర్భూతి ర్ధృవానీ తిర్మతిర్మ మమః (భ.గీ. 18 - 78)

అర్థం:- యోగీశ్వరుడైన శ్రీ కృష్ణ భగవానుడూ, ధనస్సు ధరించిన అర్జునుడూ ఉండేచోట సంపద, విజయం, ఐశ్వర్యం, నీతి నిలకడగా ఉంటాయని నా విశ్వాసం.

సంజయుడు చెప్పాడీ మాట. ఎక్కడ దనుర్ధారీ అయినటు వంటి అర్జునడున్నాడో ....సాధకుడెలా వుండాలి? నేను యుద్ధం చేయలేను.

దృష్ట్వేమం స్వజనం కృష్ణ యుయుత్సుం సముపస్థితమ్।
సీదంతి మమ గాత్రాణి ముఖం చ పరిశుష్యతి ॥ (గీత 1 - 28)

అర్థం:- కృష్ణా యుద్ధము చేయుగోరి ఇచ్చట గుమిగూడియున్న ఆత్మబంధువుల గాంచి నా మనస్సు తల్లడిల్లుతున్నది.

నా గొంతు ఎండి పోతోంది. నా చేతులూ, కాళ్ళూ వణుకుతున్నాయి. అమ్మో నేనిది చేయలేను. అన్నవాడు యోగేశ్వరుని యొక్క మార్గదర్శనం పొందలేడు. ధనుర్ధారీ అయిన అర్జునుడు కావాలి. ఏ ధనస్సు? మీ శరీరంలో ఎక్కడైనా ధనస్సు ఉన్నదా? ఉన్నాయి. మూడు ధనస్సులు ఉన్నాయి. ( నిన్న క్లాస్‌లో విన్నారుగా) మొదటిది రామావతారంలో విష్ణు ధనస్సు (పరశరాముడి చేతిలో వుంది) సమర్పణ అవ్వాలి. అది రామ ధనస్సుగా మారాలి. ఎక్కడున్నాయి ఇవంతా? అది తెలియకుండా ఎన్ని సాధనలు చేస్తే ఏమౌతుంది. కానీ మన అదృష్టం కొద్దీ అవి పురాణ గాధల రూపంలో ప్రతి ఒక్కరికీ అందించబడ్డాయి. అంచేత కథ చెప్పేసరికల్లా మీకంతా గుర్తుకు వచ్చేస్తుంది. ఎంత అద్భుతమైన విద్యా విధానమో చూడండి మరి. ఒక పుస్తకం లేదు, ఒక ఉపాధ్యాయుడు లేడు. ఈ కథలన్నీ ఏ గురువు దగ్గర విన్నారు మీరు? గురువెవరూ లేరు. అయినా నేను చెప్తున్నా ఈ కథలన్నీ మీకు తెలుసుకదా? ఋషుల యొక్క ఆ విద్యా ప్రణాళిక ఎంత అద్భుతమైనటువంటిదో చూడండి. దాన్ని మళ్ళీ మనం తిరగదోడాలి.



అందుచేత మనమేదో నూతన విద్యా విధానాన్నేం పెట్టక్కర్లేదు. ఆ పురాణాలు రామాయణ, మహాభారతాలని చదువుకోగల్గితే చాలు. చదువుకోగలిగితే అనే మాట కొంపముంచింది. నా మాట వింటే బాగు పడతావ్ అన్నాడొక గురువు. 'వింటున్నాను కదయ్యా' అంటాడు శిష్యుడు. వింటే బాగు పడిపోతాడా? వింటే అనటంలో గల అంతరార్థమేమిటి - ఆచరణ చేస్తే - ఆచరణ ఎక్కడుంది. అది మీరు నేర్చుకోండి. దానికి తగినట్లుగా చేస్తే ఈ క్షణం చాలు, ఈ నెల రోజులూ చాలు, ఈ 10 రోజులూ చాలు మీరు మారిపోవడానికి. ఎందుచేత? దానికి తగిన చేతనత్వం మీలో వుంది. కనుకే మీరీ కాలంలో పుట్టారు. మీ వయస్సుతో పనిలేదు. ఎందుచేతనంటే అమృతత్త్వం పొందటానికి మీ వయస్సుతో పనిలేదు. కొత్త బట్టలేనుకున్నారా? చిరిగి, జీర్ణమైన బట్టలేనుకున్నారా? అన్నారనుకోండి ఎవరైనా? మీలో ఏం మార్పు వస్తుంది? మీలో ఏ మార్పూ రాదు. మీ చేతనత్వంలో ఏ మార్పూ రాదు. బట్టల్లో మార్పు వచ్చిందంటే.

వాసాంసి జీర్ణాని యధా విహాయ నవాని గృహ్ణాతి నరోపరాణి।
తధా శరీరాణి విహాయ జీర్ణా న్యన్యాని సంయాతి నవాని దేహీ॥
(భ.గీ.2- 22)

అర్థం:- మానవుడు చినిగిపోయిన పాతబట్టలను విడిచిపెట్టేసి కొత్తబట్టలు వేసుకున్నట్లే ఆత్మ కృశించిన శరీరాలను వదలి కొత్త దేహాలు పొందుతుంది.

మేం ముసలాళ్ళమై పోయాం. ఇంకేం చెయ్యగలం మాష్టారూ అంటారు చాలా మంది. నేను లుంగీ కట్టుకున్నాను. ఆపరేషన్ ఎలా చేస్తానని ఏ డాక్టరైనా అంటాడా? లుంగీ కట్టుకుంటే వాడు డాక్టర్ కాడా? వాడు డ్రెస్సే వేసుకోవాలి? వేసుకుంటే మంచిదే. అందుచేత మీ శరీరాకృతిని బట్టి మీ సామర్థాన్ని మీరెందుకు నిర్ణయించుకుంటారు? శ్రీకృష్ణుని యొక్క అద్భుతమైనటువంటి జగద్గురు తత్త్వం. దాన్ని చెప్పుకుంటూ వస్తున్నా. ఆ

జగద్గురు తత్త్వమెక్కడుంది? శ్వాసలో వుంది. ఆ శ్రీకృష్ణతత్త్వం మీకర్థమవ్వాలి. అంటే శ్వాస మీకర్థమవ్వాలి. ఆ శ్వాస 7 చక్రాల్లో ప్రవహించ గల్గాలి. మురళి యొక్క సంకేతమిదే! 7 చక్రాల్లో ప్రవహించాలీ అంటే ముందా 7 చక్రాలు మీ శరీరంలో ఎక్కడున్నాయో తెలియాలి కదా? వాటి రూపురేఖలు తెలియాలి గదా! అంతా విరిగి పడిపోయి వున్నాయి. వాటికి లింకు ఇచ్చుకోవాలి గద. కొన్ని వేల సంవత్సరాల బట్టి మన జీన్స్ ఈ సాధనలు చెయ్యటం లేదు. భారతీయులమైన మనకే ఈ విద్య ఎందుకింత కష్టంగా అనిపిస్తోందంటే అవి తుప్పుపట్టి పోయేంతగా వాటిని వదిలేశాం. కానీ తుప్పుపట్టిపోతే ఏమౌంతుంది. కొన్నాళ్ళు కిరసనాయిల్‌లో నానబెడితే మళ్ళీ చెయ్యటం మొదలు బెడతాయి. తత్త్వ మదేగా. ఆ వాసుదేవ తత్త్వం, శ్రీకృష్ణతత్త్వం యొక్క లక్ష్యమేమిటి? భగవద్గీతలో చెప్పబడినటువంటి నియామావళి ననుసరించి దాని ప్రకారమే ఈ మూడు లోకాలని పరిపాలిస్తున్నానని అంటాడు శ్రీకృష్ణుడు 'త్రీన్ లోకాన్ పాలయామ్యహం' ఎవరీ రహస్యాన్ని తెల్సుకుంటాడో వాడు రాజులకు రాజు. క్రీస్తు ఆ మాటే అన్నాడు. సాయి ఆ మాటే అన్నాడు. రామకృష్ణ పరమహంసా ఆ మాటే అన్నాడు. ఏ గురువైనా ఆ మాటే అంటాడు. ఎందుచేత? మూడులోకాల మీద ఆధిపత్యం వచ్చేస్తుంది. మూడు లోకాల మీద ఆధిపత్యం కావాలనుకునేవారు తప్పుదోవలో వెళ్ళిపోతారు. హిరణ్యకశ్యపుడు, రావణాసురుడు వీళ్ళందరి కోరికా అదే. మూడు లోకాలనీ జయించాలనేదే. జయించారు కూడా. కానీ ఒత్తిడితో. ఒత్తిడిలో చేసేందెంత వరకూ వుంటుంది?

కానీ శ్రీకృష్ణతత్త్వంలో ముల్లోకాలలో-ఊపిరి పీల్చుకున్నంత సహజంగా మీకు ఆధిపత్యం వస్తుంది. ఊపిరి పీల్చుకోవటానికేం ప్రయత్నం చెయ్యాలి? ముల్లోకాలాన పైన ఆధిపత్యం సహజంగానే వస్తుంది. కానీ



ఇందులో ఎక్కడ దెబ్బతిన్నామంటే ఆసన, ప్రాణాయామాలంటే అర్థమవడం మానేసాయి. ఆసనమనేది ఒక మానసిక స్థితి. దానికి తగిన శరీరాకృతిని వీళ్ళు పెడితే నీవా శరీరాకృతిని పెట్టగలవు కాని, మానసిక స్థితిని తెచ్చుకోలేవుగా.'మయూరాసనం' ఈ పేరెప్పుడైనా విన్నారా? దీని ఫలితాలేంటి? అది విషాన్ని హరింపచేస్తుంది. నెమలి ఏం చేస్తుంది? అందుచేత మయూరాసనంలో నెమలి యొక్క మానసిక స్థితిని చెప్పగల్గాలి. ఇది తెలియకుండా మీరు మయూరాసనం వేసుక్కూర్చుంటే ఏం లాభం? ఇదంతా తెలియకుండా ఆసనాలు వేస్తున్నామని - భారతీయ సంస్కృతినే దిగజార్చేశాం. పద్మాసనం వేస్తే అన్ని సిద్ధులూ వస్తాయని కదా చెప్తారు. దాన్ని మించిన ఆసనమే లేదు. మూడు గంటల పాటు ఆ పద్మాసనంలో కూర్చోండి. మరది రావడం లేదు మీకు. ఎందుకు రావడం లేదు? పద్మాసనం రాకుండా అసలా స్థితిరాదు. అది వేరే విషయం. కానీ మానసిక చేతనత్వ స్థాయితో ఆసనాలు కలపకుండా, ఆసనాలు వేసేటటువంటి దౌర్భాగ్యస్థితి ఏర్పడింది. దానిక్కారణం ఏమిటి?

కారణం తెలియకపోవడమే. అంతకంటే ఇంకేం లేదు. యమ, నియమాలెప్పుడైతే లేవో ఆసనం పని చెయ్యదు. ప్రాణాయామం పనిచెయ్యదు. ఆసన, ప్రాణాయామమే లేకుండా కూర్మావతార ప్రక్రియ లేదు. 'ప్రత్యాహారం'-అంటే ఇంద్రియాలు వెనక్కు తిరగటం. అది లేకుండా ధారణ లేదు- అది లేకుండా ధ్యానం లేదు- ధ్యానం లేకుండా సమాధిలేదు. కానీ అందరూ నా దగ్గరకొచ్చి 'ధ్యానం చేస్తాము మాష్టారూ. మాకు ధ్యానం నేర్పించండి' అంటారు. ధ్యానం చెయ్యలేరు. నటిస్తున్నారు అంతే. కానీ చెయ్యండి. తప్పేం లేదు.

కానీ ఈ ఆధ్యాత్మిక విద్య యొక్క తేలికైన సూత్రాలు మీకు తెలిస్తే, చెయ్యటానికి సులభమని నేర్పుతున్నాను. భువిపై స్వర్గావతరణ కోసం శ్రీకృష్ణ చేతనత్వం రావాల్సిందే. రామ చేతనత్వంలో భువిపై స్వర్గావతరణ జరుగదు. కానీ రామ రాజ్యస్థాపన జరుగుతుంది. కానీ రామరాజ్య స్థాపన నుంచే స్వర్గావతరణ జరగాలి. అంటే శ్రీకృష్ణుడు రావాల్సిందే. శ్రీకృష్ణ చేతనత్వం మీలో అవతరించాల్సిందే. అక్కడితో బండి ఆగదు. దాం తర్వాత చేతనత్వమేమిటి?



# బుద్ధ చేతనత్వం

అవతార ప్రక్రియలో ఇప్పటికేం చెప్పాను. మత్స్య, కూర్మ, వరాహ, నారసింహ, వామన, పరశురామ, రామ, కృష్ణ - బలరామ, బుద్ధ, కల్కి. బుద్ధుడు కూడా వచ్చి వెళ్ళిపోయాడు. 2500 సంవత్సరాలు అయిపోయింది. బుద్ధుణ్ణి అవతారాల్లో ఉంచాలా వద్దా? అనే చర్చ ఉంది. కానీ, బుద్ధుడేం చేసిపోయాడో ఎవరికీ తెలియడం లేదు. కృష్ణుడి తర్వాత అవతారమది. దాని తర్వాత అవతారం కోసం ఎదురుచూస్తున్నాం. ఎదురు చూడఖ్ఖర్లేదు. జరిగి పోయిందది. అవతరణ అయిపోయింది. 3000 సంవత్సరాల క్రిందట బుద్ధుడు వచ్చి వెళ్ళిపోయాడు. ఏం చెప్పాడో మనకి తెలియదు. అలాగే కల్కి అవతారం వచ్చి వెళ్ళిపోయింది. మనకి తెలియదు ఏం జరిగిందో!

అవతారముల ప్రాకట్యము - వాటి కాల అవధి మనకు తెలియడం లేదు. కల్కి అవతారమనేది నిత్యనూతనమైన, శాశ్వతమైనటువంటి అవతారం. ఇదే చివరి అవతారం. జాగ్రత్తగా అర్థం చేసుకోండి. రేపు విజయ దశమిలో ఆనందించటమే. కానీ ఏమూడు చరణాలు చెప్తున్నానో జాగ్రత్తగా గుర్తుంచుకొండి. మొట్టమొదట ఏం చెప్పాను! మీరు నేర్చుకుని అందరికీ చెప్పాల్సింది. మీరూ వేదమూర్తులే. శ్రీరామ శర్మ ఆచార్య ఒక్కరే వేదమూర్తులు గాదు. ప్రతీ మానవ శరీరధారీ వేదమూర్తే. చదువుకుంటే ప్రతీవాడూ పి.హెచ్ డి. చెయ్యవచ్చు కదా! మేమింక వేదమూర్తులమే మాష్టారు అంటే అయిపోరు. అవ్వటానికి తగిన అర్హత ఉందని అర్థం. దానికి మీకు ఈ రోజు అడ్మిషన్ వచ్చింది. ఇంజనీరింగ్ కాలేజీలో చేరాడు. మొదటిరోజే ఇంజనీర్ అయిపోడుగా! వాడు ఐదుఏళ్ళు కష్టపడి చదివితే, సరిగ్గా జీవించి అధ్యయనం చేస్తేనే వాడు ఇంజనీర్ అయిపోతాడు. కాని ఇంటర్మీడియట్‌లో ఎంతమంది పాసవుతున్నారో మీకు తెలుసుగా! ఎంత

మార్కులు పోసినా 52 శాతం తప్పుతారు. అందులో అంటే ఆ 48 శాతంలో ఎంతమంది డాక్టర్సు, ఎంతమంది ఇంజనీర్సు అవుతారు.

మనుష్యాణాం సహస్రేషు కశ్చిద్యతతి సిద్ధయే।
యతతామపి సిద్ధానాం కశ్చిన్మాం వేత్తి తత్త్వత: ॥ (భ.గీ.7-3)

అర్థం: ఎన్నో వేలమందిలో ఏ ఒక్కడో యోగసిద్ధికోసం ప్రత్నిస్తాడు. అలా ప్రయత్నించి సాధకులైన వాళ్ళలో కూడా నన్ను నిజంగా తెలుసుకున్న వాడు ఏ ఒక్కడో ఉంటాడు.

ఇది మీరు విన్నారు. మీరు వేదమూర్తులే - కానీ ఆ వేద మూర్తిత్వాన్ని అర్థం చేసుకుని ఆ స్థితికి రావటానికి మీరు కష్టపడాలి. మేం చాలా సాధనలు చేస్తున్నాం, జపాలు చేస్తున్నాం మాష్టారూ. తెల్సుకొని చెయ్యండి ఎందుకు చేస్తున్నారో-తొందరగా ఇంకా తొందరగా వస్తాయి ఫలితాలు. ఏం చెప్పానూ మీకు-మొదటిది-వచ్చే మార్గశిరమాసం నుంచీ మీరర్థం చేసుకొని ఇతరులకి చెప్పాల్సిందేమిటి అంటే మీరందరూ వేదమూర్తులె! ఎవరు వేదమూర్తులు? భారతీయులా? మానవ శరీరధారియైన, ఎవరైనా కావచ్చు వాడు ముస్లిం కావచ్చు. క్రిష్టియన్ కావచ్చు, ఎవరైనా కావచ్చు. వేదములంటే మళ్ళీ అర్థమేమిటీ? సంస్కృతంలో వ్రాసిన శ్లోకాలు కావు. శరీర ధర్మాలు -

శరీర మాధ్యం ఖలు ధర్మ సాధనం - శరీరం ద్వారా ధర్మాన్ని సాధించగలరు. శరీరం లేకపోతే ఏ ధర్మమూ లేదు. అది మీరు మనుషులకి చెప్పాలి. అర్థరహితమైన మతాలు మనకు వద్దు. శరీర గతమైనటువంటి చేతనత్వ పరమైనటువంటి ధర్మాల్ని మనం అర్థం చేసుకోగల్గితే మనందరం కూడా ఆ వేద ధర్మాన్ని, మానవ శరీర ధర్మాన్ని , మానత్వాన్ని భూమి మీదకు తీసుకురాగల్గుతాము. మొదటి చరణామది. ఇన్ని దేవాలయాలు, చర్చీలు, మాస్కులు మనకక్కర్లేదు.



" దేహో దేవాలయప్రోక్తః జీవభూతస్సనాతనః "

శరీరాన్నే దేవాలయంగా మార్చుకోవాలి. బయటున్న దేవాలయం అదెంత అద్భుతమైంది అయితే మాత్రం మీకేం చేస్తుంది. ఎంతందంగా ఉన్నా మీకేం లాభం? ఎంత కాలమని మీరా దేవాలయంలో ఉండగలరు? అయితే మీరుండాల్సిన దేవాలయమేదీ?

ఈ వేదమూర్తి అయినటువంటి శరీరం. వేదాలన్నీ దేవతల నిలయాలు. అంచేత శరీరమే దేవాలయమని ముందర్థం చేసుకొని వీలైనంత మందికి చెప్పండి. పూర్తిగా అర్థం చేసుకున్నాక అంటే వేదాలెప్పటికీ అర్థం కావు. విజ్ఞానానికి అంత మెక్కడుందీ? క్రొత్త క్రొత్తవి అలా వస్తునే ఉంటాయి. అంచేత ఇది అర్థం చేసుకొని ఇంత వరకు చెప్పగలిగితే ఇంత వరకు ఉన్న దెబ్బలాటలు పోతాయి. గందరగోళాలు పోతాయి. ఎందుచేత? ఈ ధర్మం గొప్పదా? ఆ ధర్మం గొప్పదా? ఏం ఉండవు ఇంక - అంతా ఒక్కటే. అంతా ఒక్కటే అని నోటితో చెప్పటం కాదు మీకది తెలియాలి శరీరమెలా దేవాలయంగా మారుతుందో?

రెండవదేం చెప్పాను! పృథ్వీపై స్వర్గావతరణ అంటే **అందరూ మృత్యువును జయించాలి**. మీకు మృత్యువు రాకూడదు. మీ శరీరానికి మృత్యువు వస్తుంది. దాని కెవరూ ఏం చేయలేరు. ఎంత అద్భుతమైన బట్టలు తెచ్చుకున్నా కొన్నాళ్ళకి అవి చిరిగి పోతాయి. కానీ మీకేం అవదు.

నైనం ఛిన్దంతి శస్త్రాణి నైనం దహతి పావకః ।
న చైనం క్లేదయ న్త్యాపో న శోషయతి మారుతః ॥(భ॥గీ॥ 2 - 23)

అర్థం:- ఈ ఆత్మను ఆయుధాలు నరకలేవు, అగ్ని కాల్చలేదు. నీరు తడుపలేదు, గాలి ఎండబెట్టలేదు.

పంచతత్వాలు దాన్నేం చేయలేవు. అది అర్థం చేసుకోండి. అది అర్థం చేసుకోవటానికి నేను మత్స్య, కూర్మ, వరాహ, నారసింహ, అవతార స్థితిలో మనమున్నామన్నాను. మనం మత్స్యావతారం కంటే ఇంకా క్రింద ఉన్నాం. ప్రస్తుతం మానవ జాతి మత్స్యావతారం కంటే క్రింద ఉన్నది. ఎంచేత?

పరిపూర్ణమైన మత్స్యావతార మంటే సప్తర్షులని కట్టేసుకో గలగాలి మనలోని 7 చక్రాలకి మధ్య సేతు బంధనం జరగాలి. మత్స్యం సముద్రంలో ఉంటుంది గదా! అదీ మత్స్యావతారం యొక్క పరిపూర్ణత. ఎంత పెద్దదవ్వాలి అది, సముద్ర మంత పెద్దదవ్వాలి ఆ మత్స్యం. కూపస్థ మండూకమవ్వకూడదు. తిమింగలం కూడా చిన్నదే సముద్రంలో మత్స్యావతార మంటే సముద్రమంతై పోవాలి.

అంచేత ఈ చేతనత్వము యొక్క మార్పులన్నీ చెప్పుకుంటూ వచ్చాను. ఆ క్యాసెట్‌ని మళ్ళీ మళ్ళీ వినండి. వింటూ ఉంటె ఇంకా కొత్త, కొత్త అర్థాలు వస్తాయి మీకు. మత్స్య , కూర్మ , వరహ, నారసింహ - కూర్మావతారంలోనే ఇంకా ఎవరూ ప్రవేశించలేదు. కూర్మావతారమంటె ఏమిటీ? బాహ్య ప్రపంచంతో బంధాలు పోవాలి మీకు. పోయిందీ అన్నదానికి నిదర్శనమేమిటంటే ముందు హాలా హలం బయటకు రావాలి. కూర్మావతార మేర్పడ్డాక మంధన జరిగితే మొట్ట మొదట ఏం వచ్చిందీ - విషం. మీలో ఉన్న విషాలన్నీ బయటకి వచ్చేస్తాయి. ఖచ్చితంగా వచ్చేస్తాయి. చిలుకుతూ ఉంటే అవంతా బయటకు పోవాలి. మీకేం అవలేదు. హాయిగా ఉందండీ అన్నారంటే ధ్యానం చేసి మీరు చిలకటం లేదని అర్థం. నిద్ర పోతున్నారన్నమాట. నిద్ర పోవటమూ మంచిదే, అంటే చాలా మందికి నిద్ర రాదు-అంటే ధ్యానం చేస్తుంటే నిద్ర వచ్చినా అదీ మీ అదృష్టమే, కానీ ఆ



తేడా తెలియాలి మీకేం చెప్తున్నానో-అది సాధించడానికి ప్రయత్నం చెయ్యాలి. కూర్మావతారం తర్వాత వరహావతారం. అంటే ఏమిటీ? లోపలుండే వెలుగు నిరంతరం వెలుగుతూ- మీకు మార్గ దర్శనం చెయ్యాలి. అప్పుడు

సర్వ ధర్మాన్పరిత్యజ్య మామేకం శరణం వ్రజ ।
అహం త్వా సర్వపాపేభ్యో మోక్షయిష్యామి మా శుచః॥(భ॥గీ॥ 18 -66)

అర్థం:- సర్వ ధర్మాలనూ విడిచి పెట్టి నన్నే (ఆ వెలుగునే) ఆశ్రయించు. పాపాలన్నిటి నుంచీ నీకు విముక్తి కలగజేస్తాను. విచారించకు.

ఏది ధర్మమో, ఏది అ ధర్మమమో, ఏది చెయ్యచ్చో, ఏది చేయకూడదు అన్న దాన్ని మీరింక నిర్ణయించరు. లోపలున్నటువంటి ఆ వరాహం ఆ వెలుగు-వర+అహం= వరాహం మీకు దారి చూపిస్తూ ఉంటుంది. దారి చూపించాకేమౌతుందీ.

మీకు అర్థం మౌతుంది. మీరు మీ మనస్సు చెప్పినట్లు వినటం లేదని. ఇప్పుడు మీకేం అర్థం కాలేదు. మీ మనస్సు చెప్పినట్టు చేస్తూ, నా దగ్గరికొచ్చి అడుగుతుంటారు. "నన్నేం చెయ్యమంటారు మాష్టారూ" అని. అసలాప్రశ్న అడగటమే మూర్ఖత్వం. ఏం చెయ్యమంటారో చెప్తూ ఉంటే కూడా మళ్ళీ వచ్చి 'ఏం చెయ్యమంటారని' అడగటం మానవ శరీరంలో బుద్ధి ఎంత దిగజారి పోయిందో ఆలోచించండి. చెప్పాక కూడా ఏం చెయ్యాలీ అని అడుగుతారు. సంవత్సరాల తరబడి వింటూ కూడా తిరిగి అదే ప్రశ్న అడుగుతున్నారంటే మీరు వినటం లేదనేగా అర్థం. అలాగే చదవలేదని అర్థం.

సరే తర్వాత చరణానికి వెళదాం. అది చెయ్యటానికి కావల్సిందే మిటంటే మన మనస్సు మీద ఆధిపత్యం లేదు మనకు.

మనస్సు యొక్క మార్పు. మనస్సు మారటానికేం చెప్పాను? ఈనాడు ప్రపంచంలో మనకు రెండు పూటలా తిండి దొరుకుతున్నా కొన్ని కోట్ల మందికి రెండుపూటలా తిండి దొరకటం లేదు. కరవులు చాలా చోట్ల ఉన్నాయి. ఆ బాధ భారత దేశానికి వచ్చేస్తుందేమో మనకేం తెల్సు. ఆ ప్రమాదం రాకుండా ఉండాలంటే మీకేం చెప్పాను నేను - ఒక చిన్న ప్రయోగం చెయ్యండని చెప్పా. అది తప్ప అన్నీ చేస్తారు. భోజనం చేశాక 20 నిమిషాలు పాటు మౌనంగా (సి. వి. వి. ధ్యానానికి) కూర్చోండి - దాని వల్ల వచ్చే లాభాలు చెప్పాను. ముందు మీ రోగాలు పోతాయి. ప్రపంచంలో ఆకలి గొన్న వాళ్ళందరి ఆకలి తీరుతుంది. దాని వల్ల మీకు ఆకలి ఉంటూ - తిండి దొరక్క పోవటం అనేది ఉండదు. ఎంచేత నంటే - ఏది నాటుకుంటే అదే కోసుకుంటాం కదా. ఏం నాటుకున్నాం మనం? ఆహారం అందరికీ పంచుతున్నాం. అనే భావన.అలా పంచితే ఖచ్ఛితంగా మీకు ఆహార లోపం ఉండదు. అంచేత ఆహారాన్ని నియంత్రించాల్సినటువంటి రెండు అద్భుతమైనటువంటి రోగాలున్నాయి మనకి కాలంలో. 40 సంవత్సరాలు దాటిన వాళ్ళు ఎవరైనా కనిపిస్తే ముందు అడిగే ప్రశ్న ' ఏమయ్యా నీ డయాబిటిస్ ఎలా ఉందీ ' అని, రక్త పోటు ఎలా ఉందీ అని. నేను చెప్పింది చేస్తే రెండు రోగాలు భూమ్మీదుండవు. ఈ పని చేస్తే ఆ రెండు రోగాలు డయాబెటీస్, రక్తపోటు భూమ్మీదుండవు. ఇతరులకి పెట్టే మానసిక స్థితి పోయిందసలు. ఆహారం తినేటప్పుడు ఎంత మంది ఉంటే అంత మందికి పంచడమనేది మన భారతీయ సంస్కృతి.

ఈ రోజుల్లో ఆ సమయానికి ఎవరూ ఎవరింటికీ వెళ్ళరు. వెళ్ళినా మనుష్యులు విసుక్కుంటున్నారు. మీరు మళ్ళీ వండకండి. నేను



రద్దు చేయాలని చెప్తారు తప్ప అసలు మీరెందుకు కొంటున్నారు. ఎందుకంటే మనం మనుష్యులం కాదు గనుక. మిమ్మల్ని మీరు మనుషులనుకోకండి. మనుషులైతే మీరది చెయ్యరు. సిగిరెట్లు తాగరు. అంచేత నారసింహ స్థితిలో ఉన్నాం ఇంకా. అటు మనిషి కాదు, జంతువు కాదు. ఎక్కడికి వెళ్ళాలను కుంటున్నావు? బుద్ధావతారం తర్వాత కల్కావతారం. ఇవాళ ప్రస్తుతం ఇక్కడ ఆపుదాం -

**స్వస్తి ప్రజాభ్యః పరిపాలయంతాం**

**న్యాయేన మార్గేణ మహిం మహీశాః।**

**గో బ్రాహ్మణేభ్యః శుభమస్తు నిత్యం**

**లోకాః సమస్తాః సుఖినోభవంతు॥**

**కాలే వర్షతు పర్జన్యః పృథ్వీ సస్యశాలినీ**

**దేశోయం క్షోభరహితో బ్రహ్మణాః సంతునిర్భయాః।**

**సర్వే భవంతు సుఖినః సర్వేసంతు నిరామయాః**

**సర్వేభద్రాణి పశ్యంతు మా కశ్చిత్ దుఃఖ మాప్నుయాత్॥**

**అపుత్రాః పుత్రిణః సంతు పుత్రిణః సంతు పౌత్రిణః**

**నిర్ధనాః సధనాః సంతు జీవంతు శరదాం శతం॥**

**ఓం శాంతిః శాంతిః శాంతిః -**

**శాంతి మంత్రాలు నెమ్మదిగా, పూర్తిగా భావంతో చదవండి!**

# కల్కి అవతరణ ప్రక్రియ

తేది : 6 - 10 - 2000 12 - 15 టు 1 - 05 పి. యం

భారతీయ ఆధ్యాత్మిక విద్య సార్వజనీనమైనటువంటి విద్య. మానవ జాతి నేర్చుకోవాల్సినటు వంటి విద్య - ఏకైక విద్య - ఇదే అన్నది అర్థం చేసుకోవటానికి ప్రయత్నిస్తున్నాం. ఆ విద్యను తెల్సుకోవటానికి మాత్రమే. ఖనిజ జగత్తు నుంచీ జంతు జగత్తు వరకు దాని యాత్ర జరుగుతున్నది. **ఖనిజ జగత్తులో ఖనిజాలుగా, వృక్ష జగత్తులో వృక్షాలుగా, జంతు జగత్తులో జంతువులుగా జీవించినటువంటి మనం, ఈ ఆధ్యాత్మిక విద్యను నేర్చుకోటానికి కావల్సిన పరికరములు తయారు చేసుకోటానికి వినియోగించాము.** మానవ జన్మ ఎందుకెత్తామన్నది స్పష్టంగా అర్థం కావాలి. ఖనిజ జగత్తులో ఉన్నప్పుడు ఈ జన్మ ఎత్తాలని నిర్ణయం తీసుకున్నాం. ఎన్ని కోట్ల సంవత్సరముల క్రిందటో ఊహించుకుంటున్నాం గదా! ఎన్ని కోట్ల సంవత్సరములో లెక్క తెలియదు. ఖనిజ జగత్తులో ఉండగా ఆ చిన్న రేణువు - సంకల్పం తీసుకుంది.

సూర్య కిరణ విజ్ఞానంలో మొదటి కిరణం-సంకల్పం. అదే ఇచ్ఛాశక్తి. ఆ ఒక్క ఇచ్ఛ ఇన్ని కోట్ల సంవత్సరాల బట్టీ మిమ్మల్ని ముందుకు తోస్తోంది. ఆ సంకల్ప శక్తి ఎంత అద్భుతమైందో ఊహించుకోండి. ఒక్క ఆలోచననే పరిపూర్ణ ఏకాగ్రతతో చెయ్యలేం. మంత్ర జపం చెయ్యటానికి కూర్చోగానే లోపలింకెన్ని మంత్రాలు గుర్తొస్తాయో? ఈ మంత్రం చేద్దామా? అ మంత్రం చేద్దామా? ఇది చాలా పొడుగయిపోయింది. ఇది చాలా పొట్టి మంత్రమే. అంటే ఏ మంత్రం చెయ్యాలో నిర్ణయించు అసలు



# కల్కి అవతరణ ప్రక్రియ

తేది : 6 - 10 - 2000 12 - 15 టు 1 - 05 పి. యం

భారతీయ ఆధ్యాత్మిక విద్య సార్వజనీనమైనటువంటి విద్య. మానవ జాతి నేర్చుకోవాల్సినటు వంటి విద్య - ఏకైక విద్య - ఇదే అన్నది అర్థం చేసుకోవటానికి ప్రయత్నిస్తున్నాం. ఆ విద్యను తెల్సుకోవటానికి మాత్రమే. ఖనిజ జగత్తు నుంచీ జంతు జగత్తు వరకు దాని యాత్ర జరుగుతున్నది. **ఖనిజ జగత్తులో ఖనిజాలుగా, వృక్ష జగత్తులో వృక్షాలుగా, జంతు జగత్తులో జంతువులుగా జీవించినటువంటి మనం, ఈ ఆధ్యాత్మిక విద్యను నేర్చుకోటానికి కావల్సిన పరికరములు తయారు చేసుకోటానికి వినియోగించాము.** మానవ జన్మ ఎందుకెత్తామన్నది స్పష్టంగా అర్థం కావాలి. ఖనిజ జగత్తులో ఉన్నప్పుడు ఈ జన్మ ఎత్తాలని నిర్ణయం తీసుకున్నాం. ఎన్ని కోట్ల సంవత్సరముల క్రిందటో ఊహించుకుంటున్నాం గదా! ఎన్ని కోట్ల సంవత్సరములో లెక్క తెలియదు. ఖనిజ జగత్తులో ఉండగా ఆ చిన్న రేణువు - సంకల్పం తీసుకుంది.

సూర్య కిరణ విజ్ఞానంలో మొదటి కిరణం-సంకల్పం. అదే ఇచ్ఛాశక్తి. ఆ ఒక్క ఇచ్ఛ ఇన్ని కోట్ల సంవత్సరాల బట్టీ మిమ్మల్ని ముందుకు తోస్తోంది. ఆ సంకల్ప శక్తి ఎంత అద్భుతమైందో ఊహించుకోండి. ఒక్క ఆలోచననే పరిపూర్ణ ఏకాగ్రతతో చెయ్యలేం. మంత్ర జపం చెయ్యటానికి కూర్చోగానే లోపలింకెన్ని మంత్రాలు గుర్తొస్తాయో? ఈ మంత్రం చేద్దామా? ఆ మంత్రం చేద్దామా? ఇది చాలా పొడుగయిపోయింది. ఇది చాలా పొట్టి మంత్రమే. అంటే ఏ మంత్రం చెయ్యాలో నిర్ణయించుకోలేకపోతున్నాం.

ఏది ఎక్కువ శక్తివంతమైంది? ఈ మంత్రం చేస్తే తొందరగా అయిపోతుందా? ఆ మంత్రం చేస్తే తొందరగా అయిపోతుందా? ఈ ఆలోచన్లు ఒక విధమైనటువంటి సంకల్ప శక్తి యొక్క అతి, అతి అతి హేయమైనటువంటి రూపం.

అర్జునుడూ అదే బాధ పడ్డాడు. యుద్ధం చెయ్యాలా అఖ్ఖర్లేదా? నిర్ణయించుకోలేకపోయాడు. కానీ అసలు తను పుట్టింది దేనికి? - మహాభారత యుద్ధానికే. పంచ పాండవులు పుట్టింది దానికేనని అందరికీ తెల్సు. కానీ నిర్ణయం లేదు. చివరి క్షణంలో కూడా ఈ శాస్త్ర విజ్ఞానాన్ని వంకగా పెట్టుకొని ఎగ్గొట్టటానికే ప్రయత్నం చేశాడు. ఇదీ జరిగే ప్రమాదం. జాగ్రత్తగా అర్థం చేసుకోండి. తత్త్వాలైతే మీకు బానే అర్థమైపోతాయి. ముఖ్యంగా ఈ తొమ్మిది అవతారాలు. చాలా సులభంగా అర్థం అయిపోయాయి మీకు శ్రీకృష్ణుని వరకు.

కల్కి అవతరణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సామూహికంగా చేయాల్సిన పన్లు, ఎంటో అర్థం చేసుకోవటానికిప్పుడు ప్రయత్నం చేస్తున్నాం. ఏ సంకల్ప శక్తి అయితే మిమ్మల్ని ఖనిజ జగత్తు నుంచీ ఈ స్థితి వరకు తెచ్చిందో, దాన్ని కనుక మీరు ఆశ్రయించగల్గితే, అంతకంటే అద్భుతమైనటువంటి శక్తి మీకెక్కడా అందుబాటులో ఉండదు గదా! బాగా ఆలోచించుకోండి. మీరు నిర్ణయం తీసుకోవాలి. ఏది ఉచితమో, ఏది అనుచితమో! ఏది చెయ్యచ్చో, ఏది చెయ్యకూడదో - ఇది అర్థం చేసుకుని దాని ప్రకారమే జీవించ గల్గితేనే తప్ప లేకపోతే బాహ్య జీవితంలో మనం ఏ నిర్ణయం తీసుకున్నా - ఇది తప్పు, అది ఒప్పు అని చెప్పే వాళ్ళు కోట్లాది కోట్ల మంది ఉంటారు. ఈ మంత్ర ఉచ్చారణ ఇలా చెయ్యకూడదని కొందరు ............ మొన్న ఎవరో నాతో చర్చించారు. దక్షిణాది వాళ్ళు



చేసే మంత్రోచ్చారణ, ఉత్తరాది వాళ్ళు చేసే మంత్రోచ్చారణ కంటే చాలా మంచిదండీ - దీన్ని వాళ్ళూ ఒప్పుకున్నారని. మనకు సరైందనే అనిపిస్తుంది. కానీ తిరిగి వాళ్ళనొక ప్రశ్నవేశాను. ఇంగ్లీష్ వాళ్ళు మాట్లాడుతూ మనకసలు అర్థం కాదు కదా! నాకు మాత్రం భౌ భౌ అన్నట్లు అంటుంది. ఇంగ్లీషు సినిమా నాకసలు అర్థం కాదు. ఇందులో ఎవరి ఉచ్చారణ సరైంది? మనం దక్షిణాది వాళ్ళం కాబట్టి మన ఉచ్చారణే చాలా ఖచ్చితమైందని అనుకుంటే ఎట్లా? అసలు మనకీ వేదాలు, సంస్కృతం, ఈ అవతారాలన్నీ ఎక్కడ్నుంచి వచ్చాయి?

ఇది కేవలం ఉదాహరణగా మాత్రమే చెప్తున్నాను. మన ఆలోచనా సరళి ఎప్పుడూ మనకనుకూలంగా మాత్రమే ఉంటుంది. ఎవరిది తప్పో, ఎవరిది ఒప్పో అన్నది నేను నిర్ణయించడం లేదు. నాకు తెలియదు ఎవరిది సరైందో! తప్పో, ఒప్పో ముఖ్యం కాదు. దాన్ని దేనికి ఉపయోగించు కుంటున్నామన్నది ముఖ్యం. ఇదంతా ఎందుకు చెప్తున్నానో అర్థమవు తోందా?

ఈ మానవ శరీరం కోట్ల కోట్ల సంవత్సరముల పరిణామక్రమ ఫలితమని ఒప్పుకుంటున్నాం కదా! అంత అద్భుతమైన దానిని పొందిన తర్వాత దాన్ని ఎలా ఉపయోగించుకోవాలో మర్చిపోయాం. అదీ తమాషా. ఎందుకు ఉపయోగించుకోవాలో మర్చిపోయాం. అది సహజమేలే! రెండు, మూడు రోజులకే మనం మర్చిపోతామాయే! ఆశ్రమానికి ఎందుకొచ్చామో! వచ్చిన క్షణంలో గుర్తుంటుంది. తర్వాత మర్చిపోతాం. కాలేజీకి ఎందుకెళతాం? విద్య నేర్చుకోవటానికి వెళ్తాం. అక్కడికెళ్ళి కూడా అది తప్ప మిగతావన్నీ - మాకు ఫ్యాన్ లేదండీ, చల్లటి నీళ్ళు లేవండీ, - ఇలా ఏదో ఒక వంక పెట్టి విద్యార్థి నాయకులు గలాటాలు చేసేవారు. అసలు

కాలేజీలకెందుకొచ్చినట్లు? చల్లటి నీళ్ళు త్రాగడానికా? ఫ్యాన్ల క్రింద కూర్చోడానికా? కాని తల్లి దండ్రులు వాళ్ళు కూడా వాళ్ళకే ఒత్తాస్ పలికారు అదే తమాషా వాళ్ళ ఇళ్ళల్లో ఫ్యాన్లు ఉండక పోవచ్చు. కాని ఇక్కడ కావాలి. వాళ్ళ ఇళ్ళల్లో చల్లని నీళ్ళు లేకపోయిన వాళ్ళకి ఇక్కడ కావాలి. ఎప్పుడూ అలాగే మార్గ భ్రష్టులమైపోతాం మనం. మానవుడు లక్ష్యం నుంచి భ్రష్టుడైపోయాడు. అలా దారి తప్పి ఇదే ఒప్పు అంటాడు. సుఖాలు వద్దు అని అనడం లేదు. వాటికి ప్రాముఖ్యత ఇవ్వవద్దు.

ఇవాళొక వ్యక్తి నా దగ్గరకొచ్చి - చాలా బాగా చేస్తున్నారు మాష్టారు. ఇంకో ఇరవై ఏళ్ళ తర్వాత నేను రిటైర్ అవుతాను. అప్పుడు మీరిలాగే చెప్తుంటే వచ్చి వింటాను అన్నాడు. ఇక్కడ మీకు క్లాస్ తీసుకొని బయట కెళ్ళాను అయనామాట అన్నాడు. మీలో కూడా చాలా మందికీ ఆలోచన్లే ఉన్నాయి. మా అమ్మాయి పెళ్ళైపోనీయండి. మాకు కాస్త చిన్న చిన్న బాధ్యతలున్నాయి మాష్టారు-ఏంటా బాధ్యతలు - ఏడు అంతస్తుల మేడ వేసుకుని మనవడు పుట్టాక-వాడి పెళ్ళి కళ్ళారా చూచి మీ దగ్గరకొస్తాం. పెద్ద తీరని కోరికలేం లేవు. వీటికి అంతులేదు. ఎంత అర్థరహితమైనవో చూడండి. అంతులేనివి నిస్సారమైనవి. అంతేకాక అవంతా నీవేర్పరచుకు న్నటు వంటివే. నీవు ఏర్పాటు చేసుకొని గడ్డ కట్టుకుపోయావు. ఇరుక్కు పోయావ్. కానీ నీలో ఉన్నా ఆ ఇచ్ఛా శక్తి ఉందే - నిన్నంతవరకు తెచ్చిందే అది ఊరుకోదు. అది నిన్ను అటువైపుకు తోస్తునే ఉంటుంది. ఎందు చేతంటే అది తోస్తూ ఉండబట్టేగా నీవు ఈవైపుకు వచ్చావు. నీకు తెలియదు ఇదంతా ఉన్నదని. మానవ శరీరం ఉంటేనే గదా ఇవంతా నీవు వినగలుగు తున్నావు. విని అర్థం చేసుకో గల్గుతున్నావు. ఒక జంతువుని ఇక్కడ పెడితే అది వినగల్గుతుందా? అది అర్థం చేసుకోగల్గుతుందా? నాకు అర్థమైంది మాష్టారు, కాని నేను చెయ్యను. ఏంటి తేడా ఆ మానసిక స్థితిని కాస్త



అర్థం చేసుకోండి. మీరు చెప్పింది అంతా అర్థమైంది మాష్టారు మాకు చాలా సమయం ఉంది మాష్టారూ - అని గనుక మీరు అంటే జంతువులు వచ్చి ఉన్నాయి. నేను ఇస్తున్న ఉపన్యాసాన్ని అవీ వింటున్నాయి. ఇది అంబా అంటోంది. అది మే...... అంటోంది. ఇంకోటి ఇంకేదో చేస్తున్నది. ఈ ఫలితాల్లో ఇద్దరికీ ఏమైనా తేడా వచ్చిందా? మీకర్థమై కాలేదు. జంతువులకర్థం కాలేదు. చివరికి ఫలితమేంటీ?

నేను మా కెమిస్ట్రీ క్లాసులో విద్యార్థులకి చెప్తుంటానూ నేనడిగిన ప్రశ్నకు జవాబివ్వండి లేదా వచ్చి బోర్డు మీద వ్రాయండీ అని. నేనడిగిన ప్రశ్నకి జవాబు తెల్సిన వాడున్నాడు. తెలీయని వాడు ఉన్నాడు. అందరూ మౌనంగానే కూర్చున్నారు. అందుచేత ప్రశ్న అడిగానో కొంత మందికి తెలియక జవాబివ్వలేదు. కొంతమంది తెలిసీ జవాబివ్వలేదు. చివరికి అర్థమేంటీ? జరిగింది ఒకటేగా! తెలియక వీడు చెయ్యలేదు. తెల్సీ వాడు చెయ్యలేదు. ఆ ప్రమాదం మీకు జరిగితే.

కర్మ సిద్ధాంత మొకటుంది ఒకసారి అవకాశం వచ్చి, ఆ అవకాశం తప్పి పోతే తర్వాత వచ్చే అవకాశం చాలా క్లిష్టంగా ఉంటుంది. సిలబస్ పెరుగుతుంది. మొట్టమొదటసారి విశ్వవిద్యాలయం పెడతారు. సిలబస్ అదే ఉంటుంది కానీ ప్రొఫెసర్స్, లాబ్ అసిస్టెంట్స్ మొదలైనవి ఏమీ ఉండవు. కానీ పరీక్షల సమయం వచ్చేస్తుంది. వీళ్ళూ పరీక్షలు వ్రాసేస్తారు. తర్వాత సంవత్సరం క్రొత్త సిలబస్ వచ్చేస్తుంది. అప్పుడు సరిపడా ప్రొఫెసర్స్ వస్తారు. సిలబస్ అదీ వాళ్ళకి అలవాటైపోతుంది. అంతా సరిగ్గా ఉండేసరికి కోర్సు కష్టమైపోతుంది. ఇప్పుడు ఇక్కడ అదే జరుగుతోంది . ఆ మానవీయ చేతనత్వంలో మీరర్థం చేసుకోవాల్సిందది. సంధి కాలంలో ఉన్నాం. అంటే మానవీయ శరీర నిర్మాణం అయితే జరిగి పోయింది కానీ, ఆ మానవ

శరీరాన్ని అమరులుపయోగించుకోవటంలేదు. ఎవరుపయోగించు కుంటున్నారు? **చనిపోవటం అలవాటైన వ్యక్తులు ఉపయోగించు కుంటున్నారు.** ఎందుకు చనిపోవటం అలవాటైపోయింది? ఇక్కడ ఆశ్రమంలోనే ఏదో ఒకటి కట్టమంటాను. మళ్ళీ పగలగొట్టమంటాను. ఎందుకు కట్టటం ఎందుకు పగలగొట్టెయ్యటం? అనుకున్నట్టు జరగలేదు కనుక.

అదే విధంగా ఖనిజ జగత్తునుంచీ మానవ శరీర నిర్మాణం వరకు పడగొట్టటం అలవాటైపోయింది మనకి. ఎందుచేత? **మానవ శరీర నిర్మాణం జరిగేంత వరకు చెక్కేస్తూ ఉండాలి.** తయారుచేసుకున్నాం. తయారుచేసుకున్నది బాగా రాలేదు, చేతనత్వం మారుతూవుంటుంది. అంత వరకు బాగానే ఉంటుంది. మానవ శరీరం నిర్మితమయ్యాక మనము ఇంకేం మార్చుకోవక్ఖర్లేదు. ఉపనిషత్తులు మూడు ఉదాహరణలు ఇస్తాయి.

మొదటిసారి భగవంతుడు ఆత్మకి ఆవు శరీరం చూపించాడు. వద్దు అన్నాట్ట. రెండవసారి గుర్రం శరీరం చూపించాడుట - అదీ వద్దన్నాట్ట. తర్వాత మానవ శరీరం చూపిస్తే అందులోకి దూరిపోయిందిట ఆత్మ. ఎందుకు అంటే-ఈ శరీరం అమరత్వం వేపుకు తీసుకు వెడుతుందని దానికీ తెల్సు. తెల్సిపోయిన తర్వాత వచ్చిన ప్రమాదమేమిటంటే ఇన్ని కోట్ల సంవత్సరాలబట్టీ అలవాటైపోయింది. దూరటం బయటకి రావటం దూరటం బయటికి రావటం. అంచేత వాడికి చచ్చిపోవటం అలవాటయి పోయింది. కానీ అసలు చావక్ఖర్లేదు వీడు. ఏవిధంగానూ చావక్ఖర్లేదు. దానికేమీ విశేష ప్రయత్నంచేసి సాధించక్ఖర్లేదు.



దీపం వెలుగుతోంది. వెలుగు బయటకి రావటంలేదు అంటే గ్లాసుకు పట్టిన మసి తుడవాలి. తుడవడం వస్తే చాలు. దీపం వెలుగుతూనే ఉంటుంది. అమరత్వం వేపుకు తీసుకెళ్ళే శరీరాలు ఏర్పడే ఉన్నాయి. కానీ మనం కొన్ని అలవాట్లు చేసుకున్నాం. నాగార్జున సాగర్ డ్యాం అదీ కడుతున్నప్పుడు - అక్కడుండే వాళ్ళకి ముందు చిన్న చిన్న ఇళ్ళు కట్టి ఇస్తారు ఉండటానికి. అదో 20, 30 సంవత్సరములు పడుతుంది కనుక హోటల్స్ కావాలి. పనిచేసే వాళ్ళకి టి. ఏ., డి.ఏ. లు ఇచ్చి వాళ్ళుండటానికి చిన్న చిన్న ఇళ్ళు కట్టి ఇస్తారు. వాళ్ళక్కడే ఉండి పని పూర్తి చేసి డాం కట్టేసిన తర్వాత డిజ్ మాంటల్ చేస్తారు - వాడరు వాటిని. ఆ ఇళ్ళని అలా మూల పడేస్తారు. లేదూ ఇంకోళ్ళకు ఇవ్వటమో ఏదో చేస్తారు.

అలాగే ఈ ఖనిజ, వృక్ష, జంతు జగత్తుల్లో ఉన్నటువంటి నిర్మాణాల న్నింటినీ కూడా మానవులు ఈ శరీరాన్ని పొందటానికి ప్రయోగాలు చేసుకుంటూ వచ్చాడు. ఇప్పుడు అతని బాధ్యత ఏంటీ అంటే - ఖనిజ, వృక్ష, జంతు జగత్తులలో ఉన్నటువంటి అల్ప ప్రాణులకి కావల్సిన చేయూతనిచ్చి ఎంత త్వరగా వాటికి మానవ శరీరం లభ్యమౌ తుందో అంత త్వరగా వాటిని ముందుకు తొయ్యగల్గాలి. వీడు ఉత్తీర్ణుడయ్యాడు కదా! ఇప్పుడేం చెయ్యాలీ వీడు? తప్పిన వాళ్ళకి మార్గ దర్శనం చెయ్యాలి. దాన్ని గురించిన అవగాహన జ్యోతిష్య శాస్త్రంలో విశేషంగా చెప్పబడి ఉంది. కానీ ఈనాడు జ్యోతిష్య శాస్త్రాన్ని ఎందుకు ఉపయోగించుకుంటున్నామంటే - నాకు ఉద్యోగం ఎప్పుడు వస్తుంది? నాకు కష్టకాలం ఎప్పుడు తొలగి పోతుందీ? అన్న దానికి ఉపయోగిస్తున్నారు.

హస్తినాపురంలో మూడు బంగారు మేడలున్నాయిట. ఒకానొకప్పుడు పాండవులు తమ కష్టకాలం ఎప్పుడు పూర్తౌతుందో జ్యోతిష్కులకి చేతులు

చూపించుకున్నందుకు - వాళ్ళకు మంచి రోజులెప్పుడొస్తాయో చెప్పి ఆ బంగారు మేడలు కట్టించుకున్నారుట - చివరికి మంచి రోజులు ఎవరి వలన వచ్చాయి? శ్రీకృష్ణుడి వల్ల వచ్చాయి. కానీ జ్యోతిష్కుల వల్ల రాలేదు. అంచేత ఈ జ్యోతిష్య శాస్త్రం వల్ల మన కష్ట కాలాలేం పోవు. కానీ దాన్ని ఎందుకు ఉపయోగించుకోవచ్చు? ఇందాక నేను చెప్పానే వృక్ష, ఖనిజ, జంతు స్థాయి మానవ శరీర నిర్మాణానికెలా ఉపయోగపడుతుంది? అన్నది ఎప్పుడైతే వాడు తెల్సుకోటానికి ప్రయత్నిస్తాడో, కల్కి అవతరణ యొక్క ప్రథమ పాదం పూర్తౌతుంది. అంత వరకు కల్కి అవతరణ మానవ జాతికి జరగాల్సిన అవసరం లేదు. ఎంచేత?

**కర్మ చేయటం వరకే నీ వంతు.? :-**

సహస్రారం - బుద్ధత్వం ప్రాప్తించింది. expertise in action 'సమత్వం యోగ ఉచ్యతే' మీ కష్టాలన్నింటీ కోరికలే కారణం. అసలు కోరికలే లేకపోతే కష్టాలే ఉండవనే అద్భుతమైన సూత్రాన్ని బుద్ధుడు చెప్పేసి వెళ్ళిపోయాడు. ఈ కష్టాలన్నీ ఎందుకు వస్తున్నాయి? అంటె కోరికల వల్లే గదా! అంచేత కోరికలు ఉండాలా? వద్దా? అనేది బుద్ధుడి ప్రశ్న కాదు. ఆయనొక సూత్రాన్నిచ్చేసి వెళ్ళిపోయాడు. నీకు కష్టాలెలందుకున్నాయంటె నీ కోరికల వల్లే. కోరికలు లేకపోతే కష్టాలే ఉండవు. అంతటితో అయిపోయింది. మానవ జాతి యొక్క కష్ట పంరపర ఎక్కడుంది? అంటె కోరికల వల్లే అన్నాడాయన? అవి లేకుండా చెయ్యాలి.

కర్మణ్యే వాధికార స్తే మా ఫలేషు కదాచన।
మా కర్మఫలహేతుర్భూః మా తే సంగోస్త్వకర్మణి7॥ (భ॥గీ॥ 2 - 47 )
అర్థం: కర్మలు చేయడం వరకే నీకు అధికారం. కర్మఫలంతో నీకు సంబంధం లేదు. కనుక ప్రతిఫలం ఆశించి కర్మ చేయకు. అలా అని కర్మలు మానడానికి చూడకు.



అద్భుతమైన శ్లోకమది

1. కర్మణ్యే వాధి కారస్తే - కర్మ చెయ్యటానికి మాత్రమే నీకధికారముంది.

2. మాఫలేషు కదాచన - ఆ కర్మ యొక్క ఫలితం వస్తుందనుకుంటావేమో, నీకు దాని మీద అధికారం లేదు.

3. మా కర్మ ఫలహేతుర్భూ - కర్మ ఫలాపేక్షతో మాత్రం నువ్వు పని చెయ్యకు ( అసలు మనం కర్మ ఫలం కోసమే పని చేస్తాం )

4. మాతే సంగోస్త్వ కర్మణి - కర్మ ఫలం వద్దన్నవుగా అంచేత అకర్మణి - పని చెయ్యటం మానేస్తే పీడా వదిలిపోతుంది. ఇది ఉండకూడదు. మానవ జాతి ఆనందానికి మూల సూత్రమింతే. ఇదే ఎస్. ఎస్. వై లో నేర్పిస్తారు. -'ఏదైనా సరైనదే '-

ఎస్ .ఎస్. వై లో ఏం నేర్చుకుంటారు? ఈ క్షణం యొక్క అనివార్యత. ఈ క్షణమింతే - దీన్ని మార్చుకోగలవు. కానీ ఎప్పుడు మార్చగలవు? ఈక్షణంలో మార్చలేవు కానీ తర్వాత క్షణంలో మార్చగలవు. ఈక్షణం యొక్క అనివార్యతెప్పుడైతే అర్థమైపోయిందో ఇంక బాధలుండవు. అది అలాగే జరగాలంతే! నువ్వేం చెయ్యగలవు దాన్ని? మార్చగలవు మొత్తం శ్రీకృష్ణావతారం నేర్పే సూత్రమిదే. దీన్ని మీరర్థం చేసుకోవాలి. ఇది అనేక రకాలుగా క్రిందికి దిగుతోంది.

ఈనాడున్న ఆధ్యాత్మిక సంస్థలు సామూహిక ప్రయత్నం చేయడం జరిగితే కల్కి అవతరణ జరుగుతుంది. కల్కావతారం వేరుగా రాదు. ఒక వ్యక్తి వచ్చి నేనే కల్కావతారమనడు. ఎవడైనా వచ్చి అన్నాడంటే - వాడెవరన్న మాట? మోసగాడే! కానీ అతని ద్వారా కల్కి అవతరణ ప్రోది చెందవచ్చు. అది వేరే విషయం. అంచేత

మానవ శరీరం చేతసత్వమును పొందిన తర్వాత అమరత్వం వేపు మీరు ప్రయాణం చెయ్యకపోతే - కల్కి అవతారం వేపుకు మీరు వెళ్ళ లేరు. కల్కి అవతారం వేపు మీరు వెళ్ళాలంటే మీరు చెయ్యవల్సిన కార్యక్రమాలెలా ఉండాలీ!

కర్మణ్యే వాధికార స్తే మా ఫలేషు కదాచన,
మా కర్మఫలహేతుర్భూః మా తే సంగోస్త్వకర్మణి7॥ (భ॥గీ॥ 2 - 47 )

అర్ధం: కర్మలు చేయడం వరకే నీకు అధికారం. కర్మఫలంతో నీకు సంబంధం లేదు. కనుక ప్రతిఫలం ఆశించి కర్మ చేయకు. అలా అని కర్మలు మానడానికి చూడకు.

ఈ కుటుంబంలో జీవించవచ్చా? జీవించకూడదా? కుటుంబాన్ని వదిలెయ్యాలా? ఏం చెయ్యక్ఖర్లేదు. 'కర్మణ్యే వాధి కారస్తే ......' అంటే నువ్వెక్కడున్నావో, అక్కడ ఏం చెయ్యాలో ఆక్షణానికది చెయ్యి. ఆక్షణం యొక్క అనివార్యతది. ఇక్కడ గోడ కట్టించాలి. రేపట్నుంచి నేనిక్కడ ఉండనండీ. ఇంకో 5 ఏళ్ళ తర్వాత వస్తాను. అప్పుడు గోడ కట్టాలా? అక్ఖర్లేదా? - వెళ్ళిపోతున్నాం కదా? ఇంక గొడ కట్టడమెందుకు? రేపు కదా నీవెళ్ళేది. రేపు చచ్చిపోతానని ఇవాళ తినటం మానేస్తారా ఎవరైనా? మృత్యువు యొక్క అనివార్యత అందరికీ అర్ధమైంది. అయినా అందరం అన్నీ చేసుకుంటూనే ఉన్నాము కదా? ఎందుచేత? లోపలెక్కడో మనము చావమనే నమ్మకముంది. - చేసే వాడికి నేను చావను అని లోపల తెల్సు. కానీ బయట ఆ నమ్మక ముండటం లేదు. అంచేత మీరెక్కడున్నారో, ఏం చేస్తున్నారో అదంతా సరైనదే! కొత్త కొత్త పన్లేం మీరు చేసుకోనక్ఖర్లేదు. సాధనలు చేసున్న కౌశిక ఋషైనా, ఇంటి పనులు సకాలంలో చేసే గృహిణి అయినా, మోసం చేయకుండా మాంసం అమ్మే వ్యాపారం చేసే వాడైనా



ఒకటే, కానీ మనకేమనిపిస్తుందీ? సాధనలు చెయ్యాలి, ఏదేదో చేసి పారెయ్యాలనుకుంటాడు. అంటే మీరెక్కడున్నారో, అక్కడ ఏ పని చేస్తున్నారో అది - అదే పెద్ద సాధనని మీ కర్ధం కావటం లేదు. అసలైన కృష్ణతత్త్వమదే!

శ్రీకృష్ణుడు భగవద్గీత ద్వారా మనకందచేసినటువంటి విషయాలే! కొత్త సాధనల్ని మీరేం నేర్చుకోనక్ఖర్లేదు. మీరు చేస్తున్న పనిని, పరిపూర్ణంగా చేశారా? లేదా?

పూర్ణమదః పూర్ణమిదం పూర్ణాత్ పూర్ణముదచ్యతే........ మనస్ఫూర్తిగా, పూర్ణంగా చేశారా? లేదా? అంతే ఆలోచించు. చేసిం తర్వాత ఫలితమేమైందీ! మనస్సు దానిమీదే ఉందనుకొండి మళ్ళీ తప్పు చేశారు. పని చేశారు. ఫలితం వస్తే వస్తుంది లేకపోతే లేదు. ఈ కృష్ణావతారం తర్వాత ఆధ్యాత్మిక సంస్థలన్నీ కల్సి పృధ్వి మీద తమదైన జీవిత విధానం పాటించగల్గినప్పుడు కల్క్యావతారం జరిగి పోయిందని అర్థం. ఆ వైపుకే మనం ప్రయాణం చెయ్యాలి.

**గురుసత్తా అంతరార్థం:-**

దాని కోసమే గురుసత్తా ఫోటోను తయారు చేసుకున్నాం. అదొక ప్రతీక మాత్రమే. అంత మంది గురువులేనా ఉంది? **ఇంకా చాలా, చాలా మంది గురువులున్నారు.** వీళ్ళందరూ కల్సి ఒక సామూహికమైనటువంటి కార్యక్రమాన్ని ఏనాడైతే చేయగల్గుతారో అప్పుడు కల్కి అవతారం, తన పని సాధించగల్గిందని అర్థం. అంత వరకు కల్కి అవతారం తన పని సాధించిందని మాత్రం చెప్పలేము. ఇవన్నీ కల్కాక అవతరణ జరుగు తుందనా మీ ఉద్దేశ్యము? మరి అవతరణ ఎప్పుడు జరుగుతుందీ? ఇవన్నీ

జరిగాక జరుగుతుందో జరక్క ముందు జరుగుతుందో? రావణ వధ జరగటం రామాయణం యొక్క పరాకాష్ఠ. కానీ రాముడెప్పుడు అవతరిస్తాడు? అలాగే కల్కి అవతరణ జరిగిపోయింది కనుకే ఈ విషయాలన్నీ మీకర్థమౌతున్నాయి. ఇది అర్థం చేసుకోండి. మన ప్రయత్నాలెలా ఉండాలి?

(1) సి.వి.వి. - బ్లావెట్స్కీ కార్యక్రమాలు

(2) లాహిరీ మహాశయ - పరమహంస యోగానంద కార్యక్రమాలు

(3) శ్రీరామ శర్మ ఆచార్య - మాత భగవతీ దేవీ గార్ల కార్యక్రమాలు

(4) రామకృష్ణ పరమహంస, శారదామాతల కార్యక్రమాలు

(5) శిర్డీ సాయి, సత్యసాయిల కార్యక్రమాలు

(6) అరవిందో, శ్రీమాతా మిర్రాల కార్యక్రమాలు

ఇవన్నీ కూడా కల్కి అవతరణ ప్రాకట్యమే. అందుచేత కల్కి అవతరణ ఎప్పుడు జరిగింది. శ్రీకృష్ణ నిర్యాణం జరిగిన రోజున అంటే కల్కి అవతరణ జరిగి ఎన్ని వేల సంవత్సరాలయింది? అందుచేత కల్కి అవతారం ఎప్పుడు జరుగుతుందోనని ఎదురు చూస్తున్న వాళ్ళందర్నీ ఏమనాలి? వాళ్ళిష్టం. వాళ్ళు చాలా తృప్తిగా, హాయిగా జీవిస్తుంటారు. ఎందుచేతనంటే అవతారం - అవతరణ జరిగాక గదా పని మొదలెట్టాలి. కానీ మనకి పెద్ద ప్రమాదం ఎక్కడ వచ్చి పడింది? మనం 5 వేల సంవత్సరాలు వెనకబడి ఉన్నాం. కల్కి అవతరణ జరిగిపోయింది. అందుచేత ఆ కోణంతో కార్యక్రమాలు చేస్తూ ముందుకెళ్తున్న ప్రతి వ్యక్తికీ తెల్సో, తెలియకో కల్కి అవతారమనే ముద్ర పడి పోతోంది. నిష్కంక కల్కి



అవతారం అని శ్రీరామ శర్మ ఆచార్యనీ అంటాం, శిర్డీసాయినీ అంటాం. ఎందుచేత? వాళ్ళా మార్గంలో పోతున్నారు కనుక. కానీ ఆ మార్గంలో పోతున్న మనకు అవగాహన ఉన్నదా? ఏంటా అవగాహన? ఏమర్థమైంది మనకి?

యజ్ఞప్రక్రియనెలా ఉపయోగించుకోవాలి! రేపు విజయదశమి నాడు పూర్ణాహుతి చేసుకుంటాం కదా! అప్పుడీ ఆలోచనలు అన్నింటినీ ఆహుతిలో వేసి అగ్ని ద్వారా ప్రపంచానికి అందచేసేటటువంటి సంకల్పం - యజ్ఞ విద్య. ఆ విద్యను మనం నేర్చుకున్నాం గదా! గురువుగారొక కథ వ్రాస్తారు. ఇద్దరు వ్యక్తులకి 25 పైసలిచ్చి ఎంత ఎక్కువ మందికి ఈ పావలాతో మీరు భోజనం పెట్టగలరో చూస్తాను మీరు పెట్టండి అన్నాట్ట. ఒకడికి ఆహారం రాదు. ఒకడు విత్తనాలు కొని దున్ని పైరు వేసి అవి పెరిగి పెద్దవైనాక వంట చేసాట్ట. ఇంకోడు ఆ పావలాతో హవన సామాగ్రి కొని యజ్ఞంలో ఆహుతి వేశాట్ట. ఈ కథ అంతరార్థం బోధ పడుతున్నది కదా. యజ్ఞ ప్రక్రియ కనుక సరిగ్గా మీరు ఉపయోగించుకోగల్గితే మీరు కూర్చున్న చోటు నుండే ఈ జ్ఞానాన్ని, విజ్ఞానాన్ని ప్రపంచమంతటికీ అందచేయగలరు. ఆ ట్రిక్ పట్టుకోండి. ఆ ట్రిక్ పట్టుకునే ముందు మీకు అవగాహన ఉండాలి. మీరు వేస్తున్న ఆహుతి ఎందుకో, ఏమిటో

**"ఇదం మహాకాలాయ ఇదం నమమ"-**

ఈ ఆలోచనలన్నీ నావి కావు. మహాకాలుడివే. దాని ముందరొక మంత్రం చదువుతాం. దేన్ని నీవు సమస్త ప్రపంచానికి అందించాలనుకున్నావో, ఏ జ్ఞానాన్ని నీవు విస్తరింపచేయదల్చుకున్నావో, ఆ జ్ఞానాన్ని క్యాప్సూల్ రూపంలో తయారుచేసి, మంత్ర రూపంలో తయారు చేసి దానికి స్వాహా అనేటటువంటి వాక్ శక్తితో ఆహుతి వేస్తాం.

రేపు చేయబోయే యజ్ఞం మొత్తం ఈ భావనతో చెయ్యాలి. క్యాప్సూల్ రూపంలో మనకున్నంటు వంటి ఆలోచన్ల మనం క్రొత్తగా పెట్టుఖర్లేకుండా మూడు లోకాలకీ కావాల్సినటువంటి సూత్రాలు భగవద్గీతలో వున్నాయి. ఈ విషయం స్వయంగా శ్రీకృష్ణుడే చెప్పాడు - నాకీ జ్ఞానం ఎక్కడ్నుంచి వచ్చింది అంటే - గీతా జ్ఞానం నుంచే వచ్చింది. గీతా జ్ఞానముపాశ్రిత్య త్రీన్‌లోకాన్ పాలయామ్యహం.

రేపు యజ్ఞంలో గీతా మంత్ర ఆహుతులు ఈ భావంతో వేద్దాం. భగవద్గీత పారాయణ కాదు కావాల్సింది. భగవద్గీత యొక్క జ్ఞానాన్ని శ్రీకృష్ణుడెలా ఉపయోగించుకున్నాడో ఆ విధంగా ఆచరిస్తే వాడు శ్రీకృష్ణుడే అవుతాడు. రసాయన శాస్త్రం చదివిన వాణ్ణి రసాయన శాస్త్రవేత్త అంటాం గదా. **అందుచేత భగవద్గీతను ఆచరించే ప్రతి వ్యక్తీ శ్రీకృష్ణుడే అవుతాడు.** ఆ భావన మీకు రావాలి. అది అందరికీ అందించాలి.

**దేవతా శక్తుల ఏకీకరణ జరగాలి :-**

ప్రతి సంస్థా కూడా తన కార్యక్రమాలకి మాత్రమే సీమితమై వుంది. చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి. ఈ మార్గశిరమాసంలో మీరు ఆ 'కొకూన్' దాన్ని భంగం చేయగలరేమో చూద్దాం.

రామకృష్ణ మిషన్ ఉంది. అది దాని కార్యక్రమాలే చేసుకుంటుంది. అరవిందో సొసైటి వుంది. దానికి దాని కార్యక్రమాలే. క్రిష్టియన్ మిషనరీస్ వున్నాయి. దాని కార్యక్రమాలు దానివే. అలా కాకుండా ఈ సంస్థలన్నీ కల్సి ప్రణాళికాబద్ధంగా మానవజాతికి కావాల్సిన ఏకైక మార్గం మీద కూడా వెళ్ళగలవా? ఆ సంఘటిత శక్తి మీకు దుర్గాసప్తశతి ద్వారా వస్తుంది. ఆ దేవతా శక్తుల సమీకరణ జరగాలి. అదీ విజయదశమినాడు. ప్రతి సంస్థా



మంచిదే. కార్యక్రమాలు మంచివే. అందులో అనుమానమేమీ లేదు. కానీ ఆధ్యాత్మిక సంస్థలన్నీ లక్ష్యరహితంగా వెళుతున్నాయి. ఏంటి లక్ష్యరహితంగా వెళుతున్నదీ?

నిన్ననే ఒకావిడ వచ్చింది. మీరేదైనా ముక్తికి మార్గం చెప్పండి మాష్టారు అంది. ఈ మిగిలినవన్నీ మాకెందుకు? నాకూ తెలియదమ్మా? మా గురువుగారికే తెలియవ్వు. ఒకటి మాత్రం గుర్తుంచుకో. నీవడిగిన ప్రశ్నకు నాదగ్గర జవాబు లేదు. మా గురువుగారి దగ్గర జవాబు లేదు. 'ముక్తికి మార్గం చెప్పమని శ్రీరామ ఆచార్య దగ్గరికెళ్ళబాక. నీకు ముక్తికి మార్గం అక్కడ ఖచ్చితంగా దొరకదు.' నిజమైన గురువు దగ్గరకు వెళితే నీకు ముక్తి మార్గం ఖచ్చితంగా చెప్పడు. ఆయనేదో చెప్తాడు. ఈ ప్రపంచాన్ని ఉద్ధరించాలంటాడు. అందంటాడు. ఇదంటాడు. ఒక కుటుంబాన్నే ఉద్ధరించలేక చచ్చి, ముక్తి అడుగుతుంటే ఈ ప్రపంచాన్ని ఉద్ధరించ మంటారేంటి? మీకర్థం కాదది. ఎంత స్వార్థపరమైనటువంటి ఆలోచన అది, ఎంత బాధ్యతారహితమైన ఆలోచనో అది. ముక్తి కావాలి అనుకోవడం వ్యక్తిగతంగా.

నత్వహం కామయే రాజ్యం నసుఖం నపునరుద్భవం।
కామయే దుఃఖ తప్తానం ప్రాణినాం ఆర్తి నాశనం॥

మదన మోహనమాలవ్యా జీ, గురువుగారి గురుదేవులు అంటారీ మాట. అసలు కోరిక లేనివాడు మానవుడే కాదు. దుఃఖాల్లో ఉన్న వాడికి సహాయం చెయ్యాలనే కోరిక మీకు పుట్ట లేదనుకోండి, ఆధ్యాత్మికత వైపుకు వెళ్ళే అర్హత మీకసలు లేదు. ఇవంతా ప్రక్కన పడేసి ప్రపంచమంతా ఎటు పోయినా ఫరవాలేదు. వీడికి మాత్రం ముక్తి కావాలి. ఎలా వస్తుంది?

అఖండమైన సచ్చిదానందం కావాలి. ప్రక్కవాడు బాధ పడుతుంటే అఖండ చేతనత్వమున్న వాడికి ఆ బాధ తగులుతుంది కదా. భావం

అర్థమవుతోందా? నా వేలికి గోరు చుట్టు వస్తే నాకు చాలా బాధగా ఉంటుంది. అదే నీ వేలికి గోరు చుట్టు వస్తే గోరు చుట్టు కోయించమనో, లేకపోతే గట్టిగా పిండేసుకో అని సలహా ఇస్తాం మనం. నొప్పినాకు కాదు కదా! అందుకు. కానీ నా శరీరమే నీ శరీరమని భావన చెందిన వాడు, నిజంగా ఆ అనుభూతి చెందిన వాడేం చేస్తాడు? చచ్చాడే. ఈ గురువు లందరూ ఉన్నారే అన్ని శరీరాలు వాళ్ళవే. వాళ్ళు ఆ స్పందన అనుభవించ గల్గుతున్నారనే విషయం నిరూపించారా లేదా? కానీ మీరేం కోరుకుంటు న్నారు? తప్పు అక్కడ జరుగుతోంది. ఆధ్యాత్మికత మొత్తం అక్కడ భ్రష్టు పట్టిపోయింది.

అఖండ మండలాకారం వ్యాప్తం యేన చరాచరం।
తత్పదం దర్శితం యేన తస్మైశ్రీ గురవే నమః॥

ఎక్కడెవడు దుఃఖంగా వున్నా వీళ్ళకూ బాధే. ఒక కుక్క కోసం నేను మళ్ళీ మళ్ళీ అనేక జన్మలెత్తుతానంటాడు వివేకానంద. నేను పుట్టటం వల్ల ఒక కుక్కకు ఓదార్పు లభిస్తుంది అంటే నేను పుట్టటానికి సిద్ధమే. ఇక్కడో! ప్రపంచమంతా గంగలోకి దిగిపోనీయండి, మాకు మాత్రము ముక్తి వచ్చేయ్యాలి, రాదు. అసంభవమది. తెలియని వాళ్ళనే మాటలవి. వ్యక్తి గతంగా ఎవరికీ ముక్తి రాదు. కానీ అందరూ సుఖంగా ఉంటే మీరు సుఖంగా ఉండవచ్చు. అందుకూ

**స్వస్తి ప్రజాభ్యః పరిపాలయంతాం**

**న్యాయేన మార్గేణ మహీం మహీశాః।**

**గో బ్రాహ్మణేభ్యః శుభమస్తు నిత్యం**

**లోకాః సమస్తాః సుఖినోభవంతు॥**



**కాలే వర్షతు పర్జన్యః పృథ్వీ సస్యశాలిని**

**దేశోయం క్షోభరహితో బ్రాహ్మణాః సంతునిర్భయాః।**

**సర్వే భవంతు సుఖినః సర్వేసంతు నిరామయాః**

**సర్వేభద్రాణి పశ్యంతు మా కశ్చిత్ దుఃఖ మాప్నుయాత్॥**

**అపుత్రాః పుత్రిణః సంతు పుత్రిణః సంతు పౌత్రిణః**

**నిర్ధనాః సధనాః సంతు జీవంతు శరదాం శతం॥**

**ఓం శాంతిః శాంతిః శాంతిః -**

అందుచేత నేను వ్యక్తిగతంగా ఎంతో సాధన చేస్తున్నానని భావన మీకెవరికైనా ఉంటే దాన్ని రేపు అగ్నికి ఆహుతి ఇచ్చేయండి. మీరు వ్యక్తిగతంగా సాధకులవ్వడం గురువులకక్ఖర్లేదు. మీరసలు సాధకులు కావాల్సిన పని లేదు. మీకర్థమైన ఈ సత్యాలను ప్రపంచానికి అందచేయ గల్గితే ప్రస్తుతం అతి ముఖ్యమైనది అదే. ఎందుచేత?

**పొంచి వున్న ప్రమాదం**

ఇప్పుడు కనుక ఈ సందేశాన్ని మనం ప్రపంచానికి అందచేయ లేకపోతే ఈ తరంలో మళ్ళీ మానవజాతి ఖనిజ జగత్తులోకి వెళ్ళిపోవాల్సిన ప్రమాదం పొంచి వున్నది. అంటే మళ్ళీ ఎన్ని కోట్ల సంవత్సరాలు వెనక్కి వెళ్ళిపోతాం? ఆ ప్రమాదముంది. జాగ్రత్తగా అర్థం చేసుకోండి. మానవ శరీరం లభించిన తర్వాత ఈ విద్యను మీరు మానవజాతికి అందచెయ్య లేకపోతే నాకేం పట్టింది అని కూర్చున్నారనుకోండి, అసలు మీకు ఆధ్యాత్మికతంటే ఏంటో అర్థం కాలేదన్నమాట. నాకేం పట్టిందనుకునే వాళ్ళకు కాదు నేను చెప్తున్నది. రాత్రిళ్ళు పడుకుంటారు గదా. గురువుగారు

శ్రీరామశర్మ అచార్య ఎత్తైన తలగడా పెట్టుకుని పడుకునేవారు నిద్రలేచే సరికల్లా అది పూర్తిగా తడిసిపోయి ఉండేదట. ఎందుచేత? వర్షం కురిసి ఉంటుందనుకుంటున్నారా? కాదు. రాత్రంగా దుఃఖిస్తూనే ఉండేవారట ఆయన. ప్రపంచంలో ఎంతో మంది దుఃఖార్తులై ఉన్నారు. వాళ్ళ బాధను నేను తీర్చలేకపోతున్నానని ఏడ్చేవారట. అదేదో నాకర్థమైంది కానీ ఈ ముక్తంటే ఏంటో నాకర్థమవడం లేదనే వారు ఆయన. ఆత్మకథలో వ్రాసుకున్నారాయన. అమాయకుడు పాపం. మనందరికీ తెల్సిపోయింది ముక్తి కావాలని. కానీ శ్రీరామశర్మ ఆచార్యకి మాత్రం అర్థం కాలేదు. ఆయనెవరు అంటే?

కబీర్ దాస్, దాని తర్వాత సమర్థ రామదాస్, దాని తర్వాత రామకృష్ణ పరమహంస అన్న ఆయనకే అర్థం కాలేదుట. పాపం ఈ ముక్తి అంటే ఏమిటో? కానీ మనకి మాత్రం అర్థమైపోయింది ముక్తంటే ఏంటో? ముక్తి కోసమెంత వెంపర్లాడిపోతుంటామో? ముక్తికావాలో అని. బాధ్యతారహిత మైనటువంటి, అతి నీచమైనటువంటి, స్వార్థ పరమైనటువంటి ఆలోచన్లకి ముసుగు వేసుకుంటున్నాం. దాన్ని మాత్రం అడగవద్దు.

**ఆలోచన్లలో మార్పు రావాలి :-**

ఏ గురువు దగ్గరా మీరడిగే ముక్తి మాత్రం రాదు. కానీ ఏం చెయ్యగలవు నీవంటే - అందరూ సుఖంగా ఉండేటట్టు జీవించగలవు. ధర్మరాజును నరకలోకంలోకి తీసుకువెళితే నరకవాసులిలా అడిగారట 'కాసేపు నీవిక్కడే ఉండు బాబు! మాకు చాలా హాయిగా ఉందన్నారట' ఆయనక్కడుంటే ఏమైంది? నరకానికే శాంతి ఇవ్వగల్గాడు. మరి మనం ఆ శాంతిని మానవజాతికి ఎందుకివ్వలేం? సరిగ్గా చదవం మనం. మీరేం చెయ్యనక్కర్లేదు. ఆ భావాన్నుంచుకుంటే చాలు. దాన్నే గురుదేవులు



ఏమంటారంటే విచార క్రాంతి- ఆలోచన్లలో మీకు మార్పు రావాలి అంటారు.

మీరు చెప్పిందంతా చాలా బావుంది మాష్టారు- కానీ అన్నారను కోండి. ఏంచేస్తాం? చేసేదేముంది? చెయ్యగల్గిందేం లేదు. ఎప్పుడొస్తుందో ఆ రోజు - మానవజాతి యావత్తూ నడుం బిగించి మాకు మిగతా పన్లు చేయ్యాల్సిన అవసరం లేదు. - కరిష్యే వచనం తవ- .

నువ్వేం చెపితే అదే చేస్తాను అన్నరోజు రావాలి. ఆయన చెప్పడం లేదండి మాకు. చెప్పడు. ఎందుకు చెప్పడు అంటే నీవు వినటానికి సిద్ధంగా లేవు. అంతే అంతకంటే ఇంకో కారణమేం లేదు. దానికి మీరు విజయదశమికి సంసిద్ధులై ఉంటే సమయానికి ముందు మీరు కూడా క్షణ, క్షణం ఆలోచన నుంచి వచ్చే మార్గదర్శకత్వాన్ని పొందవచ్చు. దాని కోసం మీరే ప్రయత్నం చేయాల్సిన అవసరం లేదు. కానీ అది స్వార్థపూరిత మైనటువంటి మీ వ్యక్తి గతమైన విషయాలకి అది ఏ సలహా ఇవ్వదు.

**మహిమగల శక్తులు మీకివ్వబడతాయి :-**

ఏకచక్రపురంలో పాండవులడుక్కు తింటూ ఉంటే అడుక్కు తినండని వదిలేశారు. ఏ సలహాలు ఇవ్వలేదు. ఇలా, ఇలా అడుక్కు తినండని అనలేదు. కాని ఎప్పుడు సహాయం చేసింది? బకాసుర వధకి మాత్రం చాలా సహాయం చేసింది. బకాసురుడెందుకు ముఖ్యమైన వాడు? మహాభారత యుద్ధానికే ముఖ్యమైన వాడు. అందుచేత దైవీ ప్రణాళికకు ముఖ్యమైన పన్లు మీ ద్వారా చెయ్యదల్చుకుంటే దానిక్కావలసినటువంటి అద్భుతమైనటువంటి శక్తులు మీకందచేయబడతాయి. మీ వ్యక్తిగత జీవితం మీ కర్మ, మీ ప్రారబ్ధం ఎలా చేసుకున్నారో అలా

జరుగుతుంది. దానికి గురువుల అనుగ్రహం మీకుపయోగపడదు. ముందీ విషయం బాగా అర్థం చేసుకోండి. ఆ విధంగానైనా మనం గురువుల్ని వదిలేస్తామేమో! చూస్కోండది. మీ ఇష్టం. వదులుతారో, పట్టుకుంటారో అంతా మీ ఇష్టం. నాకు మాత్రం ఇదంతా వింటుంటే వదిలేద్దామనుంది. కానీ సరే మీ ధైర్యం. నేనొదిలేస్తే మీరు పట్టుకోకూడదని సిద్ధాంతం ఎక్కడుంది? కల్కి అవతరణ అనేది శారీరికమైంది కాదు. అది ఒక మానసిక స్థితి.

ఆ మానసిక స్థితిలో ఎలా ఉండాలి? మీ వ్యక్తి గతమైన **కోరికలకు దయచేసి గురువుల యొక్క అనుగ్రహాన్ని కోరకండి. కోరినా ఆయనేం చెయ్యలేడు.** కానీ చాలా సార్లు తమాషా ఎలా జరుగుతుందంటే-

ఒకడు, ఇంకొడికి డబ్బెగ్గొట్టాడు. న్యాయం కోసం రాజు దగ్గరకి వెళ్ళాడు. సాక్ష్యమేమైనా ఉందా? డబ్బిచ్చినట్లు? అనడిగాడు రాజు. లేదు అన్నాడు. పెద్ద ఇబ్బంది తెచ్చిపెట్టావే అని అయితే ఒక పని చెయ్యి డబ్బు ఎగ్గొట్టిన నీ స్నేహితుడు ఇల్లు ఏ బాటలో ఉందో చెప్పు. నేను ఏనుగునెక్కి ఆ వీధిగుండా వస్తాను. నీవూ నా ఏనుగునెక్కు అన్నాడు. మరి రాజులూ, వాళ్ళు వస్తుంటే ఇంట్లో నుంచి అలా బయటకొచ్చి తొంగి చూస్తాడు కదా! అలాగే నన్ను, నాతో పాటు నిన్ను, నీ స్నేహితుడు తొంగి చూస్తాడు. 'అలా' వేలు చూపించి నీవు దిగిపో అని చెప్పాడు రాజు. కథ తెల్సుగదా. తర్వాతేమైందో. స్నేహితుడు వీడింటికి వచ్చేసాడు. మనం స్నేహితులం కదా. ఏదో హాస్యానికి నీవు డబ్బు ఇవ్వలేదని అన్నాన్నేను. అంతేకాని నీ కూతురి పెళ్ళి నా కూతురి పెళ్ళే గదా. నేనింకా నీకు 20 వేల మొహరీలెక్కువ ఇస్తున్నాను. తీసుకో అని ఇచ్చేశాడు. ఇంతకీ నీవు రేపు రాజుగారి దగ్గరకి



వెళ్ళేటప్పుడు నాకీ పని చేసిపెట్టు అన్నాడు. డబ్బు ఇవ్వనూ అన్నవాడు ఏం చేశాడు? అది మీ జీవితాల్లో జరగవచ్చు. గురువుల సమక్షంలో మీరున్నారు కనుక కూలిపోతున్న మసీదు మీమీద పడదు. కారణం మీరు సాయి దగ్గరున్నారు కాబట్టి. నారాయణాస్త్రం మీమీద ప్రయోగించినా అది పని చెయ్యదు. కారణం ఏమిటి? శ్రీకృష్ణుడు మీ దగ్గరున్నాడు కాబట్టి. అది జరుగుతుంది. అది పెద్ద లాభమనుకుంటాన్నేను. ఆ విధంగా మీ జీవితాలు మారవచ్చు. **నిరంతరం గురువు చేతనత్వంకి దగ్గరుంటే వారికి జరిగే రాజభోగాలన్నీ మీకూ జరుగుతాయి.** నేను చాలాసార్లు చూశాను. కలెక్టర్‌గారి కంటే ఆయన కార్ డ్రైవర్‌కెక్కువ మర్యాదలు జరుగుతాయి కదా- అంతే!!

ఆ విధంగా మీరు ప్రారబ్ధాన్ని మార్చుకోండి. ఆయన మార్చడు. అవగాహన చేసుకోండి. మీకా తేడా అర్థమవ్వాలి. గురువు దగ్గర ఏం జరుగుతుందో, ఏం జరగదో!? కానీ ఈ విధమైనటువంటి సహాయ సహకారాలు ఖచ్చితంగా ఉంటాయి. అందులో ఆయన మామూలు వ్యక్తా? అనంతమైన శక్తి సంపన్నుడు. ఒక మామూలు ఎమ్మెల్యేనో, ముఖ్యమంత్రో తెలిస్తేనే కాలర్ ఎగురవేస్తామే. అలాంటిది అఖండ కోటి బ్రహ్మాండ నాయకుడైన ఆ గురుతత్త్వం మీకు పరిచయస్థుడై - ఆ గురుతత్త్వంతో మీరుంటే - తెలియకుండానే మీ పనులన్నీ జరిగిపోతాయి. మరింతకూ నేనేం చెప్పాను? అంతా గందరగోళంగా ఉంటోంది. **కానీ ఈ విశ్వప్రణాళిక వేపు వెళ్ళేటటువంటి వ్యక్తులెక్కడున్నా సమస్త ప్రకృతి వాళ్ళకి సహకరిస్తుంది.** అలా సహకరించటానికి వాళ్ళ గొప్పదనమేం లేదు. గాలి వాటం వైపు వీళ్ళు వెళ్ళారు. తెరచాప ఎత్తారు. గాలికి విపరీత దిశలో పెట్టారనుకోండి వీళ్ళు తెరచాప. ఏమౌతుంది? ముక్కముక్కలైపోతుంది.

తెడ్లు వేస్తుంటారు. చేతులు పడిపోతుంటాయి గాని పడవ నడవదు. తెరచాప గాలివాటం వైపు పెట్టారనుకోండి . ఏం చెయ్యాలింక? కాళ్ళు, చేతులు చాపుకుని హాయిగా గుఱ్ఱు పెట్టేయవచ్చు. గుఱ్ఱుపెట్టినా పడవ ఏమైంది? వెళ్ళాల్సిన చోటుకి వెళ్ళిపోతుంది. ఆనందాలు మీకూ రావచ్చు. వస్తాయో రావో తెలియదు. మళ్ళీ మాష్టారూ? మీరు చెప్పారుగదా! అనకండి. లాజిక్ అది. జరగచ్చు. కానీ అక్కడ మీరనుకున్నటు వంటి సామాజిక నియమాలు, సామాజిక ధర్మాలు వర్తించవు.

సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం వ్రజ।
**అహం త్వా సర్వ పాపేభ్యో మోక్షయిష్యామి మా శుచః॥ (గీత18-66)**
అర్థం: సర్వ ధర్మాలనూ విడిచి పెట్టి నన్నే ఆశ్రయించు. పాపాలన్నింటి నుంచీ నీకు విముక్తి కలగజేస్తాను. విచారించకు.

మీరు మీ నియమాల్ని దాని మీద ఆపాదించకండి. మీరేర్పచుకున్న నియమాలు సామాజిక నియమాలు. సమాజంలో మనిషి సవ్యంగా ఒకళ్ళ హక్కును, ఇంకోళ్ళ నియమాలు ఆధ్యాత్మిక జగత్తులో వర్తించవు. మరే నియమాలు వర్తిస్తాయి? అసలు మీరు పట్టించుకోకండి - ఏ నియమాలు వర్తిస్తాయా అని?

'కరిష్యే వచనం తవ' - నువ్వేం చెబితే అది చేస్తాను.

అయితే చెప్పేయండి మాష్టారూ చేసేస్తాను. ఈ మాష్టారు చెప్తే లాభం లేదు. మీలోపలున్నవాడు చెప్పాలి. కానీ మన భారతదేశంలో అనేక మంది గురువులున్నారు గదా. మీరేం చెయ్యవచ్చంటే - ఆ గురువుల ప్రణాళిక మీకర్థమైతే వాళ్ళెక్కడ ఆపారో, అక్కడ్నుంచి ముందుకు లాగటానికి ప్రయత్నం చెయ్యండి.

రామకృష్ణ పరమహంస ఎక్కడ ఆపాడో అర్థం చేసుకోండి. చేసుకుని



అక్కడ్నుంచి లాగాలి తప్ప మళ్ళీ అదే చేస్తే ఏం లాభం? నేను ఇవాళ క్లాస్‌లో పాఠం చెప్పాను. రేపు మళ్ళీ ఆ పాఠమే చెపితే ఏమౌతుంది? ముందు నన్ను ఉద్యోగంలో నుంచి తీసేస్తారు. ఆధ్యాత్మిక జగత్తులో మనమూ ఆ మూర్ఖత్వం చేస్తున్నాం. ఆ పాఠమే - చర్విత చరణం చేస్తున్నాం. ఈ ప్రమాదాలు మీరు సవరించుకోండి. ఎక్కడాపారు వాళ్ళు?

అరవిందో ఎక్కడ ఆగాడు? శ్రీరామకృష్ణ పరమహంస ఎక్కడ ఆగాడో? వాళ్ళెంత వరకూ తీసుకెళ్ళారు? అంతవరకు గబగబా వెళ్ళిపోవచ్చు ముందుకు. అయిపోయిన పాఠం పూర్తి చెయ్యటానికెంతో సమయం పట్టదు మీకు. అందుచేత మీరీ మూడు ప్రణాళికలు వేసుకోవాల్సి ఉంది.

మొదటి ధ్యానం

1. Love - Wisdom Ray ప్రేమ - ప్రజ్ఞధ్యానం.

ఇది మీరు రోజూ చేసుకోవాల్సిన అవసరముంది. ప్రేమ- ప్రజ్ఞ మీద ధ్యానం చెయ్యండి. రెండవ ధ్యానం.

దీని తర్వాత 'వనరులు' గురుప్రణాళికకు అనుగుణ్యంగా మారాలి. అనే ధ్యానం. వనరులు చాలా వున్నాయి. కానీ అవి గురుప్రణాళికకు అనుగుణ్యంగా లేవు. మన సంస్థలకనుగుణ్యంగా ఆ డబ్బును ఖర్చు పెట్టుకుంటున్నాం తప్ప - గురువుల ప్రణాళికకు ఆ డబ్బు ఖర్చు కావడం లేదు. ఎన్ని సంస్థలున్నా. అందుచేత మీరు చెయ్యాల్సిన రెండవ ధ్యానం - ప్రపంచంలో ఉన్నటువంటి వనరులు గురుప్రణాళికకు అనుగుణ్యంగా ఉపయోగపడేటట్లు ధ్యానం చెయ్యడం నేర్చుకోవాలి.

మూడవ ధ్యానం. కల్కి అవతరణను గుర్తించగలిగేటటువంటి సామర్థ్యపు - పెంపుదల ధ్యానం.

ఈ మూడు ధ్యానాలకి మీరు ప్రణాళిక వేసుకోండి. ఎలా వేసుకుంటారో దానికో రూపకల్పన చేసుకోండి. ప్రతి దానిని ఎలా చేస్తారో వ్రాయండి.

**మొదటి ధ్యానం ప్రేమ - ప్రజ్ఞ ఎందుకు?**

ఈ ప్రేమ - ప్రజ్ఞ మన సూర్యకుటుంబం యొక్క రెండో కిరణం.

మన సూర్యుడీ కిరణం మీద ఉన్నాడు. మన సూర్యుని యొక్క లక్ష్యమేమిటంటే ప్రేమ - ప్రజ్ఞ యొక్క అవతరణ. దానికొక పేజీ వ్రాయండి. ఒకళ్ళు చెప్తుంటే మిగతా వాళ్ళు రాస్తాము అంటే - మీరెప్పుడు నేర్చుకుంటారు? మీరు రాయండి. ప్రతివాళ్ళు వేర్వేరుగా వ్రాసి సాయంత్రానికి నాకు చూపించండి. ఎవర్నీ సలహాలడక్కండి.

**'ప్రేమ - ప్రజ్ఞ' ధ్యానం**

రెండో ధ్యానం ఏం చేయాలి? వనరుల యొక్క శక్తి గురు ప్రణాళికకు ఉపయోగపడే రీతిలో, ఉపయోగించుకోటానికి కావాల్సినటువంటి ధ్యానవిధానం. అంటే **వనరుల ధ్యానం**

ఇంక మూడో ధ్యానం. కల్కి అవతరణను గుర్తించేటటువంటి శక్తిని పెంపొందించేటటువంటి జ్ఞానం. అంటే ఒక ప్రక్క అవతరణ - కల్కి గురించి ధ్యానం చేస్తున్నాం. అంతే కాకుండా ప్రపంచంలో ఏ సౌర కుటుంబంలో మనం జీవించి ఉన్నామో, ఆ సౌరకుటుంబ కిరణం పెంపుదలకి మనం ప్రయత్నం చేస్తున్నాం.

ఇంతకంటే అద్భుతమైన ధ్యాన విధానాలు మరెక్కడా దొరకవు. మీకిది అర్థమైందా? మూడు మీకు స్పష్టంగా ఉన్నాయా?



(1) ప్రేమ - ప్రజ్ఞ ధ్యాన విధానం

(2) వనరుల ధ్యాన విధానం

(3) కల్కి అవతరణ ధ్యాన విధానం

మూడింటి మీదా ఒక పేజికి 20 లైన్స్ ఉండేటట్లు 60 లైన్లు వ్రాయాలి. ఎవరికి వాళ్ళే రాసి చూపించాలి నాకు. అందరిలో బాగా ఉన్నా దాన్ని మనము ఉపయోగించుకోటానికి ప్రయత్నం చేద్దాం. లేకపోతే అందరిదీ కలిసి ఉపయోగిద్దాం. అద్భుతంగా తయారవుతుందప్పుడు. ఎవ్వర్నీ సలహాలడక్కండి. కనీసం ఇద్దైనా చెప్పింది చెయ్యండి. అర్థమైంది గదా! ఇంక ప్రక్క వాళ్ళనేం సలహాలు అడగవద్దు. ఎప్పుడో వీలైనప్పుడు ఇవాళ కాకపోతే, రేపైనా సరే వ్రాసి నాకివ్వండి.

స్వస్తి ప్రజాభ్యః పరిపాలయంతాం

న్యాయేన మార్గేణ మహీం మహీశాః ।

గో బ్రాహ్మణేభ్యః శుభమస్తు నిత్యం

లోకాః సమస్తాః సుఖినోభవంతు ॥

కాలే వర్షతు పర్జన్యః పృథ్వీ సస్యశాలినీ

దేశోయం క్షోభరహితో బ్రాహ్మణాః సంతునిర్భయాః ।

సర్వే భవంతు సుఖినః సర్వేసంతు నిరామయాః

సర్వేభద్రాణి పశ్యంతు మా కశ్చిత్ దుఃఖ మాప్నుయాత్॥

అపుత్రాః పుత్రిణః సంతు పుత్రిణః సంతు పౌత్రిణః

నిర్ధనాః సధనాః సంతు జీవంతు శరదాం శతం ॥

ఓం శాంతిః శాంతిః శాంతిః -



mission RK
SSS-H[illegible]bad.
Phone [illegible]474